# A DICTIONARY

# OF

# THEATRE TERMS

# నాటకరంగ పారిభాషిక పదకోశం

– ఆచార్య మొదలి నాగభూషణ శర్మ

# A DICTIONARY OF THEATRE TERMS

# నాటకరంగ పారిభాషిక పదకోశం

# A

**a-effect** తాదాత్మ్య విచ్ఛిత్తి ఫలితం, భావనిరపేక్షతా ఫలితం

See ***alienation effect.***

**Abbey Theatre** ఏబీ నాటకరంగం

Founded in Dublin in 1904, this theatre was the home of the Irish National Dramatic Society and was largerly a creation of W.B.Yeats, Lady Gregory and Sean O'Casey. Others whose work was presented here included J.M. Synge and Robinson. The emphasis was on modern subjects rendered in poetic yet realistic language, especially under the influence of Synge and Robinson.

20 వ శతాబ్దం మొదటి దశకంలో ఐర్లండ్‌లో జాతీయోద్యమం పెల్లుబుకుతున్న రోజుల్లో ప్రారంభమైన ఐరిష్ పునరుత్థానోద్యమంలో భాగంగా ప్రారంభించబడిన నాటకశాల. 1904లో డబ్లిన్‌లో ప్రారంభమైన ఈ నాటకశాల ఐరిష్ జాతీయ నాటక సంస్థకు మూలస్తంభం. దీనికి ఆద్యులు, యీ ఉద్యమానికి నాయకులు డబ్ల్యు.బి.ఏట్స్, లేడీ గ్రెగరీలు. జె.యం.సింగ్, సీన్ ఓ కేసీలు కూడా యీ ఉద్యమంలో భాగస్వాములే! ఆధునిక ఇతివృత్తాలతో కావ్య శిల్పంతో వాస్తవిక శైలిలో నాటకాలు ప్రదర్శించడంలో ఈ నాటకరంగం ప్రఖ్యాతి వహించింది.

**above** ఎగువకు

The upstage area away from the audience. "To cross above table" means to walk upstage of the table. See ***below.***

ప్రేక్షకులకు దూరంగా ఉన్న రంగస్థల ఎగువభాగం. "ఆ కుర్చీ ఎగువకు పో" అని దర్శకుడు ఆదేశిస్తే, నటుడు ఆ కుర్చీ. అవతలికి పోవాలన్న దర్శక నిర్దేశం. దీనికి వ్యతిరేక పదం 'దిగువకు'.

**abstract drama** నైరూప్య నాటకం, అమూర్త నాటకం

Originally the concept was developed in painting, where 'abstract' means 'non-objective' - i.e. unrelated to objects found in reality. In theatre, the concept is used to describe the separation of scenery and acting from the coherence of causality and logic.

కార్యకారణ సంబంధం నియమబద్ధంగా లేని నాటకం. చిత్రలేఖనంలో "నైరూప్య" అనేమాటకు "వస్తుగతము కాని", "రూపరహితమైన" అని అర్థం. యధార్థతను ప్రతిబింబించని వస్తువు కలది – నైరూప్య నాటకం. దృశ్య నేపథ్యం, నటన – ఈ రెండూ తర్కబద్ధతకు దూరంగా కార్యకారణ సంబంధం లేకుండా ఉన్న నాటకాన్ని ఈ పేరుతో పిలుస్తారు.

**abstract set** నైరూప్య దృశ్య బంధం, అమూర్త దృశ్య బంధం

A stage setting which is stylized rather than imitative or representational; i.e., one which does not attempt to present a stage picture realistically, often consisting of drapes, single units of doors and windows, arranged as a background.

అనుకరణాత్మకం, వాస్తవికం కాకుండా ఉన్న శైలీకృత దృశ్యచిత్రం. నృత్య ప్రదర్శనలకి, అభివ్యక్తి నాటకాలకి వెనక సమకూర్చే దృశ్య బంధం. కేవలం యవనికలనో, రంగద్వారాలనో వుపయోగించి రూపొందించిన ఏకాండీ దృశ్యబంధాన్ని నైరూప్య దృశ్యబంధం అంటారు. ఇది శైలీకృత నాటకాలకు వాడే దృశ్యబంధం. ఇక్కడ వాస్తవికతకు తావులేదు.

**absurd drama** అసంబద్ధ రూపకం/నాటకం

See ***Theatre of the Absurd.***

**absurdism** అసంబద్ధత/అనిబద్ధత

See ***Theatre of the Absurd.***

**Abydos Passion Play** అబిడోస్ దైవ నాటకం

This annual dramatic performance at Abydos, Egypt, in celebration of the ancient Egyptian god Osiris, believed to have been observed since 2500 B.C., is considered the most ancient performance history recorded as on today and is said to have inspired such celebrations in Greece, especially Dionysian festivals.

ప్రపంచ నాటక చరిత్రలోనే ప్రప్రథమ నాటక ప్రదర్శనగా ఇటీవల చరిత్రకారులు నిర్ణయించిన నాటకం. అబిడోస్‌లో పురాతన ఈజిప్టు భగవంతుడు ఆసిరిస్ స్మృతిచిహ్నంగా క్రీ.పూ. 2500 ప్రాంతాలలో ప్రదర్శింపబడ్డది. హెరొడోటస్ రచనలను బట్టి ఆసిరిస్ ఉత్సవాలు గ్రీకు డయోనిసస్ ఉత్సవాలకు నాంది అనీ, ఉత్సవాలలో ఆసిరిస్‌ను పూజించేవారని తెలుస్తున్నది. నాటకాలు దొరకకపోయినా, ఈజిప్టులోని సమాధులలో దొరికిన వర్ణనలను బట్టి ఆసిరిస్ జన్మ, జీవితం, మరణం – ఈ విషయాలను గురించిన నాటకాలను ప్రదర్శించేవారని పురాతత్త్వ శాస్త్రవేత్తలు నిర్ణయించారు. ప్రధాన పాత్రల్ని పూజారులు ధరించేవారని, మొత్తం ఆ గ్రామ ప్రజలు యావన్మందీ నాటక ప్రదర్శనలో పాలుపంచుకునేవారని పరిశోధకులు భావిస్తున్నారు.

**academic theatre** విద్యాత్మక నాటకరంగం

1. A play produced at schools, colleges and universities, especially during Renaissance, also called *School Drama*.

2. Theatre connected with school and having educational rather than commercial goals.

1. పాఠశాలల్లో, కాలేజీలలో, విశ్వవిద్యాలయాల్లో ప్రయోగింపబడే నాటకం. ముఖ్యంగా పునరుత్థాన సమయంలో ఉన్న విద్యాలయాలలో ప్రదర్శింపబడిన నాటకాలను గురించి చెప్పినప్పుడు వాడే మాట.

2. పాఠశాలకు పరిమితమైన నాటకరంగం. వృత్తి లక్షణాలతో సంబంధం లేకుండా విద్యావిషయక ప్రమాణాలకు ప్రాధాన్యతనిచ్చే నాటకరంగం. పాఠశాలల్లోని ఔత్సాహిక నటీనటులు, ఉపాధ్యాయులు – నాటక ప్రదర్శనలో అభినివేశం ఉన్నవారందరూ పాల్గొనడానికి వీలుండే నాటకరంగం.

**acceleration** క్రమోన్నతి

The method of building up a scene or a play so that the interest curve will be on the ascendence.

ఒక రంగంలో గాని, నాటకం మొత్తం మీద గాని గతిచలనాలను, వాచిక విధానాన్ని క్రమక్రమంగా ఉత్తేజితం చేయడం ద్వారా ఆ రంగాన్ని లేదా నాటకాన్ని ఆకట్టుకునేలా చేయడం.

**accent** స్వర ప్రబలత, ఊనిక

The word is used in several areas of dramatic presentation.

1. In speech, it means an emphasis or stress placed on a certain syllable.

2. It also refers to 'accent', a regional speech variant of a person, reflecting either regional or national speech patterns or the tone of voice.

3. 'Accent' may also refer to emphasis placed upon some part of an entire artistic design or composition.

1. ఒక వాక్యంలో ఒక అక్షరం మీదకాని, ఒక పదం మీద కాని మిగిలిన వాటిమీద కన్న ఎక్కువ ఊనికనో ఊతాన్నో ఉంచడం. ఈ 'ఊనిక'లను మూడు భాగాలుగా విభజించవచ్చు: పదప్రబలత, స్వరప్రబలత, గణప్రబలత. మొదటిది మాట్లాడే వ్యక్తి ఇష్టాన్ని స్పష్టపరుస్తుంది. రెండవది అర్థాన్ని మార్చి కొత్త అర్థాన్నిస్తుంది. మూడవది వాక్యలయను నిర్ణయిస్తుంది.

2. కొన్ని అక్షరాలమీదనో, పదాల మీదనో ఊతం ఉంచడం. అలా ఊనికను ఉంచడం వల్ల ఆ భాషణం ద్వారా ఒక పాత్ర ఏ ప్రాంతంవాడో తెలుసుకోవచ్చు.

3. అలాగే ఒక కళాత్మక ప్రయోగంలోని అనేక అంశాలలో ఏదో ఒక అంశం మీద ప్రత్యేక శ్రద్ధ చూపడం. ఉదాహరణకు ఫలానా నవలలో ఫలానా పాత్రమీద ఊతం ఎక్కువ అనడం.

**accent lighting** ప్రబల దీపనం

Lighting which stresses certain stage areas.

రంగస్థలం మీద కొన్ని క్షేత్రాలకు ఎక్కువ ప్రాముఖ్యాన్నిచ్చే విధంగా రూపొందించే దీపన విధానం.

**acoustics** ధ్వని తరంగ శాస్త్రం, ధ్వని నియమ శాస్త్రం

The scientific study of sound. A study of the way in which the structural characteristics of a building or room affect the qualities of sound produced. The acoustic quality depends, among others, the size of the interior, the height of the roof and the sound - absorbing qualities of the surrounding materials.

నాటకశాలకు లేదా ఏదైనా గదికి వర్తించే శబ్ద నియమాలను సూచించే శాస్త్రం; శబ్దాల ప్రసారానికి, సుస్పష్టమైన శబ్ద ఉత్పత్తిని సాధించడానికి ఉపయోగించవలసిన సూత్రాలను చెప్పే శాస్త్రం. నాటకశాల లోపలి భాగం వైశాల్యం, ఎత్తు, శబ్దాలను తనలో యిముడ్చుకోగల సాధనాల వాడకం – ఇవీ యీ శాస్త్రం పరిగణనలోకి తీసుకునే అంశాలు.

**acrobatics** అవయవ చాలనం / చలన లాఘవం

The performance by an entertainer of feats requiring physical agility or coordination. It has had an important role in many comic traditions. It is of ancient origin: acrobats performed leaps, somersaults and vaults at Egyptian feasts, at Grecian festivals and later was an important part in the Commedia dell'Arte.

శారీరకంగా త్వరత్వరగా అవయవాలను కదిలించగలిగి, వివిధ అవయవాల సమన్వయంతో, ఆటలు చూపుతూ, ప్రేక్షకులను అలరింపచేస్తుంది అవయవ చాలనం. హాస్యనాటక సంప్రదాయంలో అవయవ చాలనానికి చాలా ప్రమేయం ఉంది. పల్టీలు, పిల్లిమొగ్గలు మొదలైన శారీరక విన్యాసాలు అతి పురాతనమైనవి. ఈజిప్టులో విందులు, వినోదాలు జరిగినప్పుడు, గ్రీకు ఉత్సవాలలోను విస్తృతంగా ప్రదర్శింపబడేవి. 'కమీడియా' నాటకాలలో ప్రధాన పాత్ర శరీరాభినయానిదే.

**act** (n) అంకము

(v) నటించు, అభినయించు

1. A major division in a play, often marked by dropping the curtain or putting off stage lights. The convention of dividing a play into acts has existed for nearly 2000 years, although there is nothing inherent in the nature of the dramatic structure that requires act division.

2. If the word is used as a verb, it means 'perform'.

నాటక గమనంలో ఒక సన్నివేశం పూర్తి అయిందని సూచించే ఒక విభజన. తెరను వేయడం ద్వారాగాని, లైట్లను ఆర్పడం ద్వారాగాని దీనిని సూచిస్తారు. నాటకాన్ని అంకాలుగా విభజించడం (ప్రత్యక్షంగానో, పరోక్షంగానో) దాదాపు నాటకావిర్భావ కాలం నుంచి ఉన్న సంప్రదాయమే! గ్రీకు నాటకంలో తెరలు లేకున్నా, లైట్ల ద్వారా కాల సన్నివేశ గమనాలను సూచించడం జరగకున్నా, ఒక పాత్ర నిష్క్రమణ, దాని తరువాత వచ్చే బృందగానం ద్వారా సన్నివేశం ముగింపును సూచించేవారు. మొదటిసారిగా అయిదు అంకాల పరిధిని సూచించిన వాడు హోరేస్ అనే రోమన్ విమర్శకుడు. షేక్స్పియర్, ఇతర ఎలిజబెతాన్ నాటకకర్తలు ఈ నియమాన్నే పాటించారు. ఈ సంప్రదాయం దాదాపు 19 శతాబ్దం చివరి వరకు కొనసాగుతూ వచ్చింది. దీనిని ఛేదించిన వారిలో ప్రముఖుడు హెన్రిక్ ఇబ్సన్ (1828–1906). ఐదు అంకాలను మూడు అంకాలకు కుదించడం ద్వారా సన్నివేశాల కుదింపుకు, తద్వారా ఇంకా ఎక్కువ నైశిత్యానికి (intensity) ఆయన మార్గదర్శి అయినాడు. ఆ తరువాత రెండు అంకాలకు నాటకం పరిమితం అయింది. ఇవాళ అంకాలకు ప్రాముఖ్యం తగ్గుతూ, నాటకాన్ని సన్నివేశాలుగా రూపొందించి విభజించే పద్ధతి అమలులో ఉన్నది. చాలా సమకాలీన నాటకాలు కూడా అంకాలుగా విభజించబడుతూ వున్నా, అవి అన్నీ కాలగమనాన్ని సూచించడానికి ఉపయోగపడుతున్నవే! జర్మన్ నాటక విమర్శకుడు గస్టోవ్ ఫ్రెటాగ్ – ఎలిజబెత్ కాలంనాటి నాటకాలు ఆధారంగా – అయిదు అంకాల విభజనకు ఒక క్రమోన్నతిని సూచించాడు. వీటిని – exposition, rising action, climax, falling action, catastrophe – గా విభజించాడు. వీటిని క్రమంగా 'ప్రస్తావన, కార్యారోహణ, పరాకాష్ట, కార్యఅవరోహణ, ముగింపు' లేదా 'ఆఘాతం' అని వాడుతున్నాం.

2. 'Act' అనే మాటను క్రియాపదంగా వాడితే 'నటించు' అని అర్థం. దాని మీద నుంచే అనేక నట సంబంధమైన పదాలు వచ్చాయి.

**actable** నటనార్హం, అభినయ యోగ్యం

(Of parts) Offering opportunities for the exercise of dramatic art, as distinct from the *cup-and-saucer* role in which a player sits on the stage uttering epigrams.

నటుని చాకచక్యాన్ని ప్రదర్శించడానికి వీలయిన పాత్ర. కేవలం పొడిమాటలతోనో, అర్థం లేని సంభాషణల ద్వారానో కాక మాటలు, చేతలు ఎక్కువగా వుండి నటుని చాతుర్యగరిమను సవాలుచేసే పాత్ర.

**act call** అంక హెచ్చరిక, ఆఖరి పిలుపు

The final warning given by the Stage Manager before the beginning of an act. He calls 'places'.

రంగ నిర్వాహకుడు (Stage Manager) – 'మీమీ ప్రదేశాలలో ఉండండి' అని యిచ్చే చివరి పిలుపు. నాటక ప్రారంభంలోనో లేదా రంగ ప్రారంభానికి ముందుగానే ఇచ్చే పిలుపు.

**act change** అంక పరివర్తన

The striking of one setting and the erection of another. Also a ***scene change.***

ఒక అంకం మారి మరొక అంకం వచ్చేటప్పుడు ఒక దృశ్యబంధాన్ని మార్చి మరొక దృశ్యబంధాన్ని నిర్మించడం. రంగస్థల నిర్వాహకుడు రంగసిబ్బందికి యిచ్చే పిలుపు.

**act division** అంక విభజన

The division of the play into acts which would signify the major incidents in the play.

ఒక నాటకాన్ని అంకాలుగా విభజించే పద్ధతి. ప్రతి అంకాన్ని నాటకంలోని ఒక ప్రధాన సంఘటనా నిరూపణకు రచయితలు నిర్దేశిస్తారు. దీనికి ప్రతిగా ఈనాడు నాటకాన్ని రంగాలుగానో, సన్నివేశాలుగానో విభజిస్తున్నారు.

**act curtain/drop** అంకాంత యవనిక, తెర

The curtain directly behind the grand drapery. It is used when necessary to conceal the stage from the audience before, during, or after the play. It is either drawn up and let down vertically, a fly curtain; or parted in the centre and drawn horizontally one-half to each side, a draw curtain.

నాటకశాలలో ఉండే ప్రధాన యవనిక. చాలా నాటకశాలల్లో ముఖయవనిక లేదా అగ్ని నిరోధక యవనిక ముందు ఉంటుంది. దాని వెనక వుండి ప్రతి అంక లేదా రంగాంతాన వాడబడే యవనిక. నాటకంలో అంకాంతాన్ని తెరవేయడం ద్వారా సూచిస్తారు. ఇదే రంగస్థలాన్ని ప్రేక్షకుల నుంచి వేరుపరుస్తుంది. అంకాల మధ్యలో గాని, నాటకం అయిపోయిన తరువాత గాని వుపయోగించే ఈ తెరలలో రెండు రకాలున్నాయి: పైకి చుట్టుకుంటూపోయే తెర – "చుట్టుడు తెర" (fly curtain); పక్కలకు విడిపోయే తెర – "చీలిక తెర" (draw curtain).

**act warning** హెచ్చరిక

The warnings given by the Stage Manager to the actors in the Makeup room denoting the time to start the play. He calls "thirty minutes more," "fifteen minutes more", "five minutes more". This is finally followed by the ***act call***.

నాటక ప్రారంభాన్ని గురించి రంగ నిర్వాహకుడు వివిధ సమయాల్లో ఇచ్చే హెచ్చరిక. "మరో అరగంటకు నాటకం ప్రారంభం అవుతుంది", "మరో 15 నిమిషాలు", "మరో 5 నిమిషాలు" అంటూ హెచ్చరికలు యిస్తాడు. చివరగా యిచ్చే హెచ్చరిక "ఆఖరి పిలుపు" (Act Call).

**acting** అభినయం, నటన

See ***action.***

**acting area** అభినయ క్షేత్రం, నటనా స్థలం

The space on the stage used by actors for acting.

నటులు రంగస్థలం మీద అభినయ ప్రదర్శన కోసం నిర్దేశించిన స్థలం.

**acting area lantern** క్షేత్రదీపం

A circular floodlight suspended on a batten immediately on the top of the acting area.

అభినయక్షేత్రానికి సరిగ్గా ఎగువన ఒక దండానికి వేలాడకట్టిన వృత్తాకార బరిదీపం.

**acting areas** అభినయ క్షేత్రాలు, నటనా స్థలాలు

Various parts of the stage area, notionally divided into different locales, often differentiated by lighting and stage properties. See ***locales*** and ***stage geography.***

రంగస్థలాన్ని విభిన్న సన్నివేశాలను ప్రదర్శించడానికి వీలుగా కొన్ని అభినయ క్షేత్రాలుగా విభజించి దీపన పద్ధతుల ద్వారా, దృశ్య పరికరాల అమరిక ద్వారా ఆ వేరువేరు ప్రదేశాలను నిర్ణయిస్తారు. వీటినే 'అభినయ క్షేత్రాలు' అంటారు.

**acting edition** అభినయ ప్రతి, ప్రదర్శన ప్రతి

The play as presented on the stage by a group with suitable editing and other changes as thought of by the director.

అవసరమయిన మార్పులు, చేర్పులు, కత్తిరింపులతో రంగస్థలంమీద ప్రదర్శనకోసం తయారుచేయబడిన నాటకప్రతి.

**acting level** నటనా తలం, నటనా సమతలం

A platform or other area of acting, above the stage floor.

రంగతలానికి భిన్నంగా వివిధమైన ఎత్తుల్లో అమర్చిన వేదిక(లు). అభినయక్షేత్రాన్ని విభిన్న తలాలుగా అమర్చడం వల్ల ప్రదర్శనలో వైవిధ్యాన్ని, నాటక భావస్థితిలోని ఎత్తు పల్లాలను ప్రతిబింబించే స్థల వైవిధ్యాన్ని కూడా చూపవచ్చు.

**acting school** నట విద్యాలయం, అభినయ పాఠశాల

Any institute which teaches the varied methods of styles of acting.

నటనా విధానాన్ని, విభిన్న నటనా శైలీ రీతులను నేర్పే విద్యా సంస్థ.

**acting style** అభినయ శైలి/రీతి, నటనా శైలి/రీతి

Any method of acting suitable to the play text and its presentation. Usually, there are two broad styles - the representational and the presentational.

సాధారణంగా ప్రతి నాటకం ఒక శైలికి చెందినదై ఉంటుంది. అలాగే ఆయా నాటకాలలో ప్రయోగింపబడే నటన కూడా. సంప్రదాయ (Classical), కాల్పనిక (Romantic), వాస్తవిక (Realistic) శైలీ భేదాలు చారిత్రక కాలగతిని తెలియచెబుతాయి. ప్రతి శైలికీ కొన్ని నియమాలుంటాయి. కొన్ని నియమాలకు బద్ధమై ఉండే ఒక రకం నటనా రీతిని "అభినయశైలి" అంటారు. ఒక రకంగా భరతుడు చెప్పిన "లోక ధర్మి", 'నాట్య ధర్మి'లు కూడా రెండు విభిన్నమైన నటనా శైలులే! నటనా శైలిని బట్టి కూడా అది ఏ కోవకు చెందిన నాటకమో నిర్ణయించవచ్చు. ప్రపంచంలోని నటనా శైలీ విధానాలను స్థూలంగా రెండు పద్ధతులకు చెందినవిగా నిర్ణయించారు. వాస్తవిక శైలి (లోకవృత్తానుకరణ ప్రధానం : representational), వాస్తవికేతర శైలి (దృశ్యాత్మక శైలి లేదా నాట్యధర్మి : presentational).

**acting, stylized** శైలీబద్ధ నటనా విధానం

See ***stylization.***

**acting technique** అభినయం శిల్పం, నటనా శిల్పం

The 'how' of acting. The various ways which an actor uses in order to communicate his character's thoughts and actions to the audience. This involves the techniques of body movement, speech and expression.

నటించడానికి నటుడు ఎన్నుకున్న అభినయ విధానం. భరతుడు చెప్పిన ఆంగిక, సాత్త్విక, ఆహార్య, వాచిక అభినయాలు అభినయ శిల్ప సమాహారంగా చెప్పవచ్చు. స్థూలంగా నటుడి బాహ్య ఆంతర ప్రవర్తనల సమన్వయాన్ని సాధిస్తూ పాత్రను ఆవిష్కరించే విధానం అభినయం.

**acting time** అభినయ కాలం, ప్రదర్శన వ్యవధి

The running time of a performance, or an act or a scene.

ఒక ప్రదర్శన మొత్తంగానో, లేదా ఒక దృశ్యమో ప్రదర్శనలో తీసుకునే కాలవ్యవధి.

**acting version** అభినయ ప్రతి, రంగస్థల ప్రతి

1. An acting edition: a production conforming to an acting edition. Same as ***acting edition.***

2. Plays printed with production notes. They first appeared in England in the 18th century. Some of them are important source material for the study of production techniques.

1. నాటకం రచయిత రాసిన విధంగా కాక మార్పులతో చేర్పులతో ప్రదర్శనానుకూలంగా చేయబడిన ప్రతి.

2. ప్రదర్శన వివరాలతో ప్రచురించబడిన నాటక గ్రంథం. ఈ గ్రంథాలు నాటక ప్రదర్శనల చరిత్రను తెలుసుకోవడానికి ముఖ్యమైన ప్రమాణగ్రంథాలు అవుతాయి. గారిక్ కాలంలో 1773 నుంచి బెల్ సంస్థ ప్రచురించిన షేక్స్పియర్ నాటకాల ప్రతులను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు.

**action** నటన, అభినయం

1. The process of doing something, especially when dealing with a problem. In theatre it means, usually, the physical movement of an actor on the stage towards achieving his goal and often implies the speaking of lines while indulging in physical movement (called **stage action).**

2. The movement and development of a plot of a dramatic composition as it is revealed by actors on the stage through dialogue and physical movement (short for **dramatic action).**

1. నాటక ప్రదర్శనలో నటులు చేసే అన్ని కార్యకలాపాలని 'నటన' అంటాం. ఈ మాట మొత్తం నటవ్యాపారాన్ని గురించి చెబుతుంది. శారీరక వ్యాపారాలన్నీ నటనలో అంతర్భాగాలే! అంతేకాదు. శారీరక వ్యాపారాలకు ప్రేరకాలయిన మానసిక వ్యాపారాలు కూడా నటనలో అంతర్భాగాలే. అరిస్టాటిల్ – తన 'కావ్యశాస్త్రం'లో 'అనుకరణ'తో పాటు 'నటన' కూడా నాటక ప్రదర్శనకు మూలసూత్రం అంటాడు. "అభినయానుకరణం నాటకం". అంటే నాటకంలో ఉండే నటనాత్మక అంశాలైన సన్నివేశాల సమాహారమే నాటకం – అని అర్థం. ఈ దృష్టితో చూస్తే రంగస్థలం మీద మనం చూసే సంఘటనల మూల అర్థం అభినయం – అని తెలుస్తుంది. ఉదాహరణకు, హామ్లెట్ నాటకంలో ఒక కొడుకు తండ్రి హత్యకు ప్రతీకారం తీర్చుకోవడం, ఆ ప్రయత్నంలో మరణించడం – ఈ రెండు నాటక కార్యాల మధ్యలో వున్న అన్ని సన్నివేశాల సమాహారమే అభినయం – అనవచ్చు. హామ్లెట్ ఆశయాలు, గమ్యాలు, అతని ఓటమి, అతని మరణం – వీటి అన్నింటి సమాహారం అభినయం. ఇక భారతీయుల దృష్టిలో 'అభినయం' రచయిత భావాలను నటుడు ప్రేక్షకులకు అందించే ప్రసార మాధ్యమం. అభి (దిక్కుగా), నయ (దగ్గరగా) – ప్రేక్షకుల వైపుగా, లేదా వారికి దగ్గరగా (రచయిత అభిప్రాయాలను) తీసుకుపోవడం నటన/అభినయం.

2. ఒక నాటక ఇతివృత్తంలోని పాత్రల గతి విధానాన్ని నటులు రంగస్థలం మీద సంభాషణల ద్వారా శారీరక అభినయ విన్యాసల ద్వారా ప్రదర్శించడం.

**action, physical** — ఆంగిక నటన, శారీరక నటన

See ***physical action.***

**action, falling** — కార్యావరోహణం, నటనావరోహణం

See ***falling action.***

**action, rising** — కార్యారోహణం, నటనారోహణం

See ***rising action.***

**action unit** — ఏకమాత్ర నటనాంశం

The smallest measurable piece of a single action, containing its own beginning, middle and end.
See ***motivational unit.***

ఆది–మధ్య–అంతాలు కలిగిన అతి చిన్నదైన కార్య వ్యాపారం. దీనినే "ప్రేరకాంశం" అని కూడా అంటారు.

**actor** — నటుడు, అభినేత

A person who acts in a play, film, etc. A performer who impersonates, in the theatre, the fictional character in a drama. The term used to be reserved for male actors but is now used increasingly of women also. Actor and character are not synonymous, although in performance the two merge and are perceived by the spectator as one living being.

ప్రదర్శక కళామాధ్యమాలైన నాటకం, టి.వి., సినిమా, రేడియోలలో నటించే వ్యక్తి. నాటకంలోని ఒక కల్పిత పాత్రను అభినయించే వ్యక్తి. మొదట కేవలం పురుషులకు మాత్రమే వర్తించినా, ఈ మాట రానురాను స్త్రీలకు కూడా వర్తిస్తున్నది. పాత్ర, నటుడు – ఈ రెండు ఒకటి కాదు. నాటకంలో రచయిత సృష్టించిన ఒక అమూర్త పాత్రకు ప్రాణం పోసి, రంగస్థలం మీద అస్తిత్వంతో నిలబెట్టగలిగిన వాడు నటుడు.

**actor-manager** — నట–నిర్వాహకుడు

A lead player who also manages a company. Mainly a 19th c. phenomenon in the west, he is solely responsible for assembling the actors, renting the theatre and running his own company. Such an actor -

manager does not exist any more.
ఒక నాటక సంస్థ యాజమాన్యం వహించే ప్రధాన నటుడు. నటిస్తూ దర్శకత్వ ప్రయోగ బాధ్యతలను కూడా స్వీకరించేవాడు నట–నిర్వాహకుడు. 19వ శతాబ్దంలో పాశ్చాత్య దేశాలలో ప్రచలితంగా ఉన్న పద్ధతి. భారతదేశంలో – ముఖ్యంగా ఆంధ్రదేశంలో యిప్పటికీ కొనసాగుతున్న పద్ధతి.

**actor's note book** నట ప్రతి

The playtext prepared by each actor for his own use during the performance which includes entrances and exits, stresses and pauses and all other details of movement and the necessary cues.
నటుడు తన నాటక పాఠాన్ని నట విధాన వివరాలతో కలిపి కూర్చుకున్న ప్రతి. ఇందులోనే – నటుడు తన సంభాషణల్లో ఉండే విరామాలను (pauses), ఊనికలను (stress), స్వరం మార్పులను (intonational changes) రాసుకుంటాడు. అలాగే చేష్టాభినయంలో అవసరమైన గతి చలనాలను (moves), హస్తచలనాలను, సాత్త్వికాంశాలయిన ఉద్వేగ ప్రకటనల విశేషాలను రాసుకుని ఉంచుకునే ప్రతి.

***Actor Prepares, An*** "యాన్ యాక్టర్ ప్రిపేర్స్", నట సాధనం

The usual English title of Constantin Stanislavsky's classic work on the psychology of acting. A more literal translation of the Russian title would have been *An Actor's Work on Himself*. The book was used as the basis for training in the ***Method***, a psychological system of acting based on Stanislavsky's theories.
ఈ గ్రంథం మనస్తత్వ ప్రధాన నటనా విధానాన్ని చిత్రించిన ప్రఖ్యాత రష్యన్ దర్శకుడు కాన్‌స్టాన్‌టిన్ స్టానిస్లావిస్కీ రష్యన్ రచనకు ఆంగ్ల అనువాదం. నిజానికి మూలానికి దగ్గరగా వుండే అనువాదం "నటుని స్వీయ అభినయ సాధన". ఆయన ఇందులో ప్రతిపాదించిన నట సిద్ధాంతాన్ని 'ది మెథడ్' అంటారు. దానిని ఆచరణలో పెట్టే క్రమానుగత విధానాన్ని 'ది సిస్టమ్' అంటారు. స్టానిస్లావిస్కీ తన నట విధానాన్ని మూడు గ్రంథాలలో పొందు పరచాడు. "యాన్ యాక్టర్ ప్రిపేర్స్" (*An Actor Prepares*), "బిల్డింగ్ ఎ క్యారెక్టర్" (*Building A Character*), "క్రియేటింగ్ ఎ రోల్" (*Creating A Role*).

**actor proof** నట కవచం, నట రక్షకం

A part so written with such brilliant lines or business that any player would succeed in its portrayal.
ఆకర్షణీయమైన సంభాషణలు, ప్రేక్షకులను అలరించే కార్యకలాపాలు మెండుగా వున్న పాత్ర. ఏ నటుడైనా విజయవంతంగా నిర్వహించగల పాత్ర.

**Actor's Equity** వృత్తినట సంక్షేమ సంఘం

The professional stage actors' association in the US that regulates actors, salaries, working conditions and terms of employment. British 'Actors' Equity' includes film, radio and television actors in the membership.
వృత్తి నాటకరంగంలో పనిచేసే నటీనటుల పని నిబంధనలను, జీతభత్యాలను, ఇతర స్థితిగతులను నియంత్రించే అమెరికన్ సంస్థ. ఈ సంస్థ నిబంధనల అంగీకారంతోనే వృత్తినాటకరంగ ప్రయోక్తలు నటీనటులను ఎంపిక చేయాలి. ఇంగ్లండులోని "వృత్తి నట సంక్షేమ సంఘం"లో రేడియో, టెలివిజన్ నటులు కూడా సభ్యులు.

**Actor's Studio** యాక్టర్స్ స్టూడియో, నట శిక్షణా సంస్థ

The New York - based workshop for professional actors founded in 1947 by Elia Kazan, Robert Lewis and Cheryl Crawford. Under the artistic direction of Lee Strasberg (from 1948) the Studio became known as the U.S. home of the Method school of acting and nurtured several leading actors and actresses includ-

ing Marlon Brando.

న్యూయార్క్‌లో 1947లో స్థాపించబడిన ప్రఖ్యాత నట శిక్షణా సంస్థ. ఎలియా కజాన్, రాబర్ట్ లూయీ, చెరిల్ క్రాఫోర్డ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో లీ స్ట్రాస్ బర్గ్ అనే ప్రఖ్యాత నట శిక్షకుని దర్శకత్వ ప్రతిభతో ఎంతో ఉత్తమ నట శిక్షణాలయంగా రూపుదిద్దుకున్న యీ సంస్థ అమెరికాలో స్టానిస్లావిస్కీ సిద్ధాంత ప్రాచుర్యానికి దోహదం చేసింది. మార్లన్ బ్రాండో వంటి ప్రఖ్యాత నటులు యీ సంస్థనుంచి వచ్చినవారే!

**actress** నటి, అభినేత్రి

A female who acts in a dramatic performance, who impersonates a character in a drama.

ఒక నాటక ప్రదర్శనలో నటించే స్త్రీ.

**act tunes** మధ్యస్థ / అంకాంత సంగీతం, విరామ సంగీతం

Musical interludes between acts.

అంకానికి అంకానికి మధ్యలో వినిపించే సంగీతం. ఒకప్పుడు ఈ సంగీతం వాద్యకారుల చేత ప్రతి నాటకానికి నేరుగా ఇవ్వబడేది. ఇవ్వాళ దానికి బదులు రికార్డు చేసిన సంగీతాన్ని వాడుతున్నాం.

**adaptation** అనుసరణ, రూపాంతరీకరణ

1. Changing a work from one medium to the other (cinema, T.V. etc.).
2. Bringing a work from one language into another, not exactly translating the work *in toto,* but approximating it by taking liberties in changing the names, the locale, etc. to suit another audience.
3. Dramatization of a non-dramatic work such as a novel, short story, etc. or reworking of an old dramatic text to suit a modern audience, preferably changing its language and, or editing it suitably.
4. A non-literal rendering of a dramatic text from one language into another.
5. Stanislavsky's word for the actor's ability to adjust himself with other actors by using appropriate inner and outer human means in the given circumstances of the play.

1. ఒక రచనను ఒక మాధ్యమం నుంచి మరొక మాధ్యమంలోకి తీసుకునిపోయేటప్పుడు చేసే మార్పు.
2. ఒక భాషనుంచి మరొక భాషలోకి ఒక రచనను తగుమాత్రం సవరింపులతో (పాత్రలపేర్లు, ప్రదేశాల పేర్లు, అలవాట్లు) చేసే మార్పు.
3. నవల, కథ, కవిత వంటి నాటకేతర మాధ్యమాలలో రాయబడిన రచనను నాటకీకరించడం.
4. ఒక నాటకాన్ని యధామాతృకంగా కాక కొన్ని మార్పులతో ఒక భాషనుంచి మరొక భాషలోకి తీసుకొనిరావడం.
5. స్టానిస్లావిస్కీ సిద్ధాంతంలో ఒక నటుడు ఇతర నటులతో సాధించే సమన్వయం. నాటకంలో "పూర్వస్థిరీకృతమైన పరిస్థితుల"కు అనుగుణంగా ఒక నటుడు ఇతర నటులతో కూర్చుకునే అవగాహన.

**additive lighting** సంయోజక దీపనం

Mixing of different coloured lighting for proper effect on the stage.

రంగదీపనంలో విభిన్నమైన రంగులను – ఒక తగిన ప్రతిఫలం కోసం – కలిపి వాడడం.

**adjustable proscenium** సర్దుబాటు రంగతోరణం

An inner proscenium (see ***false proscenium***) capable of variations in size and position.

పక్కల, పైన, కింద అవసరమైన మేరకు హెచ్చుతగ్గులతో కావలసినంత మేరకు సర్దుబాటు చేసుకోవడానికి వీలైన లోపలి (ఆంతర) రంగముఖ ద్వారం లేదా తోరణం.

**ad lib** ఆశు భాషణం/అసంకల్పిత భాషణం

(From Latin : *ad libitum*: at one's pleasure) Dialogue not found in the script. To improvise lines of a speech, especially in response to an emergency such as an actor forgetting his lines.

'యాడ్ లిబిటమ్' అనే లాటిన్ పదానికి హ్రస్వరూపం. లాటిన్‌లో దానికి అర్థం "ఇష్టానుసారం" అని. నాటక ప్రతిలో లేని పదాలనో, సంభాషణనో నటుడు కల్పించి పలకడం. ఈ అవసరం చాలాసార్లు సంభవించవచ్చు. దర్శకుడే ముందుగా ఊహించి నటుడి శిక్షణలో పూర్వాభ్యాసాలలో పొందు పరిచేది ఒక రకం. నటుడు తన సంభాషణని మరిచిపోతే అప్పటికప్పుడు కల్పించి చెప్పేది రెండో రకం.

**Admiral's Men, Admiral's Company** ఎడ్మిరల్ నటబృందం

The chief rivals of Shakespeare's company (King's Men) in Elizabethan dramatic world. Philip Henslowe reorganized the company in 1594 with Edward Alleyn as the main actor and Christopher Marlowe as the leading dramatist.

షేక్స్‌పియర్ నాటక సంస్థ (కింగ్స్ నటబృందం)కు ప్రత్యర్థి బృందం. 1594లో హెన్స్లో అనే నాటక నిర్వాహకుడి ఆధ్వర్యంలో ఎడ్వర్డ్ ఆలెన్ అనే ప్రఖ్యాత నటుడు ముఖ్య పాత్రధారిగా, క్రిస్టోఫర్ మార్లో ప్రధాన నాటక కర్తగా ప్రారంభమైన ఈ బృందం ఎలిజబెతాన్ ఇంగ్లండులో ప్రఖ్యాతిగాంచిన నాటక సంస్థ.

**aesthetic distance** భావదూరత, భావాంతరత్వం

Physical or psychological separation or detachment of the audience from the dramatic action, regarded as necessary to maintain the artistic illusion in most kinds of theatre; as applied to drama, a kind of detachment on the part of the spectator.

నాటకం భ్రమాత్మకమనీ, ఆ భ్రమను నాటకం ఆసాంతం నిలిపి నాటకాన్ని సంపూర్ణంగా ఆస్వాదించాలంటే ప్రేక్షకుడు నాటక కార్యంలో ఉండే ఉద్వేగ భావనలో సంపూర్ణంగా తాదాత్మ్యం చెందకుండా నియమిత మానసిక, శారీరక దూరాన్ని పాటించాలని చెప్పే ఒక రస శాస్త్ర సిద్ధాంతం.

**aesthetic enjoyment/ aesthetic pleasure** రసానందం

The aesthetic enjoyment derived out of a dramatic presentation or by the reading of any text.

ఒక రచనను చదివినప్పుడుగాని, ఒక ప్రదర్శనను చూచినప్పుడు కాని కలిగే రసావిష్కరణ, ఆత్మానందం.

**aesthetic values** రసజ్ఞతా ప్రమాణాలు, సౌందర్య ప్రమాణాలు

Those values that appeal to the audience's sense of beauty and propriety.

ప్రేక్షకుల ఆనందానుభూతికి, స్వారస్యానికి ఆలంబనం అయ్యే అన్ని ప్రమాణాలను రస పోషక ప్రమాణాలనే అంటారు. సౌందర్యం, ఔచిత్యం అనే లక్షణాలు ప్రమాణాలకు మూలకందం.

**aesthetics** సౌందర్య శాస్త్రం, రస శాస్త్రం

The study of the emotions and the mind in relation to their sense of beauty in literature (and all the fine and performing arts) as distinguished from moral, political or practical considerations. Aesthetics is concerned with what is beautiful or ugly, sublime or cheap in arts and is not concerned with usefulness or morality.

సృజనాత్మక కళలోని నైతిక, సాంఘిక, రాజకీయ, ఆర్థిక విషయాలకు భిన్నంగా సౌందర్యాత్మక విషయాలను గురించిన అధ్యయనం. మానవుల ఉద్వేగాలలోను, భావనలోను లౌకిక విషయాల వివేచనకు భిన్నంగా కనిపించే సౌందర్యాత్మకతా విశ్లేషణ. సౌందర్యం, సౌందర్యరాహిత్యం : ఉదాత్తత, అనుదాత్తత అనే విషయాలను గురించే ఈ శాస్త్రం వివేచన చేస్తుంది. ప్రయోజనం, నిష్ప్రయోజనం : నైతికం, అనైతికం అనే విషయాలను గురించి వివేచన చేయదు.

**affective memory** ఉద్వేగ స్మృతి

See ***emotional memory.***

**afterpiece** ఆగామి ప్రదర్శన

A short play performed after a major dramatic work, usually by way of rounding up an evening entertainment. A comic afterpiece is frequently employed to counteract the sobering effect of a very serious work. Especially applicable to an 18th c. practice in London theatres.

పూర్వం పశ్చిమ దేశాల నాటక ప్రదర్శనలలో – ముఖ్యంగా 18వ శతాబ్ది ఇంగ్లండులో – ప్రచలితమైన ఒక సంప్రదాయం. గంభీర నాటకాల ప్రదర్శనల అనంతరం ప్రేక్షకుల కోసం ప్రదర్శించే వినోద ప్రదర్శన.

**agit-prop theatre** ఆందోళిక, ఆందోళన–ప్రచార నాటకరంగం (ఆం.ప్ర. నాటకరంగం)

From "agitation" and "propaganda"; a term coined in 1930 by the Prolet-Buhne, a German - speaking labour group that staged plays protesting against unfavourable working conditions of the labourers. **Agit-prop** became popular in the 1930's as a means of presenting social protest. It had a strong influence on professional theatre and on directors like Meyerhold, Brecht and Piscator.

See also ***living newspaper.***

ఆధునిక కాలంలో ప్రాముఖ్యంలోకి వచ్చిన ఆం.ప్ర. నాటకాలు తొలుత 1930లో ప్రోలెట్–బ్యూహ్నె అనే జర్మన్ కార్మిక సంస్థ ప్రారంభించిన ఆందోళన ధ్యేయంగా కలిగిన ప్రచార నాటకాలతో ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఆందోళన (agitation), ప్రచారం (propaganda) అనే రెండు మాటల హ్రస్వ రూపాలను కలపడం ద్వారా ఆ రెంటి లక్షణాలు యీ నాటకాలలో ఉంటాయని సూచించడం జరిగింది. కార్మికుల జీవన వసతులను గురించిన ఆందోళనకు ఆ నాటకాలు కేంద్రంగా నిలిచాయి. ఇవ్వాళ ఆందోళనే ప్రధాన ధ్యేయంగా ప్రదర్శించే ప్రచార నాటకాలన్నీ యీ కోవకు చెందినవిగానే పరిగణించాలి. చాలా ఆధునిక వీధి నాటకాలు ఇటువంటివే! పాశ్చాత్య వృత్తినాటకరంగంలో మేయర్‌హోల్డ్, పిస్కేటర్, బ్రెఖ్ట్ వంటి ప్రఖ్యాత దర్శకులను ఈ రకం నాటకాలు ప్రభావితం చేశాయి.

**agon** పోటీ

A Greek term meaning "contest". In Greek drama it refers to a debate or argument between two characters : one who argues in favour of the problem is called a '**pro**tagonist' and one against it is the '**anta**gonist'.

గ్రీకు నాటకంలో ఉండే ప్రధానమైన సంఘర్షణ. రెండు విభిన్నమైన దృక్పథాల మధ్య ఉండే పోటీ. 'ప్రొటాగొనిస్ట్, ఆంటాగొనిస్ట్' అనేమాటలు నాయక , ప్రతినాయక పదాలకు సమానార్థాన్నిచ్చే ఆంగ్ల పదాలు. ఈ రెంటికీ మూలపదం agon – సంఘర్షణ. సంఘర్షణకు అనుకూలంగా ఉండి నాటకాన్ని తన లక్ష్యం వైపుకు నడిపించుకొని తీసుకుపోయేవాడు నాయకుడనీ, లక్ష్యానికి ప్రతిగా నడిచేవాడు ప్రతి నాయకుడనీ అంటారు. గ్రీకుల కాలంలో ఇద్దరు నాటక కవుల మధ్య ఉండే 'పోటీ'ని కూడా *agon* అనే అనేవారు.

**aisle** మధ్య దోవ

A passage between two rows of seats. British: ***gangway.***

నాటకశాలలో ప్రేక్షకులు కూర్చొనే రెండు వరుసలకు మధ్యగా వుండే దోవ. దీనినే బ్రిటిష్ పరిభాషలో 'గాంగ్ వే' అంటారు.

**al fresco** ఆరుబయలు ప్రదర్శన

From Italian: "in the fresh (air)." An entertainment in the open air.

ఇటలీలో ప్రారంభమైన ఆరుబయలు ప్రదర్శనలు. రానురాను ఐరోపా అంతటా ప్రజామోదాన్ని పొందాయి.

**alarums and excursions** హాహా కారాలు

Two devices employed in Elizabethan drama; 'Alarum' (present-day 'alarm') is the off stage noises of gunshots and noises whereas 'Excursions' are on-stage representations of a fight by a few soldiers - both terms used to suggest battles and military encounters.

పాశ్చాత్య నాటక ప్రదర్శనల్లో ఉపయోగించే రెండు రంగస్థల పద్ధతులు. నేపథ్యంలో వినిపించే అరుపులు, కేకలు, తుపాకి శబ్దాలు మొదలైనవి 'హాహాకారాలు'. రంగస్థలం మీద నలుగురైదుగురు చేసే విన్యాసాలు, యుద్ధరంగాన్ని సూచించే ఏ రకమైన శారీరక విన్యాసాలైనా 'కత్తియుద్ధాలు'. యుద్ధ వాతావరణాన్ని సృష్టించడానికి ముందు నేపథ్య హాహాకారాలు ప్రారంభమై తరువాత రంగస్థలం మీద కత్తి యుద్ధాలు దృశ్యమానమవుతాయి.

**alienation** భావ నిరపేక్షత; తాదాత్మ్య విచ్ఛిత్తి

See ***alienation effect, below.***

**alienation effect** భావ నిరపేక్షతా సిద్ధాంతం, తాదాత్మ్య విచ్ఛిత్తి సిద్ధాంతం

A theatrical device, or series of such devices, designed by Brecht to make the spectators see the world with fresh eyes, 'as though he were seeing for the first time' so that 'the familiar should become strange'. Brecht opposed the traditional idea of the theatre as a place where the audience is mesmerized into an illusion of reality. Brecht's intension in using such means as non-naturalistic acting, stylized sets, film-projections, non-identification of the actors with their parts, etc., was to arouse the spectator's critical faculties so that they would learn from what they saw in the theatre. Hence ***aliention theory.***

బెర్టోల్డ్ బ్రెష్ట్ ప్రపంచించిన "కావ్యనాటక" సిద్ధాంతంలో ప్రధాన సూత్రం తాదాత్మ్య విచ్ఛిత్తి. సంప్రదాయ నాటక సిద్ధాంతం ప్రకారం నాటకశాలలో ప్రేక్షకులకు తాదాత్మ్యం కలిగించి వాస్తవమని భ్రమ కలిగించేదే నాటకం అనే సూత్రానికి భిన్నంగా ప్రేక్షకునికి కలిగే తాదాత్మ్యతను ఛేదించి, నిరంతరం యిది నాటకమని జ్ఞప్తికి తెస్తూ, ఇందులో ఇమిడివున్న నైతిక రాజకీయ సంఘర్షణల ఆంతర్యాన్ని ప్రేక్షకుడు గ్రహించే విధంగా చేయడం ఈ సూత్ర లక్ష్యం. ప్రేక్షకుడు నాటక కథావస్తువును విమర్శనాత్మకంగా విశ్లేషించుకోవాలంటే ఆ వస్తువుతో అతడు తాదాధ్యం చెందకూడదంటాడు. దీనికి గాను బ్రెష్ట్ ఎన్నో నాటకీయ పద్ధతులను ఎన్నుకున్నాడు. పాటలు, నృత్యాలు, కథనాలు, సినిమాలోని చిన్న చిన్న దృశ్యాలను తెరమీద చూపడం, స్లయిడ్లు – మొదలైన సాధనాల ద్వారా ఎప్పటికప్పుడు పాఠకుడిని నాటకంలో తాదాత్మ్యం చెందకుండా చేస్తూ నాటక కథను పరాశ్రయ పద్ధతిలో చూడగలిగే విమర్శక దృష్టిని అలవడేటట్లు చేయడం తాదాత్మ్య విచ్ఛిత్తి ధ్యేయం. ఆ విధంగా నాటకంలో జరుగుతున్న విషయాలను బయటి ప్రపంచంలో జరిగే విషయాలతో పోల్చి చూసి, నిజనిజాలను గురించిన గుణ నిర్ణయం ప్రేక్షకుడు చేయగలడని బ్రెష్ట్ భావన.

**allegory** అన్యాపదేశం, అన్యాపదేశ రచన

A story, play, poem, picture or any other work in which the characters and events represent particular qualities or ideas related to morality, religion or politics. Thus it is a method of representation in which a person, abstract idea or event stands for itself and also for something else. Examples are aplenty : Bunyan's *Pilgrim's Progress* and Spenser's *Fairie Queene.* All morality plays belong to this genre.

ఒక నాటకం, కావ్యం, కథ, చిత్రం – ఏరకమైన రచనలోనైనా పాత్రలు, సంఘటనలు నైతిక, రాజకీయ, మతసంబంధమైన భావాలను అంతర్లీనంగా కలిగి వుండడం. ఒక వ్యక్తిని, ఒక సంఘటనను, ఒక అమూర్త భావాన్ని చిత్రించేటప్పుడు పైకి కనిపించే బాహిరార్థం ఒకటి, దానికి సమాంతరంగా రచయిత భావించిన అంతరార్థం ఒకటి – ఈ రెండూ స్ఫురిస్తే దానిని అన్యాపదేశం అంటారు. నైతిక నాటకాలన్నీ (మొరాలిటీ ప్లేజ్) అన్యాపదేశ నాటకాలనే చెప్పవచ్చు.

**allegorical drama / play** అన్యాపదేశ నాటకం

In drama the treatment of the characters either through personification or symbolism. See ***allegory.***

నాటకంలో పాత్రల్ని ప్రతీకలుగా, అన్యాపదేశంగా చిత్రిస్తే దానిని 'అన్యాపదేశ నాటకం' అంటారు. పైకి కనిపించే అర్థమూ నాటకంలో రచయిత ఆశించిన అంతరార్థమూ – రెండూ ఒకే భావాన్ని ఆసాంతం ప్రతిబింబిస్తే దానిని అన్యాపదేశ నాటకం అనవచ్చు. పాశ్చాత్య దేశాలలో మధ్యయుగంలో వచ్చిన నైతిక నాటకాల (morality plays) లోని మరణం (Death), దయ (Charity), కరుణ (Pity) వంటి పాత్రలు అన్యాపదేశ పాత్రలు. ఎవ్విరి మ్యాన్ (*Everyman)* అనే మధ్యయుగ కాలం నాటి ఆంగ్ల నాటకం ఈ కోవకు చెందినది. బ్రెఖ్ట్ రాసిన *The Irresistible Rise of Arturo Ui* ఈ తరగతికి చెందిన ఇటీవలి నాటకం.

**alliteration** అనుప్రాస

A device commonly used in poetry and occasionally in prose: the repetition of an initial sound in one or more words. Though intended to be ornamental, in dramatic prose or poetry, it strengthens the rhetorical emphasis.

కవిత్వంలో (అప్పుడప్పుడు గద్యంలో కూడా) ప్రథమంలో వాడిన అక్షరాన్నే తిరిగితిరిగి వాడడం. చాలాసార్లు అలంకార ప్రాయమే అయినా, కొన్ని సన్నివేశాలలో అది సంభాషణా సౌష్టవాన్ని సూచిస్తూ వాచిక విధానంలో పటుత్వాన్ని సాధించడానికి అవకాశం యిస్తుంది.

**aloud** ప్రకాశముగా

An old conventional distinction between a soliloquy and speaking aloud. In the former a character speaks to himself or herself and speaks loudly to other characters. This authorial direction is to distinguish between the two.

ఒక పాత్ర కొన్ని భావాలను స్వగతంలో చెప్పి, ఆ తరువాత పక్క పాత్రలతో 'ప్రకాశముగా' మాట్లాడడం. ఇది రచయిత పాత్రలకు సూచించే నిర్దేశం. అయితే వాస్తవిక నాటకాల ఆవిర్భావంతో 'స్వగతాలు' అస్తమించడం వల్ల 'ప్రకాశముగా' అనే మాట అవసరాలు కూడా అంతర్థానమయ్యాయి.

**altar** పూజాస్థలం

In the Greek theatre the altar was a sacred place which stood in the middle of the 'orchestra' where Dionysus was worshipped. Though Romans built two altars on the stage, they had no religious significance. In the religious theatre of the Middle Ages the altar was in existence but did not have the same sacredness attached to it.

'ఆల్టార్' అంటే లాటిన్ భాషలో పూజాస్థలం అని అర్థం. గ్రీకుల రంగస్థలం మధ్య వారు ఆరాధించే డయొనిసస్ అనే ప్రకృతి దేవుడిని నాటక ప్రారంభానికి ముందు అర్చించే పూజాస్థలం. దీనిని 'థైమీల్' అని కూడా అంటారు. నాటక ప్రారంభానికి ముందు రంగస్థల అధిష్టాన దేవతలను కొలవడం ప్రపంచం అంతటా ఉన్న ఒక సంప్రదాయం. తొలిరోజుల్లో ఈ పూజాస్థలం రంగస్థలానికి (ఈ రంగస్థలాన్ని 'ఆర్కెస్ట్రా' అని పిలిచేవారు) మధ్యలో ఉండేది. ఆ తరువాత ఆ పూజాస్థలం రంగస్థలం మధ్య నుంచి ఒక పక్కకు మార్చబడ్డది. రోమన్ల కాలంలో యీ పూజాస్థలం ఉండేదేగాని గ్రీకు నాటకరంగంలో దానికి వున్న మత సంబంధమైన ప్రాముఖ్యం ఉండేది కాదు. ఇక, మధ్యయుగంలో క్రైస్తవ నాటకాలకు పూజామందిరాలే (చర్చ్) రంగస్థలాలయినాయి. 'కార్పస్ క్రిష్టి' వంటి సంచార నాటకరంగాలు తాము ఎక్కడ రంగస్థలాన్ని నిర్మించుకున్నా ఆ ప్రదేశంలోనే పూజాస్థలాన్ని కూడా ఏర్పాటు చేసుకొనేవి.

**alternate cast/alternation** ప్రత్యామ్నాయ/వైకల్పిక పాత్ర నిర్ణయం

The practice of casting actors to double in their roles if the group is small, in contrast with double casting.

ఒకే నాటకంలో ప్రతిపాత్రకు ఇద్దరు వ్యక్తుల్ని ఎంపిక చేయడం. ఒక రోజు ఒక బృదం మరొక రోజు వేరొక బృందం ప్రదర్శనలిచ్చే పద్ధతి.

**aluminium powder** అల్యూమినియం పౌడరు

A silvery powder used to give appearance of grey hair.

జుట్టును, మీసాలను, గడ్డాలను తెలుపు చేయడానికి ఉపయోగించే పౌడరు (గుండ).

**amateur** ఔత్సాహికుడు

A person who takes up to acting, not as a vocation, but out of interest. Hense ***amateur theatre*** and ***amateur theatricals.***

నాటకంలో వృత్తి ధర్మంగా కాక కేవలం ఉత్సాహం మేరకు మాత్రమే పాత్రధారణకు పూనుకునే ఔత్సాహిక నటుడు. దీనినుంచే 'ఔత్సాహిక నాటకరంగం' 'ఔత్సాహిక నాటక కార్యకలాపాలు' – అనే మాటలు వచ్చాయి.

**amateur theatre/amateur theatricals** ఔత్సాహిక నాటకరంగం/అశిక్షిత నాట్య కలాపం

Any form of dramatic activity in which those involved do not expect payment for the work.

నాటకంలో నటించడానికి ఎటువంటి జీతభత్యాలు తీసుకోని నటులతో నడిచే నాటకరంగం.

**American College Theatre Festival** అమెరికన్ విశ్వవిద్యాలయ నాటకోత్సవం

An anual competition of college and university productions in the U.S.

అమెరికాలో కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థుల మధ్య వార్షికంగా జరిగే నాటక పోటీలు. అవి కాలేజి నాటకరంగాలతో మొదలై రాష్ట్ర, ప్రాంతీయ, జాతీయ పోటీలుగా ముగుస్తాయి. అమెరికన్ థియేటర్ అసోసియేషన్ ద్వారా నిర్వహించబడే ఈ ప్రతిష్టాకరమైన నాటకోత్సవంలో ఉత్తమ నటబృందం, ఉత్తమ రచయిత, ఉత్తమ నటుడు, ఉత్తమ దృశ్యపరికల్పకులకు బహుమతులనిస్తారు.

**American National Theatre and Academy (ANTA)**

అమెరికన్ జాతీయ నాటక సంస్థ, యాంటా

Established by Congressional Charter in 1935, with the support of President Roosevelt, to develop drama in the USA and encourage serious theatrical activities; it is privately financed. It gives information about theatres, holds an annual congress, promotes new playwrights (Experimental Theatre 1948/49) and individual productions, sponsors US companies touring abroad and the visits of foreign companies to the USA.

1935లో అమెరికా అధ్యక్షుడు అమెరికన్ కాంగ్రెసు అనుమతితో అమెరికాలో, నాటకరంగ అభివృద్ధికోసం స్థాపించిన సంస్థ. ప్రయోగ నాటక ప్రదర్శనలకు సహాయం చేయడం, వార్షిక సమావేశాలు జరపడం, కొత్త నాటక రచయితలకు ప్రోత్సాహం యివ్వడం, అమెరికన్ నాటక సమాజాలను ఇతర దేశాలకు పంపడం, ఇతర దేశాల నుంచి అమెరికాకు నాటక సమాజాలను ఆహ్వానించడం వంటివి ఈ సంస్థ ముఖ్య కార్యక్రమాలు.

**American Theatre Wing** అమెరికన్ థియేటర్ వింగ్

The organization that conducts the prestigious Tony awards.

అమెరికాలో ప్రతిష్టాత్మకమైన 'టోనీ' పురస్కారాలను యిచ్చే సంస్థ.

**ampere** యామ్పియర్

The common unit of current or rate of flow of electricity.

విద్యుత్ పరిమాణాన్ని తెలియచెప్పే ప్రాథమికమైన కొలమానం.

**amphi theatre** వర్తులాకార రంగస్థలం

Usually applied to the Greek theatre, but properly applies to the Roman theatre, which was exactly semi-circular in form around a raised stage. Today the word is loosely used to describe any arena in which the spectators sit in a semi-circle of steepy raked seats with a stage at the bottom.

సాధారణంగా గ్రీకు నాటకరంగానికి అనువర్తింప చేసినా, రోమన్ల రంగస్థలాన్ని వర్ణించే పదం. ఆరుబయలు ప్రదర్శనలు, ఎత్తైన వేదిక చుట్టూ అర్ధచంద్రాకార రంగస్థలం, దాని చుట్టూ అర్ధచంద్రాకారంగా అంతకంతకూ ఎత్తుకు లేచే ఉత్థాన ప్రేక్షాగార పంక్తులు – ఇవీ యాంఫీ థియేటర్ లక్షణాలు. ఆరు బయలు రంగస్థలం కాకున్నా – ఎరీనా రంగస్థలం, దాని చుట్టూ వృత్తాకారంగా ఉండి క్రమోన్నతంగా నిర్మించబడిన ప్రేక్షాగారం ఉంటే దానిని యాంఫీ థియేటర్ అని పిలుస్తున్నారు.

**amplitude** (శబ్ద) విస్తృతి

Range and extent of the vibratory movement of sound.

శబ్దోత్పత్తిలో శబ్దంవల్ల జనించే తరంగాల ప్రకంపనం, విస్తృతి.

**anachronism** కాలదోషం

A chronological error. The representing as co-existent of events, ideas, scenes or usage of words that could not possibly be. Out of character, scenery or decoration or modern idioms of speech in a period play.

కాలక్రమాన్ని చూపడంలో నాటకంలో దొర్లిన దోషం. ఒక కాలానికి చెందని ఒక విషయాన్ని ఆ కాలంలో ఉన్నట్లో జరిగినట్లో చూపడం. ముఖ్యంగా పురాతన యుగ సంబంధి నాటకాలలో ఆధునిక విషయాలను – పాత్రలనయినా, భావాలనయినా, దృశ్యాలనయినా, భాషనయినా – చొప్పించడం. రోమన్ కాలం భూమికగా షేక్స్‌పియర్ రాసిన “జూలియస్ సీజర్” నాటకంలో “అదుగో! గడియారం మూడు గంటలు కొట్టింది” అన్నమాటలు ఒక ఉదాహరణ – రోమన్ కాలంలో గడియారాలు లేవు కనుక.

**anagnorisis** అభిథ, అభిజ్ఞ, గుర్తింపు

(Gk = recognition) A term applied to ancient Greek tragedy signifying the critical moment of recognition or discovery preceding the reversal of fortune for the protagonist. In comedy, anagnorisis leads to his success; in tragedy, it leads to his fall. See ***Climax, Crisis, Recognition.***

ఒక విషాద నాటకంలో అదృష్ట విపర్యయానికి ముందు నాయకుని పాత్రలో చూపే అభిజ్ఞ లేదా గుర్తింపు. (ఉదాహరణకు ఈడిపస్ తానెవరో తెలుసుకోవడం, అది అతని పతనానికి హేతువు కావడం). ఇది నాటకంలో అతిముఖ్యమైన ఘటనగా అరిస్టాటిల్ వర్ణించాడు. హాస్య నాటకాలలో యిటువంటి గుర్తింపు (అంతవరకు ఒక పాత్ర పూర్వచరిత్ర ఏమిటో తెలియకుండా అకస్మాత్తుగా అతనెవరో తెలియడం) నాయకుని విజయానికి దారితీస్తే, విషాదనాటకంలో అటువంటి గుర్తింపు అతని పతనానికి హేతువవుతుంది.

**analysis** విశ్లేషణ

The breaking up of a whole into its component parts and fundamental elements to examine the work more closely and find out relationships between one part and the other, and thereby to the whole. In drama, analysis includes a study of the plot, characterization, motivation, dialogue and setting.

ఒక సృజనాత్మక రచనను భాగాలుగా విడగొట్టడం, తద్వారా ఆ రచనను ఇంకా సునిశితంగా పరిశీలన చేస్తూ, ఒక భాగానికి మరొక భాగానికి లేదా యీ వేరు వేరు భాగాలకు నాటకం మొత్తానికి ఉండే పరస్పర సంబంధాన్ని నిర్వచించుకోవడం. నాటక విశ్లేషణ, ఇతివృత్తం, పాత్రచిత్రణ, పాత్రలకు ప్రేరకాలు, సంభాషణలు, దృశ్యచిత్రాలు మొదలైనవన్నీ పరిశీలించవలసి ఉంటుంది.

**Angel** దేవదూత

Term used to describe the financial backer of a theatrical production.

నాటక ప్రదర్శనకు ఆర్థిక సహాయం చేస్తూ నిర్మాతగా ఉన్న వ్యక్తికి ఈ పదం ఉపయోగిస్తారు.

**"angry young men"** ఆగ్రహ / కోపిష్ఠి యువత

A name given to participants in a literary movement in Britain in the 1950's. The usage was taken from John Osborne's play, *Look Back in Anger.*

1950లో ఇంగ్లండులోని ఒక సాహిత్యోద్యమంలో పాల్గొన్న సభ్యులను ఈ పేరుతో పిలిచేవారు. సంప్రదాయాన్ని విమర్శిస్తూ వర్తమాన అలసత్వధోరణులను విమర్శించే ఈ సాహిత్యోద్యమ పదం జాన్ ఆస్బర్న్ అనే ప్రఖ్యాత ఆంగ్ల నాటక రచయిత రాసిన "లుక్ బ్యాక్ ఇన్ యాంగర్"లో మొదటిసారి ప్రయోగించబడ్డది.

**antagonist** ప్రతి నాయకుడు; ప్రతి ద్వంద్వి

Character in opposition to the main character or protagonist of the play and interferes with his efforts to achieve a goal.

ప్రధాన పాత్రకు వ్యతిరేకంగా నాటక కార్యాన్ని అడ్డుకొనేవాడు. నాయకుడు లక్ష్య సాధనకోసం చేసే ప్రయత్నాలకు అడ్డు తగిలేవాడు.

**antecedent action** పూర్వ కార్యకలాపం, పూర్వ క్రియా వ్యాపారం

Events that took place before the beginning of action in a play. Such action, which is to be exposed to the viewer, is done either through pieces of dialogue, a flashback or through exposition.

నాటక కార్యం ప్రారంభం కావడానికి ముందు కథలో జరిగిన ప్రధాన కార్యకలాపం. ఈ కార్యకలాపాలను ప్రేక్షకులకు తెలియచెప్పడానికి ప్రస్తావనను, ఇతర పూర్వ స్మరణ సంభాషణలను చొప్పిస్తాడు రచయిత.

**anticipatory scene** అనివార్య రంగం

A scene which the audience surmise should form a part of the play, basing upon the earlier development of the plot.

ప్రేక్షకులు నాటక గమనాన్ని బట్టి ఒక రకమైన సన్నివేశం తప్పకుండా వుండి తీరాలని నిర్ణయించుకునే సన్నివేశం లేదా రంగం.

**anti-climax** ప్రతికర్ష

The action following the climactic movement in the play, resulting in a reduction of tension.

నాటకంలో పరాకాష్టకు తరువాత వచ్చే సంఘర్షణాత్మక సన్నివేశం. నాటకంలో ఉత్కర్ష బలవత్తరంగా ఉంటే ఆ సంఘర్షణను నాటకం ముగింపు వైపుకు నడపడంలో దానిని ఒక్కసారిగా అవరోహణ స్థితిలో కిందికి దించక క్రమక్రమంగా ముగింపు వైపుకు తెస్తాడు రచయిత. పరాకాష్టకు, అవరోధాలను ఛేదించి ముగింపు వైపుకు నాటకాన్ని నడపడానికి మధ్యలో ఉండే దశ 'ప్రతికర్ష'. నాటకం ఉత్కర్ష స్థితి నుంచి పడిపోయినప్పుడు యీ పదాన్ని వాడుతున్నారు.

**anti-hero** వైరుధ్య నాయకుడు

A protagonist who possessed none of the qualities commonly attributed to the traditional hero - such as bravery, honesty and unselfishness.

సంప్రదాయ నాటకాలలోని నాయకులలో కనిపించే ధైర్య సాహసాలు, నిజాయితి, స్వార్థ రాహిత్యం వంటి లక్షణాలు లేని నాయకుడు. ఉదాహరణకు ఆర్థర్ మిల్లర్ రాసిన "డెత్ ఆఫ్ ఎ సేల్స్‌మన్" నాటకంలోని విల్లీ లోమన్ పాత్ర.

**anti-masque** ఆభాస, కరాళ నాటకం

A comic counterpart of the masque proper in Elizabethan times, the hearty, jovial humour of the former relieving the excess lavishness and sweetness of the latter. Both were generally presented on the same occasion, the masque by members of the aristocracy, the anti-masque by actors hired from the public theatres.

ఎలిజబెత్ కాలంలో ఉన్నత వంశీయులు కరాళాలు ధరించి ప్రదర్శించే ప్రేమ, కాల్పనిక నాటకాలకు భిన్నంగా పబ్లిక్ నాటక సంస్థలలో పనిచేసే వృత్తి నటులను వేతనాల మీద కుదిర్చి వారిచేత ఆడించే హాస్యనాటకం. కరాళ నాటకం జరిగే రోజుల్లోనే దీనిని కూడా ప్రదర్శించేవారు.

**antistrophe** ప్రతి–బృంద గానం

The second part of the choral ode, after the strophe and before the epode in Greek drama.

మూడు భాగాల గ్రీకు నాటకాల బృందగానంలో రెండవ భాగాన్ని ఈ పేరుతో పిలుస్తారు. మొదటి బృందగానం స్ట్రోఫే. రెండవది యాంటీ స్ట్రోఫే. మూడవది ఈపోడ్. మొదటి బృందగానంలో బృందగాయకులు కుడి నుంచి ఎడమ వైపుకు తిరుగుతూ గానం చేస్తే ప్రతిబృంద గానంలో ఎడమ నుంచి కుడికి నాట్యం చేస్తూ బృందగానం చేస్తారు.

**applause** ఉత్సాహ ప్రకటన, ప్రశంస, చప్పట్లు

Approval, clapping, acclaim, the cheers of the spectators expressing their endorsement. See ***claque.***

తమకు నచ్చిన సన్నివేశానికో, నటనకో లేదా ఏదో ఒక అంశానికి ప్రశంసాత్మకంగా ప్రేక్షకుల నుంచి వచ్చే ఆనంద ఉత్సాహ ప్రకటన.

**appropriate movement** యథోచిత చలనం

Movements of the actors on the stage that are suitable, fitting and proper to the nature of the characters. The movements must reflect the true nature of characters. They illustrate, expand and illuminate character potrayal.

పాత్ర లక్షణాలకు అనుగుణమైన గతిచలనం. రంగస్థల చలనాలు పాత్రను అనుసరించి, ఆ పాత్ర స్వభావాన్ని, అంతస్థును, మానసికోద్వేగాన్ని బట్టి నిర్ణయించబడతాయి. అటువంటి చలనాలు పాత్రను నిర్వచిస్తాయి, విశదీకరిస్తాయి, ఉత్తేజితం చేస్తాయి.

**Apollonian** అపోలోనియన్

A term used by Nietzsche to denote the rationality and control in a work of art. The term is akin to classicism and opposed to the word Dionysian.

19వ శతాబ్ది జర్మన్ వేదాంతి, విమర్శకుడు ఫ్రెడరిక్ నీచే ప్రయోగించిన ఈ పదం ఒక కళాత్మక సృష్టిలోని తార్కికతను, సంయమనాన్ని నిర్వచిస్తుంది. పురాతన గ్రీకుల సంప్రదాయ నాటక సాహిత్యాన్ని వర్ణించడానికి నీచే ఈ పదాన్ని వాడాడు. దీనికి ప్రతిగా 'డయోనీషియన్' అన్న పదాన్ని సృజనాత్మకతలోని కాల్పనికతను నిర్వచించడానికి ప్రయోగించాడు.

**apron** రంగపీఠం, రంగాగ్రం

The area of the stage in front of the curtain line ; also called *forestage.*

ప్రధాన యవనికకు ముందున్న రంగస్థల భాగం. రెస్టొరేషన్ కాలంలోను, 19వ శతాబ్దం తొలి దశాబ్దాలలోను ఈ ముందు భాగమే ప్రధాన రంగస్థలంగా ఉండేది. ఆధునిక తోరణ రంగస్థలాలలో రంగపీఠం అంటూ ఉండనే ఉండదు.

**apron stage** పాదప రంగస్థలం

An apron stage is one having an extended apron. This frequently means less depth behind the proscenium. In the Restoration and the 18th c. English theatre this was the main acting area.

రంగతోరణానికి ముందున్న భాగాన్ని పాదప రంగస్థలం అంటారు. ఒకప్పుడు ఇది విస్తృతంగా ఉండి నిడివి ఎక్కువగా ఉండడంతో దీనినే ప్రధాన రంగస్థలంగా వాడేవారు. ఇప్పుడు రంగతోరణం ముందు ప్రత్యేకంగా రంగస్థల కార్యకలాపాలకు చోటు ఉండదు.

**arbor** చెక్కీ

Part of counterweight system; frame for supporting weights. See ***scenery.***

ప్రతిభార పద్ధతిలో భాగం. బరువులను మోయడానికి ఉపయోగించే ఒక చెక్కీ.

**arch** తోరణం

1. Short for ***proscenium arch.***

2. An opening in a piece of scenery, representing an arch or a space of some other shape intended to remain empty or to be filled with a door, a window, or the like.

1. ఆధునిక పట-చట్ర (పిక్చర్ ఫ్రేం) రంగస్థలంలో (దీనినే తోరణ రంగస్థలం అంటారు) మూడు పక్కల ఒక గృహాంతర్భాగాన్ని సూచిస్తూ గోడలుంటాయని, నాలుగవ గోడగా ముందు తెర ఉపయోగిస్తుంది అన్న భావనతో యవనిక తొలగించగా ఏర్పడిన ఖాళీ భాగాన్ని "రంగద్వార తోరణం" లేదా "తోరణం" అంటున్నారు.

2. దృశ్య చిత్రంలో తోరణం ఆకారంలో కొంతభాగాన్ని మరొక చట్రం బిగించడానికి వీలుగా వదిలివేసిన ఖాళీస్థలం; ఇక్కడ ద్వార చట్రం, కిటికీ చట్రం వంటివి బిగిస్తారు.

**archetypal character** మూలరూప పాత్ర, ప్రాతినిధ్య పాత్ర

A character who represents a large group of people. An archetypal character grows and changes unlike a stock character.

'ఆర్కెటైప్' అనే మాటకు ఆదిరూపమని, తొలి విధానమని, దేని నుంచి మిగిలిన రూపాలన్ని ఆవిర్భవిస్తాయో ఆ మూలరూపమని అర్థం. ఉదాహరణకు క్రీస్తు శిలువ మానవాళి పడుతున్న బాధలకి, దుఃఖానికి మూలరూపమనీ అంటారు. 'యూంగ్' అనే ప్రఖ్యాత మనోవిజ్ఞాన శాస్త్రవేత్త నిర్వచనంలో ఈ మాట మానవునిలో ఉండే సామూహిక సుప్త చేతనానికి పర్యాయపదం. ఉదాహరణకు సొఫోక్లిస్ 'ఈడిపస్' నాటకంలో అంధత్వం, పితృ, భాతృ వధలు – అనే అంశాలన్నీ మానవ జీవిత మార్గాన్ని ప్రతిబింబించే మూలరూపాలుగా నిర్వచిస్తారు. ఈవిధంగా చూస్తే సొఫోక్లిస్ నాటక నాయకుడు ఈడిపస్ మానవజాతికి ప్రాతినిధ్య పాత్ర. అందువల్ల మూలరూప పాత్రలంటే మానవులు తమ జీవితాలలో అనుభవించే తీవ్ర ఉద్వేగాలకు మూలభూతమై ప్రాతినిధ్యం వహించేటంతటి అనుభవాలను చూపే పాత్ర అని నిర్వచించుకోవచ్చు.

**architectural setting** నిర్మాణశీల దృశ్యబంధం

See ***architectural stage,*** below.

**architectural stage** నిర్మాణశీల రంగస్థలం

A setting composed of massive structures; a formal sculptured setting. The playing space with a permanent architechrual composition, normally made up of steps, ramps, and platforms, that remains unchanged for different plays and scenes in plays. The description can also apply to the stage of the Greek, Roman, and Elizabethan theatres with their formal permanent construction.

భారీ నిర్మాణాలతో కూర్చిన దృశ్యబంధం. రంగస్థలం మీద భారీ నిర్మాణాకృతులతో తయారుచేసిన మెట్లు, కొయ్యబల్లలు, వినూత్న తలాలలో ఉండే వేదికలు మొదలైన పరికరాలతో స్థిర నిర్మాణ సంయోజనం గల రంగస్థలం. రంగానికి రంగానికి దృశ్యబంధ విధానంలో కొద్ది మార్పులు చేస్తూ నేపథ్య భారీ నిర్మాణాన్ని అలాగే ఉంచుతూ ప్రదర్శించే నాటకరంగం.

**archon** ప్రధాన న్యాయనిర్ణేత

The chief magistrate of a Greek City State who, with his ten assistants, was responsible to select plays from among those submitted to him to be performed during the Dionysian festivals. He would also assign each playwright a chorus and a choregus.

క్రీ.పూ. నాలుగవ శతాబ్దంలో గ్రీకు నగర పరిపాలకుడు. అతని ఆధ్వర్యంలోనే డయోనీసియా నాటక పోటీలు జరిగేవి. పదిమంది సహాయకుల సాయంతో తమకు ప్రతిపాదించిన నాటకాలలో నుంచి పోటీలలో పాల్గొనే నాటకాలను ఎంపిక చేయడం, ఎన్నుకోబడిన నాటకకర్తలకు, గాయకబృందాలకు, ఆ బృందాల నాయకులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడం ఈయన పని.

**archway** తోరణద్వారం

A flat with an arch opening.

తోరణ ద్వారాన్ని సూచించేవిధంగా తెరిచి ఉంచే ఒక చట్రం.

**arc lamp/ arc light** ఆర్క్ లాంప్/ఉజ్వల గురి దీపం

A spotlight that has for its source an electric current arcing between two carbon rods. The term is often misapplied to mean any brilliant light.

రెండు కార్బన్ కడ్డీల మధ్యగా విద్యుత్తును పంపే ఏర్పాటుగల గురి దీపం. సాధారణంగా కాంతివంతమైన ఏ రంగదీపాన్నైనా ఇదే పేరుతో పిలుస్తారు. తక్కువ సాంద్రత గల గురి దీపాలు డైరెక్ట్ కరెంటును వాడుతూ చప్పుడు చేస్తాయి. కాని ఎక్కువ సాంద్రత వున్న ఈ ఉజ్వల గురి దీపాలు చప్పుడు చేయకుండా త్వరితగతిన చేసే మార్పులకు నిలుస్తూ ఉపయోగపడతాయి. కాంతివంతమైన ఏ దీపానికైనా యీ పదాన్నే వాడతారు కాని అది సరికాదు.

**area** అభినయం స్థలం, అభినయక్షేత్రం

A portion of the stage for playing a scene. Areas are such locations as Stage Right, Stage Left, Stage Centre and so on. Same as ***acting area.***

రంగస్థలం మీద ఒక రంగాన్ని ప్రదర్శించడానికి ఉపయోగించే స్థలం. ఈ అభినయ క్షేత్రాలను భౌగోళికంగా ఆరు భాగాలుగా గాని, తొమ్మిది భాగాలుగా గాని చేస్తారు. “పై ఎడమ, కింద కుడి” మొదలైనవి. వివరాలకు 'stage geography' అనే ఆరోపం కింద చూడండి.

**area lighting** క్షేత్రదీపనం

Lighting designed for separate areas as designed by the director and as designed by the lighting designer. Areas indicate separate locales in the play.

రంగస్థలాన్ని కొన్ని క్షేత్రాలుగా (ప్రత్యేక విభాగాలుగా) చేసి ప్రతి విభాగాన్ని ఒక నాటక ప్రదేశంగా నిర్ణయించడం పరిపాటి. అటువంటి వేరువేరు క్షేత్రాలకు అనువుగా చేసే దీపనం – క్షేత్రదీపనం. దీప పరికల్పకుడు ఈ ప్రత్యేక క్షేత్రాలకు చేసే దీపనాన్నే – అవసరం అయితే – మొత్తం రంగస్థలాన్నే ఒక క్షేత్రంగా వాడినప్పుడు అన్ని క్షేత్రాలకు వేరువేరుగా చేసే దీపనంతో సమన్వయం చేసుకోవాలి. ఒక్కొక్క క్షేత్రం నాటక దృశ్యం జరిగే ఒక్కొక్క ప్రదేశంగా గుర్తిస్తారు.

**arena** వృత్తాకార నటక్షేత్రం, ఎరీనా

See ***arena theatre.***

**arena stage** వృత్తరంగస్థలం, ఆవృత రంగస్థలం

See ***arena theatre.***

**arena theatre** వృత్త నాటకశాల, ఆవృత నాటకశాల

(Lat. - *Sand, Sandy Place*). An auditorium with seats arranged on at least three sides of a central stage. Also called ***theatre-in-the-round*** or ***central staging.*** Productions staged for arena theatres require an entirely different approach to setting, acting, and directing from that used for proscenium stages. Scenery is kept to a minimum and attention is focused more intensively on the actor, who is seen at very close range

and from several angles at once. Acting in these circumstances must be on a smaller scale, and directorial emphasis is shifted from the framed pictures of proscenium staging to the nuances of the relationships between the characters.

లాటిన్‌లో 'ఎరీనా' అనే మాటకు 'ఇసక' లేదా 'ఇసక ప్రదేశం' అని అర్థం.

అభినయక్షేత్రం చుట్టూ కనీసం మూడు పక్కలా ప్రేక్షకులు కూర్చునే నాటకశాల. ఇటువంటి నాటకశాలలో చాలా వైవిధ్యం కనబడుతుంది. దీనినే "థియేటర్-ఇన్-ది-రౌండ్" లేదా "సెంట్రల్ స్టేజింగ్" అంటారు. చుట్టూ వున్న ప్రేక్షక ఆసనాలు ఒక వరుసకన్న మరొక వరుస ఎత్తుగా ఉండేటట్లు అమర్చడం, మధ్యదారుల్లో నుంచి నటీనటులు మధ్యలో ఉన్న రంగస్థలం మీదకు ప్రవేశించడం, రంగస్థలం గుండ్రంగానో లేక నలుచదరంగానో ఉండడం వంటివి ఈ రంగస్థలం ప్రధాన లక్షణాలు. ఇటువంటి రంగస్థలాలలో నాటక ప్రదర్శనా విధానం మామూలు నాటక ప్రదర్శనలకన్న అన్ని విధాలా భిన్నంగా ఉంటుంది. దృశ్య బంధాల అమరిక, నటన, దర్శకత్వం - అన్నిటా వైవిధ్యం. దృశ్య చిత్రాలు తక్కువగా ఉండి బహుకోణాల నుంచి దర్శించే వీలున్న నటుడి మీద దృష్టి ఎక్కువగా ఉండడం వలన పట-చట్ర రంగస్థలంలో కన్న నటీనటుల పరస్పర సహకారం మీద నాటక ప్రదర్శన ఆధారపడి ఉంటుంది.

**argument** సంక్షిప్త వివరణ

The summary of the theme, subject matter or plot of a play which precedes it, either in its printed edition, or on stage.

నాటక గ్రంథంలోకాని, నాటక ప్రదర్శనలోకాని నాటకానికి ముందు సమకూర్చే సంక్షిప్త కథావివరణ.

**Aristotelian drama** భ్రమాత్మక నాటకరంగం, అరిస్టాటిల్ పద్ధతి నాటకం

See ***illusionistic theatre.***

**Aristotelian unities** ఐక్యత్రయం

See ***unities.***

**Aristotelian six elements** "షడంశాలు" (అరిస్టాటిల్ చెప్పిన షడంశాలు)

Also called ***six elements of tragedy.*** In his ***Poetics*** Aristotle defines and discusses six elements in tragedy - viz., plot, character, diction, thought, music and spectacle.

విషాద రూపకంలోని ఆరు అంశాలు. అరిస్టాటిల్ తన "కావ్య శాస్త్రం"లో నిర్వచించి, విశ్లేషణ చేసిన ఈ ఆరు అంశాలు: ఇతివృత్తం, పాత్రచిత్రణ, భాషా ప్రయోగం, కథా వస్తువు, సంగీతం, దృశ్యం. రాను రాను ఈ ఆరు అంశాలను కేవలం విషాద నాటకానికే పరిమితం చేయక ఇతర రకాల నాటకాలకూ, కావ్యాలకు, నవలలకు కూడా అనుసంధానం చేశారు విమర్శకులు.

**arras** తెరగుడ్డ

1. A drape curtain loosely suspended across the stage.
2. In Elizabethan theatre, a curtain used to screen the inner stage or serving as a wall hanging or a temporary traverse.

1. కేవలం గుడ్డలతోను, దానిచుట్టూ బిగించిన చట్రాలతోను తయారుచేసిన తెర. దీనిని కావలసిన చోట వేళ్ళాడదీయడం ద్వారా తాత్కాలిక అవసరాల కోసం వాడతారు.
2. ఎలిజబెతాన్ నాటకరంగంలో ఒక ఆంతర రంగస్థల భాగాన్ని (ఇన్నర్ స్టేజ్) సూచించడానికి ఉపయోగపడే గుడ్డతెర. ఒక్కొక్కప్పుడు చెక్కతో చేయబడ్డ అడ్డుచట్రాన్ని వాడినా దానిని 'ఆరాస్' అనడమే ఆనవాయితీ.

**"art for art's sake"** "కళ కళ కోసమే"

An aesthetic doctrine originally conceived by the French novelist, Gautier (with his *l'art pour l'art*) which defends "pure" beauty of craft and style to the general exclusion of realistic ideas or utility. Maeterlinck was a dramatic exponent of this theory, as was Oscar Wilde.

సాహిత్య శాస్త్రంలో ఒక సిద్ధాంతం. ఫ్రెంచి నవలాకారుడు గాషియర్ కోపంతోను, విసుగుతోను ప్రతిపాదించిన సిద్ధాంతం. సాహిత్యంలో శైలి, రూపం, సంవిధానం – ఇవే ముఖ్యం. కాని వాస్తవికత, దాని సాంఘిక స్పృహ ముఖ్యం కాదని దీని తాత్పర్యం. మేటర్‌లింక్, ఆస్కార్ వైల్డ్ వంటి రచయితలు యీ సిద్ధాంత తత్వాన్ని తమ నాటకాలలో ప్రయోగించారు.

**articulation** విస్పష్ట వాచికం, వాచిక స్పష్టత

The art of speaking clearly in a theatre. Correct breathing and control of the tongue are essential for an artist if he has to reach the last row. Under ***articulation,*** come ***modulation***, ***intonation***, ***inflection*** and the all-important ***pitch***.

నాటక ప్రదర్శనలో స్పష్టంగా సంభాషణలను పలికే పద్ధతి. క్రమబద్ధమైన ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, నాలికను వాడడంలో నియంత్రణ, మెళుకువలు నటుడి స్పష్టోచ్చారణకు ప్రధాన అవసరాలు. స్వరదోళనం (modulation), ఊనిక (sterss), గతి వేగం (pace), ధ్వని స్థాయి (pitch) – ఇవి అన్నీ స్పష్టోచ్చారణలో భాగాలే.

**artificial comedy** కృత్రిమ హాస్య నాటకం

A term sometimes used (as by Lamb) for comedy reflecting an artificial society, like the Comedy of Manners.

తెచ్చిపెట్టుకొన్న ప్రవర్తనారీతులతో కృత్రిమ జీవన విధానాన్ని ప్రతిబింబించే హాస్య నాటకం. ఈ పదాన్ని ఛార్లెస్ ల్యాంబ్ అనే ఆంగ్ల విమర్శకుడు కామెడీ ఆఫ్ మ్యానర్స్‌ను ఉద్దేశిస్తూ మొదటిసారి ప్రయోగించాడు.

**artist** కళాకారుడు

One who practises or is skilled in any fine art. One who has the qualities of imagination and taste required in art.

తాను ఎంచుకున్న మాధ్యమంలో సృజనాత్మకంగా తన భావాలను వెల్లడించగలిగిన కళాకారుడు. కళాత్మకతకు సంబంధించిన అనేక విషయాలు – ముఖ్యంగా భావన, అభిరుచి, ప్రయోగాత్మకత వంటి లక్షణాలు కలిగిన వ్యక్తి.

**artistic achievement** కళాత్మక విజయం, ఉపలబ్ధి

Any creative endeavour artistically satisfying and becomes a trend setter.

ఏ సృజనాత్మక కళలోనైనా కళాకారుడు సాధించిన విజయం. అది తరువాతి తరాలకు మార్గదర్శకం అయ్యేటంతగా ప్రఖ్యాతి పొందడం.

**artistic failure** కళాత్మక వైఫల్యం

A play that misfires and is damned by all critics.

రంగస్థలంమీద విఫలమై, విమర్శకుల చేత తీవ్రంగా అభిశంసనలనందుకున్న నాటకం. దీనిని ఏ ప్రక్రియలో వైఫల్యం పొందినా వాడే అభిశంసన పదం.

**artistic success** కళాత్మక సాఫల్యం

An aesthetically pleasing play, praised by critics, but often fails to make money.

భావ, శ్రవ్య, దృశ్యాలనే మూడు అంశాలలోను ప్రేక్షకుల చేత, విమర్శకుల చేత కూడా అభినందించబడిన నాటకం. కళాత్మక సాఫల్యం ఉన్నా, ఆర్థిక సాఫల్యం లేదన్న భావన కూడా ఇందులో అంతర్గతంగా ఇమిడి వుంది.

**art theatre** కళాత్మక నాటకరంగం

A type of non-commercial theatre emphasizing certain artistic purposes - freedom for experimentation in design, presentation, script, etc.

వ్యాపార లక్ష్యంలేకుండా కేవలం కళాత్మక ప్రమాణాలకోసం శ్రమిస్తూ, వాస్తవికతకన్న నాటకీయ, ప్రదర్శక ప్రమాణాలకు విలువనిస్తూ వినూత్న ప్రయోగాలకు ఆలవాలమైన నాటకరంగం.

**asbestos/asbestos curtain** అగ్ని నిరోధక యవనిక

See ***fire curtain.***

**aside** అపవారితం

Words spoken by an actor to the audience so that the other characters on stage do not hear him. A theatrical convention.

సర్వులూ ఆమోదించిన ఒక నాటకనియమం. నాటకంలో ఒక పాత్ర రంగస్థలంమీద ఉన్న పాత్రలు వినకుండా నేరుగా ప్రేక్షకుల కోసం చెప్పే మాటల విధానం. ఇది హాస్య నాటకాలలో అధికం.

**asphaleian system** పాక్షిక ఉత్థాన పద్ధతి

A stage that is divided into sections, each of which can be raised or lowered individually by a hydraulic lift.

రంగస్థలాన్ని అనేక భాగాలుగా చేసి ఏ భాగం ఎప్పుడైనా పైకి లేచి, వేరుగా ఒక నటక్షేత్రంగా వుండడానికి వీలుగా హైడ్రాలిక్ యంత్రం ద్వారా అవసరమైనంత ఎత్తున అమర్చే పద్ధతి. ఈ పద్ధతిని పాశ్చాత్య దేశాలలోని ఆధునిక నాటకశాలల్లో ఎక్కువగా వాడుతున్నారు.

**assistant stage manager** సహాయ రంగస్థల నిర్వాహకుడు

A stage manager's general assistant, who checks properties and equipment, assembles cast and calls time for actors, supervises the curtain raising, etc.

రంగస్థలం నిర్వాహకునికి చేదోడు వాదోడుగా వుండి నాటక ప్రదర్శనలో ఆసాంతమూ సహాయపడే వ్యక్తి. అభ్యాసాల సమయంలో నాటక ప్రతిని పట్టుకుని పాఠ్యాన్ని అందించడం, సాంకేతజ్ఞులతో దర్శకునికి సమావేశాలు ఏర్పాటుచేయడం, నటీనటులకు అభ్యాసాల సమయాన్ని తెలియచెప్పడంతో పాటు రంగస్థల నిర్వాహకుడు అప్పగించే అన్ని పనులను నిర్వహించే సహాయకుడు.

**assonance** శృతిసామ్యం, శృతి సాదృశ్యం

A resemblance of sound in words or syllables. This applies to closely recurring vowel sounds.

పదాల్లో కాని, పద బంధాల్లో కాని శబ్ద సామ్యం. ముఖ్యంగా యీ సామ్యం అచ్చుల శబ్ద సామ్యం మీద ఆధారపడి వుంటుంది.

**assymetrical** అసమరూప

The quality or state of being uneven, not balanced. In literature, the term is often used unfavourably. However, in drama, especially when used as a technical term in stage design, it is referred to the quality of emphasizing one part of the stage with furniture and stage props that could be balanced by actors on the other side.

ఒక రచనలోని విభిన్న భాగాలలో సమతుల్యత లేకపోవడం. సాహిత్యంలో ఈ పదాన్ని 'అననుకూల పద్ధతి' గా విమర్శకులు పేర్కొంటారు. కాని నాటకంలో – ముఖ్యంగా దృశ్యపరికల్పనల్లో – సాంకేతిక పదంగా వాడినపుడు దీనని దృశ్య పరికల్పకుడు ఉపయుక్త విధానంగా భావిస్తాడు. ఈ పరికల్పనల్లో రంగస్థలం ఒకవైపు రంగపరికరాలతోను, వస్తువులతోను నింపి రెండవ భాగాన్ని నటీనటుల కార్యకలాపాలకు ఖాళీగా వదిలిపెడతారు.

**at leisure** విశ్రాంతిగా

Term for being unemployed in the theatre.

నాటకరంగంలో ఉద్యోగం లేనివాళ్లని సూచించే పదం (ముఖ్యంగా వృత్తి నాటకరంగంలో).

**atmosphere** భావస్థితి

1. The term is used to denote the overall effect of a creative work. It involves the dominant mood of a selection as evidenced by setting, dialogue and action.

2. The mood, the general emotional quality, of all or part of a dramatic piece or of its representation. Hence *atmospheric* lighting, scenery, etc.

1. ఒక సృజనాత్మక రచన మొత్తం – దృశ్యబంధం, సంభాషణలు, కార్యకలాపాలు – కలిపి పాఠకునిలో లేదా ప్రేక్షకునిలో కలిగించే భావస్థితి.

2. నాటకంలో కనిపించే ఉద్వేగ స్థితి. నాటకం మొత్తం మీద గాని లేదా ఒక రంగంలో గాని ప్రదర్శన మాధ్యమం ద్వారా సాధించే ఉద్వేగ భావన. Atmospheric lighting అంటే నాటకంలో ప్రబలంగా ఉన్న ఉద్వేగానికి అనువైన దీపనం చేయడం.

**atmospheric scenery/ setting** భావస్థితి ప్రధాన దృశ్య చిత్రం/దృశ్యబంధం

Scenery intended to produce a special emotional effect.

ప్రత్యేకమైన ఉద్వేగ స్థితిని తెలియపరచడానికి వీలుగా నిర్మించిన దృశ్యరచన. ఉదాహరణకు యూజీన్ ఓనీల్ రచించిన "డిజైర్ అండర్ ది ఎల్మ్స్" నాటకంలో చెట్లు ఇంటిమీదికి వాలినట్లు చూపడం విధి, ప్రకృతి ఆ ఇంటిలోని వ్యక్తుల జీవితాల మీద ఏవిధమైన ప్రభావం చూపుతున్నాయో భావనాత్మకంగా చూపించే దృశ్య రచన.

**at rise** దృశ్యారంభంలో, తెర ఎత్తగానే

An expression used to indicate what is happening on stage at the moment when the curtain first rises or the lights come up at the beginning of the play.

నాటక రచనలో రచయితలు వాడే పదం, తెరతీయగానే లేదా దీపాలు వెలగగానే నాటక లేదా అంక ప్రారంభంలో, రంగస్థలం మీద ఏం జరుగుతున్నదో, ఎవరెవరు ఏ విధంగా ఉన్నారో సూచించడం.

**attitude** వైఖరి, సంస్థితి

Manner, feeling and position with regard to a person, situation or tendency. As a technical term in theatre, it is used by Stanislavsky to denote an actor's disposition towards the character he portrays.

ఒక వ్యక్తి యెడ ప్రవర్తన, భావన. నాటకంలో ఒక పాత్ర ఇతర పాత్రల యెడ ఆవిష్కరించే వైఖరి. స్టానిస్లావిస్కీ తన సిద్ధాంతంలో వాడిన ఒక సాంకేతిక పదం. నటుడు తన పాత్రను ఆవిష్కరించడానికి తనకు తానుగా ఆ పాత్ర యెడ తీసుకునే దృక్పథం.

**audibility** వినికిడి, శ్రవ్యత్వం

The act of sounds reaching the hearers. One of the major components of an actor's potential throwing acorss his voice so that the audience would be able to understand the dialogue.

నటనలో నటుడు అనుసరించవలసిన ప్రధాన నియమాలలో ఒకటి. తాను ప్రేక్షకులకు వినిపించే విధంగా మాట్లాడడం నటుడి ప్రాథమిక కర్తవ్యం. తన స్వరాన్ని నాటకశాలలో కూర్చున్న చిట్టచివరి ప్రేక్షకునికి కూడా స్పష్టంగా వినిపించేటట్లు మాట్లాడడం నటనలోని ఒక ముఖ్యాంశం.

**audience** ప్రేక్షకులు, సామాజికులు

An assembly of hearers or spectators, the chief component in dramatic presentation.

ఒక ప్రదర్శనను చూడడానికి విచ్చేసే జనం. ఈ పదం ఎప్పుడూ బహువచనంలోనే ప్రయోగింపబడుతుంది (సామూహిక పదంగా వాడేటప్పుడు తప్ప). నాటక ప్రదర్శనాంశాలలో అతిముఖ్యమైన అంశం. మొదట్లో శ్రోతలు (ఆడియో అంటే వినడం కనక) అన్న అర్థంలో వాడబడినా రానురాను వినడం, చూడడం అనే కార్యకలాపాల కలయికతో ఆ మాటకు ప్రేక్షకులనే అర్థం స్థిరపడిపోయింది.

**audience attention** ప్రేక్షకావధానం

Attention constantly drawn both by the playwright and the actors to keep up the interest of the spectators in the play, a prime concern that every director must keep in mind.

నాటకం ఆసాంతం ప్రేక్షకుల అనురక్తిని ఆకట్టుకోవడం. నాటకంలో అనురక్తి ఉంటేగాని అవధానం కుదరదు. నాటక ప్రదర్శనకు ప్రప్రథమ ధ్యేయం ఇదేనని దర్శకుడు, నటులు నిత్యమూ మనసులో ఉంచుకోవాలి.

**audience interest** ప్రేక్షకానురక్తి

Audience interest is directly related to the attention that is constantly drawn both to the dramatic material and the acting potential. The 'interest curve' in the play is to be maintained so that the audience are kept constantly in suspense and surprise.

ప్రేక్షకుల అనురక్తి. నాటక విషయం మీద, నటుల ప్రతిభ మీద, దర్శకుని భావన మీద ఇది ఆధారపడి ఉంటుంది. దర్శకులు ఈ అనురక్తి ఆధారంగానే 'అనురక్తి రేఖ' (ఇంటరెస్ట్ కర్వ్) ను రేఖాచిత్రంగా గీసుకొని అందుకు తగినవిధంగా నాటక గతివేగాన్ని తగ్గించుకుంటూ లేదా హెచ్చించుకుంటూ నాటకాన్ని నడిపిస్తాడు.

**audience participation** ప్రేక్షక భాగస్వామ్యం

One of the elements that make drama a 'live' medium is the constant presence of the audience and its interaction with actors.

నాటకాన్ని "జీవంత"మైన మాధ్యమంగా నిర్ణయించే అంశాలలో ఒకటి. నాటక ప్రదర్శన ప్రేక్షకులు లేనిది సాధ్యం కాదు. నాటకానికి ఇతర మాధ్యమాలకు ఉండే ప్రధానమైన అంతరం – ప్రేక్షకులు నాటక ప్రదర్శనలో భాగస్వాములు కావడమే.

**audience response** ప్రేక్షక స్పందన

The most important concern underlying any theatrical enterprise. A positive response is what is aimed at by the playwright, actors, director and technical personnel.

నాటక ప్రదర్శన మధ్యలోగాని, చివరలోగాని ప్రేక్షకుల స్పందన ఎటువంటి నాటక ప్రదర్శనకైనా ప్రధాన లక్ష్యం. నాటక ప్రదర్శనలో పాలుపంచుకునే – రచయిత, నటులు, దర్శకుడు, సాంకేతిక నిపుణులు – అందరి లక్ష్యమూ ప్రేక్షకుల అనుభూతిపూర్వకమైన స్పందనే!

**audio** శబ్ద, శబ్ద సంబంధమైన

From a Latin word, *audiere*, meaning 'to hear', *audio* is a term for the sound portion of the theatre, radio or television. *Audio* is distinguished from *video*, a term referring to the transmission and reception of images.

నాటకంలోగాని, ఇతర మాధ్యమాలలో గాని శబ్ద విభాగాన్ని ఆడియో అంటారు. (దృశ్య విభాగాన్ని వీడియో అంటారు). 'ఆడియే' అనే లాటిన్ పదం నుంచి వచ్చిన ఈ మాటకు అర్థం 'విను'.

**audition** ఆడిషన్, వాచిక పరీక్ష

A hearing of the voices of intending actors for parts.

నాటకంలో నటించడానికి ఉద్యుక్తులైన నటులకు చేసే గాత్ర పరీక్ష. పాత్రల నిర్ణయానికి యీ పరీక్ష తప్పనిసరి. సంగీత నాటకాలలో ఈ పరీక్ష సంగీత, నృత్యాలకు కూడా వర్తింపచేయబడుతుంది. ఇచ్చిన సంభాషణలను పాత్రకు తగినంత ఉద్వేగపూర్వకంగా చదవడం ద్వారా నటుని గాత్రధర్మాన్ని, ఉద్వేగ ప్రకటనని దర్శకుడు బేరీజు వేసుకోవడానికి చేసే పరీక్ష.

**auditorium** ప్రేక్షాగారం, నాటకశాల

Though originally a place for hearing, now it is referred to an area in which the audience is seated during a performance. It may take any number of forms and shapes, from tiers of boxes to seats on all the four sides of the acting area.

మొదట 'వినడానికి రూపొందించిన ప్రదేశం' అనే అర్థంలో వాడబడినా, ఇప్పుడు ఒక ప్రదర్శనలో ప్రేక్షకులు కూర్చోనేశాలకు ఈ పదాన్ని వాడతారు. ఇది అనేక రూపాలలో ఉండవచ్చు. ఆరు బయలు నాటకశాల నుంచి వృత్త ప్రేక్షాగారం (Arena) దాకా అనేక పద్ధతుల్లో, అనేక రూపాల్లో విస్తరించింది. కాని దాని ప్రాథమికమైన లక్షణం – ప్రేక్షకుడు ప్రదర్శనను చూడడానికి ఉద్దేశించిన స్థలం – మాత్రం ఎవ్వరూ విస్మరించకూడదు.

**Augustan Comedy** ఆగస్టన్ హాస్య నాటకం

See ***Augustan drama,*** below.

**Augustan Drama** ఆగస్టన్ నాటకం

The English neo-classical drama and especially the tragedy, of the reign of Queen Anne or of a somewhat longer period from the late 17th through the early 18th centuries. Named for a period of literary excellence in ancient Rome.

ఆంగ్ల సాహిత్యంలో 'నూతన సంప్రదాయ నాటకం'. ముఖ్యంగా విషాద నాటకం. 'ఆనే' రాణి (Queen Anne) పరిపాలనా కాలంలోనూ, ఆ తరువాత 17, 18 శతాబ్దాలలోనూ వచ్చిన నాటక సాహిత్యం. రోమ్‌లో ఆగస్టన్ కాలంలో వచ్చిన ఉత్తమ సంప్రదాయ నాటకాలను తలపింపచేస్తుందన్న భావంతో ఈ పేరు వచ్చింది. ఈ కాలంలో వచ్చిన విషాద నాటకాలు అరిస్టాటిల్ పేర్కొన్న ఐక్యత్రయానికి సంకుచితమైన అర్థాన్నిచ్చి నాటక కాలం 24 గంటలకు మించి ఉండరాదని, నాటక స్థలం మార్పులు లేకుండా ఒకే ప్రదేశంలో ఉండాలనే నియమాలను అనుసరించింది. విషాద నాటకాలలో హాస్య సన్నివేశాలు వాటి ఉదాత్తతకు భంగం కలిగిస్తాయని భావించి ఆ విషయంలో షేక్స్‌పియర్ నాటకాలను కూడా తప్పు పట్టాయి. ఈ కాలం హాస్య నాటకాలు ప్రవర్తనాగత హాస్య నాటకాలు (కామెడీ ఆఫ్ మ్యానర్స్) గా ప్రసిద్ధికెక్కాయి.

**Augustan tragedy** ఆగస్టన్ విషాద నాటకం

See ***Augustan drama***.

**auleum** జారుడు తెర

The curtain introduced into the Roman theatre; unlike modern theatre curtains, it was dropped into a hollow recess placed toward the front of the stage. See also ***curtain.***

రోమన్ నాటక రంగంమీద పరిచయం చేయబడిన తెర. ఆధునిక కాలంలోని తెరల మాదిరిగా కాకుండా, ఆ కాలం తెర రంగస్థలం ముందు ఉన్న ఒక సన్నని ఖాళీ ప్రదేశంలోకి దింపబడేది.

**author's night** రచయిత సహాయ ప్రదర్శన

A benefit night, traditionally the third night of a production, the proceeds of which were given to the dramatist during the Restoration and 18th Century.

ఒక రచయిత సహాయార్థం ఆయన నాటకాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించే రాత్రి. పాశ్చాత్య దేశాలలో – ముఖ్యంగా రెస్టోరేషన్ యుగంలోను, 18వ శతాబ్దంలోను ఈ పద్ధతి అమలులో ఉండేది.

**auto transformer dimmer** ఆటో ట్రాన్స్‌ఫార్మర్ డిమ్మర్

See ***dimmer***.

**avant garde** ప్రయోగశీల, పురోగామి

**See *avant garde theatre,*** below.

**avant garde drama/ avant garde theatre** పురోగామి నాటకరంగం, ప్రయోగశీల నాటకరంగం

A term that is often synonymous with "experimental", used to suggest the future direction of certain theatrical styles; serves to contrast with main-stream or commercial drama.

సాధారణంగా ప్రయోగాత్మక నాటకాలకు సమానార్థకంగా వాడినా, అంతకు మించి భావి నాటక దిశానిర్దేశం చేసే నాటకాలను యీ విధంగా పిలుస్తారు. ఇది విడి నాటకాలకు కాక ఒక నాటక పద్ధతికి ఎక్కువగా వర్తించే పదం. వ్యాపార నాటకారంగానికి ప్రతిగా అభ్యుదయ కాంక్షిగా అటు భావనలోను యిటు ప్రదర్శనా పద్ధతిలోను ఒక కొత్త దిశను నిర్దేశించే నాటక విధానం.

**avista change** ప్రత్యక్ష పరివర్తనం

Shifting scenery in full view of the audience. See ***transformation scene***.

ప్రేక్షకులు చూస్తూ వుండగా రంగపరికరాలను, తెరలను మార్చడం. ఒక్కొక్కప్పుడు రంగసిబ్బంది అందరూ నలుపురంగు బట్టలతో మందకాంతిలో ఈ మార్పును చేయవచ్చు లేదా దీపన కాంతిలోనే మామూలు దుస్తులతో కూడా ఈ మార్పును చేయవచ్చు.

**axis** నటకోణం

The angle at which the actor stands in relation to the audience and other players.

నటుడు రంగస్థలం మీద నిలబడే తీరు. అటు ప్రేక్షకులకు కనిపిస్తూనే యిటు తోటినటులతో మాట్లాడుతూ ఉండడానికి అనువైన కోణం; నిలబడే వాలకం.

# B

**baby spot** లఘు గురిదీపం, పుంజదీపిక

A small spotlight containing a 250-watt bulb and having the other equipment of a spotlight. Baby spots are ordinarily used to cover special small areas on the stage from a distance of some 20 feet.

రంగస్థలం మీద కొద్దిపాటి ప్రదేశాన్ని, లేదా ఒక వ్యక్తి ముఖాన్ని మాత్రమే దీపనం చేసే చిన్న గురిదీపం. సాధారణంగా 250 వాట్స్ ఉండే ఈ దీపిక ప్రత్యేక ఫలితాలను సాధించడం కోసం ఉపయోగపడుతుంది. దీనితో రంగస్థలం మీద 20 అడుగుల వరకు కాంతిని ప్రసరింపచేయవచ్చు.

**back** మద్దతునిచ్చు, వెన్నుతట్టు

To support a production financially.

నాటక ప్రదర్శనకు ఆర్థిక సహాయం చెయ్యడం.

**back batten** వెనక అడ్డదండెం

Is also known as a ***sky batten***. It lights the back cloth only, not the acting area on the stage.

దీనినే ఆకాశదండెం (sky batten) అని కూడా అంటారు. దీని మీద వేళ్లాడగట్టే దీపాలు వెనకతెరను దీపనం చేయడానికి మాత్రమే ఉపయోగిస్తారు, నటక్షేత్రాలను కాదు.

**back cloth / back drop** వెనక తెర

Cloth, usually painted, suspended from the flies at the rear of the stage. Same as ***back drop.***

రంగస్థలం వెనక వున్న అడ్డదండానికి వేళ్ళాడే చిత్రించబడిన తెర. దీనినే Back drop అని కూడా అంటారు. Back cloth అన్నది బ్రిటిష్‌వాళ్ళు వాడే మాట. Back drop అని అమెరికన్లు అంటారు. మామూలుగా కాన్‌వాసు గుడ్డతో చేయబడిన ఈ తెర నాటకానికి అవసరమైన దృశ్యచిత్రాలతో చిత్రించబడి వుంటుంది. ఉదాహరణకు ఆకాశాన్ని చూపడానికి చిత్రించబడిన వెనకతెరను 'ఆకాశం తెర' (sky drop) అంటారు.

**back flat** వెనక చట్రం

A flat used at the back of the stage.

ఒక దృశ్యబంధానికి వెనకగా అమర్చబడే గుడ్డతో కూడిన చట్రం.

**background** నేపథ్యం, భూమిక

1. The setting before which the play is performed. Same as ***scenic background***.
2. Supplying previous events, environment in a play.
3. In general, anything that serves to support the major visual, like *background music*.

నాటక రచనలోను, ప్రదర్శనలోను కూడా ఉపయోగించే పదం.

1. నాటక ప్రదర్శనకు వెనక భాగాన నేపథ్యంగా కూర్చిన దృశ్య బంధాలు. దీనిని దృశ్య నేపథ్యం (సీనిక్ బ్యాక్‌గ్రౌండ్) అంటారు.

2. నాటక రచనలో నాటక ప్రారంభానికి ముందు జరిగిన సంఘటనలు, వాతావరణం మొదలైనవి.

3. నాటకంలో సంఘటనలను ఉద్దీప్తం చేయడానికి నేపథ్యం నుంచి ప్రయోగించే సాంకేతిక మూల్యాలు – నేపథ్య సంగీతం, నేపథ్య శబ్దాలు మొదలైనవి.

**back ground music** నేపథ్య సంగీతం

A term referring to the musical score for a play or a television programme or a film. It is designed to heighten dramatic effects. It normally reflects the emotional tones of scenes being depicted.

నేపథ్యం నుంచి నాటక ఉద్వేగాలకు అనువుగా పాటను గాని లేదా జంత్రవాద్య సంగీతాన్ని గాని వినిపించడం. కేవలం నాటకాలలోనే కాక యిటువంటి నేపథ్య సంగీతాన్ని యితర ప్రదర్శన కళారూపాలలో కూడా చూడవచ్చు.

**back light** వెనక దీపం, పృష్ఠ దీపం

Lighting from rear and above, an element to give it highlights and a sculptured quality.

రంగస్థలం వెనకభాగం నుంచి లేదా పైనుంచి ఒక ప్రత్యేక ఫలితాన్ని సాధించడానికి దృశ్యబంధం మీద, నటులమీద వేసే దీపం. వ్యక్తులను కాని, దృశ్యచిత్రాలను కాని శిల్పాకృతిలో చూపడానికి ఈ దీపాన్ని వాడతారు.

**backing** సహాయకం

1. A masking drop or flat behind an opening in the set (such as a window or door) to hide the backstage area from audience view.
2. Financial support for a production.

1. దృశ్యబంధంలో ఉండే ఖాళీప్రదేశాలను (ఉదాహరణకి ఒక కిటికీ లేదా ద్వారబంధం) కప్పడానికి ఉపయోగపడే సహాయక చట్రం. దృశ్యబంధానికి వెనకవున్న నేపథ్య క్షేత్రాన్ని ప్రేక్షకులకు కనిపించకుండా చేయడం దీని లక్ష్యం.

2. ఒక నాటక ప్రదర్శనకు ఆర్థిక సహాయం చెయ్యడం.

**backing light** సహాయక దీపం

Same as ***backing strip,*** for which see below.

**backing strip** సహాయక దీప పంక్తి

A small portable strip of light equipment hung by doors or in front of all backing. It contains low-voltage lamps and furnishes a diffused light for the backing. Actors should be careful not to stand in front of these, thereby casting a shadow while they are waiting to enter.

సహాయక దృశ్యబంధాలకు వెనగా అమర్చిన తక్కువ కాంతిగల దీపాల వరుస. దృశ్యబంధాలకు వెనక అతితక్కువ కాంతిని మాత్రమే ఇవ్వడానికి అనువుగా ఒక పట్టీకి దీపాలను అమర్చడం ద్వారా ఆ ప్రాంతాన్ని నటులకు కనిపించే వీలు కలగచేస్తారు. ఈ దీపాలకు ముందు నటులు నిలబడితే వారి నీడలు రంగస్థలం మీద పడే ప్రమాదం ఉంది.

**back piece** వెనక విగ్గు

A wig for the back of the head only.

తల వెనక భాగాన అమర్చే కృత్రిమ శిరోజాలు.

**back stage** నేపథ్యం

The areas behind the stage not visible to the audience (such as wings, shops and dressing rooms). Opposite of ***house***.

ప్రేక్షకులకు కనిపించని రంగస్థలం వెనక వున్న భాగం. రంగస్థలం పక్కన, వెనక ఉన్న స్థలమంతా నేపథ్యమే. ఇందులో ఆహార్యం కోసం వాడే గదులు, దృశ్యబంధాల గదులు కూడా ఉంటాయి.

**back stage crew** నేపథ్య సిబ్బంది

All workers whose duties are carried out behind the curtain; e.g. stage carpenters, electricians, property-men, stage hands, fly men, etc.

రంగస్థలం మీద కనిపించకుండా తెర వెనక ఉండి ప్రదర్శన విజయానికి పనిచేసే అందరు కార్యకర్తలు. ఉదాహరణకు వడ్రంగి, వేష రచన చేసేవారు, రంగస్థల పరికరాలను అమర్చే సిబ్బంది, తెరలు ఎత్తి దించే వ్యక్తులు, ఆహార్యదీపన కార్యకర్తలు అందరూ ఈ కోవకు చెందినవారే.

**back wall** వెనక గోడ

Rear wall of stage proper or of a setting.

రంగస్థలానికిగాని, దృశ్యబంధానికిగాని వెనకగా ఉన్నగోడ లేదా చట్రసముదాయం.

**baffle** అవరోధకం, నిరోధకం, నిరోధక ఫలకం

short for ***baffle board.***

1. A sheet of metal or any other material, used in lighting or setting, to limit light spill.
2. A board, or a sheet of other material, used in sound equipment to limit echo.

1. దీపన యంత్రాల నుంచి గాని, దృశ్యబంధంలో గాని అనవసరమైన వెలుగు బయటకు రాకుండా అడ్డగించే రేకు లేదా అట్టముక్క. ఈవిధంగా ఏదో ఒక వస్తువును అవరోధంగా ఉంచి అనవసర దీపకాంతిని అడ్డగించడం.

2. అలాగే ఒక అట్టముక్కను గాని లేదా ఏ ఇతర వస్తువును గాని శబ్ద యంత్రాలలో వచ్చే ప్రతిధ్వనిని అడ్డగించడానికి ఉపయోగించడం. అలా ఉపయోగించే వస్తువు.

**balance** సమతుల్యం

A factor in designing a floor plan, scenery, actor placement on the stage or composition; typically symmetrical or assymetrical.

నాటకానికి అవసరమైన క్షేత్ర ప్రణాళిక, దృశ్యబంధాలు, నటుల కదలికలు, రంగస్థలం మీద వారి అమరిక – వీని అన్నింటికి అన్వయించే ఒక పదం. దర్శకులు సమాన సమతుల్యాన్ని లేదా అసమ సమతుల్యాన్ని – ఈ రెంటిలో ఏదో ఒక పద్ధతిని ఎన్నుకుని తదనుగుణంగా నటుల గతి చలనాలను నిర్ణయిస్తారు.

**balanced lighting** సమతుల్య దీపనం

Lighting design to light all areas of the stage or all acting areas with the same illumination.

నటక్షేత్రాలన్నీ సమానంగా దీపనం అయ్యే విధంగా రూపొందించే దీప పరికల్పనం.

**balcony** బాల్కనీ

Originally called the balcony (from the Italian: balcony, a 'scaffold'), is the tier of seats above the dress circle and below the gallery.

నాటకశాలలో ప్రేక్షాగారానికి ఎగువ భాగాన ఏర్పాటుచేయబడిన పీఠపంక్తి. పాశ్చాత్య దేశాలలో 'డ్రస్ సర్కిల్' కి ఎగువన,

'గ్యాలరీ' కి దిగువన ఉండే ఆసన పంక్తి.

**balcony (Elizabethan)** బాల్కనీ

A projecting, practicable balcony on the Elizabethan platform stage, one on either side, above the entrance doors. Used by actors, not audience members.

ఎలిజబెత్ రాణి కాలంలో ఆనాటి వేదికా రంగస్థలం పైన, మొదటి అంతస్థులో ప్రేక్షకుల ప్రవేశ ద్వారానికి ఇరువైపులా ఉండే రంగస్థల భాగం. నాటకంలో కొన్ని రంగాలు ఇక్కడ జరిగేవి. ఆధునిక కాలంలో బాల్కనీ అంటే నాటకశాల చివర కొంతమేరకు వేసిన మొదటి అంతస్థు – కేవలం ప్రేక్షకులు కూర్చోవడానికి మాత్రమే ఉద్దేశించింది. కాని ఎలిజబెతాన్ కాలంలో ఇది నటులు మాత్రమే ఉపయోగించే రంగస్థలం పైన ఉండే మరో అంతస్థు.

**ballad opera** బాలెడ్ ఆపెరా/జానపద సంగీత నాటకం

A play with songs based on well-known popular melodies. The first and most successful of the genre was Gay's *The Beggar's Opera*, 1728.

జనరంజకమైన ఫణితులు ఆధారంగా రాయబడిన జానపద సంగీత నాటకం. దీనికి ప్రఖ్యాత ఉదాహరణ జాన్ గే రాసిన 'ది బెగ్గర్స్ ఆపెరా' (1728). ఆ తరువాత ఆ నాటకం ఆధారంగా బ్రెష్ట్ రాసిన 'ది త్రీ పెన్నీ ఆపెరా'. ఇందులో ఇదివరకే జనం మెచ్చిన ఫణతుల్లో రాయబడిన పాటలు ఉంటాయి. తెలుగులో వచ్చిన 'అల్లీముఠా' ఇటువంటి ప్రయత్నం.

**ballerina** నృత్యరూపక నర్తకి

A female ballet dancer.

నృత్యరూపకాల్లో నృత్యం చేసే నర్తకి.

**ballet** నృత్య రూపకం

A dramatic entertainment in which there are no words and the story is told by dances set to music.

వచనం లేకుండా సంగీతంతో కూడిన నృత్యాలద్వారా కథను నడిపించే నాటకం.

**ballet dancer** నృత్యరూపక నర్తకుడు

A dancer participating in a ballet.

నృత్యరూపకంలో నృత్యం చేసే నర్తకుడు.

**balloon** బుడగ, 'తుస్'

In acting, to go up in one's lines; to blow.

నటుడు తన సంభాషణలని మరిచిపోవడం.

**bar** అడ్డుకమ్మీ

Horizontally flown rod (usually metal) from which scenery, lighting and other equipment are suspended.

దృశ్య చిత్రాలను, దీపన యంత్రాలను ఇతర సామగ్రిని వేలాడతీయడానికి ఉపయోగించే అడ్డకర్ర.

**barker** దండోరా మనిషి, చాటింపు మనిషి

A shouter or clamourer; one who through high-pressure talk and exaggeration, drums up business for his attraction.

పూర్వకాలం నాటక ప్రదర్శనలను గురించి అరుచుకుంటూ వీధులవెంట తిరిగే వ్యక్తి. ప్రస్తుతం నాటకాలకు కాక ఇతర

సామూహిక ప్రదర్శనలకు పల్లెలలో యిటువంటి ఏర్పాటు వుంది. డప్పు కొట్టుకుంటూ ప్రజలకు తాను చెప్పదలుచుకున్న విషయాన్ని దండోరా లేదా చాటింపు ద్వారా తెలియచెప్పడం అన్ని దేశాలలోను అనుసరించిన తొలి ప్రచార పద్ధతి.

**barn door** దీప నియంత్రణ ద్వారం, రేకు తలుపు

Adjustable shutters attached to stage lights to control the area of light covered by a particular lamp.

ఒక దీపంనుంచి వచ్చే కాంతిని నియమితం చేయడానికి దీపాలకు అనుసంధానించే రేకు తలుపులు. వీటిని ఎంతమేరకు దీపకాంతి కావాలో అంతమేరకు నియంత్రణం చేసుకోవచ్చు. ఏ ఆకారంలో దీపాన్ని ప్రసరణం చేయాలో ఆ ఆకారంలో దీపకాంతిని మార్చుకోవడానికి వీలైన రేకు తలుపులు.

**barnstorm/barnstormer** ధాన్యాగార ప్రదర్శన

A theatrical term meaning to give performance from town to town, originally in barns.

Playing in barns or such, unequipped auditoria while on tour and without advance arrangements. A play becomes a 'barnstormer' when it is unequipped technically. To suggest that such a disadvantage is often compensated by ranting and ham acting. Hence in British terminology, to ham, to rant.

నాటకాలకు సంబంధించినంతవరకు ఊరూరా తిరిగి నాటక ప్రదర్శనలివ్వడం. మామూలుగా వడ్ల కొట్టాలలో లేదా కొటారాలలో ఈ ప్రదర్శనలివ్వడం రివాజు కనుక ఈ పేరు వచ్చింది.

నాటకాలతో ప్రయాణం చేసేటప్పుడు ఏమీ వసతులులేని ప్రదేశంలో నాటకం వెయ్యడం. ఒక నాటకాన్ని 'బార్న్‌స్టార్మర్' అంటే, అది వసతులు లేక నాటకం బావుండకపోతే, దానిని కప్పిపుచ్చడానికిగాను అరుపులతో అతిశయన నటన ప్రదర్శించడం అని అర్థం. ఇంగ్లండులో దీనినే అతిశయ నటనా (ranting) నాటకం అంటారు.

**baroque theatre** బరోక్ నాటకరంగం

Collective name for the theatre movement which dominated Europe from the end of the 15th century to the beginning of 17th century. Lop de Vega, Calderon, Moliere; the Elizabethan Theatre, Kyd, Marlowe, Shakespeare, Jonson; Corneille, Racine, the Commedia are all said to belong to this style. It was court theatre and folk theatre at the same time.

క్రీ.శ. 15వ శతాబ్దం నుంచి 17వ శతాబ్దం వరకు యూరోప్‌లో ప్రముఖంగా ఉన్న నాటక విధానం. లోప్ డివేగా, కాల్‌డెరాన్, మోలియర్, షేక్స్‌పియర్, ఆయన సమకాలికులు, అందరూ ఈ శైలిలో నాటకాలు రాశారని ప్రసిద్ధి. చిత్రలేఖనంలో ఆలంకారికతకు పెద్దపీట వేసిన విధానం ఈ రకం నాటకాలకు మూలం. ఈ రకం నాటకాలలో కింది లక్షణాలు ముఖ్యమైనవి: 1. దృక్కోణ పద్ధతి అమలుకావడంతో దృశ్యాలంకరణ విధానం త్రిపార్శ్వాకృతికి విస్తృతం అయింది, 2. ఉత్సవాలకు, విజయోత్సవాల సంబరాలకు అనువుగా పెద్ద నాటకశాలలు, విస్తృత రంగస్థలాలు నిర్మించబడ్డాయి, 3. తెరలు ఉపయోగానికి రావడం వలన సరికొత్త సాంకేతిక కల్పనలు ప్రారంభం అయ్యాయి, 4. సంగీత నాటకాల ఆవిర్భావం జరిగింది, 5. నృత్య నాటకాలు విజయకేతనం ఎగురవేశాయి, 6. అటు రాచరికపు నాటకరంగంగాను, ఇటు జానపదుల నాటకరంగంగాను కూడా వర్ధిల్లింది. సంప్రదాయ, జానపద రీతుల మేలు కలయిక ఈ నాటక శైలి. తరువాతి రోజుల్లో వాస్తవికత, సంయమన శైలీ విధానం ప్రాముఖ్యానికి రావడంతో ఈ నాటకరంగం క్షీణించింది.

**barrel** ఇనప గొట్టం

A tube-like batten for holding spotlight lanterns.

రంగదీపాలను వేళ్ళాడదీయడానికి ఉపయోగపడే ఇనపకడ్డీ, లేదా గొట్టం.

**barrel clamp** గొట్టపు మూలబందు

British term for a ***pipe clamp.***

ఒక గొట్టానికి లైట్లను బిగించడానికి వాడే మూలబందు. ఇంగ్లండులో వాడే పదం.

**barrel system** గొట్టం పద్ధతి

The use of perforated pipes or barrels used to produce stage effects like rain or steam. Hence *rain barrel, steam barrel*.

చిల్లులు పొడిచిన గొట్టాలు లేదా డబ్బాలు. వీటిని ప్రత్యేక రంగస్థల ఫలితాలకు – వాన లేదా పొగ తెప్పించే ఫలితాలకు – వాడతారు. ఈ మాట వల్లనే వర్షపు గొట్టం, పొగగొట్టం అనే మాటలు అమలులోకి వచ్చాయి.

**basic situation** ఆధార సన్నివేశం, ప్రాథమిక సన్నివేశం

The specific problem or maladjustment from which the play arises; for example, *Romeo and Juliet* comes from families with a strong rivalry and antipathy. The central dramatic situation in a play.

నాటక రచనను గురించి చెప్పే పారిభాషిక పదం. నాటకంలో ప్రధాన సంఘర్షణకు ఆస్కారభూతమైన మూల సన్నివేశం. ఉదాహరణకు 'రోమియో అండ్ జూలియట్' నాటకంలో పరస్పరం విరోధించే రెండు కుటుంబాల గాథ అనేది ప్రాథమిక సన్నివేశం. నాటకంలో ప్రధానమైన సంఘర్షణకు దారితీసే విషయం.

**bass** మంద్రస్వరం

The lowest male singing voice.

మగగొంతులో వినిపించే అతి మంద్రమైన స్వరం.

**bathos** ఆభాసం

An unintentional anti-climax, especially in poorly constructed dramas.

నాటక ప్రగతిలో ఆశించని అనుకోని వికర్ష. నాటక ఇతివృత్త నిర్మాణం సరిగా ఉండకపోతే అకస్మాత్తుగా సంభవించే ప్రమాదం.

**batten** అడ్డదండెం, అడ్డకర్ర

Also called ***bar***.

1. A horizontal pipe suspended from the flies on which scenery and lights may be hung.
2. Piece of wood attached to flown cloth to straighten it and keep it taut.
3. Piece of wood joining two flats.
4. A group of stage lights suspended over the stage.

1. చిత్రించబడిన దృశ్యాలున్న తెరలను గాని, దీపాలను గాని పైనున్న వసారా నుంచి క్రిందికి వేళ్ళాడదీయడానికి ఉపయోగించే అడ్డుకర్ర, 2. వేళ్ళాడదీసిన తెరను ముడతలు లేకుండా నిలబెట్టడానికి తెరకు కింద ఉపయోగించే గట్టి కొయ్యముక్క. 3. రెండు కొయ్య చట్రాలను దగ్గరకు చేర్చి బిగించడానికి వాడే కొయ్యముక్క. 4. రంగస్థలాన్ని కాంతిమంతం చేయడానికి ఉపయోగించే దీపాలను వేలాడదీయడానికి ఉపయోగించే అడ్డుకర్ర.

**battening flats** వెనక దండెం చట్రాలు

Nearly always the flats along the rear wall are not only lashed tightly together, supported by stage braces, but also battened together. They are laid face down side by side on the stage floor, and one batten is laid across the top and one along the bottom and nailed. Each flat is then fixed firmly to the batten, making the rear wall steady and lessening the possibility of cracks between the flats. Then the whole rear wall may be flown as a single unit.

ఒక దృశ్యబంధాన్ని నిర్మించేటప్పుడు రంగస్థలం వెనకగోడను ఆనుకొని వుండే చట్రాలను కేవలం తాళ్ళతో బిగించక దండేలతో

బిగిస్తారు. ఈ చెక్క దండేలు రెండు మూడు చట్రాలతో కలిపి వుండే దృశ్యబంధం నిర్మించినంత మేరకు కట్టివేసి దానిని మొత్తంగా మేకులతో బిగిస్తారు. వెనక వుంచే చట్రాలు గట్టిగా నిలబడి ఉండడానికి ఈ పద్ధతిని అవలంబిస్తారు. వెనక చట్రాలన్నీ కలిపి ఒకే చట్రంగా నిలపడానికి, ఈ మొత్తం అంతటిని ఏకచట్రంగా రంగ వసారాలోకి ఒకేసారి లాగడానికి ఈ పద్ధతి ఉపయోగిస్తుంది.

**beam** కాంతిపుంజం, కిరణం, కొయ్య

1. A piece of timber used in theatre construction, as across the top of the stage.
2. Collectively, light rays.
3. A recess in the ceiling of an auditorium, often a hollowed timber, used for concealment of front lighting. Hence ***beam light.***

1. ఒక రంగస్థలం పైభాగాన్ని కప్పి వుంచడానికి అమర్చే కొయ్యబల్లలు.
2. ఈ పదాన్ని సామూహికపదంగా వాడినప్పుడు "వెలుగు కిరణాలు" (బీమ్స్) అని అర్థం.
3. ఒక నాటకశాల ముందుభాగంలో ఉన్న దీపాల కాంతి విస్తరించకుండా అడ్డుకోవడానికి గాను నాటకశాల పైకప్పు మీద అర్ధచంద్రాకారంగా నిర్మించే కొయ్య ఫలకం.

**beam angle** పుంజ దీప కోణం

The angle of a spot light beam in relation to the stage lighting plot.

ఒక గురిదీపాన్ని మిగిలిన దీపన ప్రణాళికకు అనువుగా ఉండేటట్లు అమర్చే గురిదీపపు కోణం.

**beam light** పుంజదీపం

See ***beam*** (2).

**beam projector** పుంజదీప ప్రక్షేప యంత్రం

A lighting instrument without a lens which uses a parabolic reflector to project a narrow, non-adjustable beam of light.

కటకం (లెన్స్) లేని ఒక దీపన సాధనం. ఇందులో అతికొద్ది ప్రదేశాన్ని కాంతిమంతం చేయడానికి పరావర్తక దీపాలను వాడతారు. ఇందులో కాంతిని నియంత్రించే సౌకర్యం లేదు.

**beat** కాల ప్రమాణం

A basic scenic unit in the total rhythm of the play. Often synonymous with ***motivational unit***. Also used to designate the length of pauses between speeches or actions, as for example one beat, two beats - in the established tempo of the scene.

నాటకం గతిలో ఒక ప్రాథమికమైన కొలమానం. ఒక పాత్ర మనోభావాన్ని ఆది నుంచి అంతం వరకు చూపే కాల ప్రమాణం. దీనినే ప్రేరకాంశం అని కూడా అంటారు. అలాగే ఒక పాత్ర వాచికంలోని కొన్ని పదాల మధ్య లేదా వాక్యాల మధ్య ఉండవలసిన విరామ సమయాన్ని దర్శకుడు నిర్దేశించే కొలమానం.

**Beijing Opera** బీజింగ్ ఆపెరా

A 19th century stage spectacle in China, supported both by the royal court and the populace; which contained, besides complex rhythms, make-up and costumes, patterns of movement and techniques of stage fighting; leading to highly individualized interpretations by actors of traditional fables and characters.

చైనాలో 19వ శతాబ్దంలో ప్రచలితం అయిన ప్రఖ్యాత నాటక ప్రదర్శన. అటు రాచరికం, యిటు సామాన్య ప్రజలు సమానంగా ఆదరించిన ఈ సంగీత నాటకంలో గాన, లయ–తాళ విన్యాసాల గతి ప్రసారంతో పాటు శైలీ ప్రధానమైన ఆహార్యం, అలంకరణల ప్రతిభ, నృత్య గరిమ, చివరకు గగుర్పొడిచే కత్తి యుద్ధాల నేర్పు – వీనినన్నింటినీ ఉపయోగించే

సాంప్రదాయిక కథావస్తువుతోను, పాత్రలతోను కూడా నటుల ప్రత్యేక వ్యక్తిత్వ ప్రతిభకు దోహదం యిచ్చిన సంగీత నాటక సంప్రదాయం.

**"beginners"** ప్రారంభ హెచ్చరిక, "ప్రారంభకులూ! తయారు!"

British call-boy's request for the actors to take their places on stage for the opening scene of a play.

బ్రిటిష్ పరిభాషలో నాటక ప్రారంభం రంగంలో ఉండే నటీనటులకు రంగస్థల నిర్వాహకుడో, అతని పరివారంలో ఒకరో చేసే హెచ్చరిక. నాటక ప్రారంభంలో నటులు వారి వారి స్థానాల్లో వుండి తెర ఎత్తగానే రంగస్థలం మీదికి పోవడానికి తయారుగా ఉండాలని నాటక ప్రారంభానికి అయిదు నిముషాల ముందు చేసే హెచ్చరిక.

**beginner's play** అనుభవహీనుడి నాటకం

One written by a novice or in one's novitiate days as a playwright.

సరికొత్త నాటక రచయిత రాసిన నాటకం. లేదా చెయ్యితిరిగినవాడు రాసినా, కొత్త రచయిత రాసినట్లు రాయబడిన నాటకం.

**below** దిగువ, కింద

The opposite of ***above*:** the area closer to the audience. To cross below the chair, the actor moves down-stage of the chair. See **down stage, upstage.**

రంగస్థలానికి దిగువ భాగాన. Cross Stage Below (or Down) అంటే "ప్రేక్షకులకు దగ్గరగా రంగస్థలం పై (upstage) భాగాన్నుంచి దిగువకు రా" అని అర్థం. దర్శకుడు వాడే పారిభాషిక పదం.

**benefit performance** సహాయక ప్రదర్శన

Same as ***benefit show.***

1. The custom of giving a starring actor the receipts or "benefit" of one evening during his season with a company originated in the English theatre of the 17th century. The authors always got the proceeds of the third night of a run.

2. A performance specially arranged in aid of someone or some cause, the proceedings which would go to it or to the benefitiary.

1. 17వ శతాబ్దంలో ప్రారంభమైన ఆంగ్ల నాటక రంగ సంప్రదాయం. ప్రధాన నటుడికి ఒక రాత్రి రాబడిని యివ్వడం రివాజు. అది సహాయక ప్రదర్శన. రచయితలకు మూడవరోజు రాత్రి ప్రదర్శన మొత్తాన్ని ఇవ్వడం కూడా ఆనవాయితీ.

2. ఒక నటునికిగాని, నాటకంలో పాల్గొనే మరెవరికైనా ఆర్థిక సహాయం చేయడానికి గాని, మరే సహాయ కార్యక్రమానికి గాని ఉద్దేశించబడ్డ నాటక ప్రదర్శన.

**Berliner Ensemble** బెర్లినేర్ అన్‌సాంబుల్, బెర్లిన్ సంయోజక నాటక మండలి

A well-known German theatre company founded by Brecht and Helen Weigel in 1949. Based in East Berlin it moved from the Deutsches Theatre to the Theatre am Schiffbauerdamm for its productions of Brecht's plays. After his death, it was led by Weigel and subsequently from 1977 by Manfred Wekwerth.

ప్రఖ్యాత జర్మన్ నాటకకర్త, దర్శకుడు బెర్ట్రోల్ట్ బ్రెఖ్ట్ స్థాపించిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాటక సంస్థ. తన ప్రత్యేక నాటక సిద్ధాంతాలకు అనువుగా తన సమాజాన్ని నడిపించి, విజయవంతంగా నవనాటక సిద్ధాంతప్రవక్తగా భావించబడిన బ్రెఖ్ట్ ప్రధాన నాటకాలన్నీ యీ సంస్థే ప్రదర్శించింది. 1949లో ప్రారంభించిన యీ సంస్థలో బ్రెఖ్ట్ భార్య హెలెన్ వీగల్ ప్రధాన భూమిక ధరించేది. బ్రెఖ్ట్ తరువాత వీగల్ దీనికి అధిపతిగా ఉండేది. 1977నుంచి బ్రెఖ్ట్ సహచరుడు మాన్‌ఫ్రెడ్ వెక్‌వర్త్ ఆధ్వర్యంలో బ్రెఖ్ట్ నాటకాలను ఆడుతూ వున్నది ఈ సంస్థ.

**bill board** వార్తా ఫలకం

A hoarding in the vicinity of a theatre upon which the larger bills are posted.

నాటకశాల ఆవరణలో జరుగుతున్న కార్యక్రమాలను వివరించడానికి అవసరమైన పోస్టర్లను అంటించే పెద్దబోర్డు.

**Bio-Mechanics** యాంత్రిక చాలన సిద్ధాంతం

An approach to the direction and training of actors developed by Meyerhold as a reaction against Stanislavsky's ideas. The theory called for the suppression of all emotion and character and the complete domination of production by the director. In order to achieve this stark detachment, it stipulated attention to movement and gesture and removed of almost all items of scenery. The theory failed to have any lasting influence.

ప్రఖ్యాత రష్యన్ దర్శకుడు, సిద్ధాంత ప్రవక్త స్టానిస్లావ్‌స్కీ దర్శకత్వ సిద్ధాంతాలకు ప్రతిగా మరొక రష్యన్ దర్శక ప్రముఖుడు మేయర్‌హోల్డ్ ప్రతిపాదించిన నాటక సిద్ధాంతం. దీని ప్రకారం నటుడు తన స్వంత ఉద్వేగాలను అణచుకొని, స్వంత పాత్రవ్యక్తీకరణను మానుకుని నాటక ప్రదర్శనకు సర్వనియంత అయిన దర్శకుని అభీష్టం మేరకు నటించడం. పాత్ర మానసిక ఉద్వేగాల నుంచి నటుడు బయటకు రావాలంటే నటుడు అవయవ చలనాలకు ప్రాధాన్యం యివ్వాలని, శరీర అవయవాల కదలికల వల్లనే పాత్రల ఉద్వేగాలు ఎక్కువ స్పష్టంగా ప్రేక్షకులకు తెలుస్తాయని, అప్పుడు నేపథ్య దృశ్య చిత్రణ కూడా నాటకానికి అనావశ్యకమనీ చెప్పిన సిద్ధాంతం. మేయర్ హోల్డ్ కూడా దీనిని కొద్దికాలమే అమలు చేయగలిగాడు.

**bird, the** ది బర్డ్ / పిట్టకూత

A demonstration of disapproval for a very bad play, the hissing suggesting geese-hens, the bird.

అతి ఛండాలంగా ఉండే నాటకానికి తమ విముఖతను చూపడానికి ప్రేక్షకులు చేసే పిల్లికూతలు, పిట్టకూతలు. పాశ్చాత్య దేశాలలో ఇవి పిట్టకూతలు; మనం పిల్లికూతలు (cat calls) అంటాం.

**Birmingham Repertory Theatre** బర్మింగ్‌హామ్ రిపర్టరీ నాటకరంగం,
బర్మింగ్‌హామ్ సంచార నాటక మండలి

One of the fountainheads of the repertory movement in Britain. In 1907 Jackson founded the Pilgrim Players, a semi-amateur company which performed plays of artistic worth at local halls. With funds provided by Jackson a permanent home was built for the professional company which emerged from the Pilgrim Players. The theatre was opened in February 1913. In the 1920s and 1930s the Birmingham Rep. was one of the focal points of drama in Britain.

బ్రిటన్‌లోని రిపర్టరీ ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించిన నాటకరంగం. బర్మింగ్‌హామ్‌లో 1907లో దీనిని జాన్ డ్రింక్ వాటర్ సహాయంతో జాక్‌సన్ ప్రారంభించాడు. మొదట పాక్షిక ఔత్సాహిక నాటక సంస్థగా 'పిల్‌గ్రిమ్ ప్లేయర్స్' పేరుతో ప్రారంభమై రానురాను వృత్తి నాటకరంగమై ప్రసిద్ధి వహించింది. వారి ప్రత్యేక నాటకశాల 1913లో ప్రారంభమై 1920, 30 దశకాలలో బ్రిటన్ నాటకరంగ ప్రతిష్ఠాత్మక కేంద్రాలలో ఒకటిగా పరిగణించబడింది. సంచార నాటక మండలి వ్యవస్థకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును తెచ్చిన సంస్థ.

**bit part** లఘుభూమిక, లఘు పాత్ర

Very small part in a play, such as a servant with one line to speak. Performers in such roles are also called 'bit parts.'

నాటకంలో ఉండే అతిచిన్న పాత్ర. ఒకటో రెండో సంభాషణలు ఉండే సేవక పాత్ర వంటిది. అటువంటి పాత్రలను ధరించే పాత్రధారులను లఘు పాత్రధారులు (బిట్‌పార్ట్స్) అంటారు.

**bits** పొడి మాటలు, అలతి మాటలు

Isolated scraps of dialogue gone over at rehearsal.

నాటక పూర్వాభ్యాసంలో ప్రధానం కాని చిన్నచిన్న సంభాషణలను అభ్యాసం చేయడం. అలా అభ్యాసం చేసే చిన్న చిన్న సంభాషణలు.

**black comedy** ఆభాస వినోద నాటకం, నైలిమ

A style of comedy peculiar to the contemporary theatre which finds humour in subjects and situations conventionally treated with utmost seriousness. For e.g., Arthur Kopit's *Oh Dad, Poor Dad. . . .*

సంప్రదాయసిద్ధమైన హాస్యాన్ని, ప్రహసన ప్రాయమైన నటనని వ్యతిరేక ఫలితాలను (అంటే భయానక, భీభత్స రసప్రధానమైన) ఉద్వేగాలను వెలువరించడానికి ఉద్దేశించిన నాటక ప్రక్రియ. ప్రేక్షకులను హఠాత్తుగా నివ్వెరపోయేటట్లు చేసే నాటక విధానం. దీనికి ఉదాహరణగా పీటర్ షాఫర్ రాసిన 'బ్లాక్ కామెడి', ఆర్థర్ కోపిట్ రాసిన 'ఓ డాడ్, పూర్ డాడ్. . . .' నాటకాలను పేర్కొనవచ్చు.

**black face** నల్ల మొహం

A stage make-up by means of which white actors impersonate Negro characters; burnt cork or charcoal is generally used.

తెల్లవాళ్ళు నీగ్రోల వేషాలు వేసేటప్పుడు వాడే అంగ, ముఖ రచనా పద్ధతి. దీనికోసం తేలికపాటి చెక్కను కాల్చగా వచ్చిన పొడిని గాని లేదా బొగ్గును పొడి చేసిగాని వాడే వాళ్లు.

**Blackfriars Theatre** బ్లాక్ ఫ్రయర్స్ థియేటర్

One of London's principal theatres in Elizabethan and Jacobean times. Children's plays were taking place here since 1576. In 1596 Burbage built a roofed theatre for the King's Men (of which Shakespere was a member-playwright) to perform during winter.

ఎలిజబెత్, జాకోబియన్ కాలాల్లో ప్రఖ్యాతి వహించిన నాటకశాల. 1576లో చిన్నపిల్లల ప్రదర్శనలతో వినుతికెక్కింది. 1596లో బర్‌బేజ్ ఇక్కడ ఒక పైకప్పు ఉన్న నాటకశాలను నిర్మించాడు. ఇక్కడే బర్‌బేజ్ నాటకకంపెనీ అయిన 'కింగ్స్‌మెన్' (షేక్స్‌పియర్ యీ నాటకకంపెనీ సభ్యుడే) శీతాకాలంలో నాటకాలు ఆడేవారు.

**black light** నీలిదీపం

Ultra violet light.

నాటక ప్రదర్శనలో కొన్ని ప్రత్యేక ఫలితాల కోసం ఉపయోగించే అల్ట్రా వయెలెట్ లైట్.

**black out** కాంతిరాహిత్యం, స్మృతిరాహిత్యం

1. The one blackout in a light plot means that every light on the stage is switched off
2. To forget lines in a total mental black-out.

1. నాటక ప్రదర్శనలో 'చీకటి చెయ్యండి' అంటే అన్ని దీపాలను ఆర్పడం. ఇది కాంతి రాహిత్యం.
2. నటుల విషయంలో 'అంధకారం' అంటే సంభాషణలను పూర్తిగా మరిచిపోవడం. ఇది స్మృతి రాహిత్యం.

**black wax** నల్ల మైనం

A material used in blocking out the teeth where so desired; kneaded with the fingers, it is applied directly to the teeth to be obliterated, both on the inside and outside areas of the gums.

పళ్ళను నలుపు చేయడానికి వాడే మైనం.

**blinders** అంధకాలు, అంధక దీపాలు

Such bright lights beside the proscenium arch as are focussed on the auditorium, thus blinding the audience so that they cannot see a quick change of scenery on the blacked-out stage.

రంగతోరణం (proscenium) నుంచి ప్రేక్షకుల మీదకు వేసే దీపాలు. ఇవి చాలా కాంతిమంతం కావడంవల్ల రంగస్థలంమీద ఏం జరుగుతుందో ప్రేక్షకులకు కనిపించదు. ముఖ్యంగా తెరదించకుండా రంగస్థలంమీద దృశ్యాలను త్వరత్వరగా మార్చడానికి

ఈ జిగేలుమనే దీపాలను ఉపయోగిస్తారు.

**blocking** గతి నిర్దేశం, గతి చలన నిర్దేశం, గతి విధాన నిర్దేశం

The directorial process of assigning performer's movements.

రంగస్థలం మీద నటులను అర్థవంతంగా నడిపించే నిర్దేశ విధానం. ఈ గతిచలన విధానాన్ని నటులు తమ తమ ప్రతుల్లో రాసుకోవడం, వానిని పూర్వాభ్యాసాలలో అమలు పరచడం జరుగుతుంది. కొన్ని గతిచలనాల విధానాలను రచయితే నాటక పాఠ్యంలో ఇస్తాడు. మరికొన్ని పాత్రల సంభాషణలలో నిక్షిప్తమై ఉంటాయి. మరికొన్ని దర్శకుడు నిర్దేశిస్తాడు. ముఖ్యంగా ప్రవేశ నిష్క్రమణాలను, ఇతర రంగస్థల గతిచలనాలను నిర్దేశించేవాడు దర్శకుడు.

**blood and thunder** భీభత్సప్రధాన నాటకాలు

Lurid melodrama as presented to the sensation-loving audience.

ఒళ్లు గగుర్పొడిచే మెలోడ్రామా. ఈ సంచలనాత్మక అతి ఉద్వేగ పూరిత నాటకాలను ఇంగ్లండులోని థేమ్స్ నదికి దక్షిణ ఒడ్డున ఉన్న నాటకశాలల్లో చదువులేని ప్రేక్షకులకోసం ప్రదర్శించేవారు.

**blower** గాలియంత్రం

An electrically driven fan, used for wind effects in storm scenes.

విద్యుచ్ఛక్తితో నడిచే ఫాన్. తుఫాను, గాలివానలను చూపించవలసిన దృశ్యాలలో దీనిని వాడతారు.

**blow the show** విఘాతం, "దుమ్మా"

To leave the show; to run away from an engagement.

ముందు ఒప్పుకుని తరువాత ఆ ఒప్పందం నుంచి తప్పుకోవడం ద్వారా ప్రదర్శనను పాడు చేయడం.

**blow up** విస్మృతి

To forget one's lines in a performance.

నాటకం మధ్యలో ఒక నటుడు తన సంభాషణలను మరిచిపోవడం.

**blue gags** నీలిపదాలు

Salacious wisecracks; sexual allusions; Material for censor's blue pencil.

అశ్లీల పదాలు. ఇవి సెన్సారువారి కత్తెరకు గురి అయ్యే పదజాలం.

**board** (దీప) ఫలకం

Short for stage switched-board.

రంగస్థలం మీద ఉండే దీపాలను నియంత్రించే స్విచ్‌బోర్డు.

**board, dimmer** మందక ఫలకం

See ***dimmer board***.

**board, lighting** విద్యుత్ ఫలకం, దీపన ఫలకం

See ***lighting board.***

**boards** దారు ఫలకాలు, కొయ్యబద్దీలు

"To tread the boards" is to appear on stage. "Put on boards" is a show performed.

'బోర్డ్స్' అంటే రంగస్థలాన్ని కప్పే కొయ్యబద్దీలు. దానిమీద నుంచి వచ్చిన మాటలు - To tread thed boards – రంగస్థలం

ఎక్కడమని, Put on boards అంటే నాటకాన్ని ప్రదర్శించడమని.

**boat truck** పడవ బండి

A wagon or low platform, running on wheels, on which units of scenery can be moved on and off stage.

రంగస్థలం మీదకు గాని, బయటకు గాని దృశ్యబంధాలను తీసుకుపోవడానికి వీలుగా వాడే చక్రాలున్న చెక్కబల్ల.

**body language** ఆంగికం, ఆంగిక భాష

To express emotions and ideas through body movements.

నటులు ఉపయోగించే అవయవ చాలనం. అవయవ చాలనం ద్వారా ఉద్వేగాలను వెలిబుచ్చడం. భరతుడు చెప్పిన నాలుగు అభినయ మాధ్యమాలలో మొదటిది. శరీర అవయవాలలో ప్రతి ఒక్కటీ ఏదో భావాన్ని వ్యక్తం చేయగలదనీ, దానిని జాగ్రత్తగా, ప్రయోజన స్ఫూర్తితో ఉపయోగించడం అవసరమనీ ఆధునిక నట నిర్దేశకులు (గ్రొటోస్కీ మొ॥) పేర్కొంటారు.

**body positions** నట కోణాలు, నట స్థానకాలు

The performer's physical angle in relation to the audience. A full front body position squarely faces the audience; other positions are three-quarters open, profile, three quarters closed and fully closed.

రంగస్థలం మీద ప్రేక్షకులకు అర్థవంతంగా కనిపించే పద్ధతిలో నటుడు నిలబడడం. ఈ స్థానకాలను నాలుగు రకాలుగా విభజించారు: 1) ప్రేక్షకులకు పూర్తిగా ఎదురుగా, 2) 3/4 భాగం ఎదురుగా, 3) 3/4 భాగం వెనకగా, 4) పూర్తిగా వెనుకగా.

**Bolshoi Theatre** బాల్షోయ్ నాటకశాల

(Russian: *bolshoi* = big). USSR national theatre founded in 1774. In Moscow it is used for opera and ballet. The present building, erected in 1856 (rebuilt from a theatre of 1825), is one of the largest theatres in the world; it has five circles and a capacity of 2,000.

రష్యన్ భాషలో "బాల్షోయ్" అంటే "పెద్దది" అని అర్థం. 1774లో ప్రారంభమైన రష్యన్ జాతీయ నాటకశాల. మాస్కోలో ఉన్న యీ నాటకశాలను ముఖ్యంగా నృత్యనాటకాలకు ఉపయోగిస్తారు. 2000 మంది కూర్చోవడానికి వీలుగా ఉండి ఐదు ఆవృతాలు కలిగివున్న యీ నాటకశాల ప్రపంచంలోని అతిపెద్ద "నాటక"శాలల్లో ఒకటి.

**bombast** అతిశయ భాషణం, అత్యుక్తి

Excessively extravagant, exaggerated language. (For example used in Kyd and Restoration drama)

ఒక సందర్భానికి అవసరమైన దానికన్నా మించిన ఉద్వేగ సంభాషణ. ఈ మాటకు "పత్తిని ఒక సంచిలోకి కుక్కడం" అని అసలు అర్థం. షేక్స్పియర్ రాసిన "నాల్గవ హెన్రీ" మొదటి భాగంలోని ఫాల్‌స్టాఫ్ మాటలు యిందుకు ఉదాహరణగా చెబుతారు. థామస్ కిడ్ రాసిన "ది స్పానిష్ ట్రాజడీ"లో యీవిధమైన అతిశయ భాషణం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

**book** ప్రదర్శనప్రతి, నాటక ప్రతి

An alternative term for the script of a play - used chiefly of musicals in which case it contains the dialogue but not the music or the lyrics. See ***libretto.***

నాటకప్రతికి మరో పేరు. సంగీత నాటకాలలో ఈ మాట ఎక్కువగా వాడతారు. సంభాషణలు మాత్రమే ఉండి సంగీత, వాద్య వివరాలు లేని నాటక ప్రతిని 'బుక్' అంటారు. నృత్య నాటకాల్లో ఇటువంటి పుస్తకాన్ని 'లిబ్రెటో' (Libretto) అంటారు.

**book ceiling** పుస్తక ఆచ్ఛాదన

A hinged ceiling made from a pair of flats, formally an integral part of a box set.

రెండు చట్రాలను కలిపి కట్టి పైకప్పుగా ఉపయోగించడం. ఆ చట్రాలను పేటికా దృశ్యబంధంలో పైకప్పుగా ఉపయోగిస్తారు.

**book flat** పుస్తక చట్రం

Two flats hinged together on the vertical - In the U.S. ***two-fold.***

రెండు చట్రాలను కలిపి నిలువుగా నిలబెట్టే పద్ధతి. అమెరికాలో దీనినే 'జమిలి చట్రం' అంటారు.

**book holder** అందింపు వ్యక్తి

A prompter.

నాటక ప్రతిని అన్ని సాంకేతిక వివరాలతోను రాసుకొని అవసరమైన అందింపు మాటలను నటులకు అందించే వ్యక్తి.

**book wing** పుస్తక పార్శ్వకం, పుస్తక చట్రం

A double flat hinged in the middle. It can stand by itself without bracing. It is chiefly used for masking purposes.

తెరిచిన పుస్తకంలాగా రెండు చట్రాలను కలిపి నిలబెట్టే విధానం. తమంత తాము నిలబడగలిగి, వెనక వున్న వస్తువులకు ఆచ్ఛాదనగా ఉండే తెరుచుకున్న రెండు చట్రాల కలయిక.

**booking office** బుకింగ్ ఆఫీస్, టిక్కెట్లు అమ్మేస్థలం

A place/room where tickets can be booked or bought for a performance.

నాటక ప్రదర్శనకు టిక్కెట్లు అమ్మేస్థలం.

**boom/boomerang** దీప దండెం

A tall vertical pipe with a heavy base (cast iron) to which spots or floods are attached. Frequently employed next to ***tormentors.***

రంగస్థలం పక్కన ఇరుపార్శ్వాలలోను పెద్ద పెద్ద గురి దీపాలను, బరి దీపాలను కూడా కట్టడానికి అనువుగా ఉండే మూసపోసిన ఇనుముతో తయారు చేసిన గట్టి నిలువు స్తంభం. ఇది మామూలుగా ఆచ్ఛాదనచట్రాలకు పక్కనే కట్టడం ఆనవాయితి.

**booth** మండపం

short for ***booth stage,*** for which see below.

**booth stage** మండప రంగస్థలం

A temporary theatre, consisting of a sturdy platform and sometimes equipped with rudimentary items of scenery and props where travelling troupes performed wide varities of entertainment at fairs in Europe.

యూరోప్‌లో సంచార నాటక సమాజాలు నాటకం ఆడడానికి వీలుగా కట్టిన తాత్కాలిక వేదిక. అత్యవసరమైన పరికరాలు అమర్చబడి ఉండే ఈ రకం రంగస్థలాలు ముఖ్యంగా జాతరలలోను, ఉత్సవాలలోను ఉపయోగిస్తారు.

**border** జాలరు, అంచు

Above the stage, a curtain hung parallel to the proscenium to prevent the audience from seeing lights, battens and the stage loft.

రంగస్థలంపైన కట్టిన దీపాలు, వాటిని వేలాడదీసే అడ్డుకర్రలు కనిపించకుండా రంగస్థల తోరణానికి ముందుగా కట్టే సన్నని అడ్డుతెర.

**border, ceiling** పై కప్పు జాలరు

See ***ceiling border.***

**border, cloud** ఆకాశం జాలరు

See ***cloud border.***

**border, proscenium** తోరణం జాలరు, రంగద్వారం జాలరు

See ***proscenium border.***

**border lights** జాలరు దీపాలు, తోరణ దీపాలు

A strip of lights used to give general illumination and colour to the stage from above, mounted in a metal trough or compartments, and hung parallel to the proscenium arch behind a border.

రంగ తోరణాని (Proscenium arch) కి వెనక, దానికి సమాంతరంగా వేలాడకట్టిన దీపపు వరస. రంగస్థలానికి సామాన్య కాంతిని ఇచ్చే తోరణ దీప వరుస.

**bottom lighting** పాద దీపనం

Foot lights, ground rows, backing lights, cyclorama floods, etc., that are plotted to illuminate the lower part of the setting of top lighting.

రంగదృశ్యాల కింది భాగాలను దీపనం చేయడానికి ఉపయోగించే పాదదీపనం. ఇందులో వాడే బరిదీపాలు (floods), వరుస దీపాలు (ground rows), సహాయక దీపాలు (backing lights) దృశ్యబంధంలోని కింది ప్రదేశాలను దీపనం చేస్తాయి.

**bottom strip** పాద దీప పంక్తి

Same as ***bottom lighting.***

**Boulevard Theatre** బోలెవార్డ్ నాటకరంగం

The commercial theater of Paris, centred in the medium and smaller theatres of the Paris boulevards which sprang up at the turn of the century. They presented, and still present, plays designed for light, pleasant entertainment.

ఫ్రెంచ్‌లో బోలెవార్డ్ అంటే "అటు ఇటు చెట్ల వరుసలు ఉన్న విశాలమైన మార్గం" అని అర్థం. పారిస్‌లోని వ్యాపార నాటకశాలల సముదాయం ఈ ప్రధాన మార్గానికి అటు ఇటు నెలకొని ఉన్నాయి. 20వ శతాబ్ది ప్రారంభంలో బయలుదేరిన ఇక్కడి నాటకశాలలు ఒక పేరొందిన నటుడు లేదా నటి ముఖ్యపాత్రగా తేలికగా ఉండే ఆహ్లాదకరమైన నాటకాలు ఆడడంలో ప్రసిద్ధికెక్కాయి.

**bourgeois drama/bourgeois theatre** మధ్యతరగతి నాటకం/మధ్య తరగతి నాటకరంగం

As applied to drama, more particular to tragedy, characterized by middleclass *dramatic personae*, developed during 18th and 19th centuries. Hence ***bourgeois comedy, bourgeois tragedy.***

18, 19 శతాబ్దాలలో మధ్యతరగతి ప్రాముఖ్యంలోకి వచ్చిన తరువాత వాడుకలోకి వచ్చిన పదం. అంతవరకు ఉన్న రాచరికానికి బదులుగా మధ్యతరగతి మనుష్యుల జీవితాలను ప్రతిబింబించే నాటకం. దీనినే 'కౌటుంబిక నాటకం' అని కూడా అంటారు. ఇందులో కౌటుంబిక హాస్య నాటకాలు (డ్రాయింగ్ రూమ్ కామెడీస్), మధ్యతరగతి జీవితాలలో జరిగే విషాద సంఘటనల ఆధారంగా రాయబడిన కౌటుంబిక విషాద నాటకాలు ముఖ్యమైన ప్రక్రియలు.

**bourgeois comedy** మధ్య తరగతి హాస్యనాటకం

See ***bourgeois drama***.

**bourgeois tragedy** మధ్య తరగతి విషాద నాటకం

See ***bourgeois drama***.

**bow, to take a** సభా వందనం

See ***take a bow.***

**box office** బాక్సాఫీసు, టిక్కెట్లు అమ్మేచోటు

1. Main booking office.
2. Short for ***box-office appeal,*** for which see below.

1. టిక్కెట్లు అమ్మేస్థలం.
2. టిక్కెట్లు బాగా అమ్ముడుపోవడం ద్వారా విజయవంతమైన నాటకం.

**box offfice appeal** ఆకర్షకం

The drawing power of a leading player or a play.

ఒక ప్రధాన పాత్రధారి లేదా ఒక నాటకం ప్రేక్షకామోదం పొందడం ద్వారా ఎక్కువమంది ప్రేక్షకులను రాబట్టగలిగే శక్తి.

**box office plan** స్థల / పీఠ పంక్తి ప్రణాళిక

The seating plan of the bookable seats in a theatre.

ప్రేక్షకులు కూర్చునే స్థలాలను ఏర్పాటుచేయడానికి నాటకశాల యజమానులు అనుసరించే ప్రణాళిక.

**box scene** పేటికా దృశ్యం, త్రైపార్శ్వక దృశ్యం

One made up of flats, forming the back and both sides, as opposed to an open set consisting of a back-cloth and wings.

చట్రాలతో మాత్రమే నిర్మించిన దృశ్యబంధం. మూడుపక్కలా – ఒక్కొక్కప్పుడు పైన కూడా చట్రాలతో నిర్మించడం వల్ల పెట్టెలా ఉండడంతో దీనికా పేరు వచ్చింది.

**box set** పేటికా దృశ్య బంధం, త్రైపార్శ్వక దృశ్యబంధం

A stage set with three walls on three sides. Conventionally in imitation of a room in which the fourth wall has been removed. The full box set dates back to 1840. It is entirely made up of one of scenic element - the flats.

మూడు వైపులా చట్రాలతో గోడలను నిర్మించి ఒక గది ఆకారాన్ని సృష్టించిన దృశ్యబంధం. దీనిలో నాలుగో గోడలా ఉండే ముందు తెరను తొలిగించడం ద్వారా ఆ గదిలో ఏం జరుగుతున్నదో తెలుసుకోవడం ఈ దృశ్యబంధ ప్రత్యేకత. వాస్తవిక నాటకాలలో ఇటువంటి దృశ్యబంధాన్ని ఉపయోగిస్తారు.

**box teaser** ఆచ్ఛాదన యవనిక

An L-shaped teaser made out of a flat, the bottom of which is turned upstage at a right angle to support lights.

ఒక ఎల్ ఆకారంలో ఉన్న ఆచ్ఛాదన తెర. ఈ తెర నాలుగు పక్కల చెక్కీలకు బిగించబడి ఉండి కింది భాగం రంగస్థలంలోని

ఊర్ధ్వ ప్రదేశం వైపుకు లాగి అమర్చబడి ఉంటుంది. ఈ చెక్కి సరికోణం పైతోరణ భాగాన్ని కప్పుతూనే గురిదీపాలకు కూడా ఊతమిస్తూ ఉంటుంది.

**boy actor** బాలనటుడు

A male child actor, in contradistinction to an adult actor. A company made up of such male boy actors was common in the Elizabethan period. Hence ***boy companies.***

వయసులో పెద్దవారయిన నటులకు భిన్నంగా పెద్ద, చిన్న పాత్రలను కూడా తామే ధరించే బాలనటులు. ముఖ్యంగా ఎలిజబెత్‌రాణి కాలం నాటి నాటకాలలో ఇటువంటి బాలనటులు ఆడవేషాలు వేయడానికి నెలజీతాల మీద పనిచేసేవారు.

**boy company** బాలల నాటకమండలి

A company made up of young actors of the English royal choirs who often acted in plays during the 16th century. They appeared in the plays of Ben Jonson and John lyly.

బాలనటులతో ఏర్పడిన నాటక సంస్థ. వృద్ధ యువ వేషాలను, స్త్రీ పురుష వేషాలను కూడా బాలలే నటించడం ఇటువంటి నాటకమండలిలో ముఖ్యం. ఎలిజబెత్‌రాణి కాలంలో బెన్ జాన్సన్, జాన్ లిలీ వంటి రచయితలు బాలనటుల కోసం నాటకాలు రాసి ప్రదర్శించారు.

**brace** ఊతకోల

Portable support for flats. A rod hooked to the back of a flat at one end and screwed down to the floor on the other.

చిత్రాలను నిలబెట్టడానికి ఉపయోగించే ఊతకోల. ఈ ఊతకోలకు ఒక చివర చిత్రానికి, మరొక చివర నేలకు బిగించే సాధనం.

**brace cleat** బిగింపు రేకు, బిగింపు ఊతకోల

A device used to fasten stage brace to scenery.

రంగ దృశ్యాలను బిగించడానికి వాడే ఇనప లేదా కొయ్య ముక్క.

**brace jack** బిగింపు చట్రం

Right-angle triangular frame used for bracing scenery.

దృశ్యాలను బిగించడానికి వాడే త్రిభుజాకారంలో ఉండే ఇనపముక్క.

**brace eye** ఊతకోల రంధ్రం

A metal cleat fastened to the back of the frame of a flat, with an eye into which a brace hook can be locked. See ***brace cleat.***

తాళ్ళతో ఉతకోలను కట్టడానికి అనువుగా ఆ ఊతకోలకు ఉండే కన్నాలు.

**Bread and Puppet Theatre** బ్రెడ్ అండ్ పప్పెట్ నాటకరంగం

Off-Off-Broadway (U.S.) theatre group, founded and managed by German-born Peter H. Schumann, which acts with masks, and lifesize or giant puppets. Characterized by ritualistic, slow-motion, symbolic productions without words (e.g. *Fire,* 1966); they have also organized street shows or participated in demonstrations against the war in Vietnam or racism.

అతి దూరస్థ బ్రాడ్‌వే నాటకసంస్థ. జర్మన్ దేశంలో జన్మించిన పీటర్ షూమన్ దీనిని ప్రారంభించాడు. కర్మకాండ ప్రధానమైన

ప్రదర్శనలు, కరాళాలతో వాచిక రహితమైన ప్రతీకాత్మక నాటకాలు మొదలైనవి వీరి ప్రత్యేకత. ప్రజావిరోధ కార్యక్రమాలకు నిరసనగా ఉద్యమాలు, వీధి ప్రదర్శనలు యివ్వడం (ఉదా॥ వియత్‌నామ్ యుద్ధం) కూడా వీరి కార్యక్రమాలలో ఒకటి.

**break away** విచ్ఛిన్నం, నిపాతం

Costumes, scenery or properties designed to fall apart, collpse or break on cue. A property or part of a setting constructed in such a way as to break apart on cue.

అవసరమైనప్పుడు విడిపోవడానికి వీలుగా తయారుచేసిన దుస్తులు, దృశ్యబంధాలు, పరికరాలు. ఉదాహరణకు భూకంపం వచ్చినప్పుడు ప్రతివస్తువూ ఛిన్నాభిన్నం కావడం – లేదా హాస్యనాటకాలలో పాత్రల తత్వాలను బహిర్గతం చెయ్యడానికి ఒక కోటు కాలరో, చొక్కా చివరో పట్టుకుంటే అది తునాతునకలై లోపల దాచిన వస్తువులు బయటపడడం – మొదలయినవి.

**break away scenery** విచ్ఛిన్న నిపాత దృశ్య చిత్రాలు

Scenery that breaks or changes its form in full view of the audience.

ప్రేక్షకుల సమక్షంలోనే ఏ భాగానికాభాగం దృశ్యబంధాలు విడిపోవడం.

**break up** ఛిన్నాభిన్నం

For actors, to lose composure on stage and be unable to continue the scene due to another actor’s horseplay or practical jokes in the midst of a performance.

నాటకం మధ్యలో ఒక నటుడి అపసవ్య నటనవల్ల నాటకం పాడైపోవడం; ఇతర నటుల నటన ఛిన్నాభిన్నం కావడం.

**breaking** నిపాత ప్రదర్శన

The closing of a show.

నాటక ప్రదర్శనను ఆపుచేయడం.

**breathing (v. & n.)** శ్వాసించు, ఉచ్ఛ్వాసనిశ్వాసాలు, శ్వాస

The act of drawing the air into and then expelled from the mouth. The exhalation must be controlled and strong so that sound from the abdomen enables strong voice. This is called 'abdomenal breathing or 'dimphragmatic breathing'.

ఉచ్ఛ్వాస నిశ్వాసాలు. నటనకు సంబంధించినంతవరకు ముక్కుతోగాలి పీల్చి, నోటితో వదలడం అవసరం. వదిలేగాలిని మెల్లగా మన పాత్ర అవసరాలకు అనుగుణంగా వదలాలి. ఉదరం (నాభి) దగ్గరనుంచి పీల్చేగాలిని abdomenal breathing లేదా diaphragmatic breathing (ఉదర పటల శ్వాస) అంటారు.

**breeches part** పురుష వేషం

A role in which a girl actor plays a male character, common feature in English comedies of the early 18th century.

ఒక స్త్రీ పురుష వేషాన్ని ధరించి నటించడం. 18వ శతాబ్దం ఇంగ్లీషు హాస్యనాటకాలలో ఇటువంటి పాత్రధారణ సామాన్యం.

**bridge** వంతెన, హేతువు

1. A walking way above the stage used to reach stage equipment.
2. In British terminology, a section of the stage floor which can be raised or lowered.

1. రంగస్థలం పైభాగాన రంగసామగ్రి ఉంచిన ప్రదేశాన్ని చేరుకోవడానికి ఉపయోగించే వంతెన.

2. బ్రిటిష్ పరిభాషలో రంగస్థలాన్ని గాని, రంగస్థలంలో ఒక భాగాన్ని గాని పైకి లేపడానికి, కిందకు దించడానికి వీలైన భాగం. ఈ రంగ భాగాన్ని హైడ్రాలిక్ పద్ధతి ద్వారా పైకి కిందికి కావలసిన ఎత్తులో అమర్చుకోవచ్చు.

**bridle** కళ్లెం

Two or more ropes or chains attached by a ring-eye or shackle, to the end of a grid line & fitted , at intervals, clips to a batten, thus distributing a heavy load of lighting, battens, flown flats etc.

ఒక ఇనపచట్రానికి బిగించిన రెండు కాని అంతకన్నా ఎక్కువగాని సమదూరంలో కట్టిన తాళ్లు, లేదా గొలుసులు. వీటిని ఇనపదండెం పొడుగునా సీలల(clamps) తో బిగించి ప్రతి ఒక్క తాడుకు లేదా గొలుసుకు చివర దీపాలను కట్టే పద్ధతి.

**British Drama League** బ్రిటీష్ డ్రామా లీగ్

Founded by Whitworth in 1919, the BDL is an association devoted to the fostering of drama of all kinds, professional as well as amateur, which has, however, become the representative organization of British amateur societies. The BDL maintains the most comprehensive library of plays in Britain, an excellent information service, and organizes training courses for directors, etc. The BDL was renamed British Theatre Association in 1972 – an expression of its widening sphere of concern with all aspects of drama.

ఇంగ్లండులో వృత్తి, ఔత్సాహిక నాటకరంగాలను ప్రోత్సహించడానికి 1919లో ఏర్పడిన సంస్థ. రానురాను ఔత్సాహిక నాటక సమాజాల సమన్వయకర్తగా ఎంతో కృషి చేసింది. ఇంగ్లండులో నాటక ప్రతులను అతిపెద్ద సంఖ్యలో జాగ్రత్తపరిచిన సంస్థ. అందులో నాటకరంగ సమాచారం కూడా పెద్ద ఎత్తున సేకరించబడి ఉంది. ప్రతి సంవత్సరం ఔత్సాహిక దర్శకుల కోసం శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్న సంస్థ. 1972 నుంచి దీనిని బ్రిటిష్ థియేటర్ అసోసియేషన్ అని పిలుస్తున్నారు.

**broad comedy** అశిష్ట హాస్య నాటకం, ముతక హాస్య నాటకం

Slapstick or farcical comedy played on crude lines with all the points laboured and 'comic bits' introduced for the sake of cheap laughs.

ప్రహసన ప్రాయమైన, నటుల శారీరక విన్యాసాల ద్వారా హాస్యాన్ని సృష్టిస్తూ, అందుకు గాను కొన్ని హాస్య విన్యాసాలను రూపొందించుకొని అశిక్షిత ప్రేక్షకులకు నవ్వు తెప్పించడమే లక్ష్యంగా ఉన్న హాస్యనాటకం.

**broadside** విస్తృత కరపత్రం

A sheet printed on one side announcing play performances, etc. largely used in the 17th and 18th centuries and up to the present day.

నాటక ప్రదర్శనను గురించి తెలియ చెప్పడానికి ఒక వైపున వివరాలు ముద్రించిన పెద్ద సైజు కరపత్రం.

**Broadway** బ్రాడ్ వే

The street in New York city that runs through the Theatre district in Manhattan. The street itself, the district around it, and the commercial theatre in New York are all referred to as Broadway. Broadway became the centre of New York theatre in the 1850's, and by 1890's, thanks to its brilliant lighting, it was known as the Great White way. It reached its peak in 1920's when it boasted of 80 theatres. Since then it has suffered a gradual decline due to its escalating cost and is now confined to specializing chiefly in lavish musicals and light comedies employing a small cast.

న్యూయార్క్ నగరంలో, నాటక ప్రాంతంగా చెప్పుకునే మాన్‌హాటన్‌లో నాటకశాలలు అధికసంఖ్యలో ఉన్న ప్రఖ్యాతమైన వీధి. ఈ వీధికి 'విశాల వీధి' అని పేరు. అందువల్ల ఈ వీధిలో ఉన్న నాటకశాలల ప్రాంతాన్ని అంతటిని ఇదే పేరుతో పిలుస్తారు. 42 నుంచి 50 నంబరు వీధుల మధ్యగా బ్రాడ్‌వే వెడుతుంది. ఆ వీధి, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలు, ఆ ప్రాంతాలలో ఉండే

వ్యాపార నాటక రంగం – వీని అన్నింటి సమాహారం బ్రాడ్‌వే. 1850 ప్రాంతాల బ్రాడ్‌వే న్యూయార్క్ నగరంలో ప్రఖ్యాతమైన నాటక కేంద్రం అయింది. 1890 ప్రాంతాలకు అక్కడ వెలిగే దీపకాంతి వల్ల "కాంతి మార్గం" (The Great White Way)గా ప్రఖ్యాతి పొందింది. 1920 ప్రాంతాలకు వ్యాపార నాటకానికి ప్రపంచ కేంద్ర అయింది. అప్పుడు 80 నాటకశాలలతో అనన్య సామాన్యమైన సంచలన నాటకాలతో కోట్ల బిలియన్ పెట్టుబడితో ప్రపంచ నాటక రంగానికి అధిష్ఠాన దేవత అయింది. ఆ వ్యాపార నాటకరంగం అంత విజయవంతంగా ఉన్నప్పుడే దానికి ప్రతిగా 'ఆఫ్ బ్రాడ్‌వే' (దూరస్థ బ్రాడ్‌వే) 'ఆఫ్ ఆఫ్ బ్రాడ్‌వే' (అతిదూరస్థ బ్రాడ్‌వే) ఉండే నాటక రంగాలు వచ్చి, ప్రయోగనాటకాలకి ప్రధాన కేంద్రాలయినాయి. ఎంతో వ్యయంతో కూడి వుండడం వల్ల ప్రస్తుతం బ్రాడ్వే పూర్వ వైభవాన్ని కోల్పోయి సంగీత నాటకాలకి, చిన్న నటనతో కూడిన తేలికపాటి హాస్య నాటకాలకి పరిమితమైంది.

**Broadway, off** దూరస్థ బ్రాడ్‌వే

See ***off* Broadway.**

**Broadway, off off** అతిదూరస్థ బ్రాడ్‌వే

See ***off off* Broadway.**

**buffoon** హాస్యగాడు

A comic actor indulging in stage fooling with broad comedy business.

రంగస్థలం మీద మాటలతోను, ముఖ్యంగా వికృత శారీరక చేష్టలతోను నవ్వుతెప్పించే పాత్రధారి.

**baffoonery** చేష్టాగతహాస్యం

Stage fooling; broad comedy business.

నాటకాల్లో విదూషకుడు, అతడు చేసే హాస్య నటన.

**build** నిర్మించు, పెంచు

To increase the tension of a speech or scene, using energy, emotional key.

నాటకంలో ఒక సంభాషణలోకాని, దృశ్యంలోకాని నటుల బలాన్ని, ఉద్వేగాలను పెంచి సంఘర్షణను బలోపేతం చేయడం.

**bunch lights** దీపగుచ్ఛం

A cluster of lights in a wing or any position needing extra illumination which cannot be provided by standard lighting.

మామూలుగా వాడే దీపాల కాంతిచాలక పార్శ్వాలలో నిలువు దండాలమీద నిలబెట్టి వాడే దీపాల సమూహం.

**burla** ఆశు ప్రహసనం, బర్లా

A comic scene interporlated into commedia performance. Acted out by minor characters in slapstick fashion, the word gave rise to terms like burletta and burlesque.

'కమీడియా' అనే ఇటాలియన్ హాస్యనాటక సంప్రదాయంలో మధ్యలో ఆశువుగా కూర్చే ప్రహసన దృశ్యం. శరీరవిన్యాసం, అవయవ చేష్టలు ప్రధానంగా అప్రధాన హాస్య పాత్రలు నటించే యీ సంప్రదాయం నుంచే తరువాత బర్‌లెటా (burletta), బర్‌లెస్క్ (burlesque) అనే హాస్యనాటికా పద్ధతులు జనించాయి.

**Bunraku** బున్‌రాకు

A popular puppet theatre form of Japan. The best known form of Japanese puppet theatre, in which almost life-size dolls act out a dramatic narrative set to music.

జపాన్‌లో ప్రసిద్ధమైన బొమ్మలాట. మనిషి నిలువెత్తు బొమ్మలతో వేసే ఈ బొమ్మలాటలకు ఆ దేశం ప్రసిద్ధికెక్కింది. ఒక్క బొమ్మను ఆడించడానికి ముగ్గురు వ్యక్తులు అవసరం అవుతారు.

**burlesque** అవహేళన రూపకం

1. A satiric play with a strong element of parody (especially of other literary genres). Sheridan's *The Critic* and Gay's *The Beggar's Opera* are examples.
2. In U.S. a kind of entertainment consisting of comic performance and striptease, now limited only to night clubs.

1. ఇంగ్లండులో అనుకరణా ప్రధాన నాటకాన్ని ఈ పేరుతో పిలుస్తారు. ఇందులో ఏదో ఒక సాహిత్య ప్రక్రియలలో ఉన్న ప్రఖ్యాత గ్రంథాలను అవహేళన చేయడం ధ్యేయం. గే రాసిన "Beggers' Opera", షెరిడాన్ రాసిన "The Critic" దీనికి ఉదాహరణ.

2. అమెరికాలో నైట్‌క్లబ్‌లో ఆడిపాడే హాస్య నాటకం.

**burletta** నవ్వుల నాటిక, హాస్యనాటిక, నవ్వులాట

A short burlesque.

చిన్న అవహేళన రూపకం.

**business** రంగస్థల వ్యాపారం, నటకార్యం

Short for ***stage business.***

Any on-stage activity by an actor, relating to another actor, or an object aimed at providing a specific effect.

నటుడు రంగస్థలం మీద చేసే కార్యకలాపాలు. మరొక నటుడితో గాని, రంగస్థలం మీద వస్తువులతో గాని – ఒక నిర్ణీత ఫలితాన్ని ఆశించి చేసే ఆంగిక చేష్ట. గతిచలనాలు మినహాయించి మిగిలిన అన్ని చేష్టలు, నటీనటుల కార్యకలాపాలు రంగస్థల వ్యాపారం కిందికి వస్తాయి. అన్ని రకాల హస్త పాద విన్యాసాలు – తలుపులు తియ్యడం, తినడం, తాగడం, ఉత్తరాలు రాయడం, ముష్టి యుద్ధాలు చెయ్యడం వంటి నటీనటుల ఆంగిక చేష్టలన్నీ రంగ వ్యాపారాలే! ఇందులో కొన్నింటిని రచయితే సూచిస్తాడు. మరికొన్ని నాటక పాఠ్యంలో కార్య వ్యాపారాలలో భాగంగా ఉంటాయి. కొన్నింటిని దర్శకుడు నిర్దేశిస్తాడు.

**business cue** రంగకార్య సంకేతం, సూచకం

A signal to notify an actor, a stagehand, etc. that it is time to get ready for an actor's business; to give such a signal.

పైన చెప్పిన రంగకార్యాన్ని నటుడు చేయడానికి ముందు ఇలా చేయాలని సూచించే మాట, లేదా మరొక పాత్ర చేష్ట.

**byplay** మూకచేష్ట, హావ భావ నటన

Business between two characters in a scene, mostly carried out in dumb show.

ఒక రంగంలో ఇద్దరు వ్యక్తుల మధ్య మాటలు లేకుండా చేష్టలతోనే జరిగే కార్య వ్యాపారం.

# C

**cable** కేబుల్, విద్యుత్ వైరు

Rubber - or fiber-insulated wire carrying electric current from the switch-board or from the floor pockets to the fixtures to a given source.

దీపఫలకం (స్విచ్ బోర్డ్) నుంచి గాని, రంగమాళిగ నుంచి గాని అవసరమైనచోట్లకు విద్యుత్తును సరఫరా చేయడానికి ఉపయోగించే రబ్బరు లేదా ఫైబర్ తొడుగు వున్న రాగితీగె.

**cackle** సంవాదం

British slang term for dialogue.

ఆంగ్ల మాండలికంలో "సంభాషణలు" అని అర్థం.

**cake** ముద్ద రంగు

A flattened mass of different shades of colours used for stage make-up. These were in use until colour tubes came into the market.

వేషరచనలకు ఉపయోగించే రంగుముద్ద. ఇది వివిధ రంగులలో దొరుకుతుంది. వేషరచనకు ట్యూబులు రాకముందు దీని వాడకం విరివిగా ఉండేది.

**call** పిలుపు, ఆమంత్రణం

Announcement of the time performers are required to be present for rehearsal or performance.

పూర్వాభ్యాసాలకు గాని, ప్రదర్శనకు గాని నటీనటులు హాజరు కావలసిన సమయాన్ని గురించిన హెచ్చరిక.

**call back** పునరామంత్రణం

To call back actors who took an audition for a final interview or final readings.

నట పరీక్షలో రెండవ దశ. మొదటి దశలో ఎంపికైన నటులను పాత్ర తుది నిర్ణయం జరిగేలోపు మరొకసారి పరీక్షించడానికి తిరిగి రమ్మని పిలుపు.

**call boy** ఆమంత్రకుడు

A lad who calls the acts, and individual artists during the running of the play. He stations himself behind the stage manager in the prompt corner and acts upon his orders.

అంకం అయిపోతూ ఉండగా నటీనటులకు తరువాతి రంగం గురించి చెప్పడానికి, నటీనటుల ప్రవేశాలను వారికి తెలియ చెప్పడానికి నియమితుడైన వ్యక్తి. మామూలుగా ఈ ఆమంత్రకులు 15–20 సంవత్సరాలలోపు వారై ఉంటారు. రంగస్థల నిర్వాహకుడితో ఉంటూ అతని ఆజ్ఞలను పాలించడం ఇతడి పని.

**call board** నోటీసు బోర్డు, వార్తా ఫలకం

A backstage bulletin board for posting information regarding timings or other messages for cast and crews.

రంగస్థలం వెనక నటీనటులకు, నేపథ్య కార్యకర్తలకు ముఖ్యమైన వార్తలను తెలియచెప్పడానికి ఏర్పాటుచేసిన వార్తా ఫలకం.

**cameo (lighting)** నట కేంద్రీకృత దీపనం

A lighting situation in which only the actor is lighted and the background kept black.

నటులు మాత్రమే దీపకాంతిలో ఉండి, వెనక పృష్ఠభూమి అంతా అంధకారంలో ఉండేవిధంగా దీపనం చేయడం.

**cameo part / cameo role** లఘు విశిష్ట భూమిక / లఘు విశిష్ట పాత్ర

A very small but important role in a play, especially one that serves to provide a brief and impressive appearance for a well-known actor. For example, the Gravedigger in *Hamlet*.

నాటకంలో చిన్నదైనా ముఖ్యమైన పాత్ర. ఉదాహరణకు 'హామ్లెట్' నాటకంలో కాటికాపరి పాత్ర. 'కన్యాశుల్కం'లో అసిరిగాడి పాత్ర.

**candle power** కాండిల్ పవర్

The basic unit of light level.

దీప పరిమితిని తెలియజేసే ప్రాథమిక కొలమానం.

**canon** రచనా సముదాయం, సమగ్ర సాహిత్యం

The entire body of work by a given playwright.

ఒక నాటక రచయిత రాసిన అన్ని రచనల సమూహం.

**canvas** కాన్వాస్, నారగుడ్డ, నారగుడ్డతో బిగించడం

1. A coarse cloth made usually of cotton which is used for painting the curtains and the wings.
2. Linen or rough cloth used to cover a flat, a drop, etc. Also to cover a flat with canvas, hence ***canvassing.***

1. చిత్రాలకు బిగించే నారగుడ్డ. దానిమీద అవసరమైన రంగుల్ని వాడుకుని చెరిపివేయడానికి వీలయిన నారగుడ్డ.
2. ఒక చట్రానికి లేదా తెరకి నార గుడ్డను బిగించడం.

**caricature** వ్యంగ్య చిత్రం

The mocking of a character or person by exaggerated imitation.

ఒక పాత్రనో, వ్యక్తినో వ్యంగ్యాత్మకంగా అనుకరించడం ద్వారా అవహేళన చేయడం.

**cape-and-sword play** కరాళ–ఖడ్గ నాటకం

Spanish comedy featuring sword play, disguises, gallant lovers and beautiful ladies of the nobility.

16వ శతాబ్దంలో స్పెయిన్ దేశంలో పై తరగతి స్త్రీ పురుషులు పాల్గొనే హాస్య నాటకం. ఇందులో కత్తి యుద్ధాలు, కరాళధారులైన యువకుల ఆటపాటలు, నృత్యకేళికలు ఉండేవి. లోప్ డి వేగా అనే ప్రఖ్యాత స్పానిష్ రచయిత ఇటువంటి

నాటకాలు రాసినవారిలో ప్రముఖుడు.

**Caroline drama** కెరోలిన్ నాటకం

English drama written during the reign of Charles I (1625-49). Caroline drama is definitely inferior to that of the earlier Elizabethan and Jacobean periods. The best known dramatists were John Ford and James Shirley.

మొదటి ఛార్లెస్ (1625-49) ఇంగ్లండును పరిపాలించిన రోజుల్లో వచ్చిన ఆంగ్ల నాటకం. ఇది అంతకు పూర్వం వచ్చిన ఎలిజబెతాన్, జాకోబియన్ నాటకాలతో పోలిస్తే అధమ నాటక యుగంగా పేర్కొనవచ్చు. అప్పుడప్పుడే ఇంగ్లండులో పెరుగుతూ వచ్చిన పవిత్రుల (Puritans) ఆధిపత్యం వల్ల నైతిక విలువలకు ప్రాధాన్యం హెచ్చి సృజనాత్మక స్వేచ్ఛకు ఆటంకం ఏర్పడ్డది. వీరి ప్రోద్బలం వల్లే 1642లో నాటకశాలలన్నీ అవినీతిని ప్రోత్సహిస్తున్నాయన్న మిషతో మూసివేయడం జరిగింది. ఈ కాలంనాటి పేర్కొనదగిన నాటక రచయితలు జాన్ ఫోర్డ్, జేమ్స్ షెర్లీ లు.

**carpet and frame system** ద్వి చక్ర పద్ధతి

A method of effecting a rapid change of scenery developed in Italy in 17th century, it consisted of pairs of flats mounted on wheel platforms, which were drawn beneath the stage by ropes on a network of rails so that one flat disappeared into the wings when another automatically took its place.

17వ శతాబ్దం ఇటలీలో త్వరితగతిని రంగస్థల దృశ్యాలను మార్చే పద్ధతి. దీని ద్వారా ఒక చక్రాల బండి మీద రెండు, మూడు చట్రాలను నిలబెట్టి అవసరమైనప్పుడు రంగస్థలం మీదికి తాళ్ళ సహాయంతో లాగేవారు. ఒక చట్రం రంగస్థలం మీద ఉంటే రెండవ దానిని పక్క తెరల వెనుకకు లాగేవారు. ఈవిధంగా మార్పు చేయడం వల్ల దృశ్యానికి దృశ్యానికి మధ్య కాలవ్యవధి ఉండేది కాదు.

**cast (n)** పాత్రధారులు, నటవర్గం

Group of actors having parts in a play.

ఒక నాటకంలోని వివిధ పాత్రలకు ఎన్నుకున్న పాత్రధారులు. ఆ నటవర్గ పట్టికను 'పాత్రధారుల పట్టిక' (కాస్ట్ లిస్ట్) అంటారు.

**cast (v)** నటనిర్ణయం

See ***casting.***

**caster** భార యంత్రం, తోపుడు చక్రం

Rubber-tired ball-bearing wheel and support not less than 4 inches in diameter used for shifting scenery.

పెద్ద నాటకశాలలలో రంగస్థలం మీద పెద్ద పెద్ద దృశ్యబంధాలను, పరికరాలను తేలికగా తొలిగించడానికి, తీసుకుని రావడానికి ఉపయోగించే చక్రాలతో కూడిన తోపుడు బండి. ఇందులో రెండు రకాల బండ్లు ఉంటాయి. 1) అన్ని పక్కలకు తిరగ గలిగేది (దీనిని 'స్వివెల్' జంగమ చక్రం) అంటారు. 2) వెనక ముందులకు మాత్రమే తిరిగేది (దీనిని 'స్టేషనరి' స్థావర చక్రం) అంటారు.

**casting** నట నిర్ణయం, పాత్ర నిర్దేశం, భూమికా నిర్ణయం

The end of the audition process and the assignment of a particular role to a given performer. To decide which person shall play which part.

పాత్రలకు తగిన నటీనటులను ఎన్నుకోవడం. ఇది దర్శకుని బాధ్యత. అయినా అతనికి సహాయం చేయడానికి ఒక కార్యవర్గం ఏర్పడవచ్చు. పాత్ర స్వరూపస్వభావాలను బట్టి, వారి నటనా చాతుర్యాన్ని బట్టి నటీనటుల చేత విభిన్న పాత్రల సంభాషణలు

చదివించి అందులో నుంచి పాత్రకు అనువైన నటుల్ని ఎంపిక చేయడం.

**casting committee** నట నిర్ణాయక సంఘం

A committee usually consisting of the director, the producer who backs the production and, if needed, the writer or the stage manager to select actors for various roles.

నటీనట నిర్ణయంలో దర్శకునికి సహాయం చేసే సంఘం. ఇందులో దర్శకుడు కాక ప్రయోక్త, రచయిత లేదా రంగస్థల నిర్వాహకుడు సభ్యులుగా ఉంటారు.

**cast list** పాత్రధారుల పట్టిక

See ***cast*** (n).

**catalyst/catalytic agent** ప్రేరక శక్తి / ప్రేరక వ్యక్తి

Term in modern theatre describing a character whose function in a play is to introduce a change or disruption in a stable situation and thus, to initiate the action of the play; similar to ***inciting force***.

ఆధునిక నాటకంలోని ఒక సన్నివేశంలో సాధించదలుచుకున్న మార్పును లేదా స్తబ్దంగా ఉన్న ఒక సన్నివేశాన్ని ముందుకు కదిలించి నాటకకార్యానికి ఉన్ముఖం చేయడం; ఆ విధంగా చేసే వ్యక్తి.

**catastasis** ప్రతికర్ష, సంకట స్థితి

Greek word for crisis or height of the action in a play.

నాటకంలో అత్యుత్తమ విషమస్థితిని ప్రతిబింబించే పతాక సన్నివేశం (గ్రీకు నాటకంలో).

**catastrophe** ఆఘాతం

The final event or conclusion that involves a tragic end (often death), especially in a 4-act or a 5-act play.

ఐదంకాల నాటకంలో చిట్టచివరి భాగం. మామూలుగా "ముగింపు" అని పిలవబడే నాటకంలోని ఈ చివరి భాగం అంతవరకు ఇతివృత్తంలో కూర్చిన ముడులనన్నింటినీ విప్పి నాటకాంతానికి దోహదపడుతుంది. విషాద నాటకంలో ఈ చివరి భాగాన్ని 'ఆఘాతం' అనీ, హాస్య నాటకాలలో దానినే రిజల్యూషన్ – ముగింపు అనడం కద్దు. విషాద నాటకంలో నాయకుని విధి విపర్యయం (reversal of fate) లేదా ఆ నాయకునికి తానెవరో తెలిసివచ్చే ఆత్మజ్ఞానం (recognition), తద్వారా అతడు తప్పిదాన్ని గ్రహించి తనను తానే శిక్షించుకోవడం, ఆత్మహత్య మొదలైనవి కనిపిస్తాయి. హాస్య నాటకాలలో ప్రేయసీ ప్రియుల కలయిక "ముగింపు". ఈ పారిభాషిక పదాన్ని గస్టోవ్ ఫ్రైటాగ్ (Gustav Freytag) అనే జర్మన్ విమర్శకుడు 5 అంకాల నాటకాన్ని విశ్లేషిస్తూ ఉపయోగించాడు.

**cat calls** పిల్లి కూతలు, అసమ్మతి ధ్వనులు

Audience reaction to a bad performance, responding with cat calls.

నాటకం బాగుండక పోతే ప్రేక్షకులు చేసే అల్లరి, పిల్లికూతలు.

**catharsis** ఉద్వేగ క్షాళన

Greek term used by Aristotle to describe the purgation of pity and fear experienced by the audience at a performance of a tragedy. Also called ***purgation.***

విషాద నాటక వీక్షణం వలన ప్రేక్షకులలో కరుణ భయానక ఉద్వేగాల క్షాళన జరుగుతుందని చెబుతూ అరిస్టాటిల్ వాడిన పారిభాషిక పదం. తన కాలం నాటి వైద్య పరిభాష నుంచి అరిస్టాటిల్ ఈ పదాన్ని స్వీకరించాడు. మానవుల తత్వంలో అవసరం కన్న ఎక్కువ వున్న కరుణ, భయానక ఉద్వేగాలను క్షాళన చేయడం ద్వారా అది ప్రేక్షకుడి ఆరోగ్యానికి కారణభూతం అవుతుందని, తద్వారా అతని ఆనందానికి దోహదం చేస్తుందని అరిస్టాటిల్ భావించాడు.

**cathurn** కాథర్న్, ఎత్తుబూట్లు

Originally a flat shoe used in Greek tragedy; acquired a raised sole in the Hellenistic period and developed to an eight-inch platform shoe in the Roman theatre.

గ్రీకు విషాదనాటకంలో నటీనటుల్ని ఎత్తుగా చూపడానికి ఉపయోగించే బూట్లు. ముందు సమతలంగా ఉన్నా, హెలెనిస్టిక్ కాలానికి మడమలు ఎత్తుగా ఉండి రోమన్ నాటక కాలానికి వీటి ఎత్తు 8 అంగుళాల వరకు పెంచబడ్డది.

**cat walk** పిల్లి వంతెన, మార్జాల సేతువు

A narrow metal platform suspended above the stage to permit ready access to lights and scenery hung from the grid.

రంగస్థలం మీద పై కప్పుకు దగ్గరలో వేళ్ళాడతీసిన ఒక వంతెన. దీపాలకు, దృశ్య చిత్రాలకు సరాసరి నడిచి వాటిని ఉపయోగించడానికి పనికి వచ్చే సన్నటి వంతెన. చప్పుడు కాకుండా నడిచే ఏర్పాటు వుంటుంది కనుక దీనికాపేరు వచ్చింది.

**ceiling** పైకప్పు / ఆచ్ఛాదన తెర / ఆచ్ఛాదన చిత్రం

Also called ***ceiling cloth.***

The scenery unit of wooden frame and painted canvas or a cloth hung horizontally to form the top of an interior set concealing the flies.

దృశ్యబంధం పైభాగంలో ఉండే తాళ్లు, వైర్లు కనిపించకుండా కట్టే పెద్ద కాన్వాసు గుడ్డ లేదా చిత్రం. ఇది దృశ్యబంధానికి పైకప్పుగాను, తెరలు పైకి ఎత్తి ఉంచే రంగ వసారా కనిపించకుండా ఆచ్ఛాదన చేయడానికి పనికి వస్తుంది.

**ceiling border** పైకప్పు జాలరు

A border simulating a ceiling used in the place of a ceiling cloth or a flat.

ఆచ్ఛాదన తెరకు బదులుగా పైకప్పును కనిపించకుండా చేయడానికి ఉపయోగించే జాలరు.

**ceiling plate** ఆచ్ఛాదన పట్టీ

A metal plate with a ring screwed to the battens of a ceiling for flying.

దృశ్యబంధాల చిత్రాలు చుట్టుకుని పైకిపోయి నిలవడానికి వీలుగా ఉపయోగించే ఇనపపట్టీ.

**cellar** భూమాళిగ

The understage space. It contains scenery and machinery for the transportation of scene pieces.

రంగస్థలం అడుగున ఉన్న ప్రదేశం. ఇక్కడ రంగదృశ్యాల మార్పుకు అవసరమైన యంత్ర సామగ్రి ఉంటుంది. అలాగే భూమాళిగ నుంచి కిందకు అంతర్ధానం కావడానికి వీలు కలిగించే ఖాళీ ప్రదేశంగా కూడా దీనిని ఉపయోగిస్తారు.

**censorship** సెన్సార్‌షిప్, నియంత్రణ పద్ధతి

The method of approving a play or film for screening after scrutiny and if needed, order for deletion of objectionable parts.

నాటకాలను, ముఖ్యంగా సినిమాలను చూసి అభ్యంతరకరమైన భాగాలను కత్తిరించి ప్రదర్శనలకు అనుమతినిచ్చే పద్ధతి.

**centre line** మధ్యరేఖ

A line on the stage floor, used for blocking rehearsals and settings; the floor plan on the stage, running along the stage's exact centre from upstage to downstage.

రంగక్షేత్రానికి మధ్యలో ఉండే ఊహాత్మక రేఖ. దర్శకులు, దృశ్యబంధ పరికల్పకులు ఈ ఊహారేఖ ఆధారంగానే క్షేత్ర ప్రణాళికను (floor plan) రూపొందించుకోవడం, పూర్వాభ్యాసాలను, గతి చలనాలను నియమించుకోవడం చేస్తారు.

**centre, stage** రంగస్థలం మధ్య

See ***stage geography.***

**central staging** వృత్త రంగ ప్రదర్శన

See ***arena stage.***

**chamber play** కక్ష్యాంతర నాటకం

Like chamber music, chamber play is a dramatic presentation of a play with a small cast for a small number of audience. It is more an excercise in the common enjoyment of a dramatic experience.

అతిక్లుప్తమైన రంగపరికరాలతో, కొద్దిమంది నటీనటులతో తగుమాత్రపు హాలులో కొద్దిమంది ప్రేక్షకుల ముందు ప్రదర్శించే నాటకం. ఉత్సాహవంతులైన కొద్దిమంది నట మిత్రులకు పరిమితమై, ఆహ్లాదాన్ని కలిగించే నాటకం. ఈ తరహా నాటకాలలో 'పఠన నాటకాలు' (రీడర్స్ థియేటర్) కూడా ఒక భాగం.

**Chamberline's Men** ఛాంబర్లేన్ నటబృందం

Elizabethan theatre company with which Shakespeare was mainly connected; he was one of the share-holders and wrote most of his plays for them. They appeared 1594-99 at J. Burbage's Theatre, subsequently at the Globe. In 1603, under the patronage of James I, they became the King's Players.

ఎలిజబెత్ కాలంనాటి ప్రఖ్యాత నాటక సమాజం. షేక్స్పియర్ భాగస్థుడుగా ఉంటూ తన నాటకాలను ఈ సంస్థకోసమే రాశాడు. ఈ కంపెనీ ముందు బర్బేజ్ నాటకశాలలో నాటకాలు ప్రదర్శించినా ఆ తరువాత ఎక్కువగా గ్లోబ్ నాటకశాలలో తన నాటకాలను ప్రదర్శించేది. 1603లో జేమ్స్ I ఇంగ్లండుకు ప్రభువు కాగానే ఈ కంపెనీయే 'కింగ్స్‌మెన్'గా మార్పు చెందింది.

**channel** మాధ్యమం

A circuit in the lighting or sound system.

దీపన, శబ్ద ప్రసారాలలో ఉపయోగించే విద్యుత్ వలయం (సర్క్యూట్).

**character** పాత్ర, భూమిక, పాత్ర శీలము

The word for a person in a play and a word for the qualities which constitute that person. The qualities most important in character are those of mind and spirit, that, together, distinguish one person's behaviour and beliefs from those of his fellow men.

నాటకంలో ఉండే ఒక వ్యక్తి పేరు, ఆ వ్యక్తిని ప్రత్యేకించి చూపే అన్ని లక్షణాలు. పాత్రలోని ఉద్వేగ, మానసిక లక్షణాలు ఆ పాత్ర వ్యక్తిత్వాన్ని నిర్ణయిస్తూ మరొక పాత్రకు యీ పాత్రకు ఉండే వైవిధ్యాన్ని నిర్దేశిస్తాయి.

**character actor** విశేష పాత్రోచిత నటుడు

An actor who specializes in striking and different roles from the ordinary ones, which call for characteristics quite different from his own - and those that demand portraying old roles, dialect roles, etc.

తన వయసుకన్న ముసలి లేదా చిన్న వయసులో ఉన్న పాత్రల్ని ధరించడానికి హావభావాలు, ఉచ్చారణ విధానం, గొంతు, నడక మొదలైన తన మామూలు ప్రవర్తనా విధానం మార్చుకోగలిగిన నటుడు. ఒక దేశం వారు మరో దేశానికి చెందిన పాత్రల్ని ధరించడం కూడా ఈ పద్ధతికి చెందినదే. అలాగే పడుచువారు ముసలి వేషాలు వేయడం, మామూలు భాషలో కన్న మాండలికాలలో మాట్లాడడం – వంటి ప్రత్యేక లక్షణాలున్న పాత్రలలో రాణించే నటుడు.

**character analysis** పాత్ర విశ్లేషణ

To understand the character through dialogue, actions and business. An important part in interpreting the author's text (reader) or to understand and implement the characteristics (actor).

నాటక పాత్రను నాటకంలోని సంభాషణలు, కార్యకలాపాలు, రంగవ్యాపారాదుల ద్వారా అర్థం చేసుకోవడం. రచయిత రాసిన నాటకాన్ని అర్థం చేసుకోవడానికి పాత్ర విశ్లేషణే మాధ్యమం (పాఠకుడి దృష్ట్యా). అలాగే నటుడు నాటక కార్యకలాపాలను తద్వారా నాటక పాఠ్యాన్ని అర్థం చేసుకొనే మార్గం కూడా పాత్ర విశ్లేషణే.

**character, juvenile** బాలపాత్ర

See ***juvenile character***.

**character part/role** పాత్రోచిత భూమిక, పాత్రోచిత భూమికాధారణ

1. Characters that demanded special abilities of actors who are deemed not fit for heroes. Originally from the character types used in Commedia del'arte.
2. Role in which the player must change his normal manner of speech, walk, or other personal characteristics.

See ***character actor.***

1. నాయకుని వేషం కాక నాటకంలోని ఇతర ప్రముఖ పాత్ర. ఇటువంటి పాత్రలు ధరించేవారికి ప్రత్యేక గుణగణాలు ఉండాలి. ఈ పదం 'కమీడియా' నాటకాలలో ఉండే విభిన్న పాత్రలను బట్టి వచ్చింది.
2. ఏ పాత్రను నటించేటప్పుడు నటుడు తన వ్యక్తిగత వాచిక విధానాన్ని, గతిచలనాలను, ఇతర లక్షణాలను మార్చుకోవాలో అటువంటి పాత్ర.

**character role** పాత్రోచిత భూమిక, పాత్రోచిత భూమికాధారణ

See ***character part,*** above.

**character, stock** మూస పాత్ర

See ***stock character.***

**character, type** మూస పాత్ర

See ***type character,*** same as ***stock character.***

**characterization** పాత్రచిత్రణ

1. The playwright's creation of images of imaginary persons in drama through thier actions, speeches, thoughts, physical appearance and what other characters think of them. Character generates plot and plot results from and is dependent upon character.
2. .The performer's complex acting process of using dialogue, movement, business, makeup and costume to bring to life all aspects of the character.

1. తాను సృష్టించిన పాత్రల మనోభావాలను కార్యకలాపాల ద్వారా, సంభాషణల ద్వారా పాత్రగత విశేషాల ద్వారా రచయిత పాత్రను సృష్టించడం.
2. పాత్రలోని అన్ని లక్షణాలను వెలికి తీసుకురావడానికి నటులు ఉపయోగించే సంభాషణలు, గతివిధానం, కార్యకలాపాలు, ఆహార్యం – వీటన్నింటి సంయోజనంతో నటుడు పాత్రను వ్యక్తంచేసే నట విధానం.

**charge** సహాయక హాస్యపాత్ర

A normal comic supporting role requiring exaggerated characterization.

అతిశయ పాత్రపోషణం అవసరమైన సహాయక హాస్యపాత్ర.

**cheat** ఛలనం, వంచన

To turn the body out, partially towards the audience while appearing to take directly to another character on the stage, without altering the attention of the audience.

మరొక పాత్రతో ముఖాముఖీ మాట్లాడుతున్నప్పుడు, ఆ మాట్లాడుతున్నది ముఖ్యమైనదైనప్పుడు ఆ పాత్రధారిని "ప్రేక్షకులకు తెలియకుండా వారి వంకకు కొంత భాగం తిరుగు" అని దర్శకుడు చేసే సూచన. "Cheat to left", "Cheat open" అని నిర్దేశిస్తాడు దర్శకుడు. ఈ పదం సూచించినట్లు దీనిలో ఆమోదయోగ్యంకాని అర్థస్ఫురణ లేదు. నటులు తమ రుజుప్రవర్తనతో ఒకరికొకరు ఎదురు ఎదురుగా నిలబడి మాట్లాడినప్పుడు వారి హావభావాలు, మాటల స్పష్టత, అవసరమైన విషయాల మీద నటుడు ఉంచవలసిన ఊతం – ఇవి ప్రేక్షకులకు అందకపోవచ్చు. అందువల్ల ఈ నిర్దేశం.

**chew the scenery** దృశ్య భక్షణ

A popular term meaning to rant and rave on stage.

రంగస్థలం మీద అరుపులు, పెడబొబ్బలతో నటించడం. రంగస్థలం మీద ఉన్న దృశ్యబంధంలోని పరికరాలను కరకరా నమిలి మింగేస్తాడేమోనన్నంత భయంకర నటన.

**children's theatre** బాలల నాటకరంగం

Theatrical productions presented specially for a young audience. There are two dominant modes in children's theatre. 1) Theatre for children by children; 2) Theatre for children by elders. There is also a third variety called "Creative Dramatics" which concentrates on children's creative endeavours in a classroom environment which do not intend to train children in organized performance. Instead, their major emphasis is on promoting creative faculties among children by exposing them to situations which are not pre-determined. But by Children's Theatre, the first two categories are taken into consideration.

బాలల కోసం ప్రదర్శించే నాటకాలు. బాలల నాటకరంగంలో రెండు ప్రముఖ విధానాలు నేడు ప్రచారంలో ఉన్నాయి. 1) పిల్లలే పిల్లల కోసం నాటకాలు ప్రదర్శించడం, 2) పిల్లల కోసం పెద్దలు ప్రదర్శించే నాటకాలు. మరో మూడవ పద్ధతి కూడా అమలులో ఉంది. అది 'సృజనాత్మక నాటకాలు'. తరగతి గదుల పరిధిలో పిల్లలలో ఉండే సృజనాత్మకతను వెలికి తీసుకొని రావడానికి పూర్వ నియమితం కాని సన్నివేశాలలో పిల్లలు ఏవిధంగా వారి నడవడికను మార్చుకుంటారు – అనే విషయం మీద ఎక్కువ ధ్యాస వుంచే నాటకాలు అవి. బాలల నాటకరంగం అంటే మొదటి రెండు పద్ధతుల క్రిందకు వచ్చేవే. బాలనటులు: ఎలిజబెతాన్ నాటకరంగంలో స్త్రీ పాత్రలను ఎప్పుడూ పురుషులే ధరించేవారు. ఆ కాలంలో కేవలం పిల్లలే నటులుగా "బాల నాటక మండలులు" ఉండేవి. ఆ మండలులు వృత్తి నాటక సంస్థలతో ధీటుగా ప్రజామోదాన్ని పొందాయి. కొందరు గొప్ప నాటకకర్తలు – బెన్ జాన్సన్ వంటివారు – ఆ బాల నాటక సంస్థల కోసం నాటకాలు రాశారు. అందులో ప్రముఖమైనది – "సెంట్ పాల్స్ థియేటర్ ఫర్ చిల్డ్రెన్". 19వ శతాబ్దం నుంచి పిల్లల కోసం ఉత్సవ సమయాల్లో క్రిస్ట్‌మస్ కథలను నాటకాలుగా మలిచి ప్రదర్శించేవారు. 20వ శతాబ్దంలో నాటక సంస్థలు, విద్యా సంస్థలు కూడా బాల నాటకరంగాభివృద్ధి అవసరాన్ని గుర్తించి ఆ దిశగా పని చేస్తున్నాయి. సామ్యవాద దేశాలలో సామ్యవాద భావాలను ప్రచారం చేసే పిల్లల నాటకాలు బయలుదేరాయి.

**china crash** ఝణత్కారం, ఫటఫట ధ్వని

Pieces of broken china are poured from one vessel into another to produce the effect of falling crockery.

ముక్కలయిన చైనా (పింగాణీ) ను ఒక చెంబు నుంచి మరొక చెంబులోకి పోస్తూ వుంటే పింగాణీ వస్తువులు పగిలిన ఫలితాన్ని తీసుకురావచ్చు. అటువంటి ధ్వనిని సృష్టించడం.

**chioroscuro** వెలుగునీడల సంయోజనం

The interplay of light and shadow as shown in stage lighting and scene painting.

రంగస్థల దీపనంలోను, దృశ్య చిత్రాలలోను వెలుగునీడలను అనుసంధానించడం ద్వారా ప్రత్యేకమైన ఫలితాలను సాధించడం. అతిక్లుప్తమైన రంగపరికరాలను వాడినపుడు ఈ సంయోజనం ద్వారా చెట్లను, గుడిగోపురాలను, భవనాలను దృశ్యమానం చేయవచ్చు.

**choregi** బృందగాయక ప్రయోక్తలు/పోషకులు

Singular: ***choregus,*** for which see below.

**choregus** బృందగాయక ప్రయోక్త/పోషకుడు

Greek word for the patron of the chorus. A wealthy citizen who assured the cost of training and costuming the chorus, the cost of hiring the musicians and supplementary actors and the cost of production equipment. The appointment was a state appointment and was accepted with honour and gratitude.

గ్రీకు నాటకంలో బృందగానంలో ఉండే గాయకులను నాటకాభ్యాసాలు ప్రారంభమై నాటకం ముగిసేదాకా పోషించే ధనవంతుడు.

**choreographer** నృత్య పరికల్పకుడు, నృత్య దర్శకుడు

The person who designs the dance movements to be used in a play. In ballets, the term is extended to include dance directions.

నాటకాలలో నృత్య విన్యాస పరికల్పకుడు. ఆధునిక నాటకాలలో నాటకావసరాలకు ఒదిగే నృత్య పరికల్పనం చేసే వ్యక్తి.

**choreography** నృత్య దర్శకత్వం

The art of devising and directing dances mainly for the ballet and musical theatre. Though choreography in ballets developed even by the time of Louis XIV, it came into prominence with the development of modern dance.

నృత్య నాటకాలలో నృత్యాన్ని, నట మేళనాన్ని (grouping) సంధానించడం. ఒక నృత్య పరికల్పకుడి నేతృత్వంలో నాటకాలకు కావలసిన నృత్యాలను రూపొందించి వాటిని నృత్య బృందం చేత ప్రదర్శింపచేయడం. ఇది సంగీత నాటకాలకు ముఖ్యం. నృత్య నాటకా (బ్యాలే) లు ప్రజాదరణ పొందడంతో నృత్య దర్శకత్వం ప్రాముఖ్యంలోకి వచ్చింది.

**chorus** బృందగానం, బృందగాయకులు

A group of actors who support the principal performers and enhance the audience's understanding of the play by explaining the action and commenting upon it. The ancient Greek drama developed from choral lyrics performed in honour of Dionysus. Thespis was supposedly the first actor to detach himself from the chorus. In later Greek Drama the chorus was sometimes replaced by interludes featuring singers and dancers. In modern times, T.S. Eliot revived the chorus in his *Murder in the Cathedral.* In musical shows the chorus appeared in choreographed numbers. The U.S. musical comedy gave chorus a major role. Many non-Western theatrical traditions like Japanese Noh and Indian Folk Theatres made a similar use of the chorus as the Greek chorus did.

బృందగానం, బృందగాయకులు నాటకంలోని ముఖ్య సన్నివేశాలకు మద్దతునిస్తూ నాటకంలోని కార్యకలాపాలను వివరిస్తూ, వాటిని వ్యాఖ్యానించే గాయక బృందం. గ్రీకు నాటకం డయొనిసస్ గౌరవార్థం జరిగే వార్షిక ఉత్సవాలలో ఆడిపాడే గాయక బృందం గానాన్నుంచి ఆవిర్భవించింది. గ్రీకు నాటకాలలో బృందగానం నుంచి విడివడి నటుడిగా ప్రత్యేకతను సంతరించుకొన్న మొదటి నటుడు థెస్పిస్ అని చరిత్రకారుల కథనం. బృందగానంలో తొలుత 50 మంది పాల్గొనేవారు. రాను రాను వారి సంఖ్య 12కి తగ్గింది. తరువాతి కాలంలోని గ్రీకు నాటకంలో బృందగానానికి బదులుగా మధ్యస్థ హాస్య సన్నివేశాలను

ప్రవేశపెట్టారు. అందులో గాయకులు, నృత్య కళాకారులు పాల్గొనేవారు. గ్రీసు దేశంలో ఈ బృంద గాయకులకు అయ్యే ఖర్చును భరించడానికి 'కోరెగస్' అనే భాగ్యవంతుడైన ఎథెన్స్ పౌరుడిని ఎన్నుకొనేవారు. ఆధునిక కాలంలో గ్రీకుల బృందగాన పద్ధతిని తన నాటకాలలో ప్రవేశపెట్టినవాడు టి.యస్. ఇలియట్. సంగీత నాటకాలలో బృందగానం యిప్పటికీ ప్రముఖమైన పాత్ర వహిస్తోంది. అమెరికాలోని సంగీత హాస్య నాటకాలలో బృందగానానికి చాలా ప్రాముఖ్యం ఉంది. పాశ్చాత్య దేశాలలోనే కాక ఆసియా దేశాలలోని నాటక సంప్రదాయాలలో కూడా బృందగానం ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమించుకొన్నది. జపాన్‌లోని 'నో' నాటకాలలోని బృందగానం, గ్రీకు నాటకాలలోని బృందగానాన్ని తలపిస్తుంది.

**chorus character** బృందగానాత్మక పాత్ర

A single character who functions as a chorus in a play. He narrates or comments on the action.

నాటకాలలో బృందగానం నిర్వహించే కథా కథనం, కథా వస్తు సంఘటనా విమర్శ, రచయిత భావాల వ్యక్తీకరణ వంటి పనులను నిర్వహించే పాత్ర. థారన్‌టన్ వైల్డర్ 'అవర్ టౌన్' నాటకంలో స్టేజి మేనేజరు పాత్ర, 'మరో మొహంజదారో'లో ప్రొఫెసర్ పాత్ర ఇటువంటివి.

**chronicle play** 'వాస్తవ' చారిత్రక నాటకం, నిజ సంఘటనాత్మక చారిత్రక నాటకం

A play dealing with actual historical events and persons; often part of a series - as in Shakespeare's historical plays and usually in a chronological order.

నిజమైన చారిత్రక స్త్రీ పురుషులతోను, చారిత్రక సంఘటనలతోను కూడిన నాటకం. మామూలుగా కొన్ని నాటకాల పరంపర – షేక్స్‌పియర్ నాటకాలలాగా – ఆ నాటకాల క్రమానుసార రచన కూడా దీని లక్షణాలలో ఒకటి.

**church drama** మత నాటకం

Generally, drama based on religious subjects, as was seen in the medieval and restoration times. Revivals in 20th c. include plays by T.S. Eliot, Charles Williams and Dorothy Sayers.

మత విషయాల మీద రాయబడిన నాటకం. కాని ప్రధానంగా మధ్యయుగం నుంచి పునర్నిర్మాణ కాలం వరకు క్రైస్తవ చర్చి ఆధిపత్యంలో ప్రచలితమైన మత నాటకం. 20వ శతాబ్దంలో అటువంటి నాటక పునరావిర్భావాన్ని టి.యస్. ఇలియట్, ఛార్లెస్ విలియం, డొరోథీ సేయర్స్ వంటి వారి నాటకాలలో చూడవచ్చు.

**cinemoid** వర్ణ మాధ్యమం

A more durable fire-resistant plastic material used as a colour medium to filter light.

తేలికగా లభ్యమయ్యే వర్ణమాధ్యమం. అతివేడికి తట్టుకోగలిగిన ప్లాస్టిక్‌తో చేయబడుతుంది. అనేక రంగుల్లో దొరకడం వల్ల రంగు గ్లాసు కన్నా ఎక్కువగా వాడబడుతున్నది.

**civic theatre** పౌర నాటకరంగం

A system by which certain theatres in Britain and the U.S. are funded by local governments on the principle that there should give active support to the cultural life of the community.

ఒకేచోట నివసించే పౌర సమూహ సాంస్కృతిక వికాసానికి దోహదం చేయడానికి గాను ఒక మునిసిపాలిటీకాని, ఇతర ప్రభుత్వ సంస్థకాని ప్రారంభించిన నాటక రంగం. బ్రిటన్ అమెరికా దేశాలలోని పలు మునిసిపాలిటీలు ఇటువంటి సంస్థలను పూర్తిగా తమ ఆధిపత్యం కింద నడపడమో లేదా అటువంటి సంస్థలకు తగు విధంగా ఆర్థిక సహాయం చెయ్యడమో జరుగుతుంది. ప్రభుత్వం కాకుండా ఆయా ప్రాంతాల జనసముదాయమే తమకు తాముగా నాటకాలను ప్రదర్శించడాన్ని సాముదాయక నాటకరంగం (కమ్యూనిటీ థియేటర్) అంటారు.

**clamp** క్లాంప్/సీల

C or G clamps are attached to lights to fasten them to bars.

దీపాలను అడ్డదండాలకు బిగించి నిలబెట్టడానికి ఉపయోగించే సీల.

**clap trap** హర్షసాధకం

Critical term meaning a trick or device to catch applause; false or showy sentiment put into the lines of a play to make the audience clap. Also, formerly, a mechanical clapper to use in theatres for loud applause.

ప్రేక్షకుల ఆమోదం, హర్షం చూరగొనడానికి ప్రవేశపెట్టిన ఒక రంగస్థల కార్యం, లేదా సంభాషణ. అక్కర లేనిచోట అతి ఉద్వేగ సంభాషణను ఆర్ద్రభరితంగా చెప్పడం ద్వారా ప్రేక్షకుల నుంచి చప్పట్లు కొట్టించుకోవడం. పూర్వం ఇందుకోసం ఉపయోగించే పనిముట్లు హర్షామోదానికి సూచనగా ఉపయోగించేవారు కనుక ఆ పేరు వచ్చింది.

**claque** స్వకీయ ప్రశంసా బృందం

(Fr 'clap'). A group in the audience (friendly and especially hired) who applaud to give the impression of great enthusiasm for the performance.

ఫ్రెంచి భాషలో ఈ మాటకు 'చప్పట్లు' అని అర్థం. ఆవిధంగా చప్పట్లు కొట్టడానికి, ప్రశంసలు చేయడానికి డబ్బులిచ్చి ఏర్పాటుచేసిన ప్రశంసా సభ్యుల సమూహం. నాటకంలో ప్రధాన ఉద్వేగ ఘట్టాలు వచ్చినప్పుడు, ప్రధాన పాత్రల సంభాషణలకు లేదా పద్యాలకు, పాటలకు ముందే నిశ్చయించుకొన్నచోట్ల ప్రశంసాపూర్వకంగా చేసే ధ్వనులు, చప్పట్లు, "ఓహో" లు, "వన్స్‌మోర్"లు. అలా ప్రశంసించే ప్రేక్షక బృందం.

**clarity** స్పష్టత

Clearness in enunciating the words in dialogue.

పదోచ్చారణలో స్పష్టత. స్పష్టమైన వాచికం నటుడు సాధించవలసిన ప్రధమ లక్షణాలలో ఒకటి.

**classical drama** సాంప్రదాయిక నాటకం, శాస్త్రీయ నాటకం

In Western literature, the term is usually referred to the dramatic literature of ancient Greece and Rome. The adjective 'classical', however, means "of recognised excellence", or "in the established tradition".

పాశ్చాత్య సంప్రదాయంలో "క్లాసికల్" అనే మాటకు గ్రీకు, రోమన్‌ల నాటకాలు అనే స్థిరమైన అర్థం ఉన్నది. ఆ సంప్రదాయానికి చెందిన సాహిత్య లక్షణాలన్నీ ఉన్న నాటకాలను ఈ శైలికి చెందిన నాటకాలుగా పేర్కొనడం కద్దు. "క్లాసికల్" అనే విశేషణానికి "ఉదాత్తము, ఉత్తమము అయిన సాహిత్యము లేదా సంప్రదాయబద్ధమైన సాహిత్యము" అని అర్థం.

**classical style** సాంప్రదాయిక / శాస్త్రీయ శైలి

Used to identify Greek and Roman drama or dramatic elements or any elements which are conscious imitations of these; also the style of acting appropriate to Greek or Roman plays.

ఉదాత్త సాహిత్య శైలితో కావ్యగుణ పరిపూర్ణమై, అలంకార యుక్తమై, ఉదాత్త భావసమన్వితమై ఉండే శైలి. పాశ్చాత్య సాహిత్యంలో గ్రీకు, రోమన్ సాహిత్యాలను ఈ లక్షణాలను అనుసరించే సాహిత్యంగా పేర్కొంటారు. అటు రచనలోను, ఇటు ప్రదర్శనలలోను గంభీరత, సమతుల్యత, సంక్లిష్ట రాహిత్యత ఈ శైలి లక్షణాలు. అటువంటి శైలిలో రాయబడే తరువాతి తరాల నాటకాల రచనా పద్ధతికి కూడా ఈ పదాన్నే వాడతారు.

**classicism** సాంప్రదాయికత, శాస్త్రీయత

Refers to a body of doctrine derived from the qualities of early Greek and Roman culture and stands for elegance, correctness, simplicity, restraint, order, dignity, and proportion. Often contrasted with Realism and Romanticism, classicism places emphasis on qualities for which the early Greeks were notable.

సాహిత్యంలో ఒక ప్రముఖ సిద్ధాంతం. మిగిలిన సాహిత్య ప్రవృత్తులకు చాలా వరకు మార్గదర్శి. సమతుల్యత (balance), భావశబలత, ఉదాత్తత ఈ సాహిత్య లక్షణం. పాశ్చాత్య సాహిత్యంలో గ్రీకు, రోమన్ సంస్కృతీ విధానం ప్రతిబింబిస్తూ రాసిన

ప్రఖ్యాత గ్రంథాలలో కనిపించే ఉదాత్తత, ప్రామాణికత, సరళత, సంయమనం, సమతుల్యత, ఔన్నత్యం మొదలైన లక్షణాలు కల రచనలు. సాధారణంగా ఆత్మాశ్రయత ప్రధానంగా రాసే కాల్పనికవాద రచనలకు, యధార్థతను ప్రతిబింబించే వాస్తవిక రచనలకు ప్రతిగా ప్రయోగిస్తారు ఈ పదాన్ని.

**classical acting** సంప్రదాయ నటన

An acting style marked by restraint and formality in the depiction of passion, by polished stately movement, gesture and delivery.

సంప్రదాయ నాటకాలలో కనిపించే నాటకశైలి. ఉద్వేగ ప్రకటనలో సంయమనం, చలనాలలోను, హస్త విన్యాసంలోను ఉదాత్తత, వాచిక వ్యక్తీకరణలో సాంప్రదాయికతలతో కూడిన నటనా విధానం.

**"clear stage"** “రంగస్థలం ఖాళీ చెయ్యండి”

Before curtain, the Stage Manager's order to performers and crews to leave the stage unless they are to be seen by the audience at the beginning of the scene.

తెర లేవబోయే ముందు స్టేజ్ మానేజర్ అందరికీ జారీ చేసే హెచ్చరిక. తెర ఎత్తగానే రంగస్థలం మీద కనిపించే నటులు తప్ప మిగిలిన నటీనటులూ, సాంకేతిక సిబ్బందీ రంగస్థలాన్ని ఖాళీ చెయ్యాలని చేసే హెచ్చరిక.

**cleat** మదింపు, బిగింపు

Fixing on the back of flats to allow them to be laced together (cleated) with sash line or cleat line.

రెండు చట్రాలు కలిపి బిగించడం. దానిని తాడుతో చట్రం వెనక వున్న మేకులకు బిగించి ఆ రెండు చట్రాలను కావలసిన విధంగా కట్టి వుంచడం.

**cleat line** బిగింపుతాడు

A rope to lace together different flats so that they stand as a single piece of scenery.

దృశ్యబంధ నిర్మాణంలో చెక్క చట్రాలను నిలబెట్టడానికి వాని వెనక ఉన్న ఇనప కొక్కేలకు కట్టేతాడు.

**click** ‘మోత’

A slang term for success, or to succeed (used in referring to either productions or players).

నాటకం విజయవంతం అయిందనడానికి, నటులు బాగా నటించారనడానికి సూచించే మాండలిక పదం.

**climax** పరాకాష్ఠ, పతాకస్థాయి, చరమోత్కర్ష

The highest point of audience interest in a play, sometimes loosely used as a synonym for crisis, but the two need not occur together. In a five-act structure, the climax normally occurs in Act IV.

ప్రేక్షకుల అనురక్తి రేఖలో అత్యుత్తమ స్థానంలో ఉండే శీర్ష సన్నివేశం. మామూలుగా ప్రధాన సంఘర్షణ (crisis)కు సమానార్థకంగా వాడుతున్నా ఆ రెండూ ఒకే సమయంలో జరగవలసిన అవసరం లేదు. 5 అంకాల నాటక నిర్మాణంలో పరాకాష్ఠ మామూలుగా నాలుగో అంకం మొదట ఉంటుంది.

**close** విముఖం

To turn away from the audience.

ఒక నటుడు ప్రేక్షకులకు పూర్తిగా వెనుదిరగడం. అలా తిరగవలసిందిగా దర్శకుడు ఇచ్చే ఆదేశం.

**closed turn** విముఖ చలనం

A performer’s turn in a direction away from the audience, thereby presenting his or her back, generally considered a poor movement. The opposite - *open turn* is usually preferred.

ఒక నటుడు ప్రేక్షకులకు పూర్తిగా పృష్ఠభాగం చూపుతూ వెనక్కు తిరగడం. ఇది సమర్థనీయమైన పద్ధతి కాదని, 'సమ్ముఖ చలనం' (open turn) సమర్థనీయమనీ దర్శకుల మతం.

**closet drama** పఠన ప్రధాన నాటకం

Drama intended (by its author) to be only read and not staged. Senecan drama and much Victorian poetic drama are examples.

చదువుకోవడానికే గాని ప్రదర్శించడానికి వీలుకాని (రచయితే ఆ విధంగా ఉద్దేశించి ఉండవచ్చు కూడా) నాటకం. సెనెకా రాసిన నాటకాలు, విక్టోరియన్ యుగంలో రాయబడిన చాలా పద్య నాటకాలు ఇటువంటివే! షెల్లీ రాసిన 'ప్రొమీథియస్ అన్‌బౌండ్", గెథే రాసిన "ఫాస్ట్", బైరన్ రాసిన "మ్యాన్‌ఫ్రెడ్" ఇటువంటి నాటకాలు. 20వ శతాబ్దం మొదట స్కూళ్ళలోను, కాలేజీలలోను పాఠ్యగ్రంథాలుగా ఉపయోగించిన తెలుగు నాటకాలు కూడా యిటువంటివే!

**cloud border** మేఘతోరణం

Same as ***clouding,*** for which see below.

**clouding** మేఘతోరణం

A border, sometimes moveable, painted to resemble a cloudy sky. Such borders were in common use in Masques.

మేఘావృతమైన ఆకాశాన్ని చూపడానికి రంగస్థలం వెనకవాడే గుడ్డతోరణం. Masque అనబడే కరాళ నాటకాలలో పూర్వం వీటిని ఎక్కువగా వాడేవారు.

**cloud machine** మేఘయంత్రం

A projector which reflects a cloud effect.

మేఘాలు నడుస్తున్నట్టు కనిపించే దృశ్యాన్ని చూపడానికి వాడే ప్రక్షేప యంత్రం.

**cloud projector** మేఘయంత్రం

Same as ***cloud machine,*** for which see above.

**clown** విదూషకుడు, హాస్యగాడు

A composite comic figure who was variously court jester, knave or fool. Generally a male actor who provokes laughter with slapstick humour. In the early form, the clown existed in various guises and had complex origins. However clowns as a separate category of characters do not exist any more except in circus.

అనేక లక్షణాలు కలబోసుకున్న హాస్యపాత్ర. రాజాస్థానాలలో ఉండే విదూషకుడు, మూర్ఖుడు, తెలివితక్కువవాడుగా కనిపించే అవివేకుడు, సర్కస్‌లలో కనిపించే బఫూను – అందరినీ ఈ పేరుతోనే పిలుస్తారు. ఇప్పటికీ సర్కస్ హాస్యగాళ్లు అసలుసిసలైన పాత పద్ధతులలోనే హాస్య చేష్టలు, నవ్వొచ్చే ముఖ కవళికలు, ఎక్కువగా ఆంగిక చేష్టల మీద ఆధారపడటం మొదలైనవాటి ద్వారా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.

**cold reading** శీతల పఠనం, గడ్డు చదువు

An audition where the actor is asked to read from a script without any preparation.

నటుల ఎంపిక కోసం జరిగే వాచిక పరీక్షలో నటుడు యింతకు పూర్వమే తయారుచేసుకున్న సంభాషణల నుంచి కాక సరికొత్త సంభాషణల ద్వారా పరీక్ష పెట్టడం.

**collaborate** సహకరించు

To join another playwright, music director, song writer and the like in preparing a dramatic piece for production or publication.

నాటక రచన లేదా ప్రదర్శనలలో మరొక నాటక రచయిత లేదా సంగీత దర్శకుడు, గేయ రచయిత మొదలైనవారితో చేసే సహకార రచన, సహకార ప్రదర్శన.

**collaborative** సమిష్టి సహకారం

A situation in which the actors and director work together to develop the script for a play.

నటులు, దర్శకుడు కలిసి ఒక నాటక పాఠ్యాన్ని తయారుచేసే పద్ధతి. ఒక్కొక్కప్పుడు నాటకకర్త ఒక నాటక శిబిరంలో పాల్గొన్న నటుల సహకారంతో నాటకాన్ని తయారుచేసే పద్ధతి.

**collective creation** సమూహ సృజన

The developement of theatre production through the collaboration of several persons, who work on the project from the beginning to the end. Drawing heavily on such techniques as improvisation, the process became popular in alternative theatre during the 1960's although Commedia and the Shakespearean companies must have adopted this technique. Modern exponents include the Living Theatre, the Open Theatre and the Sanfransisco Mime Theatre.

నాటకం అనేక రంగాలలో నిష్ణాతులైనవారి సమిష్టి కృషిగా గుర్తింపబడ్డది. అయితే ఈ "సామూహిక సృజనా విధానం" అన్న పదం మొదటి నుంచీ చివరి వరకు నాటక ప్రదర్శనలో భాగస్వామ్యం వహించేవారి సమిష్టికృషికి ఇటీవల వాడుతున్న సాంకేతికపదంగా గుర్తింపు పొందింది. ఆశు నటనా విధానంతో ముడివడిన యీ నాటక ప్రదర్శనా విధానం పూర్వం షేక్స్పియర్ కాలం నాటి ప్రదర్శనా విధానాలలోను, కమీడియా ప్రదర్శనలలోను ఉన్నా, 1960 దశకం నుంచి ప్రపంచంలో – ముఖ్యంగా అమెరికాలో – అనుసరించబడే వృత్తి నాటకరంగ పద్ధతులకు భిన్నంగా అనుసరించబడే పద్ధతి. ఆధునిక కాలంలో లివింగ్ థియేటర్, ఓపెన్ థియేటర్, శాన్‌ఫ్రాసిస్కో మైమ్ థియేటర్ వంటి నాటక సంస్థలలో దిగ్విజయంగా అనుసరించబడ్డది.

**colour** వర్ణం, రంగు

In general, refers to all sensations arising from activity of the retina. Colour may be chromatic or achromatic, the latter including white, grey and black.

రంగు. కంటితో చూచి వేరుపరచగల విభిన్న రంగుల మాధ్యమం. ఇందులో ముఖ్యంగా రెండు రకాలుంటాయి. ఒకటి ముదురు రంగులు (క్రొమాటిక్), లేత రంగులు (అక్రొమాటిక్).

**colour box** వర్ణపేటిక

A device with colour frames for close or remote control of spotlight colour changes.

వివిధ రంగులలో ఉండే గురిదీపాల కాంతిని దృశ్యానికి అనువుగా మార్చుకోవడానికి వీలుగా దీపనంలో విభిన్నమైన చట్రాలను ఉంచిన పేటిక.

**colour cap** వర్ణ నిరోధకం

A lens of coloured glass that can be snapped on a projector or other lamp.

ప్రక్షేప యంత్రం నుంచి, లేదా మరేదైనా దీపన సాధనం నుంచి వచ్చే కాంతిని నిలుపుదల చేయడానికి దీపానికి అడ్డుగా ఉంచే గాజు కటకం.

**colour circuit** వర్ణ వలయం

An electrical circuit connecting lights of a given colour.

ఒకే రకమైన అనేక రంగుదీపాలను కలిపే విద్యుత్ వలయం.

**colour filter** వర్ణ మందకం

Same as ***colour medium.***

**colour frame** వర్ణ చట్రం

A metal, wood or cardboard holder to keep the colour filter rigid and to protect it when placed in a lighting instrument.

రంగు ఫిల్టర్ ఉంచడానికి దీపం ముందు ఉండే చట్రం. ఇది ఏ లోహంతోనైనా, చెక్కతోనైనా, కార్డ్‌బోర్డ్‌తోనైనా చేయబడి దీపన సాధనంలో ఉండే వర్ణ మందకాన్ని స్థిరంగా ఉండేటట్లు బిగించే చట్రం.

**colour machine** వర్ణ యంత్రం

Same as ***colour wheel.***

**colour master control** ప్రధాన వర్ణ నియంత్రణ యంత్రం

A British term for a master control system, consisting of a switch, a control wheel, and shafting, used, to operate dimmers interlocked according to the colour of the layers they affect.

వర్ణ నియంత్రణకు ఉపయోగించే ప్రధాన సాధకం. ఇందులో ఒక స్విచ్, చక్రం మొదలైనవి కలిగి వుండి వాటి ద్వారా ఆయా దీపాలకు అవసరమైనంత వరకు కాంతి వర్ణాలను ప్రసారం చేయడానికి అనువైన అనుసంధాన విధానం ద్వారా మందకాలను ఉపయోగిస్తారు.

**colour medium / filter** వర్ణ మాధ్యమం

A transparent material such as glass, gelatin, or plastic sheet used to obtain colour from incandescent light by a process called selective transmission.

ఒక సన్నివేశంలో ఒక ప్రత్యేక ఫలితం రావడానికి వాడే దీప చట్రాలకు ఉపయోగించే రంగుకాగితం. ఎరుపు ఫిల్టర్ వాడితే బాధనీ, భయాన్నీ నిర్వచిస్తుందనీ, నీలం వాడితే స్వప్న ఫలితం సాధించవచ్చనీ కాంతి ప్రసరణకర్తలు అంటారు. “నియమిత ప్రసార” పద్ధతి ద్వారా ఈ వర్ణాలను సాధిస్తాడు.

**colour wheel** వర్ణ చక్రం

In lighting, a device attached to lamps, which, when rotated, changes the colour medium, through which the light is shown.

దీపం ముందు వివిధ రంగులు అమర్చిన చక్రం ఉంటుంది. దానిని తిప్పుతూ ఉండడం వల్ల విభిన్న వర్ణాలు ఒకదాని వెంట మరొకటి చూపబడతాయి. అలా చూపించే చక్రం.

**come down** దిగువకు

Instruction to an actor to move towards the audience.

దర్శకుడు రంగాగ్రం వైపుకు రమ్మని నటునికి యిచ్చే పిలుపు.

**comedia** కమీడియా, హాస్య నాటకం

**comedie** (Fr.), **commedia** (Ital.). In the Romance languages originally a light-hearted or serious poem, for e.g. Dante’s *Divinia Commedia.* Later the name given to all drama, both tragic and comic; today: *comedy.*

ఫ్రెంచి భాషలో 'కామెది', ఇటాలియన్‌లో 'కమీడియా' అనే యీ పదాన్ని ముందు రొమాన్స్ భాషల్లో ఒక గంభీర లేదా లలితమైన పద్య కావ్యానికి వాడేవారు. కొంత కాలానికి ఏ నాటకాన్నయినా (విషాద నాటకం లేదా హాస్య నాటకం) యీ పేరుతో పిలిచేవారు. రానురాను యీ పదానికి అర్థం స్థిరీకరించబడి హాస్య నాటకంగా ప్రచలితం అయింది. ఆయా ప్రదేశాలను బట్టి, పద్ధతులను బట్టి, దేశ యుగాల వైవిధ్యాన్ని బట్టి అనేక హాస్య నాటకాలు, విధానాలు అమలులోకి వచ్చాయి.

**comedian** హాస్యగాడు, హాస్య నటుడు

A comic actor.

హాస్య పాత్రల్ని ధరించే నటుడు.

**comedia en capa y espada** బురఖా–కత్తి నాటకం

(Spanish = "Cloak and Sword Play"). Comedy of Intrigue, named after the costume worn by aristocratic characters. It dealt mostly with affairs of honour in high class society.

స్పానిష్‌లో 17, 18 శతాబ్దాలలో ఎక్కువగా రాయబడిన నాటక ప్రక్రియ. ఇది కుట్రలు, గూడు పుఠాణీలతో కూడిన హాస్య నాటకం. ఇందులో పాల్గొనే పై తరగతి వ్యక్తులు ధరించే దుస్తులను బట్టి యీ పేరు వచ్చింది. పై తరగతులవారి గౌరవాదరాలకు సంబంధించిన ఇతివృత్తాలతో పురుషులు కత్తులు ధరించి, స్త్రీలు ఆచ్ఛాదనలు ధరించి నటించే నాటకం.

**comedie-ballet** హాస్య నృత్య నాటకం

A genre of theatre developed by Moliere in collaboration with the composer Lully; it lies midway between the Court ballet and comedy.

మోలియర్ 'లల్లీ' అనే సంగీత దర్శకునితో కలిపి ప్రారంభించిన ఒక నాటక ప్రక్రియ. ఇది రాజ దర్బారుల్లో ప్రదర్శించే నృత్య నాటకాలకు, హాస్య నాటకాలకు మధ్యస్థంగా ఉంటుంది. ఇతివృత్తంలోనే అవసరం మేరకు సామూహిక నృత్య ప్రదర్శనలకు అనువుగా ఉండేటట్లు రాయబడిన నాటకం. మోలియర్ రాసిన 'ది బూర్జువా జెంటిల్‌హోమ్' (1670) దీనికి అత్యుత్తమ ఉదాహరణ.

**Comedie-Francaise** కామెడీ–ఫ్రాన్సే

The French national theatre. The oldest and most renowned of Europe's state-subsidized theatres. It is also known as Theatre Francaise. Louis XIV founded it by decree in 1680. In later years, however, the theatre became a cooperative organization in which the actors held shares.

1680లో 14వ లూయీ ప్రారంభించిన జాతీయ నాటక సంస్థ. అత్యుత్తమ ఫ్రెంచి నాటకకర్తలయిన మోలియర్, మారివో, బెరోల్ట్ వంటి రచయితల నాటకాలను ప్రదర్శించడంతో దీనికి అంతర్జాతీయ ఖ్యాతి లభించింది. ప్రభుత్వ సబ్సిడీతో నడిచే యీ రిపర్టరీ సంస్థ అత్యుత్తమ సంస్థలలో ఒకటిగా పేరుపొందింది. ఇది నటీనట సహకార సమాఖ్య. ప్రఖ్యాత ఫ్రెంచి నటులు మైల్ క్లారియోన్, సారా బెర్న్‌హార్ట్, మోనే–సల్లి వంటి వారి ప్రదర్శనలతో అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించింది.

**Comedie-Italienne** కామెడీ – ఇటాలియన్

Italian companies of the Commedia del' Arte who often visited France from 16th c., more regularly from 17th c. The name was first used in 1680 to distinguish this type of comedy from Comedie-Francaise. The plays performed by the company interspersed Italian text with French songs and dialogues. From the middle of the 18th c. it developed as a popular musical theatre. It was amalgmated with Opera Comique in 1801.

ఫ్రెంచ్ హాస్యనాటకాలు – ముఖ్యంగా కామెడీ ఫ్రాన్సే ప్రదర్శించే నాటకాలు – తరుచు ఇటలీలో పర్యటించి ప్రదర్శనలివ్వడంతో అక్కడి నాటకాభిమానులకు తమ స్వంత సంస్థ ఉండాలన్న నిర్ణయంతో 1680లోనే ప్రారంభించిన సంస్థ. 18వ శతాబ్దం మధ్య

కాలంనుంచే సంగీత నాటకాలను ప్రదర్శించడంలో పేరుగాంచింది. ఈ కంపెనీలు ప్రదర్శించే హాస్య నాటకాలలో ఇటాలియన్ భాషలో కొంత పాఠ్యం, ఫ్రెంచిలో కొంత పాఠ్యం, ఫ్రెంచి పాటలు కలిసి ఉండేవి. 18వ శతాబ్దం మధ్యకాలంలో బహుళజనామోదం పొందిన సంగీత నాటకాలను ఇదే మిశ్రమ భాషలో ఈ సంస్థలు ప్రదర్శించేవి. 1801లో ఈ నాటకరంగం 'ఆపెరా కామిక్' అనే హాస్య సంగీత నాటక సంస్థతో విలీనమైంది.

**comedy** హాస్య నాటకం

The word 'comedy' comes from two Greek roots - Komos : a feast and 'oide' - a song.
It is one of the two main genres of drama, the other being tragedy. If tragedy deals with elevated subjects and usually has a sad ending, comedy in its widest sense (which comprises farce, burlesque as well as subtler forms of humorous drama) deals with subjects of daily living and relatively trivial problems in a light-hearted manner with a happy solution. Important elements of comedy include 1) the depiction of the foibles of human character and the absurdities of the social scene, to wit and amusement derived from the dialogue – the comic idiosyncrasies of language which, in their turn, arise out of the character's peculiarities. There are various subdivisions of comedy - the Elizabethan Comedy, Comedy of Humours, the Restoration Comedy of Manners, the Renaissance Comedy of Intrigue from Spain and France, etc. The writing and acting of comedy has also been divided into high comedy (with its emphasis on style and with subtle verbalart) and low comedy (based on character from lower social orders and cruder, with more physical effects). In recent years there has been talk of a Comedy of Menace (e.g. Pinter's plays). Drama which deals with comedy subjects (the trivia of life and the absurdities of society and human character) but contains elements of horror and sadness has been labeled Dark Comedy or Tragicomedy.

గ్రీకు భాషలో 'కోమోస్' అంటే విందు లేదా ఊరేగింపు. 'ఆయిడ్' అంటే పాట. పాశ్చాత్య సాహిత్యంలో ఉన్న రెండు ప్రధాన నాటక ప్రక్రియలలో ఒకటి. (రెండవది ట్రాజెడీ–విషాద నాటకం). విషాద నాటకం సర్వసాధారణంగా గంభీర విషయాలను నాటకీకరిస్తే హాస్య నాటకం (అందులో ప్రహసనం, హేళన రూపకం వంటివి కూడా యిమిడి ఉన్నాయి). నిత్య జీవిత సన్నివేశాలను నిత్య వ్యవహారంలో ఎదురయ్యే మామూలు విషయాలను ఆహ్లాదకరమైన పద్ధతిలో చిత్రిస్తూ ఆనందదాయకమైన ముగింపును కలిగి ఉంటుంది. హాస్య నాటకంలో సంభాషణలలో చతురిమ, అవతలివారిని హేళన చేసే వ్యంగ్యం అంతర్నిహితంగా ఉంటాయి. ఆ భాషా చతురిమ కూడా పాత్రల విచిత్ర ధోరణులకు అద్దం పట్టేదిగా వుంటుంది. హాస్య నాటకంలో అనేక ఉపప్రక్రియలను గుర్తించడం జరిగింది. కాల్పనిక హాస్య నాటకం (రొమాంటిక్ కామెడి) మనోగుణ ప్రధాన – హాస్య నాటకం (కామెడి ఆఫ్ మానర్స్) వంటివి ఆంగ్లదేశంలో ప్రధానంగా కనిపిస్తాయి. అలాగే గ్రీకు హాస్య నాటకంలో పురాతన, మధ్యయుగ, నూతనయుగ హాస్య నాటకాలుగా మూడు దశలు కనిపిస్తాయి. ఇవికాక ఇటలీలో కమెడియాడెల్ ఆర్ట్, ఫ్రాన్స్‌లో కామెడి ఫ్రాన్సే, కామెడి లార్మొయంటేలు ముఖ్యమైనవి. హాస్య నాటక ప్రదర్శనలను కూడా మామూలుగా హై కామెడీ, లో కామెడీ అని విభజిస్తారు. ఉత్తమ తరగతి హాస్య నాటకం (హై కామెడి) సంఘంలో ఉన్న లోపాలను సన్నివేశాల ద్వారాను, చతుర సంభాషణల ద్వారాను వెలిబుచ్చితే తక్కువ తరగతి హాస్య నాటకం (లో కామెడి) లో తక్కువ తరగతి జనం ఆంగిక చేష్టలు, మొరటు మాటలు ప్రముఖంగా ఉంటాయి. ఇటీవలి కాలంలో భీభత్స హాస్య నాటకం (కామెడీ ఆఫ్ మెనేస్: హెరాల్డ్ పింటర్), భయానక – కరుణ ప్రధాన హాస్య నాటకం (డార్క్ కామెడీ) కూడా ప్రసిద్ధికి వచ్చాయి.

**comedy, Greek** గ్రీకు హాస్య నాటకం

See ***Greek Comedy.***

**comedy of character** పాత్రగత హాస్యనాటకం

A comedy which relies on character study for its interest. Also called *Character Comedy.*

పాత్రలు ఆధారంగా వారి నడవడిమీద, చేష్టలమీద వారి మాటల మీద ఆధారపడిన హాస్యనాటకం. ఇందులో సన్నివేశాలు, భాష – ఇవి అన్నీ ఆ పాత్రల చుట్టూ సమీకృతం అవుతాయి.

**comedy of humours** మనోగుణ ప్రధాన హాస్యనాటకం

Type of comedy employed by Ben Jonson, showing character eccentricities through the theory of bodily humours or fluids.

బెన్ జాన్‌సన్ తన రచనల ద్వారా ప్రారంభించిన హాస్యనాటక పద్ధతి. ప్రతి మనిషిలోను ఒక ప్రత్యేక ఉద్వేగం అత్యధికంగా ఉంటుందని, దానిమీద ఆ వ్యక్తి నడవడి, శీలం ఆధారపడి వుంటాయిని, యీ ఉద్వేగాలకు మూలభూతమైనది శరీరంలో ఉండే కొన్ని ధాతువుల (humours) నే సిద్ధాంతం ఆధారంగా, ఆ ధాతువులు వేరు వేరు వ్యక్తుల చిత్తప్రవృత్తులను ఏవిధంగా వ్యక్తీకరిస్తాయో వర్ణించే నాటకం.

**comedy of intrigue** కుతంత్రాత్మక హాస్యనాటకం

A form of comedy in which the humour flows from complicated relations and contrived situations. It originated in the classical Roman theatre. The 17th c. Spanish theatre saw numerous plays about the romantic intrigues of young adventures (cloak and sword play). Even Moliere and Shakespeare contributed to the genre.

సంక్లిష్టమైన సన్నివేశ చిత్రణలతో, ఎత్తుకు పైఎత్తువేసే కుట్రలతో ఆసాంతం ఉద్విగ్నభరితంగా సాగే హాస్యనాటకం. ఇటువంటి నాటకాలు రోమన్ నాటకరంగంతో ప్రారంభమై, స్పెయిన్‌లోని ఆచ్ఛాదన నాటకాలలో పరాకాష్టకు చేరాయి. మోలియర్, షేక్స్‌పియర్‌లు కూడా ఇటువంటి నాటకాలను రాశారు.

**comedy of manners** ప్రవర్తనాగత హాస్యనాటకం

A type of comedy perfected in England in the17th century. Concerned with the artificial manners of leisurely classes. It is often satirical and has usually brilliant and witty dialogue.

17వ శతాబ్దంలో ఇంగ్లండులో ప్రచలితంగా ఉన్న ఒక పద్ధతి హాస్యనాటకం. పై తరగతి జనం ప్రేమవ్యవహారాలను, ఆ తరగతి ప్రవర్తనావళిని అపహాస్యం చేసే హాస్యనాటకం. అందులో సంభాషణలు వ్యంగ్య, ధ్వని ప్రధానమై ఉంటాయి. విలియం కాంగ్రీవ్, జాన్ డ్రయిడెన్, థామస్ విచెర్లీ ఈ పద్ధతి రచనలు చేసినవారిలో ప్రముఖులు. దీనినే 'నూతన సంప్రదాయ హాస్య నాటకం' (నియోక్లాసికల్ కామెడి) అని కూడా అంటారు.

**comedy of morals** నైతిక హాస్య నాటకం

A form of comedy that highlights and condemns behaviour that is considered socially unacceptable. Moral didacticism was a feature of classical Roman Comedy (cf. *fabula togata*). Ben Johnson and Moliere believed in comedy being used for the correction of manners. Moliere's *Tartuffe* (1664) is the best example.

సాంఘిక ఆమోదం పొందని ప్రవర్తనని ఖండించి విమర్శించే హాస్యనాటకం. సంప్రదాయ రోమన్ హాస్య నాటకం (ముఖ్యంగా 'ఫాబ్యులా టొగాటా' అనే హాస్యనాటక ప్రక్రియలో) నైతిక నియమావళిని, ఆచరణలను ప్రతిపాదించింది. పాశ్చాత్య రచయితల్లో బెన్ జాన్‌సన్, మోలియర్ యిద్దరూ నాటకం మానవ ప్రవర్తనను సరిదిద్దేదిగా ఉండాలని భావించారు. మోలియర్ రాసిన "తార్‌తూఫ్" (1664) దీనికి మంచి నిదర్శనం.

**comedy, high** ఉదాత్త హాస్యనాటకం

See ***high comedy.***

**comedy, low** అనుదాత్త హాస్యనాటకం

See ***low comedy.***

**comedy, middle** మధ్యయుగీన హాస్యనాటకం

See ***middle comedy.***

**comedy, new** నవీన యుగ హాస్యనాటకం

See ***new comedy.***

**comedy, old** పురాయుగ హాస్యనాటకం

See ***old comedy.***

**comic character** హాస్యపాత్ర

Theatrical character occuring in numerous national and historical variations; often improvised; universally recognized by a standard costume and manner.

అంతర్జాతీయంగా దాదాపు అన్ని సంస్కృతులలోను, సాహిత్యాలలోను కనిపించే పాత్ర. అన్ని దేశాలలోను యీ పాత్రకు కొన్ని సామాన్య లక్షణాలు కనిపిస్తాయి. ఆశుభాషణం, చెబుతున్న దానికి చేసేదానికి ఉండే పరస్పర వైరుధ్యం, ఒక సంక్లిష్ట సన్నివేశంలో ఉండి దానినుండి తప్పించుకోవడానికి మరో క్లిష్ట సన్నివేశంలో ఇరుక్కోడం – వంటివి. అయితే ఈ పాత్రల నిర్వహణలో ప్రాంతీయ భేదాలు కూడా చాలా ఎక్కువగానే కనిపిస్తాయి. పాశ్చాత్యదేశాలలో ఈ హాస్య పాత్రల సృష్టిలో కమీడియా డెల్ అర్ట్ కొత్త ఒరవడి సృష్టించింది.

**comic irony** హాస్య(గత) వ్యంగ్యం

See **dramatic irony**

**comic opera** హాస్య సంగీత నాటకం

A musical dramatic entertainment, consisting of dialogue, both spoken and sung. with comic incidents and characters and a happy ending. Sometimes synonymous with *musical comedy.*

సంగీత ప్రధానమైన హాస్యనాటకం. కానీ ఇటీవలి కాలంలో గంభీరంగా ఉండే కాల్పనిక నాటకాలలో పాటలు, హాస్య సన్నివేశాలు ఉంటే కూడా ఈ పదాన్ని వాడుతున్నారు.

**comic relief** హాస్య విరతి

A comic scene in an otherwise serious play, such as the Porter's Scene in *Macbeth*, which is designed to release audience tension.

విషాద నాటక ప్రదర్శనలో ప్రేక్షకుల మానసిక ఆందోళనను (tension) తగ్గించడానికి నాటకంలో ప్రవేశపెట్టిన ఒక హాస్య సన్నివేశం.

**command performance** ఆజ్ఞాపిత ప్రదర్శన

A performance of a play or any other performance given in response to a request by a member of a Royal family or national leader. In Britain such performances are held annually and usually have a charitable purpose.

ఎవరో ఒకరి ఆజ్ఞ మేరకు ప్రదర్శించే ప్రత్యేక ప్రదర్శన. రాజకుటుంబీకుల ఆజ్ఞలతో ఇటువంటి నాటక ప్రదర్శనలు జరపడం పూర్వకాలంలో ఆనవాయితి.

**commedie dell'arte** కళాత్మక హాస్యనాటకం, కమీడియా డెల్ ఆర్ట్

Popular Italian comedy developed during 16th c., in which masked entertainers improvised dialogue and action from a plot outline based on themes associated with stock situations and stock characters. The term literally means "comedy of art". The popular themes centred round the love of a young couple, at first frustrated by the antagonism of the elders, but later, through the manipulative tricks of the servants, called Zanni, permitted their wedlock.

16, 17 శతాబ్దాలలో ఇటలీలో ప్రచలితమైన ప్రఖ్యాత అశు హాస్య నాటక ప్రక్రియ. దీనికి అర్థం నాటకాన్ని వృత్తిగా స్వీకరించినవారు ప్రదర్శించే హాస్యనాటకం అని అర్థం. Comedy of Art అనే పదం ఆనాటి మరొక హాస్య నాటక పద్ధతి

అయిన Comedy of Erudity కి ప్రతిగా ప్రారంభమై, (చదువుకున్న వారు రాసి ప్రదర్శించే ఔత్సాహిక నాటకం) అశునటనతోను, త్వరితగతిని సాగే ఆంగిక చేష్టలతోను, ప్రసిద్ధమైన మూస హాస్య పాత్రలతోను నిండి ఉండే నాటకం. ఇటలీలో ప్రారంభమైన ఈ ప్రక్రియ కొద్దిరోజుల్లోనే యూరప్ అంతటా విస్తరించింది. మోలియర్ వంటి ప్రఖ్యాత రచయితలని ప్రభావితం చేసిన నాటక ప్రక్రియ.

**commercial company** వ్యాపార నాటక సంస్థ

The performers and crews engaged in a theatrical company the aim of which is to earn money by providing entertaiment through dramatic performances.

ప్రేక్షకులకు వినోదం కల్పిస్తూ ప్రదర్శనల ద్వారా ధనార్జన చేయడమే లక్ష్యంగా ఉండే నాటకసంస్థ.

**commericial play** వ్యాపార నాటకం

One written and played for money. It has no pretentions to artistry.

కళాత్మక విలువలతో సంబంధం లేకుండా ధనార్జన చేయవచ్చుననే ఏకైక లక్ష్యంతో రాయబడిన నాటకం.

**commericial theatre** వ్యాపార నాటకరంగం

The theatre operating as a business for profit. In America, Broadway; in London, the West End; in Paris, the Right Bank - although a few on the Left Bank have had financial successes. In short, the opposite of little, arty, avant-garde, or amateur theatre.

నాటక ప్రదర్శనలను లాభాలు గడించే వ్యాపారంగా భావించే నాటకరంగం. అమెరికాలో బ్రాడ్వే, ఇంగ్లండులో వెస్టెండ్, ఫ్రాన్స్‌లో రైట్‌బాంక్ యిందుకు ఉదాహరణలు. కళాత్మక, పురోగామి నాటకరంగానికి పూర్తిగా వ్యతిరేకమైనది.

**community theatre** పౌర/సాముదాయక నాటక రంగం

1. See ***civic theatre***.

2. Amateur productions by residents of a locality, cast at open auiditions or from an established group of volunteers.

నగరాలలో, పట్టణాలలో ఒక నిర్ణీత ప్రాంతంలోని జన సముదాయానికి నచ్చే నాటకాలను ప్రదర్శించే స్థానిక నాటక బృందాలు. ప్రయోగాత్మక నాటకాలు కాక అందరికీ ప్రియమైన నాటకాలు ఆడే పౌర నాటక సంస్థలు.

**company** నాటక మండలి

A professional group of performers and crews engaged in a production.

వృత్తి నటుల, సాంకేతజ్ఞులతో కూడిన నాటక కంపెనీ.

**company crew** సంచారమండలి కార్యకర్తలు

Each production that goes on the road travels with a crew that includes a stage carpenter, a props man, an electrician, and sometimes a sound man.

సంచార నాటకసంస్థల్లో విద్యుత్తు, రంగపరికరాలు, శబ్ద ప్రసారం వంటి వేరువేరు సాంకేతిక భాగాలకు వేరువేరు వ్యక్తులు బాధ్యత వహించవలసి ఉంటుంది. వారందరూ కంపెనీ నెలసరి వేతనం పొందుతూ ఉంటారు.

**company, resident** స్థానీయ/స్థావర నాటక మండలి

See ***resident company.***

**company, touring** సంచార నాటక మండలి

See ***touring company.***

**complementary colours** పూరక వర్ణాలు

Two colours possessing hue that may be mixed to produce white light. Transparent and complementary pigments mixed together produce gray.

వర్ణ సమ్మేళనంలో పరస్పర విర్ధుమైన వర్ణాల కలయికతో కొత్త వర్ణాలను సాధించడం. ముఖ్యంగా దీపన విధానంలో ఈ పద్ధతి ఉపయోగించడం జరుగుతుంది.

**complication** సంక్లిష్టత, సంకీర్ణత

The introduction in a play of a new force which creates a new balance of power and makes a delay in reaching the climax necessary and progressive. It is one way of creating conflict and precipitating a crisis.

నాటకంలో పరిస్థితులను అస్తవ్యస్తం చేయడానికి రచయిత ప్రవేశపెట్టే ఒక కొత్త శక్తి. ఆ శక్తి ప్రమేయం వల్ల నాటక పరాకాష్ట ఆలస్యం కావడానికి దోహదం చేసే సరికొత్త పరిస్థితులు తల ఎత్తుతాయి. సంఘర్షణను రూపొందించే పద్ధతుల్లో ఇది ఒకటి. సంప్రదాయ పాశ్చాత్య నాటకాలలో నాయకునికి వ్యతిరేకంగా తలఎత్తే ఏ ఘర్షణనైనా సంకీర్ణతగానే పేర్కొంటారు. ఐదంకాల నాటకంలో రెండో అంకాన్ని సాధారణంగా సంకీర్ణ సన్నివేశ ప్రారంభం అంటారు.

**complimentary** ఉచిత ప్రవేశపత్రం, ఉచిత ప్రదర్శన

A ticket given, or a seat provided, without any charge.

డబ్బులు తీసుకోకుండా నాటకశాల ప్రవేశానికి అనుమతినిచ్చే ఉచిత ప్రవేశ పత్రం.

**complimentary ticket** కాంప్లిమెంటరీ టిక్కెట్టు

A free ticket granted by the management to an artist. In the plural, tickets distributed to local trades people who display advertising matter.

నాటక సంస్థ లేదా యాజమాన్యం కళాకారుడికి యిచ్చే ఉచిత టిక్కెట్టు. ఇదే మాటను బహువచనంలో వాడితే, ప్రకటనలను యిచ్చిన వ్యాపారస్థులకు యాజమాన్యం యిచ్చే ఉచిత టిక్కెట్లు – అని అర్థం.

**composition** సంరచన, సంయోజనం

An overall principle or technique in design, direction, etc. based on a regard for emphasis, balance and other considerations which enter into any production. Also synonymous with *dramatic composition.*

నాటక దర్శకత్వంలోను, దృశ్య పరికల్పనలోను, ఇతర ప్రదర్శనాంశాలతోను సమతుల్యత (balance), ప్రాధాన్యత (emphasis) మొదలయిన లక్షణాలను చూపే శిల్పం లేదా ప్రయోగశైలీ లక్షణం. నాటక రచనా విధానాన్ని (dramatic composition) సంక్షిప్తంగా 'సంరచన' అంటారు. అలాగే, ఈ అంశాలను పాటిస్తూ నాటకాన్ని ప్రయోగిస్తే దానిని కూడా దర్శకుని 'సంరచనా విధానం' అంటారు.

**composition, scenic** దృశ్య సంరచన, దృశ్య సంయోజన

See ***scenic composition.***

**concentration** ఏకాగ్రత

To direct one's thoughts or efforts towards a single object. The keeping of the mind fixed on something.

నటశిక్షణలో ఒక ప్రధాన అంశం. మానసిక ఏకాగ్రత నటుడు పాత్రలో ప్రవేశించడానికి అవసరం అని స్టానిస్లావిస్కీ తన నట సిద్ధాంతంలో పేర్కొన్నాడు.

**confidant** (fem. **confidante**) నర్మ సచివుడు (స్త్రీ: నర్మసచివ)

A character in whom the principal character confides, such as Horatio in *Hamlet*.
ప్రధాన పాత్రకు ఆప్తుడై అతనికి నమ్మకం కలిగిన పాత్ర – మృచ్ఛకటికలో మైత్రేయుడిలాగా, హామ్లెట్‌లో హొరేషియో లాగా. ప్రధాన పాత్ర భావాలను వ్యక్తం చేయడానికి ఇటువంటి పాత్రలను మాధ్యమంగా వాడుకుంటారు.

**conflict** సంఘర్షణ

The issue on which a play turns; often said to be the indispensable element. The rise and fall of the conflict forms the substance which the study of structure traces and reveals.
నాటకంలోని సమస్యకు మూలభూతమైన అంశం. నాటక నిర్మాణంలో సంఘర్షణ వైపుకు నాటక సన్నివేశాలను ఉత్థాన దిశగా తీసుకుని పోవడం, అక్కడ నుంచి తిరగి పతన దిశగా తీసుకుని వచ్చి సమస్యకు పరిష్కారం కనుక్కోవడం పాశ్చాత్య నాటకాలలో ప్రధానమైన విషయం.

**console** కన్సోల్, దారుఫలకం

A surface on which the controls for an electric equipment or a machine are fixed.
విద్యుత్ మీటలను గాని, ఇతర యంత్రాల మీటలను గాని ఏర్పాటుచేసి వాటిని మానవ యత్నంతో నడిపే పద్ధతి.

**construction crew** దృశ్య నిర్మాణ బృందం

Stage workers engaged in the construction of sets and in erecting the sets.
దృశ్యబంధాలను తయారుచేసి అమర్చే రంగస్థల సహాయకులు.

**constructivism** కన్‌స్ట్రక్టివిజమ్ / నైరూప్య నిర్మాణవాదం

The construction of abstract, multi-level settings for drama. The term was taken from Visual Arts, having been first applied to Sculpture in about 1912. In the theatre, Constructivism was developed by Meyerhold between 1922-25 at the Mascow Art Theatre. He removed the front curtain and replaced naturalistic sets with a practical "machine for acting", consisting of platforms, ramps and rotating wheels. A typical example was his 1922 production of Moliere's *Le Cocu Imaginaire* which featured a constructivist machine-age setting by the designer, L. Popova.
నాటకానికి నైరూప్య దృశ్య బంధాలను విభిన్న తలాలలో వాడే ప్రదర్శనా సిద్ధాంతం. 1912 ప్రాంతాల రష్యాలో బయలుదేరిన యీ వాదం ముందు శిల్ప శాస్త్రంలోను ఆ తరువాత నిర్మాణ పద్ధతులలోను ఆ తరువాత నాటక దృశ్యబంధ నిర్మాణంలోను ప్రవేశపెట్టబడ్డది. మేయర్‌హోల్డ్, టైరోల నాటకాల దృశ్యబంధ ప్రణాళికలు యీ పద్ధతిలో వాస్తవిక, భావనాత్మక పద్ధతుల సమ్మేళనంతో ఉండి ఆధునిక జీవితాన్ని ప్రతిబింబించేవిగా ఉండేవి. మేయర్ హోల్డ్ ఈ సిద్ధాంతం ఆధారంగానే Bio-Mechanics అన్న సిద్ధాంతాన్ని రూపొందించాడు.

**continuity rehearsal** అవిరామ పూర్వాభ్యాసం

Rehearsal of a scene, act or play from beginning to end.
ఒక రంగాన్నో, అంకాన్నో, నాటకం మొత్తాన్నో మొదటినుంచి చివరిదాకా పూర్వాభ్యాసాల ద్వారా అభ్యాసం చెయ్యడం. నాటకం మొత్తాన్ని ఏకబిగిన – ప్రదర్శన చేసేవిధంగా – పూర్వాభ్యాసాలు చేయడాన్ని "ఆసాంత పూర్వాభ్యాసం" (రన్ త్రూ) అంటారు.

**control board** నియంత్రణ ఫలకం

The main switch board or the dimmer board from where the major lighting system is operated.
దీపన యంత్రాలన్నింటిని నియంత్రణ చేసే డిమ్మర్ బోర్డ్.

**conventions** నాటక నియమాలు, నాటక సమయాలు

An agreement between the actor and the spectator to use artificial means of creating the action. In drama, it is the willingness of the acceptance of the audience in the representation of a place or the acceptance of characters, in using verse, in soliloquies, asides and the convention of the fourth wall which are all conventions.

నాటక రచయిత, ప్రేక్షకులు నాటక ప్రదర్శనలో పరస్పరం ఆమోదించే కొన్ని నియమాలు. ఏ సాహిత్య ప్రక్రియకైనా ఇటువంటి నియమాలు తప్పనిసరి. నాటకానికి ఇవి మరి కొంచెం ఎక్కువ. రంగస్థలంమీద కనిపిస్తున్నది ఫలానా ప్రదేశమనీ, కనిపించే నటులు ఫలానా వ్యక్తులని రచయిత చెప్పి, నటులు ఆవిధంగానే చూపిస్తే అవి నిజం కాదని తెలిసినా వాటిని తాత్కాలికంగా నమ్మడం ఒక నియమం. స్వగతాలు, జనాంతికాలు ఉపయోగించడం మరో నియమం. నాటకంలో పద్యాలు, పాటలు పాడడం కూడా ఒక నాటక సమయమే!

**conventional theatre** సాంప్రదాయిక నాటకశాల

Indicates accepted theatre building with raised stage, scenery, lights, and proscenium, with auditorium and audience in front as we know it. Also called the **traditional stage**.

మనం నిత్యమూ చూస్తూ ఉండే నాటకశాల. ఎత్తయిన ప్రొసీనియం రంగస్థలం, దృశ్య బంధాలు, దీపాలు వీటికి ఎదురుగా ప్రేక్షకాగారం – ఇవి అన్నీ ఉన్న రంగస్థలం.

**corner, the** అందింపు చోటు

See ***prompt corner.***

**corner block** త్రికోణపు చెక్కముక్క

A small triangular piece of 1/4 inch plywood to reinforce joints in scenery.

చట్రాన్ని గట్టిగా వుంచడానికి చెక్కలు కలిసిన చోట బిగించే త్రికోణాకారపు చెక్కముక్క.

**corner brace** అడ్డకర్ర

A diogonal wooden supporting piece for a flat.

ఒక చట్రానికి అడ్డంగా అది గట్టిగా ఉండడానికి బిగించే ఊతకర్ర.

**corner iron** మూలపట్టీ

An L- shapped iron plate used to strengthen a corner joint of a flat.

చట్రం మూలల్ని గట్టిగా ఉంచడానికి బిగించిన 'L' ఆకారంలో ఉండే ఒక ఇనుపపట్టీ.

**corner plate** మూలపట్టీ

Same as ***corner iron,*** for which see above.

**corner trap** పాదప భూమాళిగ, ముందు గొయ్యి

A trap towards the front of the stage floor, commonly one of a pair about two feet square, through which an actor can rise and descend.

రంగస్థలం ముందు భాగాన (రంగాగ్రం) రెండడుగులు లోతుగా ఉండే చతురస్రాకార మాళిగ. నటులు అంతర్ధానం కావడం, ప్రత్యక్షం కావడం ఈ భూమాళిగలో నుంచే జరుగుతాయి.

**corps de ballet** నృత్య రూపక మండలి

A company of ballet dancers. A French word used in English, often italicized.

నృత్య నాటక వృత్తి సంస్థ. ఇది ఫ్రెంచి పదం. దీనిని ఆంగ్లంలో వాడినపుడు ఇటాలిక్స్ (కోల అక్షరాల) లో రాస్తారు.

**corpse** నిస్తేజం

In acting, to forget one's lines or business, thereby spoiling another actor's lines or business.

ఇది నటనలో వాడే పదం. ఒక నటుడు సంభాషణలనో, ముఖ్యమైన రంగస్థల కార్యకలాపాన్నో మరచిపోవడం వలన అవతలి నటుడు తన సంభాషణను, నాటక కార్యకలాపాన్ని మరచిపోయేటంతగా నిస్తేజితుడు కావడం, శవంగా ఉండిపోయే స్థితి రావడం.

**Corpus Christi plays** కార్పస్ క్రిస్టి నాటకాలు

'Corpus Christi' literally means the body of Christ. A Corpus Christi play was a medieval religious drama performed as a part of a procession on the fiftieth day after Easter. Generic term for medieval cycle plays, derived from their association with the Feast of Corpus Christi.

కార్పస్ క్రిస్టీ విందు సందర్భంగా మధ్య యుగంలో ప్రదర్శించిన మత సంబంధమైన నాటక చక్రం (cycle plays). ఆనాటి సంప్రదాయానికి విరుద్ధంగా ఈ నాటకాలు ఆంగ్ల భాషలో రాయబడి ప్రదర్శనలు తాత్కాలిక వేదికల మీద గాని, ఊరు కూడలిలో చిన్న వేదికల మీదగాని ప్రదర్శింపబడేవి.

**costume** వేషభూషలు, వస్త్రధారణ

The clothes worn by actors on stage. One of the main elements of theatre, more basic and also more ancient than scenery.

ఒక నాటక ప్రదర్శనలో నటులు ధరించే దుస్తులు. గత కాలాలకు సంబంధించిన నాటకాలలో వేషభూషలే ముఖ్యం. వస్త్రధారణ కాలాన్ని, దేశాన్ని, ఆ పాత్ర ఆర్థిక స్థితిగతులను, మానసిక స్థితిగతులను కూడా వ్యక్తీకరిస్తుంది. దృశ్యచిత్ర నిర్మాణం కన్న నాటకాలలో వస్త్రధారణ పురాతనమైనదని చారిత్రకులు చెబుతారు.

**costume designer** వేషభూషా పరికల్పకుడు

The person responsible for designing all costumes and costume props and supervising all phases of acquisition and execution. He works in collaboration with the director and other designers.

దుస్తులను ఆయా పాత్రలకు అనువుగా తయారుచేయడానికి ప్రణాళికను సిద్ధం చేసే వ్యక్తి. చారిత్రక నాటకాలలో ఈయన పాత్ర అతిముఖ్యమైనది. ఇతర పరికల్పకులతోను, దర్శకునితోను సంప్రదించి, శైలీ విధానాలను అనుసరించి వేషభూషా పరికల్పకుడు తన పరికల్పనా విధానాన్ని నిర్ణయించుకోవాలి.

**costume drama** వేష భూషా ప్రధాన నాటకం

Also called ***costume piece.***

A play, set in a period other than the present, requiring extensive and special costuming.

వర్తమానానికి అతిరిక్తంగా గతంలో ఏదో ఒక యుగంలో జరిగే నాటకం. అటువంటి నాటకాలలో ఆ కాలానికి అనుగుణమైన వస్త్రధారణ అవసరం.

**costume parade** వేష భూషా ప్రదర్శన / వేష భూషా పూర్వాభ్యాసం

Same as ***dress parade***.

**costume piece** వేష భూషా ప్రధాన నాటకం

Same as ***costume drama.***

**costume plot** వేష భూషా పట్టిక

A list of the cast in a play and the costumes worn by each individual character in each act or scene.
ప్రతి ఒక్కనటుడు ప్రతి రంగంలోను ధరించే దుస్తుల వివరాలు.

**costume shop** వేష భూషల గది

The room(s) where the costumes for a play are "made"; also the stage space for the costumes.
ఒక నాటకానికి కావలసిన అన్ని రకాల వేషభూషలను తయారుచేసే లేదా దాచి వుంచే గది.

**cothorne** ఎత్తు పాదరక్షలు

A word, taken from Latin, meaning the light-heeled boot worn in ancient Greek and Roman tragic acting. Derived from this word is **cothurnus** which means a tragic drama or acting involving lofty acting style.
గ్రీకు, రోమన్ నటులు ధరించే ఎత్తు మడమల పాదరక్షలను 'కొథోర్న్' అంటారు. లాటిన్ నుంచి వచ్చిన ఈ పదాన్ని ముఖ్యంగా గ్రీకు, రోమన్ భాషల్లోని విషాద నాటక నటులు ధరించే పాదరక్షలకే వాడుతారు. అందువల్లనే ఉదాత్తమైన నటనాశైలిలో రాయబడిన విషాద నాటకాలను 'కోథర్‌నాస్' అని పిలవడం ప్రారంభమైంది.

**counter** ప్రతిముఖ చలనం

A shifting of weight or semi-circular move by one actor in the opposite direction of another actor who is crossing in front. The move corrects composition and also helps the first actor avoid being covered.
రంగస్థలం మీద దర్శకుడు అవలంబించే గతి చలనాల నిర్ణయంలో ఒక పక్కన నటీనటులు ఎక్కువగా ఉండి రెండో పక్క బోసిగా ఉంటే ఒక నటుడిని అటు జరగమనడం; ఒక నటుడు ఒక వైపుకు వస్తూ వుండగా రెండో నటుడు అర్ధచంద్రాకారంలో వెనకగా రెండో పక్కకు వచ్చి మొదటి నటుడికి స్థానం ఇవ్వడం. ఆ విధంగా మొదటి నటుడు రెండో నటుడికి అడ్డం ఉండకుండా తప్పుకోవడం.

.

**counter plot** ప్రతికూల ఇతివృత్తం

A plot or story, usually minor in key, opposed to the main plot of a play; intended to emphasize or enhance the main plot of the play.
ప్రధాన ఇతివృత్తానికి ప్రతిగా చొప్పించిన మరో తక్కువ ప్రాధాన్యం గల ఇతివృత్తం. ఈ ప్రతికూల ఇతివృత్తం ద్వారా ప్రధాన ఇతివృత్త నైశిత్యం ఇనుమడిస్తుంది.

**counterweights** ప్రతిభారం

Weights attached to one end of a pulley system to balance whatever is suspended from the other end (drapes, scenery, lights and so on).
తెరలు, రంగచిత్రాలు, రంగదీపాలు మొదలైనవానిని రంగ వసారా నుంచి కిందికి దించడానికి తిరిగి పైకి లాగడానికి ఉపయోగించే బరువు. ఒక వైపున బరువును ఉంచి రెండో పక్క రంగ పరికరాలను ఉంచి పైకి లాగడం ప్రతిభార పద్ధతి.

**counterweight system** ప్రతి భార పద్ధతి, సమతూక విధానం

Mechanical device used for raising and lowering flown scenery by means of ropes, pulleys, a fly loft and stage weights to balance the scenery.

తాళ్ళసాయంతోను, పుల్లీల సాయంతోను, బరువులతోను సీనరీలను కిందికి దింపడం, పైకి పంపడం చేసే యాంత్రిక పద్ధతి. రంగ దృశ్యాలను పైకి పంపడానికి ఉపయోగించే పద్ధతి. పుల్లీలద్వారా, దృశ్యాలను, దృశ్యచిత్రాలకు ఉన్న తాళ్లను పైకి లాగడం ఈ పద్ధతి. కిందకు లాగేటప్పుడు లాగుతున్న భాగంలో ఉండే తూకం సరపోయేలా కింద తగినంత బరువును ఉంచుతారు.

**coup de theatre** హఠాత్ పరివర్తనం, హఠాత్ పరివర్తనాంశం

An unexpected, surprising turn in a play which produces an amazing or sensational effect.

ఒక నాటకంలో ఆకస్మికంగా, ఆశ్చర్యదాయకంగా ప్రవేశపెట్టబడిన ఒక మలుపు. ఇది ఒక విపర్యయానికి, హఠాత్ సంభ్రమానికి (sensational) దారితీస్తుంది.

**cover** ఆచ్ఛాదన, అడ్డు

Obscuring an actor or some business from the audience and thus to stand between the audience and another player or object.

ఒక నటుడినో, ఒక నటుడు చేసే కార్యకలాపాలనో ప్రేక్షకుల దృష్టిలో పడకుండా దాచడం. ప్రేక్షకులకు రంగస్థలం మీది యితర నటులకు, లేదా వస్తువులకు మధ్యగా నిలవడం.

**crash** ఫెళఫెళ

A device for simulating the noise of thunder, breaking glass, etc. Hence *Thunder Crash, China Crash, Glass Crash,* etc.

పడి, పగిలిన ప్రత్యేక ఫలితాలకు వాడే పదం. నాటకరంగం మీద గాజు పగిలిన ఫలితాన్ని 'గ్లాస్ క్రాష్' అనీ, తలుపులు విరిగిన ఫలితాన్ని 'డోర్ క్రాష్' అనీ, కప్పులు సాసర్లు పగిలిన ఫలితాన్ని 'చైనా క్రాష్' అనీ అంటారు. ఉదాహరణకు, పగిలిన గాజు ముక్కల్ని ఒక బొక్కెనలో నుంచి మరొక ఖాళీ బొక్కెనలోకి గుమ్మరిస్తే వచ్చేది గ్లాస్‌క్రాష్.

Glass crash గాజు ఫెళఫెళ

China crash పింగాణీ ఫెళఫెళ

Thunder crash పిడుగు ఫెళఫెళ

Door crash తలుపు ఫెళఫెళ

**crash box** భంజన పేటిక

A narrow, high-sided wooden box, with a lead weight at the bottom, placed just off stage into which an actor or the prop person can hurl a glass or plate to create the sound of breakage.

ఒక గ్లాసు గాని, ప్లేటు గాని పింగాణి సామానులు పగిలిన శబ్దం రావడానికి రంగస్థలం పక్కన ఉంచే సీసపు అడుగు వున్న డబ్బా. దీనిలో ఏ గాజు వస్తువు వేసినా అది నేల మీద పడి పగిలిన శబ్దం వస్తుంది.

**crash the gate** ద్వారభంజనం

To forcibly enter into the theatre hall and thus gain free admission.

నాటక ప్రదర్శనకు టిక్కెట్టు లేకుండా బలవంతంగా ప్రవేశించడానికి చేసే ప్రయత్నం.

**creative dramatics** సృజనాత్మక నాటకం

Work with children in channelising their creativity through dramatic activity. This may concern their class-room work or real-life situations.

బాలబాలికలలో సృజనాత్మకతను పెంపొందించడానికి ప్రత్యేకంగా రూపొందించిన సృజనాత్మక అభ్యాసాలు. ఈరకం అభ్యాసాలు

బాలల నాటకాలకు (children's plays) భిన్నంగా వుండి, నాటక ప్రదర్శనలు ధ్యేయంగా ఉండక, కేవలం పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించడానికి రూపొందించినవి.

**crepe hair** కృత్రిమ కేశం

Artificial hair usually available in a braid and used to make beards, etc.

పాత్రలకు గడ్డాలు, మీసాలు పెట్టడానికి ఉపయోగించే కృత్రిమ వెంట్రుకలు.

**crew** నేపథ్య కార్యకర్తలు/సిబ్బంది

See ***stage crew.***

**crisis** సంకటస్థితి, సందిగ్ధత,

Term used in discussion of play structure to designate the point at which the complications of the plot come to a head and henceforth, determine the direction of the rest of the play; sometimes used interchangeably with 'climax'. Also see ***turning point.***

నాటక నిర్మాణంలో ఉపయోగించే పదం. నాటకంలో అంతవరకు రచయిత పేర్చిన సందిగ్ధ పరిస్థితులన్నీ ఒక విషమస్థితికి దారితీసి తద్వారా మిగిలిన నాటక గతిని మార్చడానికి వీలైన స్థితి. దీనినే 'turning point' అనికూడా అంటారు. కొందరు దీనినే 'పరాకాష్ట'కు మారుగా వాడుతూ వుంటారు.

**critic** విమర్శకుడు

A theatre reviewer (U.S).

అమెరికన్ వాడకంలో నాటకాలను, ప్రదర్శనలను (పత్రికలలో) విమర్శించే వ్యక్తి.

**criticism** విమర్శ

The analysis, interpretation and evaluation of drama; it is not limited to derogation only.

నాటకాన్ని, లేదా ప్రదర్శనను సునిశితంగా పరిశీలించడం, విశ్లేషించడం, దానిలోని ప్రమాణాల్ని విశదీకరించడం. మామూలుగా అనుకునేటట్లు విమర్శ అంటే తిట్టడం, తప్పులు ఎన్నడం మాత్రమే కాదు. అర్థవంతమైన విశ్లేషణే విమర్శ.

**cross** దాటు, అడ్డదాటు

The performer's move from one area of the stage to another. Also suggested by the symbol 'X'.

రంగస్థలం మీద ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి చేసే చలనం, అలా నడవడం. దీనిని 'X' అనే సంకేతం ద్వారా చూపడం రివాజు.

**cross fade** వ్యత్యస్థ దీపనం, వ్యత్యస్థ మందనం

The practice of moving towards a new lighting effect without intervening darkness or silence.

ఒక దీప సముదాయపు కాంతిని తగ్గిస్తూ మరో దీప సముదాయపు కాంతిని హెచ్చించడం. ఇదే విధానం శబ్ద ప్రసరణంలో కూడా జరుగుతుంది. ఈ పరస్పర దీపన, శబ్ద ప్రసరణ పద్ధతిలో రంగస్థలం పూర్తిగా చీకటి కాదు లేదా పూర్తిగా నిశ్శబ్దం ఆవరించదు.

**cross light** సంకరణ దీపం

To illuminate the stage with two crossing beams of light. Hence ***cross lighting.***

రెండు ఎదురెదురు దీపాలను ప్రసరణం చేయడం ద్వారా రంగస్థలాన్ని కాంతిమంతం చేసే దీపం సంకరణ దీపం. అలా కాంతిమంతం చేయడాన్ని సంకరణ దీపనం అంటారు.

**cross lighting** సంకరణ దీపనం

Same as ***cross fade.***

Cross fadeకు సమానార్థకం. ఒక దీపాన్ని మందగింపచేస్తూనే మరో దీపాన్ని కాంతిమంతం చేయడం.

**crossings** అడ్డుదాట్లు, అడ్డదాటు చలనాలు

A move across the stage from one place to another, especially a move in front of another actor. Sometimes, a stage direction.

రంగస్థలం మీద నటుడు ఒక పక్కనుంచి మరొక పక్కకు పోవడం; ముఖ్యంగా మరొక నటుడి ముందు నుంచి దాటడం. ఇది ఒక్కొక్కప్పుడు రచయిత యిచ్చే నిర్దేశం కూడా కావచ్చు.

**crowd** గుంపు, మూక, ఉమ్మడి నటులు

Supernumeraries enagaged for crowd scenes in a play.

నాటకంలో సంభాషణలు లేకుండా జనసమూహంలో కనిపించే నటులు.

**cue** పూర్వ సూచిక, పూర్వ సంకేతం

A signal from the director or the stage manager to actor, stage crew, props manager or lighting technician that some predetermined action, such as an entrance, a stage effect, sound effect, scene change or lighting change, is required. Also used by actors and director to mean the line immediately before their own. Point at which an effect is executed or business takes place.

నటుడు ప్రవేశించడానికో, ఒక సంభాషణ చెప్పడానికో, ఒక గతి చలనాన్ని ప్రవేశపెట్టడానికో గుర్తు, ఒక సంకేతం. దర్శకుడు లేదా రంగస్థల నిర్వాహకుడు నాటకంలో పాల్గొంటున్న నటీనటులకు, సాంకేతిక సిబ్బందికి ఇచ్చే సంకేతం. నాటక ప్రదర్శనలో ఒక సంభాషణకో, ఒక సంఘటనకో, ఒక ప్రత్యేక ఫలితానికో ముందు చెప్పే మాట లేదా ముందు జరిగే చేష్ట. ఆ మాటను లేదా చేష్టను సంకేతంగా, సూచికగా గ్రహించి తరువాతి సంభాషణ, తరువాతి కార్యకలాపాలు జరుగుతాయి.

**cue light** సంకేత దీపం

Box with two lights (red and green) to warn an actor/technician to stand (red) or to go (green). Ensures precision.

ఎరుపు, ఆకుపచ్చ రంగుదీపాలతో ఉన్న ఒక పేటిక. నటుడికి తయారుగా ఉండమని ఎర్రరంగు దీపాన్ని, రంగస్థలం మీదికి ప్రవేశించమని ఆకుపచ్చని దీపాన్ని వాడతారు.

**cue line** సంకేత వాక్యం, అందింపు మాట

An actor's line that is an indication for another actor's line or action.

తోటి నటుడి మాటకు, చేతకు, ప్రవేశానికి సూచనగా నటుడు ఉపయోగించే వాక్యం.

**cue sheet** సంకేత పత్రం

Lists of particular effects to be executed by one department in a production.

నాటకంలో వచ్చే ప్రత్యేక ఫలితాల్ని అన్నింటినీ రాసి ప్రతి శాఖలోని వారికీ యిచ్చే పత్రం. ముఖ్యంగా దీపనానికి, శబ్దాలకి, సంగీతానికి, రంగపరికరాలకి యిటువంటి వేరువేరు సంకేత పత్రాలు ఉంటాయి.

**cue struck** సంకేత బాధితుడు

To be cue struck is to delay words or action by pausing for the precise cue in full. Also ***cue bound***.

తన సంభాషణల ప్రారంభానికి ముందు మరో పాత్ర సంభాషణలోని చివరి పదాన్ని సూచిక అంటారు. ఈ సూచిక సరైన సమయానికి రాకపోతే మొదటి నటుడు అది వచ్చేదాక వేచి చూడటం. అలా వేచి చూసేవాడు 'సంకేత బాధితుడు'.

**cup and saucer drama** తేనీటి నాటకం, కప్పు–సాసర్ నాటకం

A drawing room drama, typically marked by the serving of tea and consequently very little movement and action. More of conversation.

1860 ప్రాంతాలలో వచ్చిన సంభాషణా ప్రధాన ఆంగ్ల నాటకాలలో ఇంటి ముందు గదిలో టీ సేవిస్తూ పాత్రలు చెప్పే సంభాషణలు అధికంగా ఉండి, చలనాలు, ఆంగిక విన్యాసం అంతగా లేని నాటకాలు. 1860లలో రాబర్ట్సన్ అనే ఆంగ్ల రచయిత నాటకాలకు ఈ మాట ఎక్కువగా వర్తించేది.

**curtain** తెర, యవనిక

1. The rise or fall of the physical curtain, which separates a play into structural parts.
2. The last bit of action preceeding the fall of the curtain. Short for ***Curtain line.***

1. రంగస్థలానికి ప్రేక్షకులకు మధ్య ఉండే తెర. అంకాలను, రంగాలను తెలియచెప్పడానికి గాని, నాటకం అయిపోయిన తరువాత గాని తెరను వేస్తారు. కొన్ని నాటకశాలలో ఈ తెర రెండుగా చీలిపోయే విధంగాను, మరికొన్నింటిలో కింద నుంచి చుట్టుకుంటూ పైకి పోవు విధంగాను వుంటుంది.
2. తెర పడడానికి ముందు చేసే ఆఖరి సంభాషణం; లేదా ఆఖరి కార్యకలాపం. దీనిని 'ముగింపు మాట' / 'ముగింపు చేష్ట' అంటారు.

**curtain call** తెర పిలుపు, సమాపనాభివాదం

Practice of actors appearing at the end of the play to receive audience applause.

నాటకం అయిపోయాక ప్రేక్షకుల ప్రశంసలను అందుకోవడం కోసం నటీనటులు, సాంకేతిక బృందం రంగస్థలం మీదికి రావడం; అలా రావాలని పిలుపు.

**curtain cue** తెర సూచిక, తెర సంకేతం

1. A signal given to the curtain operator by the stage manager to raise, lower, or draw a curtain.
2. Lines or business serving as a pointer to the drop of the curtain.

1. తెరలాగే మనిషికి రంగస్థల నిర్వాహకుడు తెరను ఎత్తమనో, దించమనో ఇచ్చే సూచన.
2. తెర దించడానికి సూచనగా మాట్లాడేమాట; లేదా చేసే చేష్ట.

**curtain line** తెర భాషణం, ముగింపు మాట

1. The line across the stage behind the proscenium which marks the position of the front curtain when it is closed.
2. The last line of a scene or act spoken by an actor before the curtain comes down.
3. The final speech of an act or a play.

1. తోరణ రంగస్థలం వెనుకగా తెరను దించే రంగాగ్ర రేఖ.
2. ఒక నాటకంలో ఒక రంగం లేదా అంకం చివర నటుడు చెప్పే మాట.
3. ఒక రంగం అంకం లేదా మొత్తం నాటకం పరిసమాప్తిని సూచిస్తూ చెప్పే చివరిమాట.

**curtain, emphatic** గట్టి ముగింపు

See ***emphatic curtain.***

**curtain music** తెర సంగీతం

A music cue indicating the opening or closure of a scene or a play.

నాటకం ప్రారంభంలో తెర లేవడానికి గాని, నాటకం చివర తెర పడడానికి గాని గుర్తింపుగా వినిపించే సంగీతం.

**curtain raiser** పూర్వీక

A short one-act play in the French theatre in the second half of the 19th century; its prime function was to bridge the gap between the beginning of the performance and the late arrival of members of the audience.

19వ శతాబ్దం ఉత్తర భాగంలో ఫ్రాన్స్‌లో ప్రారంభమైన ఒక నాటక సంప్రదాయం. ప్రధాన నాటకానికి ముందుగా ప్రదర్శించబడే ఒక ఏకాంకిక. రానురాను ప్రధాన నాటక ఇతివృత్తంతో ఎలాంటి సంబంధం లేని నాటికలు ప్రదర్శింపబడడం వల్ల ఇవి ప్రాముఖ్యాన్ని కోల్పోయాయి.

**curtain set** యవనికా దృశ్య బంధం, తెరసెట్టు

A set made of entirely curtains.

రంగస్థలం మీద కేవలం తెరలను మాత్రమే ఉపయోగిస్తూ దృశ్యబంధాన్ని ఏర్పాటు చేయడం.

**curtain speech** యవనికా భాషణం, తెరమాట

Out of character address to the audience by a cast member.

ఒక నటుడు తన వేషంలో ఉండగానే, పాత్ర నుంచి వేరుగా వచ్చి నేరుగా ప్రేక్షకులతో మాట్లాడడం.

**curtain time** తెర సమయం, ప్రారంభ సమయం

The assigned time for a curtain to rise.

తెర లేవడానికి నిర్ణయించిన సమయం.

**curtain, unemphatic** ఓటి ముగింపు

See ***unemphatic curtain.***

**cut cloth** కోత తెర

Vertical scenic piece cut to reveal more scenery behind it (especially in Musicals).

ముందుతెరలో ఒక నిలువు భాగాన్ని కత్తిరించడం ద్వారా వెనక వున్న మరొక దృశ్యభాగాన్ని కనిపించేటట్టు చేయడం. ఈ పద్ధతి సంగీత నాటకాలలో ఎక్కువగా ఉపయోగిస్తారు.

**cut out** కోత చిత్రం

A piece of scenery cut out of profile or beaver board to represent trees, bushes, buildings, hills or other objects in silhoulte.

చెట్లను, కొమ్మల్ని, ఇళ్ళని, కొండలని, లేదా ఏ ఇతర దృశ్యభాగాన్నయినా చూపడానికి ఉపయోడపడే కొయ్యచక్కలతో తయారు చేసిన ఖండాలు. ఈ దృశ్య ఖండాలు ఛాయాచిత్రాలుగా చూపబడతాయి.

**cyc dome** ఆచ్ఛాదిత గగనిక

That part of a cyclorama which curves over the top of the setting.

దృశ్యబంధానికి పైన కప్పు మాదిరిగా అర్ధచంద్రాకారంలో నిర్మించబడిన గగనిక.

**cyc trough** గగనిక పాదపదీపనం

The trough running around the base of the cyclorama for installation of horizon lights.

గగనిక మీద దీపనం చేయడానికిగాను, దానికి కింద గగనిక ఉన్నంత మేరకు వేసిన చట్రం.

**cycle plays** మత నాటక చక్రం

Short plays drawn from the Bible stories and presented in medieval England. Several such short plays performed in a single programme formed a cycle. There are four such cycles performed at four different places for which manuscripts exist - York, Chester, Coventry and Wakefield.

బైబిల్ కథలు ఆధారంగా రాయబడిన చిన్న నాటకాల సంపుటి. ఇంగ్లండులో మధ్యయుగంలో ప్రదర్శించబడేవి. ఒకేసారి పలు చిన్న నాటకాలు ప్రదర్శింపబడేవి కనుక వీటిని 'నాటక చక్రం' అంటారు. ఏయే ప్రదేశాలలో ప్రవేశించబడేవో తెలియచెప్పడానికి యీ నాటక చక్రాలను ఆ ప్రదేశాల పేర్లతో పిలుస్తారు : యార్క్ నాటకచక్రం, చెష్టర్ నాటయ చక్రం; కవెంట్రీ నాటక చక్రం, వేక్ ఫీల్డ్ నాటక చక్రం – అనే నాలుగు నాటక చక్రాల నాటకాల వ్రాతప్రతులు అందుబాటులో ఉన్నాయి.

**cyclorama** గగనిక, గగన యవనిక, సైక్, సైక్లోరమ

The curved back wall of the stage which can suggest an open expanse of sky in the open air. It can form a permanent part of the stage, or may be movable. i.e. canvas stretched on a curved frame.

రంగస్థలానికి వెనకగా చిట్టచివర అమర్చే అర్ధచంద్రాకారపు తెర. ఈ తెల్లటి తెర క్యాన్వాస్‌తో చేయబడి దీనిపై దీపనం చేయడానికి అనువుగా ఉంటుంది. సరైన దీపనంతో ఈ యవనికనే ఆకాశ నేపథ్యంగా వాడుకోవడం అలవాటు. అందువల్లనే ఇది 'గగనిక'.

# D

**dadaism** డాడాయిజమ్

A literary and theatre movement, sprung up after World War I. The movement protested, through deliberate irrationality, against the irrationality of war. Typical of Dadaism was music made of noises, random sound poems, and masked dancing with grotesque costumes.

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత, యుద్ధాన్ని నిరసిస్తూ ప్రపంచం అంతటా బయలుదేరిన ఉద్యమం. అతార్కిక పద్ధతుల ద్వారా యుద్ధ పిశాచిని ఎదుర్కోవడం, తద్వారా బలీయ దేశాలకు తమ నిరసన తెలియచెయ్యడం నాటకం ద్వారా డాడాయిజమ్ చేసిన పని. శబ్దాలు, ధ్వనులు ప్రధానంగా ఉండే సంగీతం, అతార్కిక, శాబ్దిక కవితా ఖండికలు, కరాళనృత్యాలు, వికృత వస్త్రధారణం ఈ నాటకంలో కనిపించే లక్షణాలు.

**daikon** డైకాన్

An actor in the Kabuki plays of Japan. Also a Japanese term to describe a poor actor; the word is used to humiliate.

జపాన్‌లోని కబూకీ నాటకాలలో ఒక పాత్ర. సామాన్యంగా ఈ పదాన్ని జపాన్‌లోని అసమర్థులైన నటులను కించపరచడానికి కూడా వాడతారు.

**dame** డేమ్, స్త్రీ పాత్రధారి

A female character in English pantomime that is traditionally played by a man.

ఇంగ్లండ్‌లోని మూక నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించే పురుషుడు.

**dance captain** నృత్య శిక్షకుడు

The leader of the chorus in a musical show, also responsible for teaching steps to dancers after the choreographer has demonstrated them.

నృత్య సంగీత నాటకాలలో బృంద నృత్యాలకు నాయకుడు. నృత్య దర్శకుడు నృత్యాల పరికల్పనం చేసిన తరువాత నృత్య శిక్షకుడు వాటిని మిగిలిన నృత్య కళాకారులకు నేర్పుతాడు.

**dance director** నృత్యదర్శకుడు

See ***choreographer.***

**dance drama** నృత్య నాటకం

A dramatic entertainment with dance as a major component. Sometimes synonymous with ballet. Hence

*Dance Theatre*.

పాశ్చాత్యుల 'బాలే' కి మరోపేరు. ఆ పద్ధతులలో ఆధునిక కాలంలో వృద్ధిచెందిన నృత్య ప్రధాన నాటకం. ఇందులో సంభాషణలు కొద్ది. అవి కూడా రంగస్థలం మీది నటులు కాక ముఖ్య గాయకులు పాడడమో, మాట్లాడడమో జరుగుతుంది.

**dark house** అంధ (కార) (నాటక) శాల

A theatre that is dark because there is no performance that is going on.

నాటక ప్రదర్శన లేకపోవడం వల్ల చీకటిగా వున్న నాటకశాల. ప్రస్తుతం అక్కడ నాటక ప్రదర్శన జరగడం లేదని సూచన.

**dead** వ్యర్థపరికరాలు, వాడిన రంగ పరికరాలు

Scenery and properties that are of no further use in a performance. Those appurtenances which are not to be used after and act that is over are said to be dead. The pile of scenery that is stacked and not used again is known as the *dead pack* or *stack*.

నాటకంలో ఒక అంకంలోగాని, రంగంలోగాని వాడబడి ఆ తరువాత వాటి అవసరం లేకపోతే అటువంటి పరికరాలను, చిత్రాలను "వాటి పని అయిపోయింది" అంటారు. ఇహ మొత్తం నాటకంలో వాటి అవసరం లేకపోతే వాటిని పక్కన పేర్చి ఉంచుతారు. అవి ఆ నాటక ప్రదర్శనకు సంబంధించినంతవరకు "వ్యర్థాలు".

**dead stick** పుచ్చుకట్టె

British slang term for an actor who ruins a scene.

నాటకంలో సన్నివేశాన్ని పాడుచేసిన నటుడికి ఆంగ్ల మాండలికంలో వాడే మాట.

**dead wood** చెత్త ముక్కలు

The unsold tickets still in the box-office after a performance.

నాటకం అమ్మకాలలో అమ్ముడుపోకుండా మిగిలిన టిక్కెట్లు.

**debayasi** దేబయాశి

A visible orchestra used in Kabuki dramas when a dance is performed; its members sit on stage center or stage left.

కబూకీ నాటకాలలో నృత్య ఘట్టాలలో ప్రేక్షకులకు కనిపిస్తూ కూర్చునే వాద్యబృందం. రంగస్థలం మధ్యలోనో, ఎడమ పక్కనో కూర్చుని బృందగాయకుల పాటకు వాద్య సహకారం అందిస్తారు.

**debut** ప్రథమ రంగస్థల ప్రదర్శనం

A player's first appearance in public.

ఒక నటుని ప్రథమ ప్రదర్శన లేదా ఒక పాత్ర ప్రేక్షకులకు మొదటిసారి కనిపించడం.

**deck** రంగభూమి

The stage floor.

నాటక ప్రదర్శన జరిగే రంగభూమి, రంగక్షేత్రం.

**declaim** అతిశయ భాషణం, అట్టహాస భాషణం, ప్రాగల్భ్య భాషణం

In acting, to deliver one's lines formally, pompously, artificially, bombastically; to rant. Hence *declamation, declamatory style*.

ఒక నటుడు తన సంభాషణలను అట్టహాసంగా, తెచ్చిపెట్టుకున్న శైలిలో, ప్రాగల్భ్యంతో చెప్పడం.

**declamatory style** అట్టహాస నటనా శైలి, అతిశయ నటనా శైలి, ప్రాగల్భ్య నటనా శైలి

To act using broad gestures and overtly dramatic line readings. Much melodrama continues to use the same declamatory style. Most modern acting is considerably more restrained.

విస్తృతమైన అంగవిన్యాసాలు, అట్టహాసంగా సంభాషణలు చెప్పడం, రంగస్థలం నాలుగు మూలలకు ధీమాగా నడవడం వంటి ప్రాగల్భ్య నటనాంశాలను వాడడం ఈ శైలి ప్రధాన లక్షణం. ఉద్వేగ ప్రధాన నాటకాల (మెలోడ్రామా) కు ఇది మూలకందం. టెన్నిస్ కోర్టులను (16వ శతాబ్దం) నాటకశాలలుగా మార్చడం వల్ల సన్నని రంగస్థలాల్లో విస్తరించి వున్న ప్రేక్షకులు – వీటి వల్ల నటులు పదఘట్టనంతో కదం తొక్కుతూ బిగ్గరగా సంభాషణలు చెప్పడం, అవసరం మీరి ఉద్వేగాలను కనబరచడం ఆనవాయితీగా మారింది.

**decor** రంగాలంకరణ, దృశ్య రచన

Furnishings, properties, draperies and decorations of a set.Used as an approximate synonym for scenery and scenic decoration.

దృశ్యబంధ నిర్మాణంలో ఒక దృశ్యాన్ని నాటక సన్నివేశానికి అనువుగా అలంకరించడం. దృశ్యబంధాల అమరిక, చుట్టూ కట్టే తెరల ఏర్పాటు, వర్ణ సమ్మేళనం, దృశ్యాలంకరణ – వంటివి అన్నీ దీనికిందికి వస్తాయి.

**decorum** ఔచిత్యం

Literally, ‘that which is fitting’; applied to action and events thought to be in harmony with the spirit of the play and to coventions governing character presentation; e.g. lofty poetry for noblemen and prose for common men in Elizabethan drama.

ఈ ఆంగ్ల పదానికి “ఉచితమైనది”, “తగినది” అని అర్థం. నాటక విషయంలో నాటక కార్యానికి, సన్నివేశానికి అవినాభావ సంబంధం ఉంటుందనీ, ఇవి రెండూ నాటక ఆంతర్యానికి సంబంధించి ఉండాలనీ, పాత్ర చిత్రణలో కూడా ఈ పరస్పర ఔచిత్యం అవసరం అనీ నాటక విమర్శకులు అంటారు. ఉదాహరణకు ఎలిజబెతాన్ నాటకంలో ఉన్నత వంశీయులకు ఉదాత్త కవిత, మామూలు జనానికి గద్యం రాయడం – వంటివి. సంస్కృత నాటకాలలో రాజులకు సంస్కృతం, సామాన్యులకు ప్రాకృతం వాడడం వంటి రచనా విధానాన్ని కూడా దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

**deli-board** డెలీ బోర్డ్, డెలీ వర్ణ నియంత్రణ ఫలకం

Short for ***Deli colour control board***, for which see below.

**deli colour control board** డెలీ కలర్ కంట్రోల్ బోర్డ్, డెలీ వర్ణ నియంత్రణ ఫలకం

An apparatus that facilitates changes of colour in stage lighting. Working on the dimmer principle, the colour changes can take place at any desired speed.

రంగ దీపనంలో కావలసిన సమయంలో కావలసినంత వేగంతో దీపన కాంతిలోని రంగులను మార్చడానికి ఉపయోగించే పరికరం. మందక యంత్రం ఎలా పనిచేస్తుందో ఇది కూడా అలానే పనిచేస్తూ త్వరత్వరగా రంగులను మార్చడానికి ఉపయోగపడుతుంది.

**denouement** కార్యావరోహణం, నటనావరోహణం

Falling action. Literally, the ‘untying’, the moment when all the mysteries of the plot are revealed; usually comes after or with the climax. Not present in all plays.

See ***Falling Action.***

ఈ మాటకు ఫ్రెంచి భాషలో "ముడి విప్పడం" అని అర్థం. నాటకంలో పరాకాష్ట వరకూ అల్లుకుంటూ పోయిన "ముడులను" – పరాకాష్ట అనంతరం – విప్పుతూ నాటకాన్ని ముగింపు వైపుకు తీసుకుపోవడం. "కార్యఆరోహణ" (rising action) అన్ని నాటకాలకు అవసరం కాని, "కార్య అవరోహణ" (falling action or denouement) ప్రతి నాటకంలోను ఉండి తీరాలన్న నియమం లేదు.

**design** పరికల్పన

1. A plan such as a drawing, for the construction or manufacture of a theatre, scenery, costumes, lighting, etc. as *scene design*, *set design*, etc.

2. Any stage arrangement aiming at a pattern such as balance. Hence a ***designer***.

1. నాటక ప్రదర్శన సర్వకళా సమాహారం. అనేక సృజనాత్మక సాంకేతిక విషయాల సమన్వయం. అందులో భాగస్వామ్యం ఉన్న ప్రతిఒక్క విషయానికి పరికల్పన చేసే విధానం (ఉదాహరణకు దీపన పరికల్పన, దృశ్య పరికల్పన, వేషభూషా పరికల్పన, శబ్ద పరికల్పన మొదలైనవి).

2. పైన చెప్పినవే కాక రంగస్థలం మీద నటీనటులను సమతూకంలో నిలబెట్టడం, అర్థవంతంగా గతి చలనాలను దృశ్యమానం చేయడం వంటివి దర్శకుని పరికల్పనలో భాగాలు.

**designer** రూపశిల్పి, పరికల్పకుడు

The technical person incharge of a particular area of play production under whom all work related to that field is done and who works under the perview and in coordination with the director.

నాటక ప్రదర్శన సర్వాంగీణంగా సాగడానికి దర్శకుని భావనకు లోబడి ఆయా సాంకేతిక రంగాలలో ప్రణాళికలను రూపొందించి ఆచరణలో పెట్టే సాంకేతజ్ఞుడు.

**designer, costume and make-up** వేషభూషా పరికల్పకుడు

See ***costume designer***

**designer, lighting** దీపన పరికల్పకుడు

See ***lighting designer.***

**designer, scenic** దృశ్య పరికల్పకుడు

See ***scenic designer.***

**designer, sound** శబ్ద పరికల్పకుడు

See ***sound designer.***

**detective play** అపరాధ పరిశోధక నాటకం

A play based on the detection of crime and punishment of the culprits.

ఒక నేరాన్ని పరిశోధించి నేరస్థులను శిక్షింపచేసే కథాంశం వున్న నాటకం.

**deus ex machina** దివ్యావతరణం, దివ్యావతరణ యంత్రం

Literally, 'God from the machine'. Originally referred to the arrival on stage of a heavenly figure by means of a crane in Greek drama. The God miraculously effected a happy ending. Now, it has come to mean any sudden resolution of a difficult situation by arbitrary means.

ఈ మాటకు "యంత్రం ద్వారా దేవుడు" అని అర్థం. గ్రీకు నాటకాలలో దేవుడి పాత్రను క్రేన్ల సహాయంతో పై నుంచి కిందకు దింపడం వల్ల ఈ పేరు వచ్చింది. దేవుడి ప్రత్యక్షం వల్ల నాటకం సుఖాంతం కావడమో లేదా ముగింపు సులభసాధ్యం

కావడమో జరగడం వల్ల యీ మాటకు 'ఏ నాటకమైనా అకస్మాత్తుగా సుఖాంతం కావడం, లేదా అధివాస్తవిక శక్తుల ప్రమేయం వల్ల ప్రధాన పాత్ర క్లిష్టమైన సన్నివేశం నుంచి బయటపడడం' అనే అర్థంలో వాడుతున్నారు.

**deuteragonist** ద్వితీయ నటుడు, ఉపనాయకుడు

The introduction of the second actor in Greek drama by Aeschylus led to conversation and dialogue possible. The first actor was introduced by Thespis and the third actor by Sophocles.

గ్రీకు నాటకంలో ఎస్కిలస్ ప్రవేశపెట్టిన రెండవ నటుడు. ఈ విధంగా రెండవ నటుడిని ప్రవేశపెట్టడం వల్ల సంభాషణలు నాటకంలో భాగమై నాటకత్వ భావనకు స్థిరరూపం కలగచేయడం జరిగింది. థెస్పిస్ మొదటి నటుడిని, సోఫోక్లిస్ మూడవ నటుడిని ప్రవేశపెట్టారని గ్రీకు నాటక వికాసానికి వీరు ముగ్గరూ ముఖ్యులనీ గ్రీకు నాటక చరిత్ర చెబుతున్నది.

**development** ఉన్నతి, వికాసం

That part of a dramatic action when, after initial exposition, action becomes increasingly complex and poignant with growing intensity towards the climax.

నాటక రచనలో కథా ప్రారంభ సన్నివేశాల తరువాత నాటకగతి తీసుకునే పరిణామ దిశ. నాటక కార్యకలాపాలను పరాకాష్ఠ వైపుకు తీసుకునిపోయే దశ.

**dialogue** సంభాషణ, సంవాదం

Exchange of speeches between performers. Also broadly used for all the language of a play.

పాత్రల భాషణం. నాటకంలో పాత్రలు వాడే భాషకంతకూ కూడా ఈ పదం వర్తిస్తుంది. అలాగే పాత్రల వాద ప్రతివాదాలు, సంభాషణలు – అన్నింటికి ఈ పదాన్నే వాడతారు.

**dialect** మాండలికం

The language of a patricular district, class or group of persons: the sounds, grammar and diction employed by people distinguished from other persons either geographically or socially.

ఒక జిల్లా, ప్రాంతం, వర్గం, లేదా ఒక జనసమూహం ఉపయోగించే భాష. ఒక ప్రాంత ప్రజల నుంచి వేరొక ప్రాంత ప్రజలను, ఒక సాంఘిక వర్గానికి చెందినవారి నుంచి ఇతరులను వేర్పరచి చూపడానికి ఉపయోగపడే భాషా భేదం. ఉచ్చారణా విధానం, ఒత్తి పలకడం, భాషా నిర్మాణం, వ్యాకరణ పద్ధతులు – ఈ విధానాలు వేరు వేరు సాంఘిక వర్గాల తారతమ్యాలను చూపడానికి ఉపయోగపడుతాయి.

**dialect drama** మాండలిక నాటకం

1. A drama written in a chosen dialect.

2. A play relying heavily on character parts requiring the use of local language or foreign accent. Hence ***dialect parts***.

1. రచయిత ఎన్నుకున్న ఒక మాండలికంలో మొత్తం నాటకాన్ని రాయడం.

2. చాలా పాత్రలు ఒక స్థానిక మాండలికంలో సంభాషించే నాటకం లేదా విదేశీయాసను వాడే నాటకం. ఏ యాసలో మాట్లాడినా ఆ పాత్రలను "మాండలిక పాత్రలు" అంటారు.

**dialect part** మాండలిక పాత్ర

A character role to be spoken in some regional, or foreign vernacular.

నాటకంలో మాండలికంలో కాని యాసతో కాని మాట్లాడే విశిష్ట పాత్ర.

**dianosia** భావన

See ***thought.***

**dicky bird** పాటపిట్ట

British slang term for an actor who sings as well as acts.

నటిస్తూ పాడగల సత్తా వున్న నటుడు (బ్రిటిష్ పరిభాషలో).

**diction** నాటక భాష, పదసరళి, వాగ్రీతి, వాక్సరళి

The language of a play; one of the six elements Aristotle listed as essential to drama.

నాటకంలో వాడే భాషను అరిస్టాటిల్ నాటకానికి అవసరమైన ఆరు అంశాలలో ఒకటిగా పేర్కొన్నాడు. ఈ మాటను అటు రచయిత తన రచనలో వాడే భాషకు, దానిని రంగస్థలం మీద సరిగా ఉచ్చరించే నటుని వాగ్విన్యాసానికి కూడా వాడతారు.

**didacticism** నైతికత

A moralising element in a play or film; with rare exceptions, such as the work of Ibsen or Shaw, not a major function in modern theatre. Found in classical and neo-classical plays as means of instructing audience.

నాటకాలలో కాని, సినిమాలలో కాని వ్యక్తం అయ్యే నైతికత, నీతిబోధ. ఇబ్సన్, షా వంటి రచయితలలో తప్ప ఈ నైతిక భావ ప్రాధాన్యం ఈనాడు ఎక్కువగా కనిపించదు. ప్రాచీనకాలంలోని సంప్రదాయ నాటకాలలోను, నవ్యసంప్రదాయ నాటకాలలోను ఈ భావనా ప్రాబల్యం చూడవచ్చు.

**didactic play** నైతిక నాటకం, నీతి ప్రబోధక నాటకం

Drama specifically written to teach a moral.

నీతిబోధకమే ధ్యేయంగా రాయబడిన నాటకం.

**diffused flood light** వివర్త బరి దీపం

See **flood light.**

**diffused light** వివర్తిత కాంతి

See ***diffusion,*** below.

**diffusion** వివర్తనం, వివృతి

Used like a gel but to soften and spread the beam of light rather than to colour it. So ***diffused light.*** See also ***frost.***

రంగస్థలం మీద దీపకాంతిని సమతూకంలో విస్తరింప చేయడం. అలా విస్తరించిన కాంతిని 'వివర్తిత కాంతి' అంటారు.

**dilemma** అనిశ్చిత స్థితి, ద్వైదీ భావం, సందిగ్ధత

The uncertain mental state of a character in a crucial moment in the play.

నాటకంలో ఒక ప్రధాన ఘట్టంలో ఒక పాత్ర మానసికంగా అనుభవించే అనిశ్చిత స్థితి. దీనికి 'హామ్‌లెట్' నాటకంలోని స్వగతాలను ఉదాహరణగా చెబుతారు.

**dim** మందగించు, కాంతి నియంత్రణ

The process of decreasing the intensity of light on the stage.

రంగస్థలంమీద కాంతిని యంత్రాల (మందకాల) ద్వారా తగ్గించి, హెచ్చించడం.

**dimmer** డిమ్మర్, మందకం, కాంతి నియంత్రణ యంత్రం

The apparatus whereby lights are electrically dimmed.

దీపాలను మందగింప చేసే విద్యుత్ యంత్రం. కావలసినంత కాంతి ప్రసరణాన్ని మాత్రమే యిస్తూ అవసరమైనప్పుడు ఎక్కువ కాంతిని గాని, తక్కువ కాంతిని గాని ప్రసరించేటట్లు చేసే దీపన నియంత్రణా పరికరం.

**dimmer board** మందక పేటిక

The apparatus used to operate several dimmers at the same time.

మందగింప చేసే అనేక మందకాలను నియంత్రించడానికి అన్నింటిని ఒకచోట బిగించి సంధానించే ఫలకం.

**dim out** విదీపనం

To turn out the lights with a dimmer, the process usually being cued to a predetermined number of seconds or counts.

మందకం సాయంతో దీపాలను అన్నింటినీ ఆర్పడం. అలా ఆర్పడానికి ఇన్ని సెకండ్ల కాలం పడుతుందని ముందే తీసుకున్న నిర్ణయం ప్రకారం అలా ఆర్పడం జరుగుతుంది.

**dinner theatre** విందు నాటకం, సాయం భోజన సమయ నాటక ప్రదర్శన

An evening's performance, provided by a restaurant or night club, consisting of a meal and performance of an abbreviated version of a play.

కొన్ని హోటళ్లు లేదా నైట్ క్లబ్‌లు భోజనంతో పాటు నాటకాన్ని కూడా చూపే పద్ధతి. ఇక్కడ ప్రదర్శించే నాటకం మామూలు నాటకాల సంక్షిప్త రూపంగా ఉండి ఒక ప్రసిద్ధ నటుడు పాల్గొనడం ఆనవాయితీ. అపరాధ పరిశోధక నాటకాలు, తక్కువ నిడివిలో ఉండే సంగీత నాటకాలు ఇక్కడ మామూలుగా ప్రదర్శింపబడతాయి.

**Dionisian** డయొనీసియన్

The opposite principle to Apollonian, that is, the creative, the imaginative and the spontaneous in art. Named after Dionysus, the Greek god of wine and fertility.

గ్రీకుల 'అపోలోనియన్' (Apollonian) అన్న పదానికి వ్యతిరేక పదం. ఈ పదాన్ని సృజనాత్మకమైన, ఆలోచనాత్మకమైన, కళాత్మకమైన వ్యక్తీకరణకు పర్యాయవాచిగా వాడతారు.

**dionysian festival** డయొనిసస్ ఉత్సవం

The festival contains tragedians competing with each other in presenting a tetrology (four plays). Often called the great Dionysian festival to distinguish it from other similar festivals.

గ్రీకు నాటక కాలంలో జరిగిన ప్రఖ్యాత నాటకోత్సవం. నాలుగు నాటకాలను ప్రతిరోజూ ప్రదర్శించే ఈ ఉత్సవాలలో మూడు నాటకాలు విషాద నాటకాలు, ఒకటి 'సాటిర్' నాటకం. మిగిలిన నాటకోత్సవాల నుంచి వేరుగా చూపడానికి దీనిని ప్రధాన డయొనిసస్ ఉత్సవంగా పేర్కొంటారు.

**Dionysus** డయొనిసస్

A Greek god, originally of vegetation, later of wine and the grape, in whose honour plays were presented.

గ్రీకుల పంటల దేవుడు. ఆయనే ప్రకృతి దేవుడు కూడా. అందువల్ల ఆయన గౌరవార్థం జరిగే ఉత్సవాలన్నీ ఆటపాటలతో కూడి ఉంటాయి. ఈ ఉత్సవాలలో ప్రారంభమైనవే గ్రీకు నాటకాలు.

**Dionysus, temple of** డయొనిసస్ దేవాలయం

Place of worship of this god in Athens, adjoining the theatre.

ప్రాచీన గ్రీకుల ప్రకృతి దేవుడు డయొనిసస్ ఉత్సవాలలో జరిగే పూజా పునస్కారాలనుంచే గ్రీకుల విషాద, హాస్య నాటకాలు జనించాయి. ఆయన ఉత్సవాల్లో రెండు ప్రధానమైనవి; వసంతోత్సవాలు (గ్రేట్ లేదా సిటీ డయొనీసియా అంటారు). రెండవది శీతాకాల ఉత్సవాలు (లెనియా) అంటారు. తొలుత సిటీ డయొనీసియాలో విషాద నాటకాలు, లెనియాలో హాస్య నాటకాలు ప్రదర్శింపబడినా, క్రీ.పూ. 5వ శతాబ్దం నాటికి రెండు రకాల నాటకాలు రెండు ఉత్సవాల్లోనూ ప్రదర్శించబడేవి.

**Dionysus, theatre of** డయొనిసస్ రంగస్థలం

See ***theatre of dionysus***.

**dip (stage)** చిరు మాళిగ

A British term for a ***stage pocket*** in the stage floor.

రంగస్థలం మీద ఉండే చిన్న గొయ్యి. అమెరికన్ పరిభాషలో దీనిని 'స్టేజ్ పాకెట్' అంటారు.

**direct address** ప్రత్యక్ష భాషణం

Speech directed to the audience.

నేరుగా ప్రేక్షకులతో సంభాషించడం.

**direction** దర్శకత్వం

The art of a person who is responsible for the overall unity and creative homogeneity of the production, by co-ordinating the efforts of the contributing artists. The director is incharge of interpreting the play, selecting the cast, conducting the rehearsals and supervising the actors in the preparation of their parts. The British word eqivalent to the American 'Director' is "producer" and in France, he is called "regisseur".

నాటకాన్ని రంగస్థలం మీద ప్రదర్శించడానికి బాధ్యత వహించే సమీకృత సమన్వయ సృజనాత్మక కళ. నాటకాన్ని నటులను ఎన్నుకుని, వారి చేత పూర్వాభ్యాసాలు చేయించి, తగిన సాంకేతిక నిపుణులతో కలిసి దృశ్య, కాంతి పరికల్పనలు చేసి చివరకు నాటకాన్ని రంగస్థలం మీదకు తెచ్చి ప్రదర్శించడానికి దర్శకుడు అనుసరించే వ్యాఖ్యానాత్మక వ్యూహ రచన.

**director** దర్శకుడు

The person responsible for the staging of a play from the artistic rather than finanical or administrative point of view. In England, he is called the "producer".

నాటకంలో నటీనటులకు తగిన శిక్షణ ఇచ్చి నాటక ప్రదర్శనకు సృజనాత్మక సంయోజనాన్ని, కళాత్మక విలువలను సమకూర్చే ప్రధాన కళాకారుడు. నాటక అంతరార్థ, విశదీకరణ మొదలుకొని నాటక గతి వేగ నిర్ణయం వరకు అన్ని బాధ్యతలు ఆయనవే! ఇంగ్లండులో ఆయననే 'ప్రొడ్యూసర్' అని పిలుస్తారు. చాలామంది దర్శకులు తమ ప్రభావాన్ని తమదైన ముద్రను తమ నాటక ప్రదర్శనల ద్వారా నిరూపించుకొని సిద్ధహస్తులనిపించుకున్నారు. ఒక్కొక్కసారి రచయిత వ్యాఖ్యానం నాటకకర్త అభిప్రాయాలకు వ్యతిరేకంగా కూడా వుండవచ్చు. ఉదాహరణకు ఛెకోవ్ తన 'చెర్రీ ఆర్చర్డ్' నాటకాన్ని హాస్య నాటకం అన్నా, దానిని విషాద నాటకంగా భావించి దర్శకత్వం వహించాడు స్టానిస్లావిస్కీ. ఆ వ్యాఖ్యానమే యిప్పటికీ స్థిరపడిపోయింది. అలాగే టెన్నెసీ విలియమ్స్ అనే అమెరికన్ రచయిత తన 'స్ట్రీట్ కార్ నేమ్డ్ డిజైర్' నాటకాన్ని అందులో ప్రదాన పాత్ర బ్లాంషే నాటకంగా భావించాడు. కాని ఆ నాటక దర్శకుడు ఎలియా కజాన్ దానిని 'స్టాన్లీ' కి చెందిన నాటకంగా సంభావించాడు. ఇప్పటికీ ఆవిధంగానే ఆ నాటకం ప్రదర్శింపబడుతోంది.

**director's theatre** దర్శక ప్రధాన నాటకరంగం

Modern theatrical approach, whereby the production becomes the artistic creation of the director who shapes the text, the acting, the setting and the music into a unified whole.

ఆధునిక కాలంలో ప్రచలితంగా ఉన్న ఒక నాటక ప్రదర్శనా విధానం. దీని ప్రకారం నాటక ప్రదర్శనకు దర్శకుని సృజనాత్మకతే మూలకందం. నాటకాన్ని రంగస్థలానికి అనువుగా మలచడం, నటుల్ని తయారు చేయడం, దృశ్య చిత్రాలను తయారుచేసుకోవడం, సంగీతాన్ని నిర్ణయించుకోవడం – వీని అన్నింటిని సమన్వయపరిచే దర్శకుని సృజనాత్మకతకు అద్దం పట్టే నాటకరంగం.

**disappearance trap** అదృశ్య మాళిగ

A trap door to facilitate quick exits or disappearing tricks on stage.

హఠాత్తుగా అదృశ్యం కావడం వంటి సంఘటనలకు ఆలవాలమైన రంగస్థలం మీద ఏర్పాటుచేసిన భూమాళిగ.

**discovery** అభిజ్ఞ, అభిద

See ***anagnorisis.***

**discussion play** సంవాద ప్రధాన నాటకం

A play which emphasizes dialogue at the expense of stage movement.

వాదోపవాదాలతో కూడిన సంభాషణలే ప్రధానంగా ఉన్న నాటకం. ఆధునిక నాటకకర్తలలో షా నాటకాలు యీ కోవకు చెందుతాయంటారు.

**disguise** మరుగుపరుచు

To wear masks, false hair, character make-up or clothing either to conceal an actor's identity or allow him or her to pose as another person.

అసలు వేషాన్ని మరుగుపరచి మరొక వేషాన్ని ధరించడం. దీనికోసం కరాళాలు ఉపయోగించడం, గడ్డాలు, మీసాలు పెట్టుకోవడం మారువేషాలు ధరించి మరొకరిగా చెలామణి కావడం నాటకాలలో తరుచు కనిపిస్తుంది. మగవాడు స్త్రీ వేషాలు ధరించడం, స్త్రీలు పురుష వేషాలు ధరించడం ఎలిజబెత్, రెస్టొరేషన్ కాలాలలో సాధారణంగా కనిపించే సన్నివేశాలు.

**distancing** దూరీకరణ

A theatrical means found in all cultures to present the familiar in a new, often comic, light. In Brecht's theory, distancing or alienation becomes centrally important: all theatrical effects from the construction of the drama to the lighting of the play to the artistry of actors aim at distancing what is being portrayed in order to motivate the audience to an active, independent and critical perspective on the events.

తెలిసిన విషయాలను మరొక కోణం నుంచి సరికొత్తగా ప్రధానంగా హాస్య దృష్టితో చూపే నాటకీయ పద్ధతి. బ్రెఖ్ట్ తాదాత్మ్య విచ్ఛిత్తిని సాధించడానికి దూరీకరణను ప్రధాన మార్గంగా ఎంచుకున్నాడు. నాటక నిర్మాణం, దీపన పద్ధతులు, నటనా విధానం అన్నీ ఇందుకు దోహదం చేయాలి. దూరీకరణ ద్వారా కథను వేరొక కాలంలోనూ, స్థలంలోనూ జరిగినట్లు చూపిస్తూ సరికొత్త సాంకేతిక నటనా విధానాల ద్వారా కథా వస్తువు యెడ విమర్శనాత్మక దృష్టిని పెంపొందింపచేయవచ్చునని బ్రెఖ్ట్ సిద్ధాంతీకరించాడు.

**dithyramb** ఉత్సవగీతం, ఢిథిరాంబ్

Choral song, in honour of Dionysus, at the celebrations of the Dionysia, considered the origin of ancient drama, especially Greek.

గ్రీకుల కాలంలో బృందగానంలో ఉపయోగించే ఛందస్సు. విషాద నాటకానికి మూలం యీ డిథిరాంబే అంటారు.

**division of the stage** రంగకక్ష్య, రంగవిభాగము
See ***stage geography.***

**dock** సీనరీ గిడ్డంగి, దృశ్య మాళిగ
The place where scenery is stocked.
దృశ్య యవనికలను, చిత్రాలను జాగ్రత్త చేసే ప్రదేశం.

**docu-drama** యదార్థ వృత్తాంత నాటకం, నిజ వృత్తాంత నాటకం
Same as ***documentary theatre.***

**documentary theatre** or **the theatre of fact** యదార్థ వృత్తాంత నాటకరంగం, నిజ వృత్తాంత నాటకరంగం
A type of play based directly on historical and documentary material. Created in Germany in 1950's. The first work of the genre to attract international attention was *The Case of Robert Openheimer* by Heinar Kippahardt opened in 1964 in Berlin in a production by Erwin Piscator.
జరిగిన విషయాలను లేదా చారిత్రక సన్నివేశాలను ఆధారంగా చేసుకొని రాయబడిన నాటకం. నాటకంలో చోటు చేసుకున్న సన్నివేశాలకు ఆధారాలు, దానికి సహేతుక ప్రమాణాలు, రుజువులు నిజమైనవై వుండి నాటకీయ సమాచారానికి తోడ్పడే విధంగా రాయబడిన నాటకం. 1950 దశకంలో అమెరికాలో "లివింగ్ న్యూస్‌పేపర్" వంటివి ఈ రకం నాటకాలకు ప్రోద్బలకాలు. 1964లో హైనర్ కిప్పార్డ్ (Heiner Kippharolt) రచించిన "ది కేస్ ఆఫ్ రాబర్ట్ ఓపెన్‌హామర్" (The Case of Robert Openheimer) నాటకంతో ఈ నాటక ప్రక్రియ ప్రాధాన్యతలోకి వచ్చింది. దీనికి దర్శకుడు ఎర్విన్ పిస్‌కేటర్. మరొక ప్రఖ్యాత నాటక కర్త పీటర్ వీస్ (Peter Weiss) రాసిన The Investigation కూడా ఇటువంటి నాటకమే! ఇటువంటి నాటకాలను ఎక్కువగా విద్యావిషయిక లేదా ప్రచార ప్రధాన లక్ష్యాల కోసం ప్రదర్శిస్తారు.

**dome** ఆచ్ఛాదిక, నీలం కప్పు
Type of cyclorama; permanent plaster or concrete dome-shaped structure, painted light blue to simulate sky; sometimes known as *dome-horizon.*
ఒక రకమైన నీలి రంగు గగనిక. ప్లాస్టర్‌తో కాని కాంక్రీట్‌తో కాని చేసిన డోమ్ ఆకారంలో ఉన్న కట్టడం. అది ఆకాశం రంగులో ఉండడం వల్ల గగనికగా వాడడానికి ఉపయోగిస్తారు.

**domestic tragedy** సాంసారిక విషాద నాటకం
A tragedy about undistinguished contemporary people, rather than persons of high rank or historical importance. The term is applied to Elizabethan plays like Thomas Heywood's *A Woman Killed with Kindness* (1603) and modern plays like Arthur Miller's *Death of a Salesman.*
మామూలుగా విషాద నాటకం ఉదాత్త వ్యక్తుల పతనాన్ని గురించి చెబితే, సాంసారిక విషాద నాటకం మామూలు వ్యక్తుల సంసార జీవితాన్ని అందులో ఎదురయ్యే బాధల్ని గురించి చెబుతుంది. ఈ పదం ముఖ్యంగా ఎలిజబెతాన్ కాలం నాటి A Women Killed with Kindness (Thomas Heywood), ఆధునిక కాలానికి చెందిన Death of a Salesman (Arthur Miller), వంటి నాటకాలకు వర్తిస్తుంది.

**door flat** తలుపు చక్కీ, ద్వార చిత్రం
A flat containing an opening into which the door frame with the door is inserted.
తలుపుతో సహా ఉన్న చిత్రం. తలుపుచక్కీని అందులో తలుపును కూడా అమర్చి బిగించిన చిత్రం.

**double** ద్విపాత్రాభినయం

To play two parts, one straight, the other in character and so disguished efficably.

ఒక నాటకంలో రెండు పాత్రలు ధరించడం. ఒకటి నేరుగా ఉండేపాత్ర. మరొకటి నటుడి స్వభావ, స్వరూపాలకు భిన్నంగా ఉండే పాత్ర.

**double cast** ద్విపాత్ర నిర్ణయం

To cast two actors for each part, either to provide an understudy or to permit their appearance in alternate performances. Hence *double casting.*

నాటకంలో ప్రతి పాత్రకు యిద్దరు నటులను నిర్ణయించడం. ఒక పాత్ర రాకపోతే వేరొకరు పనికి వస్తారనో, ఇంకా పరిపక్వత చెందని యువ నటులకు యిది దోహదకారి అవుతుందనో భావించడం వల్ల యీ ద్విపాత్ర నిర్ణయం జరుగుతుంది.

**doubling** ద్విపాత్ర ధారణం

The playing of more than one character in the same play by a single actor.

ఒకే నటుడు ఒక పాత్రకు మించి ఒకే నాటకంలో పాత్రలు ధరించడం.

**double plot** ద్వివిధ ఇతివృత్తం

See ***subplot.***

**double tale** ద్విలోచనం, ద్విగుణీకృత లోచనం

To look and seem not to see anything out of the ordinary and then look again with enhanced recognition and surprise, usually used for comic effect.

ఒకసారి చూసి ఏమీ ప్రత్యేకత లేదని భావించి తిరిగి మరోసారి చూసి ఆశ్చర్యంతో నోరు తెరుచుకొని వుండిపోవడం. హాస్య నాటకంలో ఒక ఆంగిక చేష్టా విశేషం.

**down** కిందకు

A stage direction asking the actor to come down the stage towards the footlights.

రంగస్థలం ముందుకు – రంగాగ్రం వైపుకు – రమ్మని దర్శకుడు నటునికి చేసే సూచన.

**down left** కింద ఎడమకు

The portion of the stage to the player's left and nearest the audience.

రంగస్థలం మీద నటుడికి ఎడమచేతివైపుగా రంగస్థలం కింది భాగానికి రమ్మని నటుడికి దర్శకుడి పిలుపు. రంగస్థలం క్రింది భాగమంటే ఎగువ రంగస్థలం నుంచి ప్రేక్షకులవైపుకు రంగస్థలం ముందు భాగం వైపుగా రమ్మని అర్థం.

**down right** కింద కుడికి

Action on the stage to the player's right and nearest the audience.

రంగస్థలం మీద నటుడికి కుడివైపున రంగస్థలం కింది భాగానికి రమ్మని దర్శకుడి పిలుపు.

**down stage** అధోరంగం, రంగాగ్రం

The part of the stage nearest to the audience. For directorial purpose it is further into down stage left, down stage centre and down stage right.

ప్రేక్షకులకు సమీపంగా ఉన్న రంగస్థల భాగం. దర్శకుడు 'దిగువకురా' అని కాని, 'ఎడమ దిగువకురా' అని కాని అంటే దిగువన ఉన్న ఆయా స్థలాలకు నటుడు పోవాలని సూచన. అలాగే మిగిలిన అన్ని విభజనలను గురించిన సూచనలు కూడా.

**down stage centre** అధోరంగం మధ్య

The central part of the down stage area.

రంగస్థలం కిందివైపున అధోభాగాన వున్న మధ్యస్థ భాగం.

**down stage left** అధోరంగం ఎడమ

Same as ***down left.***

**down stage right** అధోరంగం కుడి

Same as ***down right.***

**drama** రూపకం, నాటకం

Literally 'a doing' or 'performing', the word for the whole area of theatrical endeavour. Also, a synonym for a play.

ఈ మాటకు అసలు అర్థం "నటించు", లేదా "చేయు" అని. నాటక రంగంలో ఇమిడి ఉన్న అన్ని కార్యకలాపాలకు సమాహారమైన పదం ఇది. అలాగే నాటక ప్రతికి లేదా నాటక పాఠ్యానికి కూడా ఇదే పదం వాడతాం. అన్ని రకాల శైలీ భేదాలతో రాయబడిన, అన్ని కాలాలలో రాయబడిన నాటకానికి ఈ పదం సామాన్యవాచి. అలాగే అన్ని కాలాలలో అన్ని దేశాలలో రాయబడే నాటక సముదాయానికి – ప్రదర్శనలతో సంబంధం లేకుండా ఉంటే – ఈ పదాన్నే వాడతారు.

**drama, allegorical** అన్యాపదేశ నాటకం

See ***allegorical drama.***

**drama, classical** శాస్త్రీయ/సాంప్రదాయిక నాటకం

See ***classical drama.***

**drama, cloack and daggar** బురఖా–కత్తి నాటకం

See*b* ***cloack and daggar drama.***

**drama, Elezabethan** ఎలిజబెతాన్/ఎలిజబెత్ కాలపు నాటకం

See ***Elezabethan drama.***

**drama, Greek** గ్రీకు నాటకం

See ***Greek drama.***

**drama, humanist** మానవీయ నాటకం

See ***humanistic drama.***

**drama, pastoral** గ్రామీణ/గోపక నాటకం

See ***pastoral drama.***

**drama, restoration** రెస్టొరేషన్ నాటకం, పునర్నిర్మాణకాలపు నాటకం

See ***restoration drama.***

**drama, Roman** రోమన్ నాటకం

See ***Roman drama.***

**drama, romantic** కాల్పనిక నాటకం

See ***romantic drama.***

**drama, secular** లౌకిక నాటకం

See ***secular drama.***

**drama, spoken** వాగ్రూప నాటకం

See ***spoken drama.***

**drama, intellectual** సంబుద్ధి ప్రధాన నాటకం

See ***intellectual drama.***

**drama club** నాటక సంఘం

An organization of amateurs for the production of dramatic pieces.

నాటకాలు ప్రదర్శించే నిమిత్తం ఔత్సాహికులు ఏర్పాటుచేసుకునే నాటక సంస్థ.

**drama critic** నాటక విమర్శకుడు

A person, usually a professional one, who passes his judgement of a play or a production in print.

పత్రికలలో ఒక నాటక ప్రదర్శనను గురించి తన అభిప్రాయాన్ని ప్రచురించే వ్యక్తి. మామూలుగా వృత్తి విలేకరులే ఇటువంటి విమర్శకులుగా ఉంటారు.

**drama festival** నాటకోత్సవం

A series of plays to celebrate an occasion; also, a series of competitive performances by amateur groups.

ఒక ప్రత్యేకమైన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రదర్శించే నాటకాలు. అలాగే ఔత్సాహిక సమాజాలు పాల్గొనే పోటీ నాటకాల ఉత్సవం.

**drama of ideas** భావ ప్రధాన నాటకం

Individually or collectively, plays providing not only emotional entertainment, but also a thoughtful discussion of ideas, often concerning modern social conditions, the *dramatis personae* advancing conflicting views.

వ్యష్టిగా కాని, సమిష్టిగా కాని – కేవలం ఉద్వేగ ప్రధానమైన సన్నివేశాలను కాక సాంఘిక స్పృహను ప్రతిబింబించే భావాత్మక వాద ప్రతివాదాలు గల నాటకం. ఇందులో పాత్రలు ఒక సాంఘిక సమస్య పట్ల పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను వెల్లడిస్తూ ఉండగా, రచయిత తనదైన ముగింపును సూచిస్తాడు. ఇటువంటి నాటకాలు రాసిన పాశ్చాత్య నాటక రచయితలలో బెర్నార్డ్ షా ముఖ్యుడు.

**drama of sensibility** ఆర్ద్రతా ప్రధాన నాటకం

Plays, both individually and collectively, which stress that human nature can change with a proper appeal to emotions; chiefly, *sentimental drama* of the 18th c. in England.

మనుషులలో ఉండే సున్నితమైన ఉద్వేగాలు స్పందించే విధంగా నాటకం వేస్తే మానవ ప్రకృతి మారడానికి అవకాశం ఉన్నదని నమ్మే నాటకం. 18వ శతాబ్దంలోని కన్నీటి నాటకాలు (సెంటిమెంటల్ డ్రామా) ఈ కోవకు చెందుతాయి.

**drama school** నాటక విద్యాలయం, నాటక పాఠశాల

A school, often attached to some professional theatre or university, where instruction in the dramatic arts is provided.

మామూలుగా ఒక విశ్వవిద్యాలయానికో, ఒక వృత్తి నాటక సంస్థకో అనుబంధంగా వుండే నాటక విద్యాలయం. ఇక్కడ నాటక ప్రదర్శనా విధానాల బోధన, ప్రదర్శనలతో కూడిన అధ్యయనం జరుగుతాయి.

**dramatic** నాటక, నాటకీయ, సంచలనాత్మక

1. Connected with stage representation or compositions intended for the stage as in *dramatic action, dramactic criticism, dramatic performance.*
2. Emotionally intense as in *dramatic lighting. dramatic situation.*

1. ఈ విశేషణ పదాన్ని నాటక సందర్భంగా చాలా సమయాల్లో వాడుతారు. ఉదాహరణకు నాటక కార్యకలాపాలన్నింటినీ ఈ పదం ద్వారా నిర్వచించవచ్చు. ఉదా॥ నాటక చరిత్ర, నాటక ప్రదర్శన, నాటక విమర్శ మొదలైనవి.
2. ఇదే పదాన్ని కొన్ని విశిష్టమైన నాటక సందర్భాలలో కూడా వాడుతారు. అప్పుడు దాని అర్థం ఉద్వేగభరితమైన, నైశిత్యభరితమైన ప్రదర్శన. (ఉదాహరణకు 'నాటకీయ సన్నివేశం', 'నాటకీయ దీపన విధానం' మొదలైనవి).

**dramatic action** నాటకీయ కార్యకలాపం

The development of the plot of a dramatic composition as it is revealed by actors (or meant to be revealed) on the stage.

నటులు తమ తమ పాత్రల ద్వారా రంగస్థలం మీద ఆవిష్కరించే నాటక కార్యకలాపాలు.

**dramatic art** నాటక కళ

The skills in either writing or dramatic presentation, collectively.

నాటక రచనలోను, ప్రదర్శనలోను కనిపించే అన్నిరకాల సృజనాత్మక విధానాలను సూచించే పదం.

**dramatic conflict** నాటకీయ సంఘర్షణ

A struggle from which all dramatic action grows.

నాటక ఇతివృత్తంలో ఇమిడి ఉన్న నాటకీయ కార్యకలాపాలకు మూలకందమైన ఘర్షణ. ఈ ఘర్షణ నాటకంలో ఆసాంతం నిండి ఉండి ప్రధాన పాత్రకు, ప్రతికూల పాత్రకు ఉండే సంఘర్షణను చూపుతుంది.

**dramatic conventions** నాటక సమయాలు, నాటక నియమాలు

See ***conventions***.

**dramatic elements** నాటక మూలాంశాలు

The elements important in the construction of a play. Usually they include exposition, rising action, climax, denouement and conclusion.

నాటక నిర్మాణంలో ప్రముఖమైన అయిదు అంశాలు. ప్రస్తావన, (exposition), కార్య ఆరోహణ (rising action), పరాకాష్ఠ (climax), కార్య అవరోహణ (falling action), ముగింపు (conclusion).

**dramatic illusion** నాటక భ్రమ, నాటకీయ భ్రమ

An illusion is something that deceives by producing a false impression. In psychological terms, an illusion is a perception (understanding, recognition) that represents what is perceived in a way different from the way it is in reality. A dramatic illusion refers to the conventions of plays that intentionally and necessarily present as real several persons, scenes, speeches, and acts that are actually illusory.

నాటకంలో ప్రధానమైన నియమం. నాటకం భ్రమింపచేసే మాధ్యమం. తాము కాని పాత్రలను నటులు ధరించడం, పాత్రల సంభాషణలను నిజమనే విధంగా మాట్లాడడం ఇవన్నీ భ్రమాత్మకాలే. నాటకీయ భ్రమ ప్రేక్షకులు, నటీనటులు కలిసి ఏర్పాటుచేసుకున్న నియమం. ఈ నియమానికి లోబడే నాటక ప్రదర్శనను అర్థం చేసుకోవాలి.

**dramatic irony** నాటకీయ వ్యంగ్యం

A device by which the audience is made aware of information about a character, which the character himself or herself is not aware of, thus leading the audience to assess the nature of the character, and to measure words and deeds against a clear understanding.

ఒక పాత్రను గురించిన ముఖ్యమైన సమాచారాన్ని ఆ పాత్రకు తెలియకముందే ప్రేక్షకులకు తెలియచెప్పే ఒక నాటక రచనా పద్ధతి. ప్రేక్షకులకు ఆ పాత్రను గురించిన వివరాలు ముందే తెలియడం వల్ల ఆ పాత్ర చెప్పే మాటలకు, ఆ పాత్ర జీవితంలో జరిగే పరిణామాలకు మధ్య కనిపించే అంతరాన్ని ప్రేక్షకులు బేరీజు వేసుకోవడానికి ఉపయోగించే నాటక విధానం. ఈ విధానం హాస్య నాటకాలలో కనిపిస్తే హాస్య నాటక వ్యగ్యం (comic irony) అనీ, విషాద నాటకాలలో కనిపిస్తే విషాద నాటక వ్యంగ్యం (tragic irony) అనీ అంటారు.

**dramatic literature** నాటక సాహిత్యం

Collectively plays and similar dramatic works.

నాటకాలకు, తదితర నాటకీయ రచనలకు వర్తించే సామూహిక పదం.

**dramatic poem** నాటకీయ పద్యం

A poem in dramatic form.

నాటక రూపంలో ఉన్న పద్యం (పద్య కావ్యం). పద్యాలలో రాయబడిన నాటకాన్ని పద్య నాటకం అంటాం.

**dramatic poetry** నాటక కవిత్వం

The use of poetry for drama; plays that use verse for the speeches of the characters, such as those of Shakespeare. It is poetry that must also satisfy the demands of drama.

నాటకంలో సంభాషణలకోసం వాడే పద్య, గేయ, వచన గేయ కవిత్వం. షేక్స్‌పియర్ రచనలతో యిది ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. ఇటువంటి కవిత్వం నాటక పఠనానికి, ప్రదర్శనకు అనువుగా వుండాలి.

**dramatic question** నాటక ప్రశ్న

The focus of the play; the play’s question posed at the point of attack and answered in the climax.

నాటకంలో కేంద్రీకృతమైన ప్రధాన సమస్య. నాటకం మొదట యీ ప్రశ్న వేయబడి పరాకాష్టలో దీనికి సమాధానం చెప్పబడుతుంది.

**dramatic recital** నాటకీయ పఠనం, నాటకీయ కథనం

A performance given by an actor/actors who recite a play or some excerpts therein, usually without scenery, makeup and costume.

ఒక నటుడో లేదా పలువురు నటులో ఒక నాటకాన్ని గాని, అందులో కొంత భాగాన్ని గాని వేషభూషలు, దృశ్యబంధాలు మొదలైన ఆనుషంగిక అంశాలు లేకుండా ప్రేక్షకులకు చదివి వినిపించడం.

**dramatic reversal,** short form : ***reversal*** నాటకీయ విపర్యయం

A sudden change in the fortunes of the major characters; a point in a plot at which some development is introduced which leads to a sudden change in the outcome of the action.

నాటకంలోని పాత్రలలో, ముఖ్యంగా ప్రధాన పాత్ర జీవితగమనంలో సంభవించే ఆకస్మిక పరిణామం. అలాగే ఇతివృత్తంలో చూపించే నాటక కార్యకలాపంలో కనిపించే ఆకస్మికమైన మార్పు.

**dramatics** నాటక ప్రక్రియ

According to Goethe, one of the three basic forms of poetry along with the lyric and the epic. Also a general literary term for all forms of play texts in dialogue: tragedy, comedy, melodrama, farce, etc.,
ప్రఖ్యాత జర్మన రచయిత గెథె ఉద్దేశ్యంలో నాటక ప్రక్రియ కవిత్వంలో ఉండే మూడు విభాగాలలో ఒకటి. మిగిలినవి గేయ, మహాకావ్యాలు. కాని నాటక సాహిత్యంలో ఉండే అన్ని ప్రక్రియలకు – అంటే విషాద, హాస్య నాటకాలకు, ప్రహసనానికి – అన్నింటికీ సమానంగా వర్తించే, వాడబడే పదం ఇది. అందువల్ల బహువచనార్థకం.

**dramatic situation** నాటకీయ సన్నివేశం

Any point in a play at which the action of a plot crystalizes significantly.
నాటక కార్యకలాపాలలో ఎక్కడ ఇతివృత్తం సంఘర్షణాత్మకంగా కనిపిస్తుందో అటువంటి సన్నివేశం.

**dramatic society** నాటక సంస్థ

An amateur organization for stage productions.
నాటకాలు ప్రదర్శించే ఔత్సాహిక నాటకసంస్థ. మామూలుగా పాఠశాలల్లోను, కళాశాలల్లోను లేదా సాముదాయక నాటకరంగం (కమ్యూనిటి థియేటర్) లోను ఔత్సాహిక నటులతో కూడిన నాటక సంస్థ.

**dramatic structure** నాటక నిర్మాణ పద్ధతి, నాటక సంవిధానం

The arrangement of plot materials in a unified, effective form.
కథా వస్తువులోని అనేక సంఘటనలలో నాటక నిర్మాణానికి అనువైన వాటిని ఎన్నుకొని వాటిని క్రమబద్ధమైన నాటకీయమైన పద్ధతిలో కూర్చడం.

**dramatic suspense** నాటకోత్కంఠ

Uncertainty provided in a dramatic piece as to the outcome of a main crisis or any one of the crises.
ప్రధాన నాటక ఉత్కర్ష ఫలితం ఎలా ఉంటుందోననే అనిశ్చిత స్థితిలో వున్న ప్రేక్షకులలో కలిగే ఉత్కంఠ. ముందు ఏం జరగబోతున్నదోనని ఆతురతతో ఎదురుచూచే మనఃస్థితి.

**dramatic technique** నాటక శిల్పం

The means by which a dramatist achieves the ends at which he aims.
నాటక రచయిత నాటక నిర్మాణం చేయడానికి ఎన్నుకున్న భావనాత్మక, నిర్మాణాత్మక పద్ధతుల సమన్వయ ప్రయోగం.

**dramatic tension** నాటకీయ తన్యత, నాటకీయ ఉద్విగ్నత

In both dramatic wirting as well as presentation, heightened emotional intensity.
నాటకరచనలోను, ప్రదర్శనలోను కూడా భావోద్వేగ నైశిత్యాన్ని చూపించే స్థితిగతులు.

**dramatic time** నాటక కాలపరిమితి, కథా కాలపరిమితి

The period of time which elapses in the story of the play (as opposed to physical time, which is the period itself during which the play takes place in the theatre).
మనం నిత్య జీవితంలో అనుసరించే భౌతిక కాలానికి (physical time) ప్రతిగా నాటకంలో ఆసాంతం పేర్కొన బడ్డ కాల పరిమితి. నాటకంలోని అన్ని సంఘటనలకు పట్టే కాలం. 'భౌతిక కాలం' అంటే నాటక ప్రదర్శనకు తెర లేచిన దగ్గర నుంచి ముగింపు వరకు పట్టే కాలం అనీ, 'కథా కాలపరిమితి' అంటే నాటక కథ నడవడానికి పట్టిన కాలం అనీ చెప్పుకోవచ్చు.

**dramatic values** నాటక ప్రమాణాలు

Those values in a play that are likely to evoke an emotional response from the audience.

ప్రేక్షకుల ఉద్వేగానుభూతిని సంపాదించగల నాటకంలోని విభిన్న సంఘటనాత్మక ప్రమాణాలు.

**dramatic version** అనుసరణ ప్రతి

A dramatic script derived from a non-dramatic piece of writing.

ఇతర సాహిత్య ప్రక్రియల నుంచి పరివర్తించబడిన నాటకం.

**dramatis personae** నాటక పాత్రలు

Characters in a dramatic composition. Literally, 'the masks of the actors in a play'. Used generally to mean the cast of characters, especially prevalent in the Elizabethan drama.

లాటిన్‌లో ఈ పదానికి మూలార్థం "నాటకంలోని కరాళాలు" (masks) అని. ఎలిజబెతాన్ కాలంలో నాటకంలోని పాత్రలకు దీనిని వర్తింప చేసేవారు. నాటక గ్రంథంలో గాని, నాటకానికి సంబంధించిన కార్యక్రమ పత్రంలో గాని, పాత్రల, పాత్రధారుల పేర్లకు ఈ పదాన్ని వాడేవారు.

**dramatist** నాటకకర్త

The writer of a dramatic work; same as ***playwright.***

నాటక రచయిత.

**dramatization** నాటకీకరణ

A non-dramatic work (a poem, novel, story etc.) put into a dramatic form.
Hence *dramatize*.

వేరొక ప్రక్రియలో ఉన్న ఒక రచనను నాటక ప్రక్రియగా మలచడం. కావ్యాలను, నవలలను, కథలను, చివరకు డైరీలను కూడా నాటకాలుగా మలచడం నాటక చరిత్రలో మనం చూస్తాం. అలా చేయడం నాటకీకరణ.

**dramaturge** నాటక ప్రాయోగికుడు, నాటక సంయోజకుడు

In western countries, especially in Germany, the artistic and scholarly colleague of the director and the manager of the theatre, responsible for various duties including co-ordination with the author, publicity and the developement of the directorial concept with the director.

పాశ్చాత్య దేశాలలో, ముఖ్యంగా జర్మనీలో, దర్శకునికి చేదోడు వాదోడుగా ఉండే 'సహభాగి'; నాటక సంస్థకు నిర్వాహకుడు. రచయితలతో సంయోజనం సాధించడం, నాటకానికి ప్రచారం కల్పించడం, దర్శకునితో కలిసి నాటకంలోని ప్రధాన భావానికి దృశ్యరూప కల్పన చేయడం – ఇతని బాధ్యతలు.

**dramaturgy** నాటక నిర్మాణ శిల్పం

The craft and techniques of dramatic composition. 'Dramaturgy' is usually employed to refer to dramatic art in its entirety including the writing, producing and acting of plays. In Greece, a dramaturge was a "maker of plays".

నాటకాంతర్గతమైన నిర్మాణ సూత్రానికి బాహిర రూపం. నాటక నిర్మాణ విధానంలో ఉన్న శిల్పం. ఈ మాటను నాటకకళకు సంబంధించిన అన్ని అంశాలకు – అంటే రచన, నటన, ప్రయోగం – సమాహారరూపంగా వాడుతారు.

**drame** (విషాద హాస్య) మేళన రూపకం

French word for drama, used to mean that genre of plays which cannot be called as tragedy, but with a serious theme.

విషాద నాటకంగా పిలవడానికి వీలుకాని గంభీర నాటకం. ఇందులో కథావస్తువు గంభీరం. మిగిలిన నిర్మాణం విషాద నాటకాన్ని పోలివుంటుంది. ఇది ఫ్రెంచి దేశంలో ఎక్కువగా వాడకంలో ఉండేది.

**drape** గుడ్డతెర

See ***drapes*** (2).

**drapes/drapery** గుడ్డతెరలు

1. Any soft curtain material, hung usually loosely, as part of the scenic decoration. Hence ***to drape.***
2. Curtains of velvet or fabric used in place of scenery in revues or in repertory productions in Little Theatres.

1. చిత్రాలతో చేసిన దృశ్యబంధాలకు బదులుగా గుడ్డతెరలను వాడడం. ఈ పదం మీది నుంచే గుడ్డతెర యవనిక (డ్రేపరి కర్టెన్), గుడ్డతెర గగనిక (డ్రేపరి సైక్లోరమ) మొదలైన పదాలు వచ్చాయి.
2. సంచార నాటకమండలులు, తాత్కాలిక వేదికల మీద ప్రదర్శించే వినోద ప్రదర్శనలలోను దృశ్య నేపథ్యానికి వాడే తెరలు.

**drapery setting** గుడ్డతెర / యవనికా దృశ్య బంధం

The entire acting area is surrounded with drapery used as borders, legs, traverse and diagonal curtains; the latter permit the stage to be sectioned off. This set also used in conjunction with set pieces.

కేవలం తెరలతో ఏర్పాటు చేసిన దృశ్యబంధం. దృశ్య బంధంలో ఉండే అంచు తెరలు (borders), పక్క తెరలు (legs), జారుడు తెరలు (drop curtains), లాగుడు తెరలు (traverse curtains) అన్నీ తెరలతోనే (చిత్రాలతో కాకుండా) తయారు చేసిన దృశ్యబంధం.

**draw** ఆకర్షణ, ఆకర్షించు

1. An attraction, usually a well-known cinema actor participating in a play.
2. To attract the public; said mainly of an actor or a play. Also *Box-Office Draw.*

1. ఆకర్షణ. ఒక ప్రఖ్యాత సినిమా నటుడు నాటకంలో నటించి ప్రేక్షకులను ఆకర్షించడం.
2. ప్రేక్షకులను ఆకర్షించే నటుడు లేదా నాటకం.

**draw curtain** చీలిక తెర, వివృత యవనిక

A type of curtain suspended from sliding or rolling carriers running in a track overhead. The curtain is being opened by being drawn off to the sides.

పైనుంచి వేలాడుతూ, లాగితే రెండు భాగాలుగా కుడికి, ఎడమకు చీలిపోయే తెర.

**drawing-room comedy** కౌటుంబిక హాస్య నాటకం

Term used to describe modern comedy by its costomarily domestic setting, all such plays having in common a preoccupation with social situations in the upper middle and upper classes.

సాంసారిక జీవనాన్ని ప్రతిబింబించే ఆధునిక హాస్యనాటకం. సాంఘిక, ముఖ్యంగా గృహ సంబంధమైన మధ్యతరగతి లేదా పై తరగతి జీవితాలు ఇతివృత్తంగా గల నాటకం.

**draw line** తెర తాడు

The operating line of a travelling curtain rigging. The two halves of a curtain or hung from two overlapping sections of track.

చీలికతెరను లాగడానికి ఉపయోగించే తాడు. కుడి ఎడమల వున్న రెండు చీలిక తెరలను ఒకదాని మీద మరొకటి పరుచుకొని

వున్న రెండు బద్దీల మీద బిగించే తాడు.

**dream play** స్వప్న నాటకం

A fantasy drama that resembles a dream because of its hazy atmosphere, nonrealistic flow of events or disconnected series of scenes.

ఊహానుభూతిని ప్రధాన కథాంశంగా తీసుకొని స్వప్నానుభావాలను – ముఖ్యంగా అస్పష్టమైన వాతావరణాన్ని, వాస్తవికతకు దూరంగా ఉండే సంఘటనలను – రూపుకట్టించే నాటకం. పాశ్చాత్య నాటకాలలో ఆగస్ట్ స్ట్రిన్డ్‌బెర్గ్ రాసిన 'ది డ్రీమ్ ప్లే' ఇటువంటి రచనలకు ప్రధానమైన ఉదాహరణ.

**dress** దుస్తులు, వేషభూషలు

Often theatrical shorthand for ***dress rehearsal.***.

నాటకంలో నటులు ధరించే వేషాలు, ఆభరణాలు. అటువంటి వేషాలను, ఆభరణాలను ధరించి పూర్వాభ్యాసాలు చేస్తే "వేషభూషా పూర్వాభ్యాసం" అంటారు.

**dress double** ద్వివస్త్రధారణ

To wear one costume over another for quick changing.

త్వరగా మార్చుకోవడానికి వీలుగా ఒక వస్త్రధారణ మీద మరో వస్త్రధారణ చేయడం.

**dress circle** బాల్కనీ కిందిచోటు

Also known as the 'circle'. Area of seating above the stalls and below the balcony.

దీనికే 'సర్కిల్' అని కూడా పేరు. 'stalls' కు పై భాగం; బాల్కనీకి కింది భాగం.

**dress parade** వేష భూషా ప్రదర్శన

The final check of costumes before the first dress rehearsal. The cast parade each of their costumes. A time in the later stages of rehearsals when the director and the costume designer sit in the auditorium to observe cast members in full costume for the first time as they parade across the stage, illuminated by the lights and viewed within the set. Also called ***costume parade.***

వేషభూషా పూర్వాభ్యాసం. ముందుగా పాత్రధారులు తమ తమ దుస్తులు ధరించి రంగస్థలం మీద నడవడం; ప్రవేశించడం, నిష్క్రమించడం. దర్శకుడు, వేషపరికల్పకుడు యిద్దరూ పాత్ర వేషభూషల్ని ఆయా సన్నివేశాల దృశ్యబంధాల భూమికలో, ఆయా దీపన కాంతిలో పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు చేయడానికి ఉపయోగించే ప్రదర్శన.

**dress rehearsal** వేష సహిత పూర్వాభ్యాసం

One of the final rehearsals before opening, it is a run as if the audience were present, though some theatres prefer to distingush between a modified dress rehearsal (without make-up) from a full dress reheasal.

వేషభూషలతో చేసే ఆద్యంత పూర్వాభ్యాసం. నాటక ప్రారంభానికి ముందు నటీనటులంతా తమకు నిర్ణయించిన వేష భూషలను ధరించి "ఆద్యంత పూర్వాభ్యాసం" (Run Through) చెయ్యడం. ప్రేక్షకులు ఉన్నట్లు భావించి నటవర్గం నాటకాన్ని నడపడం. కొన్ని సమాజాలు ఆహార్యం లేకుండా చేసే ఆద్యంత పూర్వాభ్యాసం ముందు చేసి, ఆ తరువాత వేష సహిత ఆద్యంత పూర్వాభ్యాసం చేస్తాయి.

**dress the house** ప్రేక్షకాగార అలంకరణ

To assign seats to an audience with artful spacing so that the theatre appears to be more crowded than it really is.

ఎక్కువ రద్దీగా లేని నాటకశాలలో ప్రేక్షకులను అక్కడక్కడా అందంగా అమర్చి నాటకశాల నిండిపోయింది అన్న భ్రమ కలగజేయడం.

**dressing room** ఆహార్య / వేష స్థలం

Space provided backstage where the actors change clothing and apply makeup.

వేషరచనకు పాత్రలు దుస్తులు మార్చుకోవడానికి ఉద్దేశించిన గది.

**dress the stage** రంగ రచన, రంగాలంకరణ

To place the actors, and often stage props and furniture, in perfect balance so that it gives a pleasing effect to the audience.

నాటక సన్నివేశానికి తగిన వాతావరణాన్ని కల్పించడానికి దృశ్యంలో అవసరమైన పూలను, పరికరాలను, ఫోటోలను, ఇతర అలంకార వస్తువులను అమర్చడం. ఇది మామూలుగా దృశ్యపరికల్పకుడు చేసే పని. అలాగే నటీనటులను రంగస్థలానికి సాలంకారంగా సిద్ధం చేయడం కూడా రంగ రచనే.

**drop, drop cloth / drop curtain** యవనిక, తెర

A scenic unit usually constructed of canvas that can 'fly in' or 'fly out' (be lowered on the set or raised out of audience view). Curtains hung above the acting area, which contrast the acting area when dropped and expand it when raised.

పైకి కిందికో, కుడి ఎడమ పక్కలకో తొలగించే తెర. దృశ్య రచనలో ప్రధాన భాగంగా ఉండే ఈ తెర కాన్వాసు గుడ్డతో లేదా ఖరీదైన వెల్వెట్‌తో చేయబడి అభినయ క్షేత్రాన్ని ప్రేక్షకులకు కనిపించకుండా కప్పి ఉంచుతుంది. కావలసినంత అభినయ క్షేత్రాన్ని ప్రేక్షకులకు కనిపిస్తూ మిగిలిన భాగాన్ని కప్పి వుంచడానికి వాడే తెర.

**drop scene** వికర్షక రంగం, అనుత్కర్ష రంగం

A short scene, following a climactic one, that lowers the tension so that the next build can be at a lower level.

పరాకాష్ఠ దృశ్యానికి వెంటనే అంత ఉద్వేగ పూరితంకాని దృశ్యం. నాటక సంఘర్షణలని కొంతతేలిక చేసి, అక్కడనుంచి తిరిగి నాటక కార్యాన్ని ఉత్థానం చేయడం. నాటక రచనలోను, దర్శకత్వంలోను ఒక పద్ధతి. ఆత్కంఠ నిర్మాణానికి దర్శకులు అవలంభించే ఒక విధానం.

**Drury Lane Theatre** డ్రరీలేన్ నాటకశాల

The shortened name for the Theatre Royal. It is the oldest and the most famous of London's theatres, its charter having been granted by Charles II in 1672.

'థియేటర్ రాయల్' కు సంక్షిప్త పదం. లండన్‌లోని అతి పురాతనమైన, అతి ప్రాచుర్యం పొందిన నాటకశాల. 1672లో రెండవ ఛార్లెస్ దీనిని ప్రారంభించడానికి ఆమోద ముద్ర వేశాడు.

**dry rouge** చెక్కిలిపొడి, రంగుపొడి

A compact powder rouge for colouring cheeks.

చెంపల మీద అద్దుకునే పౌడరు లాంటి రంగుపొడి.

**dry up** విస్మృతి, ఖాళీ

For the actor, to forget lines.

నటుడు తన సంభాషణలను, నాటక కార్యాన్ని మరిచిపోవడం.

**dual role** ద్విపాత్రాభినయం

Two parts in a production, played by a single actor.

ఒక నటుడు ఒకే నాటకంలో రెండు పాత్రల్ని పోషించడం.

**dumb show** నిరుక్త ప్రదర్శన

A scene enacted without words. Such performances were common in Elizabethan drama, where they were usually symbolic or allegorical interpretations of the main action of the play.

మాటలు లేకుండ, ముఖభావాలను మాత్రమే ప్రదర్శించే సన్నివేశం. ఎలిజబెత్ రాణి కాలంలో ప్రతీకాత్మక, అన్యాపదేశ నాటకాలలో యిటువంటి రంగాలు ఉండేవి.

**duologue** ద్విపాత్ర భాషణం

A dramatic performance in the form of a dialogue limited to two speakers; a short scene with two actors only.

నాటకంలో ఇద్దరు వ్యక్తుల మధ్య మాత్రమే జరిగే సంభాషణ. ఇద్దరు నటులు పాల్గొనే చిన్న సన్నివేశం.

**dutchman** అతుకు ముక్క

Material used to cover an exposed joint in the scenery. Thin strip of canvas or duck, five inches wide, glued on the face of two flats at the point where they are hinged; used to cover up opening between flats.

అయిదంగుళాల వెడల్పు వున్న సన్నటి కాన్వాసు గుడ్డ. రెండు చట్రాలను బిగించిన చోట ఆ పగులు కనిపించకుండా అతికించే ముక్క. దృశ్య రచనలో ఖాళీగా ఉన్న జాయింట్‌ను (కలయిక) కనిపించకుండా చేయడానికి వాడే చెక్క లేదా కాన్వాస్.

**dynamic character** చలనశీల పాత్ర

One who grows and changes throughout the play rather than remaining static. Most protagonists undergo such change, unless it has been the point of the playwright that there has been no growth.

నాటకం ఆసాంతం తన ఆలోచనా విధానాన్ని, తద్వారా తన ప్రవర్తనని మార్చుకుంటూపోయే ప్రధాన పాత్ర. నిశ్చలన పాత్రకు (స్టాటిక్ క్యారెక్టర్) ఇది వ్యతిరేక పదం.

# E

**ecclesiastical drama** మత సంబంధ నాటకం

Plays based on the liturgy of the Christian church and performed throughout Europe in the middle ages. Originally performed in the church itself to act out Gospel stories for the mostly illiterate congregation. Also called ***liturgical drama.***

మధ్యయుగం యూరప్‌లో క్రైస్తవ చర్చికి సంబంధించిన మత సంబంధమైన కథల నాటకీకరణ. బైబిల్ కథల నాటకీకరణలు తొలుత విద్యాగంధం లేనివారి కోసం చర్చి ఆవరణలోను, ఆ తరువాత ఊరి మధ్య నాలుగు రోడ్ల కూడలిలోను జరిగేవి.

**Edinburgh festival** ఎడింబరో ఉత్సవం

The Edinburgh International Festival of Music and Drama started in 1947. Though the main emphasis was on music, the Festival always programmed plays of repute either by a visiting Repertory Company (e.g. Royal Shakespere Company) or a new play by a well-known director (Guthrie, Barrult).

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎడింబరో అంతర్జాతీయ సంగీత నాటకోత్సవాలు 1947లో ప్రారంభం అయ్యాయి. ఈ ఉత్సవాలలో సంగీత ప్రదర్శనలు ముఖ్యమైనవే అయినా, ప్రఖ్యాత దర్శకుల (టైరాన్ గత్రీ, బెరోల్ట్ వంటివారి) నూతన ప్రదర్శనలకు, ప్రఖ్యాత సంచార నాటక సంస్థల (రాయల్ షేక్స్‌పియర్ కంపెనీ మొ॥) కు ఇది వేదిక కావడం వల్ల నాటకాభిమానులకు అత్యంత ప్రీతిపాత్రమయిన అంతర్జాతీయ సంఘటన.

**educational theatre** బోధనాత్మక నాటకరంగం, విద్యాత్మక నాటకరంగం

A term used for an amateur theatre maintained by an educational institution for the profit of the student body in general and as a training ground for students to be trained in dramatics. Hence *Educational Dramatics.*

విద్యాలయాలలో చదివే విద్యార్థులకు నాటకాల ప్రదర్శనలద్వారా వినోదం కలగచేయడానికి, అందులో శిక్షణ పొందే విద్యార్థులకు నాటక ప్రదర్శనలో శిక్షణ ఇవ్వడానికి ఉద్దేశించే నాటక సంస్థ, లేదా విభాగం. విద్యాబోధన ధ్యేయంగా సాగే నాటకరంగం కనుక వీరు ప్రదర్శించే నాటకాలను 'విద్యాత్మక నాటకాలు' అంటారు.

**effects** ఫలితాలు, సూచికలు

A visual or aural illusion effect intended to suggest rain, smoke, lighting, thunder, a door bell, a train whistle, etc.

ప్రత్యేక ఫలితాలను సాధించడానికి వాడే దృశ్య, శ్రవ్య సూచికలు. వాన, పొగ, ఉరుములు, మెరుపులు, టెలిఫోన్ బెల్, రైలు కూత మొదలైన సూచికలను ఉపయోగించడం ద్వారా, అవి నిజంగా వినిపిస్తున్నాయి, కనిపిస్తున్నాయి అనే భ్రమను కలిగించడానికి వాడే పలురకాల సూచికలు. నాటకంలో ముఖ్యంగా వాడే ఇటువంటి సూచికలలో మేఘ ఫలితం (cloud effect), దీప ఫలితం (lighting effect), వర్ష ఫలితం (rain effect) ముఖ్యమైనవి.

**effect, cloud** మేఘ ఫలితం

See ***effects.***

**effect, lighting** దీప ఫలితం

See ***effects.***

**effect, rain** వర్ష ఫలితం

See ***effects.***

**effects machine** ఫలిత యంత్రం

A special lighting device for projecting effects visually.

విద్యుత్ సహకారంతో నడుస్తూ ప్రత్యేక దృశ్య, శ్రవ్య ఫలితాలను రంగస్థలం మీదకు ప్రక్షేపం చేసే యంత్రం. దీనినే దృశ్య ఫలిత యంత్రం (Scenic effect machine) అని కూడా అంటారు.

**effects man** సూచకుడు, ఫలిత నిర్వాహకుడు

A person who conceives and executes effects.

నాటకంలో దృశ్య శ్రవ్య సూచికలను సరైన సమయంలో ప్రయోగించడానికి నియుక్తుడైన వ్యక్తి. ప్రత్యేక ఫలితాలను ఊహించి, పొందుపరిచి, అమలు చేసే వ్యక్తి.

**effects projector** ఫలిత యంత్రం

Same as **effects machine.**

**einfuhlung** సహానుభూతి

See ***empathy.***

**ekkyklema** ఎక్కైక్లెమా, వాహకం

Mechanical device in classical Greek theatre for bringing actors or objects from inside the skene on to the stage; probably a wagon brought out through the central doors.

గ్రీకు నాటక రంగం మీదకు పడిపోయిన, లేదా చనిపోయిన వ్యక్తులను తీసుకువచ్చే యాంత్రిక సాధనం. స్కీన్ మధ్య ద్వారం నుంచి రంగస్థలం మీదకు ఒక వాగన్ లాంటి యంత్రం మీద వ్యక్తులను, లేదా వస్తువులను తీసుకుని వచ్చే యంత్రం.

**elements, dramatic** నాటకీయ మూలాంశాలు

See ***dramatic elements.***

**elevation** పార్శ్వ దృశ్యరేఖా చిత్రం

A working drawing usually drawn to the scale, showing the side view of the set or lighting arrangements.

ఒక దృశ్యబంధానికిగాని, దీపన విధానానికి గాని పార్శ్వ దృష్టి (side view)తో స్కేలు ప్రకారం గీసిన రేఖా చిత్రం.

**elevators** or **lifts** ఉత్థాన వేదికలు

Platforms which in larger theatres make up part of the stage floor and which can be raised and lowered mechanically in section to different levels. British word: *Bridge.*

రంగస్థలంలో కొంత భాగాన్ని కాని మొత్తం రంగస్థలాన్ని కాని యంత్ర సహాయంతో పైకి తీసుకుని పోవడానికి, కిందికి తీసుకొని రావడానికి వీలైన రంగస్థలం. దీనినే ఇంగ్లండులో 'బ్రిడ్జ్' అంటారు.

**elevator stage** ఉత్థాన రంగస్థలం

A stage which can be moved vertically on an elevator, so that one set can quickly replace another. See also ***elevators,*** above.

యంత్ర సహాయంతో పైకి తీసుకుని పోయే రంగస్థలం లేదా రంగస్థలంలో కొంత భాగం. జరుగుతున్న దృశ్యాన్ని మార్చి దాని స్థానంలో మరో దృశ్యాన్ని వెంటనే చూపడానికి ఈ పద్ధతిని ఉపయోగిస్తారు.

**Elizabethan drama** ఎలిజబెథాన్/ఎలిజబెత్ కాలంనాటి నాటకం

Narrowly the plays written during the reign of Queen Elizabeth I (1558-1603), but generally used for all English theatrical activity from the mid-16th century to 1642, when theatres closed. Usually referred to as the Golden Era of British drama, it had such playwrights as Shakespeare, Marlowe and Ben Jonson.

1558–1603 మధ్యకాలంలో ఇంగ్లండును పరిపాలించిన 1వ ఎలిజబెత్ రాణి కాలంలో రాయబడిన నాటకం. కాని స్థూలంగా 16వ శతాబ్దం మధ్య కాలంనుంచి 1642లో నాటక రంగ బహిష్కరణ జరిగినంత వరకు ఉన్న మధ్య కాలంలో వచ్చిన నాటకాలను గురించి ఉపయోగించే పదం. ఇది ఆంగ్ల నాటక స్వర్ణయుగంగా పిలవబడుతుంది. షేక్స్‌పియర్ మార్లో, బెన్ జానసన్‌లు ఈ కాలంనాటి ప్రఖ్యాత నాటక కర్తలు.

**Elizabethan playhouse** ఎలిజబెథాన్/ఎలిజబెత్ కాలంనాటి నాటకశాల

Up to the time of Queen Elizabeth I, players had been forced to perform mostly in inn yards, but the new buildings constructed during the age reproduced the main features of the inn yard with its platform stage, and seating arrangements in the yard and gallery. Features of the typical Elizabethan playhouse were: 1) a ground plan, roughly round or octagonal in shape, in the middle an open space, or unroofed yard surrounded by galleries (one or two); 2) The stage, an open platform, jutted out into the centre of the yard, 3) Under the stage, hidden by drapery, was cellar with machinery for projection of ghosts and devils through trapdoors, 4) At the back of the stage was a tiring house, a permanent architectural feature with inset doors, 5) Above this the first gallery provided an open balcony which could be used for appearance of actors (on city walls, etc.), 6) Above the balcony was a hut to house machinery to raise or lower actors or property on to the stage, 7) The audience could stand around the stage, on three sides, for the payment of a penny; in the galleries the best places cost as much as sixpence (according to the theatre, there were places for 2,000-3,000 spectators), 8) The stage had no décor.

ఎలిజబెత్ కాలంనాటి నాటకశాల. ఎలిజబెత్ రాణి కాలం వరకు నాటకాలు సత్రాల ఆవరణల్లో జరిగేవి. నాటకశాలలు నిర్మించటం ప్రారంభమైన తరువాత ఈ సత్రాల ఆవరణల్లో జరిగే ప్రదర్శనా లక్షణాలను చాలావరకు ఈ నాటకశాలలు అనుసరించాయి. ఉదాహరణకు వేదికా రంగస్థలం ఆవరణలో నిలబడి చూసే ప్రేక్షకులు దాని వెనుక క్రమోత్థానంలో ఏర్పాటుచేయబడ్డ ఆసన పంక్తి మొదలైనవి. ఎలిజబెథాన్ నాటకశాలలో ప్రధానంగా కనిపించే లక్షణాలు ఇవి: 1) ఇవి అన్నీ గుండ్రంగానో, అష్టభుజాకారంలోనో కట్టబడిన కట్టడాలు, 2) మధ్యలో ఖాళీ స్థలం, దానికి ముందు వేదిక లేదా ప్రధాన రంగస్థలం (దీనినే వేదికా రంగస్థలం అంటారు), 3) చుట్టూ కప్పబడిన గాలరీలు. వేదికా రంగస్థలం ఖాళీ స్థలంలోకి చొచ్చుకొనివచ్చి ప్రేక్షకులకు దగ్గరగా ప్రదర్శన జరగడానికి వీలు కల్పిస్తుంది, 4) రంగస్థలం కింది భాగాన రంగపరికరాలను ఉంచే చోటు. అదే నేలమాళిగగా కూడా ఉపయోగిస్తారు. దేవతల, దయ్యాల హఠాత్ ప్రత్యక్షం, హఠాత్ అదృశ్యం దీనివల్ల సాధ్యం అవుతుంది, 5) వెనకాల నటులు విశ్రాంతి తీసుకొనే గది, 6) గాలరీ మొదటి అంతస్తులో ఖాళీ స్థలం ఉండేది. అక్కడ కూడా నటులు నటించే అవకాశం ఉంది, 7) ఈ బాల్కనీపైన ఒక గది వుంటుంది. అక్కడ నటీనటులను, రంగ పరికరాలను కిందకు దించే యంత్రసామగ్రి ఉంటుంది, 8) ప్రధాన వేదికా రంగస్థలం వెనక ఒక అంతర రంగస్థలం నాలుగు పక్కలా తెరలతో కప్పబడి వుంటుంది. గది లోపలి దృశ్యాలను యిక్కడ ప్రదర్శించేవారు. ప్రేక్షకులు ఈ వేదికా రంగస్థలానికి మూడువైపులా నిలబడి నాటకం చూస్తారు. వీరిని నేలజనం అంటారు.

**Elizabethan theatre** ఎలిజబెతాన్/ఎలిజబెత్ కాలంనాటి నాటకరంగం

The term is strictly referred to the renaissance theatre activities and the creative impetus that generated this resurgence of drama during the reign of Queen Elizabeth I (1558-1603). Since the same theatrical conditions continued during James I's regime (1603-25) and even upto the closure of theatres in 1642, the term is loosely applied to the whole period. Favourable factors like economic prosperity, flourishing trade and the growing interest of the English middle classes in theatre resulted in patronage, the period is hailed as the golden age of British theatre. New theatres started functioning; great playwrights and actors became partners in these theatres and the court and aristocracy supported the companies. Among the most prominent theatre companies were the Chamberline's Men, King's Men and Admirals' Men. Lyly, Kyd and Green, Marlowe and Shakespeare, Ben Jonson and Webster and scores of other playwrights were either resident playwrights or partners in the endeavour.

మొదటి ఎలిజబెత్ రాణి (1550–1603) కాలంలోని నాటకరంగం. మామూలుగా దీనిని తరువాత వచ్చిన మొదటి జేమ్స్ కాలాన్ని కూడా కలుపుకొని 1550 నుంచి 1642 వరకు ఎలిజబెతన్ నాటకరంగం అనే అంటారు. దీనిని ఆంగ్ల నాటక చరిత్రలో స్వర్ణయుగంగా పేర్కొంటారు. దీనికి అనేక కారణాలు సమకూరాయి. ఆర్థిక సంపత్తి, పరిశ్రమలు, వాణిజ్యం రాణించటం, రాజకీయ స్థిరత్వం, వీటన్నింటిని మించి నాటక కార్యక్రమాలంటే ఆంగ్ల ప్రజలకున్న ప్రీతి. రాజాస్థానాలు, ఉన్నతాధికారులు, ఇతర భాగ్యవంతులు నాటకరంగాన్ని ప్రోత్సహించడమే కాక తమ ఆధిపత్యంలో నాటక సంస్థలను స్థాపించుకోవడానికి అవకాశం ఇచ్చిన యుగం ఇది. ఉదాహరణకు కింగ్స్‌మెన్, లార్డ్ ఛేంబర్‌లేన్స్ మెన్, ఎడ్మిరల్స్ మెన్ వంటి నాటకసంస్థలను చెప్పుకోవచ్చు. ఈ వ్యాపార నాటకసంస్థలన్నీ నటులను, రచయితలను కూడా తమ నాటకసంస్థలలో వాటాదారులుగా చేయడం వల్ల నాటకరంగంలోని అన్ని భాగాలలో పనిచేసే వ్యక్తులకు లాభదాయకమైన వృత్తిగా నాటకం రూపొందింది. ఆనాటి ప్రఖ్యాత నాటకకర్తలలో పేర్కొనదగినవారు విలియం షేక్స్‌పియర్, జాన్ లిలీ, థామస్ కిడ్, రాబర్ట్ గ్రీన్, ఛార్లెస్ మార్లో, బెన్ జాన్సన్, జాన్ వెబ్‌స్టర్ మొదలైనవారు. వీరి నాటకాలు గ్లోబ్ వంటి నాటకశాలల్లో నిరంతరం ప్రదర్శింపబడి ప్రజామోదాన్ని బహుళంగా పొందాయి.

**ellipsoidal** దీర్ఘ చతురస్రాకార పరావర్తక దీపం

The type of reflector used in many profile spots, useful in lighting the front areas of stage.

పార్శ్వ గురిదీపాల (Profile spots)లో ఉపయోగించే రిఫ్లెక్టర్. రంగస్థలం ముందుభాగాన్ని (రంగపీఠాన్ని) దీపనం చేసే దీపం. పార్శ్వ దీపాల నుంచి వస్తున్న కారణంగా దీని వ్యాపకకాంతి దీర్ఘ చతురస్రాకారంగా పడి రంగస్థలం ముందుభాగాన్ని కాంతిమంతం చేస్తుంది.

**emergency lights / emergency lighting** ఆపత్కాల దీపాలు/ ఆపత్కాల దీపనం

All lights used to light the stage and auditorium as well as at exits in case of an emergency such as fire or failure of the regular service. Hence ***emergency lighting.***

రంగస్థలం మీద కాని వెలుపల కాని మంటలు రావడం, విద్యుత్ ఆగిపోవడం వంటి ఆపత్కాలాలలో ఉపయోగించే దీపాలు. ఈ దీపాలకు రంగస్థల దీపాలతో సంబంధం లేకుండా విడిగా విద్యుత్ సరఫరా ఉంటుంది. ఇటువంటి దీపాలను అమర్చడాన్ని 'ఆపత్కాల దీపనం' అంటారు.

**emotional memory** ఉద్వేగ స్మృతి

Stanislavsky's technique in which the performer evokes a personal memory of an emotion similiar to the emotion the character feels. See ***sense memory.***

నాటకంలో ఒక పాత్ర ఉద్వేగాలను చూపడానికి అనువుగా ఒక నటుడు తన నిత్యజీవితంలోని అటువంటి ఉద్వేగాలనే జ్ఞాపకం తెచ్చుకొని వాటిని తన పాత్రకు అన్వయించి నాటకంలో ఉపయోగించడం. ఇది స్టానిస్లావిస్కీ సిద్ధాంతంలోని ఒక విధానం.

**empathy** సహానుభూతి

The act of an audience's identification with the characters in a play. Empathy goes beyond sympathy to the point of sharing all the emotions of the protagonist.

ఒక నాటకంలో పాత్రలతోను, వారి కార్యకలాపాలతోను తాదాత్మ్యం చెందడం. ఇది కేవలం సానుభూతి కాదు. అంతకుమించి ఆయా పాత్రల అనుభవాలతో ప్రేక్షకులు కూడా మమేకం అయి వారికి బాధ కలిగినప్పుడు దుఃఖించి వారికి ఆనందం కలిగినపుడు ఆనందించడం.

**emphasis** ప్రాధాన్యత

Placing stress on a line, speech, action unit, or any other production unit.

ఒక పదంమీద కాని, ఒక అక్షరం మీద కాని, ఒక భాషణం మీద కాని, ఒక కార్యంమీద కాని లేదా ఇతర ఏ ప్రదర్శనాంశానికైనా ప్రాముఖ్యత నివ్వడం.

**emphatic curtain** గట్టి ముగింపు, గట్టి తెర

The closing of a play on an effective line or action; now considered old-fashioned and unrealistic.

పటిష్టమైన భాషణంతోనో, నాటక కార్యంతోనో నాటకాన్ని ముగించడం. ఇప్పటి నాటకాలలో ఇటువంటి ముగింపును అసహజమైన, కృత్రిమమైన ముగింపుగా భావిస్తారు.

**enactment** దృశ్యీకరణ, దృశ్యమానత

That which is performed or acted.

నటించే లేదా దృశ్యమానం చేసే ఏ కార్యకలాపానికైనా ఈ పదాన్ని వాడతారు.

**encore** పునశ్చ, మళ్ళీ, వన్స్‌మోర్

A call or summons by an audience, by showing, applauding, etc. for the reappearance of the performers, for the reenactment of a portion of the speech. Indian equialent: 'Once more'.

ఒక సంభాషణను కాని, ఒక పద్యాన్నో గేయాన్నో కాని నటుడిని మళ్ళీ చదవమనే ప్రేక్షకుల కోరిక. 'వన్స్‌మోర్'.

**ensemble** సంయోజిత ప్రదర్శనా మండలి, సమిష్టి నాటక సభ

A group of actors working together as a company, not by arbitrary association, but with emphasis on systematic development of their ability to harmonize their personalities by pursuing an agreed, common artistic objective, creating their own collective style. Most important examples in theatre history: the ensemble of the Moscow Art Theatre under Stanislavsky and Nemirovich-Danchenko and the Berliner Ensemble under Brecht.

ఒక నిర్ణీత ధ్యేయంతో, సమిష్టి సృజనాత్మక ప్రేరణతో ప్రారంభమైన నాటకసంస్థ. నాటకం వెయ్యడమే ప్రధానం కాక, దానికొక లక్ష్యం నిర్ణయించుకుని సభ్యులందరూ ఆ లక్ష్యానికి కట్టుబడి పనిచేసే సంయోజనాత్మక నాటక సభ. స్టానిస్లావిస్కీ, డాన్‌షెంకోల 'మాస్కో ఆర్ట్ థియేటర్', బ్రెఖ్ట్ 'బెర్లినేర్ అన్‌సాంబుల్' యీ తరగతికి చెందిన సంస్థలు.

**ensemble acting** సంయోజిత (సమిష్టి) నాటక సంస్థ/నాటక ప్రదర్శనా మండలి

A close-knit team built with trust and respect. Acting which stresses the total artistic unity of the performance rather than the individual performance of specific actors.

పరస్పర గౌరవం నమ్మకం ఉండే సన్నిహితమైన సంస్థ. ఈ సంస్థలో ప్రతి పాత్రధారి అప్రయత్నంగానే మరో పాత్రధారి చెప్పిన మాటలకు, చేతలకు ప్రతిస్పందిస్తాడు. ఏ ప్రదర్శనలోనయినా ప్రత్యేక నటుల నటన కాక మొత్తం ప్రదర్శన యొక్క సృజనాత్మక

ప్రమాణాలను, నటనను ప్రేరేపించే సంస్థ.

**enter** ప్రవేశించు

To come on stage - sometimes a stage direction.

ఒక పాత్ర ఒక సన్నివేశంలో రంగస్థలంమీదికి ప్రవేశించడం. ఇది మామూలుగా రచయిత సూచించే రంగనిర్దేశం.

**entertainment** వినోద ప్రదర్శన, ఆనందిక

A stage performance or production intended to please the audience.

ప్రేక్షకులకు ఆనందాన్ని కలిగించడానికి ఉద్దేశించిన రంగస్థల ప్రదర్శన. నాటకం ప్రథమ లక్ష్యం ప్రేక్షకులకు వినోదాన్ని, ఆహ్లాదాన్ని కలగచేయడం. అన్ని ప్రదర్శన కళలకు ఇదే లక్ష్యం.

**entr'acte** విరామం; విరామ ప్రదర్శన

French word for interlude, a term taken over into English terminology; a dance or musical interlude performed between acts. A brief entertainment provided during an intermission. Hence ***entra'cte music***.

ఫ్రెంచి భాషా పదం. నాటకం మధ్యలో – ముఖ్యంగా సంగీత నృత్యప్రధాన నాటకంలో – ఇచ్చే విరామ ప్రదర్శన.

**entr'acte music** విరామ సంగీతం

The musical interlude performed between acts.

నాటకం మధ్యలో యిచ్చే విరామంలో వినిపించే సంగీతం.

**entrance** ప్రవేశం

1. Coming on stage into view of the audience. Place on a set through which an actor may appear.
2. Point in the script at which an actor appears.

1. ప్రేక్షకులకు కనిపించే విధంగా రంగస్థలం మీదకు రావడం. అలా ప్రవేశించే ప్రదేశం.
2. నాటక ప్రతిలో ఒక పాత్ర ఎప్పుడు ప్రవేశించాలో సూచించడం.

**entrance cue** ప్రవేశ సంకేతం

A cue for an actor to come on stage.

నాటకంలో ఒక పాత్ర ప్రవేశానికిగాను నటుడు అనుసరించే సంకేతం. అది మరో నటుడి మాటకావచ్చు; ఒక శబ్దం కావచ్చు; ఒక సంగీత సంకేతం కావచ్చు. ఈ సంకేతమే ఆ నటుడి రంగస్థల ప్రవేశానికి హెచ్చరిక.

**enunciation** విస్పష్ట వాచిక విధానం

To pronounce distinctly. The manner of uttering clearly.

పదాలను స్పష్టంగా ఉచ్చరించడం; ప్రతి అక్షరమూ తెలిసేవిధంగా పదాలను ఉచ్చరించడం.

**environmental theatre** పర్యావరణ నాటకరంగం

A term used by Richard Schechner and others to refer to a branch of the New Theatre movement. Among its aims are the elimination of the distinction between audience space and actor space, a more flexible approach to the interactions between actors and audience, and the substitution of a multiple focus for the traditional single focus. But, in the Indian context, the term is used for productions which find locales consistant with the locales described in the text. The attempt is to synchronize the text with its environment.

ఆధునాతన రంగస్థల సిద్ధాంతాలలో ఒకటి. రిచర్డ్ షెక్నర్ అనే ప్రఖ్యాత దర్శకుడు ప్రతిపాదించిన ఈ సిద్ధాంతంలో ప్రేక్షాగారానికి,

రంగస్థలానికి మధ్య ఉండే అంతరం తొలగించి ప్రేక్షకులు, నటులు నాటక కార్యాన్ని పరస్పర స్పందన–ప్రతిస్పందనల ద్వారా ఇచ్చిపుచ్చుకోవడం. పురాతన నాటకాలలో కనిపించే ఏక కార్య ప్రక్షేపానికి బదులు బహుముఖ కార్యాలు ఏక కాలంలో జరిగినట్లు చూపడం ఈ సిద్ధాంతం ప్రతిపాదించిన మరో అంశం. భారతీయ నాటకరంగంలో ఈ పదానికి అర్థం వేరుగా ఉంది. నాటక కథకు అనువైన దృశ్య నేపథ్యం ఆధారంగా నాటకాన్ని ప్రదర్శించడం అని. ఇలా నాటకకథకు, నాటక నేపథ్యానికి ఉండే పరస్పర సంబంధాన్ని నిర్వచిస్తే ప్రేక్షకులు కథను యింకా సంపూర్ణంగా అర్థం చేసుకొని ఆనందించే వీలుంటుంది. గిరీష్ కర్నాడ్ రాసిన 'తుగ్లక్' నాటకాన్ని అల్కాజీ ఢిల్లీలోని ఫిరోజిషా కోట్లాలో ప్రదర్శించడం, అలాగే ఈ రచయిత అనే నాటకాన్ని హైదరాబాదులోని బేగంపేట పబ్లిక్ స్కూలు ఆవరణలోని ఒక కొండ పైభాగంలో ఎనిమిది నటక్షేత్రాలను ఏర్పరచి ప్రదర్శించడం యిందుకు ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు.

**epic play** కావ్య నాటకం

See ***epic theatre.***

**epic theatre** కావ్య నాటక రంగం

An oft-debated theory in modern theatre was popularized by Bertolt Brecht to contrast his conception of drama with the conventional 'Aristotelian' view of theatre. Brecht's theory demands that the audience should experience the play as something happening here and now, with which every member of the public can instantly identify. Brecht thought that such an illusionistic form of theatre will not allow the spectator to think of the import of the theme and its societal implications. So he wanted the audience not to involve in the illusion of reality, but stand outside the theatrical experience to objectively evaluate what the action of the play intends to portray. To allow such a critical assessment and subsequent action, the propounders thought that an epic-like structure with an intermingling of narrative and drama, song and dialogue, shifting emphasis constantly in short episodes without an intense climax would result in the required effect of, what Brecht called, the "alienation effect" (verfremdungseffekt : V-effect). In order to achieve this "distancing" effect, Brecht placed his action in the past, to avoid the immediacy of the present, and to allow a detached and 'cool' attitude on the part of the actors and a structure which interrupts the progress of the action towards an intense climax. In order to achieve this, Brecht introduced a number of elements: introducing posters, placards, projected titles for narrative purposes, characters leaving their parts to comment on the action, the use of songs to destroy the realism of the action; non-concealment of the stage machinery, unrealistic stage lighting and an acting style which prohibits an actor to identify himself with the character, but has his own critical attitude towards him.

బెర్టోల్ట్ బ్రెష్ట్ బహుళ ప్రచారంలోకి తెచ్చిన నాటక ప్రక్రియ. బ్రెష్ట్‌కు ముందరే పిస్‌కేటర్, ఫ్యూష్ట్‌వాంగర్ వంటి జర్మన్ అభివ్యక్తి వాదులు తొలుత ఈ పదాన్ని ఉపయోగించారు. ఈ ప్రక్రియ ద్వారా బ్రెష్ట్ చిరకాలం నుంచి అమలులో వున్న అరిస్టాటిల్ పద్ధతి నాటకరంగాన్ని కాదని సరికొత్త నాటకవాదాన్ని ప్రేక్షకులముందుంచాడు. అరిస్టాటిల్ నాటక సిద్ధాంతంలో నాటకంతో ప్రేక్షకుడు మమేకం కావాలని, నాటకం "ఇప్పుడు ఇక్కడ" జరుగుతున్నట్లుగా ప్రేక్షకులు భావించాలని తద్వారానే ప్రేక్షకులు అందులో నిమగ్నులు కాగలరని చెబుతుంది. ఇటువంటి భ్రమాత్మక నాటకరంగం ప్రేక్షకులను నాటక కథావస్తువును గురించిన విచక్షణాత్మక విమర్శను చేయనివ్వదని బ్రెష్ట్ భావించాడు. దీనికి బదులు మహాకావ్య లక్షణాలతో, కథాకథనం, నాటకీయత, పాట, మాటల సమన్వయంతో పరాకాష్ట అంటూ లేని కథాగమనంతో చిన్న చిన్న సన్నివేశాల సమాహారంగా నాటకం రూపొందితే అది నాటకానికి అవసరమైన "తాదాత్మ్య విచ్ఛిత్తి"ని కలుగజేయగలదని బ్రెష్ట్ భావించాడు. ఈ "దూరీకరణ"ను సాధించడానికి బ్రెష్ట్ ఎన్నో పద్ధతులను తన నాటకాలలో ప్రవేశపెట్టాడు. నాటక నిర్మాణంలో ప్రధాన నాటక కార్యానికి అడ్డం వచ్చే అనేక పద్ధతులను బ్రెష్ట్ తన నాటకాలలో చొప్పించాడు. ముఖ్యంగా పోస్టర్లను, ప్రక్షేపాలను, బృందగానాలను, పాటలను ప్రవేశపెట్టాడు. అలాగే దృశ్యబంధాలను ప్రేక్షకుడు చూస్తూ ఉండగా తొలగించడం చూపాడు. వ్యాగ్నర్ (లేదా అంతకుముందు అరిస్టాటిల్) సిద్ధాంతీకరించిన సంయోజక ప్రయోగం అనే మాటకు అర్థం లేదని, వ్యాఖ్యానాత్మకమైన అంశాల ద్వారా నాటకాన్ని పరాశ్రయ పద్ధతిలో అర్థం చేసుకుని విచక్షణాభరితమైన, విమర్శనాత్మకమైన దృష్టితో నాటకాన్ని చూసి విశ్లేషించాలని బ్రెష్ట్ భావించాడు. అందుకే దీనిని వివేచనాత్మక నాటకరంగం అని కూడా బ్రెష్ట్ సిద్ధాంతీకరించాడు.

**epilogue** ఉత్తర భాషణం, భరతవాక్యం

A final solo speech directed to the audience at the end of a play.

నాటకం చివర ఒక నటుడు/పాత్ర ప్రేక్షకులతో నేరుగా మాట్లాడి నాటకంలో నీతిని వివరించే భాషణం.

**episode** సన్నివేశం, ఘటన

Any brief, unified portion of a play, sometimes used interchangeably with 'scene'. In Greek drama the units of action were separated by choral odes. Hence they are analogous to acts.

ఒక చిన్న స్వయంపరిపూర్ణమైన (unified) సన్నివేశం. మామూలుగా 'రంగం' అనే అర్థంలోనే వాడినా రంగం అంకంలో భాగంగా ఉండడం, రంగం దేనికది పరిపూర్ణం కాకపోవడం వల్ల అందుకు భిన్నంగా 'సన్నివేశం', 'ఘటన' అనే పదాలు వాడుకలోకి వచ్చాయి. బ్రెష్ట్ నాటకాల్లోను, అభివ్యక్తి నాటకాలలోను అంకాలు, రంగాలు అన్న విభజన పోయి 'ఘటన' అన్న విభజన ప్రారంభమయింది.

**episodia** సన్నివేశాలు

Episodes, histrionic action in ancient Greek drama, as distinguished from the choral odes.

గ్రీకు నాటకాలలో బృందగానం పాడే పాటలకు భిన్నంగా నాటక కార్యకలాపాలు జరిగే సన్నివేశాలు.

**episkenion** నేపథ్య భవనం

Two-storey building (or upper storey of such a building) at the back of the Greek stage, and part of the permanent setting before which the action took place. Stage machinery was stacked in the second-storey part. See ***deus ex machina.***

గ్రీకు రంగస్థలానికి వెనక నిర్మించబడిన రెండంతస్థుల కట్టడం. అది నాటక ప్రదర్శనకు శాశ్వత భూమికగా ఉండేది. రెండవ అంతస్థు మీద వున్న రంగయంత్రాల ఆధారంగా పాత్రలు, రంగసామగ్రి పైకి వెళ్ళడం, కిందికి దిగడం జరిగేది.

**episodic play** అసంఘటిత నాటకం

A play which is not well-knit through a series of incidents with causal relationship as it is found in the traditional dramatic structure, but mainly contains loosely-knit incidents, not necessarily logically connected, but has a common linkage with the protagonist's actions.

నాటక నిర్మాణంలో 'సంఘటిత' ప్రధానం కాకుండా అనేక సన్నివేశాల, సంఘటనల సమాహారంగా రూపొందించబడిన నాటకం. కార్యకారణ సంబంధం ప్రాముఖ్యం వహించని పద్ధతిలో ఏ సన్నివేశానికా సన్నివేశం వేరువేరుగా ఉండి తార్కికమైన సంబంధం లేకుండా ప్రధాన పాత్రధారి కార్యకలాపాలను మాత్రమే చిత్రించే నాటకం. దీనికి వ్యతిరేకంగా ఉండే పారిభాషిక పదం "సుసంఘటిత నాటకం" (వెల్-మేడ్ ప్లే).

**epode** ముగింపు పాట

In Greek classical drama, the third and last part of a choral ode.

గ్రీకు నాటకంలోని బృందగానంలో మూడవ భాగం. మూడు భాగాలుగా విభజించే ఈ బృందగానంలో మొదటిది స్ట్రోఫే, రెండవది యాంటి స్ట్రోఫే, మూడవది ఈపోడ్.

**eponymous character** కథాసూచక పాత్ర

The protagonist after whom the play is named.

నాటకాన్ని ఏ ప్రధాన పాత్ర పేరు మీద రచయిత రచిస్తాడో ఆ నాయక పాత్ర. "హామ్లెట్", "ఒథెల్లో" వంటి పాత్రలు.

**equestrian drama** అశ్వ ప్రధాన నాటకం

1. Also known as **equestrian spectacle.** A spectacular type of entertainment in which horses (or, by extension, other animals) were used in the 19th century, which made popular the featuring of horses in plays. Also known as *hippo-drama.*

19వ శతాబ్దంలో గుర్రాలను ఆడించి ఆనందిచే ఒక ఆట. రానురాను ఇతర జంతువుల ఆటలను కూడా ఇదే పేరుతో పిలిచేవారు.

**equity** వృత్తి నట సమాఖ్య

Actors' Equity Association, the professional guild for actors in the USA (est. 1913). The British equivalent is the British Actors' Equity Association (est. 1930).

నటులంతా సమాన హోదాలో సభ్యులుగా ఉండే నటసమాఖ్య. ఇంగ్లండులో దీనినే బ్రిటిష్ యాక్టర్స్ ఈక్విటీ అసోసియేషన్ అంటారు. ఇందులో సభ్యత్వం తీసుకుంటేనే వృత్తి నాటక రంగంలో ప్రవేశం.

**ERF** దీర్ఘాకార బరిదీపం

Ellipsoidal Reflector Floodlight. A device for throwing a broad wash of light over a wide area without having a sharp edge to the beam.

రంగస్థలం మీద విస్తృతమైన రంగక్షేత్రం మీద కాంతిని ప్రసరింపజేయగల దీపం. ఇది దీర్ఘాకారంలో ఉండే బరిదీపం. దీనిలో గురిదీపానికి ఉండే నైశిత్యం, ఏకీకృత దీపనం ఉండవు.

**Easter play** శిలువ నాటకం, ఈస్టర్ నాటకం

A play based on the incidents of Jesus Christ's return to life after he was killed.

క్రీస్తు శిలువ వేయబడి మరణించి, తిరిగి జన్మించిన సన్నివేశాలను ప్రతిబింబించే మత సంబంధమైన నాటకం.

**erudite theatre** ప్రజ్ఞా నాటకరంగం

Any theatre whose audience is limited by class and intellect, whose organization is not primarily professional, and whose aim is, at least in part, the recreation or imitation of a prior form; for example, the Court Theatre in England after 1603; the neoclassical theatre of the mid-16th century.

వృత్తినాటక రంగాన్ని అనుసరించి, పురాతన కాలంలోని ఏదో ఒక ప్రఖ్యాత నాటక రంగ సంప్రదాయాలను పునర్భావన చేసి ప్రదర్శించే నాటకరంగం. ఉదాహరణకు కాల్పనిక నాటకాలనో, నూతన సంప్రదాయ (నియోక్లాసికల్) నాటకాలనో అదే శైలిలో ప్రదర్శించే నాటకరంగం.

**exciting force** ఉద్విగ్న శక్తి

The factor in a dramatic story from which all dramatic action springs.

నాటకకథలో ముఖ్యమైన నాటకీయ కార్యకలాపాలు ప్రారంభం కావడానికి దోహదకారి అయిన అంశం.

**existentialism** అస్తిత్వ వాదం

A modern philosophy strongly affecting the Theatre of the Absurd, which depicts humanity as insecure in an irrational universe. Derived from the concepts of Kirkegaard and elaborated by Heideger and Jaspers, the philosophy is concerned with existence in an active sense rather than with the abstract nature of the universe. With Sartre, though pessitmistic in his approach, the philosophy has been widely used by novelists and playwrights. The postulate common to all is that existence precedes essence, for man exists in so far as he shapes his own existence and thus confers an essence upon it by his own conscious choice.

Sartre's form of existence was of great importance on thought, literature and dramatic writing in the post-war years.

అసంబద్ధ నాటకరంగాన్ని ప్రభావితం చేసిన తాత్త్విక సిద్ధాంతం. తర్కబద్ధత లేని ప్రపంచంలో మానవుని మనుగడకే భద్రత లేకుండా పోయిందని ఈ సిద్ధాంత మూలసూత్రం. కర్కెగార్డ్ తాత్త్విక సిద్ధాంతాలకు హేడెగర్, యాస్పర్స్‌లు యిచ్చిన వివరణలు ఆధారంగా ప్రారంభమైన ఈ సిద్ధాంతంతో మానవుని అస్తిత్వాన్ని గురించిన తీవ్ర ఆలోచనాత్మక అధ్యయనం మొదలైంది. జాపాల్ సార్త్ర్ తన సిద్ధాంత ప్రవచనాలతోను, తన రచనల ద్వారాను ఈ సిద్ధాంత ప్రాతిపదికకు నిరాశావాదాన్ని జోడించినా, అందరు అస్తిత్వవాదుల వాదన ఒక్కటే: మానవుని అస్తిత్వం అతని మానవత్వ భావనకన్న ముందే వున్నదని, మానవుడు తన అస్తిత్వాన్ని నిర్వచించుకొన్న తరువాతనే తన మానవతను తాను తీసుకున్న నిర్ణయాల ద్వారా నిరూపణ చేసుకుంటున్నాడని. సార్త్రే భావాలు తాత్త్విక చింతనను, సాహిత్యాన్ని, నాటక రచనను ఎంతగానో ప్రభావితం చేశాయి. అసంబద్ధ నాటక రచయితలందరూ – బెక్కెట్, ఇయనెస్కో, పింటర్, ఆరబాల్ – ఈ సిద్ధాంతాలు ప్రాతిపదికగా నాటక రచన చేసినవారే!

**exit** నిష్క్రమణ

1. Leaving the stage.
2. Point in script at which an actor leaves the stage.

1. రంగస్థలం నుంచి నిష్క్రమించడం.
2. నాటక ప్రతిలో నటుడు ఎప్పుడు నిష్క్రమించాలో చెప్పే సూచన.

**exit line** నిష్క్రమణ వాక్యం

The last line spoken by an actor before leaving the stage.

నటుడు రంగస్థలం మీద నుంచి నిష్క్రమించడానికి ముందు చెప్పే మాట. ఆ మాట అతని నిష్క్రమణకి సూచకం అన్నమాట!

**exodos** నిష్క్రమణ గీతం

Ritual departure song of the Greek chorus as it moves out of the orchestra at the end of a play.

గ్రీకు నాటక ప్రదర్శన అయిపోయిందన్న సూచనగా బృందగానం పాడుకుంటూ ఆర్కెస్ట్రా (రంగస్థలం) నుంచి నిష్క్రమించడం.

**experimental theatre** ప్రయోగాత్మక నాటకరంగం

With the rise of the director in the 20th century and the consequent breakdown of the dominance of tradition in production, new theories of drama and methods of production developed, which had to be tested, hence the introduction of the concept of experimentation derived from science, into the theatre. Among the first important producers to work experimentally with the new theories and methods were Stanislavisky (1863-1938), and Meyerhold (1874-1942), followed by Tairov (1885-1950), Artaud (1896-1948) and Brecht (1898-1956). Today among the most prominent experimenters are Grotowski (1933- ) and Brook (1925- ). New forms of theatre building, as suggested by Schlemmer and the Bauhaus in the 1920s, and the advocates of Theatre-in-the-round in the 1950s-60s, also gave new impetus to experimental theatre. Other forms of experimentation with new kinds of theatre which may transcend the old concept of drama range form Joan Littlewood's Theatre Workshop (London) and the attempts at participatory theatre exemplified by Ariane Anouchkine's Theatre du Solein (Paris), the collective productions of Joseph Chaikin’s Open Theatre and Beck’s Living Theatre (New York), to the *Happening* movement.

20వ శతాబ్దంలో ప్రదర్శనలు సంప్రదాయ పద్ధతుల ప్రభావంతో నిర్వీర్యం అయిపోతున్న తరుణంలో కొందరు దర్శకులు వినూత్న సాంఘిక, రాజకీయ, సాహిత్య, సిద్ధాంతాల ప్రభావంతో నూతన ప్రదర్శనా సిద్ధాంతాలను తమ ప్రదర్శనలలో ప్రయోగించే ప్రయత్నాలు చేశారు. అంతవరకు విజ్ఞాన శాస్త్రానికే పరిమితమైన “ప్రయోగం” అనే మాట నాటకరంగానికి కూడా విస్తరించింది. ఈవిధంగా సరికొత్త సిద్ధాంతాలు ప్రాతిపదికగా నాటక ప్రదర్శనలను రూపొందించినవారిలో ప్రముఖులు స్టానిస్లావిస్కి (1863–1938), మేయర్‌హోల్డ్ (1874–1942), టైరోవ్ (185–1950), ఆర్తో (1896–1948), బ్రెష్ట్ (1898–

1956). ఆధునిక కాలంలో పాశ్చాత్య నాటకరంగంలో ప్రయోగాలు చేసినవారిలో గ్రొటొస్కీ, పీటర్‌బ్రూక్ (1925–), జోన్ లిటిల్‌వుడ్ (థియేటర్ వర్క్‌షాప్, లండన్), ఆరియన్ అనేష్కిన్ (థియేటర్ దు సోలెయిన్, ప్యారిస్), జోసెఫ్ చైకిన్ (ఓపెన్ థియేటర్), బెక్ (లివింగ్ థియేటర్) ముఖ్యులు.

**exposition** ప్రస్తావన

(Lat. *exposition* = explanation). In drama an introduction to the personal and factual circumstances of the situation and the complications to be expected; it also indicates events preceding the dramatic action.

నాటక ప్రారంభానికి ముందు జరిగిన విషయాలను ప్రేక్షకులకు తెలియచెప్పడానికి నాటక ప్రారంభంలో ఉండే ప్రస్తావన. నాటకాన్ని అర్థం చేసుకోవడానికి అవసరమైన ప్రాథమికమైన సమాచారం యిచ్చే నాటక భాగం. ఇది మామూలుగా మొదటి అంకంలో భాగమై ఉంటుంది.

**expressionism** అభివ్యక్తి వాదం

A non-illusionistic theatrical method by which the playwright, actor, designer and others stress the inner emotional significance of a play instead of the mere exterior reality. The expressionistic movement of the early 20th c. theatre sought to replace realism with a type of psychological drama that expressed the inner motivation of characters. It was foreshadowed in the works of Strindberg and Wedekind. Major contributors are Georg Kaiser, Ernest Toller and others. It also influenced Brecht's development of epic theatre. W.H. Auden and T.S. Eliot in Britian, Thornton Wilder, Eugene O'Neill and Tennessee Williams in America were influenced by it. Although pure expressionism was out of fashion before World War II, many playwrights have found commercial success by mingling it with realism; Elements of expressionism can be found in the works of Harold Pinter, Arthur Miller, Samuel Beckett, Jean-Paul Sartre and Eugene Ionesco.

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ప్రఖ్యాతికి వచ్చిన సాహిత్య, నాటక సిద్ధాంతం. నాటకంలో వాస్తవిక సంఘటనలు వ్యక్తుల చేష్టలు కాక ఆ పాత్రల మానసిక స్థితిగతులు, ఉద్వేగాలు చూపడం ఈ నాటకాల లక్ష్యం. స్వాప్నిక దృశ్యాలను పోలిన దృశ్య బంధాలను, మనోవృత్తులను ప్రతిబింబించే కాంతి ప్రసరణాన్ని చూపడం ద్వారా బాహిర వాస్తవికతను కాక ఆంతర వాస్తవికతను ప్రతిబింబించడానికి చేసిన ప్రయత్నం. తొలుత స్ట్రిండ్‌బెర్గ్, వెడెకిండ్ ల నాటకాలలో అభివ్యక్తివాద ధోరణులు కనిపించినా ఈ తరహా నాటకాలు రాసినవారిలో జార్జ్ కెయిసర్, ఎర్నెస్ట్, టోలర్ మొదలైనవారు ముఖ్యులు. బ్రెష్ట్ కావ్యనాటక సిద్ధాంతానికి అభివ్యక్తివాదం కూడా దోహదం చేసింది. ఇంగ్లండులో ఆడెన్, ఇలియట్ లు; అమెరికాలో థార్న్‌టన్‌వైల్డర్, యూజీన్ ఒనీల్, టెన్నెసి విలియమ్స్ మొదలైనవారు ఈ తరహా విధానాన్ని తమ నాటకాలలో చొప్పించారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఈ నాటక ప్రక్రియా లక్షణాలు చాలావరకు వాస్తవికవాద నాటకాలతో కలిసి ప్రయోగింపబడ్డాయి. ఈ తరహా ప్రయోగాలు చేసినవారిలో హెరాల్డ్ పింటర్, ఆర్థర్ మిల్లర్, శ్యామ్యూల్ బెక్కెట్, జా–పాల్ సార్త్రే, యూజీన్ అయొనెస్కో ముఖ్యులు.

**extemporaries** ఆశునాటక భాగాలు

Improvised variations from the written text to cover gaps in the text, to draw the audience spontaneously into the play, or to demonstrate the virtuosity of the actors. During the period of theatre censorship, 'extemporaries' provided room for references to recent events or political commentary.

నాటక వ్రాతప్రతిలో లోపించిన కొన్ని ఖాళీలను పూరించడానికి వాడే సద్యో (improvised)భాగాలు. లేదా తమ ప్రతిభను చాటుకోవడానికి నటులే ప్రవేశపెట్టిన ఘట్టాలు. సెన్సారు జటిలంగా ఉన్న రోజుల్లో సద్యో భాగాలను ప్రవేశపెట్టడం ద్వారా సెన్సారు కత్తెర నుంచి నాటక సంఘాలు తప్పించుకునేవి.

**extempore acting** ఆశునటన

Impromptu performing, without preparation and with general, "ad libbing." Speaking without reference to a script or notes. Hence to 'extemporize' in popular light comedy it was, and still is sometimes today, an

important source of comic spontaneity, which reached its height in the comic parts of the Commedia Dell'Arte

ప్రయత్నపూర్వకంగా కాక అప్పటికప్పుడు నాటక పాఠ్యం లేకుండా నటించడం. తేలికపాటి హాస్య నాటకాలలోను, ప్రహసనాలలోను సాధారణంగా కనిపించే పద్ధతి. పాశ్చాత్య నాటకరంగంలో ఆశు నటనే ప్రధానంగా సాగిన నాటకరంగం "కమీడియా డెల్ ఆర్ట్".

**extempore play** ఆశు నాటకం

Improptu play; that which has no script. Hence *Extempore Acting.*

వ్రాయబడిన నాటక పాఠం లేకుండా, అశువుగా ఆడే నాటకం.

**exterior (scene)** బాహిర దృశ్యం

A scene out of doors, a flat representing part of such a scene. Hence *exterior backing, exterior setting* etc.

ఇంటి బయట, ఆరుబయలులో జరిగే దృశ్యం. ఆ విధంగా చూపించే దృశ్య చిత్రాన్ని కూడా ఇదే పేరుతో పిలుస్తారు. దీనినిబట్టే "బాహిర దృశ్యబంధం", "బాహిర చిత్రం" – అనే పేర్లు వచ్చాయి.

**extras** అదనపు నటులు, చిల్లర నటులు

Also called ***supernumeraries.*** Players in non-speaking or very small roles.

సంభాషణలు లేని చిన్న పాత్రధారులు.

**extravaganza** అద్భుతప్రధాన ప్రదర్శన

A popular form of entertainment very similar to Burlesque though without the satiric content which flourished in the 19th century but no longer exists today. The productions were lavish and spectacular; the improbable plots were based on well-known folk-tales or myths, with attendant music, the dialogue often written in outrageously rhyming couplets.

19వ శతాబ్దంలో జనాకర్షణ వున్న ఒక నాటక ప్రక్రియ. భారీ ప్రదర్శనలు, జానపద, పౌరాణిక ఇతివృత్తాలు, ప్రాసలతో కూడిన పద్యాలు, పాటలు ఇందులో ముఖ్యం. అసంభవమైన కథా వస్తువులతో కూడివున్న అద్భుతరస ప్రధానాలు. వాస్తవిక నాటకాలు ప్రారంభం కావడంతో పాశ్చాత్య దేశాలన్నింటిలో ఈ తరహా ప్రదర్శనలు పూర్తిగా అంతరించాయి.

**extrinsic idea** (ప్రథమ) బహిర్గత భావం

First-level statement made in a play, especially in terms of final conclusions drawn by characters or a chorus.

నాటకాంతాన ఇతివృత్తం ఏం చెప్పదలుచుకున్నదో ఆ భావాన్ని నాటక ప్రారంభంలోనే మొట్టమొదటిసారిగా బహిర్గతం చెయ్యడం.

# F

**fabula** ఫ్యాబ్యులా, రోమనీయం

Generic name for a play in ancient Rome. It included many different types of drama: *fabula atellana*, a folk comedy; *fabula praetexata*, based on themes from Roman history and legend; *fabula togata*, a comedy, dealing with Roman life and customs.

పురాతన రోమన్ సామ్రాజ్యంలో నాటకానికి సామాన్యవాచి. ఈ మూల నాటక ప్రక్రియలో నుంచే అనేక ఉప ప్రక్రియలు అమలులోకి వచ్చాయి. Fabula atellana (జానపద హాస్యనాటకం), Fabula Praetexata (రోమన్ చారిత్రక నాటకం), Fabula Togota (రోమన్ హాస్యనాటకం) వంటివన్నీ ఇందుకు నిదర్శనలు.

**fabula palliata** ఫ్యాబ్యులా పాలియాట, రోమనీయ హాస్య నాటకం

A type of Roman drama preceding the *fabula Atellana* and following the *fabula togata*. It was a presentation of the manners of people dwelling in the city.

రోమన్ హాస్యనాటక ప్రక్రియల్లో అతిప్రసిద్ధి పొందిన ఉపప్రక్రియ. ఈ పద్ధతి నాటకాభివృద్ధికి టెరెన్స్, ప్లాటస్‌లు ఇద్దరూ కారకులు. ఇందులో మూసపాత్రలు గ్రీకు నవీన హాస్యనాటకం నుంచి గ్రహించబడ్డాయి.

**fade in** సుదీపనం, ప్రకాశవృద్ధి

To increase the illumination of the stage gradually by means of dimmers.

మందకాలసాయంతో రంగస్థలంమీద కాంతిని క్రమేపీ పెంచుకుంటూ రావడం.

**fade out** విదీపనం, ప్రకాశక్షయం

To decrease the illumination of the stage gradually by means of dimmers, until the stage is totally dark.

మందకాల సహాయంతో రంగస్థలం మీద కాంతిని క్రమేపీ పూర్తిగా చీకటి అయ్యేటంతవరకు కూడా తగ్గించుకుంటూ రావడం.

**fake** ఆశువు, నకిలీ

1. To improvise speeches in place of forgotten ones; to “ad lib”.
2. To use an imitation of a real object on the stage.

1. నాటకంలో సంభాషణలను మరచిపోయినపుడు ఆశువుగా అప్పటికప్పుడు కల్పించుకొని మాట్లాడటం.
2. ఒక నిజమైన రంగపరికరానికి బదులు అటువంటిదే మరో నకిలీ పరికరాన్ని వాడడం.

**falling action** కార్యావరోహణం

Term used in discussion of play structure to indicate the period in the play after the crisis or turning point

has been reached and the action is flowing to its end; normally, Act IV of the 5-act structure. The term applies only to the action, not audience interest.

నాటక నిర్మాణాన్ని గురించిన విశ్లేషణలో ఉపయోగించే పదం. నాటకంలో పరాకాష్ఠ తరువాత నాటక కార్యం ముగింపు దశ వైపుకు పయనించడం. 'Falling' అనే మాట వలన దీనిని తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉన్నది. ఇతఃపూర్వం కన్న – అంటే కార్య ఆరోహణలో ఉండే క్లిష్టతను పరిహరిస్తూ – నాటక సంఘర్షణలో ఉన్న చిక్కుముడిని విప్పడానికి ఉపయోగించే సన్నివేశం. అయిదంకాల నాటకంలో మామూలుగా నాలుగో అంకంలో కార్యావరోహణం ఉంటుంది. దీనినే denouement (దినోమా) అని కూడా అంటారు.

**falling flaps** నిమ్న చట్రాలు, విడిపోయే చట్రాలు

A hinged flat, painted on both sides, so that when the upper half is allowed to fall the scene formerly presented is changed to another scene.

రెండువైపులా దృశ్యాలను చిత్రీకరించిన రెండు చట్రాలను ఒక దానికి పైగా మరొకదానిని కలిపికట్టి, ఒక రంగం ప్రదర్శించిన తరువాత రెండవ రంగాన్ని ప్రదర్శించడానికి చట్రం పైభాగాన్ని తొలగిస్తే వెనక వున్న రెండవ చట్రం వల్ల మరొక దృశ్యం మనకు కనిపించేలా చేయడం. 18, 19 శతాబ్దాలలో త్వరితగతిని దృశ్యాలు మార్చడానికి ఈ పద్ధతిని అనుసరించేవారు.

**false proscenium** కృత్రిమ పటచట్రం

A framing construction, placed within the proscenium opening, usually to reduce its dimensions temporarily. It is called hard when built of flats and soft when made of cloth.

పట–చట్ర రంగస్థలం ఎత్తును, నిడివిని తాత్కాలికంగా తగ్గించడానికిగాను ఆ పట–చట్రం లోపల నిర్మించే తాత్కాలిక పట–చట్రం. దీనిని చెక్క చట్రాలతో నిర్మిస్తే "గట్టి పట–చట్రం" అనీ, గుడ్డతో నిర్మిస్తే "తేలికపాటి లేదా మెత్తని పట–చట్రం" అని అంటారు.

**falsetto** ఉచ్చస్వరం

A form of speaking or singing by men using an extremely high voice.

ఒక మగ నటుడు చాలాపెద్ద గొంతుతో (అంటే కృత్రిమంగా) మాట్లాడడం, పాడడం.

**false proscenium border** కృత్రిమ రంగతోరణం, కృత్రిమ జాలరు

A movable border directly behind the proscenium opening (British).

పట–చట్ర ద్వారం వెనకగా మార్పులు చేయడానికి వీలుగా కట్టే గుడ్డ జాలరు.

**fantasy** అభూతకల్పనా ప్రధాన నాటకం

Drama which moves into a world of imagination and dream; unreal, often romantic. The term applies to both play scripts and design.

భావుకత, ఊహ, స్వాప్నిక రంగాలతో కూడిన నాటకం. అవాస్తవికం. ఎక్కువగా కాల్పనికం. ఈ మాట నాటక రచనకూ నాటక దృశ్యరచనకూ కూడా అన్వయిస్తుంది.

**farce** ప్రహసనం

(Fr. = stuffing). A low form of comedy stressing exaggeration and ludricrous events; improbable and ridiculous characters; the obeject of which is to provoke laughter. It usually has a highly improbable plot and a good deal of slapstick. Although identifiable in early Greek drama, farce, as we know it, traces its development originally from the interlude in the French Mystery plays of the Middle Ages. It was made popular in France, especially in the 17th century, by the farce players, who strongly influenced Moliere.

Later it developed, as a distinct theatrical form, into short satirical one-act plays. As distinct from comedy, it is a humorous play which derives laughter from physical action and the mechanism of the plot (mistaken identities, lovers hiding in cupboards, etc.) rather than subtlety of characterization.

అసంబద్ధమైన సంఘటనలతోను, చేష్టాగతమైన అవయవచాలనంతోను, అసంగతమైన పాత్రచిత్రణతోను, అతిశయ నటనతోను నిండి వుండే హాస్య నాటకం. పాశ్చాత్యుల ప్రహసన ప్రక్రియకు మూలం గ్రీకు నాటకంలోనే ఉన్నా, రోమన్‌ల నాటకం పాశ్చాత్య ప్రహసనాల మీద ఎక్కువ ప్రభావం చూపింది. 17వ శతాబ్దం ప్రహసన నటుల ప్రభావం మోలియర్ వంటి ప్రఖ్యాత హాస్య రచయితల మీద కనిపిస్తుంది. హాస్య నాటకానికి, ప్రహసనానికి ముఖ్యమైన భేదం ఆంగిక చేష్టల ప్రాముఖ్యం. కేవలం ఆంగికమైన చేష్టలతో వినోదం కలిగించడమే ప్రధాన లక్ష్యంగా చేష్టాగతమైన శారీరక చాలనాలతో ప్రహసనం హాస్య నాటకం కన్న తక్కువ స్థాయిలో ఉన్నట్లు విమర్శకుల భావన.

**fat / fat part** దొడ్డ పాత్ర, 'మహలావు' పాత్ర

A role, lines or business sure to suceed and thus offering an actor an easy opportunity. Hence, a *fat part*.

ప్రేక్షకులు మెచ్చి తప్పకుండా విజయం సాధించగల లక్షణాలు వున్న పాత్ర. ఆ పాత్ర సంభాషణలు, చేష్టలు. దీనినుంచే *fat part* మొదలైన పదాలు వచ్చాయి.

**feed** అందించు

1. To prompt an actor on the stage in such a way that the audience is unaware of it.
2. To speak lines in a performance to an actor to enable him to make effectual a certain necessary rejoinder.

1. ప్రేక్షకులకు వినిపించకుండా పక్క పాత్రకు సంభాషణలను అందించడం.
2. రెండు పాత్రల సంభాషణలో రెండవ పాత్ర చెప్పే మాటల్లోని నైశిత్యం వెల్లడి కావడానికి అనువైన పద్ధతిలో మొదటి పాత్ర మాట్లాడడం.

**feeling of truth** ఋజుభావము

In acting, to immerse in a role in such a way that it enables the spectator to respond to a scene in a positive way, believing that what the actor shows is believable and truthful.

పాత్రను ఋజుభావంతో చూపడం; తద్వారా ఆ పాత్ర ఒక నియమిత సన్నివేశంలో అదే విధంగా మాట్లాడుతుంది, నడుస్తుంది అనే నమ్మకం ప్రేక్షకుడికి కలగడం ఋజుభావం. ఇది స్టానిస్లావిస్కీ సిద్ధాంతంలో ఒక సూత్రం.

**feel the part** పాత్రోచిత భావన

In acting, to immerse oneself creatively in the problems of the role.

పాత్ర చేష్టలతో నటుడు సృజనాత్మకంగా తాదాత్మ్యం చెందడం.

**female impersonation** స్త్రీ పాత్రధారణ, భృకుంసు నటన

A man playing the role of a woman. Hence *female impersonator.*

పురుషులు స్త్రీ వేషం ధరించడం. నాటక ప్రదర్శనల తొలిరోజులలో చాలా దశాబ్దాల పాటు పురుషులే స్త్రీ వేషాలు ధరించేవాళ్ళు. దీనినుంచే స్త్రీ వేషధారి (*Female Impersonator*) అనేమాట. నాట్యశాస్త్రంలోని భృకుంసువు పదం వంటిదే యిది కూడా!

**fencing** కత్తి యుద్ధం

Sword-fight. A common element in Elizabethan Drama. Now a days it is limited only to Romantic Ballets. Special training was given to actors in fencing.

నాటకంలో ఇద్దరు వ్యక్తుల మధ్య కాని, రెండు శత్రువర్గాల మధ్యకాని సంఘర్షణ జరిగినప్పుడు ఆ రెండు వర్గాలు కత్తులతో

పోట్లాడుకోవడం. దీనికోసం నటులకు ప్రత్యేక శిక్షణనిస్తారు. కాల్పనిక నృత్య నాటకాలలో ఇప్పటికీ ఇటువంటి కత్తి యుద్ధాలు కనిపిస్తూ ఉంటాయి.

**festivals** ఉత్సవాలు

Organized set of special events in the form of celebrations, originally of religious importance. Earliest example of such celebrations was the Dionysian festivals, which were said to have originated theatre performances. Now special theatrical festivals such as Shakespeare festivals in Stratford-on-Avon and Canada, Edinburgh festival, etc. have become popular.

మత సంబంధమైన సంబరాలు ఉత్సవాలకు తొలిరూపం. డయోనిసస్ అనే ప్రకృతి దేవుడి కోసం గ్రీసు దేశంలో జరిగే ఉత్సవాలే విషాద హాస్య నాటకాలకు ప్రాతిపదిక అని చరిత్రకారులు చెబుతారు. ఈనాటికీ చాలా జానపద నాటక ప్రక్రియలు మతసంబంధమైన ఉత్సవాల మూలాలలో నుంచే వచ్చాయి. వర్తమాన కాలంలో రచయితల జ్ఞాపకార్థం జరిగే ఉత్సవాలు ముఖ్యమైనవి. దీనికి ఉదాహరణగా ఇంగ్లండులోను, కెనడాలోను జరిగే షేక్స్పియర్ ఉత్సవాలను, ఎడింబరో నాటకోత్సవాల వంటి అంతర్జాతీయ ఉత్సవాలను పేర్కొనవచ్చు.

**fiestas** ప్రాసాదోత్సవాలు

Courtly theatre festivals with dance and music.

రాజ ప్రాసాదాలలో వినోదార్థం జరిగే సంగీత నృత్యాలతో కూడిన ఉత్సవాలు.

**fight, stage** రంగ యుద్ధం, రంగ జగడం

See ***stage fight.***

**fill light** పూరణ దీపం

A soft light that comes from the opposite direction of the key light and provides a difference in intensity or colour from the accent or the key light on an actor's face.

మూలదీపం వస్తున్న దిశ నుంచి కాకుండా దానికి అభిముఖ దిశగా నటుడి ముఖం మీదకు పడే మృదువైన దీపం. మూలదీపానికి భిన్నమైన తీక్షణతతోను, అందుకు భిన్నంగా వుండే వర్ణాలతోను వుండడం వల్ల నటుడి ముఖదీపనాన్ని ఈ పూరణ దీపం ఉద్దీప్తం చేస్తుంది.

**filter** వడపోత, వడపోత మాధ్యమం

1. Audio effect to give a metallic quality to the voice, such as talking over telephone.
2. A colour medium.

1. టెలిఫోన్లో మాట్లాడటం వంటి ప్రత్యేక ధ్వని ఫలితాలను సాధించడం.
2. కాంతి ప్రసరణ మాధ్యమం. మిశ్రమ వర్ణ ఫలితాలను సాధించడానికి విభిన్న కాంతిప్రసరణ విధానాలను కావలసిన పాళ్ళలో వాడుకోవడం.

**finale** అంతిమ గీతం

The final number; chiefly in a musical show.

సంగీత నాటకంలో చివరి పాట.

**fire** అగ్ని (భ్రాంతి) / జ్వాలా సూచిక

Short for ***fire spectacles.***

**fire alarm** అగ్ని హెచ్చరిక

A device such as a bell or a siren that warns the people in a theatre or a building that it is on fire.

నాటకశాల – లేదా ఒక భవనం – అగ్ని ప్రమాదానికి లోనైనపుడు హెచ్చరిక చేస్తూ మోగే గంట లేదా సైరన్ వంటి సాధనం.

**fire curtain** అగ్నిమాపక యవనిక, నిప్పు తెర

Short for 'Fire Proof Curtain'. The foremost curtain in the proscenium arch, commonly made of asbestos on a steel frame, intended to protect the auditorium in case of fire. Same as ***asbestas curtain.***

అగ్నిమాపక యవనిక. మంటలు లేస్తే వెంటనే నాటకశాలను మూయడానికి యాస్‌బెస్టాస్‌తో చేసిన తెర. ఇది పట–చట్ర ద్వారానికి ముందుగా ఉంటుంది.

**fire effect** అగ్ని సూచిక, అగ్ని ఫలితం

The simulation of the noise or the appearance or both of fire.

అగ్ని జ్వలిస్తున్న చప్పుడు లేదా దృశ్యం లేదా రెండూ.

**fire place flat** అగ్ని చట్రం

A flat containing a low opening for the recess of a fireplace.

పాశ్చాత్య నాటకాలలో చలి కాచుకునే నిప్పు పొయ్యిని చూపడానికి తక్కువ ఎత్తులో ఏర్పాటుచేసిన ఒక చట్రంలోని ఖాళీ ప్రదేశం.

**fire proof** అగ్ని నిరోధకం

To apply a chemical solution to a curtain, flat or any other object so that flames can not spread rapidly in case of fire.

అగ్ని ప్రమాదాలు సంభవిస్తే మంటలు వ్యాపించకుండా నిరోధించడానికిగాను వాడే నిరోధక ద్రావకం పూసిన చట్రాలు, తెరలు, ఇతర రంగ పరికరాలు.

**fire spectacles** అగ్ని దృశ్యాలు / జ్వాలా సూచికలు

Stage effect already in use in the antique theatre, e.g. the burning city in Euripides' *The Trojan Women*; in the Baroque theatre fire was used in combination with other stage resources of the time such as hangings, borders and wings, to depict Hell. Later, in the open-air theatre, fireworks were also used. Naked lights (candles, chandeliers) which caused fires in the theatre, were still in use in the 19$^{th}$ century. They were prohibited from the beginnings of the 20$^{th}$ century. Today all fire-effects (fireplaces, fires) are created by stage lighting (projections, films) with sound effects.

రంగస్థలం మీద మంటలు వస్తున్నట్లుగా కనిపించడం. ఇది గ్రీకుల కాలం నుండి అమలులో ఉన్నట్లు యురిపిడీస్ రాసిన 'ట్రోజన్ విమెన్' నాటకంలో మొత్తం నగరానికి మంట పెట్టినట్లు చూపిన దృశ్యాల ద్వారా విశదం అవుతున్నది. ఆ తరువాత విభిన్నమైన రంగపరికరాల సహాయంతో (ముఖ్యంగా తెరలు, పై తెర జాలర్లు, పక్క తెరలు మొదలైనవాటితో కలిపి) మంటలను దృశ్యమానం చేయడం ద్వారా అగ్ని దృశ్యాలను చూపేవారు. ముఖ్యంగా మత నాటకాలలో నరకం దృశ్యాలను చూపడానికి దీనిని ఎక్కువగా వాడేవారు. ఆరుబయలు నాటకాలలో బాణాసంచా పేల్చడం ద్వారా మంటలను, ధ్వనులను సృష్టించేవారు. కాని ఇవాళ ఇటువంటి దృశ్య ఫలితాలను రంగస్థలం మీద వాడడానికి రసాయనిక ద్రవ్యాలను పూసి అగ్ని నిరోధకాలుగా చేసిన అగ్నిమాపక చట్రాలను, జాలర్లను ఇతర శబ్ద ఫలితాలతో కలిపి వాడుతున్నారు.

**first reading** ప్రథమ పఠనం

The author's or director's first reading of the play after the cast is announced, giving an indication to the

actors as to the nature and function of each character vis-a-vis the plot.

నాటకాన్ని రచయితో, దర్శకుడో అందులో పాల్గొనే నటీనటులకు చదివి వినిపించడం. ఈ ప్రథమ పఠనం నాటక అవగాహనకు దారి తీస్తుంది కనుక దీనిని చాలా ముఖ్యమైనదిగా భావిస్తారు.

**five-act structure** పంచాంక నిర్మాణం

A way of describing the form of a play when it falls into the five developemental divisions: exposition, rising action, crisis, falling action and catastrophe.

అయిదంకాల నాటక నిర్మాణం. ఎలిజబెతాన్ నాటక సాహిత్యంలో సర్వసాధారణం. గస్టావ్ ఫ్రెటాగ్ అనే జర్మన్ విమర్శకుడు షేక్స్పియర్ నాటకాలు ఆధారంగా ఈ 5–అంకాల నాటక నిర్మాణంలో అయిదు ఇతివృత్త భాగాలుంటాయని చూపాడు: Exposition (ప్రస్తావన), Rising Action (కార్యారోహణం), Climax (పరాకాష్ట), Falling Action (కార్యావరోహణం), Catastrophe/Conclusion (ముగింపు).

**flash back** పూర్వ స్మరణం

A dramatic technique which carries the spectator back to an earlier event, thereby breaking the strict chronological developement of the plot. Hence *flash back scene*.

నాటకంలో కథ నడుస్తూ వుండగా ఒకచోట దానిని ఆపి వెనక జరిగిన సన్నివేశాలను జ్ఞాపకం చేసుకోవడం. అటువంటి పూర్వస్మరణ – వర్తమాన సన్నివేశాల నైశిత్యాన్ని పెంచుతుందంటారు. అలా నిర్మించే సన్నివేశాన్ని 'పూర్వ స్మరణ సన్నివేశం' అంటారు.

**flat** చక్కీ, చట్రం, సమతల చట్రం

Wooden frame covered in canvas cloth and painted; standard structure in a box set.

రంగస్థల దృశ్య నిర్మాణంలో ఉపయోగించే ప్రాథమికమైన దృశ్యాంశం (యూనిట్). ఒక కొయ్య చట్రమూ, దానికి బిగించిన కాన్వాసుగుడ్డ, దాని మీద ఏదో ఒక రంగును అద్దడం – పేటికా దృశ్యబంధాన్ని (Box Set) ఈ చట్రాలతోనే తయారు చేస్తారు. దృశ్యబంధంలో అనేక రకాల చట్రాలను వాడతారు. ఉదాహరణకు ఒక తెరచుకొనే తలుపును ద్వారాన్ని బిగించిన చట్రం 'ద్వార చట్రం'(door flat), కిటికీని బిగిస్తే 'కిటికీ చట్రం' (window flat), నాటకావసరాల కోసం చట్రం ఊగేటట్లు బిగిస్తే 'ఊయల చట్రం' (swinging flat) మొదలైన పేర్లు వచ్చాయి.

**flat character** సమతల పాత్ర

A two-dimensional character, having no depth. 'Flat' and 'round' among characters was made by the famous British novelist-critic, E. M . Forster. Also see ***round character.***

పాత్రలను సమతల పాత్రలనీ, సంపూర్ణ (round) పాత్రలనీ విభజిస్తారు. ద్విముఖ (two dimensional) పాత్రలు సమతల పాత్రలు. ఆలోచనలలో గాని, చేష్టలలోగాని, ఊహావిధానంలోగాని సంక్లిష్టత లేక ఏకోన్ముఖంగా పయనించే పాత్ర. దీనికి ప్రతిగా ఉండే త్రిముఖ పాత్రలను సంపూర్ణ పాత్రలు అంటారు. ఈ విభజనను తొలుత ఇ.యం. ఫాస్టర్ అనే ఆంగ్ల నవలా రచయిత చేశాడు. ఇవాళ ఈ విభజనను అన్ని ప్రక్రియల విమర్శకులు అనుసరిస్తున్నారు.

**flat, book** పుస్తక చట్రం

See ***book flat.***

**flat, door** ద్వార చట్రం

See ***door flat.***

**flat, french** ఫ్రెంచి చట్రం

See ***french flat.***

**flat scene** సమతల సన్నివేశం, అనుసంధాన సన్నివేశం

A scene which bridges two action-oriented scenes, but does not have intrinsic action in itself.

నాటక గమనంలో ప్రతిరంగమూ ఏదో విధంగా ప్రేక్షకుల అనురక్తిని సాధించాలి. అదేమీ లేని రంగం. ఇవి కేవలం 'అనుసంధాన' రంగాలు. రెండు సంక్లిష్ట కార్యకలాపాలున్న రంగాలను కలిపే అనుసంధాన రంగం / సన్నివేశం.

**flat spot** నిర్జీవ ప్రదేశం/ప్రాంతం

A relatively less lighted place on the stage which disrupts the uniformity of the scene.

నాటక దీపనంలో గుడ్డిగా కనిపించే ప్రాంతం. దానిని సరిచేయాలని దర్శకుడు కాంతి పరికల్పకుణ్ణి ఆదేశిస్తాడు.

**flat, swinging** ఊయల చట్రం

See ***flat.***

**flat, window** కిటికీ చట్రం

See ***flat.***

**flattage** చట్ర దృశ్యబంధం

A number of flats used to create a set.

ఒక దృశ్య బంధాన్ని రూపొందించడానికి ఉపయోగించే చట్రాల సముదాయం.

**flexible setting** ఏకాండీ దృశ్యబంధం

See ***unit setting.***

**flies** రంగ వసారా, ఉపరితల వసారా

A name given to the space above the stage, hidden from the audience by the border, where scenery, drops, etc. can be raised or lowered. Also see ***counterweight system*** and ***fly.***

రంగస్థలం పై భాగాన తెరలు, దీపాలు పైకి పోయి ప్రేక్షకులకు కనిపించకుండా ఉండే విధంగా దాచి వుంచడానికి ఏర్పాటుచేసిన ఖాళీ ప్రదేశం. అవసరమైనప్పుడు ఈ తెరలను, దీపాలను కిందికి దించి అవసరం లేనప్పుడు పైకి లాగే సదుపాయం వల్ల ఇవి ప్రేక్షకులకు కనిపించకుండా రంగ వసారాలో దాచిపెట్టబడి ఉంటాయి. ఈ పదాన్ని బహువచనంలోనే వాడతారు.

**flipper** ఊత చట్రం

A small scenery flat hinged to another flat.

ఒక పెద్ద రంగచట్రాన్ని నిలిపివుంచడానికిగాను దానికి వెనకగా నిలిపివుంచే చిన్న చట్రం.

**floating stage** చలన రంగస్థలం

A stage on support which is moved up and off backstage by means of a motor and is then replaced by another stage. See ***elevator stage.***

మోటారుతో బిగించి పైకి కిందికి పక్కలకు కదల్చడానికి వీలైన రంగస్థలం. ఒక రంగస్థలాన్ని పైకి పంపి మరొక దానిని దాని స్థానంలో దింపడం. ఈవిధంగా మారు రంగస్థలాల సదుపాయం వల్ల ఒక రంగం మారి మరొక రంగాన్ని సిద్ధం చేయడానికి వ్యవధి లేకుండా నాటకాన్ని నిరాటంకంగా నడిపించవచ్చు. పాశ్చాత్య దేశాలలో చాలా రంగస్థలాలలో యీ సౌకర్యం ఉంది.

**flood light** బరిదీపం

A movable lantern throwing undirected light. (of spot light), used to illuminate an area. Commonly called *flood*. Depending on the nature and function of the flood light, it can be called 'diffused flood light' when the light smoothly extends to a large area; it can be 'open', spreading light all over the stage; or it can be a 'wide-angle' flood when it spreads towards one large area.

రంగస్థలం మీద ఒక ప్రాంతాన్ని దీపనం చేయడానికి గాను ఉపయోగించే విస్తృత కాంతిని ప్రసరింపచేసే దీపం. దీని కాంతిని గురిదీపంలో చేసినట్టు నియంత్రణం చేయడం కుదరదు కనుక దీనిని సామాన్య దీపనంలో మాత్రమే వాడతారు. అనియమిత కాంతిని ప్రసరింపచేసే సామాన్య దీపం. ఈ బరిదీపంలో దీపనం విస్తృతమైన ప్రదేశానికి విస్తరించినపుడు దానిని 'వివర్త బరిదీపం' (diffused flood light) అనీ; రంగస్థలమంతా, పైకి పక్కలకి కూడా ప్రసరిస్తే దానిని 'అనావృత బరిదీపం' (open flood light) అనీ; రంగస్థలం ఒకవైపున విస్తరిస్తే దానిన 'విస్తృతకోణ బరిదీపం' (wide angle flood light) అనీ అంటారు.

**flood light, diffused** వివర్త బరిదీపం

See ***diffused flood light.***

**flood light, open** అనావృత బరిదీపం

See ***open flood light.***

**flood light, wide angle** విస్తృత కోణ బరిదీపం

See ***wide angle flood light.***

**floor** రంగక్షేత్రం

The stage ground on which actors enact a play. Hence *floor plan, floor manager*, etc.

నటులు నటించే రంగస్థలం. దాని ఉపరితలాన్ని రంగక్షేత్రం అంటారు. ఈ పదం నుంచే 'క్షేత్ర పరికల్పన','క్షేత్ర నిర్వాహకుడు' వంటి పదాలు వచ్చాయి.

**floor cloth** క్షేత్ర / రంగ వస్త్రం

The canvas or other heavy material used to cover the acting areas. Same as ***stage cloth.***

నట క్షేత్రాలను కప్పడానికి ఉపయోగించే కాన్వాసుగుడ్డ.

**floor plan** క్షేత్ర రచన, రంగ ప్రణాళిక, రంగ రచన

See ***ground plan.***

**floor pocket** రంగమాళిగ

One of the several metal boxes fixed on the stage floor outside the acting area with receptacles into which stage cables can be plugged to connect lighting units with stage lights.

రంగస్థలం మీద రంగదీపాలను వైర్లతో అనుసంధానించడానికి వీలుగా ఆ వైర్లను ఉంచే మెటల్ మాళిగలు.

**fluff** తడబాటు

In acting to forget one's lines, a delay caused by a loss of memory or a line delivered at the wrong place.

ఒక పాత్ర తన సంభాషణలను మరిచపోవడం, అలా మరిచిపోవడం వల్ల జరిగిన ఆలస్యం; తద్వారా ఒకచోట చెప్పవలసిన సంభాషణని మరొకచోట తప్పుగా చెప్పడం.

**fluorescent light / lighting** ఫ్లోరొసెంట్ దీపం / దీపనం

A cool, high-efficiency light source adapted for general lighting primarily. It disperses an even intensity of low-brightness light over a wide area with a minimum of shadow.

రంగస్థలం అంతటా సమంగా కాంతిని వెదజల్లుతూ, తక్కువ ఉద్దీపనంతో, విస్తృత రంగప్రదేశానికి నీడలు రాకుండా ఉండే కాంతిని ప్రసరింపచేసే దీపం.

**fly** ఎగురు, పైకిపోవు (క్రియా పదాలు), ఉత్థాన (విశేషణం)

To raise scenery above the floor of the stage by use of ropes, motor, etc.

ప్రతిభార పద్ధతి ద్వారాగాని, యంత్ర సహాయంతోగాని రంగంమీద వాడే తెరలను రంగస్థలంపైన ఉన్న ఖాళీస్థలంలోకి తీసుకొనిపోవడానికి పైకి లాగడం. ఈ సీనరీలు పైకిపోయి నిలిచే ఖాళీస్థలాన్ని రంగవసారా (Flies) అంటారు.

**fly bar** ఉత్థాన దూలం, తెర దూలం

The horizontal bar used for flying the scenic pieces.

తెరలను, దృశ్యచిత్రాలను పైకి పంపడానికి ఉపయోగించే అడ్డకర్ర, లేదా దూలం.

**fly bridge** తెర వంతెన

See ***bridge.***

**fly catching** మక్షికా గ్రహణం / వికర్షకం

Movements, business or sound made by an actor to attract attention to himself when emphasis should be elsewhere.

ప్రేక్షకావధానం ఒక నటునివైపు ఉండవలసిన సమయంలో మరొక నటుడు తన గొంతు ద్వారా, చేష్టల ద్వారా, ప్రేక్షకుల చూపును తన వైపుకు తిప్పుకోవడానికి ప్రయత్నించడం. అలా చేసే నటనను 'వికర్షక నటన' అంటారు.

**fly curtain** ఉత్థాన యవనిక, చుట్టుడు తెర

A curtain which is vertically raised into or covered from the flies.

రంగస్థలం వసారాలో పైకి కిందికి రావడానికి వీలైన తెర.

**fly gallery** ఉత్థాన వేదిక / ఉత్థాన సేతువు

An elevated catwalk at the side of the stage. Here the flyman operates lines to raise or lower light and scenery battens.

రంగస్థలం మీద ఎత్తుగా ఉండే పిల్లి నడక దారి (cat walk). ఇక్కడ తాళ్ళు లాగే మనిషి తెరలు ఎత్తి, దించడం; లైట్లను అవసరమైనంత ఎత్తులో ఉంచడం వంటి పనులు చేయడానికి వీలైన సేతువు.

**flying effect** ఉత్థాన ఫలితం

A mechanical device by means of which actors and objects can be suspended and moved above the stage, on wires or otherwise.

నటులుకాని, రంగపరికరాలు కాని గాలిలో తేలిపోతున్నట్లు, లేదా పైకిపోతున్నట్లు వైర్ల సాయంతో కనిపించేటట్లు చేసే ప్రత్యేక ఫలితం.

**flying equipment** ఉత్థాన యంత్రం

Machine to fly the curtains and other stage materials. Also see ***flies.***

పైన చెప్పిన విధంగా నటులు లేదా రంగపరికరాలు పైకి పోవడానికి ఉపయోగించే యంత్రసామాగ్రి.

**fly man** ఉత్థాన కార్యకర్త

The member of the rigging crew who operates the lines that raise or lower scenic pieces or lights.

తెరలను, దీపాలను, దృశ్యబంధాలను అవసరం అయినప్పుడు పై వసారా నుంచి కిందికి తాళ్ళసాయంతో దింపే మనిషి.

**fly rail** రంగవసారా కమ్మీ

The upper of the two rows of pins comprising a pin rail, used for tying off lines when scenery has ben hauled into the flies. Also called ***working rail.***

దృశ్య చిత్రాలను రంగస్థలంపైన కనిపించకుండా వుంచి, వాటిని బిగించి వుంచే కమ్మీలలో పై కమ్మి.

**F.O.H (front of the house)** రంగాభిముఖం

Front of the house, that is, all that lies in front of the footlights in a theatre. The parts of the theatre in front of proscenium arch.

రంగతోరణం ముందు వున్న భాగాలు. టిక్కెట్లు అమ్మే స్థలాన్ని, దాని ముందు ప్రేక్షకులు వేచివుండే స్థలాన్ని కూడా రంగాభిముఖస్థలం (లాబీ) అంటారు.

**F.O.H (front of the house) staff** రంగశాల/నాటకశాల కార్యకర్తలు

The personnel that work as business staff, ushers in front of the house.

రంగాభిముఖ స్థలాలలో పనిచేసే సిబ్బంది. ముఖ్యంగా టిక్కెట్లమ్మేవారిని, ఆమంత్రకుల్ని ఈ పేరుతో పిలుస్తారు. రంగస్థలం మీద అనేక విభాగాలలో పనిచేసేవారిని రంగస్థల కార్యకర్తల (stage stage) నీ, రంగస్థలం మీద కాకుండా నాటకశాలలో పనిచేసేవారిని రంగశాల కార్యకర్తల (F.O.H. staff) నీ వ్యవహరిస్తారు.

**focal point** కేంద్ర బిందువు

A term used in composition; the major point of interest in any scene, drawing the viewer's eye.

నాటక సంయోజనంలో ప్రతి రంగంలోను ప్రేక్షకానురక్తిని నిలిపే ఒక కేంద్రబిందువు ఉంటుంది. అది ఒక నటుడి కార్యకలాపం కావచ్చు; సంభాషణా చాతుర్యం కావచ్చు; నాటక కార్యంలోని ఉద్వేగ ప్రకటన కావచ్చు. అది ఆ రంగానికి సంబంధించినంతవరకు కేంద్రబిందువు. దానిని నిర్ణయించేవాడు దర్శకుడు. ఈ కేంద్ర బిందువును ఉద్దీప్తం చేస్తూ ప్రేక్షకులకు ఈ ప్రధానమైన విషయాన్ని అందించే ప్రయత్నం దర్శకుని బాధ్యత.

**focus** కేంద్రీకరించు, కేంద్రీకరణం

1. Directing audience's attention to the central point of attention.
2. The actor's visual point of reference, as in 'focus on the protagonist.'
3. Controlling the intense spot of light from a lighting instrument.
4. In acting, to turn to face directly another actor, an object, etc.
5. In lighting to adjust a lighting instrument in terms of beam spread or direction.

Hence *flood focus, spot focus,* etc.

1. కేంద్ర బిందువు (పై 'ఆరోపం' చూడండి) వైపుకు ప్రేక్షకుల అవధానాన్ని మరల్చడం.
2. నటుడు సారించే దృష్టికి కేంద్రబిందువు. ఉదాహరణ "నాయకుడి మీద నీ దృష్టిని కేంద్రీకరించు" అనే దర్శకుడి పిలుపు.
3. ఒక దీపాన్ని అవసరమైన ఒక రంగక్షేత్రంలో కేంద్రీకరించి దీపనం చేయడం.

4. నటనలో ఒక నటుడు మరో నటుడివైపుకు లేదా ఒక వస్తువు వైపుకు నేరుగా తిరగడం, చూడడం.

5. దీపనంలో కాంతి కిరణాల ప్రసరణను, ప్రసరణ దిశను మారుస్తూ దీపన సామాగ్రిని అనుకున్న ప్రదేశం మీద కేంద్రీకరించడం.

**focus lamp** కేంద్రీకృత దీపం

Lighting unit, such as a spotlight, providing specific illumination controlled by a lens.

దీపాలకు అమర్చిన లెన్స్‌ను నియంత్రించడం ద్వారా నియమిత దీపకాంతిని ఇచ్చే దీపసామాగ్రి (ఉదా।। గురిదీపం).

**foil** తారతమ్య పాత్ర

A character in a play so different from another in personality or appearance that he or she highlights the other by contrast.

ఒక ప్రధాన పాత్ర పక్కనే ఆ పాత్ర లక్షణాలకు (శారీరకంగాను, మానసికంగాను కూడా) వ్యతిరేకంగా ఉండి తారతమ్యాన్ని ప్రస్ఫుటంగా చూపే పాత్ర.

**foliage** చిత్రిత వన దృశ్యం

A foliage design, painted on a canvas used as a garden or forest background.

అడవిని, చెట్లు చేమలను చూపించే చిత్రిత దృశ్యం. వెనక తెరలు, ముందు చట్రాలు, పైన తోరణం ఇవి అన్నీ కూడా వృక్షాల, ఆకుల, కొమ్మల దృశ్యాలనే చిత్రించి చూపితే నిజంగా అడవి లేదా తోట అనే భ్రాంతి కలగచేయవచ్చు.

**foliage border** కొమ్మల జాలరు

A border made of canvas or similar materials, the lower parts of which are cut following an irregular design, generally to represent tree branches or foliage. Theatrical net is attached to the cut edges to keep the irregular cut parts in position. Also called **Cut border.**

ఎగుడు దిగుడుగా ఉండే చెట్ల ఆకుల్ని, మండల్ని, కొమ్మల్ని సూచించే తోరణం.

**folio** ఫోలియో

From the Latin 'folian', meaning a 'leaf'. Currently the word is used in printing and publishing to mean a page number.

ఈ ఫ్రెంచి మాటకు 'పుట', లేదా 'పేజి' అని అర్థం. ఒక కాగితాన్ని రెండు మడతలు పెడితే నాలుగు పేజీలు వస్తాయి. అటువంటి పేజీలతో కూడిన గ్రంథం. షేక్స్‌పియర్ ప్రథమ ప్రతి నాటకాలకు ఈ పేరు ఇవ్వడంతో ఈ పదం ప్రసిద్ధిలోకి వచ్చింది.

**folk drama** జానపద / గ్రామీణ నాటకం

A theatrical entertainment involving folklore and other traditional material, generally presented by native rural actors and often unsophisticated or improptu. Also collectively *Folk Theatre.*

సామాన్య గ్రామీణ ప్రజలను, వారి జీవనాన్ని ఆనందమయ జీవితంగా చిత్రించే నాటకం. తొలి రోజుల్లో గ్రామీణ ప్రజలు తమ కోసమే సృష్టించుకున్న వినోదం.

**follow** అనువర్తించు, అనుసరించు

To aim a spotlight so that its beams pursue a moving actor.

రంగస్థలం మీద ఉన్న నటుడు ఎక్కడికి వెడితే అక్కడికి అతనిని అనుసరిస్తూ దీపనం చేయడం.

**follow spot** అనుసరణ దీపం

A high-powered spot light typically located in the rear of the auditorium and operated by a technician to focus on an actor moving about the stage. A follow spot is also mandatory in Musicals.

నాటకశాల చివర నుంచి రంగస్థలం మీద ఒక నటుడు ఎటు వెడితే అటు అతనిని అనుసరించే గురి దీపం. ముఖ్యంగా సంగీత, నృత్య నాటకాలలో దీనిని వాడతారు.

**fool** విదూషకుడు

Originally an entertainer attached to the royal courts; later, a comic character who is often allowed licence in speaking the truth to persons of high position.

పూర్వం రాజుల వెంటవుండి వారికి ఆహ్లాదాన్ని కలిగించే వ్యక్తి. ఆ తరువాత రాజుల పాత్రల వెంట వుండే నాటక పాత్ర. తన మనసులో ఉన్నది నిర్మొహమాటంగా మాట్లాడే స్వేచ్ఛ ఉన్నవాడు. కనుక అటు నాటక వ్యంగ్యానికి, ఇటు నాటక హాస్యానికి కూడా దోహద పడే పాత్ర.

**foot lights** పాద దీపాలు

Lights arranged along the front of the stage so that they light up the scene from below.

రంగస్థలం అంచున అమర్చబడి రంగాగ్రాన్ని దీపనం చేయడానికి ఉపయోగపడే వరస దీపాలు.

**foot light trap** పాదదీప మాళిగ

A long traverse opening at the front of the stage floor, into which foot lights could be fixed.

రంగస్థలం అంచున అమర్చబడి రంగాగ్రాన్ని దీపనం చేసే పాద దీపాలను అమర్చే స్థలం.

**foreshadow** ముందు జాడ, భవిష్య సూచిక

To give the audience clues about on upcoming event in the play. Action and dialogue that create suspense by indicating an action to occur later. Hence *foreshadwing.*

నాటకంలో తరువాత వచ్చే సంఘటనను ప్రేక్షకులకు ముందే సూచించడం. అలా సూచించడం వల్ల రాబోయే కార్యకలాపాలను గురించి ప్రేక్షకులలో ఉత్కంఠ పెరుగుతుంది.

**foreshadowing** భవిష్య సూచకం

Same as ***foreshadow***, for which see above.

**fore-stage** పాదప రంగస్థలం, రంగాగ్రం

The geographic area of the stage in front of the proscenium area.

రంగతోరణానికి ముందున్న రంగస్థల భాగం.

**form** రూపం, ఆకృతి

The fundamental nature of a creation, as it can be defined by its peculiar characteristics. Thus discursive form can be distinguished from presentational; theatrical form from noveltistic; the form of Revenge Tragedy from Molieresque comedy.

సృజనాత్మక రంగానికి మూల భూతమైన ప్రకృతి. ప్రతి సృజనాత్మక కళకు ఒక రూప విశిష్టత ఉంటుందనీ, దాని వలన ఆ కళను నిర్వచించడమే కాక ఆ కళకు ఇతర కళలకు ఉండే భిన్నత్వాన్ని గుర్తించగలమనీ ఆలంకారికుల భావన. కథాకథనాల నుంచి కవితనీ, కవిత నుంచి నాటకాన్ని వేరు చేసే మాధ్యమం రూపమే! అలాగే విషాద నాటకం నుంచి హాస్య నాటకాన్ని, వాటి నుంచి ప్రహసనాన్ని వేరు చేయడానికి 'రూపం' మార్గదర్శకంగా ఉంటుంది.

**formalism** రూపవాదం

According to the Stalinist doctrine of art, which has been loosened only a little, any type of artistic activity which does not fall under the scope of "Socialistic Realism" -- i.e. any drama which does not serve to influence the masses.

స్టాలిన్ అభిప్రాయంలో సోషలిస్ట్ వాస్తవిక వాదాన్ని అనుసరించక (అంటే విప్లవ భావాలను ప్రతిబింబించక) సాహిత్య రూపానికే ప్రాధాన్యమిచ్చే వాదం. బ్రెఖ్ట్ దృష్టిలో కథావస్తువుతో సంబంధంలేని బాహిర రూపాన్ని సృష్టించడమే రూపవాదం.

**formal stage setting** నిశ్చిత-రూప దృశ్యబంధం

A type of scenery belonging to the 16th century. The setting was fixed and before it all scenes were given. Serlio and Palladio were the foremost architects of formal stage settings. Another name of this stage setting is the ***sculptured setting***.

16వ శతాబ్దంలో ఇటువంటి దృశ్యబంధ నిర్మాణం జరిగేది. రంగస్థలం మీద శాశ్వతంగా ఉండిపోయే దృశ్య బంధాల ముందు ఏ నాటకాన్నయినా ప్రదర్శించేవారు. సెర్లియో, పల్లాడియో అనే యిద్దరు ప్రఖ్యాత ఇటాలియన్ దృశ్యపరికల్పకులు నిశ్చిత-రూప దృశ్యబంధ నిర్మాణంలో సుప్రసిద్ధులు. దీనినే త్రిపార్శ్వ దృశ్యబంధం (sculptural setting) అని కూడా అంటారు.

**foundation** తొలిపూత రంగు / మూల లేపనం

A flesh-coloured grease paint, used as a make-up base. Also the application of this paint to the face.

చర్మం రంగులో ఉండి వేష రచనలో ప్రాధమికంగా వేసుకునే గ్రీజ్ పెయింట్, ఆ రంగును వేసుకోవడం.

**foundation colours** మూల వర్ణాలు

To use the different foundation colours to paint the different colours of the skin of individual actors.

కొన్ని కొన్ని ఒంటి రంగులు ఆయా చర్మ వర్ణాలను బట్టి నిర్ధారించి ఉపయోగించడం. అలా ఉపయోగించే తొలిపూత రంగులు.

**fourth wall** నాలుగో గోడ

The imaginary down stage wall of the Box Set, supposedly removed to allow the audience to see the action. A concept inherent in Proscenium-arch stages.

పేటికా దృశ్యబంధానికి (Box Set) ఉండే భావనాత్మకమైన నాలుగో గోడ. పట-చిత్ర రంగస్థలంలో మూడు వైపుల చిత్రాలతో నిర్మించిన గోడలు ఉంటే ముందు తెరను నాలుగో గోడగా ఉపయోగిస్తారు. దానిని తొలిగిస్తే వెనక వున్న గదిలో జరిగే సంఘటనలు ప్రేక్షకులకు దృశ్యమానం అవుతాయి. పట-చిత్ర రంగస్థలాలలో ఉండే ముఖ్యమైన లక్షణం.

**fox wedge** కోసకర్ర

A wooden wedge, used on a raked stage, under a flat to make it level.

క్రమంగా ఎత్తుగా పోయేటట్లు నిర్మించిన క్రమోత్థాన రంగస్థలం మీద రంగచిత్రాలను సమతలంలో నిలబెట్టడానికి వీలుగా ఆ చిత్రాల కింద అమర్చే ఏటవాలు చెక్క. ఇది రానురాను కోసతీరి ఉండడం వల్ల బల్లను, చిత్రాన్ని సమంగా ఉంచడానికి వీలవుతుంది.

**foyer** విరామ ప్రదేశం

Waiting hall or lobby for the public; introduced in 18th century when theatre became popular with the middle classes.

నాటకశాల ఆవరణలో ప్రేక్షకాగారానికి, నాటకశాలకు మధ్య ప్రేక్షకులు వేచివుండే పెద్ద హాలు. మధ్యతరగతి ప్రేక్షకులు నాటకం యెడ ఉత్సాహం చూపడం ప్రారంభించిన 18వ శతాబ్దం నుంచి ఇలా నాటకం ముందు, నాటక విరామ సమయాల్లోను వారు వేచి వుండే విశాలమైన హాలు ప్రత్యేకంగా ఏర్పాటుచేయడం ప్రారంభమైంది.

**frame** చట్రం

1. The wooden framework of a flat, sometimes used as a synonym or flat.
2. The plot framework enclosing an inner dramatic action.

1. కాన్వాసుగుడ్డ చుట్టూ బిగించిన చెక్క. ఇది ఒక్కొక్కప్పుడు చట్రానికి పర్యాయవాచిగా కూడా వాడబడుతుంది.
2. నాటకంలో అంతర్గత కార్యకలాపాలను సమన్వయం చేసి చూపే ఇతివృత్త సంఘటనల అమరిక.

**framed border** నారగుడ్డ చట్రం

A border stretched on a frame of border battens.

చుట్టుపక్కల ఉన్న దండాలనే చట్రాలుగా చేసి సాగదీసి కట్టిన తోరణం.

**freeze** స్థాణు స్థితి, నిశ్చలం

To remain motionless on stage; especially for laughs or in tableau form as the curtain goes down or for a blackout.

రంగస్థలం మీద ఒక నటుడు నిశ్చేష్టుడై యధాతథంగా ఉండిపోవడం. మామూలుగా హాస్యనాటకాలలో ప్రేక్షకుల నవ్వులకు సమయాన్ని ఇవ్వడానికి నటుడు నిశ్చేష్టుడై నిలబడిపోవడం. కొన్ని శైలీకృత నాటకాలలో ఇతర నటులు కార్యకలాపాలు సాగిస్తూ వుండగా ఒక నటుడు నాటక కార్యానికి బాహిరంగా ఉండడాన్ని సూచిస్తూ నిశ్చేష్టుడై నిలబడివుండడం లేదా నాటకాంతాన్ని సూచిస్తూ నటులందరూ స్థాణు స్థితిలో కదలకుండా ఉండిపోవడం.

**Freiebuhne** ఫ్రెయ్‌బ్యూహ్నె

German Experimental Theatre. Founded in Berlin (1889) on the model of the French *Theatre Libre* as the first great experimental theatre in Germany. Otto Brahm was its first director. Mainly known for its trend-setting performances of Naturalistic plays of Hauptman, Zola and Tolstoy.

బెర్లిన్‌లో ప్రారంభమైన (1889) ప్రఖ్యాత ప్రయోగాత్మక నాటకరంగం. ఇది ఫ్రాన్సులో ప్రారంభమైన "థియేటర్ లీబ్ర్" పద్ధతిలో మొదలై ప్రపంచ ప్రఖ్యాతిపొందింది. ప్రఖ్యాత దృశ్య పరికల్పకుడు ఆటో బ్రాహ్మ్ దీనికి మొదటి దర్శకుడు. హాప్‌మెన్, జోలా, టాల్‌స్టాయ్ వంటి ప్రఖ్యాత యదార్థవాద నాటకకర్తల నాటకాలను ప్రదర్శించడంలో ఆరితేరిన సంస్థ.

**french brace** ఫ్రెంచి ఊతకోల

A British term for a *Brace Jack.* See ***brace jack.***

**french door** ఫ్రెంచి ద్వారం

A door with oblong panes.

దీర్ఘ చతురస్రాకారంలో ఉండి అవతల వాళ్ళ నీడలు కనిపించే గాజు తలుపు.

**french flat** ఫ్రెంచి చట్రం

A framed canvas piece which can be flied with practical doors and windows.

ఒక నారగుడ్డకు చుట్టూ చట్రంలా కట్టి పైకి పోవడానికి వీలుగా ఉండే నిజమైన తలుపులు, ద్వార బంధాలు బిగించిన చట్రం. ఇది యథాతథంగా – తలుపులతోను, కిటికీలతోను – రంగవసారాలోకి లాగడానికి వీలుగా ఉంటుంది.

**french scene** ఫ్రెంచి దృశ్యం

A unit, originated in French Neoclassical playwriting, that divides acts into smaller pieces. Each scene begins with a major character's entrance and ends with its exit.

ఫ్రాన్సులో నూతన సాంప్రదాయిక (Neoclassical) యుగంలో అంకాన్ని చిన్న చిన్న రంగాలుగా విభజించడం పరిపాటి. ప్రతి రంగమూ ఒక ప్రధాన పాత్ర ప్రవేశంతో ప్రారంభమై నిష్క్రమణంతో ముగుస్తుంది. కొందరు దర్శకులు దర్శకత్వం చేసేటప్పుడు నాటకాన్ని లేదా రంగాన్ని కొన్ని చిన్న భాగాలుగా విభజించుకొని గతి నిర్దేశం చేస్తారు.

**french window** ఫ్రెంచి కిటికీ

A British term. A framed canvas piece which can be flied with practical window doors.
చట్రానికి బిగించిన కాన్వాసు గుడ్డతో చేసిన కిటికీ. ఇది కూడా మిగిలిన తెరలలాగా పైన ఉన్న రంగవసారాలోకి లాగడానికి వీలుగా అమర్చబడి ఉంటుంది.

**fresnel** ఫ్రెనెల్ లెన్స్

A stepped lens that efficiently throws a soft-edged beam of light upto 25-30 feet. Commonly used to any spotlight having this type of lens. Hence ***fresnel spot.***
25–30 అడుగులదాకా కాంతిని ప్రసరింపచేయగల లెన్స్. దాని కాంతి విస్తృతి అధికంగా ఉండక కళ్ళకు ఆహ్లాదకరంగా ఉండే గురిదీపానికి అమర్చే లెన్స్.

**fresnel spot** ఫ్రెనెల్ గురిదీపం

See ***fresnel.***

**Freytag pyramid** ఫ్రెటాగ్ పిరమిడ్

Gustav Freytag (1816-1895) made a diagram of a dramatic plot which traced its developement from exposition to catastrophe, based on Shakesperean tragedies.
గస్టావ్ ఫ్రెటాగ్ అనే జర్మన్ విమర్శకుడు షేక్స్‌పియర్ నాటకాల నిర్మాణాన్ని సూచించడానికి గీసిన రేఖా చిత్రం. అయిదు అంకాల ఎలిజబెతాన్ నాటక ఇతివృత్తం కొనసాగే పద్ధతిని సూచించే ఒక రేఖా చిత్రాన్ని యిస్తూ నాటక కార్యం జరిగే విధానాన్ని పిరమిడ్ రూపంలో చూపడం వల్ల అయిదు అంకాల నాటక నిర్మాణాన్ని 'ఫ్రెటాగ్ పిరమిడ్' అంటారు. దీనిని అనుసరించి ప్రస్తావన, కార్యావరోహణం, పరాకాష్ఠ, కార్య అవరోహణం, ముగింపు అనే అయిదు భాగాలుగా నాటక నిర్మాణ విధానాన్ని అర్థం చేసుకోవచ్చు.

**fright, stage** రంగభయం

See ***stage fright.***

**fringe theatre** ఆంచలిక నాటకరంగం

Productions that are often experimental and frequently based on non-traditional themes, and that tend away from realism and toward a frank theatricalism.
ప్రయోగాత్మక శైలిలో చేయబడిన ప్రదర్శనలు. సంప్రదాయానుగుణమైన కథా వస్తువుకు, వాస్తవిక నాటకాలకు వ్యతిరేకంగా శైలీబద్ధంగా ఉండే నాటకాలను ప్రదర్శించే నాటకరంగం. అమెరికాలో "ఆఫ్ బ్రాడ్ వే", "ఆఫ్ ఆఫ్ బ్రాడ్ వే" నాటకరంగాలు, ఇంగ్లండులో లంచ్ థియేటర్ వంటివి, స్కాట్‌లండ్‌లో ఎడింబరో ఫెస్టివల్ – ఇవన్నీ తొలుత "ఫ్రింజ్ థియేటర్"గానే ప్రారంభమై తరువాత సుస్థిరమైన నాటకరంగాలుగా నిలిచాయి. చాలమంది ప్రముఖ నాటకకర్తల తొలి నాటకాల ప్రయోగ రంగస్థలం ఈ ఆంచల నాటక రంగం.

**front of the house** రంగాభిముఖం

See ***F.O.H.***

**front of the house lights** రంగాభిముఖదీపాలు

Lights located in front of the Proscenium arch. (also *front lights*).

రంగతోరణానికి ముందు ఉండే స్థలం (FOH) లో ఉండే దీపాలు.

**front curtain** ముఖ యవనిక, ముందు తెర

Any curtain that is hung across the front of the stage; especially an act curtain.

నాటకం ప్రారంభం కాక ముందు రంగస్థలాన్ని మరుగు పరిచే ముందు తెర. అంకాంత యవనిక (యాక్ట్ కర్టెన్) ను కూడా ఈ పేరుతోనే పిలుస్తారు.

**front lighting** అభిముఖ దీపనం

Lighting that comes from the house and shines onto the stage. This may be from bars of lights placed in front of the forestage, or follow spots.

ప్రేక్షాగారం నుంచి రంగస్థలం మీద ప్రసరింపబడి ఆ భాగాన్ని కాంతివంతం చేసే దీపనం. మామూలుగా రంగాగ్రం దగ్గర ఉంచిన దీపాల వల్ల ఇటువంటి దీపనాన్ని చేస్తారు.

**front scene** ముఖ దృశ్యం

In the old drama a front scene was played before a painted drop; a full stage set was followed by a front scene with the drop as background. This was called "played as a front scene" or "played in one". Today this refers to a small box set in front of a full stage set, to which a later set returns.

పూర్వం రంగస్థలం కింది భాగాన ఒక తెరముందుగాని, లేదా చిన్న దృశ్యబంధం ముందుగాని ప్రదర్శించే దృశ్యం. వెనక మరొక దృశ్యం తయారవుతూ వుండగా ముందు జరిగే దృశ్యం. ఇప్పుడు వెనక ఉన్న విస్తృత దృశ్యబంధాన్ని అనుసంధానించి వుండే పేటికా దృశ్యబంధం.

**frost** వివర్తనం చెందు, మసకబారు

1. A diffusing colour medium.
2. To simulate snow by decorating a scene with glittering material.
3. A play that is a failure.

1. ఏకీకృతం కాకుండా నాలుగు వైపులకు చెదరిపోయే విధంగా కాంతిని విస్తరింపచేయడానికి ఉపయోగించే మాధ్యమం.
2. మంచును చూపడానికి తెల్లని మెరిసే పదార్థంతో రంగస్థలాన్ని కప్పడం.
3. విజయవంతం కాని ఒక నాటకానికి వాడే పదం.

**futurism** భవిష్యద్వాదం

A modern theory in the theatre and the Arts that developed in the early 20th century in response to a new optimism about the future and rejection of the past. Developed initially by Marinetti who coined the term in a Manifesto in 1909, the movement called for a new faith in the technology and dynamic actors, but ultimately fell from favour after being identified with Nazi philosophy. It did, however, stimulate a new interest in fragmented plot and challenged accepted practices in staging and lighting.

ఆధునిక కాలంలో ప్రారంభమైన ఒక వాదం. 20వ శతాబ్దం మొదటిలో ప్రారంభమైన ఈ వాదం ప్రకారం గతాన్ని తోసిరాజని భవిష్యత్తుకు ఆహ్వానం పలికే ఆశావాదానికి ప్రతీక. 1909లో మారినట్టీ అనే ఇటాలియన్ సాహిత్య కారుడు తన 'మానిఫెస్టో'లో ఈ వాదానికి శ్రీకారం చుట్టాడు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి స్వాగతం పలికే ఈ వాదం 'నాజియమ్'కు దగ్గర అని భావించడంతో అనతికాలంలోనే అంతరించింది. ఉన్న కొద్ది రోజులలోనే నాటక ప్రదర్శనా విధానంలో – ముఖ్యంగా దీపన పద్ధతుల్లో – కొన్ని కొత్త పుంతలు తొక్కింది.

# G

**gag** ఆశు హాస్యోక్తి

An interpolation consisting of lines or business not in the script, introduced by an actor extemporaneously and usually comic. To introduce such lines, business, properties etc.

నాటకంలో లేని మాటలను, కార్యకలాపాలను అప్పటికప్పుడు చేర్చడం, అలా నటించడం. సాధారణంగా ఇటువంటి ఆశుభాషణం హాస్య నాటకాలలో ఎక్కువ.

**gagging** ఆశు హాస్య భాషణం (ఆ.హా.)

Slang term meaning the unauthorized improvisation or revision of lines by an actor, or joking with the audience or other players during the performance of a play.

ముందుగా అనుకోకుండా, దర్శకుడి అనుమతి లేకుండా అప్పటికప్పుడు నటుడు కల్పించి చెప్పే హాస్య సంభాషణలు.

**gag show** ఆశు హాస్య ప్రదర్శన

A play with gags - a stage jest.

ఆశు సంభాషణాలు కల రంగస్థల హాస్యనాటకం.

**gallery** గాలరీ, ఉత్థాన వేదిక, రంగవసారా

1. The cheapest seats in the theatre, usually upper balcony (sometimes one of two such balconies).

2. Any raised working platform at the side or rear of the stage. Also fly-gallery from which scenery is 'flown' until required when it is lowered into position.

1. నిరక్షరాస్యులైన సామాన్య ప్రేక్షకజనం కూర్చునే స్థలం. పూర్వం పాశ్చాత్య నాటకశాలలో – ముఖ్యంగా బ్రిటన్‌లో – మొదటి అంతస్థులో ఉండే దానిని బాల్కనీ అనీ, దానిపైన రెండో అంతస్థులో ఉన్న దానిని గాలరీ అని అనేవారు. ఇవ్వాళ ఆ రెండు పదాలు సమానార్థకాలుగా వాడబడుతున్నాయి. గాలరీలోకి నిరక్షరాస్యులు వచ్చే వారు కనుక to play to the gallery అంటే నిరక్షరాస్యులైన ప్రజా బాహుళ్యానికి నచ్చే విధంగా నటించడం అని అర్థం. అరుపులు, పెడబొబ్బలు, ఏడుపులు, కన్నీళ్ళు – ఇవి ఎంత ఎక్కువగా ఉంటే ఈ ప్రేక్షకులకు నాటకం అంత నచ్చేది.

2. రంగస్థలం రెండు పక్కలా ఎత్తుగా కట్టిన వేదికలు. వీటిని 'ఉత్థాన వేదిక' అని కూడా అంటారు. తెరలను లాగే వ్యక్తి ఇక్కడ నిలబడి తెరలను పైవసారాలోకి లాగుతాడు.

**gallery, to play to the** అతి నటన, అసాంస్కృతిక నటన

See ***play to the gallery.***

.

**garden border** ఉద్యానవన తోరణం, తోట జాలరు

See ***foliage.***

**garden cloth** తోటతెర

A curtain simulated to look like a garden backdrop with foliage border.

ఆకుల తోరణంతో సహా తోటలను చిత్రించిన తెర.

**gauze** వలగుడ్డ

Painted cloth screen, opaque when lit from the front, that becomes transparent when lit from behind. Sometimes used at front of the stage to diffuse total stage picture.

రంగులు అద్దిన వలలాగే ఉండే తెర. ముందు నుంచి దీపనం చేస్తే తెరలాగా, వెనకనుంచి దీపాలు వేస్తే పారదర్శకంగా ఉండి వెనక జరుగుతున్న దృశ్యాన్ని చూపేదిగాను ఉండే తెర. ఒక్కొక్కప్పుడు నాటకంలోని రంగదృశ్యాన్ని (Stage picture) విపృతం (diffuse) చేసి చూపించడానికి ఇటువంటి వలను ముఖయవనిక (ముందుతెర) గా కూడా వాడతారు.

**geisha** గెయిషా

A favourite role as performed in Japanese drama by the *onnagata* (female impersonators); represents a beauty of the pleasure quarters and is more delicate in character than the *oiran*, even excelling that of the real life character in beauty of form and manners.

జపానులోని కబూకీలో స్త్రీ వేషధారులు అందరూ ధరించాలని ఉవ్విళ్లూరే స్త్రీ వేషం. ఈ వేశ్య పాత్ర ఆనాటి నిత్య జీవితానికి దగ్గరగా తీర్చిదిద్దబడేది. స్త్రీలు ధరించే పురుష వేషాలకు 'వోన్నగాట' అని పేరు. నాటకంలో ఈ పాత్రలను ధరించే స్త్రీలు నిత్యజీవితంలో వుండే ఇటువంటి వ్యక్తుల కన్న ఆకర్షవంతంగా ఉండేవారని చెబుతారు.

**gel / gelatine** జెలెటిన్ / రంగుపొర / రంగు కాగితం

A thin sheet of coloured transparent material, originally gelatine, but now a cellphone-type material, placed in front of a lighting instrument (lens) to add colour. Usually called a *gel*.

వివిధ రంగులలో లభ్యం అయ్యే పారదర్శక రంగు కాగితం, లేదా మరొక రకం పదార్థంతో చేసిన పలచని పదార్థం. ఒక దీపం ముందు ఈ కాగితాన్ని ఉంచడం ద్వారా కావలసిన రంగుదీపపు కాంతిని సాధించవచ్చు. ఇప్పుడు ఈ కాగితాలు సెలెఫోన్ లాంటి పదార్థాలతో చేయబడుతున్నాయి. ఇప్పుడిప్పుడు మందపు ప్లాస్టిక్ అట్టలను కూడా ఇందుకోసం వాడుతున్నారు.

**general lights** సాధారణ దీపాలు

Lighting which is thrown over a fairly extensive part of the stage.

రంగస్థలం అంతా విస్తరించే సాధారణ దీపాలు. నాటక ప్రదర్శనలో వాడే దీపాలు సాధారణ దీపాలని, ప్రత్యేక దీపాలని రెండు ముఖ్యమైన రకాలు. మనకు కావలసిన నటక్షేత్రాలలలో మనకు కావలసిన పద్ధతిలో వాడే దీపాలు ప్రత్యేక దీపాలు. అలా కాక ప్రత్యేక దీపాలతో కలపి కాంతిమంతం కాని ప్రదేశాలను కాంతిమంతం చేయడానికి సాధారణ దీపాలను వాడతారు.

**genre** ప్రక్రియ

French word for a literary type such as fiction, poetry, drama. Again, in drama, it refers to various types like tragedy, comedy, etc.

విభిన్న సాహిత్య రూపాలను తెలియ చెప్పే ఫ్రెంచి పదం. కవిత్వం, నాటకం, నవల వగైరాలన్నీ విభిన్న ప్రక్రియలే! అయితే ఒకే ప్రక్రియలో ఉన్న బహు విభజనలను కూడా ప్రక్రియలనే అనడం వల్ల ఈ పదం వాడకంలో కొంత అనిశ్చితి ఉంది. సాహిత్య ప్రక్రియలలో నాటకం ఒకటి. కాని నాటకంలో తిరిగి విషాద, హాస్య నాటకాలను రెండు వేరువేరు ప్రక్రియలు అంటున్నాం.

**gestic** ఆంగిక భాషా సంబంధమైన, అంగ విక్షేప సంబంధమైన

Language of gesture and body movement.

హస్తముద్రలు, ఆంగిక చలనాలు తెలియచెప్పే భాషను గురించిన విశేషణం.

**gesture** అంగవిక్షేపం, భావ సంజ్ఞ

The performer's expressive movement of head, shoulders, arms, or hands to communicate emotion or attitude. Now applies to any movement of the limbs, especially hands as a means of dramatic expression.

ఒకే ఉద్వేగాన్ని వ్యక్తీకరించడానకి, ఒక భావాన్ని ప్రదర్శించడానికి నటుడు తన అవయవాల ద్వారా చేసే భావ వ్యక్తీకరణ. శరీర అవయవాలను, ముఖ్యంగా హస్తాలను ఉపయోగించడం ద్వారా ఒక భావాన్ని వ్యక్తం చేయడం. దీనిని నృత్యంలో ఈ అర్థంలో వాడుతున్నారు.

**get the hook** ఉచ్చు, ఉచ్చు వేసి లాగు

A theatrical term meaning to be driven from the stage by hissing for a poor performance; coming from the literal use of a hook on a pole to remove performers on amateur nights in vaudeville houses, late 19$^{th}$ century.

పిల్లికూతలతో, పాముబుసలతో ఒక నటుడిని అతని అసహ్యకరమైన నటనకు రంగస్థలం మీద నుంచి బయటకు సాగనంపడం. 19వ శతాబ్దం చివర్లో సంగీత నృత్య ప్రహసనాలలో బాగా నటించకుండా నాటకాన్ని పాడు చేసిన నటులను ఒక ఉచ్చు వేసి లాగి బయటకు పంపించే ఆచారం నుంచి వచ్చిన పదం.

**ghost** దయ్యం

1. A company treasurer who pays the actors. The term is said to have come from the ghost in *Hamlet*, an actor in the role having refused to play until he was paid.
2. In lighting, a secondary illumination from a spotlight, showing that the system is not properly adjusted.

1. నాటకం కంపెనీ కోశాధికారి. ఈ మాట వెనక ఒక కథ చెబుతారు. హామ్లెట్ నాటకంలో దయ్యం వేషంవేసే ఒక నటుడు తనకు డబ్బు ముడితేనేగాని నాటకం వెయ్యనని భీష్మించుకున్నాడట! మరొక కథ కూడా ప్రచారంలో వుంది. 'హామ్లెట్' నాటకంలో దయ్యం వేసే వ్యక్తే నటులందరికి జీతాలు పంచేవాడట. అందువల్ల "అదుగో! దయ్యం వస్తున్నది" అనే మాట వాడుకలోకి వచ్చింది.
2. నాటక దీపనంలో ఒక గురిదీపం నుంచి రెండవ కాంతి కిరణం కూడా ప్రసారం కావడం. ఒక కాంతికిరణంతో పాటునీడలా, అస్పష్టంగా మరో కాంతి కిరణం ప్రసారం కావడం. గురిదీపం సరిగ్గా లేదని గుర్తు.

**Gigaku** గిగాకు

Dance and masked dramas from China and Korea, celebrated since ca. 1000 A.D. at the royal court and in Shinto temples.

క్రీ.శ. 1000 సం॥ నుంచి జపాన్, కొరియా, చైనాలోను ప్రచారంలో ఉన్న నృత్య, కరాళ నాటకాలు. ఇవి షింటో దేవాలయాలలోను, రాజ దర్బారుల్లోను ఆడబడేవి.

**Gimmick** తమాషా

A device, bit of stage business, catch phrase, or vocal quirk used to attract and hold audiences' attention.

ప్రేక్షకుల అనురక్తిని కట్టి ఉంచి ఆకర్షించడానికి నటీనటులు ఉపయోగించే ఒక పద్ధతి. చిన్న చిన్న రంగస్థల కార్యకలాపాలో, చేష్టలో, ఆకట్టుకొనే ఒక పదమో లేదా ఒక వ్యంగ్య బాణమో – దేనినైనా 'తమాషా'గా చలామణి చేయవచ్చు.

**given circumstances** పూర్వనియంత్రిత సందర్భాలు

A term popularized by Stanislavsky, referring to the dramatic events affecting the performer's playing of the scene.

స్టానిస్లావిస్కీ సిద్ధాంతం ప్రకారం ఒక పాత్ర ఒక రంగంలో నటించేటప్పుడు ఆ పాత్రను నియంత్రించే సంగతి సందర్భాలు.

**give stage** "ఆ చోటు ఇచ్చేయ్", "లే", "పక్కకు పో"

A director's request for one performer to assume a weak position (facing up stage) to emphasize another who therefore becomes more dominant (typically facing downstage); opposite of ***take stage.***

ఒక నటుడు తనకు సంబంధించినంత వరకు అప్రధాన సన్నివేశంలో ప్రధానంగా కనబడినప్పుడు దర్శకుడిచ్చే పిలుపు. ఆ సన్నివేశంలో ప్రధానంగా ఉండే నటుడికి రంగస్థలం మీద ప్రధాన ప్రదేశాన్ని వదలమని, తన ప్రముఖ స్థానాన్ని అతనికి యివ్వమనే పదం. దీనికి ప్రతిగా ఇచ్చే పిలుపు "Take Stage" "ఆ చోటు తీసుకో", "రా".

**Globe Theatre, the** గ్లోబ్ నాటకశాల

The most celbrated of the Elizabethan playhouses; the official playhouse of the Lord Chamberlaine's Men, later the King's Men - Shakespeare's company. Built in 1599 on the South Bank of Thames in London, destroyed by fire in 1613 and rebuilt in 1614.

ఎలిజబెత్ కాలంనాటి అత్యంత ప్రముఖమైన నాటకశాల. షేక్స్‌పియర్ భాగస్వామిగా ఉండి ఈ నాటకబృందానికే నాటకాలు రాశాడు. ముందు 'లార్డ్ ఛాంబర్లేన్స్ మెన్', ఆ తరువాత 'కింగ్స్‌మెన్' నాటక సమాజాలకు ఇది కార్యస్థానం. 1599లో థేమ్స్ దక్షిణం వైపు ఒడ్డుమీద కట్టబడ్డ ఈ శాల 1613తో అగ్నికి ఆహుతి అయింది. అయినా తిరిగి 1614లో పునర్నిర్మించబడ్డది.

**gobo** గోబో ప్రక్షేప చత్రం

Also called a "cookie". A disc of heat-resistant material into which a pattern - circles, stars, tree branches, etc, - has been cut. When the gobo is placed over the lens often ellipsoidal spot light, the pattern is projected on to a backdrop, the wall of the set or cyclorama.

ఉష్ణ నిరోధక చత్రంలో కొన్ని ఆకృతులను – ఉదాహరణకు నక్షత్రాలు, చెట్టుకొమ్మలు, ఆకులు – మొదలైనవాటిని అమర్చి దానిని ఒక దీర్ఘ చతురస్రాకార గురిదీపం ముందు పెట్టి ఆ ఆకృతులను వెనకతెర మీద గాని, దృశ్యబంధం చివరగా వున్న దృశ్య చత్రం మీద గాని, గగనిక మీద గాని ప్రక్షేపం చేయడానికి ఉపయోగించే యంత్ర సాధనం.

**god from the machine** యంత్ర దేవుడు

See ***dues ex machina***.

**grand drape** తోరణ యవనిక

A drapery unit hung downstage of the act curtain and upstage of the proscenium arch; to decorate it and reduce the size of the arch.

రంగతోరణానికి పైభాగాన ముందుతెరకు ముందు భాగాన కట్టే సన్నని యవనిక. ఇది తెరల అలంకరణకి, రంగతోరణం ఎత్తును కుదించడానికి ఉపయోగపడుతుంది.

**grand guignol** భీభత్స నాటిక

A short sensational horror play - a French term used in English.

ఫ్రెంచి పదం. ఆంగ్లంలో కూడా వాడబడుతున్న ఈ పదానికి భీభత్స, భయానక నాటకం అని అర్థం.

**grand master** ప్రధాన నియంత్రకం

The dimmer control handle or switch that controls the entire set of lights in the switchboard.

స్విచ్ బోర్డులో మందక యంత్రాన్ని నియంత్రించే ప్రధాన మీట.

**grand rehearsal** పరిపూర్ణ పూర్వాభ్యాసం

A final rehearsal with all the stage props, settings, music and costume (with or without make-up).

నాటక ప్రదర్శనకు ముందు అన్ని హంగులతోను చేసే సంపూర్ణ పూర్వాభ్యాసం. ఒక వేష రచనను మినహాయించి, దృశ్యబంధాలు, దీపనం, సంగీతం, దస్తులు వంటి అన్నింటితో కలిపి చేసే పూర్వాభ్యాసం.

**grass mats** గడ్డి చాపలు, గడ్డి 'బిట్లు'

A canvas or burlap backing to which is sewed or glued artificial materials that fairly resembles grass and is painted green. Grass mats are often used just offstage by the exterior door of an interior set and almost always in exterior sets, especially around the foot of trees to cover the break between the tree and the stage floor.

లోపలి దృశ్యబంధాలకు వెలుపల గడ్డి మొలచినట్టు కనిపించడానికి వాడే కాన్వాస్ గుడ్డ. బాహిర దృశ్యాలను చూపడానికి దీనిని తప్పకుండా వాడతారు. ముఖ్యంగా చెట్లకింద, అడవుల్లో యీ గుడ్డల్ని వాడడం ద్వారా పిచ్చిగా మొలిచిన చెట్లని, గుబుర్లని, గడ్డిని చూపుతారు.

**grave trap** భూగారం / మాళిగ

A trap in the shape of a grave, centrally placed in the stage floor, through which actors can be made to appear and disappear, and sometimes containing a mechanism to raise and lower them. Named from its use in the grave scene in *Hamlet.*

స్మశానంలో సమాధులను పోలిన భూగారం. రంగస్థలం మధ్యగా ఉండే గొయ్యి. దీని ద్వారా నటులు పైకి ప్రత్యక్షం కావడం, అదృశ్యం కావడం జరుగుతాయి. ఒక్కొక్కసారి యంత్ర సహాయంతో పాత్రలు పైకి రావడం, కిందికి పోవడం కూడా కద్దు. హామ్లెట్ నాటకంలోని 'గ్రేవ్' (స్మశానం) దృశ్యంలో ఈ పద్ధతిని వాడడం వల్ల ఈ పేరు స్థిరపడిపోయింది.

**grease paint** గ్రీజ్ పెయింట్, మైనపు రంగు

A waxy cosmetic used in make-up for the stage. This is available in different colours.
Hence grease colour, grease stick, etc.

నాటకంలో వేషరచనకు ఉపయోగించే మైనంలా మెత్తగా ఉండే ముఖ చందనం. ఇది వేరువేరు రంగుల్లో దొరుకుతుంది. అందుకే – గ్రీజ్ కలర్, గ్రీజ్ స్టిక్ మొదలైన పదాలు వాడుకలోకి వచ్చాయి.

**greater dionysian festival** ప్రధాన డయొనిసస్ ఉత్సవం

See ***dionysian festival.***

**Greek comedy** గ్రీకు హాస్య నాటకం

There are three stages of the development of Greek comedy; Old Comedy, Middle Comedy and New Comedy. (1) **Old Comedy** falls mainly into two divisions, Sicilian and Attic. Of the first little is known except that it was written in Dornic, had no chorus, had a plot and was free from satire. Some of the stock characters foreshadow New Comedy. Sicilian comedy died out early giving place to the Attic comedy which began somewhere between 486 and 441 BC. The subject matter of Old Comedy is usually per-

sonal invective, mainly against political characters and individuals otherwise notorious. Old Comedy was written to a fixed plan: a) prologue, b) entrance of chorus, c) development of plot, with strict attention to metre.

(2) **Middle Comedy.** From Old Comedy there was continuous development through the Middle Period (C. 400-*c.* 320 BC), into the New. The downfall of Athens, 440 BC, vitally affected the comic stage; other themes replace those which had evoked the wit and fancy of Aristophanes and his contemporaries. The structure was adapted to that of a play of intrigue in which the role of the chorus is greatly diminished. The transition is visible in Aristophanes' play *Plautus*, 388 BC. The realistic depiction of daily life became the chief aim in comedy and the most striking feature was the character' observation of contemporary types and manners. Diction and metre are much less elaborate than the Old Comedy. About 50 names of poets are known, the main ones being Alexis and Antiphanes.

(3) **New Comedy** (320-250 BC). This continues the development begun by Middle Comedy away from the imaginative and fantastic. The chorus is almost altogether divorced from the action. The stock characters are shown by numerous masks. Personal ridicule is directed against parasites, gluttons, etc. and there are isolated attacks upon philosophers. The preponderant influence of Euripides, already marked in Middle Comedy, is seen in the dramatic treatment of modern problems. It is mainly serious in tone. Metre is even less elaborate that in Middle Comedy. About 70 names are known, the main ones being Menander, Philemon and Diphilus.

గ్రీకు హాస్యనాటక చరిత్రలో మూడు ప్రముఖమైన దశలను విమర్శకులు గుర్తించారు: 1) పురాతన గ్రీకు హాస్యనాటకం, 2) మధ్యకాలీన హాస్యనాటకం, 3) నవీన హాస్యనాటకం. ఈ మూడింటిలోను ఇతివృత్త స్వీకరణలోను, హాస్య పోషణలోను, రచయితల జీవన దృక్పథంలోను ప్రస్ఫుటమైన భేదాలు కనిపిస్తాయి.

**1. పురాతన హాస్య నాటకం:** దీనిలో తిరిగి రెండు భేదాలను గుర్తించవచ్చు: 'సిసిలీ'కి చెందినవి; 'ఆటికా'కు చెందినవి. మొదటి తరగతి నాటకాలను గురించి పెద్దగా తెలియకపోయినా, అవి డోర్నిక్ మాండలికంలో రాయబడ్డవని, వానిలో బృందగానాలు లేవని, ఇతివృత్త ప్రధానాలని తెలుస్తున్నది. సిసిలియన్ హాస్య నాటకం అంతరించిన తరువాత ఆటిక్ కామెడీ (486 బి.సి.–441 బి.సి.) ప్రాముఖ్యం పొందింది. ఈ పురాతన హాస్యం నాటకాలలో వ్యక్తిగత అధిక్షేపణ అధికం. మరోరకం హాస్య నాటకం ఊహాలోకంలో జరిగినట్లు చూపే అభూతకల్పనాత్మక నాటకాలు (ఉదా॥ అరిస్టోఫేన్స్ "ది బర్డ్స్"). అలాగే మరోరకం హాస్యనాటకం 'హేళనాత్మక రూపకాలు". పురాతన హాస్య నాటక దశ పూర్తి అయ్యేసరికి గ్రీకు హాస్య నాటక రచనా విధానంలో ఒక స్థిరత్వం కనిపిస్తుంది: 1) ప్రస్తావన, 2) బృందగాన ప్రవేశం, 3) ఇతివృత్తం, 4) ఛందస్సు మీద శ్రద్ధ.

**2. మధ్యకాలీన హాస్య నాటకం:** అరిస్టోఫేన్స్ నాటక పద్ధతులనే మిగిలిన హాస్య రచయితలు అనుసరించారు. క్రీ.పూ. 404లో ఏథెన్స్ పతనం కావడం హాస్య నాటక రంగాన్ని ఎంతగానో ప్రభావితం చేసింది. నిత్యజీవితంలో కనిపించే సాధారణ వ్యక్తులను, వారి పద్ధతులను అవహేళన చేయడం ఈ కాలం హాస్య నాటకాలలో ముఖ్యం అయింది. పురాతన హాస్య నాటకాలలో ఛందస్సు, ఉదాత్త భాషా పాటవం – ఈ రెంటి మీది శ్రద్ధ తగ్గు ముఖం పట్టింది. ఈ కాలం రచయితలలో ఆలెక్సిస్, యాంటిఫేన్స్ ప్రముఖులు.

**3. నవీన హాస్య నాటకం (క్రీ.పూ. 320–250):** కేవలం ఊహాత్మకమైన కాల్పనిక నాటకాల నుంచి సమకాలీన సమస్యలను నాటక వస్తువులుగా చేయడం మధ్యకాలీన హాస్య నాటకంలో ప్రారంభమై ఈ నవీన హాస్య నాటకదశలో కూడా కొనసాగింది. నాటక కార్యకలాపాల నుంచి బృందగానం పూర్తిగా విడి పడింది. మూసపాత్రలకు కరాళాలు తొడిగేవారు. పరాన్నభుక్కులు, తిండిపోతులు – వీరి మీద అధిక్షేపణలు పెరిగాయి. వేదాంతులను ఎకసక్కేలాడడం కూడా కనిపిస్తుంది. ఆధునిక, సమకాలీన ఇతివృత్తాలను స్వీకరించడంలో క్రిందటి దశలో లాగానే యురిపిడిస్ ప్రభావం కనిపిస్తుంది. ఈ కాలంలో 70 మంది హాస్య రచయితలను గురించి గ్రీకు చరిత్రలో పేర్కొనబడినా, మెనాండర్, ఫిలెమాన్, డిఫిలస్‌లు ప్రధాన రచయితలుగా గుర్తింపు పొందారు.

**greek theatre** గ్రీకు రంగస్థలం

The theatre at Epidauros, a town about twelve miles south of Athens, which stands in tact even today was built in 340 B.C., after the form of Greek theatre had already been developed. This serves to show as the typical form of the Greek theatre in its final stage of development. It has a clearly marked round orchestra. The centre of the Orchestra is emphasized by a stone, which may be the remainder of the altar. A water - channel around the orchestra drains water from it. The outer wedges of the theatron extend it to more than a half circle. The skene building, adjucent to the orchestra on the backside is a two - storeyed building, the lower part used by actors for entrances and exits and for resting and the upper part for theatre machines.

క్రీ.పూ. 600 నుంచి క్రీ.పూ. 323 వరకు గ్రీకు నాటకాలను ప్రదర్శించిన ఆరు బయలు రంగస్థలం. అనేకసార్లు కొద్దిపాటి చేర్పులు మార్పులు వచ్చినా ఈ ఆరుబయలు రంగస్థలం ప్రధాన లక్షణాలు మాత్రం మార్పు చెందలేదు. ఎన్నో రంగస్థలాలు నిర్మించబడినా అన్నీ శిథిలమైపోగా, యిప్పటికీ నిలిచివున్న ఆనాటి గ్రీకుల రంగస్థలం ఎపిడారస్ అనే పట్టణం వెలుపల కొండ సానువుల అడుగు భాగాన కట్టబడిన ఎపిడారస్ రంగస్థలం (క్రీ.పూ. 340). ఈ పట్టణం ఏథెన్సుకు 12 మైళ్ల దూరాన ఉంది. ఈ రంగస్థలంలో ప్రధానమైన లక్షణాలు యివి:

– వృత్తాకారంలో ఉన్న రంగస్థలం (దీనిని 'ఆర్కెస్ట్రా' అంటారు).

– దానికి మధ్యలో వేదికను సూచించే ఒక ఎత్తయిన రాయి. తొలుత యిది పూజా స్థలం (ఆల్టార్) అయి ఉండేది.

– రంగస్థలం చుట్టూ వున్న కాలువ (రంగస్థలం మీద నిలిచే నీటిని బయటకు పంపడానికి).

– రంగస్థలం చుట్టు క్రమోత్థాన పీఠ పంక్తి. ఆ పంక్తులకు మధ్యలో ప్రేక్షకులు రావడానికి వీలుగా ఖాళీ ప్రదేశాలు.

– రంగస్థలం వెనుకగా ఒక రాతి కట్టడం (స్కీన్) – ఇది రెండంతస్థులు కలది. క్రింది అంతస్థు నటుల రాకపోకలకు, విశ్రాంతికి ఉపయోగించేది. పై అంతస్థు నుంచి రంగపరికరాలు, లేదా పాత్రలను క్రిందికి దించడానికి అనువైన యంత్ర సామగ్రిని ఉంచే గది.

– ఈ రాతి కట్టడం తరువాతి రోజులలో యింకా విస్తృతం చేయబడ్డది. రాతితో కట్టబడి, నునుపు చేయబడిన బెంచీలు ప్రేక్షకులు ఆసనాలుగా ఉపయోగించేవారు.

**green room** నేపథ్య గృహం, వేషా భూషా గృహం

A backstage room near dressing rooms, not always green in colour, but used by actors to await cues or go over lines or business.

వేషభూషలను ధరించే నేపథ్యంలోని గది. ఆకుపచ్చ రంగుతో లేనప్పటికీ (అది ఇప్పటి అలవాటు కాదు) దానిని అదే పేరుతో పిలవడం ఆనవాయితీ అయింది. నటులు వేషధారణకు, సంభాషణలను నెమరు వేసుకోవడానికి, సూచికల (cues) మేరకు రంగస్థలం ప్రవేశానికి అవకాశం యిచ్చే గది. గ్రీన్ రూమ్ అన్న పేరు మొదట 'సీన్ రూం'గా ఉండేదని, క్రమేపి 'గ్రీన్ రూం'గా మారిందని ఒక వాదం. సీన్ రూంగా ఉన్నప్పుడే ఇక్కడ నటీనటులతో పాటు దృశ్య సామగ్రి కూడా ఉండి ఉండవచ్చు.

**grid / gridiron** కప్పు చట్రం/పై చట్రం

A frame work of wood or metal across the top of the stage to support, raise or lower scenery.

రంగస్థలం మీద దృశ్య యవనికలను ఇతర పరికరాలను వేలాడదీయడానికి గాను పై భాగాన నలుచదరంగా కట్టిన కొయ్య లేదా ఇనపచట్రం.

**grip** పట్టు, పట్టుగల కార్యకర్త

1. A stage hand, so called because he grips the scenery to move it or place it.
2. Short for ***barel grip.***

1. నేపథ్య కార్యకర్తలలో ఒకడు. గట్టిగా పట్టుకొని ఎంతటి దృశ్య పరికరాన్నైనా పక్కలకు తీసుకుపోగలడు, ఎత్తి పెట్టగలడు కనుక ఈ పేరు వచ్చింది.

2. 'U' ఆకారంలో ఉండి చట్రానికి కింది భాగంలో దానిని గట్టిగా నిలిపి ఉంచడానికి అమర్చే బద్ది.

**grotesque** అసంగతం, అసంగత నాటకం

A play which is fantastically unrealistic. See ***theatre of the grotesque.***

అతి అవాస్తవికమైన నాటకం.

**ground cloth** రంగవస్త్రం

Canvas covering for the stage floor, used to deaden sound and to prevent light reflection.

రంగస్థలాన్ని కప్పడానికి ఉపయోగించే కాన్వాసుగుడ్డ. లైట్ల కాంతి పరావర్తనం చెందకుండాను, అనవసరమైన చప్పుళ్ళను పరిహరించడానికి ఈ పద్ధతిని వాడతారు.

**groundlings** నేల జనం

A membere of the audience standing in the yard (pit) during Elizabethan days.

మొదటి ఎలిజబెత్ రాణికాలంలో పైకప్పు లేని నాటకశాల ఆవరణలో నిలబడి నాటకం చూసే ప్రేక్షకులు.

**ground plan** రంగ రచన, రంగవ్యూహం, రంగ ప్రణాళిక

A scale line drawing of set and furniture giving a bird's-eye-view of the stage setting.

రంగదృశ్యాన్ని (stage setting) విహంగదృష్టిలో చూడడానికి అనువుగా కాయితం మీద స్కేలు పరిమాణానికి గీసిన ప్రణాళిక. ఇందులో దృశ్యాలు, చట్రాలు, రంగస్థల వస్తువులు – ఈ వివరాలు ఉంటాయి.

**ground row** అథోదీప వరుస, అథో దృశ్య పంక్తి

A low consructed scenic piece often cut to show the outline of a land scape. Usually a ground row is used to mask or cover the lights at the base of a cyelorama.

వెనక అమర్చిన దృశ్యాన్ని కాంతిమంతం చేయడానికి వెనకటి రోజులలో (ముఖ్యంగా 19వ శతాబ్దంలో) అమర్చే దండె దీపాలు. కాని ఇప్పుడు రంగస్థలం మీద ఒక అడవిలో ఉండే గుబురు చెట్లు, గడ్డి, నది ఒడ్డున ఉన్న పిచ్చి చెట్లు, రాళ్ళు మొదలైనవాటిని చూపడానికి వాటంతట అవిగా నిలబడే చిన్న చిన్న దృశ్య ఖండికలు.

**grouping** నటమేళనం

The arrangement of actors on the stage, so that such an arrangement not only looks aesthetically beautiful, but also adds meaning to the situation.

నటులను రంగస్థలం మీద ప్రతిభావంతంగా అమర్చడం. ఈ దృశ్య సంయోజనం కేవలం కనులకు ఇంపుగా ఉండడమే కాక నాటకంలోని సన్నివేశాల అంతరార్థాన్ని కూడా విశదపరిచేదిగా ఉంటుంది.

**Group theatre** గ్రూప్ థియేటర్, సమిష్టి నాటకరంగం

A serious and dedicated US movement with high aims which endeavoured to break away from Broadway commercialism. It succeeded in deepening the art and content of American theatre but failed after ten years as it proved impossible to combine art theatre with show business. Founded in 1931 by Cheryl Crawford, Strasberg and Clurman. Among actors and directors who had their first training with the Group were Elia Kazan and Stella Adler.

బ్రాడ్వే నాటకరంగాన్ని శాసించే వ్యాపార తత్వానికి భిన్నంగా నాటక కళాభివృద్ధికి సమన్వయ కృషి జరపాలన్న ఉత్తమ ధ్యేయాలతో బయలుదేరిన నాటకసంస్థ. 1931లో చెరిల్ క్రాఫర్డ్, స్ట్రాస్‌బర్గ్, హెరాల్డ్ క్లర్‌మన్‌లు ప్రారంభించిన ఈ సమిష్టి

సంయోజక నాటకరంగం ఉత్తమాశయాలతో, ఉదాత్త నాటక ప్రదర్శనలతో అమెరికా నాటక లోకాన్ని సంచలనాత్మకం చేసింది. అయినా పదేళ్లలో కళాత్మక నాటకరంగాన్ని, వ్యాపారత్మక కళని సమన్వయం చేయడం కష్టమని గ్రహించి తమ కార్యక్రమాల నుంచి నిష్క్రమించింది. ఈ పదేళ్లలోను ఉత్తమ స్థాయి నాటక ప్రదర్శనలను అమెరికన్ నాటక ప్రేక్షకులకు అందించింది. తరువాతి రోజుల్లో ప్రఖ్యాత దర్శకులు, నటలు అని పేరు పొందిన ఎలియా కజాన్, స్టెల్లా ఆడ్లర్ వంటివారు ఈ నాటకరంగంలో శిక్షణ పొందినవారే.

**Guerilla theatre** గెరిల్లా నాటకరంగం

"Guerilla" from Spanish means "little war". Guerilla theatre, likewise, seizes opportunities to perform politically vibrant little plays during public meetings usually condemning the government's stand on public welfare activities or hard-hitting skits on controversial subjects. It is also called *protest theatre*.

'గెరిల్లా' అనే మాటకు స్పానిష్ భాషలో 'చిన్నపాటి పోరాటం' అని అర్థం. గెరిల్లా యుద్ధం లాంటి పోరాట నాటకాలు స్వతంత్ర రాజకీయ అంశాలను ప్రజల ముందుకు తీసుకుపోవడానికి ఉపయోగించే ఆయుధం. పెద్ద పెద్ద సభలు జరిగినప్పుడు అందులో స్వతంత్ర భావాలను వెలిబుచ్చే రాజకీయ అంశాలను గురించిగాని, వ్యక్తులను గురించిన అవహేళనాంశాలుగాని ఉంటాయి. వీటినే ఇప్పుడు రాజకీయ నాటకాలుగా వ్యవహరిస్తున్నారు.

**guilds** వృత్తి సంఘాలు

In medieval Europe, social and economical oraganizations by craft, by geographical area or patron saint, always with a religious affiliation.

మధ్య యుగంలో యూరప్‌లో వర్ధిల్లిన వృత్తి సంఘాలు. మతానికి, మత ఉత్సవాలకు దగ్గరగా ఉండే యీ వృత్తి సంఘాలే నాటక ప్రదర్శనలను ప్రోత్సహించిన ముఖ్య సంస్థలు.

**guild theatre** గిల్డ్ థియేటర్

See ***American National Theatre and Academy.***

**gullitone** చుట్టుడు తెర, ఉత్థాన యవనిక

A curtain that moves up and down (from the instrument from hanging) rather than moving from side to side like a traveller.

పక్కలకు పోకుండా, చుట్టుకుంటూ పైకి పోయే తెర చుట్టుడు తెర. పక్కలకు రెండుగా విడిపోయే తెరను చీలికతెర 'Traveller' అంటారు.

# H

### "half hour" — “అరగంట”

Warning by stage manager a half-hour before the curtain is to go up.

నాటక ప్రారంభానికి యింకా అరగంటే వ్యవధి ఉందని రంగస్థల నిర్వాహకుడు నటీనటులకు చేసే హెచ్చరిక.

### ham acting — అట్టహాస నటన, అసహజ నటన

An exaggerated and insecure performance; notable for noisy rather than honest feeling or sincerity. Extravagant gestures, choking sounds and trickery are used for their effect only.

అతిశయ నటనతో నిండిన ప్రదర్శన. అరుపులు, పెడబొబ్బలు, చేతులు ఇష్టం వచ్చినట్లు తిప్పడం, రంగస్థలంమీద అటునుంచి యిటూ ఇటునుంచి అటూ దడదడా నడవడం వంటి అట్టహాస నటన. సహజత్వానికి దూరంగా ఉండి నమ్మడానికి అనువుగాని విధంగా నటించడం.

### Hamburg National Theatre — హ్యామ్‌బర్గ్ నేషనల్ థియేటర్

Playhouse in Germany. Built in July, 1765 by Konrad Ernest Ackermann. It became the first German National Theatre. The famous theatre critic Gotthold E. Lessing was engaged as the official critic. Though the Germans were proud of this theatre and its travel-setting performances, it was wound up in 1768 due to financial failure.

జర్మనీలో ప్రఖ్యాత నాటకశాల. 1765లో కాన్‌రాడ్ ఎకర్‌మన్ నిర్మించిన యీ నాటకశాల అనతికాలంలోనే ప్రప్రథమ జర్మన్ జాతీయ నాటకశాలగా రూపుదిద్దుకున్నది. లెస్సింగ్ అనే ప్రఖ్యాత జర్మన్ నాటక విమర్శకుడు యీ సంస్థకు ఆధికారిక విమర్శకుడైనాడు. ఆర్థిక నష్టాలవల్ల ప్రారంభించిన 3 ఏళ్లకే 1768లో అది మూతపడ్డది.

### hamartia — శీల దోషం

From the Greek, meaning "error" or "sin". Aristotle’s word for the flaw in the character of the tragic hero that brings about his downfall.

ఈ మాటకు గ్రీకు భాషలో “లోపం”, “దోషం” అని అర్థం. అరిస్టాటిల్ తన ‘కావ్య శాస్త్రం’లో విషాద నాయకుని పతనానికి అతనిలోని ఏదోఒక దోషం కారణం అంటాడు. అహంకారం, విచక్షణారాహిత్యం, నిర్ణయలోపం – ఏదోఒక పాత్ర శీలంలోని ఒక దోషం అతని అధఃపతనానికి కారణం అవుతుంది. దీనికి ఈడిపస్ పాత్ర ప్రముఖ ఉదాహరణ.

### hanamichi — పూలదారి

A construction in Japanese Kabuki theatres akin to a runway leading to the stage through the left section of the theatre; has been used for about two centuries, furnishing the actors with additional means of access to the stage and allowing for valuable additions to dramatic possibilities.

కబూకీ నాటకాలలో పాత్ర ప్రవేశానికి నిర్మించిన దారి. రంగస్థలం ఎడమవైపు నుంచి నటీనటులు రావడానికి ఈ దారి ఉపయోగిస్తుంది. అంతేకాకుండా ఆ దారి కొన్ని ప్రత్యేక సన్నివేశాలకు రంగస్థలంగా కూడా ఉపయోగిస్తుంది.

**hand bill** కరపత్రం

A printed sheet giving the title of play, cast, theatre, date and time of performance.

నాటక ప్రదర్శనా వివరాలతో ముద్రించిన కరపత్రం. ఇందులో నాటకం పేరు, పాత్రలు-పాత్రధారులు, ప్రదర్శిస్తున్న నాటకశాల, ఎప్పుడు ఎక్కడ ప్రదర్శిస్తున్నారు అనే వివరాలు ఉంటాయి.

**hand properties** హస్త సామగ్రి

Any prop handled by an actor such as a hand bag, walking stick, umbrella, etc.

నటుడు చేతిలో ధరించే ఏ పరికరమైనా హస్త సామగ్రే. ఉదాహరణకు చేతికర్ర, హ్యాండ్‌బ్యాగ్, గొడుగు మొదలయినవి. సందర్భోచితంగా నటుడు తీసుకొనిపోవలసిన కాగితాలు, పిస్తోలు వగైరాలు కూడా హస్త సామగ్రి కిందకే వస్తాయి.

**hanging** బంధనం

Attaching flying pieces to appropriate bars.

రంగస్థలం పై భాగాన కట్టిన దండాలకు తెరలు వేళ్ళాడదీయడం.

**hanging the show** యవనికా బంధనం, నాటక సమాయత్తం

Putting up the sets of a play, hanging lights, etc; so called because originally the show was set with wings and drapes which had to be hung.

దృశ్యాలను అమర్చడం, లైట్లను కట్టడం, పక్క తెరలను వేలాడ దీయడం మొదలయినవాటిని పూర్తి చేసి నాటకాన్ని ప్రదర్శనకు ఆయత్తం చేయడం. పూర్వం దృశ్యబంధాలను తెరలతోనే అమర్చేవారు కనుక పై నుంచి తెరలను వేలాడదీయడం – అంటే నాటకం వేయడం – అనే మాట అమలులోకి వచ్చింది.

**happenings** ఘటనాత్మక ప్రదర్శనలు, సముపస్థిత నాటకరంగం

A form of avant-garde theatre which arose in the late 1950s and early 1960s: the term became attached to various and very diverse events from Allan Kaprow's *18 Heppenings in 6 parts,* staged in New York, in October 1959. Some Happenings were meticulously planned, others relied on spontaneous actions of the performers and spectators who became participants; what they often had in common was an endeavour to involve the audience to a maximum degree.

ప్రదర్శనలో ప్రేక్షకులను కూడా భాగస్వాములను చేస్తూ రూపొందించిన ఒక బహిరంగ సంఘటన. క్రమానుగత సంఘటనల మీద కన్న ఆశు, స్వకపోల సంఘటనల మీద ఎక్కువగా ఊతమిస్తూ వాచికం మీద కన్న ప్రతీకాత్మక సన్నివేశ నిర్వహణం మీద ఎక్కువగా ధ్యాస పెట్టే నాటకాలు. నిజానికి కొన్ని "సంఘటనలు" ముందుగా ఆలోచించి రూపొందించినవే అయినా, చాలవరకు ఇవి ఆశు ప్రదర్శనలే. రాజకీయ చైతన్యాన్ని కలగజేయడం వీటి ధ్యేయం కావడం వల్ల సమకాలీన సమాజాలలో జరిగే సంక్షోభాల మీద ప్రదర్శనలను రూపొందిస్తూ వాటికొక సంపూర్ణతను సాధించడానికి కేవలం నటులే కాక ప్రేక్షకులు కూడా పాల్గొనేటట్లు చేస్తూ తద్వారా సమకాలీన సామాజిక రాజకీయ సంఘటనలలో వారు పాలుపంచుకొనేటట్లు చేయడం ఈ ప్రదర్శనల ధ్యేయం. ఆలన్ క్యాప్రో 1959లో న్యూయార్క్‌లో ప్రదర్శించిన "18 సంఘటనలు – 6 భాగాల్లో" అన్న సంఘటనాత్మక ప్రదర్శన ఈ రకం నాటకాలకు ప్రాచుర్యాన్ని సాధించింది.

**harlequin** హార్లెక్విన్

Columbine's young love in the harlequinade; his character was derived from Arlecchino of the Commedia dell'Arte.

మొదటి రోజుల్లో ఇటలీకి చెందిన కమెడియా డెల్ ఆర్ట్ అనే నాటక ప్రక్రియలో ఆర్లేకినో అనే ఒక చిన్న పాత్ర. రాను రాను ఆ పాత్రకు ప్రాముఖ్యం పెరిగి కొలంబిన్ అనే ప్రధాన స్త్రీ పాత్రకు ప్రియుడుగా, ఆ పాత్ర చుట్టూ అల్లుకునే 'హార్లేక్వినేడ్' అనే ఉపనాటక ప్రక్రియలో నాయకుడిగా స్థిరపడ్డాడు. మూక నాటకాలలో ప్రధానపాత్ర.

**harlequina** హార్లెక్విూనా

An important female character in ***harlequinade***, for which see below.
హార్లెక్వినేడ్‌లో స్త్రీ పాత్ర.

**harlequinade** హార్లెక్వినేడ్, మూక హాస్య నాటకం

A type of entertainment featuring Harlequin, Columbine, Pantaloon and Clown.
హార్లేక్వినా, కొలంబిన్, పాంటలూన్, క్లౌన్ అనే నాలుగు ప్రధాన పాత్రలుగా ఉండే హాస్య నాటకం. ఇందులో మూకాభినయానికి ప్రాముఖ్యం. 16, 17 శతాబ్దాలలో ఇటలీ, తరువాత ఫ్రాన్స్, ఇంగ్లండులలో ప్రధాన నాటక ప్రక్రియగా రూపొందింది. 'కమెడియా' మాదిరిగా ఇది కూడా ఆశు నాటకమే!

**harmony** మేళనం, శ్రవ్య సామరస్యం

1. In production, a regard for the appropriate total effect of the various elements of the designer.
2. A pleasant musical sound made by different notes being sung or played at the same time.
1. నాటక ప్రదర్శనలో విభిన్న పరికల్పనా ప్రక్రియల సమన్వయం; దానివలన జనించే ఆహ్లాదకరమైన సమాహారం.
2. విభిన్నమైన మూలాంశాల నుంచి జనించిన, చక్కని సామరస్యాన్ని సాధించి శ్రావ్యంగా వినిపించే సంగీత సంయోజనం.

**"heads"** "తలలు జాగ్రత్త"

A warning call when an overhead object is falling or lowered.
పై నుంచి ఒక బరువైన పరికరం నాటక అవసరాల కోసం కిందపడుతున్నదనో, కిందకు దింపబడుతున్నది "మీ తలలు జాగ్రత్త" అనో నటులకు యిచ్చే హెచ్చరిక.

**heavens** మిన్ను

A term used in Elizabethan drama to identify a wooden, canopy-like roof extending over the outer stage and supported by two heavy columns. It served partly to protect the players from the weather, but primarily to sustain the machinery used to lower properties to the stage.
మొదటి ఎలిజబెత్‌రాణి కాలంనాటి రంగస్థలం పై అంతస్థు. కేవలం ఒక గుడారంలా ఉండే యీ ప్రదేశం నటులను శీతోష్ణస్థితి నుంచి కాపాడడానికే కాకుండా, పైన వున్న దృశ్యపరికరాలను యంత్రాల ద్వారా కిందకు దింపడానికి కూడా అనువుగా ఉండేది.

**heavy** దుష్ట నాయకుడు, బరువు మనిషి

Theatrical term for the villain in the play.
నాటకంలోని దుష్టనాయకునికి నాటకీయ నామధేయం.

**heights** భిన్న తలాలు

In scene composition, the distance between the top of an actor's head and the stage floor. For variety, actors placed with varying heights, using chairs, platforms, body position, etc. See ***levels.***
దృశ్య సంరచనలో వాడే పదం. రంగక్షేత్రం ఒక సమతలం. నిలబడ్డ నటుని శిరస్సు పై భాగం ఊర్ధ్వతలం. ఈ రెంటికీ మధ్యలో ఉన్న అంతరాన్ని అంచనా వేసుకొని నటీనటులనందరినీ ఒక తలం మీద ఉంచక విభిన్న తలాలలో – అంటే వేరు వేరు ఎత్తులలో – ఉంచే దర్శకుని దృశ్య రచనా విధానాన్ని సూచించే పదం.

**heredity** ఆనువంశికత, వారసత్వం

Characteristics transmitted to descendants. One of the two characteristics (the other one being 'environment') that influences human behaviour according to sociologist Augustus Comte.

ఆధునిక వాస్తవిక నాటకాలలో ప్రధాన పాత్ర మీద ప్రభావం చూపే సాంఘిక శక్తులలో ఒకటి వారసత్వం; రెండవది మనిషి పెరిగే వాతావరణం (Environment). ఈ రెండు వ్యక్తి ప్రవర్తన మీద అమిత ప్రభావాన్ని చూపుతాయని, అతను చేసే అన్ని కార్యకలాపాలకు వీటి ప్రభావమే కారణమని ప్రఖ్యాత సాంఘిక శాస్త్రవేత్త ఆగస్టస్ కామ్టే సిద్ధాంతీకరించాడు. దీనిని అనుసరించే ఇబ్సన్ వంటి వాస్తవిక నాటకకర్తలు తమ రచనలలో (ఉదాహరణకు “ఘోస్ట్స్”) ఈ సిద్ధాంతం ప్రాతిపదికగా ఇతివృత్తాన్ని రూపొందించుకొన్నారు.

**hero** నాయకుడు

The central figure in a dramatic work; the protagonist. Feminine form, *heroine.*

నాటకంలో ప్రధాన పాత్ర. ఇతడు చేసే నాటకకార్యమే నాటక సంఘర్షణకు ప్రాతిపదిక. దీనికి స్త్రీ వాచకం ‘నాయిక’.

**heroic acting** వీరతా ప్రధాన నటన

An acting style marked by physical force, by emphasis on major triats of character rather than an detail, by the strong delineation of passion rather than subtlety, spirituality or intellectuality.

నటనలో నియంత్రణ, ఆధ్యాత్మిక భావనాగరిమ, ఉత్తమ గుణ ప్రదర్శన కాక, పాత్ర వ్యక్తీకరించవలసిన ఉద్వేగాలను మాత్రమే బహిర్గతం చేయడం. మిగిలిన అభినయ పద్ధతులకన్న ఆంగికాభినయానికి ప్రాధాన్యం యిచ్చే నటన.

**heroic drama** వీరత్వ ప్రధాన నాటకం

Type of a play written in rhymed couplets and applying the principles of the epic poem to drama; in vogue, in English theatre between 1664-1678. e.g. Dryden’s *Conquest of Granada.*

రెస్టోరేషన్ కాలంలో (1664–1678) ప్రచలితంగా ఉన్న నాటక ప్రక్రియ. నాయకుడు ప్రేమకు, గౌరవ మర్యాదలకు మధ్య దేనిని మన్నించాలా అన్న సంఘర్షణకు లోనుకావడం ఈ రకం నాటకాలలో ప్రధాన వస్తువు. రెండు పాదాలలో అంత్యప్రాస వుండే ఛందస్సు – హిరాయిక్ కప్లెట్స్ – లో రాయబడిన నాటకాలు. ఉదాహరణకు డ్రయిడెన్ రాసిన “కాంక్వెస్ట్ ఆఫ్ గ్రెనడా” వంటి విషాద నాటకాలు ఈ కోవకు చెందుతాయి. దీని నుంచి వచ్చినవే వీరత్వ ప్రధాన విషాద నాటకాలు (హిరాయిక్ ట్రాజెడి).

**heroic tragedy** వీరతా ప్రధాన విషాద నాటకం

See ***heroic drama,*** above.

**heroine** నాయిక

The central female figure in a play.

నాటకంలో ప్రధాన స్త్రీ పాత్ర.

**high comedy** ఉదాత్త హాస్య నాటకం

Comedy which achieves its effect from character, plot, language and satire rather than from physical devices. Its appeal is primarily to the intellect. See ***slapstick*** and ***low comedy***.

కేవలం అవయవ విన్యాస ప్రధానమైన నాటకంగా కాక పాత్రచిత్రణ, భాష, సంఘటనలు – అన్నీ సమానపాళ్ళలో ఉన్న హాస్య నాటకం. ఇది ఎక్కువగా బౌద్ధిక ప్రధాన నాటకం. దీనికి ప్రతిగా “ఆంగికచేష్టా ప్రధాన నాటకం” (స్లాప్‌స్టిక్),

“అనుదాత్త హాస్య నాటకం” (లో కామెడి), కేవలం ఆంగిక ప్రధానమైన హాస్యాన్ని మాత్రమే అందిస్తాయి.

**high-lights** ఉజ్వల భాగాలు

To accentuate part of the face by means of a spot or line of light-coloured make-up. Hence *highlighting.*

తేలిక రంగులతో వేసిన వేషరచన ద్వారా ముఖంలో ఏదైనా ఒక భాగాన్ని ఇంకా కాంతిమంతం చేయడం.

**hinge** బిగించు (v), కీలు (n)

An ordinary household hinge, used on the stage under various spicific names to join flats and other pieces; commonly the original pin is replaced with a loose one which can more easily be removed.

రెండు చట్రాలను తాళ్ళతో బిగించడం. అలా బిగించడానికి ఉపయోగించే కీలు.

**hinge, pin** బిగింపు సీల

See ***pin hinge.***

**historical drama/play** చారిత్రక నాటకం

A dramatic composition based on historical events, also collectively. Hence *historical tragedy,* etc. In the broadest sense, a play set in a historical milieu which deals with historical personages, but the term is usually applied only to plays which deal with vital issues of public welfare and are nationalistic in tone. The form originated in Elizabethan England, which produced more history plays than any comparable place and time.

చారిత్రక సంఘటనల మీద, వ్యక్తుల మీద రాయబడిన నాటకం. చారిత్రకమైన నేపథ్యం ప్రజాభ్యుదయ ఆశయాలు, జాతీయతాస్ఫూర్తి ఈ నాటకాలకు ముఖ్యమైన లక్షణాలు. పాశ్చాత్య దేశాలకు సంబంధించినంతవరకు ఈ ప్రక్రియ ఎలిజబెత్ కాలం నాటి నాటకరంగంలో ఒక పరిణత దశకు చేరుకున్నది. షేక్స్‌పియర్ చరిత్రకు నాటకాలను రాసినవారిలో ముఖ్యుడు. ఈ పదాన్ని సామూహిక పదం (కలెక్టివ్) గా కూడా వాడతారు. అంటే అనేక ఉపప్రక్రియలు యిందులో ఉండవచ్చునన్నమాట. అందువల్లనే చారిత్రక విషాద నాటకం (హిస్టారికల్ ట్రాజెడి) వంటి పదాలు వాడుకలోకి వచ్చాయి.

**histrionics** రంగాకర్షక ప్రదర్శనలు

As a plural now, stage shows or dramatic representations containing over - emotional acting.

తొలుత సమర్థవంతమైన ప్రదర్శనా లక్షణాలను నిర్వచించే పదం. కాని ఈ పదాన్ని ఇప్పుడు అతి నాటకీయంగా ప్రదర్శించే నటనకు పర్యాయపదంగా వాడుతున్నారు. బహుముఖ నటనా లక్షణాలు అన్నీ ఈ అతినాటకీయతకే ప్రాముఖ్యమిస్తాయి కనుక ఈ పదం నిత్య బహువచనం.

**hokun** నవ్వులాట

A slang expression for gimmicks, tricks or bits of busines used by an actor to get a response, usually laughter, from an audience.

హాస్యాన్ని పండించడానికి తమాషాలు చేయడం, తమాషాగా మాట్లాడటం, తమాషా కార్యకలాపాలకు పాల్పడటం వంటి హాస్య నటనకు మాండలిక పదం.

**hold** నిలుపు, ఆపు

1. To delay, as in ‘hold the curtain’ or ‘hold for laughter’
2. In acting, to pause, as for the audience's applause or laughter. Also delay, intentional or unintentional, by an actor.
3. A command from the director at a rehearsal to stop acting so that comment can be made.

4. Of an actor or scene, to capture or retain the attention of the audience.

ఈ పదాన్ని నాటకరంగానికి సంబంధించిన అనేక సందర్భాలలో వాడతారు.

1. ప్రేక్షకుల నవ్వులు లేదా కరతాళధ్వనులు ఆగేదాకా నటనను ఆపి వుంచడం.
2. నటుడు ప్రయత్నపూర్వకంగానో అప్రయత్నంగానో వాచిక నిర్వహణంలో కనబరిచే కాలవ్యవధి.
3. నటులకు సరైన సూచనలిచ్చే నిమిత్తం తాత్కాలికంగా పూర్వాభ్యాసాలను నిలపండని దర్శకుడు నటులకిచ్చే పిలుపు.
4. నటుడు లేదా ఒక సన్నివేశం ప్రేక్షకుల అనురక్తిని తుదివరకు నిలిపి ఉంచడం, నిలిపివుంచాలన్న దర్శకుని ఆదేశం.

**hood** కప్పు

The box like metal body of a spotlight or floodlight.

గురిదీపానికిగాని, బరిదీపానికి గాని పైన ఉండే అల్యూమినియం కప్పు.

**hook clamp** దండె సీల

The device that holds a lantern on to a bar.

ఒక దీపాన్ని అడ్డదండానికి బిగించడానికి ఉపయోగించే సీల.

**horror play** భీభత్స నాటకం

A play emphasizing the horror of torture, bloodshed, etc. Hence *horror tragedy*, etc.

భీభత్సం సృష్టించే స్పర్థలు, ద్వేషాలు, రక్తపాతాలు ఆసాంతం ఉండే నాటకాలు. దీని నుంచే – 'భీభత్స విషాద నాటకం' (horror tragedy) అనే మాట వచ్చింది.

**hot spot** ఆకర్షక రంగ ప్రదేశం, సంతప్త రంగ ప్రదేశం

An area downstage right that many actors feel is an especially good focal point, becuse they believe audiences naturally look to that spot.

రంగస్థలంలో అథోరంగ భాగం కుడివైపున ప్రేక్షకుల చూపులు తేలికగా నిలుస్తాయి కనుక నటులు ఆ ప్రదేశం ఆకర్షకమనీ, అదే ప్రేక్షకుల దృష్టి పథానికి కేంద్రబిందువైన కీలక స్థలమని అక్కడ ఎంతసేపు వీలైతే అంతసేపు నాటకపాత్రగా నిలబడగలగాలని ఆరాటపడతారు. అటువంటి తీక్షణాకర్షణ వున్న రంగక్షేత్రం.

**house** ప్రేక్షకశాల, ప్రేక్షాగారం

1. All parts of the theatre in front of the footlights: auditorium, lobby, box office and the like. ' How is the house tonight?' is a question which means 'how many tickets are sold?'
2. An auditorium or other area open to the audience in a theatre. Hence an audience, as in *empty house; full house, a good house.*
3. The permanent management operating a theatre which a company is occupying. Hence *House crew, house manager, house staff*, etc.

1. రంగస్థలం ముందు ఉన్న ప్రేక్షకులు కూర్చునే స్థలం, టిక్కెట్లు అమ్మే స్థలం; ప్రేక్షకులు విరామ సమయంలో విశ్రాంతి తీసుకొనే స్థలం – ఇవన్నీ కలిస్తే ప్రేక్షాగారం. "ఇవాళ ప్రేక్షకశాల ఎట్లా వుంది అంటారు". అంటే ఎన్ని టిక్కెట్లు అమ్ముడుపోయాయని అర్థం.
2. ప్రేక్షకులకు ప్రవేశం ఉన్న నాటకశాలలోని ప్రదేశం. దీనినిబట్టే "నిండు ప్రేక్షాగారం" (full house), ఖాళీ ప్రేక్షాగారం (empty house) అనే పేర్లు వచ్చాయి.
3. ఒక నియమిత యాజమాన్యం కింద నడిచే ఒక నాటకశాల. దీనినుంచే నాటకశాల సిబ్బంది (house crew), నాటకశాల యజమాని (house manager) అనే మాటలు వచ్చాయి.

**house boards** ప్రచార ఫలకాలు

The boards, or frames, outside a theatre where the posters, or painted boards, are placed; these carry the information concerning title, star, theatre and time of performance.

నాటకశాలకు బయట నాటకాన్ని గురించిన ప్రచారం చేయడానికి ఉంచే కరపత్రాలు, పోస్టర్లు వగైరాలు అతికించే బోర్డులు.

**house crew** ప్రేక్షాగార సిబ్బంది

The workers that are attached to a theatre. They are employed by whatever company hires the theatre for some specific days. Theatres by themselves will have a staff, or crew, of workers that consist of a stage carpenter, a property man, and an electrician. In addition to these, there are a varying number of *grips*, or stagehands, who handle the scenery and the properties.

నాటకశాలలో పనిచేసే సిబ్బంది. నాటకాలు లేని రోజులలో నాటకశాలకు సంబంధించిన పనులు చేస్తూ నాటకం ఉన్న రోజున నాటక ప్రయోక్తల అజమాయిషీలో పనులు నిర్వర్తించే సిబ్బంది. ముఖ్యంగా వడ్రంగులు, విద్యుత్ కార్యకర్తలు, సామాన్లు మోసేవారు మొదలైనవారు ఈ తరగతికి చెందిన సిబ్బంది.

**house curtain** ముందు తెర, ప్రేక్షాగార యవనిక

The ***front curtain*** (behind the asbestos curtain). Sometimes this may be used as an act curtain; sometimes there may be a separate act curtain.

ప్రేక్షకులకు రంగస్థలానికి మధ్య ఉండే ప్రధానమైన తెర. ఇదే అంకాంత యవనికగా కూడా పనిచేస్తుంది. కొన్ని పెద్ద నాటకశాలల్లో ముందు అగ్నినిరోధక యవనిక (యాస్‌బెస్టాస్ కర్టెన్), దాని వెనుక ముందుతెర (హౌస్ కర్టెన్), దాని వెనుక అంకాంత యవనిక (యాక్ట్ కర్టెన్) ఉంటాయి.

**house full of paper** కాగితం ప్రేక్షకులు

An audience admitted altogether, or largely, on passes.

ఆహ్వాన పత్రాలతో, ఫ్రీ పాసులతో నిండిన నాటకశాల (టిక్కెట్టు కొనకుండా ఊరికే వచ్చిన ప్రేక్షకులతో నిండిన నాటకశాల).

**house lights** ప్రేక్షాగార దీపాలు

Auditorium lights.

నాటకశాలలో ఉండే దీపాలు. రంగక్షేత్ర దీపాలు కాకుండా కేవలం ప్రేక్షాగారాన్ని మాత్రమే కాంతిమంతం చేయడానికి ఉపయోగించే దీపాలు.

**house management / manager** ప్రేక్షాగార నిర్వహణ / నిర్వాహకుడు

The business manager in charge of the theatre building with its staff. His work involves overseeing the box office, getting the audience into and out of the theatre, directing the work of ushers and preparing the box office statements at the end of the performance.

టిక్కెట్లు అమ్మడం, ప్రేక్షకులను ప్రేక్షాగారంలోకి పంపడం, వారి సదుపాయాలు, అవసరాలు చూడడం, ఆమంత్రికులకు తగిన శిక్షణనిచ్చి వారిని ప్రేక్షకులకు వారి వారి స్థానాలను చూపించడానికి నియోగించడం, నాటకానంతరం టిక్కెట్ల అమ్మకాల వివరణ పట్టికను తయారుచేయడం ఈ నిర్వాహకుని పని. ఈ పనులన్నీ ప్రేక్షాగార నిర్వహణలో భాగాలు.

**house seats** ప్రేక్షాగార ఆసనాలు

Tickets the management saves for its own use.

ప్రేక్షాగార నిర్వాహకులు తమ అతిథుల కోసం ఉంచుకునే సీట్లు.

**hubris** అహం / అహంభావం

(Gk. = excessive pride, insolence, arrogance). In Greek tragedy the hero's *hubris* brought him into conflict with the gods and caused his downfall. Word used by Aristotle to describe the tragic hero's overconfidence or pride which contributes to the downfall at the hands of fate.
గ్రీకు నాటకంలో ప్రధాన పాత్రలో కనిపించే అహం లేదా అతి నమ్మకం. ఇదే అతని పతనానికి హేతువు అని అరిస్టాటిల్ 'కావ్య శాస్త్రం'లో పేర్కొన్నాడు.

**humanism** మానవీయ ప్రవృత్తి, మానవీయత, మానవీయతా వాదం

Any system of thought or action in which human values, interests and dignity are held dominant. Historically, humanism was a Renaissance doctrine (14th c.). It argues that man was indeed at the centre of the universe.
మానవతా విలువలు, మనిషి ఇష్టానిష్టాలు, గౌరవప్రపత్తులు – వీటికి ప్రాధాన్యతనిచ్చే ఏ భావ వాదాన్నయినా 'మానవతావాదం' అంటారు. పునరుత్థాన కాలంలో (14వ శతాబ్దంలో) చారిత్రక ప్రాధాన్యాన్ని సంతరించుకున్న మానవతావాదానికి మనిషే కేంద్రబిందువు.

**humanist drama** శైక్షిక నాటకం

Also called ***scholastic drama.*** Latin drama which was produced in humanist schools (16th and 17th centuries) in Central Europe with themes from the Bible and from Greek and Roman antiquity; mainly written with educational aims to give the pupils practice in the Latin language.
16, 17 శతాబ్దాలలో మధ్య ఐరోపా దేశాలలోని మత సంబంధమైన పాఠశాలలో ప్రదర్శించబడిన లాటిన్ నాటకం. ఇందులో బైబిల్ కథలు, గ్రీకు పురాణగాథలు నాటకీకరించబడ్డాయి. లాటిన్ భాషలో విద్యార్థులకు శిక్షణనివ్వడానికి గాను ప్రత్యేకంగా రాయబడిన నాటకాలు.

**humour** హాస్యం

The quality which illuminates some aspect of human nature by comic observation.
హాస్య ప్రవృత్తితో మానవ ప్రకృతిని పరిశీలించి నవ్వుకోవడం.

**humours** మనోగుణాలు

According to Renaissance medicine, there are four primary fluids in the human body - blood, phlegm, choler and melancholy that were responsible for the human temperament. A preponderance of one of the fluids produced a particular temperament. For example, too much blood made a person sanguine, etc. Ben Jonson used this theory in his comedy *Every Man in his Humour.* Such a comedy used two-dimensional characters with predominant traits.
పునరుత్థాన కాలం నాటి వైద్యశాస్త్రానుసారం మానవుడి శరీరం నాలుగు రకాల ద్రవాలతో కూడి వుంటుందట! అవి రక్తం, శ్లేష్మం, పైత్యం, వ్యాకులత. ఇవి మనిషి ప్రవర్తనని నియమిస్తాయని నమ్మేవారు. ఇందులో ఒక్కొక్క ద్రవం అధికంగా ఉంటే మానవ ప్రకృతి ఒక్కొక్కరకంగా ఉంటుంది. రక్తం భాగం ఎక్కువగా ఉంటే క్రూరుడని, శ్లేష్మ భాగం ఎక్కువ వుంటే మందబుద్ధిగాను, పైత్యం ఎక్కువైతే కోపిష్టిగాను, వ్యాకులత ఎక్కువైతే దుఃఖభాజనుడుగాను ఉంటారట. బెన్ జాన్సన్ అనే 16వ శతాబ్ది ఆంగ్ల నాటకకర్త ఈ నాలుగు రకాల మనుష్యులలోని అధిక ద్రవాలు (అంటే ప్రధాన మనోగుణాలు) ఆధారంగా వారివారి ప్రకృతులను చూపుతూ వారిని తన నాటకం "Every Man in his Humour" అనే నాటకంలో పాత్రలుగా చిత్రించాడు. ఈ ద్రవాల సమాన కలయిక సంపూర్ణ మానవ స్వభావానికి దారితీస్తుందని చూపే ఈ నాటకంలో ఆయా మనోగుణాలను ప్రతీకలుగా చిత్రించాడు. ఆ తరువాత యీ సిద్ధాంతం ఆధారంగా రాయబడిన నాటకాలకు వైపరీత్య మనోగుణ ప్రధాన హాస్య నాటకాలు (Comedy of Humours) అనే పేరు స్థిరపడ్డది.

**humours, comedy of** మనోగుణ ప్రధాన హాస్య నాటకం

See ***comedy of humours.***

# I

**identification** తాదాత్మ్యత, లీనత

The term is used in two different contexts in theatre activity:

1. To denote the merging of the actor's personality with that of the character he is portraying;
2. The tendency on the part of the spectator to identify himself with the feelings and actions of the protagonist on the stage.

నాటకరంగంలో ఈ పదాన్ని రెండు సందర్భాలలో వాడడం జరుగుతున్నది.

1. నటుడు తాను నటిస్తున్న పాత్రతో – అంటే ఆ అనుభూతితో పూర్తిగా తాదాత్మ్యం చెందడం. ఈ అర్థంలో తాదాత్మీకరణను స్టానిస్లావిస్కీ తన నటశిక్షణా విధానంలో వాడుకున్నాడు. ఆయన నటుడి లీనతను, దాని అవసరాన్ని గురించి వాదిస్తూ, ఆయన శిష్యుడు వాక్‌టాన్‌గోవ్, ఇతర ప్రముఖ దర్శకులు మేయర్ హోల్డ్, బ్రెష్ట్‌లు మాత్రం నటుడు పాత్రతో తాదాత్మ్యం చెందకూడదన్నారు. అంటే నటుడు పాత్రలో అంతర్గత భావోద్వేగాలను స్వంతం చేసుకోవడం ఎంత ముఖ్యమో, ఆ పాత్రను విమర్శనాత్మకంగా విశ్లేషించుకోవడం కూడా అంతే అవసరమని వారి అభిప్రాయం.

2. ఇక రెండవ అర్థంలో ప్రేక్షకుడు నటుడితో తాదాత్మ్యం చెందడం. తాను చూస్తున్న ప్రధాన పాత్ర మాటలతోను, చేతలతోను, ఉద్వేగ ప్రకటనతోను ప్రేక్షకుడు తన్మయుడై, తల్లీనతను చెందే స్థితి. ఈ స్థితి నాటక ప్రదర్శనకు ఉండే ప్రాథమిక లక్షణం; ప్రాథమిక లక్ష్యం కూడా. కాని బ్రెష్ట్ అటువంటి తాదాత్మ్యతను విమర్శిస్తూ అది భ్రమాత్మక నాటకరంగ లక్షణమనీ, అటువంటి నాటకీయ భ్రమలో ప్రేక్షకుడు కొట్టుకొనిపోకూడదని, నాటకాన్ని, తన పాత్రను పరాశ్రయ పద్ధతిలో విమర్శనాత్మకంగా చూడాలని, అప్పుడే సంఘంలో వ్యక్తిగా నాటక వస్తువును విమర్శనాత్మకంగా విశ్లేషించగలడని, దానిని సంపూర్ణ తాదాత్మ్యత అడ్డుకుంటుందనీ, అందువల్ల అనేక పద్ధతుల ద్వారా ఆ తాదాత్మ్యతను నివారించాలని పేర్కొన్నాడు.

**if** అయితే

See ***magic if.***

**illumination** దీపనం, వెలుగు, దీపన విధానం

1. Strictly, it is the density of the luminous flex on a surface.
2. Light thrown on the stage.
3. The science or technique of lighting the stage. Hence *Stage Illumination.*

1. ఒక ఉపరితలం మీద పడే కాంతి సాంద్రత. దానిని 'ఫుట్ కాండిల్స్'లో కొలుస్తారు.
2. మామూలుగా అందరూ వాడే అర్థంలో 'రంగస్థలం మీద ప్రసరించే కాంతి'.
3. రంగస్థల దీపన విధానం; మామూలుగా రంగస్థల దీపనానికి సంక్షిప్తంగా వాడబడే పదం.

**illusion** భ్రమ, ఆభాస, భ్రాంతి

A method which creates the illusion of reality on the stage, to simulate real life; ignoring the theatrical conventions.

భ్రమాత్మక వాస్తవికతను రంగస్థలం మీద సృష్టించే పద్ధతి. నిజజీవితాన్ని ప్రతిబింబిస్తూ, శైలీకృత, నాట్య నియమాల జోలికి పోకుండా వాస్తవికతను రంగస్థలం మీద సృష్టించాలనే విధానం.

**illusionism** భ్రమాత్మక వాదం, భ్రాంతి వాదం

A term used in dramatic criticism to describe the theatre of the bourgeois period, c. 1750-1910, which aimed at creating maximum illusion of reality on the stage. The contrary tendency is termed as 'anti-illusionistic theatre', which underlines the unreality of the stage, does not want to deceive the public about the fact that they are watching a fictitious event, and delights in the artificiality of the performance.

1750–1910 మధ్యకాలంలో యూరోప్‌లో ప్రచలితమైన నాటకరంగ వాదం. నాటకంలో భ్రమలను సృష్టించగల శక్తిని భ్రమాత్మకత అంటారు. ముఖ్యంగా మధ్యతరగతి నాటకం ప్రచలితంగా వున్న ఈ దశలో రంగస్థల ప్రదర్శనలను పూర్తి భ్రమాత్మకంగా వుండే పద్ధతిలో మలచి "వాస్తవిక భ్రమ"ను సృష్టించే ప్రయత్నం చేశారు దర్శకులు. దీనికి ప్రతిగా వచ్చిన వాదమే "భ్రమాత్మక వ్యతిరేకవాదం" (యాంటీ ఇల్యూజనిజం). ఈ వాదం దృష్ట్యా నాటకం వస్తుతః భ్రమ సమన్వితమని, ప్రేక్షకులకు పూర్తి వాస్తవికతను చూపుతున్నామని మోసం చేయకూడదని, తాము చూస్తున్నది నిజంలా కనిపించే భ్రమ అని, నాటకంలో వుండే ఈ భ్రమాత్మకతే దాని ఆకర్షణకు కారణమని చెబుతుంది.

**illusion of reality** వాస్తవిక భ్రమ

The audience's acceptance of story, people and setting as a real experience involving real people in a real environment.

కల్పితకథలను, పాత్రల్ని, దృశ్యాల్ని నిజం అనుకునే ప్రేక్షకుల భావన.

**illusionistic theatre** భ్రమాత్మక నాటకరంగం, వాస్తవిక నాటకరంగం

Any theatre whose action, characters, language and mise-en-scene seek to match the audience's idea of actual experience.

నాటకంలో చూచే దృశ్యాలు, నటన, సంభాషణలు అన్నీ ప్రేక్షకుల యధార్థ అనుభవాన్ని పోలివుండే వాస్తవిక నాటకరంగం.

**imagery** భావచిత్రీకరణ, భావచిత్రాలు

Term for any expression, reference or allusion that appeals to the senses, such as colours, sounds, odours, visual descriptions. Also a collective term for images or a pattern of images in a literary work.

పంచేంద్రియ అనుభవాలకు లోనయ్యే రంగులు, శబ్దాలు, వాసనలు, దృశ్య చిత్రాలు మొదలైనవాని అభివ్యక్తి. గొప్ప నాటకాల భాషలో అంతర్లీనంగా ఉండే భావ చిత్రాల బలిమి. ఈ భావచిత్రాలు కావ్యత్వాన్ని కలిగి వుండడం వలన నాటకీయ భావాన్ని ఎక్కువ సునిశితం చేస్తాయి. ఉదా॥ షేక్స్‌పియర్ 'కింగ్‌లియర్' నాటకంలో జంతువులకు సంబంధించిన భావ చిత్రాలు (animal imagery) ఏవిధంగా ఆ నాటకంలోని పాత్రల మనోధర్మాలను ప్రతిబింబిస్తాయో తెలుసుకోవచ్చు.

**imagination** భావన, భావనాశక్తి

The all-important tool for creativity in Stanislavskian system. The only way for an actor, according to him, is to negotiate with the given circumstances (who you are, where you are coming from, where you are going, etc.) is within his or her imagination.

స్టానిస్లావిస్కీ దృష్టిలో పూర్వ నిర్ణయ సందర్భాలను (అంటే తానెవరు, ఎందుకు వచ్చాడు ఇక్కడ నుంచి ఎక్కడకు వెళతాడు – వంటి సందర్భాలను) అర్థం చేసుకోవడంలో నటుడికి అక్కరకు వచ్చే ఏకైక సాధనం "భావన". దీనివలన నటుడు తన

నటనకు కావలసిన సాధన సంపత్తిని సమకూర్చుకుంటాడు. నటుడి సృజనాత్మకతను వెలికితీసుకొనివచ్చే మహత్తర సాధనం అతని భావనాశక్తి.

**imitation** అనుకరణ

Aristotle's word (***mimesis***) for the way in which drama presents men's actions. Imitation is not exact copying of reality so much as a plausible presentation of the way men behave.

నటన అనుకరణాత్మకం అనీ, నాటకకథ నిజజీవిత అనుకరణం అనీ అటు పాశ్చాత్య విమర్శకులు, యిటు భారతీయ ఆలంకారికులు – అందరూ ఆమోదించారు. అయితే అనుకరణ ఛాయాచిత్రానుకరణం వంటి యదార్థ అనుకరణం కాదని జీవిత అనుభవాల అనుకరణ అనీ అందరూ పేర్కొన్నారు. మానవులు వస్తుతః అనుకరణశీలురని, తాము మరొకరిలాగా వుంటే ఎలా వుంటుందోనన్న కుతూహలమే వారి అనుకరణశీలతకు కారణమని, నాటకం అటువంటి కుతూహలాన్ని సంతృప్తిపరచుకోవడమే – అని విమర్శకులు అంటారు.

**immediacy** తక్షణత

A sense of the action happening right now. This may be achieved through several means. In drama it is achieved by constant use of topical references, by a presentational playing style, by a sense of urgency in the tempo, or by a freshness in the entire look of the show.

నాటకకార్యం ఇప్పుడే జరుగుతున్నదన్న భావం. నాటకకథ ఎప్పుడు జరిగినదైనా నాటకకర్త ఉపయోగించే శైలి వల్ల, వర్తమాన భావజాలం వల్ల, కథాకథన పద్ధతి వల్ల తత్కాలతను సాధిస్తాడు. ప్రదర్శనలో నాటక గతివేగం పెంపొందించడం వల్ల ప్రదర్శనలో నాటకకార్యం ఇప్పుడే ఇక్కడే జరుగుతున్నదన్న భ్రమ కలిగిస్తుంది.

**implicit directions** అంతర్గత దర్శకత్వ సూచనలు

Stage directions implicit in the lines of the play.

నాటకపాఠ్యంలోని సంభాషణలలో అంతర్గతంగా ఇమిడి వున్న దర్శకత్వ సూచనలు.

**impersonation** రూపారోపము

Portraying a character on the stage. Also taking up the role of a person of the opposite sex. Hence *male impersonation* means women appearing as men and *female impersonation* is men appearing as women. At different times and needs of theatre, both types were prevalent at one time or the other.

ఒక నటుడు నాటకంలోని ఒక పాత్రగా రూపాంతరం చెందడం. అలాగే పురుషుడు స్త్రీ వేషాన్ని, స్త్రీ పురుష వేషాన్ని ధరించడం. అనాది నుంచి ప్రచలితంగా వున్న ఒక నాటక నియమం. స్త్రీలు మగవేషం వేస్తే పురుష రూపారోపం (male impersonation) అనీ, పురుషులు స్త్రీ వేషం వేస్తే స్త్రీ రూపారోపం (female impersonation) అనీ అంటారు.

**impresario** ప్రాయోగికుడు

A producer or agent involved in promoting productions and visits of theatrical companies, particularly in the field of musical or dance entertainment.

నృత్య నాటకాల ప్రయోక్త. ఈ మాటనుంచే నాటకరంగ ప్రయోక్తకు నాటక ప్రాయోగికుడు (theatrical impresario) అనే పేరు వచ్చింది.

**impressionism** భావస్థితి వాదం

A term derived from art history and applied to the trend toward atmospheric or mood theatre. The term is used to create, subjectively, a scene, a character by evoking sensory responses rather than by objectively recreating reality. The mood is often created with lighting and sound effects, the use of certain colours in the

set and costumes as well as in evocative music. The representative dramatist in the genre is Max Reinhardt of Germany.
ఇంద్రియ స్పందనల ద్వారా ఒక దృశ్యాన్ని కాని, పాత్రను గాని చిత్రించే ఆత్మాశ్రయ పద్ధతి. 1870 నుంచి 1910 వరకు ప్రచలితంగా వున్న సంప్రదాయ చిత్రలేఖన పరిభాష నుంచి గ్రహించబడిన ఈ పదం రంగస్థలం మీద దీపనం ద్వారాను, శబ్దచిత్రాల ద్వారాను, దృశ్యబంధంలోను, వేషభూషలలో ఉపయోగించే వర్ణాల ద్వారాను భావస్థితిని చిత్రించే ప్రయత్నం చేసింది. దీనికి ప్రాతినిధ్య నాటకకర్త జర్మన్ దేశానికి చెందిన మాక్స్ రీన్‌హార్ట్.

**impromptu** ఆశు

A French word which means 'unprepared, extempore, improvised'. Any move, dialogue or action which has not been rehearsed and is made without previous preparation. 'Impromptu' has a special tradition in French theatre.
పూర్వ ప్రయత్నం, పూర్వాభ్యాసాలు లేకుండా అప్పటికప్పుడు రంగస్థలం మీద చేసే కార్యకలాపాలు, చెప్పే సంభాషణలు. ఆశు నాటకాలకు ఫ్రెంచ్ నాటకరంగం ఒక ఒరవడిని సృష్టించింది.

**impromptu play** ఆశు ప్రదర్శన, సద్యో ప్రదర్శన

Stage performance without written dialogue, based only on briefly noted plot developement; the performers improvising the play.
నాటక పాఠం అంటూ లేకుండా నటుల సమయస్ఫూర్తి వల్ల ఆశు సంభాషణల ద్వారా నడిచే సద్యో ప్రదర్శన నాటకం.

**improvisation** ఆశునటన, సద్యోనటన

Making drama without the help of a script. Elimination of written dialogue and plot to create a role without rehearsal; in theatrical shorthand, 'improv'. Usually an exercise to open the performer's concept of character and situations.
నాటక పూర్వాభ్యాసాలలో నటుడు పాత్రలో ప్రవేశించడానికి అవరోధంగా నిలిచే అడ్డంకులను తొలగించడానికి దర్శకుడు అవలంబించే ఊహాజనిత, సమస్యాధిగమన నట శిక్షణారూపం ఇది. నటుడి లేదా నటుల భావనలోను, ప్రవర్తనలోను తాను ఆశించిన ఫలితాన్ని రాబట్టడానికి దర్శకుడు అవలంభించే వ్యూహం. ఇది మామూలుగా నటుల మానసిక, శారీరక అవరోధాలను తొలగించడానికి వాడే సాధనం. దీనికిగాను ఎన్నో అభ్యాసాలను రూపొందించడం జరిగింది. కొందరు దర్శకులు మొత్తం నాటకాన్ని ఇటువంటి ఆశు, సద్యఃస్ఫోరక సంఘటనల ద్వారాను, సామూహిక సాహచర్య ఫలంగాను రూపొందిచడం జరుగుతున్నది. ముఖ్యంగా నటశిక్షణా శిబిరాల్లోను, విద్యాలయ నాటక రంగాలలోను యీవిధంగా మొత్తం నాటకాన్ని ఆశునట, ఆశు సంఘటన స్ఫూర్తితో రూపొందిస్తారు. ఈవిధంగా తయారైన నాటకం 'ఆశు నాటకం"

**in** లోపలికి

Towards the centre of the stage.
రంగస్థలం మధ్యకు నడవమని నటుడికి దర్శకుడిచ్చే పిలుపు.

**incandescent light** అత్యుష్ణతాజనిత కాంతి

A light which is luminous by heat; one whose light is produced by heating something to a white heat, as a filament resisting an electric current in a glow-lamp, or a mantle heated by a flame.
బాగా వేడి చేయడం వల్ల జనించే కాంతి. తెల్లని కాంతి వచ్చేవరకు దేనినైనా వేడిచెయ్యడం – ఉదా॥ విద్యుత్తును నిరోధించే ఫిలమెంటు కాలి, తెల్లని కాంతినివ్వడం.

**incidental music** ఆనుషంగిక సంగీతం

Instrumental music played during the performance of a play. Unlike in operas and musical comedies inci-

dental music in plays is mostly thematic and sometimes bridges gaps. Thus it is music designed for dramatic performances, but not essential to the completeness of the dramatic piece itself.

నాటకాలలో వాడే వాద్య సంగీతం. కథానుగణంగా ఉంటూ, ఉద్వేగ సూచకమై ఉండే ఈ సంగీతానికి సంగీత నాటకాలలోను, సంగీత హాస్యనాటకాలలోను వాడే సంగీతానికి రెండు ముఖ్యమైన భేదాలున్నాయి. ఒకటి, నాటకాలలో ఈ సంగీతం అనుషంగికం; నాటక ప్రదర్శనల గుణాన్ని పెంచేదిగా ఉంటుంది. ఈ సంగీతం లేకపోయినా నాటకం దాని అంతట అది సంపూర్ణరచనగాను సంపూర్ణ ప్రదర్శనగాను ఉంటుంది. సంగీత నాటకాలలో సంగీతమే ముఖ్యం.

**inciting event** ప్రేరక సంఘటన

That event (in dramatic structure) which immediately follows the exposition and begins the rising action. A new character or news usually discrupts a stable situation, leading to climax.

Also called ***inciting incident.*** Also ***inciting force / moment.***

నాటక రచనలో వాడే పదం. నాటకంలో ప్రస్తావన అయిన వెంటనే ఏ సంఘటన నాటకంలోని కార్యారోహణానికి ఉపయోగపడుతుందో దానిని ప్రేరక సంఘటన అంటారు. ఆ సంఘటనకు ప్రేరకమైన వ్యక్తి లేదా భావం ప్రేరకశక్తి (inciting force). అవిధంగా ప్రేరకమైన క్షణాన్ని 'ప్రేరకక్షణం' (inciting moment) అంటారు.

**induction** ప్రవేశిక

An expository first portion of a dramatic work.

ఒక నాటకంలో విషయ వివరణకు ఉపయోగించే పూర్వభాగం; ప్రస్తావన.

**inflexion (inflection)** స్వర విపర్యయం

The variation in the pitch of an actor's voice as he reveals emotion. It also refers to a change in the form of a work to express different grammatical uses.

నాటకానికి సంబంధించినంతవరకు స్వరభేదం చేత ఉద్వేగ ప్రకటన చేయడం. ఈ మాటకు 'వక్రీకరణం' అని అసలు అర్థం. వ్యాకరణంలో ఒక పదానికి మరొక ప్రత్యయాన్ని కలిపి వేరొక పదంగా రూపొందించడం. మన పరిభాషలో "విభక్తి". స్వరాన్ని హెచ్చించడం, తగ్గించడం ద్వారా నాటక అంతరార్థంలో మార్పులను సూచించడం. ఈ పదానికి నాట్యశాస్త్రంలో వాడిన 'కాకువు'ను సమానార్థకంగా చెబుతారు.

**ingenue** యువనటి

The actress who plays young, female, love-interest roles; cf. Juliet in Romeo and Juliet.

యువతి పాత్రల్ని, ప్రేమ పాత్రల్ని ధరించే యువనటి.

**initial incident** ప్రారంభ సన్నివేశం

In a dramatic plot, the incident which first alters the initial situation.

నాటకంలో ప్రస్తావన తరువాత నాటకకార్యాన్ని ప్రారంభించే సన్నివేశం. నాటక ప్రారంభంలో ఉన్న స్థితిగతుల్ని ఈ సన్నివేశం మార్చడానికి దోహదపడుతుంది.

**inner proscenium** ఆంతర రంగముఖ ద్వారము

See ***false proscenium border.***

**inner stage** ఆంతర రంగస్థలం

A room at the inner end of the platform in an Elizabethan playhouse, used for discourses and intimate scenes. Also called ***the study.***

ఎలిజబెత్ రాణి కాలం నాటి నాటకాలలో ప్రధాన వేదికా రంగస్థలానికి వెనకగా కేవలం తెరలతో అమర్చిన ఒక ప్రత్యేక రంగక్షేత్రం. ఈ రంగక్షేత్రాన్ని ప్రేమ సన్నివేశాలను చూపడానికి ఉపయోగించేవారు.

**inset** ఆంతర దృశ్యబంధం

A scene, or a small scenic piece, placed inside another for rapid scene-shifting.

త్వరగా రంగాన్ని మార్చి మరో రంగాన్ని చూపడానికి అనువుగా ఒక రంగంలోకాని, ఒక దృశ్యంలోకాని మరొక దృశ్యబంధాన్ని అమర్చడం; అలా అమర్చిన దృశ్యబంధం.

**intellectual drama** బౌద్ధిక నాటకం

Drama relating to ideas that involve careful thinking and mental effort. Also used, in some qurters, as a derogatory term to suggest a play's high-flown language and philosophical debate.

ఆలోచనకు పదును పెట్టవలసిన మానసిక ప్రయత్నం, దానికి అవసరమైన సంభాషణా నైశిత్యం. భావగర్భితమైన వాక్యసరళి ఉండే నాటకం. దీనిని కొందరు నిరసనపదంగా కూడా వాడతారు. అర్థం కాని భాష, శైలి ఉండి, వేదాంత లేదా శాస్త్రపరమైన చర్చే ప్రధానంగా గల నాటకాన్ని కేవలం బౌద్ధిక నాటకమంటారు.

**intensity** సాంద్రత

The power of a light source, which is measured in candles.

ఒక దీపకాంతికి ఉండే ప్రజ్వలన శక్తి. దీనిని 'కాండిల్స్' లో కొలుస్తారు. ఒక బల్బును 60 కాండిల్స్, 100 కాండిల్స్ అనడం ఆ బల్బు యిచ్చే శక్తిని కొలవడమే.

**intension** ఉద్దేశ్యం, ధ్యేయం

The character's real reason for being in the scene regardless of dialogue.

ఒక రంగంలో ఒక నటుడి ధ్యేయం. ఏం సాధించాలో, ఏ కార్యకలాపాలు చేయాలో నిర్దేశించే నటుడి నాటక కార్యగతి విధానానికి సూచకమైన పదం. ఒక సన్నివేశంలో ఒక పాత్ర ఉండడానికిగల అసలైన కారణం. ప్రతి నటుడు తన పాత్ర చిత్రణలో "ఈ రంగంలో తన అస్థిత్వానికి అర్థం ఏమిటి?" అని ప్రశ్నించుకోవడం. పాత్ర చిత్రణలో అనుసరించవలసిన నట విధానానికి మూలభూతమైన ప్రశ్న.

**interior dialogue** స్వగత భాషణం

A modern counterpart of both the soliloquy and the aside but too fragmentary and generally too long to be either. Essentially a device borrowed from the "stream-of-consciousness" technique as used by James Joyce and other novelists.

అటు స్వగతానికి యిటు సంభాషణకి మధ్యస్థంగా ఉండే యీ రకం భాషణం మనస్తత్వ శాస్త్రంలోని "స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్" ప్రభావంతో వచ్చింది. ప్రతి పాత్ర తానుపైకి చెప్పే సంభాషణలతో పాటు ఆ సన్నివేశాన్ని గురించి తాను నిజంగా ఏం అనుకుంటున్నాడో దానిని స్వగతంలో చెప్పుకునే ద్వంద్వం భాషణం. యూజీన్ ఓనీల్ రాసిన "స్ట్రేంజ్ ఇంటర్‌లూడ్" నాటకం ఆసాంతం యిలా రాయబడ్డది.

**interior monologue** ఆంతర స్వగతం, ఆంతర స్వగత భాషణం

A from of writing which represents the inner thoughts of a character. It records the internal, emotional experience of an individual, flowing through the character mind. Based on the "stream of consciousness" technique, it is evidenced in Eugene O'Neill's plays.

మానసిక శాస్త్ర పద్ధతులు ఆధారంగా ఒక పాత్రలోని అంతర్గత భావాలను బహిరంగపరచే విధానం. పాత్ర భావోద్వేగాలను వెలువరించడానికి ఒక ఆధునిక పద్ధతి. జేమ్స్ జాయిస్ తన 'యూలిసిస్' అనే నవల ద్వారా ప్రఖ్యాతినార్జించి పెట్టిన మానసిక వ్యక్తీకరణ విధానం. నాటకాలలో ఈ రకమైన ఆంతర ఏకవ్యక్తి భాషణాన్ని వాడుకున్న వ్యక్తి యూజీన్ ఓనీల్.

**interiors** ఆంతర దృశ్యబంధాలు

Sets representing indoor scenes.

భవనం లోపలి దృశ్యాలను చూపే దృశ్యబంధం.

**interlude** విరామ వినోదిని, ప్రహసనిక

A short farce presented between the acts of a major play. A 16th c. practice.

16వ శతాబ్దంలో ఒక నాటకానికి మధ్యలో వినోదం అందించడానికి ఉద్దేశించిన చిన్న ప్రహసనం. ఆంగ్ల నాటకాలలో యిటువంటి 'ప్రహసనిక"లు రాసిన వారిలో ఆద్యుడు థామస్ హేవుడ్.

**intermedium** విరామ రూపకం

Originally an interlude in a comedy performance; developed into an independent drama with highly complex staging conventions.

మొదట హాస్య నాటకాల మధ్యలో విరామ రూపకంగా ప్రారంభమై రానురాను సంక్లిష్ట ప్రదర్శనా పద్ధతులతో స్వతంత్ర నాటక ప్రక్రియగా విస్తరించింది.

**intermezzo** హ్రస్వ ప్రదర్శన

A brief entertainment provided during an intermission. An ***entracte.***

ఇటలీ దేశంలో నాటక విరామ సమయంలో చూపించే హ్రస్వ హాస్య ప్రదర్శన.

**International Theatre Institute (ITI)** అంతర్జాతీయ నాటక సంస్థ

Central organization for the exchange of ideas, experiences and techniques of theatre, founded in 1947 under the auspices of UNESCO with headquarters in Paris. Each country has its own national ITI centre. The ITI publishes a bilingual magazine: *Le Theatre dans le Monde* (World Theatre), and has annual meetings held in different capital cities.

పారిస్‌లోని యునెస్కో ఆధ్వర్యంలో నాటకరంగ పురోగతికి, భావ సమన్వయానికి, కొత్త ప్రదర్శనా మార్గాలను ఆకళింపు చేసుకుని ప్రపంచ వ్యాప్తంగా యీ విషయాలను వివిధ దేశాలకు తెలియచెప్పి ఆయా దేశాల నాటక రంగ సంస్థలను అనుసంధానించడానికి 1947లో ఏర్పడిన సంస్థ. వార్షిక సమావేశాలు జరపడం, 'ప్రపంచ నాటకరంగం' (వరల్డ్ థియేటర్) అనే పత్రికను నడపడం ప్రధాన కార్యక్రమాలు.

**interpolation** కొత్త చేరిక, అంతఃక్షేపనం

A speech or piece of business added to a play by author or director after the completion of the script; a passage of ad-libbing by an actor.

ఒక నాటక భాషణానికి చేర్చిన కొత్త మాటలు లేదా నటుడు తన కార్యకలాపాలలో చేర్చిన కొత్త చేతలు; నటుడు తన పాత్రకు సొంతంగా చేర్చిన ఆశుభాషణం.

**interpretation** అంతరార్థ వ్యాఖ్యానం

To interpret is to explain the meaning or translate into familiar or intelligible terms. So interpretation is the act of interpreting; the representation of a dramatic part, performance of a piece of music, or the like, according to one's conception of it.

ఒక సృజనాత్మక రచన అర్థాన్ని విప్పి చెప్పడం వ్యాఖ్యానం. వారి వారి భావాలను అనుసరించి ఒక పాత్రను రంగస్థలం మీద చిత్రించడం, తగిన సంగీతాన్ని సమకూర్చడం వంటివి కూడా వ్యాఖ్యానాత్మకాలే!

**interval** విరామం

(American: Intermission) A period between acts or scenes sometimes labelled as act intermission.

నాటకం మధ్యలో ప్రేక్షకుల సౌకర్యార్థం యిచ్చే విరామం. అమెరికాలో 'ఇంటర్‌మిషన్' అని పిలవబడే ఈ పదానికి నాటకం

కొంత నడిచాక మధ్యలో ఇచ్చే 'విరామం' అని అర్థం. దీనినే 'అంక విరామం' అనడం కద్దు.

**intonation** స్వరభేదం

The musical inflection of the speaking voice.

సంభాషణలలో నటుడు తన ఆంతరంగిక భావాలను, ఉద్వేగాలను తెలియచేసేటప్పుడు ఉదాత్త, అనుదాత్తాలతో ఉపయోగించే స్వర భేదం.

**intrinsic idea** ఆంతర భావం, ఆంతరిక భావం

Meaning communicated by performance below the primary level of direct statement or apparent judgements contained in the action; the cultural attitudes reflected or rejected, often unconsciously by a playwright.

నాటక ప్రదర్శనలో పైకి కనిపించే సంభాషణలు, చేష్టలు కాక వాని వెనక దాగి వున్న అసలైన లోలోపల ఉండే భావం. నాటక కర్త వ్యక్తీకరించిన సాంస్కృతిక, సాంఘిక భావ సముదాయానికి సూచిక.

**iris** కనుపాప

A device within a lantern which allows a circular beam to be altered through a range of sizes.

దీపంలో ఒక వృత్తాకార సాధనం వాడడం ద్వారా వృత్త కాంతి పుంజాన్ని రంగస్థలం మీద ప్రసరింప చేస్తారు. ఆ సాధనాన్ని 'కనుపాప' అంటారు. అంటే గుండ్రంగా ఉండే కాంతిని వెదజల్లే సాధనం అని అర్థం.

**iron curtain** అగ్నిమాపక యవనిక

Same as ***fireproof curtain.***

**irony** వ్యంగ్యం, వక్రోక్తి

A figure of speech where the speaker says one thing but intends the opposite to be understood. Dramatic irony means the use of words which have inner significance not realized by the person who utters them. See also ***comic irony*** and ***tragic irony.***

ఒక నాటకంలో ఒక వ్యక్తి మాట్లాడే మాటలకు వ్యతిరేకార్థాన్ని స్ఫురింపజేసే ఒక శాబ్దిక విశేషం. నాటకీయ వ్యంగ్యం అంటే నాటకీయభాషణంలో పాత్ర చెప్పిన మాటలు అందుకు విరుద్ధమైన అర్థంలో ప్రేక్షకులు గ్రహించడం. ఒక రచయిత రాసిన మాటలు నేరుగా నటులకు తెలియకుండా ప్రేక్షకులకు మాత్రమే తెలియడం లేదా ఒక పాత్ర మాట్లాడిన మాటలు ప్రక్కనున్న మరొక పాత్రకు తెలియకుండా ప్రేక్షకులకు తెలియడం. ఈ రకమైన వ్యంగ్యాన్ని విషాద నాటకాలలో వాడితే విషాద వ్యంగ్యం (ట్రాజిక్ ఐరనీ) అని హాస్య నాటకాలలో వాడితే హాస్య వ్యంగ్యం (కామిక్ ఐరనీ) అని అంటారు. ఇటువంటి వ్యంగ్య భాషణం నాటక నైశిత్యానికి తోడ్పడుతుంది.

**irony, comic** హాస్య వ్యంగ్యం

See ***dramatic irony.***

**irony, dramatic** నాటకీయ వ్యంగం

See ***dramatic irony.***

**irony, tragic** విషాద వ్యంగ్యం

See ***dramatic irony.***

**itenerent troupe** సంచార నాటక సమాజం

Wandering acting companies, especially in 16th and 17th centuries who travelled on a wagon which served as the stage.

నిరంతరం ప్రయాణాలు చేస్తూ నాటక ప్రదర్శనలిచ్చే నటబృందం. 16, 17 శతాబ్దాలలో బాగా ప్రచారంలో వున్న యీ బృందాలు విస్తృతంగా పర్యటిస్తూ తాము ప్రయాణం చేస్తున్న బళ్లనే రంగస్థలాలుగా ఉపయోగించుకొనేవి.

# J

**jack** జాక్, ఊతకోల

A triangular brace that is hinged to a flat or set piece and is opened out to provide support or closed for storage.

ఒక చట్రానికి కాని, ఒక దృశ్య భాగానికి కాని అమర్చే ఒక త్రిభుజాకారపు ఊతకోల. ఆ దృశ్య వస్తువును దృఢంగా ఉంచడానికిగాని, జాగ్రత్తగా భద్రపరచడానికిగాని యీ ఊతకోలను చట్రాలకు బిగిస్తారు.

**Jacobean drama / theatre** జకోబియన్ నాటకం/జకోబియన్ నాటకరంగం

The English drama of the reign of James I (1603-1625) or, by extension, of a longer period usually upto 1642, until the theatres were closed. The Jacobean theatre was especially known for its revenge tragedy, a serious play whose plot is organized around the impulse for an otherwise good man to revenge himself on a villain for attrocities against his family.

1603–1625 మధ్యకాలంలో ఇంగ్లండుకు రాజయిన ఒకటవ జేమ్స్ కాలంలో ప్రచలితమైన నాటకం, నాటక ప్రదర్శనలు. కాని ఈ నాటక కాలాన్ని 1603 నుంచి నాటకశాలలు మూసివేయబడిన 1642 వరకు కూడా పరిగణిస్తారు. ఈ కాలంలో ప్రజాదరణ పొందిన నాటక ప్రక్రియలలో ముఖ్యమైనది "ప్రతీకార ప్రధాన విషాద నాటకం" (రివెంజ్ ట్రాజెడి). సహృదయుడైన ఒక వ్యక్తి తన కుటుంబానికి జరిగిన అన్యాయానికి పగ తీర్చుకోవడం ఈ నాటకాల కథా వస్తువు. జాన్ వెబ్‌స్టర్ రాసిన "ది డచెస్ ఆఫ్ మాల్ఫీ" ఈ కాలంలో వచ్చిన ప్రతీకార విషాద నాటకాలలో అతిముఖ్యమైనది.

**Jacobean revenge tragedy** జకోబియన్ ప్రతీకార ప్రధాన విషాద నాటకం

See ***revenge tragedy.***

**James-Lange effect** జేమ్స్ లాంగ్ సిద్ధాంతం, చేష్టాజనిత ఉద్వేగ సిద్ధాంతం

The theory developed by two psychologists, Fritz Lange and William James (Stanislavsky was familiar with this theory) which holds that emotion arises out of our recognition of some bodily condition which is itself a response to some situation. According to this theory, emotions do not motivate actions; on the other hand actions give rise to emotions.

ఫ్రిట్జ్ లాంగ్, విలియమ్ జేమ్స్ అనే ఇద్దరు మనస్తత్వ శాస్త్రవేత్తలు మానవ ఉద్వేగాలను గురించి చేసిన ఈ సిద్ధాంతం వారి పేరు మీదనే ప్రఖ్యాతి పొందింది. ఈ సిద్ధాంతం ప్రకారం ఉద్వేగం మనం పొందే ఒక శారీరక అనుభూతి ద్వారా మనసులో జనించే ఒక భావం. మనిషి చేష్టలను ఉద్వేగాలు ప్రేరేపించవనీ, చేష్టల వల్లనే ఉద్వేగాలు జనిస్తాయని ఈ సిద్ధాంతసారం. "ఒక వ్యక్తి ఒంటరి స్థలంలో ఒక పెద్దపులిని చూశాడు. వెంటనే వెనకకు తిరిగి పరిగెత్తడం మొదలుపెట్టాడు. బిక్కు బిక్కుమంటూ వెనక్కు తిరిగిచూస్తూ పరిగెత్తాడు. ఆయాసపడ్డాడు. ఇది పులిని చూసిన వెంటనే అతను చేసిన పని. ఈ చేష్టలను మానసికంగా బేరీజు వేసుకుని దానిని భయం అన్నాడు. అంతేగాని ముందు భయం పుట్టి తరువాత దానికి పర్యవసానమైన 'పరిగెత్తడం' అనే చేష్ట జనించదు." మానవ చేష్టల ఫలితం ఉద్వేగం అనే సిద్ధాంతం స్టానిస్లావిస్కీ నట సిద్ధాంతాలను ప్రభావితం చేసింది.

**jester** హాస్యగాడు, విదూషకుడు

A buffoon; a court fool.

రాజాస్థానాలలో ఉండే విదూషకుడు. నాటకాలలో అటువంటి పాత్ర. హాస్యగాడు.

**Jesuit drama** జెసూట్ మత నాటకం

Plays written and performed by pupils of various Jesuit colleges throughout Europe between 16th and 18th centuries. The Jesuit order, founded in 1534, realized the potential of drama in spreading religious propoganda and transformed it into an educational tool with a high moral tone and a combination of music, costumes, scenery, etc.

16–18 శతాబ్దాల మధ్య యూరప్‌లో జెసూట్ల (క్రైస్తవులలో ఒక వర్గం) కాలేజీలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రాసి ప్రదర్శించిన నాటకాలు. 1534లో స్థాపించబడ్డ 'జెసూట్ ఆర్డర్' మత ప్రచారానికి నాటకం ఒక ముఖ్య ఆయుధం అని గుర్తించి దానిని తమ పాఠశాలలో ప్రవేశపెట్టింది. నీతి గరపడం ముఖ్యవుద్దేశ్యంగా సంగీతం, ఆహార్యం, దృశ్య రచన మొదలయిన అన్ని అంగాల సమాహారంగా ఈ నాటకం ప్రచారంలోకి వచ్చింది. ఇది ముఖ్యంగా నైతిక నాటకం.

**jig** ప్రదర్శనానంతర నాట్య విభావరి

A song and dance routine, often with topical references, presented after a regular show in Elizabethan theatres.

ఎలిజబెత్ కాలం నాటి రంగస్థలం మీద నాటకం అయిపోయిన తరువాత సమకాలీన విషయాలను స్పృశిస్తూ ప్రదర్శించే నృత్య, సంగీత ప్రదర్శన.

**jigger** బిగింపు చెక్క

A wooden dutchman inserted between two hinged flats of a three-fold, which makes it possible to fold the three together so that they can be moved and stacked easily.

చట్రాలను గట్టిగా బంధించడానికి వాటిమధ్యలో ఉంచే బిగింపు చెక్క. రెండు చట్రాల మధ్యగా చెక్కను వుంచి ఒక కట్టగా కట్టి ఒకచోట భద్రపరచడం తేలిక – అనే దృష్టితో చట్రాలను కట్టకట్టే పద్ధతి.

**joker** హాస్యగాడు

Same as ***jester.***

**jog** ఐ–మూలచట్రం

A term used for the one-foot flat. Also it is used as a verb to denote such as treatment of setting up scenery as and when one flat of any size juts out at approximately a right angle to the perpendicular flat going upstage. Jogging the set includes a series of such setting up.

ఒక అడుగు ఎత్తు వున్న చిన్న చట్రం. రెండు చట్రాలకు మధ్యలో $90^0$లలో ఉంచే చిన్న చట్రం. దృశ్యబంధ నిర్మాణంలో వంపులను కూర్చడానికి ఈ ఐ–మూలచట్రాలు ఉపయోగపడతాయి.

**judge** న్యాయ నిర్ణేత, గుణ నిర్ణేత

See ***jury.***

**jump lines** దాటుడు సంభాషణలు

When the actor speaks one or more lines ahead. This jump often confuses other members of the cast and at times omits crucial information or an entrance cue.

ఒక నటుడు రెండు మూడు సంభాషణలను దాటవేసి ఆ తరువాత సంభాషణలను చెప్పడం. ఇటువంటి 'దాటుడు' ఇతర నటులను ఇబ్బందిపాలు చేస్తుంది. ఒక్కొక్కప్పుడు అత్యవసరమైన సమాచారాన్ని దాటవేయడంగాని, లేదా ఒక పాత్ర ప్రవేశానికి అవసరమయ్యే అందింపు సూచనను (క్యూ) దాటవేయడంగాని జరగవచ్చు.

**jury** న్యాయ నిర్ణాయక సంఘం

1. The group of judges appointed to adjudge the best of the performances, performer, etc.
2. A first night audience.

1. నాటక పోటీలకు నియమించబడిన న్యాయనిర్ణేతలు.
2. మొదటిరోజు ప్రేక్షకులు. నాటక ప్రదర్శన బాగోగులను గురించి నోటిమాటగా ఇతరులకు అందిస్తారు గనుక సామాన్య ప్రేక్షకులే నిజమైన న్యాయనిర్ణేతలు అనే అర్థంలో ఈ పదాన్ని ప్రేక్షకులకు కూడా వాడతారు.

**justification** సమర్థనీయత

Stanislavsky's word for an actor's total satisfaction regarding his sense of truth which should awaken a sense of faith in the reality of his sensations. The actor's complete satisfaction in having understood and masterd the imagined circumstances and owned them so that he will put life into the circumstances.

ఒక నటుడు పాత్రను నిర్వహించేటప్పుడు ఆ పాత్ర భౌగోళిక, మానసిక పరిస్థితులతో పూర్తిగా మమేకం అయిపోయేటట్లు తన భావాలను, ఉద్వేగాలను కూర్చుకోవడం. ఆ పరిస్థితులకు ప్రాణం పోసినప్పుడే పాత్రకు న్యాయం చేశానని నటుడు భావించాలి. ఇది స్టానస్లావిస్కీ సిద్ధాంతంలో కీలకమైన పదం. నటుడు తాను చూపే ఉద్వేగాల యెడ తనకు, ప్రేక్షకులకు నమ్మకం కలిగేవిధంగా తనలోని రుజుభావాన్ని పెంపొందించుకొని తన పాత్ర భావాలను, ఉద్వేగాలను సొంతం చేసుకున్నానన్న నిర్ధారణకు రావడం; ఇతరులకు ఆవిధంగా చూపడం.

**Juvenile character** యువపాత్ర

The character of a young man.

యువకుని పాత్ర; అటువంటి పాత్రను ధరించే పాత్రధారి.

**Juvenile lead** యువ నాయకుడు

Stock company term for the young actor who took the part of the lover and hero.

నాటకంలో నాయిక పాత్రధారిణికి ఎదురుగా నాయకపాత్రను ధరించే యువపాత్రధారి. లేదా అతడు ధరించే యువనాయక పాత్ర. ఈ మాట వృత్తినాటక కంపెనీలలో పనిచేసే పాత్రధారులకు వాడతారు.

# K

**Kabuki** కబూకీ

The most eclectic and theatrical of the major forms of Japanese theatre. It is a more popular form than the aristocratic *Noh* drama and uses live actors, unlike the puppet theater, or *Bunraku*. Nevertheless, it has borrowed freely from both of these forms, particularly the Bunraku. Roles of both sexes are performed by men in a highly theatrical, nonrealistic style. Kabuki combines music, dance, and dramatic scenes with an emphasis on colour and movement. The plays are long and episodic, composed of a series of loosely connected dramatic scenes which are often performed separately.

జపాన్ నాటక చరిత్రలో అత్యంత ఆదరణ పొందిన సంప్రదాయ నాటక ప్రక్రియ. పై తరగతికి చెందిన 'నో' నాటకం కన్నా ఎక్కువ ప్రాచుర్యం పొందింది. బున్‌రాకు వంటి బొమ్మలాటలలో మాదిరిగా కాకుండా నటులు ప్రదర్శించే నాటకం. అయితే ఈ రెండు ప్రక్రియలలోని లక్షణాలను – ముఖ్యంగా బున్‌రాకు లక్షణాలను తనలో యిముడ్చుకున్నది కబూకీ. వాస్తవికేతర నాటకీయ శైలిలో సాగే ఈ నాటకాలలో పురుషులే స్త్రీ వేషాలు కూడా ధరిస్తారు. సంగీతం, నృత్యం, నాటకీయ దృశ్యాలు ప్రాధాన్యం కల ఈ ప్రక్రియలో శైలీగత రంగచలనాలకి, వర్ణ వైవిధ్యం గల వేషధారణకి ఎక్కువ ప్రాముఖ్యం. నాటకం అనేక సంఘటనలతో నిండి నిర్మాణ సంక్లిష్టత లేని ఇతివృత్తంతో సుదీర్ఘంగా ఉంటుంది. ఈ సంఘటలను వేరుగా కూడా ప్రదర్శిస్తారు.

**key light** మూలదీపం

A light on an actor's face that appears to be coming from a source - a lantern, a fireplace, etc. - on stage, but which in fact is coming from conventional stage lighting instruments.

రంగస్థలం మీద నటుడిపై దీపకాంతి పడుతున్నప్పుడు – ప్రత్యేక ఫలితాల కోసం – అది ఏ లాంతరు నుంచో, చలి కాచుకునే నిప్పుల కొలిమిలో నుంచో వచ్చినట్లు కనిపించినా దానికి మూలదీపం మామూలు రంగస్థల దీపన పరికరాల నుంచే వస్తుంది. ఆవిధంగా వస్తున్న దీపకాంతి ఒక సమీప పరికరం నుంచి వస్తున్నట్లు కనిపించినా అసలు మూలం వేరొక కాంతి పరికరం. దానినే మూలకాంతి పరికరం లేదా మూలదీపం అంటారు.

**key stone** చెక్కముక్క

A small piece of profile board used to join a toggle bar to the stile of a flat.

రెండు చట్రాలను తాడుతో బిగించి కట్టడానికి వీలుగా గట్టిగా నిలవడానికి వాడే ఏటవాలు కొయ్యచెక్క.

**kill** పరిహరించు

To eliminate a piece of scenery or property from a set. In reference to light instruments, it means to turn the light off, either permanetly or temporarily.

నాటకంలో అక్కరలేని పదాలనుగాని, చేష్టలనుగాని, రంగపరికరాలనుగాని, కాంతిదీపాలనుగాని తాత్కాలికంగానో, శాశ్వతంగానో పరిహరించడం.

**kitchen-sink drama** వంటింటి నాటకం

Term applied by the press to characterize the plays using lower middle-class speech and locations which changed the accepted mode for English plays – particularly London West End drama after the success of Osborne's *Look Back in Anger* at the Royal Court Theatre in 1956. Up till then, successful commercial plays tended to be located in the main living-room (Drawing-Room Comedy) rather than in the less elegant locations.

ఈ పదాన్ని పత్రికల వాళ్లు 1956–80 మధ్య కాలంలో వచ్చిన ఒక రకం నాటకాలకు వాడడంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. 1956లో ఆస్‌బర్న్ రాసిన "లుక్ బాక్ ఇన్ యాంగర్" విజయంతో యిటువంటి నాటకాలకు ప్రాముఖ్యం వచ్చింది. లండన్‌లోని వెస్ట్ ఎండ్ నాటకాలకు విరుద్ధంగా కింది–మధ్య తరగతివారి (లోవర్ మిడిల్ క్లాస్) జీవితాన్ని, వారి భాషా విశేషాలను, వారి అలవాట్లను ప్రతిబింబించే నాటకం. అంతవరకు వున్న ముందుగది హాస్యనాటకాల (డ్రాయింగ్ రూమ్ కామెడీ) కి భిన్నంగా ఈ నాటకాలు ప్రారంభం అయ్యాయి. వెస్కర్, పింటర్, కాప్స్, ఓవెన్, ఆర్డెన్ వంటి అనేక ఆధునిక ఆంగ్ల రచయితలు యిటువంటి రచనలు చేశారు.

# L

**L. (left)** ఎడమ, వామ

Abbreviation of Left, i.e. stage left. Left means actor's left and spectator's right. This abbreviation is used as a stage direction. Other abbreviations for stage right and centre stage are also used similarly. See ***stage geography.***

రంగస్థలానికి ఎడమవైపున ఉన్న భాగం. ఈ కుడి ఎడమల విభజనను ప్రేక్షకుల దృష్ట్యా కాకుండా నటుల దృష్ట్యా సూచిస్తారు. నటుడికి ఎడమవైపున అంటే ప్రేక్షకులకు కుడివైపున ఉన్న భాగాన్ని రంగస్థల వామభాగం అని, ప్రేక్షకులకు ఎడమవైపున ఉన్న భాగాన్ని రంగస్థల కుడిభాగమని అర్థం చేసుకోవాలి.

**L.c. (left-centre)** ఎడమ మధ్య

See ***stage geography.***

**ladder** నిచ్చెన

1. Any common ladder used on the stage.
2. A ladder-like pipe device used for hanging lights.

1. మామూలుగా రంగస్థల అవసరాలకోసం వాడే నిచ్చెన.
2. దీపాలను అమర్చడానికి ఉపయోగించే నిచ్చెన ఆకారంలో ఉండే పైపులు.

**La Mama** "లా మామా"

Originally 'Cafe La Mama', an avant-garde theatre founded in New York in 1962, by Ellen Stewart. Its main function was to enable young playwrights to see their plays for a few performances in inexpensive productions. It became the La Mama Experimental Theatre Club. Many important avant-garde playwrights achieved their first performances and recognition owing to the courage and intuitive feeling for talent which is Ellen Stewart's outstanding gift.

న్యూయార్కులోని ప్రఖ్యాత ప్రగతిగామి నాటకసంస్థ. మొదట "కెఫె లా మామా"గా ప్రసిద్ధిచెందింది. 1962లో ఎలెన్ స్టెవార్ట్ అనే నాటకాభిలాషి ఈ సంస్థను న్యూయార్క్‌లో ప్రారంభించింది. నాటక ప్రయోగం వ్యాపారంగా మారిన న్యూయార్క్ నగరంలో ప్రతి నాటకకర్త తన నాటకాలను ఎక్కువ పెట్టుబడి పెట్టనక్కరలేకుండా ప్రదర్శించుకోవడానికి సహకరించడం ఈ సంస్థ లక్ష్యం. ఆ తరువాత "లా మామా ప్రయోగ సంస్థ"గా మారి న్యూయార్కులోని ఈస్ట్ విలేజ్ నాల్గవ వీధిలో తన విశిష్టమైన ప్రయోగ కార్యక్రమాలను కొనసాగించింది. నెటాలియన్ ఇటాలీ, శ్యామ్యూల్ షెపర్డ్, రేచల్ ఓవెన్ వంటి ప్రఖ్యాత అమెరికన్ నాటకకర్తలు చాలమంది తమ తొలిప్రదర్శనలను లా మామాలో ప్రదర్శించినవారే. ఈ సంస్థ యూరప్‌లోని పలు నగరాలలో కూడా తన ప్రదర్శనలను ఇచ్చి ప్రఖ్యాత ప్రయోగసంస్థగా పేరు తెచ్చుకొన్నది.

**lamp** దీపం

A unit of lighting equipment. A general term used for a single electric light bulb. Lamps used in theatres vary from 50 watts for the footlights to 5000 watts in the larger spotlights.

కాంతిని ప్రసరింపచేసే దీప పరికరం. 50 వ్యాట్స్ నుంచి 5000ల వ్యాట్స్ వరకు ఉండే వివిధ దీపపరికరాలను రంగస్థలం మీద ఆయా అవసరాలకుగాను వాడడం జరుగుతున్నది. పూర్వం దీనినే 'లైట్' అని, 'ల్యాంటర్న్' అనే పిలిచేవారు.

**lampoon`** హేళన నాటకం

A coarse, usually short, satire attacking an individual.

వ్యంగ్య ప్రధానంగా, ఒక వ్యక్తిని అవహేళన చేయడానికి ఉద్దేశించిన నాటకం. ఫ్రెంచి భాషలో ఈ మాటకు "తాగుదాం, రండి" అని అర్థం. మద్యం పుచ్చుకునే సమయంలో ఒకరినొకరు అవహేళన చేసుకోవడం పరిపాటి అనే దృష్టితో ఈ రకం హ్రస్వ నాటకాలకు ఈ పేరు వచ్చింది.

**lantern** దీపం

Same as ***lamp.***

**lash cleat** బిగింపు కొక్కెం

The steel cleat attached to the stile of a flat to accommodate the lash line. Also *lash line cleat.*

చట్రం చెక్కను మరో చట్రం చెక్కతో కలిపి కట్టడానికి వీలుగా చట్రం చెక్కల మీద బిగించే సీల.

**lash line** బిగింపు తాడు

The piece of a sash cord used to lash one flat to another - usually at a corner of the set.

చట్రం చెక్కను మరో చట్రానికి తాడుతో కట్టడానికి వీలుగా చెయ్యడం.

**late comers** ఆలస్య ప్రేక్షకులు

Spectators who come to see a play after it has started. In many of the professional theatre performances such late comers are not allowed to come into the theatre until the house lights are on.

నాటకం మొదలుపెట్టిన తరువాత వచ్చిన ప్రేక్షకులు. వృత్తినాటక ప్రదర్శనలలో (ముఖ్యంగా టిక్కెట్లు పెట్టి ఆడే నాటకాలలో) నాటకం విరామంలో తప్ప ఆలస్య ప్రేక్షకులు నాటకశాల ప్రవేశానికి అనర్హులు. సకాలానికి వచ్చిన ప్రేక్షకులకు ఇబ్బంది కలగచేయడానికి యాజమాన్యం సహేతుక విముఖతే దీనికి కారణం.

**lay out** దీపన రేఖాచిత్రం

The distribution of the various pieces of electrical equipment for a particular production laid out in working drawing and specifications.

నాటక ప్రదర్శనలో ఉన్న ఒక విభాగాన్ని (ముఖ్యంగా దీపన విధానాన్ని) రేఖాచిత్ర సహితంగా చూపడం. ఉదా॥ దీపన రేఖాచిత్రం (light layout), రేఖా చిత్రపటం (layout sheet), మొదలైనవి.

**lazzi** హాస్యచేష్ట

Theatrical turn or trick, name for any piece of comic business, usually interpolated impromptu in a *commedia dell' arte.*

నాటకంలో ఆశువుగా ప్రవేశపెట్టబడిన హాస్యచేష్ట. ముఖ్యంగా ఇటలీలో కమీడియా డెల్ ఆర్టె నాటకాలలో నటులు అప్పటికప్పుడు అప్రయత్నంగా చేసే ఆశు కార్యకలాపాలు.

**lead** నాయకపాత్ర

The principal role in a play, or the actor or actress playing the role.

నాటకంలో ప్రధానపాత్ర; ఆ పాత్రను ధరించే నటుడు. దీనినుంచే lead man, lead woman అనే పేర్లు వచ్చాయి.

**left** ఎడమ, వామ

See **L.** and ***stage left.***

**leg drop** అంచుతెర, పార్శ్వ యవనిక/పార్శ్వ దృశ్యచిత్రం

1. A narrow drop hung from a batten, used for masking, in place of wings on the side of the stage.
2. A narrow flat, or strip of canvas or other cloth, hung vertically from a border to the stage floor, usually simulting a tree trunk or column; often used in a pair to mask the side of the stage, British *leg, leg cloth.*

1. పక్క తెరలకు బదులుగా వెనకనున్న నేపథ్యాన్ని కనిపించకుండా చెయ్యడానికి అడ్డదండెం నుంచి వేళ్ళాడదీసిన ఒక గుడ్డ తెర.

2. రంగతోరణం నుంచి రంగస్థలం వరకు కిందికి వ్రేలాడకట్టిన సన్నని చిత్రం లేదా కాన్వాసు గుడ్డ. ఒక చెట్టు మొదలునో, స్థంభాన్నో చూపిస్తూ తయారుచేసిన చిత్రం. ఒక్కొక్కప్పుడు రంగస్థలం రెండు పక్కలను ఆచ్ఛాదన చేస్తూ కప్పివుంచడానికి కూడా ఈ పాదపచిత్రాలను వాడతారు.

**legitimate drama / theatre** 'అసలు సిసలు' నాటకం/నాటకరంగం, పారంపర్య నాటకం/ నాటకరంగం

Phrase used in England and the US to denote traditional drama with spoken dialogue in contrast to musical comedy, revue, music hall opera, etc. It arose in the 18th century when only two London theatres, Covent Garden and Drury Lane, were licensed to perform plays in the true sense of the word; and when, in order to circumvent this law, theatres devoted to musical forms and mime sprang up. These were the unlicensed theatres whose fare was 'illegitimate' drama. Legitimate drama is sometimes abbreviated to 'legit' drama.

సంగీత నాటకాలకు, సంగీత హాస్యనాటకాలకు చౌచౌ ప్రదర్శనలకు భిన్నంగా పారంపర్యంగా వస్తున్న సంభాషణా ప్రధానమైన నాటకాలు. 18వ శతాబ్దంలో ఇంగ్లండు, అమెరికాలలో సంగీతంతో కూడిన నాటకాలు ఎక్కువ కావడంతో వాటి నుంచి అసలు సిసలు నాటకాన్ని వేరు చేయడానికి వాడిన పదం. నాటకాలు ప్రదర్శించడానికి మాత్రమే ప్రభుత్వ అనుమతిని పొందవలసిన రోజుల్లో మైమ్, సంగీత నాటకాలను ప్రదర్శిస్తూ చట్టాన్ని పక్కదోవన పట్టించే నాటకశాలలు బయలుదేరడంతో, లండన్‌లోని కనెంట్ గార్డెన్, డ్రరీలేన్ నాటకశాలలు మాత్రమే తాము తేలికపాటి నాటకాలను ప్రదర్శించడం లేదని, అసలు సిసలైన పరంపరానుగతంగా వస్తున్న పద్ధతిలోనే నాటకాలను ప్రదర్శిస్తున్నామని చెప్పుకోవడం వల్ల సంప్రదాయసిద్ధమైన నాటకానికి ఆ రోజుల్లో ఈ పేరు రూఢి అయింది.

**legs** పార్శ్వ దృశ్యచిత్రం/యవనిక, అంచుతెర

See ***leg drop***

**leitmotif (leit motiv)** ముఖ్య/ప్రధాన ప్రేరణ

From the German meaning "leading motive". In musical drama, especially that of Richard Wagner, a musical theme that recurs with the appearance of a character or situation. In non-musical drama, a leitmotif is the repetition of a word, a phrase or an image that reflects the central idea of the play.

జర్మన్ భాషలో ఈ మాటకు అర్థం "ముఖ్యహేతువు / ముఖ్యప్రేరణ" అని. సంగీత నాటకాలలో – ముఖ్యంగా రిచర్డ్ వాగ్నర్ నాటకాలలో ఒక పాత్రో, ఒక సన్నివేశమో వచ్చినప్పుడు తిరిగితిరిగి వినిపించే ఒక సంగీత ప్రాతిపదిక. సంగీత ప్రసక్తిలేని

నాటకాలలో ఒక ప్రముఖ పాత్రగాని, ఒక పదబంధంగాని, ఒక భావచిత్రంగాని ఈవిధంగా ప్రధాన ప్రేరణగా వాడబడుతుంది.

**lenaea** లేనియా, వసంతకాల నాటకోత్సవం

(Gk *Lenaia*). Annual Athenian festival in honour of Dionysus in January-February, celebrated since 450 BC; marked by processions and dramatic competitions.

జనవరి, ఫిబ్రవరి మాసాలలో జరిగే డయోనిసస్ ఉత్సవాలు. ఏథెన్స్‌లో ఈ ఉత్సవాలు క్రీ.పూ. 450 నుంచి జరుగుతూ ఉండేవి.

**lens** లెన్స్, కటకం

An optical glass that is used to gather or disperse by refraction rays of light that pass through it; an essential element of a spotlight. Also see ***fresnels.***

ఒక దీపం నుంచి వచ్చే కాంతి రేఖల్ని విస్తృతంగా చూపడానికి ఉపయోగించే గాజుపలక లేదా కటకం. ఇది ఒక పక్క అర్ధచంద్రాకారంలోను (curved), రెండో పక్క సమతలం (flat) గాను ఉండి, దీపంలో అమర్చబడి వుంటుంది. ఇటువంటి కటకాలు గురిదీపాలలో అమర్చబడి ఉంటాయి.

**level (s)** ఉత్థాన స్థలాలు, ఉత్థానం

1. Raised areas on stage used for acting.
2. The actor's vertical ralationship to the stage such as lying on the stage floor, sitting on the floor, sitting in a chair, etc.
3. Indicates intensity or volume of light or sound.

1. ఒకే సమతల వేదిక (flat area) మీద కాకుండా, నటుల అభినయ ప్రక్షేపానికి (projection) అనువుగా రంగస్థలం మీద ఏర్పాటుచేసిన విభిన్న తలాలు.

2. నటుడు రంగస్థలం మీద ఉన్నప్పుడు అతనికి, రంగక్షేత్రానికి ఉండే సంబంధాన్ని నిర్వచించే పదం. నటుడు కూర్చుని, పడుకొని, నిలబడి వున్నప్పుడు అతనికి ఇతర నటులకు ఉండే సమతూకాన్ని కూడా ఈ పదం నిర్వచిస్తుంది. ఈ రెండూ దర్శకుని భావనాపరిధిలోనివి.

3. కాంతి, లేదా శబ్దం – వీటి ప్రక్షేపంలో పాటించవలసిన ఎక్కువ తక్కువలు. ఎక్కడ ఎక్కువ కాంతి, ఎక్కువ శబ్ద చాలనం ఉండాలి – అని నిర్ణయిస్తున్నప్పుడు వాడే పదం.

**libretto** గేయ పాఠ్యం

The text of a musical comedy, or other dramatic piece chiefly composed of sung dialogue.

ఒక నాటకంలోగాని, ముఖ్యంగా సంగీత నాటకంలో పాడడానికి ఉద్దేశించబడిన గేయ సంభాషణలు, పాటలు. అవి పొందుపరచిన పుస్తకాన్ని కూడా 'లిబ్రటో' అనే అంటారు.

**licence** లైసెన్స్, అనుమతి

An official authorization sometimes required for the operation of a theatre or the production of a particular dramatic piece.

ఒక నాటకశాలను నడపడానికి గాని, ఒక నాటకాన్ని ప్రదర్శించడానికిగాని అవసరమైన ప్రభుత్వ ఆమోదముద్ర.

**light** దీపం, దీపనం, కాంతి ప్రసరణం, కాంతి ప్రసరణం చేయు

1. To illuminate; also ***illumination***.
2. Short for ***lighting unit.***

1. నాటకంలో రంగస్థలంమీద కాంతి ప్రసరణం కోసం వాడే దీపం.
2. నాటకంలో వాడే మొత్తం దీపకాంతి పరికరాలన్నింటికి కలిపి వాడే సామాన్యపదం.

**light area / lighting area** దీపక్షేత్రం, దీపన క్షేత్రం

The division of the stage into areas for lighting purposes has been developed since the emergence of the realistic drama and the interior set. The box set is usually divided into six (sometimes nine) acting areas or light areas. In order to light each area, at least two lights are required, one hitting from the left and one from the right.

రంగస్థలాన్ని కొన్ని దీపక్షేత్రాలుగా విభజించి ప్రతి దీపన క్షేత్రానికి అవసరమైన దీపాలను సమకూర్చడం వాస్తవిక నాటకాల ఆవిర్భావంతోను, దానితోపాటు ప్రారంభమైన పేటికా దృశ్యబంధం (box set) తోను ప్రారంభమైంది. ఈ క్షేత్రాలన్నీ యింటిలోపల ఉన్న గదులలో జరిగే నాటక సంఘటనల కోసం విభజింపబడ్డాయి. ఈ ఆంతర (లేదా పేటికా) రంగస్థలం మామూలుగా ఆరు దీపక్షేత్రాలుగా విభజింపబడుతుంది: కింద కుడి, కింద మధ్య, కింద ఎడమ; పై కుడి, పై మధ్య, పై ఎడమ. ఇంకా పెద్దపెద్ద రంగస్థలాలలో తొమ్మిది దీపన క్షేత్రాలుంటాయి – పైన మూడు, మధ్యలో మూడు కింద మూడు. ప్రతి దీపన క్షేత్రాన్ని కాంతిమంతం చేయడానికి కనీసం రెండు దీపాలను వాడతారు – కుడి నుంచి ఒకటి, ఎడమ నుంచి ఒకటి. ఈ దీపక్షేత్రాలకు దీపాలను అమర్చడాన్ని క్షేత్రదీపనం (area lighting) అంటారు.

**lighting board** దీపన ఫలకం

A board to which theatre lights are fixed and from which they are operated.

నాటక ప్రదర్శనకు అవసరమైన దీపన కాంతిని సమకూర్చే దీపాల మీటలను అమర్చిన బోర్డు. దీపాలను వెలిగించడం, ఆర్పడం ఈ బోర్డు మీటల ద్వారానే జరుగుతుంది.

**light booth** దీప మండపం

A small room, usually at the back of the auditorium with a direct view of the playing areas, from which crews control lights.

దీపన ప్రసరణానికి ప్రత్యేకంగా కట్టిన మండపం లేదా గది. ఇక్కడ నుంచే కాంతి పరికల్పకుడు వివిధ దీపాలను ఆయా నటకక్షేత్రాల మీద ప్రసరింపచేస్తాడు. నాటకశాల వెనుకభాగంలో, రంగస్థలానికి ఎదురుగా ఒక ప్రత్యేకమైన గదిలో లేదా మండపం మీద విభిన్నమైన దీపాలు మందకాలకు అనుసంధానించబడి ఉంటాయి. పాతరోజులలో ఇది రంగస్థలం మీద ఎడమ భాగానో, రంగాగ్రం ముందు 'పిట్' లోనో ఉంచబడేవి.

**light bridge** దీప సేతువు

A long, narrow platform suspended by adjustable lines directly over the inner proscenium opening or any other portion of the stage for operating lights. Also known as a ***cat walk.***

దీపాలను వాడడానికి కాంతి ప్రసార కార్యకర్తలు ఉపయోగించే వంతెన. ఇది ఆంతర రంగతోరణం పైభాగాన అమర్చబడి కార్యకర్తలు సులువుగా దీపకోణాలను సరిచేయడానికి వీలుగా కట్టే వంతెన. ఇది అన్ని నాటకశాలల్లోను ఉండే ప్రాథమికమైన అవసరం.

**light plot** దీపన ప్రణాళిక, దీపన రూపరేఖ

A chart of lighting instruments.

నాటకంలో రంగస్థలం మీద వాడే దీపాలను అమర్చే విధానాన్ని చూపే ప్రణాళిక.

**light, spill** విదళిత కాంతి, వివృత దీపకాంతి

See ***spill light***.

**lighting** రంగోద్దీపనం

See ***stage lighting.***

**lighting board** దీపన ఫలకం, విద్యుత్ ఫలకం

An electrical board to which all switches are attached.

రంగోద్దీపనానికి అవసరమైన దీపాల మీటలను అమర్చిన బోర్డు.

**lighting design** కాంతి పరికల్పన, దీపన రూపరేఖ / వ్యూహం

The designing of the lighting needs of a production.

నాటక ప్రదర్శనకు అవసరమైన దీపన విధానాన్ని అమర్చడం. అలా అమర్చిన వివిధ కాంతిపరికరాల ప్రణాళిక.

**lighting designer** కాంతి / దీపన పరికల్పకుడు, దీపన వ్యూహకర్త/రూపకర్త

The person responsible for the visual aspects of production. He works in collaboration with the other designers and the director. He is concerned with information relating to his area of responsibility: style of play production, mood of the play and of each scene, colour schemes, atmosphere, motivated light sources, specifics of area lighting and effects, and technical considerations such as heights, trims, and masking.

నాటక ప్రదర్శనకు అవసరమైన కాంతి పరికల్పనం చేసి, దానిని ఉపయోగించే కార్యకర్తల పనులను సమన్వయం చేసే వ్యక్తి. ఆ సాంకేతజ్ఞుడు ప్రదర్శనలో కనిపించే అన్ని దృశ్య సముదాయాలకు బాధ్యుడు. ఈ పరికల్పనం చేయడంలో ఆయన ఇతర సాంకేతజ్ఞులతో, దర్శకునితో కలిసి పనిచేస్తాడు. ఏ శైలిలో నాటకాన్ని ప్రదర్శించాలి, ఈ నాటకాంతర్గమైన భావస్థితి (mood) ఏమిటి, దానిని వెలికితీసుకొనిరావడానికి ఏ వర్ణాలను వాడాలి, దీపనమూలాలు (light sources) ఎక్కడ వున్నాయి, ఏ ప్రత్యేక ఫలితాలను సాధించాలి అని నిర్ణయించేవాడు దీప పరికల్పకుడే. పై ఫలితాలను సాధించడానికిగాను రంగద్వారాల, పరికరాల ఎత్తు ఎంత ఉండాలి, ఉపరితలాలు ఎలా వుండాలి, కావలసిన ఫలితం రావడానికి ఎన్ని దీపాలను వాడాలి – అని కూడా దీపన పరికల్పకుడు నిశ్చయిస్తాడు.

**lighting plot** రంగోద్దీపన ప్రణాళిక / దీపన రూపరేఖా ప్రణాళిక

A list, with diagrams, showing the lighting to be used in each scene of a production.

ఏఏ రంగాలకు ఏ విధంగా దీపనం జరుగుతుందో తెలిపే దీపరచనా ప్రణాళిక. ఏఏ నటక్షేత్రాలను ఏఏ దీపాలు కాంతిమంతం చేస్తాయో యీ ప్రణాళిక వివరంగా తెలుపుతుంది. ఇది రేఖా చిత్రం ద్వారా వివరించబడి ఆ కాపీలు దర్శకుడు, స్టేజ్ మానేజరు, కాంతి ప్రసరణ కార్యకర్తల దగ్గర ఉంటాయి.

**limelight** ఉజ్జ్వలం, ఉజ్జ్వలక్షేత్రం

1. Formerly, a lighting unit containing a piece of lime upon which a jet of mixed gases was directed to produce a bright beam of light generally used for spotlighting at the bottom of the stage.

2. By extension, the most desirable acting position on the stage, well-lighted and at the front or in the centre.

1. 19వ శతాబ్దంలో ముగ్గు వుంచి దాని మీదకు వాయువులను వదిలే ఒక దీపన పరికరం ద్వారా రంగస్థలం ముందుభాగాన్ని కాంతివంతం చేసేవాళ్ళు. ఈ కాంతి రంగస్థలం మధ్యభాగంలో కేంద్రీకృతం అయ్యేటట్లు చూసేవారు.

2. ఈ అర్థాన్నే మరికొంచెం పొడిగించి ఈనాడు వాడుతున్నారు. రంగస్థలం ముందుభాగంలో, ముఖ్యంగా దిగువ మధ్య భాగంలో ప్రముఖంగా ఉండే నటక్షేత్రం నటులందరూ కావాలని కోరుకునే ప్రదేశం; అది రంగస్థలం మీద అతి ఉజ్జ్వల ప్రదేశం అని నటుల భావన.

**Lincoln Centre for the Performing Arts** లింకన్ సెంటర్ ఫర్ ది పర్ఫార్మింగ్ ఆర్ట్స్
ప్రదర్శక కళల లింకన్ కేంద్రం

Theatre centre in New York City, consisting of a concert hall, opened 1962, the new Metropolitan Opera House (with 3, 800 seats) opened 1967, a ballet theatre, the Julliard School of Music, a Repertory theatre (the Vivian-Beaumont) opened 1966, a Children's Theatre, and the New York Public Library's Library and Museum of the Performing Arts.

న్యూయార్కు నగరంలోని ప్రఖ్యాత ప్రదర్శక కళాకేంద్రం. ఒక సంగీత శాల (1962), 3000 మంది ప్రేక్షకులు కూర్చొగల మెట్రోపాలిటన్ ఆపెరాహౌస్ (1967), ఒక నృత్య నాటకశాల, జూలియర్డ్ సంగీత పాఠశాల, వివియన్–బ్యూమౌంట్ రిపర్టరీ నాటక శాల (1966) ఇక్కడే ఉన్నాయి. ఇవి కాక, న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరీకి చెందిన ప్రదర్శక కళల మ్యూజియం కూడా యీ కేంద్రంలో భాగాలే!

**linear plot** క్రమానుగత ఇతివృత్తం

A plot that follows a strict chronological order from start to finish.

కాలక్రమానుసారంగా ఒక సంఘటన తరువాత మరొక సంఘటనను కొనసాగించే ఇతివృత్తం.

**liner** లైనర్

Grease paint used for lines, shadows, or highlights in make-up.

వేషరచనలో ముఖంమీద గీతలకు, నీడలకు, లేదా ఉద్దీప్త వర్ణాలకు (highlights) వాడే గ్రీజ్ పెయింట్.

**line rehearsal** వాక్య పూర్వాభ్యాసం

A rehearsal for spoken lines than for movements.

నాటక సంభాషణల అంతరార్థ విశదీకరణం చేయడానికి దర్శకుడు ప్రత్యేకంగా చేసే పూర్వాభ్యాసం. ఇందులో సాధారణంగా గతిచలనాలు ఉండవు.

**lines** సంభాషణలు, వాచిక వాక్యాలు; తాళ్లు

1. Actor's speeches.
2. A set of ropes attached to battens and used to raise and lower scenery.

1. నటుల సంభాషణలు.
2. తెరలను, దృశ్యచిత్రాలను పైకి ఎత్తడానికి కిందకు దింపడానికి ఉపయోగించే తాళ్ళు.

**linnebach projector** లినెబాఖ్ ప్రొజెక్టర్ / ప్రక్షేప యంత్రం

A large lantern for projecting the image from a slide onto a large drop, cyc, or set. This image becomes part of the setting.

ఎడాల్ఫ్ లినెబాఖ్ అనే జర్మన్ శాస్త్రవేత్త కనుగొన్న ప్రక్షేపయంత్రం. ఆయన పేరుతోనే పిలవబడే ఈ సాధనం వెనక నుంచి తెరమీదనో, మరే ఇతర గుడ్డమీదనో స్లైడ్‌లను ప్రక్షేపం చేసే యంత్రం.

**lip rouge** పెదిమల రంగు

Moist rouge in stick or jar for colouring lips. Men use darker shades than women.

పెదిమలకు వాడే తడిరంగు. మగవాళ్లు – ఆడవాళ్ళు వాడే రంగుకన్నా ముదురురంగును ఇందుకోసం వాడతారు.

**lisping** అస్పష్టోచ్చారణ

To pronounce sounds mistakenly, especially with regard to 's' and 'z' which are pronounced as 'th'.
నటుడు కొన్ని అక్షరాలను స్పష్టంగా పలక లేకపోవడం. ముఖ్యంగా స, ష, జ లను.

**little theatre** లఘు ప్రయోగ రంగశాల

Any small theatre, but especially one for amateur productions, often with an interest in experimentation. In British usage, any small theatre housing a professional repertory theatre.
ప్రయోగశీలతే ధ్యేయంగాగల ఔత్సాహిక నాటకాలను ప్రదర్శించే చిన్ననాటకశాల. బ్రిటిష్ వాడకంలో ఒక నాటకచక్రాన్ని ప్రదర్శించే చిన్న నాటకశాల. ఆ నాటకాలను ప్రదర్శించే చిన్న నాటకశాల.

**little theatre movement** ఔత్సాహిక ప్రయోగ నాటకోద్యమం

Amateur theatre movement that is developed by community efforts. Early in the 20th c. the little theatre movement made an attempt to use an ideal production situation with strong directing methods, non-commercial goals and new staging techniques.
20వ శతాబ్దంలో బయలుదేరిన ప్రయోగ నాటకోద్యమం. ఔత్సాహిక నాటకసంస్థలు ఆయా సమాజాల సమిష్టి కృషితో పెంపొందించిన నాటకోద్యమం. ప్రయోగమే ధ్యేయంగా చిన్న నాటకశాలలో ప్రదర్శనలతో ప్రారంభమైన ఈ నాటకోద్యమంలో ప్రతిభావంతమూ, స్ఫూర్తిదాయకమూ అయిన దర్శకత్వ ప్రతిభ ప్రత్యేకంగా పేర్కొనదగింది. వ్యాపార రంగస్థల ధ్యేయాలకు విరుద్ధంగా బయలుదేరిన ఈ నాటకోద్యమంలో కొత్త కొత్త ప్రదర్శనరీతులను కూడా ప్రవేశపెట్టడం జరిగింది.

**liturgical drama / play** మత నాటకం

Sacred dramas, collectively or individually, based on the Bible and performed during some special festivals in connection with the rituals of the Roman Catholic Church.
బైబిల్ కథలు ఆధారంగా, రోమన్ కాథలిక్‌ల పండగరోజుల్లో ప్రదర్శించడానికి ఉద్దేశించిన పవిత్ర నాటకాలు. మధ్యయుగంలో ఇవి ప్రబల ప్రచారంలో ఉండేవి.

**live pack** జీవంత ప్రదర్శన, పునరుపయోగ పరికరాలు

1. A live performance unlike that produced on radio, television or cinema. Hence a *live actor* or *living theatre*.
2. A set which is yet to be used eventhough it has already been used once in the performance.
1. రేడియో, టెలివిజన్, సినిమాలలో మాదిరిగా కాకుండా ప్రేక్షకుల ఎదుట ప్రదర్శించబడే నాటకం. దీనినుంచే live actor, live (or living) theatre అనే పదాలు వచ్చాయి.
2. ఒక నాటకంలో తిరిగితిరిగి వాడవలసి వచ్చే పరికరాలు, దృశ్యబంధాలు. అవి నాటకం ఆసాంతం జీవంతాలేనన్న సూచన.

**living newspaper** జీవ వార్తా పత్రిక

A play in which social and political events are dramatized, based on the disjointed news of the day rather than on a smoothy woven plot. Concerned with a general social situation.
ఏ రోజుకారోజు జరిగే సాంఘిక రాజకీయ సన్నివేశాలను ప్రతిబింబిస్తూ ప్రదర్శించే నాటకం. వేరు వేరు సన్నివేశాల సమాహారం కావడం వల్ల నేర్పుతో నిర్మించే ఇతివృత్తం ఉండదు. వ్యక్తిగత, మనోవిజ్ఞాన విశ్లేషణ కన్న సామాజిక పరిస్థితులను చూపే మాధ్యమం.

**Living Theatre** జీవనాటకరంగం, లివింగ్ థియేటర్

Theatre Group founded in 1950 by Julian Beck and his wife Judith Malina. Both were pupils at Piscator's Theatre Workshop in New York. Between 1954 and 1963 they produced trend-setting plays of Strindberg, Priandello, Racine and others. The Living Theatre was the most influential group in the 1960s both in America and Europe.

1950లో జూలియన్ బెక్, ఆయన భార్య జూడిత్ మెలీనా కలిసి స్థాపించిన నాటకసంస్థ. ప్రఖ్యాత జర్మన్ దర్శకుడు ఎర్విన్ పిస్‌కేటర్ నాటక శిక్షణా శిబిరంలో పాల్గొన్న ఈ ఇద్దరూ యీ సంస్థను స్థాపించి 1954–1963 మధ్య కాలంలో ఎన్నో ప్రతిభావంతమైన నాటకాలను ప్రదర్శించారు. ముఖ్యంగా స్ట్రిండ్‌బెర్గ్, పిరాండెల్లో, రేసిన్‌ల నాటకాల ప్రదర్శనలకు ఈ సంస్థ పేరుపొందింది. సంస్కరణ ప్రధానమైన భావాలతో, కళాకారుని నిజజీవితానికి, కళాజీవితానికి తేడా ఉండకూడదన్న ఆదర్శంతో సామూహిక శిక్షణా పద్ధతుల ద్వారా పెంపొందించిన ఆంగిక, వాచిక విన్యాసాలతో పటిష్టమైన ప్రయోగాలను చేసిన ఈ సంస్థ ఎందరో సమకాలీన దర్శకులకు మార్గదర్శకం అయింది.

**load** లోడ్, విద్యుత్ పరిమాణం

The total power consumption in a circuit, measured in watts.

ఒక సర్క్యూట్‌లో వాడే మొత్తం విద్యుత్తు. దీనిని 'వాట్స్'లో కొలుస్తారు. లేదా ఒక సర్క్యూట్‌కు అవసరమైన విద్యుత్తు. దీనిని 'ఆంపియర్స్'లో చెబుతారు.

**load in** బంధనం

To place the set on the stage where the play is to be performed.

ఎన్నుకున్న రంగస్థలం మీద కావలసిన దృశ్యబంధాన్ని నిబంధించి నాటకప్రయోగానికి ఆయత్తం చేయడం.

**loading doors** రంగ పరికర ద్వారాలు

The large double door through which scenery is brought onto the stage from the outside. It always opens directly from the stage onto an alley that should be large enough to admit large trucks or vans.

బయటనుంచి రంగస్థలం మీదకు పెద్దపెద్ద రంగపరికరాలను, వస్తువులను తీసుకురావడానికి ఉపయోగించే వాకిలి. రంగస్థలం మీదికి నేరుగా పెద్దపెద్ద రంగపరికరాలను తీసుకొని రావడానికి అనువుగా పెద్దపెద్ద తలుపులతో ఇవి ప్రత్యేకంగా రూపొందించబడి ఉంటాయి.

**lobsterscope** లోబ్‌స్టర్ స్కోప్, కాంతి చక్రం

Circular disc with large slots cut in it and attached to the front of the spotlight to give flickering effect when rotated. See ***colour wheel.***

ఒక గురిదీపం ముందు బిగించే రంగుచక్రం. ఈ చక్రానికి కంతలను ఏర్పాటుచేసి, ఆ చక్రాన్ని తిప్పుతూ వుండడం వల్ల దీపం ఆగి వెలిగిన ఫలితాన్ని రాబట్టవచ్చు.

**locale** అభినయ క్షేత్రం, నట క్షేత్రం

The place where the action of a dramatic work is supposed to occur.

నాటకంలో ఒక రంగమో, సన్నివేశమో జరిగేచోటు.

**localize** క్షేత్ర నిర్ణయం, స్థాన నిర్ణయం

To identify the place of the action in a play. This may be established by scenery or by dialogue.

నాటకంలోని కార్యకలాపాలు జరిగే ప్రదేశాన్ని గుర్తించడం. దీనిని ఆయా రంగాలకు అమర్చే దృశ్యబంధం వల్లగాని, నాటకంలోని సంభాషణల ద్వారాగాని గుర్తించడం జరుగుతుంది.

**loft block** గిలక

A block on the gridiron, with one pulley sheaved over which a rope line passes between a piece of scenery and a head block.

కప్పుదూలం మీద ఉండే గిలక. దీనిపై నుంచి ఒక తాడును రంగపరికరాలకు, పైదూలానికి కలిపి కడతారు. రంగపరికరాలను రంగ వసారాలోకి తేలికగా లాగడానికి ఈ గిలకను ఉపయోగిస్తారు.

**long line** తెరతాడు

The rope attached to the farthest end of the gridiron. In lowering a drop it is essential that its batten be perfectly horizontal. When the drop comes down from above, it is often necessary to have these different lines pulled separately.

రంగదృశ్యాలను, తెరలను వేళ్ళాడదీసే తాళ్ళలో అన్నిటికన్నా చివరగా వుండే తాడు. ఒక తెరను కిందికి లాగాలంటే తెరను బిగించిన అడ్డదండెం నిటారుగా వంకర లేకుండా ఉండాలి. కట్టిన తాళ్ళు ఎగుడుదిగుడుగా వుంటే తెర నిటారుగా కిందికి దిగదు. దీనిని సరిచూసి ప్రేక్షకుల దృష్టిలో తెర నిలువుగా మిగిలిన తెరలకు సమాంతరంగా కిందికి దింపడానికి, తాళ్ళను జాగ్రత్తగా లాగడానికి ప్రత్యేక సిబ్బంది ఉంటారు.

**long run** దీర్ఘకాల ప్రదర్శన

A show that continues to play for a longtime because there is a demand for tickets.

నాటకం బాగా నడుస్తుండడం వల్ల చాలా ఏళ్ళు గడిచినా ప్రేక్షకుల ఆదరం పొందుతున్న నాటకం. అగాథా క్రిష్టి నాటకం "ది మౌస్ ట్రాప్" లండన్‌లో 50 ఏళ్ళు దాటినా ఇంకా ప్రదర్శింపబడుతూనే వున్నది. న్యూయార్కులో టామ్ జోన్స్ – హార్వే క్మిడ్జ్ సంగీత నాటకం "ది ఫాంటాస్టిక్స్" 45 ఏళ్ళుగా ఆడుతున్నది. అట్లాగే "మై ఫెయిర్ లేడీ", "ఏ కోరస్ లైన్" వంటి సంగీత నాటకాలు కూడా.

**loose pin hinge** ముక్త సీల

A hinge from which the pin may be removed to separate the two parts. It is used almost exclusively on the stage, not only for doors but when flats are hinged together.

రెండు చట్రాలను బిగించే సీలను తీసివేస్తే చట్రాలు రెండుగా విడిపోయే ఏర్పాటు. అటువంటి తేలికగా తీసివేసే సీల.

**Lord Chamberlain's Men** లార్డ్ ఛాంబర్లేన్ నటబృందం

The Elizabethan professional theatre group of Burbage, Shakespeare and others. It performed at the Globe theatre. Later the same group became the "King's Men".

షేక్స్‌పియర్, బర్‌బేజ్ మొదలైన ప్రఖ్యాత ఎలిజబెతాన్ కాలపు రచయితలు, నటులు పనిచేసిన వృత్తినాటక సంస్థ. ఇది గ్లోబ్ నాటకశాలలో నాటకాలు ప్రదర్శించేది. ఈ సంస్థే తరువాత 'రాజుగారి నటబృందం' (కింగ్స్ మెన్) గా ప్రసిద్ధికెక్కింది.

**low comedy** అనుదాత్త హాస్యనాటకం

A comedy that is crude involving physical action, slapstick and knockabout business; also collectively. Hence *low comedian, low comedy part*, etc.

ఉదాత్త హాస్యనాటకంలో లాగా పాత్ర, ఇతివృత్తం, సన్నివేశం, భాష వంటి వాటి మీద కాక అవయవ చేష్టల ద్వారా, అనుదాత్త భాషణం ద్వారా ప్రేక్షకులను ఆనందింపచేసే నాటకం. కొట్టుకోవడాలు, పడిపోవడాలు మొదలైన శారీరక చేష్టల ద్వారా మాత్రమే హాస్యాన్ని అందించే నాటకం. ఈ పదం నుంచే అనుదాత్త హాస్యనటుడు (లో కమేడియన్), అనుదాత్త హాస్యపాత్ర (లో కామెడి పార్ట్) అనే పదాలు వచ్చాయి.

**ludi** ఆట

Medieval term for any theatrical event.

మధ్యయుగంలో అన్నిరకాల నాటక ప్రదర్శనలకు వాడిన సామాన్యపదం.

**lunchtime theatre** భోజనసమయ నాటకాలు

A type of performance given during the lunchtime of a workday. The trend started in London in the late 1960s when young actors and playwrights started using social clubs to stage short plays, usually of an experimental nature.

ఆఫీసులో ఉన్న రోజుల్లో మధ్యాహ్నంవేళ భోజన సమయంలో ప్రదర్శించే చిన్న నాటకం. 1960 దశకంలో లండన్‌లోని యువనటులు, నాటకకర్తలు తమ ప్రయోగ నాటకాల ప్రదర్శనలకు వేదికను వెతుక్కుంటూ బేస్‌మెంట్‌లలోను, 'పబ్'ల వెనక గదుల్లోను, క్లబ్బుల్లోను భోజనం వేళ నాటకాలు వేయడం ప్రారంభించారు. దీనికి ఆదరణ కూడా బాగా హెచ్చింది. ఇవాళ్టికి కూడా అటువంటి నాటకాలు ప్రదర్శించే సంస్థలలో 'బేస్‌మెంట్ థియేటర్', 'ది కెఫే థియేటర్' మొదలైనవి ముఖ్యమైనవి.

**lx** ఎడమకు దాటు

Cross left. An indication usually given by the playwrights in the text. ( l = left; x = cross).

రచయిత, లేదా దర్శకుడు నటుడికి యిచ్చే హెచ్చరిక. 'కుడి నుంచి ఎడమకు దాటు' అనేది నటప్రతిలో నటుడు రాసుకుని దాని ప్రకారం ఆచరిస్తాడు.

LCX Left centre cross ఎడమ మధ్యకు దాటు

రంగస్థలం మీద ఏ క్షేత్రానికయినా "మరోనటుడ్ని దాటి అవతలి పక్కకు పో" అనే నిర్దేశం.

**lycopodium** తెల్ల తిత్తి, గంధపు తిత్తి, లైకోపోడియం

A powder of resin which can be ignited for flash and flame effects in a lycopodium pipe or box.

తెల్లటి మంటను తెప్పించే గంధపు తిత్తి. మంటలు, మెరుపులు మొదలయిన ప్రత్యేక ఫలితాలు సాధించడానికి వాడే ఒక మెరుపు పొడి. దానిని ఒక పెట్టెలోనో, కుండలోనో పెట్టి ఆ పొడికి నిప్పు అంటిస్తే పై ఫలితాలను సాధించవచ్చు.

**lyric / lyrical play** గేయం, గేయ నాటకం

1. A dramatic composition in poetic form, for singing.
2. Also the text of a play with songs. Hence ***musical play, musical comedy,*** etc.

1. వచనంలో చెప్పే సంభాషణలకు ప్రతిగా పాడే పాటలతో కూడిన నాటకం.
2. అటువంటి నాటకప్రతి. గేయాలతో ఉన్న ఏ నాటకప్రతినైనా ఇలాగే పిలుస్తారు. "సంగీత నాటకం", "సంగీత హాస్య నాటకం" వంటి ప్రక్రియలు దీనికి సంబంధించినవే.

# M

**machine** రంగ పరికరం, రంగ యంత్రం

A piece of stage equipment, as a crane, a projector etc. The term is now obselete except in combinations like ***rain machine,*** or ***cloud machine,*** and collective terms like ***stage machinery.***

రంగస్థల అవసరాల కోసం వాడే క్రేన్, ప్రొజెక్టర్‌ల వంటి ఏ పరికరాన్నైనా సూచించే పదం. ఈ పదం ఇప్పుడు వాడుకలో లేదు. అయితే ఇతర విశేషణాలతో కలిపిన పదబంధాలలో వాడుకలో వుంది. ఉదాహరణకు వర్షయంత్రం, మేఘయంత్రం మొదలైనవి.

**machinery** రంగ యంత్రాలు, రంగ పరికరాలు

Short of ***stage machinery.*** Also see ***machine.***

**magical realism** ఊహాత్మక వాస్తవికవాదం

Though Realism *per se* rejects fantasy, such plays that stress on romance and romantic situations belong to this category.

వాస్తవిక వాదంలో ఊహకు స్థానం లేకపోయినా కొన్ని వాస్తవిక నాటకాలలో శృంగార, కాల్పనిక పరమైన సన్నివేశాల ఆధిక్యం ఉంటే వాటిని ఊహాత్మక వాస్తవిక నాటకాలు అంటారు.

**magic if** అయితే

Stanislaviskian term for imaginative invention of circumstances surrounding an action to help the actor in finding his externalization of it.

స్టానిస్లావిస్కీ సిద్ధాంతంలో ఒక ప్రధాన పారిభాషిక పదం. నటుడి బాహ్య నటనకు అనువుగా ఉండి అది నమ్మడానికి వీలుగా ఉండాలంటే అతడు ఆ సన్నివేశ స్థితిగతులను భావనాత్మకంగా పునఃసృష్టించుకోవాలి. అందుకోసం "నేను ఫలానా అయితే" – అనే ప్రశ్నను తిరిగి తిరిగి ప్రశ్నించుకోవాలి.

**magic lantern** మ్యాజిక్ లాంటర్న్, దృశ్యఫలిత ప్రక్షేప యంత్రం

A projection machine used for optical effects such as lightning, clouds, etc.

నాటకంలో అవసరమయ్యే దృశ్య ఫలితాలను – మెరుపులు, దట్టమైన మేఘాలు వంటి వాటిని రంగస్థలం మీదకు ప్రక్షేపం చేసే యంత్రం.

**main plot** ప్రధాన ఇతివృత్తం

In a dramatic work, the principal part where there is a sub-plot also. See ***sub-plot.***

నాటకంలో రెండు ఇతివృత్తాలుంటే ఆ రెంటిలోనూ ప్రధానంగా నాటకం ఆసాంతం సాగే ఇతివృత్తం. రెండవదానిని "ఉప-ఇతివృత్తం" (sub-plot) అంటారు.

**major dramatic question** ప్రధాన నాటక ప్రశ్న, ప్రధాన నాటకీయ అంశం

A key to interpretation of the play; in theatrical shorthand 'Major Dramatic Question'. The question is generally posed early in the play close to the point of attack and answered at the climax.

నాటక రచనలోను, విశ్లేషణలోను ఎదురయ్యే ముఖ్యమైన ప్రశ్న. నాటకంలో మొదటి సంఘర్షణ ఏర్పడకముందు పాత్రలు ఒక సంఘర్షణను ఎదుర్కొంటారు. "ఈ సంఘర్షణ ఎందుకు జరుగుతున్నది? ఏ నేపథ్యంలో?" అన్న ప్రశ్నలతో నాటక సంఘర్షణ ప్రారంభమవుతుంది. ఈ ప్రశ్నలకు సమాధానం పరాకాష్ట సన్నివేశంలో దొరుకుతుంది.

**make a debut** ప్రథమ రంగప్రవేశం

See ***debut.***

**make-up / make up** ఆహార్యం, వేషరచన, రూపశిల్పం

The use of cosmetics in altering an actor's physical appearance in order to suit him for a certain role or to compensate for the blanching effects of stage lighting. Dating from the earliest days of ritualistic drama, the art of make up was revolutionised by the introduction of the gas and electric lighting and has now developed into a highly technical practice. The invention of the grease paint by the opera singer Ludwig Leichner (1836) did much to improve standards of make up and helped banish the harmful effects of earlier paints containing lead.

ఆహార్యం అనే పదాన్ని make-up కు అనువాదంగా మనం వాడుతున్నా, 'ఆహార్యం' ఇంకా విస్తృతమైన మాట. అందులో వేష రచన, వస్త్రధారణ, అనేక రకాల అలంకరణలు – ఇవి అన్నీ యిమిడి వున్నాయి. అందువల్ల make-up అంటే వేషరచన అనడం సబబు. ఒక నటుడిని అతడు / ఆమె ధరించే పాత్రలకు అనుగుణంగాను, దీపన పద్ధతిలో ఆ నటుని ముఖ కాంతులు సరిగా కనబడడానికి అనువుగాను వారికి చేసే ముఖ లేదా వేషరచన. నటుడిని కాంతిమంతమైన దీపాల ముందు నిలబెట్టడానికి అనువుగా నటుడి ముఖాన్ని, శరీరాన్ని తీర్చిదిద్దడం. గాస్ లైట్లు, ఎలక్ట్రిక్ లైట్లు రావడంతో ఈ వేషరచనలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. లడ్విగ్ లైక్నర్ (Ludwig Leichner) 19వ శతాబ్దం చివర గ్రీస్ పెయింట్ కనుక్కోవడంతో అంతకు పూర్వం రంగు పూతలలో వున్న సీసం వల్ల వచ్చే చర్మగతమైన ఇబ్బందులన్నీ తొలిగిపోయాయి.

**make-up man** వేషశిల్పి, రూపశిల్పి

The person in-charge of the actor's makeup, applying cosmetics, false hair, etc., in order to emphasize the characteristics of the characters they are donning.

నాటకంలోని అన్ని పాత్రల వేషరచనా వ్యూహానికి, వేషరచనకు బాధ్యుడు. నాటక దర్శకునితో సంప్రదించి అన్ని పాత్రల లక్షణాలను, వారి వయసును, వారి అలవాట్లను పరిశీలించి తగిన వేషరచన చేసేవాడు వేషశిల్పి. అలాగే దృశ్యబంధ పరికల్పకునితో రంగస్థలం మీద వుండే వర్ణ ప్రణాళికను, దీపన పరికల్పకుడు అమలుపరిచే వెలుగునీడలకు ఇతర ప్రత్యేక ఫలితాలకు ఆయన సమకూర్చే దీపన ప్రణాళికను ఆధారం చేసుకొని వేషశిల్పి పాత్రల వేషరచనను, దుస్తుల తయారీని అమలుచేస్తాడు.

**make-up room** వేషగృహం, నేపథ్యగృహం

See ***green room.***

**manager** నిర్వాహకుడు

British term for the producer of a show.

నాటక ప్రయోక్తను ఇంగ్లండులో మానేజర్ (నిర్వాహకుడు) అని పిలుస్తారు.

**mansions** భవంతులు

Simple constructions on small platforms, representing such settings as Heaven, Hell, the House of a disciple, or the Sea of Galilee. Used in medieval religious dramas. The actors, who were clergy, moved from mansion to mansion while the standing congregation turned to follow the action of each episode.

మధ్యయుగీన మత సంబంధమైన నాటకాలలో చిన్నచిన్న వేదికల మీద నిర్మించిన అనేక దృశ్యఖండాలు. అవి స్వర్గం, నరకం, శిష్యగృహం, గెలీలి సముద్రం – వంటి అనేక మతసంబంధమైన ప్రదేశాలకు ప్రతీకలుగా నిలుస్తాయి. మతబోధకులే నటులుగా ఉన్న ఆనాటి నాటకాలలో వీరు ఒక భవంతి నుంచి మరొక భవంతికి వెళ్లగానే ప్రార్థన సభలో నిలబడి నాటకం చూసే భక్తులు కూడా వారితోపాటు నడిచి ఆయా దృశ్యాలను చూసేవారు.

**marionette / marionette plays** బొమ్మలాటలు

Marionette is a doll (usually made of wood), simulating a person, animal, etc. used on a minature stage as a performer and controlled from above by strings or rods by manipulators who speak the dialogue. Marinoette plays are dramatic sketches and scenes performed by such man-worked dolls. The voices are those of actors or puppeteers who are unseen by the audience. See ***puppet theatre.***

మనుష్యులు ఆడించే బొమ్మల ద్వారా చూపే నాటకాలు, సన్నివేశాలు. వెనకనుంచి ఆ బొమ్మలకు వాచికం, పాటలు ఆడించే బొమ్మలాటల నటులే అందిస్తారు. 13వ శతాబ్దం నుంచే ఆదరణ పొందిన ఈ బొమ్మలాటలు మధ్యయుగంలో ప్రజాదరణ విశేషంగా పొందిన కళారూపం. ఇప్పటికీ యూరప్‌లోని అనేక దేశాలలో ఈ ప్రక్రియకు బహుళ ప్రజాదరణ వుంది. ఇటీవల టెలివిజన్‌లో కూడా ఇది విరివిగా వాడబడుతున్నది.

**mark** గుర్తు

To mark literally on the floor or established during rehearsal, from which the actors deliver the lines.

రంగక్షేత్రం మీద నటీనటుల సూచనకై పెట్టిన గుర్తులు. రంగస్థల కదలికలకు, ఆ గుర్తులు ఆధారంగా ఆయా ప్రదేశాలలో నిలబడి నటీనటులు సంభాషణలు చెప్పడానికి ఉపయోగించే గుర్తులు.

**marquee** గుడారం

A canopy or roof which projects over a theatre entrance towards the street usually advertising the name of the group and the current production.

నాటకశాల ముందు ప్రత్యేకంగా నాటకాన్ని, నాటకబృందాన్ని గురించి ప్రచారం చేయడానికి కట్టిన గుడారం. దీనిని నాటకశాల మీద ప్రత్యేకంగా కనిపించే పద్ధతిలో వేసి అందులో ఈ ప్రచార ఫలకాలను ఉంచుతారు.

**mask** ప్రతి శీర్షం, కరాళం, ఆచ్ఛాదన

1. A covering used to conceal all, or the upper part of the face. In Greek tragedy, the mask was large and conveyed the age, sex and emotional state of the character portrayed. Since an actor played more than one role, the mask was essential in maintaining the separate identity of each character.

In Japanese Noh theatre, the full mask is a little smaller than the face, to reinforce its theatricalism. Elaborate makeup is the extension of a mask. In Japanese Kabuki and Indian Kathakali the makeup is highly stylized.

2. The flats or drapes used to block the sightlines of the audience so that they cannot see beyond the set of the play.

3. One actor obscuring another unintentionally.

1. నటుడు కనిపించకుండా పాత్రను ప్రక్షేపం చేయడానికి నటుడు వాడే ముఖాచ్ఛాదన. నాటకంలో ముఖానికంతటికీ, లేదా పైభాగాన్ని కప్పడానికి వాడే ఆచ్ఛాదన. గ్రీకుల విషాద నాటకంలో వాడిన కరాళాలు పెద్దవిగా ఉండి పాత్ర వయసును, స్త్రీ

పురుషుల భేదాన్ని, వారి చిత్తవృత్తిని కూడా తెలియజేస్తాయి. ఒక నటుడు ఒక పాత్రకన్న ఎక్కువ పాత్రల్ని ధరించవలసి రావడం వలన, ఆయా పాత్రల విభిన్న వ్యక్తిత్వాలను తెలియచెప్పడానికి యీ కరాళాలు ఉపయోగపడేవి. జపాన్‌దేశానికి చెందిన 'నో' నాటకంలో వాడే కరాళాలు నటుల ముఖాలకన్న చిన్నవి. ఆవిధంగా నటుడికి, పాత్రకు ఉండే భిన్నత్వాన్ని తెలియచెబుతూ నాటకీయ భావనకు ఎక్కువ ఆస్కారం యిస్తాయి.

కరాళాలు ఉపయోగించడానికి తరువాతి దశ విస్తృత ముఖరచన. జపాన్ వారి కబూకీ, కేరళకు చెందిన కథాకళిలలో శైలీ ప్రధాన వేషరచనకు ప్రాముఖ్యం ఉంది.

2. ప్రేక్షకులకు నాటకంలో వాడే దృశ్యబంధం తప్ప దాని వెనక వుండే నేపథ్యం కనిపించకుండా వాడే ఆచ్ఛాదన చట్రం లేదా ఆచ్ఛాదన తెర.

3. ఒక నటుడు అనుకోకుండా పూర్వ ప్రయత్నం లేకుండా మరొక నటుడికి అడ్డం రావడం. అలా చేసే ఆచ్ఛాదన వల్ల ప్రేక్షకులకు వెనక ఉన్న నటుడు కనిపించకపోవడమేకాక ముఖ్యమైన కథా భాగం, నట స్పందన వంటివి కూడా తెలియవు.

**maskara** మస్కారా రంగు

If black, a substance applied to eyelashes to darken them; if white, applied to hair or eyebrows to whiten them.

వేషరచనలో ఉపయోగించే రంగు. ఈ రంగు నలుపు అయితే దానిని కనురెప్పల వెంట్రుకలకు పూస్తే అవి ఇంకా నల్లగా ఉంటాయి. తెలుపు అయితే కనుబొమ్మలను, జుట్టును తెలుపు చేయడానికి వాడతారు.

**masked comedy** ప్రతిశీర్ష ప్రధాన హాస్య నాటకం

See ***Commedia del' Arte***.

**masking** ఆచ్ఛాదన చేయు, కప్పు

1. To hide or conceal unwanted areas or machinery,
2. One actor obscuring another unintentionally.

1. అనవసరమైన కొన్ని నటక్షేత్రాలను లేదా నేపథ్య పరికరాలను దాచడం.
2. ఒక నటుడు అప్రయత్నంగా మరొక నటుడికి అడ్డం రావడం.

**masking piece** ఆచ్ఛాదకం

A scenic piece, such as a teaser, a flat, or a backing, used to conceal part of the stage. Hence, more specifically, *masking border*, etc.

రంగస్థలంలో ఒక భాగాన్ని ప్రేక్షకులకు కనిపించడకుండా ఉంచడానికి వాడే చట్రం, వెనకతెర మొదలైనవి. ఇందుకు ఉపయోగించే వస్తువులను బట్టి "ఆచ్ఛాదక తోరణం", "ఆచ్ఛాదక చట్రం" మొదలైన పదాలు వచ్చాయి.

**masque** కరాళ నాటకం

A form of entertainment originally featuring the arrival of guests in disguise, bearing gifts; in its early form it was known as 'Disguising' and proved a useful dramatic formula to entertain Queen Elizabeth and generally flourished at the English Court. It combined poetry, music, dance, elaborate costume and spectacular stage machinery, allegorical and mythological themes and characters. It reached the height of its development at the Court of James I.

17వ శతాబ్దం ఇంగ్లండులో రాజదర్బారులో ప్రచలితంగా ఉన్న కరాళ నాటకం. వస్త్రాభరణాది అలంకారాలతోను, కరాళాలతోను ఉన్న నటీనటులు రాజకుటుంబానికి కానుకలిచ్చి ఆ తరువాత పౌరాణిక సంబంధమైన నాటకాన్ని ప్రదర్శించేవారు. ఆంగ్ల రాజాస్థానాలలో రాజుల ఎదుట ప్రదర్శించిన ఈ నాటకాలు నృత్యసంగీత ఆహార్య ప్రధానమై ఉండేవి. ఇటువంటి కరాళ నాటకాలు మొదటి జేమ్స్ కాలంలో పరిపుష్టదశకు చేరాయి.

**mass** సమూహ సంరచన, ఘనరాశి

1. In directing, the grouping of actors, considered as an element in composition.
2. In stage design the basic element required for designing along with line and colour.

1. దర్శకత్వంలో దృశ్యసంరచనలో భాగంగా నటబృందాన్ని వ్యూహాత్మకంగా రంగస్థలం మీద నిలబెట్టడం.
2. దృశ్య పరికల్పనంలో కావలసిన ప్రధాన మౌలికాంశాలలో ఒకటి – ఘనరాశి. మిగిలిన రెండు రేఖ (లైన్), వర్ణం (కలర్).

**master** మాస్టర్ స్విచ్, మీట

Master switch on switchboard; controls every circuit on stage; thus all lights can be put on or off at once.

స్విచ్ బోర్డు మీద ఉండే ప్రధానమైన మీట. దీనితో రంగస్థలం మీద ఉన్న అన్ని దీపాలను వెలిగించడానికి, ఆర్పడానికి వీలుంటుంది.

**master control** ప్రధాన నియంత్రణ సాధనం

The handle or button that controls the series of individual light switches or dimmers which have been interlocked mechanically or electrically to act as one unit.

పరస్పరం అనుసంధించబడిన వేరువేరు విద్యుదుత్పత్తి సాధనాలను ఒకేసారి నియంత్రించే సాధనం. ఇందులో వేరువేరుగా పనిచేసే స్విచ్‌లు, వేరుగా నియంత్రించే మందకాలు ఉండవచ్చు. ఈ అన్నింటినీ ఒక నియంత్రణ మాధ్యమం కిందకు వచ్చేటట్లు అమరుస్తారు. దీనినే "మాస్టర్ కంట్రోల్" అంటారు. కొన్ని నాటకశాలల్లో ఇది ఒక హ్యాండిల్ రూపంలోను మరికొన్నింటిలో 'బటన్' (మీట) రూపంలోను వుంటుంది. దీనిని ఆపితే అనుబంధ దీపాలు, మందకాలు అన్నీ ఆరిపోతాయి.

**master dimmer** ప్రధాన మందకం

A dimmer which can control gruops of lighting units simultaneously.

రంగస్థలం మీదకు ప్రసరింపచేసే వివిధ దీపాలను మందకాల సహాయంతో నియంత్రించడం ఆచారం. ఈ మందకాలన్ని ఒక ప్రధాన కాంతి నియంత్రణ యంత్రానికి అనుసంధానించబడి ఉంటాయి. దానినే Master Dimmer అంటారు.

**MAT** మాస్కో ఆర్ట్ థియేటర్

Short for ***Moscow Art Theatre.***

**mat** కప్పు, మూత

Shutter or matting material that is used on the face of a spotlight lens to change the size or shape of a beam cast onto the set.

ఒక రంగదృశ్యం మీద పడే కాంతి పరిమాణాన్ని కాని, ఆకార స్వరూపాన్ని కాని మార్చడానికి గురిదీపం మీద కప్పే మూత.

**matinee** పగటి ప్రదర్శన

An afternoon, sometimes a morning, show.

రాత్రివేళ జరిగే మామూలు ప్రదర్శనలకు భిన్నంగా మధ్యాహ్నం వేళ జరిగే నాటక ప్రదర్శన. ఒక్కొక్కప్పుడు ఉదయం జరిగే ప్రత్యేక ప్రదర్శనలకు కూడా ఈ పదాన్నే వాడతారు.

**mechane** యంత్ర సాధనం

A stage device used in the ancient theatres; the hook and pulley set at the top of the *skene* by which divinities could be raised or lowered; means, literally, machine. See ***dues ex machina.***

గ్రీకు నాటకాలలోను, యితర పురాతన నాటకాలలోను నేపథ్యభవనం (స్కీన్)పై  నుంచి పుల్లీల ద్వారా రంగపరికరాలను కిందికి, పైకి తీసుకుని పోయే యంత్రం, ఆ యంత్రాన్ని ఉపయోగించే విధానం.

**medieval drama** మధ్య యుగీన నాటకం

Drama written and produced during the medieval period in Europe (6th - 16th c.). There is only meagre evidence of theatrical activity in Europe between the sixth and tenth centuries, but by the end of the fifteenth century a number of different types of drama had developed. The first of these, was the *Liturgical Drama*.The *Mystery plays* (also called *Cycle plays*) were based on events taken from the Old and New Testaments.  They were produced as a community effort, with a different craft guild usually being responsible for an individual segment. Other forms of religious drama were the *miracle play* - which dealt with events in the life of a saint-and the *Morality Play.*

క్రీ.శ. 6-10 శతాబ్దాల మధ్యకాలంలో ఐరోపా ఖండంలో వ్యాప్తిలో ఉన్న నాటక ప్రక్రియలను గురించి మనకు అంతగా తెలియక పోయినా, 15వ శతాబ్దాంతానికి విభిన్న నాటక ప్రక్రియలు ఉన్నట్లు దాఖలాలు ఉన్నాయి. అనేక కథాంశాలతో, శైలీ భేదాలతో ప్రదర్శించబడిన అన్ని ప్రక్రియలు మధ్య యుగీననాటకం కిందికే వస్తాయి. చర్చిలో జరిగే ప్రార్థనలలో భాగంగా ఉండే మత (లిటర్జికల్) నాటకాలు మొదటివి. ఇవి లాటిన్ భాషలో ఉండేవి. లీలా నాటకాలు, నీతి ప్రధాన నాటకాలు కూడా మధ్యయుగీన  నాటకాలలో  భాగాలే.

**Meiningen Players** మెయినింజెన్ నటబృందం

A private company developed by the Duke of Saxe-Meiningen (1826-1914) and attatched to his court, which later had far-reaching influence on European theatre. Among its innovations were the coordination of settings, costumes, and stage movement, the attention to ensemble playing, and the introduction of the director as coordinator of all the elements of the theatre.

బవేరియాలో ఒక చిన్న దేశానికి చెందిన డ్యూక్ ఆఫ్ సాక్స్ మెయినింజెన్ (1826-1914) స్థాపించిన నటబృందం. ఈ సమాజం ఆయన దర్బారులో భాగంగా ఉంటూ డ్యూక్ గారి దర్శకత్వంలో నాటకాలు ప్రదర్శించి ఐరోపా ఖండంలోని నాటకరంగాన్ని ప్రభావితం చేసింది. ఆధునిక నాటకరంగంలో ప్రభవించిన ప్రప్రథమ దర్శకుడు డ్యూక్ ఆఫ్ మెయిన్‌జెన్. దృశ్యబంధాలను, దీపన విధానాన్ని, ఆహార్యాన్ని, నటుల గతిచలనాలను - అన్నింటినీ సమన్వయం చేసి ఏకీకృతమైన సంయోజనాత్మకమైన - నాటక ప్రదర్శనలను అందించిన దర్శకుడు. సమీకృత నటనా విధానాన్ని నాటకంలో ప్రవేశపెట్టిన ఘనత ఆయనది, ఆయన నటబృందానిది.

**melodrama** అత్యుద్వేగ ప్రధాన నాటకం

(Gk. *melos*: tune, action, drama). Originally a serious play with music and incidents, developed in France in 18th c. and soon music gave way to violent action. Melodrama follows the structure of tragedy but tends to have action without motivation and employstock characters and a black-and-white view of morality; virtue rewarded and evil punished. The word melodrama came to be synonymous with plays of excessively dramatic content with exaggerated action, episodes of horror and violence with virtue triumphant over evil. Today the word is usually employed in a pejorative sense to indicate a sentimental play relying on sensational effect.

18వ శతాబ్దంలో ఫ్రాన్సు దేశంలో ప్రారంభమైన నాటక ప్రక్రియ. తొలుత సంగీత ప్రధానంగా ఉండి, తరువాత సంగీతంతో సంబంధం లేని పాత్రల కార్యకలాపాలు చూపిన ఈ నాటకంలో రానురాను సంగీతం స్థానంలో హింసాత్మక సంఘటనలు ప్రధానమైనాయి. అత్యుద్వేగాలతో కూడి, దౌర్జన్యాలను ఎక్కువగా చూపిస్తూ చివరకు చెడు శిక్షింపబడుతుందని, మంచి జయిస్తుందనీ చూపే నాటకాన్ని మెలోడ్రామా అన్నారు.

రచనా విధానంలో విషాద నాటకాన్ని పోలివున్నా, ప్రేరణాంశాలు లేకుండా కేవలం చేష్టాధిక్యతే కలిగి, మూసపాత్రలతో, ఏకపథ నైతిక దృక్పథంతో ఉండే నాటకం. ఇందులో ప్రతినాయకుడి చేష్ట వల్ల ఉత్పన్నమైన "ప్రేరణ", వాని వల్ల బాధితులైన

మంచివారు చెందే "వ్యథ"; చివరకు దుర్మార్గ పాత్రలకు పడే శిక్ష – ఈ మూడు ముఖ్యమైన దశలు.

18వ శతాబ్దంలో ఫ్రాన్సు దేశంలో ప్రారంభమైన నాటక ప్రక్రియ. 'మెలో' అనే మాటకు 'సంగీతం' అని అర్థం. తొలుత సంగీత ప్రధానంగా ఉన్న చేష్టాధిక గంభీర నాటకాలనే 'మెలోడ్రామా'లుగా పిలిచినా, రానురాను సంగీతంతో సంబంధం లేని ఏ చేష్టాధిక, ఉద్వేగాధిక నాటకాలనయినా ఆ పేరుతో పిలవడం ప్రారంభమైంది. నాటక రచనా విధానంలో మెలోడ్రామా విషాద నాటక విధానాన్ని పోలి వుంటుంది. కాని విషాద నాటకంలో ఉన్నట్లు సతార్కిక కార్యకలాపాలు ఇందులో ఉండవు. కార్యకారణ సంబంధం లేని కార్యకలాపాలు, వ్యక్తిత్వం లేని మూసపాత్రలు అతి ఉద్వేగ భరితమైన వాచిక ఆంగిక విన్యాసాలు దీనిలో ముఖ్యం. అలాగే అతిస్పష్టమైన నైతిక మూల్యాలు – ముఖ్యంగా నాటకంలో 'చెడు' శిక్షింపబడడం, 'మంచి' గెలవడం – ఈ నాటకాల ప్రత్యేక లక్షణం. దుర్మార్గులు చేసే వంచనలు, వారు పాల్పడే అనైతిక, దౌర్జన్యపూరిత కార్యకలాపాలు, అందువల్ల సన్మార్గులు పొందే అవమానాలు ఈ రకం నాటకాలకు ముఖ్యమైన ఇతివృత్తాలు కనుక అత్యుద్వేగం నాటకం ఆసాంతం ప్రధానంగా ఉండి, దానికి అవసరమైన ప్రేరణలేని చేష్టలు, పరుష పదజాలాల వాడకం ఈ నాటకానికి వాచిక నైశిత్యాన్ని ఇవ్వడం వల్లను, మంచివారు పడే కష్టాల వల్ల, ఆ కష్టాలను అతి ఉద్వేగ, ఆర్ద్రతా ప్రధానంగా చిత్రించడంవల్ల ఈ నాటకాలు 18, 19 శతాబ్దాలలో యూరప్‌లోని అన్ని దేశాలలోని సామాన్య ప్రజామోదాన్ని పొందాయి.

**method, the** ఆంతర నటనా సిద్ధాంతం

A school of acting, evolved from the teachings of Constantin Stanislavsky that stresses on actor's internal development to motivative the character. See ***method acting.***

ప్రఖ్యాత రష్యన్ దర్శకుడు, నటుడు, నాటక సిద్ధాంతకర్త కాన్‌స్టాంటిన్ స్టాన్‌స్లావ్‌స్కీ తన నటులకు తర్ఫీదు ఇవ్వడానికి ప్రపంచించిన నట సిద్ధాంతం. నటుడు తన పాత్ర చిత్రణలో అంతర్ముఖీనమైన "ఆంతర" నటనా విధానాన్ని పెంపొందింప చేసుకోవలసిన అవసరాన్ని, దానికి అనుసరించవలసిన విధానాలను పేర్కొన్న సిద్ధాంతం.

**method acting** ఆంతర నటనా విధానం

An introspective approach to acting based on the system developed by Constantin Stanislavsky for the Moscow Art Theatre in the 20th c. It was said to be a much - needed reaction against artificial acting styles popular at the time of its introduction. According to Stanislavsky the difference between "external" acting of his time and his own method is the difference between acting externally on surfacial methods contrasted with his own "inner feeling for the truth of the role".

కాన్‌స్టాంటిన్ స్టానిస్లావ్‌స్కీ తన మాస్కో ఆర్ట్ థియేటర్ నటుల కోసం రూపొందించిన అంతర్ముఖీన నట సిద్ధాంతం. అప్పటివరకు ప్రచలితంగా ఉన్న బాహ్య అసంగత నటవిధానానికి వ్యతిరేకంగా రూపొందించిన విధానం. నటుడు తనకిచ్చిన పాత్రకు న్యాయం చేయాలంటే పాత్ర లక్షణాలను కూలంకషంగా ఆకళింపు చేసుకోవాలి. వాచిక, ఆంగిక, సాత్త్విక లక్షణాలను తన సొంతం చేసుకోవాలని, అలా చేసుకోవాలంటే పాత్ర చేసే ప్రతి చలనాన్ని, వాగ్విధానాన్ని తనలో యిముడ్చుకోవాలని, యిది మానసిక పరకాయ ప్రవేశమనీ భావించాడు. తన పాత్రల నుంచి అటువంటి అంతర్ముఖీనతను సాధించడానికి అనేక నటనాభ్యాసాలను రూపొందించాడు.

**milk it dry** (వట్టిపోయేదాక) నవ్వులు పిండడం

To squeeze the utmost laughs out of a line or situation.

ఒక మాటనుంచో, చేష్టనుంచో చేతనైనంత హాస్యాన్ని పండించడం.

**mime** మూకాభినయం

Acting entirely by movement and facial expression without words. Also the word for an actor who so performs. See also ***pantomime.***

గతిచలనాలతో, ముఖవిన్యాసాలతో, మాటలు లేకుండా చేసే నటన. ఈ విధంగా నటించే నటుడు.

**mimesis** అనుకరణ

Imitation. An Aristotelian term for *imitation* in its largest sense: not the narrow copying of behaviour by an actor; but the representation of meaningful experience by a drama.

అరిస్టాటిల్ సిద్ధాంతం ప్రకారం సాహిత్య సృష్టికి మూలభూతమైన మాధ్యమం. కేవలం ఉన్నదానిని ఉన్నట్లుగా నటుడు అనుకరించడం అనుకరణ కాదు. ఒక అనుభవాన్ని అర్థవంతంగా ప్రతిపాదించి వ్యాఖ్యానిస్తూ మొత్తం నాటకకార్యాన్ని అనుకరించడమే అనుకరణ అని అరిస్టాటిల్ పేర్కొన్నాడు.

**mimus** ఆశు నాటకం

Initially, improvised Greek folk theatre without masks; after 430 B.C., also written.

తొలుత కరాళాలు లేకుండా ప్రదర్శించిన గ్రీకుల ఆశు నాటకం. క్రీ.పూ. 430 తరువాత అవి ఆశువుగానే కాక పాఠ్యాలుగా కూడా తయారై ఆడబడేవి.

**minimal setting** అత్యల్ప దృశ్యబంధం

A stage setting that is not elaborate. This word is used for a simple setting other than the box set. One such is a set made of cyclorama and drapes. Other methods include an abstract set with a painted back drop and suggestive scenic pieces.

పేటికా దృశ్యబంధానికి ప్రతిగా ఇతర విధానాల ద్వారా తయారుచేసిన దృశ్యబంధం. ఇది కేవలం కొద్ది దృశ్యచిత్రాలతో మాత్రమే అనుసంధానం చేసిన దృశ్యబంధం. ఒక్కొక్కప్పుడు నైరూప్య దృశ్యబంధం ద్వారా సంఘటన జరుగుతున్న ఒక ప్రదేశాన్ని మాత్రమే చూపించడం కూడా ఇటువంటి దృశ్యబంధ చిత్రీకరణే. ఆర్థిక కారణాల వల్ల తెరల ద్వారా దృశ్యబంధాలను చిత్రించడం ఔత్సాహిక నాటకాలలో పరిపాటి.

**ministrel / ministrel show** చౌచౌ/ చౌచౌ ప్రదర్శన

U.S. type of variety show . The performers were Whites with black faces (also sometimes referred to as ‘burnt-cork minstrels’) and there were also Black troupes.

అమెరికాలో పూర్వం ప్రచలితంగా ఉన్న ఒక వైవిధ్యభరితమైన ప్రదర్శన. తెల్లవాళ్ళు ముఖాలకు నల్లరంగు వేసుకొని ప్రదర్శించే నాటకం. ఇటువంటి నాటకాలు ప్రదర్శించడానికి కొన్ని నల్లవారి నాటకాల బృందాలు కూడా ఉండేవి.

**miracle play** మహిమా నాటకం

Broadly used as synonymous with medieval mystery play; more narrow and restricted to plays based on a Saint’s life or a miracle performed by a Saint or Christ.

మధ్యయుగీన నాటక ప్రక్రియ. క్రీస్తు చేసిన మహిమలను గురించో లేదా ఒక మహిమాన్వితుడి (Saint) జీవిత విశేషాల మీదనో రాయబడిన నాటకం.

**mise-en-scene** సంయోజక దృశ్యచిత్రం

(Fr. : *production*). The realization on stage of a dramatic work involving every aspect: dramatic interpretation, direction, design, music and all technical requirements came to mean the entire artistic endeavour of the director; encompasses the whole area of the stage picture and the arrangement of persons in a scene. It combines the meaning of stage setting and directing.

ఈ ఫ్రెంచి పదానికి ‘దృశ్య చిత్రణ’ అని అర్థం. రానురాను దర్శకుడి సర్వ సృజనాత్మక ప్రయత్నానికి ప్రతీకగా నిలిచిన పదం. దృశ్య నిర్మాణాన్ని, దర్శకత్వాన్ని సంయోజనం చేస్తూ రంగచిత్రాలని, నటీనట సంయోజనాన్ని అర్థవంతంగా చేసే విధానం. దర్శకుని సమగ్ర దృశ్య భావనకు మరోపేరు ‘సంయోజనాత్మకత.’

**mixed-media performance** బహుమాధ్యమ ప్రదర్శన

A presentation that mixes live performance with electronic elements, such as projecting of slides, filmsstrips, films, video tapes and recorded music. The method is also called *multimedia production.*

జీవనాటక ప్రదర్శనను స్లైడ్లు, సినిమాల ఖండికలు, విడియోటేపులు, రికార్డు చేసిన సంగీతం వంటి విద్యుదాధారమైన అంశాలతో కలిపి ప్రదర్శించడం. దీనినే 'మల్టీమీడియా ప్రొడక్షన్' – 'భిన్న మాధ్యమ ప్రదర్శన' అని కూడా అంటారు.

**modulation** స్వర దోళనం

The inflection (varying, changing) of the stress or pitch of the voice: upon which word is stressed.

ఒత్తి పలకడంలోనూ, స్థాయిలోనూ స్వరంలో మార్పులు చేయడం. ఏ పదాన్ని ఒత్తి పలకుతున్నాం – అన్నదానిమీద వాక్యార్థం ఆధారపడి ఉంటుంది.

**moist rouge** తడిరంగు

For colouring cheeks and used with grease or powder make-up. Applied after first application of grease paint or cold cream.

ముఖరచనకు వాడే తడిరంగు. ముఖ్యంగా చెంపలకు వాడతారు. తొలిపూతరంగు వేసిన తరువాత ఈ తడిరంగును వాడితే రంగు ముఖానికి అతికిపోయి మెరుస్తూ కనిపిస్తుంది.

**monodrama** ఏకపాత్ర నాటకం

A dramatic entertainment calling for a single speaking actor.

ఒకేఒక నటుడి కోసం ఉద్దేశించిబడ్డ నాటకం.

**monologue** ఏకాంతభాషణం, ఏకపాత్ర భాషణం

(Gk *monos* : single, *logos* : speech). One actor's long speech delivered when alone. Sometimes used to mean soliloquy. Also the term for a short dramatic piece in which one person speaks and performs all the action. As a device it was taboo in the naturalistic theatre.

ఒక పాత్ర రంగస్థలం మీద ఒక్కడే వున్నప్పుడు చేసే భాషణం. ఒక్కొక్కప్పుడు పాత్ర 'తనలో' తాను చెప్పుకొనే మాటల్ని కూడా ఏకపాత్ర భాషణం అని పిలుస్తారు. దీనిద్వారా మనసులోని భావాలను, ఉద్వేగాలను స్వేచ్ఛగా ప్రేక్షకులతో పంచుకొనే అవకాశం ఉంది.

**montage** సంయోజన, భావచిత్ర మేళనం

A combination of elements that forms a unified whole, a single image. Montage is used in literature in general and drama in particular as a device to establish a theme or create an atmosphere through a series of rapidly presented impressions or observations.

సృజనాత్మక కళలో విభిన్న అంశాల మేలుకలయిక. ఈ పదాన్ని ముఖ్యంగా విభిన్నమైన దృశ్య చిత్రాలను సంయోజనం చేస్తూ ఒక కళాత్మకరూపంగా తీర్చిదిద్దడంలో వాడతారు. ఒక భావాన్నో, ఒక భౌతికస్థితినో చూపడానికి భావచిత్ర దృశ్యాలమాలికను త్వరత్వరగా, ఒకదాని వెంట మరొకదానిని చూపుతూ ఆ స్థితిని నిర్వచించే పద్ధతి.

**mood** భావస్థితి

The dominant emotional quality of a character, play or scene; the primary atmosphere created by all the elements of production or performer techniques.

ఒక పాత్రలోగాని, సన్నివేశంలోగాని, నాటకంలోగాని ప్రధానంగా గోచరించే ఉద్వేగ లక్షణం. నాటక ప్రదర్శన లేదా

ప్రదర్శనారీతుల వల్ల సృష్టించబడిన మౌలిక భావస్థితి.

**moral drama** నీతిప్రబోధక నాటకం

Collectively, plays consisting of morals, always ending with religious evil being punished. A 19th c. genre.

19వ శతాబ్దంలో నైతికవాదులు ప్రజలకు చూపడానికి అనువైన దృశ్య ప్రదర్శనగా భావించిన నాటకాలు. ముఖ్యంగా మతసంబంధమైన అనైతికతను ఎత్తి చూపడానికి ఉపయోగించిన మాధ్యమం.

**morality play** నైతిక నాటకం

Medieval form of drama. The moralities were allegorical plays in which abstract concepts, such as Virtues and Vices, Love, Friendship, or the Devil were shown battling for the soul of Man. The play *Everyman,* is the best-known example and one of the very few English moralities to have remained in the world's repertoire.

15, 16 శతాబ్దాలలో మధ్యయుగీన నాటకం చివరిరోజుల్లో ఒక నీతిని ప్రేక్షకులకు చెప్పడానికి ఉద్దేశించిన అన్యాపదేశ పాత్రలతో కూడిన నాటకం. ఇందులో అనేక మానవ గుణాలు పాత్రలుగా చూపబడతాయి. ఉత్తమ గుణాలు, అధమ గుణాలు పరస్పర సంఘర్షణలతో నీతి నిరూపింపబడుతుంది. మధ్యయుగీన ఆంగ్ల నాటకం "Everyman" ఈ తరహా నాటకాలలో ఉత్తమమైనది.

**Moscow Art Theatre (MAT)** మాస్కో ఆర్ట్ థియేటర్

Founded in 1898 by Stanislavksy and Nemerovich Dan Chenko with the aim of opposing the grandiloquent and empty theatrical style then prevailing with a new artistic approach based on truth and true ensemble playing. The theatre opened with A. K. Tolstoy's *Tsar Fyodor Ivanovich*, which was followed by productions of Shakespeare, Sophocles and G. Hauptman.. But its first breakthrough came with the success of Chekov's *The Seagull.* The seagull motif became the emblem of the MAT. Chekhov's other major plays followed and established the company's reputation. In 1911 Stanislavsky invited Craig to direct *Hamlet* and thus made the MAT the focal point of the avant-garde of the day. Meyerhold and Vakhtangov started as Stanislavsky's followers and pupils at the MAT but broke away when they developed into radical innovators. After the October Revolution the MAT gradually developed into the officially approved model for Socialist Realism in the theatre throughout the Soviet Union. Although its actors are still among the most skilful in the world, the somewhat dated Naturalism of its performances makes it an upholder of a great tradition rather than the standard-bearer of modernism that its founders hoped for.

1898లో స్టానిస్లావ్‌స్కీ, నెమిరోవిచ్–దాన్–షెంకో – ఇద్దరూ కలిసి స్థాపించి, తరువాత రోజులలో వాస్తవిక నాటక ప్రయోగాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రాతినిథ్యం వహించిన ప్రఖ్యాత నాటక సంస్థ. తమ రోజుల్లో రాష్ట్రాలలో అమలులో వున్న వాగతిశయ భాషణం నాటకశైలికి భిన్నంగా ఋజుభావానికి, సంయోజక నటనాశైలికి పెద్దపీట వేసిన సంస్థ. టాల్‌స్టాయ్ రాసిన "జార్ పయొడోర్ ఇవనోవిచ్" నాటకంతో ప్రారంభమైన యీ సమాజ ప్రస్థానం తరువాత రోజులలో అంతర్జాతీయంగా ప్రసిద్ధులయిన షేక్స్‌పియర్, సోఫోక్లిస్, హాప్‌మన్ వంటి నాటకకర్తల నాటకాలతో జాతీయంగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ అంతర్జాతీయంగా పురోగామి నాటక సంస్థగా గుర్తింపు పొందింది ఛెకోవ్ రాసిన "ది సీగల్" నాటకంతో. ఆ నాటకం యీ సంస్థకి – సంక్షిప్తంగా దానిని MAT అంటారు – ఎంత పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిందంటే ఆ సంస్థ "సీ గల్" పక్షిని తమ గుర్తుగా (ఎంబ్లమ్) స్వీకరించారు. ఆ తరువాత స్టానిస్లావ్‌స్కీ ఛెకోవ్ నాటకాలన్నింటికి దర్శకత్వం వహించి అంతర్జాతీయంగా గొప్ప పేరు పొందాడు. 1911లో స్టానిస్లావ్‌స్కీ ప్రఖ్యాత బ్రిటిష్ దర్శకుడు గోర్డన్ క్రెయిగ్‌ను తన అనుయాయులైన మేయర్‌హోల్డ్, వాక్టాంగోవ్‌లను నాటకాలకు దర్శకత్వం వహించవలసిందిగా స్టానిస్లావ్‌స్కీ ఆహ్వానించాడు. కాని వీరిద్దరు అనతికాలంలో తమతమ స్వీయ నటనా సిద్ధాంతాలతో MAT నుంచి బయటకు వెళ్లిపోయారు. అక్టోబరు విప్లవం తరువాత రష్యన్ ప్రభుత్వం MAT ను జాతీయసంస్థగా గుర్తించింది. కాని స్టాన్‌స్లావ్‌స్కీ తరువాత MAT ఒకప్పటి గొప్ప సంస్థగా మిగిలిందేకాని, స్వతంత్ర అధునాతన మార్గగామిగా నిలవలేక పోయింది.

**motif** పునరావృతాంశం

A recurring element that contributes to the play's central theme.

ఒక నాటకంలోని ప్రధాన కథావస్తువుకు అనుసంధానించే అంశం. దీనిని చాలాసార్లు పునరావృతం చేయడం వల్ల కథావస్తువులోని ప్రాధాన్యతను వెలికి తీసుకురావడానికి వీలవుతుంది.

**motivation** సహేతుకత, నైమిత్తికత

Cause or causes that move a character in a play to behave as he does : the reason a character does something.

ఒక నటుడు ఒక నిర్ణీత పద్ధతిలో కార్యకలాపాలు సాగించడానికి పురికొల్పే కారణం, హేతువు. కార్యకారణ సంబంధం నాటక కార్యానికి కేంద్రబిందువు. ఒక పాత్ర ఆవిధంగా ప్రవర్తించడానికి మూలకారణమైన అంశం.

**motivational unit** సహేతుకాంశం

A scene unit defined by the initiation and completion (or alternation) of motivation in the dominant character.

ఒక ప్రధానపాత్ర ఒక కార్యాన్ని నిర్వహించడానికి ప్రేరేపించే హేతువు. దీని ఆద్యంతాల (అంటే ఈ ప్రేరణ ప్రారంభమై ఆ ప్రేరణ ఫలితాన్ని పొందేదాక) – మధ్య వున్న దృశ్య భాగం.

**motive** హేతువు, నిమిత్తం, ప్రేరకం

The character's basic desire through the play. Also see ***spine***.

నాటకంలో ఒక పాత్ర కార్యకలాపాలకు మూలమైన ప్రేరకాంశం.

**move on** "మధ్యకు నడు"

The move towards the centre. "Move off" is to move away from the centre to the side. "Move up" to move upstage from the audience and "Move down" is to move down stage towards the audience.

ఒక నటక్షేత్రం నుంచి రంగకేంద్రానికి నడవమని దర్శకుడు నటుడికి చేసే హెచ్చరిక. Move off అంటే రంగకేంద్రం నుంచి తొలగమని, Move up అంటే ప్రేక్షకులకు దూరంగా రంగస్థలం పైభాగానికి నడవమని, Move down అంటే ప్రేక్షకుల వైపుకు క్రిందకు నడవమని అర్థం.

**muff** తడబాటు, అస్పష్టోచ్చారణ

To say a line wrong, either by mixing up the words or by mispronouncing them.

మాటల తడబాటువల్లనో, ఉచ్చారణ లోపాలవల్లనో ఒక వాక్యాన్ని తప్పుగా పలకడం.

**mugging** అతిశయ ముఖజాభినయం

Using exaggerated facial expressions for comic effect, out of a desire to upstage another actor or because of bad acting techinque.

అతి విస్తృతంగా ముఖావయవాలను తిప్పడం. ఇది హాస్యాన్ని పండించడానికి కావచ్చు. మరొక నటుడికన్నా గొప్పగా అభినయించాలన్న ఆకాంక్ష కావచ్చు; లేదా అనుచితమైన నటనా శిల్పం వల్ల కావచ్చు – కారణం ఏదైనా యీ అతిశయ ముఖజాభినయం వల్ల నటుని యందు విరక్తి కలిగే ప్రమాదం వుంది.

**multimedia performance** బహుమాధ్యమ ప్రదర్శన

See ***mixed-media performance.***

**multiple settings** బహుళ దృశ్యబంధాలు

A form of stage setting, common in the Middle Ages, in which several locations are represented at the same time; also called ***simultaneous setting***. Used also in various forms of contemporary theatre.

దృశ్యబంధ నిర్మాణంలో మధ్యయుగీన కాలంలో అనుసరించిన ఒక పద్ధతి. ఒకేసారి ఒకే ప్రదేశాన్ని కొద్ది నేపథ్య భేదాలతో ఒకే చోట చూపడం. వీనినే సమాంతర దృశ్యబంధాలు (simultaneous setting) అని కూడా అంటారు. ఆధునిక నాటకరంగంలో సన్నివేశాల బాహుళ్యం వున్న నాటకాలలో ఇటువంటి దృశ్యబంధాల ఆవశ్యకత ఉంది.

**mummer / mummer play** పునరుజ్జీవ నాటకం

An actor who participates in a mumming play - i.e., a play depicting the death and resurrection of a folk hero - e.g., St. George. Its origins can be traced to 18th c., but it became popular in England in the 19th c. The actors wore black face and only men took part in it. Roles were often passed down from father to son.

సెయింట్ జార్జ్ వంటి జానపద నాయకుల మరణం, పునరుజ్జీవనం మొదలైన బహుళ ప్రచారంలో వున్న ఇతివృత్తాలతో రాయబడిన నాటకాలలో పాల్గొనే ముఖ్యనటుడు లేదా బహుళ ప్రచారంలో వున్న నాటకం. నృత్యాలు, పాటలతో నిండివున్న సంప్రదాయ పాత్రలు, విదూషకుని హాస్యం ప్రముఖంగా వుండి 18వ శతాబ్దంలోని ఆంగ్ల గ్రామీణ ప్రజలను అలరించిన ప్రక్రియ.

**muses, the** అధిష్టాన దేవతలు

The muses were daughters of Zeus and Mnemosyne (memory). In Greek and Roman mythology they presided over song and drama and brought inspiration. Nine in number, each was assigned to care a particular department of literature, art or science. The three that presided over phases of the drama are: Malpomene, muse of tragedy; Thalia, muse of comedy; Terpsichore, muse of choral dance and song.

గ్రీకు, రోమన్ సంప్రదాయంలో సాహిత్య కళావిభాగాలను తొమ్మిదిగా విభజించి ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క దేవతను అధిపతిగా పేర్కొంటారు. నాటకరంగంలో – మెల్పోమీన్ విషాదానికి, థాలియా హాస్యనాటకానికి, తెర్ప్సికోర్ బృందగాన నాట్య సంప్రదాయాలకు అధిపతులు.

**music** సంగీతం

Listed by Aristotle as one of the six essential elements in the drama. Today, frequently interpreted as the rhythm and harmony of a play.

నాటకానికి అత్యావశ్యకమైన ఆరు అంశాలలో సంగీతం కూడా ఒకటి అని అరిస్టాటిల్ పేర్కొన్నాడు. అయితే ఇవాళ గతి, లయ, శ్రావ్యత అనేవి సంగీతానికి బదులుగా వాడబడే పదాలు. గద్య నాటకాలలో కూడా ఈ లక్షణాలు ఉంటాయన్నది నాటకవేత్తల అభిప్రాయం. అందువల్లనే అరిస్టాటిల్ వాడిన ఈ పదానికి 'హార్మొని' (శ్రావ్యత) అని కూడా అర్థం చెబుతారు.

**music cues** సంగీత సూచికలు

A cue for the commencement of music. Hence *music cue sheet.*

నాటకంలో ప్రాసంగిక సంగీతానికో, భావస్థితి ప్రధాన సంగీతానికో లేదా నేపథ్య సంగీతానికో రచయిత లేదా దర్శకుడు సూచించే ప్రదేశాలు. ఈ సూచికలన్నింటిని ఒకచోట నిబంధిస్తే దానిని 'సంగీత సూచికా పట్టిక' అంటారు.

**music hall** వినోద సంగీతశాల, సంగీత వినోదం

In British terminology a vaudeville theatre (19th century). Originally the place for an entertainment consisting of a series of tunes by individual performers before an audience seated at supper tables.

బ్రిటీష్ పరిభాషలో ఏవిధమైన మనోరంజక దృశ్య సంగీత ప్రదర్శనకైనా ఈ పేరును వాడేవారు. 19వ శతాబ్దంలో రాత్రి

భోజనాలకు పూర్వం అతిథులు భోజనశాలకు చేరుకునేలోగా ప్రదర్శించే ప్రధానమైన వినోద సంగీత ప్రదర్శన.

**musical comedy** సంగీత హాస్య నాటకం

Light entertainment consisting of music, songs and dance, in addition to a story and dialogue. The best examples are *Oklahama* (1943), *West Side Story* (1957 and *My Fair Lady* (1956). The commercial theatre, both at West End and Broadway, is dominated by the Musical.

సంగీతమూ, పాటలు, నృత్యాలు ప్రధానంగా ఉండి కథ, సంభాషణలు కూడా కలిగివున్న తేలికపాటి వినోద నాటకం. ఈరకం నాటకాలకు 'ఓక్లహోమా', 'వెస్ట్‌సైడ్ స్టోరీ', 'మై ఫెయిర్ లేడీ' చక్కని ఉదాహరణలు.

**musical play / musical theatre** సంగీత నాటకం / సంగీత నాటకరంగం

A type of entertainment fusing elements of ballad opera, early burlesque and minstrel shows. Many of them might be called musical comedies, but in recent years, not necessarily comic. This form has become very popular in the U.S. and slowly moving on to occupy an important place in Britain and France since 1920s.

సంగీత ప్రధాన జానపదగాథా రూపాలు, అవహేళన నాటకాలు, మినిస్ట్రల్ షోస్ – వీటి లక్షణాలను సమన్వయించి ఏర్పడ్డ ఒక దృశ్యవినోదం. ఇందులో చాలవరకు సంగీత హాస్యనాటకాలు ప్రాముఖ్యాన్ని వహించాయి. ఇటీవల వచ్చిన కొన్ని ఈ తరహా నాటకాలు హాస్యరహితంగా ఉండటంతో వీటిని 'సంగీతనాటకాలు'గా మాత్రమే పేర్కొంటున్నారు. 1920 నుంచి ఇప్పటిదాకా అమెరికాలోను, ఇతర యూరోపియన్ దేశాలలో కూడా ఎంతో ప్రజాదరణ పొందిన నాటకప్రక్రియ.

**music plot** సంగీత ప్రణాళిక, సంగీత రూపరేఖ

A list of the musical items to be played during a performance, with cues.

ఒక నాటకంలో ఎక్కడెక్కడ, ఎప్పుడెప్పుడు ఎవరు ఏవిధంగా సంగీతాన్నిగాని, వాద్యసంగీతాన్ని గాని ఉపయోగిస్తారో సూచించే పట్టిక.

**mystery play** మార్మిక నాటకం

Medieval drama concerned with Biblical subjects, presented in various English towns on church festival days, by the members of trade guilds. Four cycles of such plays now survive from the 14th century, based on the names of the towns. See ***Cycle plays***.

బైబిల్‌లోని కథలను నాటకీకరించిన మధ్యయుగీన నాటక ప్రక్రియ. ముఖ్యంగా క్రీస్తు జననం, జీవితం, పునరాగమనాలను చిత్రించే ఈ మార్మిక నాటకాలు క్రైస్తవ దేవాలయాల ఉత్సవాలలో వృత్తి సంస్థల (Guild) సభ్యుల చేత ప్రదర్శింపబడేవి. ఇవి చర్చి నుంచి బయటకు వచ్చి ఆరుబయలు రంగస్థలాల మీద ప్రదర్శించడం ప్రారంభం అయ్యాక నాటకచక్రాలుగా (Cycle) ప్రదర్శింపబడ్డం ఆచారం అయింది. 14వ శతాబ్దంలో ఇటువంటి నాటకచక్రాలను అవి ప్రదర్శింపబడిన లేదా ప్రదర్శనలు ప్రారంభమైన పట్టణాల పేర్లతో ప్రచారాన్ని పొందాయని ఆంగ్లనాటక చరిత్ర చెబుతున్నది.

**myth** పురాగాథ

A system of belief that accounts for the creation of the world and the operation of the universe. Also, a traditional tale involving legendary figures and archetypes. Aristotle used the word to describe the plot of a tragedy (*mythos).* Among modern dramatists who used mythical stories in writing plays include Jean Giraudoux, Eugene O'Neill and T.S. Eliot.

ప్రపంచ ఆవిర్భావాన్ని గురించి, ప్రాణుల మనుగడను గురించి చెప్పే గాథల ఒక పురారూపం. ఈ పురాణగాథలకు గ్రీకు నాటక చరిత్రలో ఎంతో ప్రాధాన్యత వుంది. అలాగే క్రైస్తవ మత స్ఫోరకమైన మధ్యయుగీన నాటకాలలో క్రైస్తవ పురాగాథలకు అంతే ప్రాముఖ్యం వుంది. ఈ పురాగాథలు ఆధారంగా ఆధునిక నాటకకర్తలు చాలమంది ఆధునిక భావాలను వ్యక్తీకరిస్తూ నాటకాలు రాశారు. వారిలో జాఁ గిరదో, యూజీన్ ఓనీల్, టి.యస్. ఇలియట్ ముఖ్యులు.

# N

**national theatre** జాతీయ నాటక సంస్థ

A theatre officially recognised by a national government as of nationwide importance.

జాతీయ స్థాయిలో ప్రభుత్వం చేత ఆధికారికంగా గుర్తించబడిన నాటక సంస్థ.

**nativity play** క్రీస్తు జనన నాటకం

That part of a medieval cycle concerned with the Birth of Christ (usually including the stories of Herod, the Magi, and the Shepherds); sometimes including the conception and related matters.

మధ్యయుగీన నాటకచక్రంలో క్రీస్తు జననాన్ని గురించిన – ముఖ్యంగా హెరాడ్, మాజై (ముగ్గురు వివేకవంతులు), గొర్రెలకాపరుల కథలతో కలిసి వుండే క్రైస్తవ నాటకం.

**naturalism** యదార్థవాదం, అతివాస్తవికవాదం

A style of writing and performing which exactly reproduces the speech and behaviour of real life - 'a slice of life'. Often considered an extreme form of realism, attempts to reproduce life as exactly as possible; usually associated with philosophical determinism - the doctrine that all life and charcters are determined by natural causes and non-selective. The most important theoretician of Naturalism was Zola. Zola based his ideas on the importance of environment and heredity on the character and fate of individuals and advocated the replacement of the old concepts of tragic guilt and destiny by these scientific facts. Many of the theatrical innovators at the turn of the century, Antoine and his Theatre Libre, Brahm, and Stanislavsky were champions of Naturalism.

నిత్యజీవితాన్ని యధాతథంగా సాహిత్యం వ్యక్తీకరించాలనే 19వ శతాబ్దంలో ప్రచలితమైన వాదం. జీవిత ఖండాన్ని యధాతథంగా సాహిత్యం ప్రతిబింబించాలన్నది ఈ వాదం వ్యక్తీకరించే సిద్ధాంతం. వాస్తవికవాదానికి దగ్గరగా ఉన్నా, ఈ సాహిత్యం నియతివాద (philosophical determinism) లక్షణాలను అనుసరిస్తుంది. జీవితం విధివల్లనో, మానవుడు చేసే అపరాధాలవల్లనో కాక ప్రాకృతిక కారణాలైన వారసత్వ (heredity), పరిసరాల (environment) మీదనే ఆధారపడి వుంటుందన్న సిద్ధాంతాన్ని ప్రపంచిస్తుంది. ఈ సిద్ధాంతకర్త ఎమిలీ జోలా. ఆయన రాసిన నాటకాలే యీ సిద్ధాంతానికి ఉదాహరణలు. హాప్‌మన్ రాసిన "ది వీవర్స్", గోర్కీ రాసిన "లోవర్ డెప్త్స్" కూడా ఈ రకం నాటకాలే! ఇబ్సన్ చివరిరోజుల్లో రాసిన నాటకాలు, ఆంటన్ చెకోవ్ నాటకాలు, స్ట్రిన్డ్‌బెర్గ్ నాటకాలు యీ కోవకు చెందుతాయన్నది కొందరి వాదం. 20వ శతాబ్ద ప్రారంభంలో ప్రఖ్యాత నాటకాలకు దర్శకత్వం వహించిన ఆంత్వా, బ్రహ్మ్, స్టానిస్లవ్‌స్కీలు యదార్థశైలీవాదులే.

**naturalistic acting** యదార్థ నటనాశైలి

Stage representation, especially a style of acting, which is or which seeks to be without exaggeration.

వాస్తవిక జీవన విధానాన్ని యధాతథంగా ప్రతిబింబించే నాటకాలలోని పాత్రలు నిత్యజీవితంలో మాదిరిగానే మాట్లాడడం, నడవడం, భావాలను వ్యక్తీకరించడం మొదలైనవానిని ప్రతిబింబిస్తూ అభినయ విధానంలో అవాస్తవికతకు చోటివ్వని నటనాశైలి.

**naturalistic play / drama** యదార్థ నాటకం

A play presenting an unadorned slice of life on the stage. Initiated by Emile Zola with the dramatizations of his "Therese Requin" (1873) and distinct from Realism in its concept of truth as synonymous with verifiable fact. Based on the twin theories of "heredity" and "environment" as determinants of human behaviour, it helped freeing the stage from outworn conventions and sentimentality.

జీవిత దృశ్యాలను యధాతథంగా రంగస్థలం మీద ప్రయోగించాలనే వాదంతో రాయబడిన నాటకం. ఎమిలీ జోలా తన నవల 'థెరీస్ రాక్విన్' (1873)కు నాటకీకరణ చేయడంతో ఈ రకం నాటకాలు ప్రారంభం అయ్యాయి. యధార్థం అని మనం నిర్ధారణ చేసుకోగల నిజాలను మాత్రమే రంగస్థలం మీద చూపించాలని, "వంశపారంపర్యం", "వాతావరణం" – యీ రెండే మనిషి ప్రవర్తనను నిర్ధారిస్తాయని సూత్రీకరించే యీ రకం నాటకాలవల్ల నాటకరచనలో అంతవరకు వస్తున్న జీర్ణ నాటక సంప్రదాయాల నుంచి విముక్తి కలిగిందని విమర్శకులు భావిస్తారు. దీనికి వాస్తవిక వాదానికి భేదం ఒక్కటే : వాస్తవిక నాటకాలలో దృశ్యాలను నిత్యజీవితంలోలాగా యధాతథంగా విస్తృత దృశ్యచిత్ర ప్రాతిపదిక మీద చూపించే అవసరం ఉండదు. అక్కడ వాస్తవికతను ప్రతీకాత్మక ప్రాతినిధ్య దృశ్యచిత్రాల ద్వారానే ప్రతిబింబింపచేస్తారు. ఇక యధార్థ నాటకాలలో జీవితాన్ని యధాతథంగా ఛాయాగ్రహణంలో చూపే ప్రతిబింబంలాగా వ్యక్తీకరించాలన్న నియమం ఉంది.

**nautical drama** నావికా నాటకం

A kind of romantic melodrama popular in England in the late 18th and early 19th centuries. Besides the usual characters of melodrama, i.e., innocent victim, ruthless villain and stalwart hero, the nautical drama added one more dimension: the hero was a sailor and would go to save a damsel in distress.

కాల్పనిక, అధికోద్వేగ ప్రధాన నాటకం. ఇంగ్లండులో 18వ శతాబ్దం చివర, 19వ శతాబ్దం తొలిరోజుల్లో ఆదరణ పొందిన నాటకరూపం. అధికోద్వేగ నాటకాలలో మామూలుగా కనిపించే అమాయక దండితులు, కరుణ ఎరుగని ప్రతినాయకులు అందరికన్న ధీమంతుడైన నాయకుడు – వీనితోపాటు యీ నావికా నాటకాలలో ప్రధాన లక్షణం ఒక నావికుడు నాయకుడు కావడం. నావికాదళంలో ఉండి సెలవులలో యింటికి వచ్చినపుడు ప్రమాదంలో చిక్కుకొన్న ఒక అందమైన వనిత తటస్థపడడం, ఆమెకు సాయం చేస్తూ ప్రేమలో పడడం చివరకు పెళ్ళి చేసుకోవడం కథా వస్తువు.

**neo-classicism** నూతన సాంప్రదాయికత

A literary style of Restoration drama that revived the classical unities of time, place and action which were previously ignored by the Elizabethan playwrights.

పురాతన సాంప్రదాయికతను పునర్నిర్మించి ఆ పద్ధతిలో రాసిన రచనలు. అరిస్టాటిల్ సిద్ధాంతాలను తు.చ. తప్పకుండా ఆమోదించాలని దానికి విపరీతార్థాలు యిచ్చిన రెస్టోరేషన్ కాలంనాటి నాటకాలలో అనుసరించిన సాహిత్య సిద్ధాంతం. ఎలిజబెతాన్ నాటకాలు యీ త్రివిధ ఐక్యాలను విస్మరించిన కారణంగా, వాటికి ప్రతిగా త్రివిధ ఐక్యాలను తప్పకుండా పాటిస్తూ నాటకాలను రాయాలనే సిద్ధాంతం.

**neo-classical comedy** నూతన సాంప్రదాయిక హాస్యనాటకం

Drama which attempts to imitate Greek or Roman models in the unities, decorum, the balance of characters, etc. especially during 17th and 18th centuries.

సంప్రదాయ నాటక సాహిత్యంలో ప్రధానమైన నాటకీయ విలువల్ని, పద్ధతుల్ని అనుసరించే నాటకం. ఐక్యత్రయం, గంభీరత, పాత్రల సమతూకం వంటి లక్షణాలు ఇందులో ముఖ్యం. భాషాపరంగా కూడా ఆనాటి భాషను తలపింపచేసే భాషను, ఒక్కొక్కప్పుడు సంప్రదాయ నాటక రచయితలు వాడిన ఛందస్సులను వాడడం ఈ నాటకాలలో కనిపిస్తుంది. 17, 18 శతాబ్దాలలో ఆంగ్ల నాటక సాహిత్యంలో ఇది ప్రచలితం అయింది.

**neo-classical drama** నూతన సాంప్రదాయిక నాటకం

See ***neo-classicism***.

**neo-classical tragedy** నూతన సాంప్రదాయిక విషాద నాటకం

Generally, the drama of the Neo-Classical period in England (1660-1798). Specifically the heroic drama of the Restoration and the imitations of the classical drama in such plays as Addison's *Cato* (1713).

1660–1798 మధ్య కాలంలో ఇంగ్లండులో ప్రచలితమైన నూత్న సాంప్రదాయిక విషాద నాటకం. ముఖ్యంగా రెస్టొరేషన్ కాలంనాటి వీరరస ప్రధాన నాటకం (Heroic Drama). సంభాషణలలో అతిశయోక్తులతో కూడిన వాగ్వైఖరి దౌర్జన్యపూరితమైన కార్యకలాపాలు, భీభత్స, అద్భుత దృశ్యాలు ఉండి అంత్యప్రాసలతో కూడిన 'హీరోయిన్ కప్లెట్' అనే ద్విపాద ఛందస్సుతో రాయబడిన నాటకం. ఎడిసన్ రాసిన "కాటో" (1713) ఇటువంటి నాటకాలలో ముఖ్యమైనది. డ్రయిడెన్ రాసిన "కాంక్వెస్ట్ ఆఫ్ గ్రెనడా" వంటి విషాదనాటకం కూడా నూతన సాంప్రదాయిక నాటకమే.

**New Comedy** నవీన హాస్య నాటకం

See **Greek comedy.**

**New Theatre** నవీన నాటకరంగం

A generic term covering innovations made in theatre practice since about 1960 by such groups as Grotowski's Polish Laboratory Theater, the Open Theatre, and the Living Theatre. Despite differences between the groups, they are alike in their demands that theatre be a serious, even spiritual, experience for actors and audience. They seek to eliminate all that is inessential or frivolous in theatre. They generally tend to emphasize the importance of ritual, an intimate bond between actors and audience, and the intense dedication of a closely knit group of actors, working together over a long period of time.

1960 ప్రాంతాల నుంచి పశ్చిమదేశాలలో ప్రారంభమైన విభిన్న పురోగామి నాటక సంప్రదాయాలకు అన్నింటికీ కలిపి వాడే సామూహిక పదం. వారివారి అభిప్రాయాలలో భేదం ఉన్నా, యీ సంస్థలన్నీ నాటకం అటు ప్రేక్షకులకు, ఇటు నటులకు కూడా ఒక గంభీరమైన దాదాపు ఒక ఆధ్యాత్మికమైన అనుభూతిని అందించాలని భావన చేశాయి. కేవలం అలంకారికమూ, అనావశ్యకము అయిన అంశాలను పరిహరించాలని, జీవితానుభవాలకు మూలమైన కర్మకాండకు మానవ జీవిత చర్యలకు గల సంబంధాన్ని అధ్యయనం చేసి నాటకంలో దానికి భాగదేయం కల్పించాలని, నటులకు ప్రేక్షకులకు మధ్య దగ్గరి సంబంధం వుండాలని, దృఢమైన సమాన భావాలు ఉన్న నటుల దీర్ఘకాల కృషే నాటకానికి ఆలంబనం కావాలని భావించిన నాటకోద్యమం, గ్రొటొస్కీ, "పోలిష్ లాబొరేటరీ థియేటర్". "ఓపెన్ థియేటర్", "ది లివింగ్ థియేటర్" వంటివి యీ నమ్మకాలతోనే అధునాతన నాటక చరిత్రను సృష్టించాయి.

**Noh** 'నో' నాటకం

A rigidly traditional form of Japanese drama which dates back in its present form to the fourteenth century. Noh plays are short dramas combining music, dance, and lyric with a highly stylized and ritualistic presentation. Virtually every aspect of the production - including costumes, masks, and a highly symbolic setting - is prescribed by tradition. Started as a religious ceremony in 14$^{th}$C., it developed a repertoire of over 240 plays.

పూర్తిగా సంప్రదాయ బద్ధమైన జపాన్ దేశ నాటకం. ఇప్పుడు ప్రదర్శిస్తున్న పద్ధతి 14వ శతాబ్దం నుంచీ ప్రాచుర్యంలో ఉంది. 'నో' నాటకాలు తక్కువ నిడివి కలిగి, సంగీత నృత్య గేయాలతో నాటకీయ శైలిలో ఉండి ఉత్సవ కర్మకాండలలో ప్రదర్శించేవారు. ఈనాటికి మతసంబంధమైన ఉత్సవాలలో ఈ కరాళ నృత్య సంగీత నాటకాలు శైలీబద్ధ విధానంలో ప్రదర్శించడం ఆనవాయితీ. ఇందులోని ఆహార్యం, దుస్తులు, కరాళాలు, ప్రతీకాత్మక దృశ్యబంధం – అన్నీ సంప్రదాయాన్ని తు.చ. తప్పకుండా పాటిస్తాయి.

**noises off / noises off-stage** నేపథ్య శబ్దాలు

Sound effects performed off stage in relation to the stage action and to enhance the realism of that action.

రంగస్థలం మీద జరుగుతున్న కార్యకలాపాలకు అనువుగా వాస్తవికతకు దగ్గరగా ఉండడానికిగాను రంగస్థలం వెనక భాగం నుంచి వినిపించే శబ్దాలు.

**notices** వార్తా కథనాలు

Reviews; dramatic criticisms; clippings.

ఒక నాటక ప్రదర్శనను గురించి పత్రికలలో వచ్చే సమీక్షలు; విమర్శలు.

**nut** ఖర్చు

The cost of producing a show.

ఒక ప్రదర్శనకు అయ్యే మొత్తం ఖర్చు.

# O

**Oberammergau** ఓబర్‌మార్‌గావ్

Village in Upper Bavaria, famous for its traditional religious drama. During the plague epidemic of 1633 the villagers made a vow to perform a *Passion Play*; it was first staged in 1634 and every ten years thereafter was enacted by the village people as a mass spectacle. It became internationally known after the appearance of the actor E. Devrient and today has its own festival theatre.

సంప్రదాయ మతనాటకాన్ని ప్రదర్శించడంలో అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన ఉత్తర బవేరియాలోని ఒక పల్లెటూరు; ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ప్రదర్శించే క్రీస్తు నాటకం. 1633లో ఆ గ్రామంలో ప్లేగు వ్యాపించినప్పుడు, ప్రజలంతా కలిసి ప్లేగు తగ్గితే తామంతా క్రీస్తు నాటకాన్ని ప్రదర్శిస్తామని మొక్కుకున్నారు. 1634 నుంచి ప్రతి పది సంవత్సరాలకొకసారి ప్రదర్శించే ఈ క్రీస్తునాటకంలో (క్రీస్తును శిలువ వేసిన నాటకాన్ని 'పాషన్ ప్లే' అంటారు) ఆనాటి మత సంప్రదాయాలు, కర్మకాండ, ఉత్సవ సంప్రదాయాలు ప్రతిబింబించడం వల్ల, ప్రఖ్యాత నటుడు దెవ్రియాంత్ ఇందులో క్రీస్తుగా నటించడం వల్ల దీనికి అంతర్జాతీయ ఖ్యాతి లభించింది. ఈనాటికీ ఈ నాటక ప్రదర్శన కొనసాగుతూనే ఉంది.

**Obie (distinguished play) award** ఓబీ పురస్కారం

An annual prize initiated by *The Village Voice*, a Greenwich Village paper published in New York, at the end of the 1955-56 theatre season, in order to give recognition to theatrical achievement in the Off-Broadway theatre.

బ్రాడ్వేయేతర నాటకరంగంలోని విశిష్ట ప్రదర్శనలను గౌరవించడానికి 'విలేజ్ వాయిస్' అనే 'గ్రీనిచ్ విలేజ్' పత్రిక ప్రారంభించిన వార్షిక పురస్కారం. ఇది 1955–56 నుంచి ప్రారంభమైంది.

**objective** లక్ష్యం, ధ్యేయం

Stanislavsky's word for the goal a character has in a particular scene or throughout a play.

నాటకంలోని ఒకరంగంలోనో, నాటకం ఆసాంతంగానో ప్రతి పాత్ర ఒక లక్ష్యసాధనకు పని చేస్తుందని, దానిని గ్రహించి దానిని నెరవేర్చే ధ్యేయంతో నడుస్తుందని చెప్పడానికి పాత్రచిత్రణలో స్టానిస్లావ్‌స్కీ ప్రతిపాదించిన పదం. నాటకంలో ప్రతి పాత్ర చేసే కార్యకలాపాలు ఈ లక్ష్యసాధన ధ్యేయంతోనే జరుగుతాయి. ఉదాహరణకు షేక్స్‌పియర్ రాసిన 'ఒథెల్లో' నాటకంలో ఇయాగో తనకు ఉన్నత పదవి ఇవ్వడంలో అన్యాయం జరిగిందనీ, అది ఒథెల్లో వల్లనే జరిగిందని నిర్ణయించుకొని అతని మీద పగ సాధించాలన్న లక్ష్యంతో ఎటువంటి ప్రమాదాలు వాటిల్లిన వెనుకాడడు. ప్రతి పాత్ర – ముఖ్యంగా ప్రధాన పాత్ర తన కార్యకారణ సంబంధాన్ని నిర్వచించుకోవడానికి అవసరమైన పదం.

**objectivity** వస్త్వాశ్రయత, పరాశ్రయత

An actor's focus on outward ramifications of reality; the opposite of subjectivity, which deals with inner feelings and thoughts.

వాస్తవికతను వ్యక్తీకరించడానికి నటుడు రెండు విధానాలను అనుసరిస్తాడు – అవి బాహ్య, ఆంతర వాస్తవికతా చిత్రణలు. ఈ రెండు విధానాలలో బాహ్యరూపావిష్కరణకు నటుడు చేసే ప్రయత్నం పరాశ్రయత.

**obligatory scene** అనివార్య రంగం, అవసర సన్నివేశం

Based on a French critic, Francisque Sarcey (1828-99)'s theory of *scene a faire* ("the scene the audience expects") which was to satisfy the adudience's sense of "expectation mingled with uncertainty". William Archer (1856-1924), a British critic, in his book *Play-Making* (1912), talked about a scene "which the audience (more or less clearly and consciously) foresees and desires, and absence of which it may with reason resent."

ఫ్రెంచ్ నాటక విమర్శకుడు సార్సీ ప్రతి నాటకంలోను "ప్రేక్షకులు ఆశించే ఒక దృశ్యం" ఉంటుంది అనే ప్రతిపాదన ఆధారంగా ఆంగ్ల విమర్శకుడు విలియం ఆర్చర్ తాను రచించిన "ప్లే మేకింగ్" అనే గ్రంథంలో సూత్రీకరించిన సిద్ధాంతం. నాటక పర్యవసానంగా ప్రేక్షకులు ఎటువంటి దృశ్యం లేకపోతే హతాశులౌతారో ఆ దృశ్యం. అటువంటి సన్నివేశాన్ని అనివార్య దృశ్యం అనడానికి అయిదు లక్షణాలు తెలిపాడు ఆర్చర్:

1. నాటకాంతర్గతంగా ఇతివృత్తపరంగా ఉన్న తార్కికత దృష్ట్యా ఈ దృశ్యం అవసరం. (ఇబ్సన్ రాసిన 'డాల్ఫ్ హౌస్' ముగింపును దీనికి ఉదాహరణగా పేర్కొన్నాడు ఆర్చర్).
2. నాటకీయతను సాధించడానికి అత్యావశ్యకమైన దృశ్యం.
3. రచయితే తన నిర్మాణ విధానంలో భాగంగా అటువంటి సన్నివేశం రాక తప్పదన్నట్లుగా ప్రవేశపెట్టిన దృశ్యం.
4. నాటకంలో పాత్ర స్వభావం మారినప్పుడో, లేదా అతని మనోనిశ్చయం మారినప్పుడో ఆ మార్పును సమర్థనీయమైనదిగా చేయడానికి అవసరమైన దృశ్యం.
5. చరిత్ర, లేదా ప్రాంతీయగాథ అటువంటి దృశ్యం అనివార్యంగా శాసించవచ్చు.

అయితే ఈ 'అనివార్య దృశ్యం' ఆధునిక నాటకాలకు అన్వయించదు. సుసంఘటిత నాటకం (వెల్–మేడ్ ప్లే) వంటి నాటక ప్రక్రియలను విశ్లేషించినపుడు మాత్రమే ఈ సిద్ధాంతాన్ని అన్వయింపచేయడానికి అవకాశం ఉన్నది.

**observation** పరిశీలన

One of the important ways Stanislavsky suggests for actors to equip themselves with creativity is observation; observation of nature, and different human beings from all walks of life. Such constant observation of how people talk, walk and behave will have rich traces in the actor's emotion memories.

స్టానిస్లావ్‌స్కీ తన సిద్ధాంతంలో నటుడి ప్రాథమిక శిక్షణలోనూ, తన సృజనాత్మకతను పెంపొందించుకోవడలోనూ అవసరం అని భావించిన ఒక అంశం. ప్రపంచాన్ని, పరిసరాలను, చుట్టూ వుండే వ్యక్తులను, వారి ప్రవర్తనా విధానాన్ని, చివరకు దైనందిన జీవితాలలో వారు మాట్లాడడం, నడవడం వంటి విషయాలను కూడా జాగ్రత్తగా పరిశీలించినప్పుడే నటుడు ఉద్వేగ స్మృతి ద్వారా ఈ అనుభవాలను జ్ఞప్తికి తెచ్చుకోవడం ద్వారా తన పాత్రచిత్రణకు న్యాయం చేకూర్చగలడు.

**obstacle** అవరోధం

That which delays or prevents the achieving of a goal by a character. An obstacle creates complication and coflict.

ఒక పాత్ర తన ధ్యేయాన్ని నెరవేర్చుకోవడానికి ఎదురైన అడ్డంకి. నెరవేర్చదలుచుకున్న ఒక లక్ష్యానికి అవరోధం ఏర్పడడం వల్ల నాటక గమ్యసాధనకు, ఎదురయ్యే అవరోధాలకు మధ్య సంఘర్షణ ఏర్పడి నాటకం జటిలమవుతుంది.

**Off-Broadway** దూరస్థ బ్రాడ్‌వే నాటకరంగం,
దూరస్థ వ్యాపార నాటకరంగం

A term used to denote that part of the New York theatre which does not fall under the concept of Broadway (i.e., the fully commercialized sector). The distinction has its artistic aspect, as the Off-Broadway

theatre is more adventurous in producing plays of literary merit or social relevance, and more experimental with staging techniques.

అన్నిరకాలుగా వ్యాపార నాటకరంగంగా పేరొందిన బ్రాడ్‌వే నాటకరంగ లక్షణాలకు వ్యతిరేకంగా ప్రారంభమైన న్యూయార్క్ నాటకరంగం. ఈ దూరస్థ వ్యాపార నాటకరంగం ఉత్తమమైన కళాత్మక సాహిత్య విలువలు ఉన్న నాటకాలను, ప్రదర్శనలను పెంపొందించడానికి దోహదపడ్డది. ప్రదర్శన పద్ధతులలో సరికొత్త ప్రయోగాలను కూడా చేపట్టింది.

**Off-off-Broadway** — దూరతమ బ్రాడ్‌వే నాటకరంగం, దూరతమ వ్యాపార నాటకరంగం

The sector of the New York theatre which is outside the ambit even of Off-Broadway theatre. The concept spread in the early 1960s when avant-garde groups sprang up in cafes and cellars in Greenwich Village. Similar style productions are to be found in London's Soho. Here the performers are even less well paid (or not at all), than in the Off-Broadway theatre and both artistically and politically they tend to be more extreme.

దూరస్థ వ్యాపారరంగానికి కూడా సుదూరంగా వున్న అధునాతన ప్రయోగ నాటకరంగం. 1960 దశకంలో గ్రీనిచ్ గ్రామంలోని హోటళ్ళలోను, సెల్లార్‌లలోను పురోగామి నాటకసంస్థలు ప్రదర్శించిన ప్రయోగాలతో వ్యాపార నాటకరంగానికి సుదూరంగా నాటకాన్ని తీసుకొనిపోవాలని, ఆఫ్ బ్రాడ్‌వే కూడా బ్రాడ్‌వే మాదిరిగానే వ్యాపార లక్షణాలను సంతరించుకుంటున్నదని, అందువలన ఆ లక్షణాలకు దూరంగా నాటకరంగాన్ని ఉంచాలని ప్రారంభమైన ఉద్యమం. ఇటువంటి ఉద్యమమే లండన్‌లోని సోహో లో కూడా బయలుదేరింది. సృజనాత్మకంగాను, రాజకీయంగాను, ఆర్థికంగాను కూడా గుర్తింపు తెచ్చుకున్న ఈ వ్యాపారేతర కళాత్మక నాటకరంగం ఎందరో ప్రతిభావంతులైన నాటకకర్తలకు, నటులకు, నాటక సమాజాలకు గుర్తింపు తెచ్చింది. "లా మామా", "ఓపెన్ థియేటర్", "పర్‌ఫార్మెన్స్ గ్రూప్", "ది థియేటర్ ఆఫ్ ది రిడిక్యులస్", "బ్రెడ్ అండ్ పప్పెట్ థియేటర్", "ది లివింగ్ థియేటర్" వంటి నాటకసంస్థలు ఆఫ్–ఆఫ్–బ్రాడ్‌వేలో నాటకాలు ప్రదర్శించి అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించాయి.

**off stage** — నేపథ్యం

The areas of the stage not seen by the audience.

ప్రేక్షకులకు కనిపించని రంగస్థల భాగాలు.

**off stage lines** — నేపథ్య భాషణం, నేపథ్య సంభాషణలు

Lines uttered by a character or any other outside the stage area.

రంగక్షేత్ర నేపథ్యం నుంచి పాత్రలు మాట్లాడే మాటలు.

**off stage action** — నేపథ్య కార్యకలాపాలు

Action which is only reported and not seen on the stage.

రంగస్థలం మీద ప్రేక్షకులకు కనిపించకుండా బయట జరిగిందని రంగస్థలం మీద చెప్పబడే కార్యకలాపాలు.

**Old Comedy** — పురాతన హాస్యనాటకం

See **Greek comedy.**

**Old Vic** — ఓల్డ్ విక్ నాటకశాల

English theatre. Though privately operated for the most part, it has become the national theatre in England. Located south of the Thames, in a rough neighborhood intimidating to fashionable playgoers, the theatre became a house devoted to the crude melodrama preferred by its local audience. It was renamed the

Victoria in 1833, and soon became known as the Old Vic.

ఇంగ్లండులోని అధికారికమైన నాటకశాలగా ప్రఖ్యాతి పొందింది. 1818లో ప్రారంభమైన ఈ నాటకశాల 1883లో 'విక్టోరియా నాటకశాల'గా రూపొందింది. ఆ తరువాత కొద్దికాలానికే 'ఓల్డ్‌విక్'గా మారింది. థేమ్స్ నదికి దక్షిణ భాగాన ఉన్న యీ నాటకశాల నాటక సంస్థగా రూపొంది తన స్వంత ప్రదర్శనలతో ఐరోపా దేశాలలో పర్యటించి ప్రఖ్యాతిగాంచింది. దాని ప్రతిష్ఠాత్మకమైన దర్శకులలో లారెన్స్ ఒలీవియర్ ఒకరు.

**Oleo** మధ్యతెర

A painted drop of a street scene or garden that used to be hung well down stage so that a scene could be played before it while the scenery was being changed behind it. Rarely used in contemporary theatre.

తోటను లేదా వీధిని చిత్రించిన మధ్య తెర. ఈ తెర ముందు సన్నివేశం జరుగుతూ వుంటే దీని వెనక తరువాత సన్నివేశానికి కావలసిన దృశ్యానికి ఏర్పాట్లు జరుగుతూ వుంటాయి.

**olivetti** ఆలివెట్టి, పేటికాబరిదీపం

A box floodlight that can be mounted easily and moved to appropriate locales. It can still be found in many old theatres.

విడిగా కాకుండా గురిదీపంలానే ఒక పెట్టెలాంటి పరికరానికి అమర్చి వాడే బరిదీపం. ఆవిధంగా అమర్చడం వల్ల దానిని ఎక్కడ కావాలంటే అక్కడ ఉంచి దీపనం చేసే అవకాశం ఉంది. అయితే దానికన్న ఎక్కువ ఫలితాలిస్తూ దానికన్న తేలికగా అమర్చగల బరిదీపాలు రావడంతో దీని వాడకం తగ్గింది. అయినా పాతకాలంనాటి నాటకశాలల్లో యింకా ఇవి వాడకంలో ఉన్నాయి.

**Olivier awards** ఒలీవియర్ పురస్కారాలు

The Briish equialent of Tony Awards for theatre. The awards are named after the late Sir Lawrence Olivier, English actor, director and producer.

అమెరికా నాటకరంగంలో ప్రఖ్యాతిపొందిన 'టోనీ' పురస్కారాలతో సమానమైన ప్రతిపత్తిగల బ్రిటిష్ పురస్కారం. ప్రఖ్యాత నాటక, సినిమా నటుడు, దర్శకుడు, ప్రయోక్త సర్ లారెన్స్ ఒలీవియర్ పేరున ఈ పురస్కారాలు యిస్తారు. సర్ ఒలీవియర్ ప్రఖ్యాత షేక్స్‌పియర్ నటుడు, దర్శకుడు. 1947లో సర్ బిరుదుతోను, 1970లో 'లార్డ్' బిరుదుతోను ఆయనను బ్రిటిష్ ప్రభుత్వం సత్కరించింది. ఆయన పేరు మీదుగా యిచ్చే పురస్కారం.

**on stage** రంగస్థలం మీద

The stage area visible to the audience.

ప్రేక్షకులకు కనిపించే రంగస్థలం, ఆ రంగస్థలం మీద నటుడు కనిపించడం.

**one-act play** ఏకాంకిక

A fairly short drama, usually with a continuous action complete in itself and achieving its effect through economy and intensity. The form of the one-act play developed at the turn of the 20th c. It was particularly prominent during the Irish Reraissance movement. It has spread to the U.S. as a major vehicle for encouraging new playwrights by allowing their works to be staged with a minimum of expenditure of time and money. Typically, the one-act play runs from a minimum of half an hour to about an hour, necessitating the inclusion of more than a single one-act play to fill an evening programme. The practice of offering programmes of one-act plays originated with the "Little theatre Movement" early in the 20th c. J.M. Singe (1871-1909), Sean O'Casey (1884-1964), George Bernard Shaw (1856-1950), Eugene O'Neill (1888-1953), Thornton Wilder (1897-1976), Noel Coward (1899-1973) and Tennessee Williams (1912- ) were some of the notable writers of one-act plays. Anton Chekhov wrote some amusing one-act plays which are still popular. Synge's *Riders to the sea* (1904) is widely recognised as the finest one-act play in English.

నిడివిలో హ్రస్వనాటకంగా పేర్కొనే ఏకాంకిక (దీనినే 'నాటిక' అనే పేరుతో వాడుతున్నాం మనం). తనవైన లక్షణాలను అమర్చుకొని స్వతంత్ర ప్రతిపత్తిగల నాటక ప్రక్రియగా రాణిస్తోంది. అవిచ్ఛిన్న నాటకకార్యం దీని ప్రథమ లక్షణం. స్వయం సంపూర్ణత ఉండి (అంటే ప్రారంభం, పరాకాష్ట, ముగింపులు కలదై) ఆ స్వయం సంపూర్ణతను ఏకకార్య పరిమితంగాను, దానిని వ్యక్తీకరించడంలో పొదుపు, కార్యసాంద్రతను సాధించి గణనీయమైన ప్రక్రియగా రూపొందింది. ఏకాంకిక ఇరవయ్యవ శతాబ్ద ప్రారంభంలో వెలుగులోకి వచ్చింది. దానికి ముఖ్యకారణం ఐరిష్ పునరుత్థానోద్యమం. కొత్త నాటకకర్తల నూతన రచనలను వెలుగులోకి తీసుకొని రావడానికి, తేలికగా, ఆర్థిక భారం లేకుండా ఏకాంకికా రచన, ప్రదర్శన చాల దోహదం చేశాయి. ఏకాంకికా ప్రదర్శనలకు ఊపిరి పోసిన ఉద్యమం 'లిటిల్ థియేటర్ మూవ్‌మెంట్'. జె.యం.సింగ్, సీన్ ఓ కేసీ, జార్జి బెర్నార్డ్ షా, యూజీన్ ఓనీల్, థార్న్‌టన్ వైల్డర్, నోయల్ కవార్డ్, టెన్నెసీ విలియమ్‌లు ఆధునిక కాలంలో ఏకాంకికా రచనలో సిద్ధహస్తులు. జె.యం.సింగ్ రాసిన "రైడర్స్ టు ది సీ" ఏకాంకికా సాహిత్యంలో మకుటాయమానమైన రచన అని ప్రపంచ నాటకాభిమానుల అభిప్రాయం.

**one night stand** ఏకరాత్రి ప్రదర్శన

A single out-of-town performance of a show.

తాము వున్న ప్రదేశంలోకాక మరొక ఊరిలో ఇచ్చే ఏకైక ప్రదర్శన.

**onkos** ఆన్‌కాస్

Lofty headdress used in ancient Greek theatres, towered over the mask; used to enhance or emphasize the importance of a character.

గ్రీకు నాటకాలలో నటులు ధరించే శిరోవేష్టనం. కరాళం మీద, దానికి పైభాగాన ధరించే యీ శిరోవేష్టనం పాత్ర ప్రాముఖ్యతను ఇనుమడింప చేయడానికి ఉద్దేశించబడింది.

**onnagata** ఒనగాటా

Japanese actors who take the part of women in the Kabuki plays. Onnagata are trained from early childhood.

కబూకీ నాటకాలలో ఆడ వేషాలు వేసే మగనటుడు. చిన్నతనం నుంచే ఆడవేషాలు వేయడంలో తరిఫీదు పొంది, అందులో సిద్ధహస్తులైన ఈ మగనటులు ఆడవేషాలు వేయడం ఈనాడు కూడా కొనసాగుతున్నది.

**o.p.** అందింపుచోటుకు ఎదురుగా

Opposite prompt side, also O.P.S. A term now only British, for that side of the stage outside the acting area and opposite the prompt corner; usually down stage right.

నటక్షేత్రానికి బయట అందింపుచోటుకు ఎదురుగా అవతలిపక్క ఉండే ప్రదేశం. అందింపుచోటు మామూలుగా రంగస్థలం దిగువ ఎడమవైపున ఉంటుంది కనుక, రంగస్థలం దిగువభాగాన కుడివైపున ఉన్న చోటును ఇలా పిలుస్తారు.

**open** ప్రారంభం, అనాచ్ఛాదితం, వివృతం

1. To bring a dramatic work to the stage.
2. Short for *open up*.
3. Said of a door or window; to open towards or away from the playing area, as *open on*, *open off*.
4. In various compounds, applied to lighting units which have no lens or similar cover, as *open box*, *open-faced*.
5. To reveal part of the stage area by pulling the wings apart (Restoration).

1. ఒక ప్రదర్శన ప్రారంభానికి సిద్ధంగా ఉండడం.

2. నటుడు తన పాత్రను వ్యక్తీకరించడంలో చొరవ తీసుకోవాలని దర్శకుడు నటుడికి ఇచ్చే పిలుపు.

3. తలుపుగాని కిటికీగాని ప్రేక్షకులవైపుకో, రంగస్థలం వైపుకో ఎటు తెరుచుకోవాలో చెప్పడం – లోపలికి తెరు, బయటకు తెరు అనే నిర్దేశం.

4. పై కప్పు లేని దీపన మాధ్యమాలు – అంటే పైన ఏ ఆచ్ఛాదన లేని దీపాలు.

5. పక్కతెరలను ఇంకా పక్కకు లాగడం ద్వారా రంగస్థలం మీద మరికొంత భాగాన్ని బయలు పరచడం – రెస్టోరేషన్ కాలంలో వాడిన పదం.

**open air theatre** ఆరుబయలు రంగస్థలం, వివృతరంగస్థలం

An outdoor theatre. Hence *Open-air production, Open-air stage*, etc.

నటులు ప్రదర్శించే రంగస్థలం, ప్రేక్షకాగారం – రెండూ పై ఆచ్ఛాదన ఏమీలేని ఆరు బయలు ప్రదేశంలోనే ఉన్న నాటకశాల. ఈ పదం నుంచే "ఆరుబయలు ప్రదర్శన" వంటి మాటలు వచ్చాయి.

**openers** ప్రారంభకులు

The characters who are on the stage at, or shortly after, the beginning of the play.

నాటక ప్రారంభంలోనో, లేదా ప్రారంభమైన వెంటనేనో రంగస్థలం మీదకు వెళ్ళవలసిన నటీనటులు. నాటకాన్ని ప్రారంభించవలసిన పాత్రధారులు.

**open flood light** అనావృత బరి దీపం

See **flood light.**

**open staging** ఆరుబయలు ప్రదర్శన, వివృత ప్రదర్శన

Performance without a proscenium arch.

రంగతోరణం (Proscenium arch) లేని రంగస్థలం మీద ప్రదర్శన.

**open turn** వివృతచలనం

A turn that keeps the performer's front to the audience. See also ***closed turn.***
Also called *Open, Open (Up)*.

ప్రాధాన్యత కోసం ఒక నటుడు తన శరీరాన్ని పూర్తిగా ప్రేక్షకులవైపుకు తిప్పడం.

**opening night** ప్రారంభ ప్రదర్శన

The first performance of a production.

నాటకం ప్రారంభం అయ్యే మొదటినాటి రాత్రి ప్రదర్శన.

**operetta** సంగీత రూపిక

A type of theatre, developed from the French Opera Bouffe, with music, songs and often with dance. Unlike opera, operetta contains spoken dialogue, is light-hearted or comic and usually ends happily.

ఫ్రాన్స్ దేశంలో వ్యాప్తిలో వున్న 'అపెరా బావుఫ్'ను అనుసరించి ఇంగ్లండులో ప్రారంభమైన ఒకరకమైన సంగీత నాటకం. సంగీతం, పాటలు, నృత్యం, గద్య సంభాషణలు, హాస్య సన్నివేశాలు, ఆహ్లాదకరమైన ముగింపు ఈ నాటక లక్షణాలు. ప్రఖ్యాత సంగీత నాటకరచయితలు డబ్ల్యు. ఎస్. గిల్బర్ట్, ఆర్థర్ సల్లివాన్ ల నాటకాలు ఈ కోవకు చెందుతాయి.

**optical effects** దృక్ ఫలితాలు

See ***Effects.***

**orchestra** వృత్తాకార రంగస్థలం, వాద్య సమ్మేళనం, వాద్యబృంద స్థలం

1. In Greek theatre the proper term for the circular acting area; deriving from the word meaning 'to dance', since the chorus originally performed a dance.
2. Today, it refers to the front section of the seating arrangement of the main floor of the auditorium.
3. The instrumental music that accompanies a play.

1. గ్రీకు నాటకరంగంలో వృత్తాకారంగా ఉన్న రంగస్థలం. ఈ మాటకు 'నృత్యం చేయడం' అని అర్థం. మొదట దీనిమీద నృత్యం చేస్తూ బృందగాయకులు పాటలు పాడేవారు.
2. ఇప్పుడు నాటకశాలలో ముందు ఉండే ప్రదేశాన్ని ఆర్కెస్ట్రా అంటారు.
3. సంగీత నాటకాలలో జంత్రగాత్ర సమ్మేళనం.

**orchestra pit** వాద్య మాళిగ

Area immediatly in front of the stage; in the modern theatre where musicians sit to play for opera and ballet or to supply incidental music.

రంగస్థలాన్ని ఆనుకుని కింద ఉన్న ప్రదేశం. సంగీత నాటకాన్ని అనుసరిస్తూ వాయించే వాద్యగాళ్ళు ఇక్కడ కూర్చుంటారు. మిగిలిన నాటకశాల సమతలం కన్న ఇది కొంచెం లోతుగా ఉంటుంది కనుక 'pit' అన్న పేరు.

**out** (మధ్య నుంచి) పో

Away from the centre of the stage. An instruction given to the actor by the director.

రంగస్థలం మధ్య భాగం నుంచి వైదొలగమని నటుడికి దర్శకుడి పిలుపు.

**outer stage** బాహ్య రంగస్థలం, వేదికా రంగస్థలం

A platform stage or large apron (Elizabethan).

ఎలిజబెత్ కాలంలో ఉపయోగంలో ఉన్న వేదికా రంగస్థలం.

**overacting** అతినటన, అతిశయ నటన

To overemphasize, to exaggerate, in acting.

సామాన్య ప్రేక్షకులను అలరించడానికి మామూలు కన్న ఎక్కువగా అభినయించడం. అరవడం, బొబ్బలు పెట్టడం, చిన్నదానికి కూడా ఎక్కువ ఉద్వేగాలను చూపడం ఈ రకం నటనకు లక్షణాలు.

**overlap** అతిచర భాషణం

To speak one's lines while another performer is speaking.

తనకన్న ముందు సంభాషించవలసిన నటుడు మాట్లాడుతూ ఉండగానే తరువాతి నటుడు మాట్లాడడం.

**overplay** అతి అభినయం

Same as ***overacting***.

**overture** భూమికా సంగీతం

Introductory music played before the beginning of a performance or act.

ఒక నాటక ప్రదర్శనకుగాని, ఒక అంకానికి గాని ముందుగా వాయించే నేపథ్య సంగీతం.

# P

**pace** గతివేగం, వడి

The speed at which the action of a play proceeds. In acting and direction, it refers to the timing of lines and actions.

నాటకంలో సంభాషణలను గురించి, సంఘటనలను గురించి వాడే పదం. నాటకకార్యం నడిచే గతివేగం, లేదా నాటక సంభాషణల 'వడి'. మామూలుగా హాస్యనాటకాలు విషాదనాటకాల కన్నా వడిగా నడుస్తాయి. అందరి నటుల సంభాషణలు ఒకే గతివేగంలో ఉండాలని, కొందరు చాల వడిగాను, మరికొందరు నెమ్మదిగాను మాట్లాడితే నాటకగతి వేగం కుంటుపడి నాటకం ప్రేక్షకానురక్తిని పొందదని దర్శకుల భావన.

**pack (n & v)** దృశ్య చయనిక, నింపు

1. Short for ***Scene Pack***. Also a group of flats or cloths in a scene pack.
2. To fill an auditorium with spectators. Hence *packed house*.

1. రంగస్థలం రెండు పక్కలా ఉండే కట్టలుగా కట్టి వుంచిన చిత్రాలు.
2. నాటకశాలను ప్రేక్షకులతో నింపడం.

**pad a part** బలుపునివ్వడం, బలోపేతం చేయడం

To introduce lines and business to make a role more important.

ఒక పాత్రకు ప్రాధాన్యతను సంతరించిపెట్టడానికి ఆ పాత్రకు కొత్త సంభాషణలను, కార్యకలాపాలను సమకూర్చడం.

**pageant** సంచార/జంగమ ప్రదర్శన; ఊరేగింపు నాటకం

Originally used for the moveable wagons on which plays were presented in medieval England.

ఇంగ్లండు నాటకచరిత్రలోని మధ్యయుగంలో సంచార వాహనాల మీద ప్రదర్శించే నాటకాలు. ఇప్పుడు ఒక ఉత్సవంగానో లేదా ఒకరి ప్రత్యేక సంస్మరణగానో సాగే ఊరేగింపు.

**pageant wagon** సంచార శకటం

A horse-drawn wagon used to move the settings of the medieval cycle plays to the next stopping place. The wagon was two-storeyed, the lower part for changing costumes by the actors and the upper part was the acting space. Eventually, the word pageant came to mean any elaborate street procession or a series of tableaux.

నాటకానికి అవసరమైన పరికరాలను, తెరలను, నటులను ఒకచోటు నుంచి మరొకచోటికి తీసుకొనిపోయే శకటం. ఇది రెండు అంతస్తులలో ఉంటుంది. కింది భాగం తెరలతో కప్పబడి నటుల ఆహార్య, వస్త్రధారణల కోసం ప్రత్యేకించబడి

ఉంటుంది. పై అంతస్తు రంగస్థలం, ఆ రంగస్థలంలో 'భవంతులు' అనే పేరుతో వివిధ నటక్షేత్రాలు నిక్షిప్తమై ఉండేవి.

**panorama** సుదూర గగనిక

A scenic device, a kind of cyclorama, used to present a distant view, usually on a painted canvas which rolls from one cylinder to another at the back of the stage.

సుదూరంగా ఉండే ఒక దృశ్యాన్ని చూపడానికి అనుసరించే దృశ్యపరికల్పనా విధానం. వెనక ఉన్న గగనికలాంటి తెరమీద అవసరమైన దృశ్యాలను చిత్రించి వాటిని వేరువేరు దూలాలకు అమర్చి ఒకదాని తరువాత మరొక దానిని చూపుతూ పోవడం వల్ల ప్రేక్షకులకు చూచే దృశ్యం అంతకంతకూ వెనుకకు పోతున్న భావం కలుగుతుంది.

**Pantalone/Pantaloon** పాంటలోన్

A Commedia del' Arte character; an avaricious Venetian merchant, suspicious, amorous, and always betrayed by his wife.

ఇటలీకి చెందిన కళాత్మక హాస్యనాటకాలలో (కమీడియ) ఒక మూస హాస్యపాత్ర. ఈ పాత్ర ప్రతిదానిని అనుమానించే ముసలి వ్యాపారస్థుడో, హార్లెక్విన్ అనే ప్రధాన హాస్య పాత్రకు తండ్రో అయివుంటాడు. పాశ్చాత్య హాస్య నాటక సంప్రదాయంలో కీలకమైన పాత్ర. ఇవి మూసపాత్రలు కనుక ఈ లక్షణాలు హాస్యపాత్రలకు స్థిరీకరించబడి తరువాత తరాలలో కూడా అనుసరించబడ్డాయి.

**pantograph** పాంటోగ్రాఫ్

A suspension system for the counter-balanced raising and lowering of lighting units.

దీపన సాధనాలను కిందకు దించడానికి పైకి ఎత్తడానికి ఉపయోగించే ఒక ప్రతిభార పద్ధతి.

**pantomime** మూక నాటకం, మూక వినోద ప్రదర్శన

A mime or dumbshow as part of a stage performance or as a performance complete in itself, often spectacular and with dance and musical accompaniment. To act silently. Hence *Pantomime theatre*. In British terminology a spectacular entertainment during early 18th c.; later a show full of acrobatics, clowning, songs, music, dances and dialogue.

చారిత్రకంగా ఈ ప్రక్రియకు చాల ప్రాముఖ్యం ఉంది. పూర్వం రోమన్ దేశస్థుల వినోద ప్రక్రియ. ఆ తరువాత ఇంగ్లండులో జనాదరణ పొందిన క్రిస్టమస్ వినోదం. 'కమీడియ' నుంచి వచ్చిన ఈ ప్రక్రియలో ఒక అతిమానవీయ కథనంతో పాటు పాటలు, వ్యాఖ్యానాలు, అంగవిక్షేపాలు ఎక్కువగా వుండి, నాటకాన్ని కన్నుల పండవుగా ప్రదర్శించే దృశ్య వినోదంగా రూపొందింది. రానురాను ఈ ప్రక్రియ మూక నృత్యసంగీత ప్రక్రియగా జనాకర్షణ పొందింది.

**pantomime ballet** మూక నృత్య నాటకం

A form of, and part of, the ballets with mythical and allegorical characters which were popular in the courts of Europe upto the French Revolution. They acted out the story of their production in pantomimes as interludes between the actual ballet dancing.

ఫ్రెంచి విప్లవ కాలం వరకు రాజాస్థానాలలో జరిగిన నృత్య నాటకాలలో భాగంగా ఆ నాటకాల విశ్రాంతి సమయాల్లో జరిగే మూక ప్రదర్శనలు. జానపద, పౌరాణిక పాత్రలతో కూడిన ఆ నాటక సన్నివేశాలలో రాజులు, రాజాధికారులు కూడా పాల్గొనేవారు.

**pantomimus** మూకాభినయ సంగీత రూపకం

Voiceless drama of gestures, accompanied by flutes or orchestra and chorus. Its golden age was during the Roman Empire.

రోమన్ సామ్రాజ్య కాలం నాటి సంభాషణలు లేని, కేవలం హస్తాభినయంతోనే ప్రదర్శించిన నాటకం. వాద్యగోష్ఠి, బృందగానాల సహకారంతో ప్రదర్శించిన మూక రూపకం.

**pants part** మగ వేషం

A male role played by a female. 'Pants part' includes the several temporary disguises in Shakespeare's comedies.

ఒక స్త్రీ పురుష పాత్రను ధరించడం. షేక్స్‌పియర్ నాటకాలలో స్త్రీలు వేసుకొనే మారువేషాలు ఈ కోవకు చెందుతాయి. ఇటీవలి కాలంలో బ్రెష్ట్ రాసిన 'ది గుడ్ ఉమన్ ఆఫ్ సెజువా' మరో ఉదాహరణ.

**paper the house** పత్రధారుల ప్రేక్షాగారం

To fill a theatre with free-admission spectators to make it appear to those who have paid for entry.

టిక్కెట్లు కొని వచ్చిన ప్రేక్షకుల కంటికి నదరుగా నాటకశాల నిండినట్లు కనిపించడానికి వీలుగా దానిని ఆహ్వానితులతో (ఆహ్వానపత్రధారులతో) నింపడం.

**par** పరావర్తక దీపం, పార్ లైట్

Short for parabolic reflector lamp. It is made of moulded heat-resistant glass that can be used safely outdoors. However they are not suitable as spot lights because of the difficulty in controlling the beam.

రంగదీపనంలో ఉపయోగించే పరావర్తక దీపం. పైభాగం అగ్నినిరోధకమైన గాజుతో చేయడం వల్ల ఆరుబయలు రంగస్థలాల మీద వాడుకోవడానికి వీలైన పరికరం. చిన్న, మధ్య స్థాయి రంగస్థలాలలో – విద్యుచ్ఛక్తిని పొదుపు చేయడం వీలవుతుంది కనుక ఆర్థికంగా లాభదాయకం కనుక – ఈ దీపాన్ని వాడతారు. అయితే కేంద్రీకృత దీపనానికి అవకాశం లేకపోవడం వల్ల ఇది గురిదీపంలా ఉపయోగించదు.

**parabasis** ముగింపు గీతం

Principal song of the Chrous in the Greek Old Comedy (Aristophanes). It was addressed directly to the audience, and originally came at the end of the play.

గ్రీకు హాస్యనాటకాలలో బృందగాన గాయకులు పాడే ప్రధాన గీతం. ఇది నేరుగా ప్రేక్షకులతోనే ముచ్చటించే గీతం. మామూలుగా నాటకం చివర పాడబడుతుంది.

**parable** నీతి గాథ, నీతి ప్రధాన నాటకం

(from Gk = placing side by side, hence comparison). An allegorical or moral tale, designed to illustrate an abstract principle by a concrete instance.

అన్యాపదేశంగా చెప్పే నీతికథ లేదా నీతి ప్రధాన నాటకం. ఒక నైరూప్య భావాన్ని సారుప్యం చేసి చెప్పే నాటకం.

**parados** ప్రవేశ గీతం

In the 5th century Greek theatre one of the two symmetrically placed chorus entrances; in the drama of the period, the song with which the chorus entered.

గ్రీకుల ఆరుబయలు రంగస్థలానికి యిరువైపులా ఉన్న ప్రేక్షకుల దారి. ఈ దారినుంచే బృందగాయకులు రంగప్రవేశం చేసేవారు. అందువల్ల బృందగాయకుల ప్రవేశగానానికి కూడా ఇదే పదాన్ని వాడేవారు.

**parallel** మడత బల్ల, ఊతం

1. A platform that folds up when not used. See also ***rostrum.***

2. A hinged trestle which, when unfolded, support a stage platform.

1. ముడవడానికి వీలైన బల్ల.

2. ముడిచినప్పుడు తేలికగా రవాణా చేయడానికి వీలుగాను, తెరిచినపుడు వేదికను అమర్చే బల్లలకు ఊతంగాను ఉండేటట్లు ఏర్పాటుచేయబడిన గట్టి ఇనప బల్ల.

**paraskenion** ప్రక్షేప దృశ్య పార్శ్వం

Wings of the scenery building in the Greek theatre projecting toward the audience.

గ్రీకుల దృశ్య గృహానికి అటూ ఇటూ నిర్మించిన కట్టడం. అది ప్రేక్షకుల వైపుకు చొచ్చుకుని వచ్చేది. ముందు ఇరుపక్కల పార్శ్వాలతో పొడిగింపబడి ఆ తరువాత ఆ భాగాలు రంగస్థలంలో కలపబడ్డాయి. ఈ మాటనుంచే 'ప్రొసీనియమ్' అనే మాట వచ్చింది.

**parody** అధిక్షేపం

The mockery of a style of writing by exaggerated imitation.

ఒక రచనా శైలిని అతిశయానుకరణం ద్వారా అవహేళన చేయడం.

**part** భూమిక, పాత్ర

See ***role.***

**participatory theatre** భాగస్వామ్య నాటకరంగం

A type of play in which the audience is involved in the performance. Also see ***Environmental theatre***.

ప్రేక్షకులు కూడా పాల్గొనే నాటక ప్రదర్శన. పర్యావరణ నాటకరంగం యిటువంటి భాగస్వామ్య నాటకరంగమే!

**passage** దారి

Opening between the wings for side entrances or for placing lights.

రంగస్థలం మీద చిత్రాలను నిలబెట్టేటప్పుడు రెండు చిత్రాలకు మధ్యలో దీపాలను అమర్చడానికో, నటీనటుల ప్రవేశ నిష్క్రమణలకో వదిలే ఖాళీ ప్రదేశం.

**passion play** క్రీస్తు నాటకం, శిలువ నాటకం

The German equialent of the mystery play. However, the Germna version displayed comic by - play and horrid devil masks.

మధ్యయుగంలో ఔత్సాహికులు గుడ్ ఫ్రై డే నాడు క్రీస్తు శిలువ వృత్తాంతాన్ని ప్రదర్శించే నాటకం. ఆంగ్లేయుల మార్మిక నాటకానికి జర్మన్ రూపం. ఈ ప్రదర్శనలు తొలుత చర్చి లోపల, ఆ తరువాత చర్చికి బయట ఆరుబయలు ప్రదర్శనలుగాను జరిగేవి. ఈ రకం ప్రదర్శనలలో ఈనాటికి నిలిచివున్న ఒకేఒక ఉదాహరణ బవేరియాలోని ఓబర్‌మార్గావ్‌లో పదేళ్ళకు ఒకసారి జరిగే శిలువ నాటకం. ఈ నాటకాలలో హాస్యనట–ఖండికలు, భయంకరమైన దయ్యపు కరాళాలు ఉపయోగించేవారు.

**pastiche** సన్నివేశ సమాహారం

A work patched together from various sources or from various works of a single author.

విభిన్న మూలగ్రంథాల నుంచి గ్రహించిగాని, ఒకే రచయిత రాసిన విభిన్న రచనలలో నుంచిగాని తయారుచేసిన నాటకం.

**pastoral drama / play** గ్రామీణ జీవన నాటకం

Generally, a drama idealizing country life. Specifically, a genre of drama which flourished in Europe during the Renaissance, featuring an artificial rural background and dealing with shepherds and shepherdesses in 17th century tragi-comedies.

గ్రామీణ జీవితాన్ని ఆదర్శప్రాయంగా చూపే నాటకం. ముఖ్యంగా పునరుత్థాన కాలంలో (16వ శతాబ్దం) యూరోప్‌లో

ప్రచలితం అయిన ఒక నాటక ప్రక్రియ. ఆనాటి విషాద ఆహ్లాద నాటకాల పద్ధతిలో ఒక కల్పిత గ్రామీణ వాతావరణంలో గొర్రెల కాపర్లని, వారి భార్యలని పాత్రలుగా చూపించే నాటకం.

**pathos** వేదన, కరుణ

In Greek, the term for 'suffering'. Aristotle claims that 'pathos' is one of the three types of incidents in tragic plots, the other two being 'recognition', and 'reversal'.

గ్రీకుభాషలో ఈ పదానికి అర్థం 'బాధ', 'వేదన'. అరిస్టాటిల్ తన కావ్యశాస్త్రంలో నాటకాన్ని విషాదమయంచేసే మూడు రకాల విషాద నాటక అంశాలను పేర్కొన్నాడు. అందులో వేదన అనే మాటకు ప్రేక్షకులలో కలిగించే కరుణ, ఆర్ద్రత, విచారం అని అర్థం. మిగిలిన రెండు అంశాలు – అభిజ్ఞ (recognition), విపర్యయం (reversal).

**patron** పోషకుడు

A supporter of the theatre, especially a paying spectator.

నాటకానికి ఆర్థికంగా సహాయం చేసే వ్యక్తి. టిక్కెట్టు కొని నాటకం చూసే ప్రేక్షకుడు కూడా పోషకుడే!

**Paul's boys** పాల్ బాల నట బృందం

A group of boy actors drawn from the cloisters of St. Paul's Cathedral. They presented plays at court and in the singing school attached to the Cathedral. John Lyly wrote for them after 1584. Suppressed in 1590 they reemerged in 1599 to offer competition to the professional companies with plays by Marston and Dekker.

16వ శతాబ్దంలో సెంట్‌పాల్ కెథడ్రల్‌లోని దైవ గానబృందంలోని బాలబాలికలు నాటకాలలో పాల్గొనేవారనీ, క్రీ.శ. 1584 ప్రాంతాలలోనే జాన్ లిలీ అనే నాటక కర్త వీరికోసం నాటకాలు రాశాడనీ చరిత్ర చెబుతున్నది. 1590లో విరమించబడి తరువాత 1599లో తిరిగి ప్రారంభించబడిన ఈ బాలల నాటకసంస్థ వృత్తి నాటక సంస్థలతో సమవుజ్జీగా నాటకాలు ప్రదర్శించింది. ఈ పిల్లల కంపెనీలకు ప్రఖ్యాత నాటకకర్తలయిన మార్స్టన్, డెక్కర్ – లు ప్రత్యేకంగా నాటకాలు రాశారు. షేక్స్‌పియర్ కూడా వీరి కంపెనీలను గురించి 'హామ్లెట్' నాటకంలో పేర్కొన్నారు.

**pause** విరామం, వ్యవధి

In acting, a short delay in dialogue, gesture, or movement, in order to acheive emphasis, suspense,etc. Also to delay for this purpose.

నటనలో ప్రాధాన్యతను లేదా ఉత్కంఠను సాధించడం కోసం సంభాషణలలోనో, హస్త విన్యాసంలోనో, చలనాలలోనో కొద్దిపాటి విరామాన్ని కావాలని పాటించడం; ఆ విధంగా పాటించిన వ్యవధి.

**peep hole** రహస్యావలోకనం, తెర కంత

1. An opening in a curtain through which persons on the stage may peep into auditorium.
2. Said of a play which is realistic.
3. Said of a Picture-Frame Stage (which see) called also *Peep-Show Theatre*.

1. నటులు రంగస్థలం మీది నుంచి నాటకశాలలోకి చూడడానికి తెరకు తెరకు మధ్య ఉండే చిన్న ఖాళీ.
2. వాస్తవిక నాటకాన్ని ఈ పేరుతో పిలుస్తారు.
3. పట-చిత్ర రంగస్థలానికి మరో పేరు. నిజానికి నాలుగో గోడ అంటే ఇదే! మూడు గోడలతో ఇంటి ముందు డ్రాయింగ్ రూంలో నాటకం జరిగితే ప్రేక్షకుడు నాలుగోగోడ అయిన తెరను తొలిగించి లోపల ఏం జరుగుతుందో పొంచి, తొంగి చూస్తాడన్న మాట! అందువల్లనే ఈ రకం నాటకరంగాన్ని 'రహస్యావలోకన నాటకరంగం' (పీప్ షో థియేటర్) అంటారు.

**peepshow** తెరకంత నాటకం, రహస్యావలోకన నాటకం

Same as ***Picture-Frame stage***, for which see.

**Peking Opera** పెకింగ్ ఆపెరా

The calssical theatre of China which has its roots in the Ming dynasty (1368-1644), but which evolved into its present form at about the middle of the 19th c. Peking Opera, like most classical Asian theatres, is a performer's art, with strong emphasis on vocal skills, pantomime, stylized movements and even acrobatics. Texts are episodic in structure. No scenery is used and a number of non-realistic conventions are strongly felt.

14–17 శతాబ్దాల మధ్య చైనాను పరిపాలించిన 'మింగ్' రాజవంశం కాలంలో ప్రారంభమైన చైనా సంప్రదాయ నాటకం. ఆ తరువాత 19వ శతాబ్ది మధ్యకాలానికి 'చింగ్ సీ' అనే పేరుతో స్థిరపడ్డది. సంగీత నృత్యాలతో ప్రదర్శించే ఈ ప్రక్రియ పెకింగ్ ఆపెరాగా ప్రఖ్యాతం. అన్ని ఆసియాదేశాల సంప్రదాయ నాటకాలలాగే వాచికం, ముఖజాభినయం, మూకాభినయం, శైలీకృత ఆంగికాభినయం ప్రధానంగా ఉండే ఆపెరా సన్నివేశ ఆధిక్యతతోను, వాస్తవికేతర నటనా విధానంతోను, ఆహార్య వేష రచనా చమత్కారాలతోను ప్రేక్షకులను అలరిస్తుంది. బెర్టోల్ట్ బ్రెష్ట్ వంటి పాశ్చాత్య నాటకకర్తలు చాలమంది పెకింగ్ ఆపెరా వల్ల ప్రభావితులైనారు.

**pelmet, proscenium** ముఖద్వారం యవనిక / తెర

See ***procenium pelmet***.

**performance** ప్రదర్శన, ప్రయోగం

1. A showing of a dramatic entertainment.
2. An actor's execution of his role.

1. నాటక ప్రదర్శన.
2. నాటక ప్రదర్శనలో నటుడి పాత్ర వ్యక్తీకరణ.

**performance art** ప్రదర్శన కళ, సమ్యక్ ప్రదర్శన

A presentation, more often solo than group, and highly presentational in nature enhanced by music, along with slides, films, sound effects or props. Such performances are often critical of popular culture.

ఇది అధునాతన నాటక ప్రక్రియలలో ఒకటి. ఏక నట ప్రదర్శనను సంగీతాది కళారూపాలతో కలిపి ప్రదర్శిస్తూ ఇతర సాంకేతిక మాధ్యమాలైన (సినిమా, స్లైడ్లు, శబ్ద ఫలితాలు మొదలైనవాటితో కలిపి) రంగపరికరాలను కూడా వాడుతూ ఈ ప్రదర్శన జనామోదం పొందిన సాంస్కృతిక భావజాలాన్ని వ్యంగ్యంగా విమర్శిస్తూ సాగుతుంది.

**performance studies** ప్రయోగ వివేచనా శాస్త్రం

**performance text** ప్రదర్శన ప్రతి, ప్రయోగ ప్రతి

The play text with all the cuts, the moves, exits and entrances and cues marked.

నాటక ప్రదర్శన సమయంలో అనుసరించే నాటక ప్రతి. ఇందులో సంస్కరించబడిన అభినయప్రతితో పాటు (మార్పులు చేర్పులతో సహా) ప్రవేశ నిష్క్రమణలు, గతిచలనాలు, శబ్ద దృశ్య సూచికలు అన్నీ చేరి వుంటాయి. ఇది రంగస్థల నిర్వాహకుడి అజమాయిషీలో ఉండి దర్శకుడు అనుసరించే ప్రతి.

**periaktos** త్రిభుజాకార చట్రం, చట్ర పేటిక

Movable scenic device used on the Roman stage from about 79 B.C. According to Vitruvius, they were

triangular prisms, one on either side of the stage. Painted on all three sides with different scenes, each could be revolved on its axis. The turning of the prisms on both the sides of the stage signified the transition from one play to the next, and the moving of only the right periaktos a change of scene.
క్రీ.పూ. 79 ప్రాంతాల ప్రారంభమైన దృశ్య విధానం. పెరియాక్టోస్ త్రిభుజాకారంలో ఉండే దృశ్యచట్రాల పేటిక. రంగస్థలానికి ఇరువైపులా ఉంచబడే ఈ పేటిక చట్రాల మీద నాటకంలోని ఆయా రంగాలకు అనువైన దృశ్యాలు చిత్రించబడి ఉండేవట. ఒక ప్రక్కన వున్న చట్రాన్ని మారిస్తే రంగంలో మార్పు అనీ, రెండు ప్రక్కలా వున్న చట్రాలను మారిస్తే మొత్తం ప్రదేశమే మారిందని ప్రేక్షకులు తెలుసుకుంటారు. ఇటువంటి రోమన్ రంగస్థల సంప్రదాయాలను గురించి వివరంగా తెలియచెప్పిన మొట్టమొదటి దృశ్యచిత్రకారుడు విట్రీవియస్.

**period play / period piece** పురా నాటకం

A play from an earlier period, played in the style, costumes and sets representing the period it depicts. Also a modern play set in an earlier time and needing historical costumes.
ఒక పూర్వకాలానికి చెందిన నాటకాన్ని అదే కాలానికి చెందిన శైలిలోనూ, ఆహార్యంలోనూ, దృశ్యచిత్రాలతోనూ చూపించడం. ఒక ఆధునిక నాటకాన్ని వెనకటి కాలంలో జరిగినట్లు చూపే ప్రయత్నాన్ని కూడా 'పురా నాటకం' అంటున్నారు. వలసరోజుల జీవితాన్ని ప్రతిబింబించిన ఆర్థర్ మిల్లర్ నాటకం 'ది క్రూసిబుల్' ఇటువంటి నాటకాలకు ఉదాహరణ.

**period costume** పురా వేషభూషలు

See ***Period play***, above.

**peripetia** విపర్యయం

In Greek drama a reversal of circumstances which leads to a result contrary to our expectations. Same as ***peripety.***
గ్రీకు భాషలో 'పెరిపెషియా' అంటే 'ఆకస్మిక పరివర్తన.' ప్రేక్షకులు ఆశిస్తున్న నాటక కార్యానికి పూర్తిగా వ్యతిరేకంగా జరగడం. అరిస్టాటిల్ చెప్పిన మూడు ఇతివృత్త అంశాలలో విపర్యయం ఒకటి; మిగిలిన రెండు – అభిజ్ఞ, వేదన.

**permanent set** సుస్థిర దృశ్యబంధం

A stage setting in which the chief components remain fixed in place for an entire performance and lesser components are moved about or replaced.
నాటకం ఆసాంతం ఎక్కువ మార్పులు లేకుండా ఉండే దృశ్యబంధం. దృశ్యబంధంలోని ప్రధాన అంశాల మార్పు లేకుండా ప్రతి రంగంలోనూ చిన్న చిన్న అంశాలను మాత్రమే మార్చుకుంటూ పోయే దృశ్యబంధం.

**persona** భూమిక

The character an actor assumes in a play. Also the mask an actor wears. In each case it involves the taking on of a personality that is different from that of the actor. Often, the more different the persona is, the more acclaimed the performance.
నాటకంలో ఒక నటుడు ధరించే పాత్ర. 'పర్సోనా' అనే మాటను తొలుత 'పాత్ర ధరించే కరాళం' అనే అర్థంలో వాడేవారు. నటులు వేరువేరు పాత్రలను చూపడానికి విభిన్నమైన కరాళాలను వాడేవారు కనుక, కరాళాలను వదిలివేసిన తరువాత కూడా పాత్రలను సూచించడానికి ఈ పేరు నిలిచిపోయింది. నటుడు తన వ్యక్తిగత స్వభావానికి విరుద్ధమైన భూమికను ధరించి మెప్పించడం అతని సామర్థ్యానికి గుర్తింపుగా భావిస్తారు. నాటకంలో ఉన్న పాత్రలను సూచించే పట్టికలో పేర్కొనే పాత్రలను 'పర్సోనే' అని పిలిచేవారు.

**personal property** వ్యక్తిగత సామగ్రి

Hand properties worn or carried on the person of an actor, such as a handkerchief.

నటుడు పాత్రగతంగా వాడవలసిన హస్త సామగ్రి – జేబురుమాలు, చేతిసంచి, గొడుగు మొదలైనవి.

**personification** మానవీయ రూపారోపం

Giving a human quality to an absract idea or an inanimate object.

అచేతన వస్తువుకో, అమూర్త భావానికో మానవీయతను ఆపాదించడం.

**perspective** దృక్కోణం, దృక్పథం

(Lat., *perspicere* = to see through). In graphic art the technique of representing three-dimensional space on one plane. In theatre the over - all attitude a playwright or director takes with regard to his theme or the characters.

లేఖన కళలో త్రి–పరిమాణాత్మక స్థలాన్ని ఒకే తలంలో చూపే సాంకేతిక విధానం. నాటకంలో రచయిత కానీ, దర్శకుడు కానీ తన కథా వస్తువును లేదా పాత్రలను వ్యక్తీకరించడంలో అనుసరించే దృక్పథం.

**phonation** స్వరోత్పాదన, స్వరోత్పత్తి

Production of vocal sound.

శబ్దోత్పత్తి, దానిని ఉచ్చరించడం.

**phonetics** స్వర శాస్త్రం, ధ్వని శాస్త్రం

The study and science of speech sounds; their production, transmission and reception. Phonetics also involves the analysis, transcription and classification of the sounds of speech.

ధ్వనులు ఏ విధంగా పుడతాయి, ఏ విధంగా వెలువడతాయి, ఏ విధంగా మరో మనిషికి చేరతాయి అని వివరించే శాస్త్రం. అదేవిధంగా ధ్వనుల విశ్లేషణ, రాతపూర్వకంగా ధ్వనులను వేర్పాటుచేసి చూపడం, ధ్వనుల వర్గీకరణ కూడా ఈ శాస్త్రంలో భాగాలే.

**Physical action** ఆంగికం, ఆంగిక నటన

The use of bodily limbs to express or emphasize ideas or emotions on the stage.

ఒక నటుడు తన పాత్ర భావాలను కాని, ఉద్వేగాలను కాని మాటల ద్వారా కాక శారీరక చేష్టల ద్వారా వెల్లడి చేయడం.

**physical time** ప్రదర్శన కాలం

The actual time spent in watching a play.

ఒక నాటకాన్ని చూడడానికి పట్టే సమయం.

**picaresque** ధూర్త నాటకం

An epsodic play based on the adventures of a picaro, or rogue.

ఒక వంచకుడి లేదా ధూర్తుడి కార్యకలాపాలను చూపే సన్నివేశ ప్రధానమైన నాటకం.

**pick up** "అందుకోండి"

A director's command to performers ('Pick it up' or 'Pick up the cues'), most often used to indicate acceleration; more accurately the intent is to decrease the interval between cue and next speech.

నాటక గతివేగం నెమ్మదించినపుడు దర్శకుడు నటులకు యిచ్చే హెచ్చరిక. త్వరత్వరగా ఒకరి తరువాత ఒకరు సంభాషణలను అందుకోండి – అనేది హెచ్చరిక.

**picture** దృశ్యచిత్రం

The general look of the set as seen from an average seat in the house.

నాటకశాలలోని ఏదోఒక స్థలంలో కూర్చొని రంగస్థలం మీద దృశ్యబంధాన్ని చూస్తే ఏవిధంగా కనిపిస్తుందో ఆ దృశ్యచిత్రం.

**picture frame stage** పట–చట్ర రంగస్థలం

Term for the visual effect of the modern ralistic proscenium arch stage where the structure frames the stage as in a picture.

ఆధునిక వాస్తవిక రంగతోరణ రంగస్థలాన్నే (ప్రొసీనియం స్టేజ్) పట–చట్ర రంగస్థలం అంటారు. రంగతోరణం (పైభాగాన్ని కప్పి ఉంచే తోరణం లాంటి సన్నని గుడ్డ) ఉండడం వల్ల రంగస్థలం ఒక పటాన్ని చట్రంలో బిగించినట్లు ఉంటుందన్న భావం.

***piece bien faites*** సుసంఘటిత నాటకం

See ***well-made play.***

***piece a these*** సైద్ధాంతిక నాటకం

See ***thesis play.***

**pin hinge** బిగింపు సీల

An ordinary hinge, fitted with a pin (to be easily pulled out) used to fasten scenic pieces together.

రంగస్థలంలో చట్రాలను లేదా యితర పరికరాలను కట్టడానికి ఉపయోగిస్తూ తేలికగా లాగివేయడానికి వీలుగా మొనతేలి ఉండే సీల.

**pin rail** ఉక్కు దూలం

In the fly gallery heavy steel beam to which are attached the lines that raise or lower scenery or lights.

రంగ వసారా నుంచి దృశ్యచిత్రాలను, దీపాలను పైకి కిందికి తీసుకొని రావడానికి వాటిని వేరువేరు తాళ్ళతో కట్టి ఆ తాళ్ళనన్నింటిని బిగించే వసారా దూలం.

**pin spot** శిరసు (గురి) దీపం

A very narrow spot light beam, focussed on actors head. Also called *the head.*

సన్నని గురిదీపపు కాంతిపుంజం. మామూలుగా పాత్ర శిరసు మీద మాత్రమే దీపకాంతిని ప్రసరింపచేయడానికి ఈ దీపాన్ని వాడతారు. అందువల్ల దీనిని ‘శిరసు’ దీపం అని కూడా అంటారు.

**pipe batten** కొయ్య కడ్డీ

The wooden pipe attached to a set of lines hanging down from the grid and to which the scenery to be flown is fastened by snatch lines.

రంగ వసారా నుంచి తాళ్లతో వేళాడదీయడానికి గాను ఉపయోగించే ఉక్కు లేదా కొయ్య కడ్డీ. దానికి తాళ్ళను కట్టి సీనరీలను కిందికి దించుతారు.

**pit** రంగాంగణం, రంగమాళిగ

1. An area in the auditorium for musicians, between the front row of seats and the stage.

2. In the Elizabethan playhouse, the open area around the platform where standing spectators watched the play.

1. రంగస్థలానికి, మొదటి వరుస కుర్చీలకి మధ్యలో ఉండే గొయ్యి లాంటి ప్రదేశం. ఇక్కడ వాద్యకారులు కూర్చుంటారు. 'పిట్' అనే మాటకు ఇప్పటి అర్థం ఇది.

2. ఎలిజబెతాన్ కాలంలో రంగస్థలం ముందు ఏర్పాటుచేసిన గొయ్యి. ఇక్కడ ప్రేక్షకులు నిలబడి నాటకం చూసేవారు.

**pitch** స్వరమానం, స్వర స్థాయి, స్థాయి

In acting to raise or lower the voice, not in volume but according to the musical scales.

నాటకంలో స్వరం హెచ్చుతగ్గులను సూచించే పదం. దీనికి గొంతును పెద్దది చేసి లేదా చిన్నది చేసి మాట్లాడడం అని అర్థం కాదు. సంగీత స్వరాలను గానం చేసినట్లుగా ఏ పదం మీద స్థాయిని పెంచాలో, ఎక్కడ దించాలో సూచించే పదం.

**pity and fear** కరుణ భయోద్వేగాలు

Pity and fear, closely associated with the concept of catharsis, are the two chief emotions with which tragedy is concerned. According to Aristotle the plot of tragedy must be an imitation of pitiable and fearful incidents and "pity is aroused by someone who undeservedly falls into misfortune, and fear is evoked by our recognising that it is someone like ourselves who encounters this misfortune."

అరిస్టాటిల్ విషాద నాటకాన్ని గురించి వివేచన చేస్తూ విషాద నాటకంలో కరుణ భయానకాలు ముఖ్యమైన ఉద్వేగాలని చెప్పాడు. నాటకంలో ఇతివృత్త ప్రాముఖ్యాన్ని గురించి చెబుతూ "విషాద నాటక ఇతివృత్తం కరుణాత్మక భయానక సంఘటనల అనుకృతి అయి వుండాలి" అంటాడు. "తన ప్రమేయం లేకుండానే తన ఆనందమయ జీవితం దుఃఖభాజనం కావడంతో నాటక నాయకుడు పడే అవస్థను చూసి మనలో కరుణ కలుగుతుందని, ఆ దురదృష్టవంతుడు మనవంటివాడేనని గుర్తించి అటువంటి దురదృష్టాన్ని మనం కూడా ఎదుర్కోవలసి వస్తుందేమోననే భయం మనల్ని ఆవహిస్తుంది." అంటాడు అరిస్టాటిల్.

**"places"** "యథాస్థానాలకు"

A call to performers to get in position for the beginning of the act or scene. See also ***act call.***

నాటకం ప్రారంభం కాబోయే ముందు "మీమీ స్థానాలలో ఉండండి" అని రంగస్థల నిర్వాహకుడు నటీనటులకు యిచ్చే హెచ్చరిక.

**plano-convex lens** ప్లేనో కాన్‌వెక్స్ లెన్స్

A lens having one flat face and one that is part of a sphere.

ఒక పక్క సమతలంగా ఉండి మరొక పక్క ఎత్తుగా అర్ధచంద్రాకారంగా ఉండే కటకం.

**plant** స్థాపనం

To establish a property or an idea that later will become significant.

నాటకంలో తరువాత వచ్చే రంగాల్లో ప్రాముఖ్యం వహించే ఒక రంగపరికరాన్నో, ఒక మాటనో, ఒక భావాన్నో ప్రేక్షకులు ఊహించడానికిగాను ముందుగానే దానిని తిరిగి తిరిగి చెబుతూ వారి మనసుల్లో నాటుకొనేటట్లు చేయడం.

**plastic scenery** త్రి-పరిమాణ దృశ్యబంధం

Scenery executed in three dimensions rather than just painted on a flat.

ద్విపరిమాణ (టు డైమెన్సనల్) పద్ధతిలో చిత్రిత చట్రాలు కాకుండా త్రి-పరిమాణాత్మకమైన (పొడుగు, వెడల్పు, ఎత్తు) దృశ్య బంధాలను అమచర్చడం.

**plateau** రంగాగ్ర ప్రదేశం

In medieval drama, the playing area in front of a mansion stage. The plateau provided an extended space for some of the action.

మధ్యయుగీన నాటకరంగంలో 'భవంతి రంగస్థలం' (మేన్సన్ స్టేజ్) ముందుభాగాన నటించడానికి అనువుగా విస్తృతం చేసిన రంగప్రదేశం.

**platform** వేదిక

See ***platfrom stage.***

**platform stage** వేదికా రంగస్థలం

1. An elevated stage which does not make use of a proscenium.

2. Raised, projecting stage of the Elizabethan playhouse, extending to the midpoint of the building and partially roofed by a canopy; the major acting area, surrounded on three sides by standing spectators.

1. రంగతోరణం లేని ఖాళీ వేదికా రంగస్థలం.

2. ఎలిజబెతాన్ కాలంలోని రంగస్థలం. ఎత్తయిన వేదిక నాటకాశాల మధ్యవరకు చొచ్చుకుని పోయి వుండడం, రంగస్థలం సగం నుంచి వెనక భాగాన కప్పబడి ఉండడం, రంగస్థలం కింద ప్రేక్షకులు నిలబడి చూడడానికి గొయ్యి వుండడం ఈ వేదికా రంగస్థలం లక్షణాలు.

**play (n)** నాటకం, రూపకం

A piece of writing composed for or as if for, stage production, telling a story by dialogue.

ఒక కథను ఆసాంతం పాత్రల సంభాషణల ద్వారా ఆవిష్కరిస్తూ రంగస్థల ప్రదర్శన కోసం రాయబడిన ఒక రచన.

**play (v)** నటించు, ప్రదర్శించు

1. To act, act the role of, represent by acting, perform in (a play).

2. To produce a dramatic composition on the stage.

1. నటించు. ఒక పాత్రను అభినయం ద్వారా ఆవిష్కరించు. ఆ పాత్రను రంగస్థలం మీద ప్రదర్శించు.

2. రంగస్థలం మీద ఒక నాటకాన్ని ప్రయోగించడం.

**play analysis** నాటక విశ్లేషణ

A scarch into the validity of the various dramatic components to understand the general import of the play and its literary and performative qualities.

ఒక నాటకం యొక్క ప్రధాన లక్షణాలను, దానిలోని సాహిత్య, ప్రదర్శక లక్షణాలను తెలుసుకోవడానికి నాటకంలోని విభిన్న భాగాలను విశ్లేషించడం, అధ్యయనం చేయడం.

**play bill** ప్రదర్శన (వివరణ) పత్రం

Programme sheet or poster giving details about the play, actors, etc.

నాటకాన్ని గురించి, అందులో నటించే నటీనటులను గురించి ప్రదర్శనను వివరించి చెప్పే ఇతర విషయాలను గురించి వివరించే పత్రం.

**play doctor** నాటక వైద్యుడు

An expert in solving script problems, frequently consulted for revisions of a play in production. While play-doctoring is looked down on as hack work at best and butchery at worst, a skilled play doctor is a valued craftsman of commercial theatre.

నాటకంలోని లొసుగులను సరిచేయడానికి నియోగించబడిన వ్యక్తి. దీనిని తక్కువ రకం పనిగా చాలమంది భావిస్తారు. అయినా పాశ్చాత్య దేశాలలోని వ్యాపార నాటకరంగాలలో వీరి అవసరం చాల వున్నది.

**play of ideas** భావప్రధాన నాటకం

Also called ***drama of ideas.*** A play in which the main issue or problem is an intellectual one, such as a

woman's role in society, class conflict, or the morality of war. Carried to extermes, such a play becomes a windy sermon ignoring the audience-actor relationship. Henrik Ibsen and George Bernard Shaw are two important dramatists who explored social, moral, or philosophical arguments in their plays.

నాటకంలో పాత్రల మధ్య బాహ్య సంఘర్షణల కన్న రెండు ప్రత్యర్థి వర్గాల మధ్య ఉండే భావ సంఘర్షణ ప్రధానంగా రాయబడిన నాటకం. విస్తృతమైన సాంఘిక సమస్యలను – ఉదాహరణకు, సంఘంలో స్త్రీల స్థానం, వర్గపోరాటం వంటి వాటిని – నాటకీకరించే నాటకాలు. ఇటువంటి భావప్రధాన నాటకాలలో నైతిక విషయాల మీద బౌద్ధిక చర్చ, వాదోపవాదాలు జరపడం ప్రధానంగా కనిపిస్తుంది. ఇటువంటి నాటకాలను రాసినవారిలో ఇబ్సన్, బెర్నార్డ్‌షాలు ముఖ్యులు.

**play up** అవధారణ, ప్రాధాన్యం

To emphasize a given word, line or piece of business.

నాటకీయ ప్రాధాన్యత కోసం ఒక పదాన్నో, వాక్యాన్నో, చేష్టనో ప్రత్యేకంగా వత్తి చెప్పడం లేదా చేయడం.

**play, corpus christi** కార్పస్ క్రిస్టీ నాటకం

See ***corpus christiplay***.

**play, easter** ఈస్టర్ నాటకం

See ***ester play.***

**play, liturgical** మత సంబంధ నాటకం

See ***liturgical play.***

**play, miracle** లీలా ప్రధాన నాటకం

See ***miracle play.***

**play, morality** నీతి ప్రధాన నాటకం

See ***morality play.***

**play, mystery** మార్మిక నాటకం

See ***mystery play.***

**play, passion** శిలువ నాటకం

See ***passion play***.

**play, romantic** కాల్పనిక నాటకం

See ***romantic play.***

**play, spiritual** ఆధ్యాత్మిక నాటకం

See ***spiritual play.***

**play to the gallery** జనామోద క్రీడనం

To act to the gallery. To act for the spectators in the gallery who are not supposed to have taste for noble things. Hence *overacting.*

గ్యాలరీలో కూర్చున్న సాధారణ ప్రేక్షకుల కోసం (విద్యాగంధం ఎక్కువగా లేని వారికోసం) ప్రదర్శించే నాటకం. ఉత్తమ భావాలను కాక ఆంగిక చేష్టలను, హాస్య ప్రసంగాలను, అతి నటనను ప్రేమించే ఈ ప్రేక్షకుల కోసం ప్రదర్శించే ప్రదర్శనలు కనుక జనామోదానికి అవసరమైన అతి నటన, అసాంస్కృతిక నటన ఇందులో భాగాలుగా ఉంటాయి. అందువల్ల ఈ మాటను 'అతి నటన', 'అతిశయ నటన' అనే అర్థంలో వాడతారు.

**playing to the gas** దీపక్రీడనం

A miserably small audience, not sufficient to pay for the lighting.

అతి తక్కువ మంది ప్రేక్షకుల కోసం నాటకం వేయడం. ఆ వచ్చిన డబ్బు లైట్ల (ఆ రోజుల్లో గాస్‌లైట్లు) కు కూడా సరిపోదు అనే భావం.

**play within a play** అంతర్నాటకం

A brief play presented during the action of another play, usually with the characters in the drama serving as spectators. Examples are the artisans' presentation of Pyramus and Thisbe of Shakespeare's *Midsummer's Night's Dream.* The play within-a-play may be fairly brief as the players scene (Act III, Sc.2) in *Hamlet* or it may occupy a considerable position of the actors as does the characters' play in Pirandello's *Six Characters in search of an Author.*

ఒక నాటకంలో నాటక ఇతివృత్తాంశాలను ఇనుమడింపచేసే నాటక సన్నివేశం. మామూలుగా నాటక పాత్రకే ఈ అంతర్నాటకంలో ప్రేక్షకులుగా ఉంటారు. షేక్స్‌పియర్ 'మిడ్ సమ్మర్ నైట్స్ డ్రీమ్స్'లో చేతివృత్తుల వాళ్ళు ప్రదర్శించిన 'పిరమిడ్ అండ్ థిస్‌బీ', 'హామ్లెట్'లో నటుల రంగం వంటివి ఇటువంటి సంక్షిప్త అంతర్నాటకాలు. నాటక పాఠ్యంలో చాల భాగం ఆక్రమించే అంతర్నాటకాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు పిరాండెల్లో రాసిన 'సిక్స్ కారక్టర్స్ ఇన్ సెర్చ్ ఆఫ్ యాన్ ఆథర్' లో పాత్రలు వేసే నాటకం అటువంటిది.

**playwright's voice** కవి గళం, రచయిత గొంతు

Lines in a play that express the author's feelings on a subject. Early examples can be found in the parabasis of Greek classical comedy in which the chorus came forward to offer the author's views on various subjects.

ఒక నాటక రచయిత భావాలను వెల్లడి చేసే నాటక సంభాషణలు. ఉదాహరణకు గ్రీకు నాటకాలలోని 'పెరబాసిస్'లో బృందగాయకులు నటక్షేత్రం ముందు భాగానికి వచ్చి రచయిత భావాలను నేరుగా ప్రేక్షకులకు వెల్లడి చేయడం క్రీ.పూ. 5వ శతాబ్దం నుంచి అమలులో వుంది. అలాగే పునర్నిర్మాణ (రెస్టొరేషన్) కాలంలోను ఈ పద్ధతి అమలులో ఉంది. నైతిక నాటకాలలో రచయితే తన భావాలను ప్రేక్షకులకు తెలియచెప్పడానికి వీలుగా ఒక పాత్రను సృష్టించడం ఆచారం.

**plot** ఇతివృత్తం, రచనా ప్రణాళిక

1. The playwright's arrangement of the events of the play. The sequence of external events, action or intrigue of a play, usually divided into exposition – the introduction of the basic situation and the characters; developments; climax and solution.

2. A schedule of items, such as a *lighting plot*, or *properties plot.*

1. కథా వస్తువులోని సంఘటనలను ఒక పద్ధతి ప్రకారం అనుసంధానించిన ప్రణాళిక.

2. నాటకానికి సంబంధించిన వివిధ అంగాలలో ప్రతిదానిలోను అవసరమైన అంశాలను ఒకచోట చేర్చి చూపే ప్రణాళిక. ఉదాహరణకు। దీపన ప్రణాళిక; వస్త్ర ప్రణాళిక, దృశ్య బంధ ప్రణాళిక మొ॥

**plot line** ఇతివృత్త రేఖ

Dialogue essential to the unfolding of the plot of a dramatic piece.

ఒక నాటకంలోని ఇతివృత్తాన్ని విప్పి చెప్పడానికి వీలైన సంభాషణా విన్యాసం; ఇతివృత్త వివరణ పద్ధతి.

**plot, costume** వేష ప్రణాళిక / వ్యూహం

See ***costume plot***.

**plot, lighting** దీపన ప్రణాళిక / వ్యూహం

See ***lighting plot.***

**plot, property** పరికర ప్రణాళిక / వ్యూహం

See ***property plot.***

**plot, scenic** దృశ్యచిత్ర ప్రణాళిక / వ్యూహం

See ***scenic plot.***

**plug** నిబంధనం

A piece of scenery that is inserted into an opening of a unit such as an arch, window, or door to effect a change in function.

ఒక దృశ్య ఖండికలో – ఉదాహరణకు ఒక ద్వారం, కిటికి వంటి వాటి ఖాళీ ప్రదేశాలలో మరొక దృశ్య పరికరాన్ని ఇమడ్చడం; తద్వారా మొదటి దృశ్యబంధంలో మార్పులు చేసి మరొక రంగానికి భూమికగా ఉపయోగించే దృశ్యఖండిక, అలా దృశ్యఖండికను నిబంధించడం.

**pluralism** బహుళ శైలీ ప్రయోగం

The simultaneous use and validity of several historical and actual styles.

విభిన్న ప్రాచీన, నవీన నాటక ప్రయోగశైలులను ఒకే నాటకంలో అర్థవంతంగా వాడడం.

**pocket** నేలమాళిగ, రంగమాళిగ

Short for ***stage pocket.***

**poetic drama / play** కవితా నాటకం

A dramatic work composed in verse; also collectively. Hence *poetic dramatist.*

ఏదో ఒక ఛందస్సులో – కవితా మాధ్యమంలో – ఆసాంతమూ రాయబడిన నాటకం.

**poetic justice** కావ్య న్యాయం

The reward of virtue or innocence and the punishment of vice. The meting out of rewards and punishments at the conclusion of a drama which satisfies our expectations by conforming moral and ethical ideals; the hero is rewarded as the villain is punished.

ప్రేక్షకుల మనోభావాలకు అనుగుణంగా వారి నైతిక విలువలు ఆధారంగా మంచి పాత్రలకు తగిన ప్రతిఫలం, చెడ్డ పాత్రలకు తగిన శిక్షను రచయిత తన నాటకంలో పొందుపరచడం. మామూలుగా పాత్రలను మంచివారు, దుర్మార్గులు అనే రెండు ఖచ్చితమైన వర్గాలుగా విభజించడం, నాయకుడు మంచివాడుగాను, ప్రతినాయకుడు దుర్మార్గుడు కావటం అధికోద్వేగ ప్రధాన నాటకాల (మెలోడ్రామా) లో చూపుతారు. మెలోడ్రామాను విషాదనాటకం (ట్రాజడీ) నుంచి వేరుపరిచి చూపే లక్షణాలలో ముఖ్యమైనది – ఈ విధంగా పాత్రల ద్వివిధ వర్గీకరణం, తద్వారా వారిని బహుమానించడం, లేదా శిక్షించడం.

**poetic truth** కావ్య సత్యం

A term used frequently in Romantic criticism to refer to a kind of truth that transcends empirical reality and resides in the mind and vision of the poet. Essentially a plea for freedom from verisimilitude and a justification for creative fantasy, poetic truth is an idealized truth. The use of poetic truth, which is opposed to reality, can be seen in most of the romantic poet-dramatists.

కాల్పనిక విమర్శలో సాధారణంగా మనం చెప్పుకొనే ఈ లక్షణం నిత్యజీవిత సత్యాలకు అతీతంగా ఉండి రచయిత మనస్సులో, ఆయన దృక్పథంలో ఉంటుంది. వాస్తవికతకు దూరంగా, సృజనాత్మక భావుకతను ప్రేరేపించే ఈ కావ్య సత్యం ఆదర్శవంతమైన సత్యం. ఈ సత్యాన్ని వెలువరించడానికి కాల్పనిక నాటకకర్తలు తమ పాత్రలను ఆదర్శవంతంగా చిత్రించడం ద్వారా సాధించారు. ప్రఖ్యాత ఫ్రెంచి నాటకకర్త, నవలాకారుడు విక్టర్ హ్యూగో తన నాటకం "హెర్నానీ" లో తన నాయకపాత్ర సృష్టిలో ఆ పాత్రను జీవితంలో ఎలా వున్నాడో చూపించడం కాక ఎలా వుండాలో చూపించాడు. ఇది కావ్య సత్యానికి ఒక ఉదాహరణ.

**_Poetics_** కావ్య శాస్త్రం

Aristotle's trend-setting criticism on drama with special reference to Tragedy, which, even today, is followed for its valuable understanding of the fundamental dramatic components that are universal in character.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన అరిస్టాటిల్ విమర్శక గ్రంథం. పాశ్చాత్య సాహిత్య విమర్శలో ప్రఖ్యాతి వహించిన తొలి గ్రంథం. రాసింది విషాద నాటకం మీదనే అయినా ఈ నాటికీ అన్ని నాటక ప్రక్రియల – అన్ని సాహిత్య ప్రక్రియల – విమర్శకూ మూలకందం. ప్రాచీన, ఆధునిక, పాశ్చాత్య నాటక విమర్శను ప్రపంచవ్యాప్తంగా ప్రభావితం చేసిన గ్రంథం.

**pointing** నిర్దేశం

The actor's emphasis of a word or place by voice, pause or gesture.

నాటక రచనలోకాని ప్రదర్శనలో కాని నాటకంలోని ఒక మాటను, లేదా ఒక చేష్టను ఒత్తి చెప్పడం ద్వారా అవి నాటక ప్రాముఖ్యానికి లేదా నాటక ఉత్కంఠకు అవసరమైనవని సూచించడం. అటువంటి సంభాషణలను, చేష్టలను నిర్దేశకాలు (Pointers) అంటారు.

**polishing** మెరుగులు దిద్దడం

The final stage before the performance when, after the technical rehearsal, the director fills in the lacuna whereever he finds.

నాటకం పూర్వాభ్యాసాల్లో తుది దశ (ఆసాంత పూర్వాభ్యాసాల) కన్న ముందు మొత్తం గతి చలనాలు, నటకార్యాలన్నీ పూర్తి అయ్యాక ప్రతి రంగాన్ని వేరు వేరుగా చూస్తూ ఉన్న లోపాలను సరిదిద్దుతూ మెరుగులు దిద్దడం.

**political theatre** రాజకీయ నాటకరంగం

Drama which mirrors obvious political intentions. Though drama has always had political implications as evidenced by the plays of Aeschylus, Shakespeare, Marlowe, etc., the use of drama as a political weapon for propagandist purposes started in late 19th c. Edwin Piscator and Brecht worked for the same purpose as did the *Living Newspaper* in the U.S. in the 1930's.

రాజకీయ ప్రయోజనాలను ఆశించి, రాజకీయ భావాలకు అద్దం పట్టే నాటకరంగం. రాజకీయం లేని నాటకం అంటూ వుండదు. అనాది నుంచి వస్తున్న ఆచారం యిది. మనకు తెలిసిన తొలి నాటకాలలో ఒకటైన ఎస్కిలస్ రచన 'ది పెర్షియన్స్' చాలా ప్రస్ఫుటమైన ప్రచార నాటకం (ఏథెన్సు ప్రజల నైతిక విలువలను పెంపొందింపచేయడం ద్వారా వారిలో వారిమీద ఉండే నమ్మకాన్ని పెంచడం). షేక్స్‌పియర్, మార్లోలు ఏకంగా తమ సమకాలీన చరిత్రలను రాజకీయ నాటకాలుగా మలిచారు. రష్యన్ విప్లవాన్ని పొగుడుతూ రష్యాలో వచ్చిన నాటకాలు బహిరంగంగా రాజకీయ నాటకాలుగా పేర్కొనబడ్డ తొలి నాటకాలని చెప్పవచ్చు. ఇందులో భాగంగా నటబృందాలు ఫ్యాక్టరీలకు పోయి పార్టీ భావాలను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశాయి. జర్మనీలో పిస్‌కేటర్, బ్రెష్ట్ యీ రకం నాటకాలకు సాహిత్యగౌరవం, సభా మర్యాద సమకూర్చి పెట్టారు.

**poor theatre** నిరుపేద నాటకరంగం

A term coined by Jerzy Grotowski to describe his ideal of theatre stripped to its barest essentials. The lavish sets, lights, and costumes usually associated with the theatre, he feels, merely reflect base materialistic values and must be eliminated. If theatre is to become rich spiritually and aesthetically, it must first be "poor" in everything that can distract from the actor's relationship with the audience.

సమకాలీన యూరోపియన్ నాటకరంగం యాంత్రిక మాధ్యమాలైన సినిమా, టెలివిజన్‌ల నుంచి సాంకేతిక సౌకర్యాలను ఎక్కువగా అరువు తెచ్చుకుంటున్నదని, అందువల్ల కాంతి ప్రసరణం, దృశ్యబంధ నిర్మాణం మొదలైన సాంకేతిక సౌలభ్యాల కోసం ఎంతో ధనం ఖర్చవుతున్నదని, ఈ ఖర్చును విడనాడి కేవలం నటుడి మీదనే ఆధారపడే నాటకరంగమే నిజమైన నాటకరంగమని, ధనిక నాటకరంగానికి విరుద్ధంగా ఖర్చును విడనాడి నట ప్రధానంగా ప్రదర్శించే నాటకాన్ని నిరుపేద

నాటకరంగమని నిర్వచించాడు దాని ప్రధాన సిద్ధాంతకర్త జెర్జీ గ్రొటొస్కీ. అందుకోసం ఆయన పోలెండ్‌లో నటపరిశోధనా సంస్థను ప్రారంభించాడు. ఆహార్యం లేకుండా, దృశ్య చిత్రాలు లేకుండా తమ పాత్రలలో ఒదిగి పోగల స్వయంశక్తిని నటులకు ఇచ్చే కృషిని ఈ సంస్థ ద్వారా నేర్పించాడు.

**portable** సువాహకం

Said of a stage or of stage equipment which is movable for use wherever it is temporarily needed. Hence *portable stage, portable footlight, portable switch board,* etc.

ఒక చోటినుంచి మరొక చోటికి ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకుపోగలిగే రంగస్థల యంత్ర పరికరాలు. అలా తీసుకొని పోగలిగిన అన్ని రంగస్థల వస్తువులను ఈ మాటతోనే పిలుస్తారు. ఉదాహరణకు– సువాహక రంగస్థలం (portable stage), సువాహక పాదదీపం (portable footlight), సువాహక దీప ఫలకం (portable switchboarad).

**portable switchboard** సువాహక దీప ఫలకం

A board mounted in a box that is equipped with casters so that it can be moved from place to place.

తేలికగా ఒకచోటు నుంచి మరొకచోటుకు తీసుకుపోగలిగిన ఈ సువాహక దీప ఫలకం సంచార నాటకసంస్థలకు ఎక్కువగా ఉపయోగపడుతుంది.

**portal set** ముఖదృశ్యబంధం

The original portal entrances were two permanent side doors or arches, one on each side of the down-stage areas. They were used in early theatres until the nineteenth century. In the modern theatre the portal set is one that has the same downstage flats throughout all settings of a production.

రంగస్థలం ముందు భాగాన ఏర్పాటుచేసిన కొద్దిపాటి దృశ్యచిత్రాలతో కూడిన – ఉదాహరణకు ద్వారబంధాలు, కిటికీలు, తోరణాలు మొదలైనవి – దృశ్యబంధం. ఈ దృశ్యబంధంలోని ప్రధాన చట్రాలను అలాగే నాటకాంతం వరకు స్థిరంగా ఉంచి మిగిలిన చట్రాలను మారుస్తూ మరొక రంగానికి అనువుగా అమర్చడానికి వీలైన దృశ్యబంధం.

**postmodernism** ఆధునికానంతరవాదం

A style of art, writing, music, theatre and especially architecture popular in the west in the 1980's and 1990's, which includes features from several different periods in the past or from the present and past.

కళల్లోను, రచనలోను, సంగీత, నాటక, నిర్మాణ శాస్త్రాలలోను 1980, 90 దశకాలలో బహుళ ప్రచారం పొందిన వాదం. ఏ ఒక్క యుగానికో, కాలానికో చెందిన లక్షణాలను కాక విభిన్న కాలాలను చెందిన లక్షణాలను లేదా పూర్వ లేదా సమకాలీన కళా లక్షణాలను సమన్వయం చేసుకుంటూ వాడే పద్ధతి. దానిని శాస్త్రీకరించేవాదం.

**practical scenery** యదార్థ రంగ సామగ్రి

Scenery or prop that actually works on stage - a stove that cooks, cupboards that hold things, book that can be red.

రంగస్థలం మీద ఉపయోగించే యథార్థ పరికరాలు, సామగ్రి, ఇతర అలంకార వస్తువులు. ఉదాహరణకు వంట చేయడానికి నిజమైన స్టవ్, నిజంగా ఉపయోగించే కప్పులు, సాసర్లు ఉన్న అల్మారా, చదివే పుస్తకం, తీసే తలుపు వగైరాలు యథార్థ పరికరాలు. కేవలం రంగాలంకరణ నిమిత్తం కాకుండా ఉపయోగార్థం వాడే పరికరాలు.

**precasting** గుణ పరీక్షాపూర్వ పాత్ర నిర్ణయం

Casting performers before auditions.

నాటకం పూర్వ పరీక్షలుకాని, నట నిర్ణయం కోసం చేసే ప్రాథమిక గాత్ర పరీక్షలుగాని చేయకుండా పాత్రల్ని నిర్ణయించడం. ఔత్సాహిక సమాజాల్లో మామూలుగా పాత్ర నిర్ణయం యిలాగే జరుగుతుంది.

**prelude** పూర్వరంగం, ప్రస్తావన, భూమిక

A short entertainment played before the principal entertainment. In 18th century this is usually a short satirical piece on the thetrical affairs of the day.

ప్రధాన నాటకానికి ముందు ప్రదర్శించే చిన్న ఖండిక. 18వ శతాబ్దంలో ప్రారంభమైన ఈ సంప్రదాయంలో ఆనాటి నాటకరంగ స్థితిగతులను గూర్చి వ్యంగ్యపూర్వకమైన నాటికను పూర్వరంగంగా ప్రదర్శించేవారు.

**premiere** ప్రథమ ప్రదర్శన

The first public performance of a dramatic composition.

ఒక నాటకానికి ఇచ్చే ప్రప్రథమ ప్రదర్శన.

**presentationalism** నాట్యధర్మి, వాస్తవికేతర నాటకశైలి

The theory and practice of drama as a frankly theatrical and fictional presentation, as against the opposite extreme of representationalism, which attempts to create an illusion of the play as real life. Presentationalism is as much a matter of stage production as it is of writing, and a pure form of presentationalism is impossible since some degree of illusion is unavoidable in theatre. Still some forms of drama are heavily presentational, such as the ancient Greek drama with its chorus, masks, stylized acting and costumes and dance; Elizabethan drama with its soliloquies and asides, with its songs and its creation of make - believe world; and the modern German playwright Bertold Brecht's (1898-1956) epic theatre.

నాటకాన్ని జీవితానికి ప్రతిబింబంగా చూపే లోకవాదానికి వ్యతిరేకంగా నాటకం నాటకీయతతో మేళవించిన భావనాత్మక సృజనాత్మక రచన అని చెప్పే వాదం. నాట్యధర్మి నాటకరచనలోను, నాటక ప్రదర్శనలోను రెండింటిలోను కనిపించే లక్షణం. నాటకం ఆసాంతం నాట్యధర్మిలోనే వుండడం అననుసరణీయమైన సిద్ధాంతం. ఎందువల్లనంటే ఎంతో కొంత భ్రమాత్మకత నాటకంలో తప్పనిసరి. అయితే, కొన్ని నాటక ప్రక్రియలు నాట్యధర్మిని ఎక్కువగా అనుసరిస్తాయి. ఉదాహరణకు గ్రీకు, ఎలిజబెతాన్ నాటకాలు (వారి బృందగానం, కరాళాలు మొదలైనవాటితోను, స్వగతాలు, జనాంతికాలు, పాటలతోను) తమదైన ప్రత్యేక ప్రపంచాన్ని సృష్టించుకున్నాయి. ఆధునికులలో బెర్టోల్ట్ బ్రెష్ట్ తన "కావ్య నాటకరంగం" ద్వారా ఇటువంటి నాట్యధర్మి శైలిని ప్రవేశపెట్టాడు. నాట్యధర్మిని ఎక్కువగా నృత్యరంగంలో అనుసరిస్తారు.

**presentational staging** నాట్యధర్మి ప్రధాన ప్రదర్శన

See ***presentationalism,*** above.

**preset** పూర్వాయత్త దీపన ప్రణాళిక

An arranging of the lighting board controls prepared in advance of its need. With computerized lighting boards, each scene's lighting cues can be presented beforehand.

నాటక దీపనానికి కావలసిన అన్ని దీప పరికరాలను ఎక్కడెక్కడ, ఏ రకమైన దీపకాంతి కావాలో ముందుగానే నిర్ణయించుకుని అందుకు అనుగుణంగా సిద్ధం చేసుకున్న విధానం. కంప్యూటర్లతో పనిచేసే ఇటువంటి దీపన ఫలకాలలో ప్రతి రంగానికి కావలసిన దీపన ప్రణాళికను బట్టి కంప్యూటర్‌లోనే ముందుగా సిద్ధం చేసుకుంటారు.

**preview** పూర్వ వీక్షణం, ప్రీవ్యూ

A performance, sometimes a dress-rehearsal , given before an invited audience and prior to the opening night, as a test to obtain audience reaction to the presentation.

నాటకం ప్రారంభం కావడానికి ముందు రోజు ఆహ్వానితులైన ప్రేక్షకుల ముందు ప్రదర్శన బాగోగుల గురించి తెలుసుకోడానికి నాటకాన్ని ప్రదర్శించడం.

**primary colours** ప్రాథమిక రంగులు / వర్ణాలు

In stage lighting, any shade of colour can be produced by blending varied amounts of the three primary colours - blue, red and green. When these primary colours, each one from a different light source, are blended in equal amount, white light is produced.

రంగదీపనానికి వాడే రంగులలో ప్రాథమిక వర్ణాలను వాటికి తగు సమ్మేళనాలలో కలుపుకుని ఉపయోగిస్తారు. మామూలుగా నీలం, ఎరుపు, ఆకుపచ్చ వర్ణాలను ప్రాథమిక వర్ణాలంటారు. విభిన్న కాంతిమూలాల నుంచి వచ్చే ఈ రంగులను సమానమైన పాళ్ళతో కలిపితే తెలుపు రంగు వస్తుంది. రంగదీపనంలో వాడే ప్రాథమిక వర్ణాలు సియాన్, కాషాయ, మెజెంటా. వీటిని వేరు వేరు సాంద్రతలలో కలిపితే వేరు వేరు రంగులు వస్తాయి.

**principal** ప్రధాన నటుడు

An actor who has an important (or leading) role rather than a walk on part.

సంభాషణలు లేకుండా కేవలం రంగస్థలం మీదకు వచ్చిపోయే పాత్ర కాకుండా ప్రముఖ భూమికను (మూమూలుగా నాయక భూమికను) ధరించే నటుడు.

**principal boy** ముఖ్య యువక పాత్రధారి

In English pantomime, the hero, who is always acted out by a pretty girl in a blonde wig, flesh-coloured tights and high heels.

ఇంగ్లీషువారి మూక రూపకంలో (ప్యాంటో మైమ్) యువనాయక పాత్ర. ఈ పాత్రను మామూలుగా ఒక అందమైన యువతి ధరించేది.

**principals** ప్రధాన పాత్రలు

The leading characters in a play; the leading actors in a company.

ఒక నాటకంలో వుండే ప్రముఖ పాత్రలు. ఒక నాటక కంపెనీలో ముఖ్యపాత్రలు ధరించే నటులు. కొన్ని పూర్వాభ్యాసాలు ఈ ప్రధాన నటులతో మాత్రమే జరపడం ఆనవాయితి.

**prior life** గత జీవితం

The presumed life of a character before his or her appearence in a play.

ఒక పాత్ర భావనాత్మకమైన గత జీవితం. ఒక నాటకంలో పాత్రను ధరించేటప్పుడు నటుడు ఆ పాత్ర తాలూకు గత జీవిత వివరాలన్నింటిని జాగ్రత్తగా పరిశీలించి భావనాశక్తితో వాటిని తన స్వంతం చేసుకొని ఆ పాత్రల కాల, స్థల విశేషాలను మననం చేసుకోవాలి. పాత్ర పోషణ చేసేటప్పుడు నటుడు తాను ధరించే పాత్ర విషయంలో ఆ పాత్ర ఇతర పాత్రలతో సంబంధ బాంధవ్యాలు ఎలా వుండాలి అనే విషయాలతో పాటు అతని ఇష్టానిష్టాలు కూడా గమనించి వాటిని తన పాత్ర చిత్రణలో ఉపయోగించుకోవాలి.

**probability and necessity** సంభావ్యత – ఆవశ్యకత

The requisites for an effective tragic plot, according to Aristotle. Probability and necessity are characteristics resulting from the dramatist's rendering of incidents not as they can happen in real life but according to universal principles. The poet, as opposed to the historian, writes of events as they might occur, given the circumstances that the plot presupposes.

అరిస్టాటిల్ కావ్యశాస్త్రాన్ని అనుసరించి ఉత్కృష్టమైన విషాద నాటక ఇతివృత్త నిర్మాణానికి సంభావ్యత, ఆవశ్యకత ముఖ్య లక్షణాలు (కావ్య శాస్త్రం, 9వ అధ్యాయం). ఇతివృత్తంలో బంధించవలసిన సంఘటనలు నిత్యజీవితంలో జరిగే సంఘటనలవలె కాకుండా అవి విశ్వవ్యాపకత, సార్వజనీనత ఉండేవిధంగా రూపొందించాలని అరిస్టాటిల్ భావన. చరిత్రకారుడికి భిన్నంగా నాటకకవి సంఘటనలను, నాటక ఇతివృత్తం సృష్టించుకొన్న పరిస్థితులకు అనువుగా (అంటే నాటకీయంగా ఉండేటట్లు) అవి ఏ పద్ధతిలో జరిగితే నాటక ఉత్కంఠ పెరుగుతుందో ఆవిధంగా చూపుతాడు. ఉదాహరణకు షేక్స్పియర్ రాసిన 'టెంపెస్ట్' నాటకంలో ఒక అభౌతిక ప్రపంచాన్ని సృష్టించి, ఆ ప్రపంచంలో ఏరియల్ అనే పాత్ర కావలసిన చోటికి ఎగిరిపోవడం, కావలసినపుడు అదృశ్యం కావడం వంటి సంఘటనలను చూపి అవి సంభవమే అని చూపుతాడు. అందువల్ల ఈ సంభావ్యత రచయిత సృష్టించే నాటక ప్రపంచానికి అనువుగాను, ఆవశ్యకంగాను ఉండాలని అరిస్టాటిల్ నిర్వచించాడు.

**problem play** సమస్యా నాటకం

A play depicting and discussing contemporary social problems and conditions. Though distinction between a problem play, a thesis play and drama of ideas is always hazy, one can say that a problem play poses a problem and a thesis play answers it.

ప్రతి నాటకం సమస్యా ప్రధానమే అయినా ఆధునిక కాలంలో పారిశ్రామిక విప్లవం తరువాత కార్మిక, కర్షక, మధ్య తరగతి జీవితాలలో తలయెత్తిన సమస్యలను చిత్రించే నాటకం. సమస్యా నాటకానికి, సిద్ధాంత ప్రతిపాదక నాటకానికి (థీసిస్ ప్లే) భావ ప్రధాన నాటకానికి (డ్రామా ఆఫ్ ఐడియాస్) మధ్య వుండే సామ్య అంతరాలు స్పష్టం కాకపోయినా సమస్యా నాటకాలలో సమస్యలను చర్చించడమే ప్రధానమని, సిద్ధాంత ప్రతిపాదక నాటకాలలో సమస్యలకు పరిష్కారాలను చూపుతారని భావించవచ్చు.

**producer** ప్రయోక్త, దర్శకుడు

The person who arranges for a stage production of a dramatic work, including financing and management. In British terminology, a *stage director.*

నాటకానికి మదుపు పెట్టే ధనవంతుడు; ప్రయోక్త. బ్రిటిష్ పరిభాషలో ఇటీవలి కాలం వరకు నాటక దర్శకుడిని 'ప్రయోక్త' అనేవారు.

**production** ప్రదర్శన, ప్రయోగం

The staging of a dramatic work.

రంగస్థలం మీద ప్రయోగించే నాటక ప్రదర్శన.

**production script / text** ప్రయోగ / ప్రదర్శన ప్రతి

A play script intended for a production, after editing it for presentation.

ప్రదర్శనకు ఉద్దేశించిన నాటకప్రతి. రచయిత రాసిన నాటకాన్ని ప్రదర్శనయోగ్యంగా తయారుచేసి ప్రయోగానికి వీలుగా తయారుచేసిన నాటకప్రతి.

**professional theatre** వృత్తి నాటకరంగం

As against an amateur theatre in which actors present plays out of enthusiasm and love for theatre rather than for monetary gains, professional theatre is one which employs actors who accept the calling for monetary compensation.

నటులు ఏ ధనాపేక్ష లేక ఉత్సాహమే ప్రధానంగా ఉండే ఔత్సాహిక నాటకరంగానికి భిన్నంగా నాటకాన్ని వృత్తిగా స్వీకరించిన (అంటే పారితోషికం లేదా జీతభత్యాలు గ్రహించే) నటులతో ప్రదర్శనలను ఇచ్చే నాటకరంగం.

**profile** పార్శ్వ భంగిమ, దారు ఫలకం

1. The side stance of an actor on the stage usually prohibitive.

2. Short for ***profile board,*** for which see below.

1. నటుడు రంగస్థలం మీద నిలబడే పార్శ్వ వాలకం. ఈ భంగిమను దర్శకులు అంతగా హర్షించరు.
2. 'ప్రొఫైల్ బోర్డ్'కు సంక్షిప్త పదం.

**profile board** దారుచిత్ర ఫలకం

A piece of thin wood, such as plywood, to which canvas or other cloth is glued and which is then sawed to show an irregular edge in silhouette for the simulation of scenic objects such as rocks, columns and foliage. Also called *Profile Block* or *Profiling*.

చిన్నపాటి రంగదృశ్యాలను తయారుచేసి వాటిని అతికించి ఉంచే చెక్క. కొండలు, లతలు, స్తంభాల మీద అలంకారాలు వంటి వాటిని క్యాన్వాసు గుడ్డ మీద చిత్రించి, చెక్కలకు అతికించి దృశ్యచిత్రణలో భాగాలుగా ఉపయోగిస్తారు. అలా అతికించే చెక్కముక్కలు.

**profile spot** పార్శ్వ గురిదీపం

A spot that sharply illuminates a person or a part of a person (such as face).

ఒక నటుడి ఒక పార్శ్వాని లేదా భాగాన్ని ఎక్కువ కాంతిమంతం చేసే గురిదీపం.

**programme** కార్యక్రమం, కార్యక్రమ పత్రం

Printed information for the audience containing the title of the play, author and cast. Started using in European theatres since the middle of the 18th century. Also called ***playbill.***

ప్రదర్శించబోయే నాటక వివరాలన్నీ చేర్చి ప్రకటించిన కాగితం. జరుగుతున్న నాటక కార్యక్రమాన్ని గురించిన విషయాలను సంక్షిప్తంగా ప్రేక్షకులకు అందచేసే వివరణ. ఇందులో ఇతివృత్తం, పాత్రలు – పాత్రధారులు, దర్శకుడు, సంస్థ – వీటిని గురించిన వివరాలు ఉంటాయి. యూరోపియన్ దేశాలలో ఈ అలవాటు 18వ శతాబ్దం నుంచి వస్తున్నది. రానురాను అది విస్తృతమై కేవలం కార్యక్రమాల వివరాలనే కాక నటీనటుల జీవితచిత్రాలను కూడా ఇస్తున్నది.

**programme sheet** కార్యక్రమ పట్టిక, కార్యక్రమ పత్రం

Same as ***programme.***

**project** ప్రక్షేపించు

To increase size of voice, movement or gesture so that it can be seen or heard in the rear of the auditorium.

ప్రేక్షకులందరికీ కనిపించి, వినిపించడానికి వీలుగా గొంతును పెంచడం, గతి చలనాలను, హస్త చలనాలను స్పష్టంగా కనిపించేటట్లు నటుడు కార్యకలాపాలను విస్పష్టం చేయడం.

**projected scenery** ప్రక్షేప దృశ్యబంధం

Usually projected from the rear and used as a substitute for painted backdrops; background decor particularly in space staging.

యంత్ర ప్రక్షేపం ద్వారా సాధించే దృశ్య ఫలితాలు. వెనక నుంచి తెల్లటి తెర మీదకు దృశ్యచిత్రాలను ప్రక్షేపం చేయడం ద్వారా నాటకానికి కావలసిన దృశ్య నేపథ్యాన్ని సమకూర్చడం.

**projection** ప్రక్షేపం; ప్రస్ఫుట ప్రదర్శన

1.For the actor, intensifying dialogue so that it will be audible to the audience. We think of projection as a mental desire to communicate with people in the back row of the auditorium, not a mere increase in volume.

2. To cause an image or light to appear on a screen or any other material.

1. నటుడు తన శ్రవ్య, దృశ్య కార్యకలాపాలను ఇంకా నిశితంగా, విస్పష్టంగా చూపడం. వాచికాన్ని ఇంకా బిగ్గరగా ఉద్విగ్నంగా చెప్పడం. నాటకశాలలో చివరిపంక్తిలో వున్న ప్రేక్షకునికి కూడా వినిపించేటట్లు సంభాషణలు చెప్పడం.

2. దీపన విధానం ద్వారా వ్యక్తులను లేదా కాంతిని తెర మీదకు ప్రేక్షేపించడం.

**projector** ప్రక్షేప యంత్రం

A projection machine.

వెనక నుంచి దీపనం చేయడం ద్వారా ఒక వస్తువునో, మనిషినో తెల్లటి తెరమీద పడేటట్లు చేసే యంత్ర పరికరం.

**proletarian drama** శ్రామిక/పీడితజన నాటకం

Genre of drama which deals with the working classes from a Marxist or socialist point of view.

మార్క్సిస్టు లేదా సోషలిస్టు దృక్పథంతో రాయబడిన కార్మికుల, ఇతర బడుగు వర్గాల జీవిత విధానాన్ని గురించి రాసిన నాటకం. అమెరికాలో వామ వర్గనాటకాన్ని కూడా ఈ పేరుతోనే పిలుస్తారు (ఉదా॥ క్లిఫ్ఫర్డ్ ఓడెట్స్ వంటి రచయితల నాటకాలు).

**prologos** ప్రస్తావన

In 5th century Greek tragedy, the short scene, usually limited to one or two characters, before the choral parados.

క్రీ.పూ. 5వ శతాబ్దంలో గ్రీకు విషాద నాటకంలోని బృందగాన ప్రవేశగీతానికి ముందు ఒకటి లేదా రెండు పాత్రలతో సాగే ప్రస్తావన.

**prologue** పూర్వభాషణం

In general, any introductory speech or dialogue preceding the action of a play. In Greek Drama, the 'prologos' was simply the opening portion of the play, either a long speech of a secondary character or a dialogue between two characters and still later a narrative introduction. The Roman comic writers followed the tradition by writing prologue to their comedies. Prologues were fairly common in Elizabethan drama. However, they became indispensable part of the drama in the Restoration period where they were often spoken by an actor and usually defensive of the playwright and his work.

నాటకకార్యం ప్రారంభం కావడానికి ముందు వచ్చే ఏకపాత్ర లేదా ద్విపాత్ర భాషణం. గ్రీకు నాటకంలో పూర్వ భాషణం ఒక సుదీర్ఘ వాచిక విన్యాసంగా ప్రారంభమై రానురాను ద్విపాత్ర సంభాషణం అయింది. యురిపిడిస్ కాలం నాటికి అది కథాకథన ప్రస్తావనగా మారింది. రోమన్ హాస్య నాటక రచయితలు ఈ పద్ధతిని కొనసాగించారు. ఎలిజబెతాన్ నాటకంలో ఇటువంటి పూర్వ భాషణం సర్వసాధారణం. అయితే పునర్నిర్మాణ (రెస్టొరేషన్) కాలంలో ఇటువంటి ప్రస్తావనలు నాటక ప్రారంభంలో తప్పనిసరి అయ్యాయి. ఒక నటుడో, ఒక పాత్రో నాటకానికి ముందు రంగస్థలం మీదకు వచ్చి ఈ నాటక రచన చేయడంలో రచయిత అభిప్రాయాలను వివరించి నాటకాన్ని చూసి నాటకకర్తను, నటులను అభినందించవలసిందిగా కోరుతూ ఈ పూర్వ భాషణం సాగేది. లోకశైలికి భిన్నంగా నాట్యశైలిలో రాసే నాటకాలలో ఇప్పటికీ ఈ రకమైన ప్రస్తావనలు ఉంటూనే ఉన్నాయి. ఉదాహరణకు థార్న్‌టన్ వైల్డర్ రాసిన "అవర్ టౌన్" నాటకాన్ని పేర్కొనవచ్చు.

**prompt** అందించు; జ్ఞాపకం చేయు

To tell an actor what speech or action is required of him, especially when he forgets during a performance. Hence ***prompting.***

నటీనటులకు నాటక పంక్తుల్ని జ్ఞాపకం చేయడం.

**prompt book / copy** అందింపు పుస్తకం, జ్ఞాపన గ్రంథం

A play text containing production notes, including cues, for the use of the stage manager, prompter, etc.

నాటకం జరిగేటప్పుడు నటీనటులకు మాటలను అందించడానికి ప్రదర్శనా విశేషాలతో, ప్రవేశ నిష్క్రమణలతో, ఇతర సూచికలతో తయారుచేయబడి రంగస్థల నిర్వాహకుడు, ప్రాంప్టర్ మొదలగువారు అనుసరించే నాటకప్రతి.

**prompt corner** అందింపు చోటు

A term, chiefly British, for a position for the prompter, off stage, usually down stage left.

జ్ఞాపకుడు నిలబడే స్థలం. నటీనటుల రాకపోకలకు అడ్డం రాకుండా, ఎక్కువ నాటక కార్యం జరుగుతూ నటీనటులు ఎక్కువ సేపు ఉండే ప్రాంతాల్లో నిలబడే స్థలం. దీనినే Prompt side అంటారు. ఇది మామూలుగా రంగస్థలం కింది భాగాన ఎడమవైపు రంగపార్శ్వం (వింగ్) లో ఉంటుంది.

**prompter** జ్ఞాపకుడు, అందింపు మనిషి

Person in theatres and opera-houses who cues actors and reminds forgetful ones of their lines. *Prompt Side* and *Opposite Prompt* are technical terms for stage left and stage right.

నాటకంలో నటులకు మరిచిపోయిన సంభాషణల్ని అందించేవాడు, జ్ఞాపకం చేసేవాడు. ఈ పదం నుంచి వచ్చినవే "అందింపు చోటు", "అందింపు చోటుకు అవతలివైపు" (ఆపోజిట్ ప్రాంప్ట్ సైడ్) అన్న పదాలు.

**prompter's chalk** అందింపు గీత

A warning line painted or chalked on stage floor offstage to mark limit of sightlines before coming in view of the audience.

నేపథ్యంలో ముఖ్యంగా పార్శ్వాలలో దృశ్యరేఖ (సైట్ లైన్స్) ను గుర్తు చేస్తూ తెల్లసున్నంతో గీసే గీత. నటులు దానిని దాటి పార్శ్వాల ఇవతలకు వస్తే ప్రేక్షకులకు కనిపిస్తారన్న గుర్తు.

**prompting** జ్ఞాపకం, అందింపు

See ***prompt***.

**pronunciation** ఉచ్చారణ

The way words are pronounced.

పదాలను ఉచ్చరించడం; అలా ఉచ్చరించే విధానం.

**propaganda play** ప్రచార నాటకం

A play which is intended to influence an audience in favour of some idea, particularly some political idea.

ఒక నిర్ణీత సిద్ధాంతాన్ని – ముఖ్యంగా రాజకీయ సిద్ధాంతాన్ని – ప్రచారం చేయడం కోసం రాయబడే నాటకం. ప్రచార నాటకాల్లో సిద్ధాంతాలను ప్రభావితం చేసేవిధంగా ఏకపక్షంగా ప్రేక్షకులకు చూపించడం జరుగుతుంది కనుక విమర్శకులు, తటస్థ ప్రేక్షకులు ప్రచార నాటకాలను ఆమోదించరు.

**properties / props** రంగ సామాగ్రి; రంగ పరికరాలు

Short for stage properties. These are usually divided into four categories; **hand props** - those carried on stage or handled by the actors (umbrella, handstick, letters, glasses), **set or scene props** - large items placed on the floor (furniture, bushes, mugs); **dress props** - things that trim the set (pictures, curtains, wall clocks, mirrors) and **sound and sight props** - produced in the lighting booth (doorbells, knocking, crashes, smoke. wind, fog).

రంగస్థలం మీద వాడే విభిన్నమైన పరికరాలకు హ్రస్వ రూపం. ఇందులో నాలుగు రకాల పరికరాలు ఉంటాయి.

**1. hand props:**

హస్త సామగ్రి/పరికరాలు. చేతితో పట్టుకొనే వస్తువులు : గొడుగు, చేతికర్ర, ఉత్తరాలు, గ్లాసులు వగైరా.

**2. set or scene props:**

దృశ్య సామగ్రి/పరికరాలు. దృశ్య రచనలో ఉపయోగించే పెద్దపెద్ద వస్తువులు : కుర్చీలు, టేబుళ్ళు, పూలమొక్కలు, బీరువాలు వగైరా. వీటినే స్టేజ్ ప్రాప్స్ అంటారు.

**3. dress props:**

అలంకరణ సామగ్రి/పరికరాలు. ఇవి దృశ్యాన్ని సుందరతరం చేయడానికి ఉపయోగించే పరికరాలు. కర్టెన్లు, ఫోటోలు, గోడ గడియారాలు, అద్దాలు వగైరా.

**4. sound and sight props:**

శబ్ద, దీపన పరికరాలు. దీపన ప్రణాళికలోకాని, శబ్ద ప్రణాళికలోకాని లేని ప్రత్యేక ఫలితాలను యిచ్చే పరికరాలు, డోర్ బెల్, టెలిఫోన్ మోగడం, అలారం, తలుపు చప్పుడు, వస్తువులు విరిగిపోవడం, పొగ రావడం వంటివి. సాధారణంగా రంగ నిర్వాహకుడి లేదా సాంకేతిక నిర్వాహకుడి అధీనంలో వుండే వ్యక్తులు ఈ నాల్గింటికీ బాధ్యత వహిస్తారు.

**property crew** — పరికర సిబ్బంది, రంగసామగ్రి సిబ్బంది

The stage hands who are under the property master.

రంగస్థలం మీద పరికరాలను, సామాగ్రిని అమర్చే పనివాళ్ళు.

**property cue** — సామగ్రి సూచిక

Cues for the movement of different properties, especially those that indicate the use of personal props of actors.

పైన పేర్కొన్న నాలుగు రకాల రంగపరికరాలను అందించడానికి తయారుచేసిన సూచికల పట్టిక, ఆ సూచికల సమయ నిర్దేశం.

**property man / manager** — పరికర నిర్వాహకుడు, రంగసామగ్రి నిర్వాహకుడు

A person directly responsible to the technical director. His work is divided into two periods: planning and running the show. In the planning period he is incharge of procuring or constructing all set and hand properties, curtains, hangings, break-aways, lighting fixtures, and so on. When the show is running, he is incharge of the storage, placement for use by the actors, maintenance, striking, and setup of the props.

సాంకేతిక దర్శకుని అధీనంలో వుండి ఆయన నిర్దేశించిన పనిని చేసే రంగసామగ్రి నిర్వాహకుడు. ఈయన చేయవలసిన విధులు రెండు రకాలు. రెండు దశల్లో నిర్వహించవలసి ఉంటుంది. నాటక పూర్వాభ్యాసాల సమయంలో కావలసిన పరికరాలను సమకూర్చుకోవడం, నాటకం సదుస్తూ వుండగ ఏఏ పరికరాలను ఎక్కడెక్కడ నటీనటులకు అందుబాటులో ఉండాలో చూడడం, చివరకు వాటినన్నింటిని భద్రపరచడం.

**property plot** — పరికర ప్రణాళిక, రంగసామాగ్రి ప్రణాళిక

A list, often with a diagram, showing the properties to be used in each scene of a play.

ఏఏ రంగాలలో ఏఏ పరికరాలు, సామాగ్రి ఎక్కడెక్కడ ఎలా ఉండాలో చూపే పట్టిక. ఇది సాధారణంగా సాంకేతిక దర్శకుడి దగ్గర ఉండి అతని ఆధ్వర్యంలో పనిచేసే ఇతర సాంకేతిక బృంద సహాయంతో అమలు అవుతుంది.

**property room** — రంగసామాగ్రి గది

A storage place, and sometimes a workshop, for properties.

రంగసామాగ్రిని జాగ్రత్తగా ఉంచే గది. నాటక ప్రారంభానికి ముందు ఇక్కడే అవసరమైన పరికరాలను కూడా తయారుచేస్తారు.

**property table** పరికరాల బల్ల

Property tables are placed right and left of stage or at a position advantageous for distribution of "props" to the actors as they need them.

రంగస్థలం కుడి ఎడమ పక్కల హస్త పరికరాలనన్నింటినీ ఉంచే బల్లలు. ప్రతి నటుడికీ అందుబాటులో ఉండే విధంగా ఈ బల్లలను ఉంచుతారు.

**proscenium** రంగద్వారం, పట-చ(త్ర ద్వారం

In the modern theatre the opening through which the spectator sees the stage; also the proscenium arch which frames the opening and the walls of which this arch is a part. A picture frame separating audience from stage.

పట-చ(త్ర రంగస్థలం. ప్రేక్షకుల్ని, నటుల్ని విడదీస్తూ ప్రేక్షకులు రంగస్థలం మీది నటుల్ని చూడడానికి అవకాశం యిచ్చే రంగచ(త్రం. దీనినే రంగద్వారం అంటారు. దీని పైభాగం మామూలుగా తోరణం కట్టినట్లు ఉండటం వల్ల ఈ పైభాగాన్ని రంగతోరణం అని అంటారు.

**proscenium arch** రంగద్వార తోరణం, పట-చ(త్ర తోరణం

The framing arch through which, in most modern theatres, the stage setting is revealed to the audience.

రంగస్థలాన్ని నాటకశాల నుంచి వేరుచేసే రంగద్వారం. ఈ రంగద్వారం పట-చ(త్ర రంగద్వారం. అంటే నాటకాన్ని ప్రేక్షకులు చూస్తున్నప్పుడు నాలుగు పక్కలా చ(త్రం బిగించిన ఒక చిత్రాన్ని చూస్తున్న భ్రాంతి కలుగుతుంది. పటానికి చ(త్రం బిగించినట్లు పేటికా రంగస్థలానికి (బాక్స్ సెట్) ఉపయోగం ఇనుమడించడంతో ఈ మాట ప్రఖ్యాతిలోకి వచ్చింది. మూడు వైపులా గోడ, నాలుగవ వైపు వున్న తెరను తొలగిస్తే పైన ఉండే రంగతోరణం మాత్రమే కనిపిస్తూ ఈ పట-చ(త్ర తోరణం ఆధునిక వాస్తవిక నాటకాలకు వేదిక అయి, యథార్థతను చిత్రించే నాటకరంగస్థలంగా పేరు పొందింది. పార్శ్వాలలో ఉండే పార్శ్వ తోరణాలను టార్మెంటర్స్ అంటారు. పైన ఉండే తోరణాన్ని టీజర్ అంటారు. ఈ టీజర్ పైకి కిందికి దించడం వల్ల రంగస్థలం ఎత్తును నియంత్రించవచ్చు. అలాగే పార్శ్వ తోరణాల వల్ల వెడల్పును నియమితం చేయవచ్చు.

**proscenium batten** రంగద్వార దండెం

The pipe batten flied horizontally immediately behind the proscenium, to carry lighting equipment. Same as *first pipe* (British).

రంగద్వారానికి సరిగా వెనకాల దీపవరుసలను కట్టడానికి అనువుగా వేలాడదీసిన అడ్డకడ్డీ.

**proscenium border** రంగద్వారం జాలరు, తోరణం జాలరు

A British term for ***teaser***. A short horizontal curtain (border) or flat, neutral in colour, used to mask the flies and to frame the top of the inner stage opening at any desired height just behind the front curtain and just in front of the tormentors.

రంగద్వార తోరణం పైన ఉండే జాలరు. దీనివలన ప్రేక్షకులకు పై దండాల మీద కట్టిన దీపాలు కనిపించవు.

**proscenium opening** రంగద్వార ముఖం

The space bounded by the proscenium arch.

రంగద్వార తోరణానికి మధ్యగా ఉన్న స్థలం.

**proscenium pelmet** ముఖద్వారం తెర, ముఖద్వార యవనిక

A border or any cloth that covers the upper part of the stage. It is usually hung before the front curtain.

ముందుతెరకు పైభాగాన వున్న దూలాలు కనిపించకుండా కట్టిన తోరణం లేదా గుడ్డ. బ్రిటీష్ పరిభాషలో దీనినే 'వ్యాలెన్స్' అంటారు. దీనినుంచే కిటికీ తెర, తలుపు తెర, తోరణం తెర అన్న పేర్లు వచ్చాయి.

.

**proscenium spot** రంగద్వార గురిదీపం

Also *proscenium strip* or *proscenium light***.** A strip of low-power lamps or a spot fastened to a vertical pipe batten behind the proscenium arch.

రంగస్థల ద్వారానికి వెనకగా వేలాడదీసిన అడ్డకడ్డీకి కట్టబడిన దీపాల వరుస, లేదా గురిదీపాల వరుస.

**proscenium theatre** రంగద్వార రంగస్థలం, పట-చట్ర రంగస్థలం

Term for the conventional design of the modern theatre in which the audience is separated from the stage of the framing proscenium arch.

ఆధునిక నాటకరంగం. ప్రేక్షకులను నటుల నుంచి వేరు చేసి ఇద్దర్నీ రెండు వేరు వేరు ప్రదేశాల్లో చూపే రంగస్థలం. ఈ రంగస్థలం ఒక పటాన్ని చట్రంలో బిగించినట్లు చూపుతుంది.

**proskenion** ప్రోస్కీనియన్, నేపథ్య భవనం

In Greek classical drama, the skene building, painted to represent the setting of the play in performance.

గ్రీకు నాటకంలో ఇరుపక్కల విస్తృతీకరించిన రంగపార్శ్వాలు కలిగివున్న భవనం. ఈ నేపథ్యాన్ని ప్రదర్శిస్తున్న నాటకానికి అనువుగా మార్చి నాటకాలకు నేపథ్య భవనంగా వాడేవారు.

**protagonist** నాయకుడు, నాటక సారథి

The central character, who both initiates and receives action. The protagonist consciously strives to achieve a goal. In Greek tragedy, the first and originally the only actor, later supplemented by a second (deteragonist) and a third (tritagonist) player.

నాటకంలో నాయకుడు, ప్రధాన పాత్ర. నాటకకార్యాన్ని ప్రారంభించి దాని ఫలితాన్ని అనుభవించేవాడు. ఒక లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నించే పాత్ర. ఈ పదం "ఆగాన్" (సంఘర్షణ) అనే పదం నుంచి వచ్చింది. ఆ సంఘర్షణకు సూత్రధారిగా ఉండి, దానిని తనకు అనుకూలంగా ('ప్రో' 'ఆగాన్') మార్చుకొనేవాడు నాయకుడు. ఎవరు ఈ సంఘర్షణకు ప్రతికూలంగా ('యాంటీ' 'ఆగాన్') ఉండి ప్రతినాయకుడవుతాడో ఆ పాత్రను యాంటాగనిస్ట్ అంటారు.

**Provincetown Players** ప్రొవిన్స్‌టన్ ప్లేయర్స్, ప్రొవిన్స్‌టన్ నట బృందం

An experimental group of US actors and dramatists, whose aim was to revitalize the American drama and who first staged many of O'Neill's early plays. Founded in 1915 by Susan Glaspell (1882-1948) and her husband George Cram Cook, its purpose was to give 'the American playwrights a chance to work out their ideas in freedom'.

అమెరికాలోని నటుల, నాటకకర్తల ప్రయోగాత్మక నాటక బృందం. అమెరికన్ నాటకాన్ని పునరుజ్జీవింప చేయాలన్నది వీరి ఆదర్శం. యూజిన్ ఓనీల్ తొలినాటకాలను ఈ బృందమే ప్రదర్శించింది. ప్రఖ్యాత రచయిత్రి సుసాన్ గ్లాస్పెల్ ఆమె భర్త జార్జ్ క్రామ్‌కుక్ 1915లో ప్రారంభించిన యీ సంస్థ "అమెరికాలోని నాటకకర్తలు స్వేచ్ఛగా తమ ప్రయోగాలు చేసుకోవడానికి" దోహదపడడంకోసం ప్రారంభమైంది.

**psychodrama** మనోశిక్షణా నాటకం

A kind of participatory theatre in which players are not actors and do not follow a script. Instead, they provied, or are provided with, a hypothetical or autobiographical problem and then improvise a solution or atleast explore the possibilities of a solution to the problems.

మానసిక శిక్షణ ధ్యేయంగా మానసిక రోగులను మామూలు వ్యక్తులను చేయడానికి ఉపయోగించే నాటక పద్ధతి. ఒక నియమిత పాఠ్యాన్ని అనుసరించకుండా ఆయా పరిస్థితులకు అనువుగా ఒక సమస్యను నిర్వచించడం, దానిని పరిష్కరించి

రోగికి మానసిక స్వాస్థ్యతను సాధించడం ఈ నాటక లక్ష్యం.

**psychological drama** మనస్తత్వ ప్రధాన నాటకం

A drama which emphasizes a psychological subject-matter.
ప్రధాన పాత్రల మనస్తత్వాలను కేంద్రంగా తీసుకుని సాగిన మనస్తత్వ ప్రధాన నాటకం లేదా మనస్తత్వ శాస్త్ర సంబంధమైన ఇతివృత్తానికి ప్రాధాన్యతనిచ్చే నాటకం.

**psychological gesture** భావ విక్షేపం

The physical equivalent of a psychological reaction; the expressive, truthful gesture found by the actor to externalize emotion.
మానసిక ప్రతిస్పందనకు బాహ్యరూపం; మనుసులో ఉన్న భావ సంచయాన్ని బహిరంగంగా వ్యక్తం చేయడానికి నటుడు చూపే ఆంగిక వ్యక్తీకరణ.

**public solitude** సమూహంలో ఏకాంతం

A condition envisioned by Stanislavsky for an actor when he must be in a circle of lights while the surrondings are dark. He likens the condition to say that the actor has to balance this precarious existence of being in public and also being alone.
స్టానిస్లావిస్కీ నటుడి స్థితిగతులను వర్ణించిన పదం. తాను అనేకమంది నటీనటుల, ప్రేక్షకుల మధ్య ఉన్నా తన పాత్రతో ఏకీకరణం కావడానికి వీలు అయిన ఏకాగ్రతతో (concentration) ఉండడం. నలుగురి మధ్య ఉన్నా నటుడు తాను ఏకాంతంగానే ఉండాలన్న భావన.

**Pulitzer Prize** పులిట్జర్ బహుమతి

Pulitzer Play Award. One of several literary prizes established by the US publisher Joseph Pulitzer (1847-1911), awarded annually since 1917 by Columbia University, New York, for the best 'original American play performed in New York'.
పులిట్జర్ నాటక పురస్కారం. అమెరికాలోని ప్రఖ్యాత గ్రంథ ప్రచురణ కర్త జోసెఫ్ పులిట్జర్ 1917లో స్థాపించిన సాహిత్య పురస్కారం. అందులో ఉత్తమ నాటక రచయిత బహూకృతి ముఖ్యమైనది. ఆ బహుమతి పొందిన ఉత్తమ నాటకకర్తలలో యూజీన్ ఓనీల్, సిడ్నీ హోవర్డ్, రాబర్ట్ షెర్‌వుడ్, టెన్నెసీ విలియమ్స్, థార్న్‌టన్ వైల్డర్, ఎడ్వర్డ్ ఆల్బీలు ఉన్నారు. నాటకకర్తల వార్షిక పురస్కారాల ఎంపికతో ఏకీభవించని న్యూయార్క్ విమర్శకుల సంఘం విమర్శకుల పురస్కారం (క్రిటిక్స్ అవార్డ్) అనే బహుమతిని ఇవ్వడం ప్రారంభించింది.

**Punch and Judy Show** పంచ్–జ్యూడి ప్రదర్శన

A hand-operated show usually given in a park or fair, operated by one person in a booth, the top half of which is the stage. Punch and Judy are married and quarrel constantly.
పంచ్, జ్యూడీలు అనే భార్యాభర్తల జీవితాన్ని ప్రదర్శించే బొమ్మలాట. వారి పోట్లాటలు, వారి పాటలు ఆధారంగా సాగే ఈ బొమ్మలాటను పార్కుల్లో, తిరనాళ్ళల్లో ఒక చిన్న వేదికను నిర్మించి దాని వెనుకగా ఆడతారు.

**Punchnello** పంచ్‌నెల్లో

One of the comic servant characters of the comedia, a stupid fellow with a hunchback.
'కమీడియా'లో ఉండే హాస్య నౌకరు పాత్ర. అనేక పేర్లతో, అనేక చేష్టా విన్యాసాలతో పాశ్చాత్య దేశాలలో చాల జనాదరణ పొందిన హాస్య పాత్ర.

**puppet theatre** బొమ్మలాట

In a wider sense the term comprises a number of forms of theatre without the use of live actors, i.e. shadow plays, mechanical theatre which uses automata, toy theatres, etc. In the narrower sense there are three main types, according to the nature of the puppets employed: glove puppets, marionettes which are moved by strings attached to the limbs from above, and puppets moved by sticks from below or as in China by slides from the back.

సజీవ నటీనటులు లేకుండా బొమ్మలతో ప్రదర్శించే నాటకం. అతిపురాతనమైన నాటక ప్రక్రియ. ఈజిప్టు, గ్రీసు, ఇండియాలలో క్రీ.పూ. 2వ శతాబ్ది నుంచి బొమ్మలాటలు ప్రసిద్ధిలో ఉన్నాయి. ఈ బొమ్మలాటలలో మూడు ప్రఖ్యాత పద్ధతులున్నాయి. మన తోలుబొమ్మలాటల వంటి "షాడో ప్లేస్" – అంటే తెర వెనకాల బొమ్మలతో ఆడితే వాటి నీడలు తెరమీద పడడం ఒక పద్ధతి (ఛాయా నాటకం). రెండవది సూత్రం బొమ్మలు (మారియోనెట్స్ లేదా స్ట్రింగ్‌పప్పెట్స్). మన 'కట్‌పుత్‌లీ' (రాజస్థాన్) ఈ కోవకు చెందినది. మూడవది ఇనపకడ్డీలతో ఆడించే కొయ్యబొమ్మలాట. ఆంధ్రదేశంలో ఉన్న తోలుబొమ్మలాటలు ప్రపంచ ప్రసిద్ధిచెందినవి. బహువర్ణ సమ్మిశ్రితమై ప్రపంచంలోని అతిపెద్ద తోలుబొమ్మల సరసన నిలుస్తూ ఈ బొమ్మలతో ఆడే ఆటలు బహుపురాతనమైనవి.

**purchase line** రజ్జు, తెరతాడు

The rope held by a member of the stage crew to fly the scenery in a counterweight system.

ప్రతిభార పద్ధతిలో దృశ్య చట్రాలను పైకి, కిందికి లాగడానికి ఉపయోగించే తాడు లేదా వైరు.

**purgation** క్షాళన

See ***catharsis.***

# Q

**qualitative elements of drama** నాటక గుణాత్మకాంశాలు

Aristotle believed that drama (in his treatise, he spoke of tragedy, only) could be analyzed not only in its quantitative terms - that is, the chronological development from prologue to exodos - but also in its qualitative elements - that is, the logical development of the play through its six basic aspects : plot, character, thought, diction, music and spectacle.

అరిస్టాటిల్ విషాద నాటక లక్షణాలను వివేచిస్తూ వాడిన పదం. నాటకాన్ని (ఆయన దృష్టిలో విషాద నాటకం) కేవలం దాని పరిమాణాంశాల దృష్ట్యా మాత్రమే కాక దాని గుణాత్మకాంశాల దృష్ట్యా కూడా విశ్లేషించాలన్నాడు. నాటక పరిమాణాంశాలంటే (quantitative) నాటక ప్రస్తావనతో ప్రారంభమై ముగింపు (epilogue) దాకా ఉండే సంఘటనలు (episodes) గుణాత్మకాంశాలంటే నాటక కార్యాన్ని ముందుకు తీసుకొని పోవడానికి అవసరమైన ఇతివృత్తం, పాత్ర, భావం, భాష, సంగీతం, దృశ్యత.

**quick change room** త్వరిత వేష గది

If there is no stage dressing room leading offstage where an actor may change his costume in less time than it takes for him to go to the general dressing room, the crew will erect a small one with flats.

రంగస్థలానికి దగ్గరలో ఉన్న ఒక గదినిగాని, రంగస్థలం మీదనే చట్రాలను నాలుగువైపులా నిలబెట్టి గదిలాగాని, పాత్రధారులు త్వరగా బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటుచేసిన ప్రదేశం. ముఖ్యంగా నాటకం మధ్యలో త్వరితగతిని వేషధారణను మార్చుకోవడానికి తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కట్టడం.

# R

**RADA** (Royal Academy of Dramatic Art) రాడా, రాయల్ అకాడమి ఆఫ్ డ్రమాటిక్ ఆర్ట్

The best known British drama school founded in 1904 by Herbert Beerbohm Tree, manager of His Majesty's Theatre. It has trained such renowned actors as John Gielgud, Margaret Lockwood, Richard Attenborough, Alan Bates and Glenda Jackson. It trains students in acting and stage management.

ఇంగ్లండులోని నాటక పాఠశాలల్లో అతిముఖ్యమైనదిగా ప్రసిద్ధి పొందినది. 1904లో దీనిని అప్పటి రాజుగారి పేరు మీద నడిచే నాటక సంస్థ 'హిజ్ మాజెస్టీస్ థియేటర్'కు అధిపతి అయిన హెర్బర్ట్ బీర్ బోమ్ ట్రీ స్థాపించాడు. ప్రఖ్యాత నటులైన జాన్ గీల్‌గుడ్, మార్గరేట్ లాక్‌వుడ్, రిచర్డ్ ఆటెన్‌బరో, ఆలన్ బేట్స్, గ్లెండొజాన్‌సన్ వంటివారు ఈ సంస్థ విద్యార్థులే. 'రాడా' నటనలోను రంగస్థల నిర్వహణలోను విద్యార్థులకు, యువనటులకు శిక్షణ నిస్తుంది.

**rail** అడ్డపట్టీ

One of the two outer horizontal wooden crosspieces on the frame of a flat, specifically the top rail and the bottom rail.

చట్రాలను కలిపి నిలిపి వుండడానికి వీలుగా ఉపయోగించే కొయ్యబద్ద – ముఖ్యంగా పైన, కింద బిగించిన అడ్డబద్దీలు.

**rain box, rain drum** వర్ష పేటిక

Same as ***rain machine.***

**rain machine** వర్ష యంత్రం

A mechanical device by means of which the sound effect of falling rain, waves or gale may be produced alive. It usually consists of a large cylinder containing dried peas, beans and marbles which is revolved by hand.

ప్రదర్శనలో వర్ష శబ్దాలను ప్రక్షేపించడానికి వాడే యంత్రం. ఒక పెద్ద సిలిండర్‌లో ఎండిన గింజలు వేసి దాన్ని త్వరగా తిప్పితే వాకిట్లో వర్షం కురుస్తున్న శబ్దం వస్తుంది. అలాగే ఒక సిలిండర్‌కు సన్నని బెజ్జాలున్న పళ్ళాన్ని చుట్టూ వుంచి లోపల నీళ్ళు పోసి తిప్పితే పైనుంచి వర్షధార పడినట్లు కనిపిస్తుంది. ఇది నాటకాలలో చూపే ఒక ప్రత్యేక యాంత్రిక పరికరం.

***raison d'etre*** మూలకారణం, ప్రధాన హేతువు

French word meaning "reason for being." In a play it is the reason behind a character's word or deed.

ఈ ఫ్రెంచి మాటకు అర్థం "ఒక చేతకు, లేదా ఒక మాటకు వెనక వున్న ప్రధాన హేతువు" అని. నాటకంలో ఒక పాత్ర చేసే చేతలకు, పలికే మాటలకు ప్రాతిపదిక అయిన మూలకారణం.

**raisonneur** ప్రాతినిధ్య పాత్ర

Character in a "well-made play" (*Piece-bien-faite*), who speaks for the author and advances his ideas on the action and, often, on larger issues underlying the play. The author's mouthpiece. Also called a *Representative Character.*

రచయిత అభిప్రాయాలను వెల్లడించే పాత్ర. "పరిపుష్ట నాటకాల"లో రచయిత భావాలను వెల్లడిస్తూ నాటక కార్యానికి సంబంధించిన రచయిత అభిప్రాయాలనేకాక, జీవితాన్ని గురించిన ఆయన భావాలను కూడా వెల్లడించే పాత్ర.

**rake** క్రమోత్థానం

A slant or angle. A "raked set" is angled, not parallel to the footlights; it is slanted, rising gradually from the footlights to upstage wall. Also see ***raked stage***, below

క్రమక్రమంగా ఎత్తు అవుతూ పోయేటట్లు ఏర్పాటుచేసిన రంగస్థలం. దిగువన వున్న పాదదీపాలనుంచి ఎగువన వుండే వెనక తెర దాకా క్రమక్రమంగా ఎత్తు పెరుగుతూ వుండే విధంగా రూపొందించిన దృశ్యబంధం.

**raked stage** క్రమోత్థాన రంగస్థలం

The raked stage, common in earlier theatres, is a permanent stage floor that slopes upward from the front edge of the stage to the backwall. However, as an integral part of a set design, a raked stage may be built on top of the level stage floor or portions of it. As an element of design, raked stages vary in angle of pitch and direction according to the demands of stage action.

పోనుపోను ఎత్తుగా ఉండేటట్లు నిర్మించిన రంగస్థలం. కొన్ని ప్రత్యేక నాటకాలకు ఈ విధమైన రంగస్థలాన్ని తాత్కాలికంగా నిర్మించడం కూడా జరుగుతుంది.

**ramp** జారుడు బల్ల

An inclined platform, often replacing steps.

మెట్లకు బదులుగా ఏటవాలుగా కిందికి జారేటట్లు నిర్మించిన వేదిక. క్రమోత్థాన రంగస్థలంలో మొత్తం రంగస్థలం క్రమక్రమంగా ఎత్తుగా నిర్మించడం జరుగుతుంది. ఏటవాలు బల్ల రంగస్థల సమతలం నుంచి మరొక ఎత్తయిన మరో స్థలానికి పోవడానికి మెట్లకు బదులుగా ఏర్పాటు చేసే జారుడు బల్ల.

**rant** అతిశయ భాషణం, అట్టహాస భాషణం

To deliver lines in a shouting, melodramatic and extravagant manner.

నాటక సంభాషణలను అతిశయ నటనతో బిగ్గరగా, అతి ఉద్వేగతను ప్రకటిస్తూ చెప్పడం.

**reaction** ప్రతిచర్య, ప్రతిస్పందన

An actor's response to the words and deeds of other actors on the stage or to the goings-on on the stage.

ఒక నటుని కార్యకలాపాలకు సమాధానంగా మరొక నటుడు ఆంగికంగా, వాచికంగా, సాత్త్వికంగా చేసే ప్రతిస్పందన.

**reader's theatre** పఠన నాటకం

A performance at which a play is read aloud for an audience rather than memorized and presented on the stage. In reader's theatre the actors often dress alike; they may sit or stand or walk about the stage. The play script is often held in hand. Though the play is rehearsed and the actors are familiar with the lines there is a deliberate attempt at 'reading the script.'

రంగస్థలం మీద, పాఠ్యాన్ని నేర్చుకొని తమతమ పాత్రధారణతో నటించడానికి బదులు, ప్రేక్షకుల కోసం నటులు పాఠ్యాన్ని పుస్తకంలో నుంచి చూచి ఆయా పాత్రలకు అనువుగా చదువుతూ నటించడం. మామూలుగా ఇటువంటి నాటకాన్ని చదివేవారు అందరూ ఒకే రకమైన దుస్తులు ధరించి అందరూ కూర్చునో, నిలబడో, లేక తిరుగుతూనో నటిస్తారు. నాటకాన్ని బాగా

అభ్యాసం చేసి, పూర్వాభ్యాసాల ద్వారా తర్ఫీదు పొంది నాటకం సంపూర్ణంగా ప్రదర్శించడానికి వీలుండి కూడా ఈ నాటకరంగంలో నటీనటులు నాటక పాఠ్యాన్ని తమ పఠనం ద్వారా మాత్రమే నేరుగా అందించే ప్రయత్నం చేస్తారు.

**reading** పఠనం, ఆంతర పఠనం

1) A rehearsal at which actors hear a dramatic composition read aloud by the author.
2) An actor's interpretation of his lines.

1) ఒక నాటక సంస్థలోని నటుల, సాంకేతజ్ఞుల కోసం రచయిత నాటకాన్ని చదవడం.

2) నటుడు తన సంభాషణలలోని అంతరార్థాన్ని తెలుసుకోవడం.

**reading for a part** పాత్ర నిర్ణయార్థ పఠనం

In trying out for an acting role, to read one's lines loudly and meaningfully in the presence of a director or casting committee.

ఒక పాత్ర కోసం దర్శకుని సమక్షంలోనో, పాత్ర నిర్ణాయక సంఘం సమక్షంలోనో ఒక నటుడు తనకిచ్చిన సంభాషణలను బిగ్గరగాను, అర్థవంతంగాను చదవడం.

**reading rehearsals** పఠన పూర్వాభ్యాసాలు

A rehearsal at which the actors read their lines aloud without stage movements or stage business.

నాటకాభ్యాసాలలో మొదటి దశ. నటనిర్ణయం తరువాత దర్శకుడు పఠన పూర్వాభ్యాసాలు ప్రారంభిస్తాడు. వీనివలన నాటకం పూర్తిగా అవగాహన కావడం, పాత్రల స్వభావస్వరూపాలు తెలియడం, పాత్రల పరస్పర సంబంధం, ప్రేమలు, వైషమ్యాలు వాటి కారణాలు అన్నీ స్పష్టంగా అవగతం అవుతాయి. ఈ దశలో ఎటువంటి రంగస్థల కదలికలు జరగవు.

**realism** వాస్తవిక వాదం, స్వభావ వాదం

A style of playwriting and prodution which seeks to reproduce people and life as they are, with violation of conventional appearances and probability. The most common setting and subject for Realistic drama is middle class life and the common theatrical form is the three-act prose play presented in a proscenium arch theatre. Realism has been the prevailing mode of theatre since 19th century.

నిత్య జీవితంలో వ్యక్తుల్ని, వారి జీవితాన్ని ప్రతిబింబించడానికి ప్రయత్నించే నాటకశైలి / ప్రదర్శనా శైలి. సాంప్రదాయిక నాటక పద్ధతులను తోసిరాజని మధ్యతరగతి జీవితాన్ని ప్రతిబింబించే వాస్తవిక నాటకానికి పట-చట్ర రంగస్థలం అనువైన ప్రదర్శనా స్థలం. 19వ శతాబ్దం మధ్య కాలం నుంచి ఈ నాటకశైలి ప్రపంచ ప్రఖ్యాతం అయింది. మూడు అంకాలు ఉండి, వాస్తవిక దృశ్య చిత్రణతో మామూలు వ్యక్తుల జీవితాల్ని ప్రతిబింబించే ఈ రకం నాటకం లేదా ప్రదర్శన అప్పుడప్పుడు విమర్శలకు గురి అయినా చెదరకుండా నిలబడి పోగలిగిన ప్రత్యేకత కలిగిన నాటక శైలితో యిప్పటికీ రచయితలు అనుసరిస్తున్న రచనా, ప్రదర్శనా విధానం.

**realistic drama** వాస్తవిక నాటకం

A form of drama / theatre in which the familiar, ordinary aspects of life are depicted in a straight forward manner designed to reflect life as it actually is. By extension, it has come to mean, especially in 19th and early 20th centuries a dramatic treatment of subject matter in a way that it presents careful descriptions of everyday life, often the lives of middle and lower classes. Accuracy of speech, verifiability of details, thorough background information, and a concern for verisimilitude are the major concerns of the realistic drama. Ibsen and Shaw, Galsworthy and Sean O' Casey, Hauptman and Chekhov are the major play-wrights. Early Strindberg and Tolstoy are also termed as realists. Among Americans later O'Neill and Arthur Miller also belong to this category.

జీవితాన్ని ఉన్నదున్నట్లుగా ప్రతిబింబించే నాటక/ప్రదర్శనా ప్రక్రియ. నిత్యజీవితంలో జరిగే సంఘటనలను, మనం నిజానిజాలను

స్థిరీకరించగలిగిన జీవిత సంఘటనలను ప్రతిబింబించే నాటకం. 19వ శతాబ్దం మధ్య కాలం నుంచి ఈనాటివరకు కొనసాగుతున్న ఈ నాటక ప్రక్రియలో నిత్యజీవిత సంఘటనల యథార్థ ప్రతిబింబం – ముఖ్యంగా మధ్యతరగతి, కింది తరగతి వ్యక్తుల జీవన విధానాలను వారి సంఘర్షణలను ప్రతిబింబించే ప్రక్రియ. సంభాషణలలో యథార్థత, నిజానిజాలను పరిశీలించి నిర్దేశించగల జీవనవిధానం, నమ్మదగిన పాత్రల పూర్వజీవిత దృశ్యీకరణ ఈ రకం నాటకాలలో ప్రధాన లక్షణాలు. ఇబ్సన్, బెర్నార్డ్‌షా, గాల్స్‌వర్దీ, హాప్‌మన్, సీన్ ఓ కేసి లు ఈ రకం నాటకాలు రాసినవారిలో ప్రఖ్యాతులు. స్ట్రిండ్‌బర్గ్ తొలినాటకాలు, టాల్‌స్టాయ్ నాటకాలు కూడా ఈ కోవకు చెందినవేనంటారు కొందరు విమర్శకులు.

**realistic style** వాస్తవిక శైలి

See ***realism.***

**realistic theatre** వాస్తవిక నాటకరంగం

See ***realistic drama.***

**recognition** అభిథ, అభిజ్ఞానం, గుర్తింపు

A recognition of identity leading to a denouement - a Greek word used in English. See ***anagnorisis.***

గ్రీకు నాటకంలో నాయకుడు తన తప్పును తెలుసుకోవడం. అభిద, పరావృత్తి (రివర్సల్) – ఈ రెండూ ఒకే సమయంలో సంభవిస్తే అది అత్యుత్తమ విషాద నాటకం అవుతుందనీ, అది సాఫోక్లిస్ రాసిన “ఈడిపస్ రెక్స్” అనీ అరిస్టాటిల్ చెప్పాడు.

**recognition scene** గుర్తింపు సన్నివేశం

The moment in a play when a character who has long been away is recognised, or some information that was withheld from a character is revealed.

ఒక పాత్రను అకస్మాత్తుగా గుర్తించడం. చాలకాలం దూరంగా ఉండి తిరిగి వచ్చిన ఒక వ్యక్తిని లేదా చాలకాలం దాచిపెట్టబడి వుంచిన ముఖ్య సమాచారాన్ని వెల్లడించే సన్నివేశం.

**reflectors** పరావర్తక దీపాలు

A hood of polished metal, shaped into a sphere, a parabola, or an elipsoid, with a light source at its centre. The light is augmented when it hits the reflecting surface. The reflector may be used both for spotlight and flood light.

ఒక దీపకాంతికి వెనక వుండే పరావర్తక పరికరం. దీపం నుంచి వచ్చే కాంతి దానిమీద పడి, ప్రక్షేపించి నట క్షేత్రంలో మనం అనుకున్న చోటును కాంతిమంతం చేస్తుంది. గోళాకారం లేదా పరావలయాకారం లేదా దీర్ఘవృత్తాకారాలలో ఏదోఒక ఆకృతిలో మలచబడిన నునుపు తేలిన లోహాకారపు పరికరం మధ్యలో ఉంచబడిన దీపం. దీపం వెలిగినప్పుడు నున్నటి లోహం మీద పడ్డ ఆ కాంతి పరావర్తనం చెందుతుంది. ఈ రకం దీపాలను గురిదీపాలకు, బరిదీపాలకు కూడా వాడవచ్చు.

**reflex** అసంకల్పిత ప్రతిక్రియ

Involuntary reaction produced by or concerned with response from a nerve-centre to a stimulus from without.

బాహ్య ఉద్దీపనం వలన నరాల కూడలి నుంచి అసంకల్పంగా వెలువడిన ప్రతిస్పందన.

***regie*** ప్రదర్శన ప్రణాళిక

French word meaning the general production plan of a play.

ఒక నాటక ప్రదర్శన కోసం దర్శకుడు తయారు చేసుకున్న ప్రణాళిక. ఈ ఫ్రెంచి పదాన్ని ఆంగ్లంలో వాడినప్పుడు దానిని ‘ఇటాలిక్స్’లో ఉంచుతారు.

**regional theatre** ప్రాంతీయ నాటకరంగం

Theatre of a particular region or theatre in general outside the major theatrical centres. The term is used both individually and collectively.

ఒక ప్రాంతానికి చెందిన నాటకరంగం. ప్రధాన నాటక కేంద్రానికి దూరంగా ఉంటూ నాటకాలు ప్రదర్శించే సమాజాలను కూడా ఇదే పేరుతో పిలుస్తారు. అటువంటి నాటక సమాజాల సమాహారాన్ని కూడా ఇదే పేరుతో పిలుస్తారు.

**regisseur** దర్శకుడు

French word for the director. A French word used often in English also since 1870 - for a director, especially in the modern theatre, who is responsible for a unified artistic production.

ఫ్రెంచి భాషలో ఈమాటకు 'దర్శకుడు' అని అర్థం. ఆధునిక నాటకరంగ ఆవిర్భావం నుంచి దర్శకుడిని యీ పేరుతో పిలవడం యూరప్ దేశాలలో అమలులో ఉంది. అన్ని శాఖల పరికల్పన, ఆచరణ విధానాలనన్నింటిని సమన్వయం చేసి ఒక సంయోజనాత్మక, సృజనాత్మక, కళాత్మక ప్రదర్శనను అందించేవాడు. ఆంగ్ల భాషా దేశాలలో కూడా ఈ పదాన్ని 'డైరెక్టర్'కు పర్యాయపదంగా వాడుతున్నారు.

**rehearsal** పూర్వాభ్యాసం

A practice session to prepare a play for public performance.

నాటక ప్రదర్శనకు ముందు దర్శకుడి ఆధ్వర్యంలో నటీనటులు నాటకాన్ని అభ్యాసం చెయ్యడం. పఠన పూర్వాభ్యాసాల నుంచి పరిపూర్ణ పూర్వాభ్యాసాల వరకు ఆరు దశల్లో యీ పూర్వాభ్యాసాలు జరుగుతాయి.

**rehearsal room** పూర్వాభ్యాస గది

A room where such practice is done by actors.

పూర్వాభ్యాసాలు జరిపే గది.

**rehearsal schedule** పూర్వాభ్యాస ప్రణాళిక

A time-table supplied to the actors regarding the time and date of the rehearsals.

ఎప్పుడెప్పుడు ఏఏ రంగాలవారికి పూర్వాభ్యాసం జరుగుతుందో అందులో పాల్గొనే నటీనటులెవరో వివరాలు తెలిపే నిర్ణయ పట్టిక.

**relaxation** కండర సారళ్యం, ముక్త తన్యత, తన్యతా రాహిత్యం

One of the ways suggested by Stanislavsky to achieve complete freedom of muscles and avoid muscular tension is to develop a "control step" through a conscious relaxation of muscles. Relaxing muscles not only in calmer moments, but also in moments of tension on the stage - is the key to relaxation. Stanislavsky further says that relaxation is enhanced if the actor thinks of a purpose to his actions.

నటునిలో ఉండే తన్యత (టెన్షన్) ను తగ్గించడానికి స్టాన్‌స్లావ్‌స్కీ సూచించిన కండర సారళ్య విధానం. తన్యత ఉంటే వాచిక, సాత్త్విక వ్యక్తీకరణం కుంటుపడుతుంది. అందువల్ల నటుడు ప్రయత్నపూర్వకంగా తన్యత నుంచి విముక్తుడు కావడానికి ప్రయత్నించాలి. నిజానికి నటుడు మామూలు సమయాల్లోనే కాకుండా ఉద్విగ్నుడై ఉండడం వల్ల తన్యత అధికమైనప్పుడు కూడా ఈ కండర సారళ్యాన్ని ప్రయత్నపూర్వకంగా సాధించాలని స్టాన్‌స్లావ్‌స్కీ తన నటసిద్ధాంతంలో పేర్కొన్నాడు.

**relief** విరతి, ఉపశమనం

A relaxing of the tension after an especially dramatic scene, usually by the insertion of comedy.

సంఘర్షణ తరువాత వచ్చే సడలింపు. మామూలుగా ఇందుకోసం ఒక చిన్న హాస్య సన్నివేశాన్ని సమకూరుస్తాడు రచయిత.

.

**relief, comic** హాస్య విరతి, హాస్యోపశమనం

See ***comic relief.***

**relief, tragic** విషాద విరతి, విషాదోపశమనం

See ***tragic relief.***

**relief sequences** ఉపశమన సన్నివేశాలు, సడలింపు సన్నివేశాలు

Comic incidents intentionally included in the play to lessen the prevailing tragic tension.

ఒక విషాద నాటకంలో విషాద తీవ్రతను తగ్గించి ప్రేక్షకుల మనసులకు ఉపశమనం కలిగించడానికి మధ్యలో కల్పించే ఆహ్లాద సన్నివేశాలు.

**religious drama** మత సంబంధ నాటకం

Dramas, collectively or individually, which deal with religious subjects.

దేవుడిని గురించో, భక్తులను గురించో మత భావనను పెంచేందుకు రాసి ప్రదర్శించబడే నాటకం.

**renaissance drama / theatre** పునరుత్థాన నాటకం, పునరుత్థాన నాటకరంగం

The drama of the Renaissance, in England, a period including the reign of Queen Elizabeth I and commonly a number of decades before and after it. Shakespeare and Marlowe, Ben Jonson and Thomas Dekkar were the products of this age.

ఇంగ్లండులో పునరుత్థాన సమయంలో (15వ శతాబ్దంలో) వచ్చిన నాటక సాహిత్యం, ఆనాటి నాటకరంగం. మొదటి ఎలిజబెత్ రాణి రాజ్యపాలనకు కొన్ని దశాబ్దాల ముందు ప్రారంభమై ఆ తరువాత కొన్ని దశాబ్దాల కాలం కొనసాగిన ఈ కాలాన్ని మామూలుగా 'ఎలిజబెతాన్ నాటకరంగం' అని కూడా పిలుస్తారు. శాస్త్రీయ సంప్రదాయ నాటకాలతో ప్రారంభమై తొలుత గ్రామీణ నాటకాలతోను, దర్బారు వినోదాలతోను ప్రేక్షకులను ఆకట్టుకొని ఆ తరువాత విభిన్న నాటకరూపాలకు ఆదర్శప్రాయమైన నిర్వచనంగా రూపొంది ప్రఖ్యాత ఆంగ్ల యూరోపియన్ నాటకాలు రాయబడిన కాలం ఇదే. దీనిని ఆంగ్ల నాటకచరిత్రలో స్వర్ణయుగంగా పేర్కొంటారు. షేక్స్‌పియర్, మార్లో, బెన్ జాన్సన్, థామస్ డెక్కర్ వంటి ఎందరో ప్రముఖుల రచనలతో సుసంపన్నమైన నాటకరంగం.

**repartee** వాక్కేళి; ప్రత్యుక్తి

Rapid, witty exchanges of dialogue, like a verbal duel; common in *high comedy.*

హాస్య నాటకంలో ఇద్దరు పాత్రల మధ్య జరిగే ఉక్తి ప్రత్యుక్తులు. వాచిక హాస్యంలో ప్రత్యుక్తికి ప్రముఖస్థానం ఉంది.

**repertoire** పునరావృత నాటకచక్రం, పునఃప్రదర్శన నాటక పట్టిక

Parts or plays which an actor or company is prepared to perform repeatedly.

ఒక రిపర్టరీ కంపెనీ మళ్ళీమళ్ళీ అనేకచోట్ల ప్రదర్శించే నాటకాల జాబితా. ఒక నటుడు తిరిగి తిరిగి పాల్గొనే పాత్రలను కూడా ఈ పేరుతోనే పిలుస్తారు.

**repertory company** పునః ప్రదర్శక మండలి, సంచార నాటక మండలి

When a company of actors has several plays ready for production and performs them alternately rather than *en suite* (the same play every evening until the run definitely ends) they are said to be appearing 'in repertory'. Where permanent companies exist, particularly if they are subsidized National Theatres like the Comedie-Francaise or the Burgtheater, they have a large Repertoire of plays which can be performed in a varied repertory. In Britain the movement for the establishment of permanent companies, particularly outside London where the habit of touring West End successes had spread towards the end of the 19th

century, became known as the 'repertory movement' and led to the establishment of repertory theatres in many of the larger provincial centres.

ఫ్రెంచి పదం “రిపర్ట్వార్” నుంచి వచ్చిన మాట. ఫ్రెంచి భాషలో ఈ పదానికి "storehouse" అని అర్థం. అంటే నాటకాలు దాచే గిడ్డంగి – అని. నాటకాల కోశం, ఖజానా – అన్నమాట. ఒక వృత్తి నాటకసంస్థ ప్రదర్శన కోసం అనేక నాటకాలు తయారుచేసుకుని ఒక ప్రదేశంలో ఒకదాని తరువాత మరొక నాటకాన్ని ప్రదర్శించడం ఈ పునః ప్రదర్శక మండలి చేసే పని. ఒకే నాటకాన్ని ఆడినన్నాళ్లు ఆడి నాటకాలు ఆపుదల చేస్తే దానిని “రిపర్టరీ” అనరు. ఒక వృత్తి నాటక సంస్థ (ఉదా॥ కామెడీ ఫ్రాంచేజ్ లేదా బర్గ్ థియేటర్) ఒక నియమిత సంఖ్యలో నాటకాలను తయారుచేసి, వాటినే పునరావృతం చేస్తూ ప్రదర్శిస్తే ఆ పునరావృత నాటక చక్రాన్ని 'రిపర్ట్వార్' అనీ, వాటిని ప్రదర్శించే సంస్థను 'రిపర్టరీ కంపెనీ” అనీ అంటారు.

19వ శతాబ్దం చివరి భాగంలో రిపర్టరీ ఉద్యమం ఊపందుకున్నదని చెప్పవచ్చు. యాబీ నాటకరంగంలో పనిచేసి వచ్చిన ఆనే హార్నిమన్ అనే నట–దర్శకుడు మాంచెస్టర్, లివర్ పూల్ నగరాలలో యిటువంటి సంచార వృత్తి నాటక మండలులను 20వ శతాబ్దం తొలి దశాబ్దంలో ప్రారంభించడంతో యీ వుద్యమం ఇంగ్లండులో స్థిరపడ్డది. ఇప్పుడు బ్రిటన్‌లో స్ట్రాట్ ఫర్డ్–అప్ ఆన్–ఏవన్ లో ప్రారంభమైన నేషనల్ కంపెనీ, రాయల్ షేక్స్‌పియర్ కంపెనీలు నిజమైన రిపర్టీలుగా పనిచేసే సంస్థలు. అమెరికాలో చాలా విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా రిపర్టరీ కంపెనీలు పనిచేస్తూ దేశం అంతటా నాటక ప్రదర్శనలను యిస్తున్నాయి. భారతదేశంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా పక్షాన నడుస్తున్న రిపర్టరీ కంపెనీ చెప్పుకోదగినది.

**representational** అనుకృత్యాత్మక, లోకధర్మి / లోకశైలి ప్రధానమైన

Imitative of actual experience, with little or no exploitation of theatrical devices or conventions for their own sake.

నిత్య జీవితానికి దగ్గరగా ఉండి నిత్య జీవితానుభవాల అనుకరణను నాటకంలో చూపడం. దీనికి విరుద్ధంగా “నాటకీయ అతిశయ నటన కలిగినది” నాట్యధర్మి.

**representational staging** అనుకృత్యాత్మక ప్రదర్శన, లోకధర్మి / లోకశైలీ ప్రదర్శన

An attempt to reproduce life. See also ***presentational staging.***

జీవితానుభవాల అనుకృతిగా నాటక ప్రదర్శనలో వాస్తవికతను ప్రతిబింబించేవిధంగా ప్రదర్శనను రూపొందించడం.

**representative character** ప్రాతినిధ్య పాత్ర

See ***raisonneur***.

**resident company** స్థావర నాటకమండలి

A company that is stationary. A company that is not touring, but still has several plays to offer in a season.

సంచార నాటకమండలిగా కాకుండా ఒకేచోట స్థిరంగా ఉండి అనేక నాటకాలు ప్రదర్శించే నాటకమండలి.

**resolution** నిశ్చయం / ఫలాగమం

The way in which the situation in a play is brought to a conclusion; in discussions of structure, the portion of the play devoted to such conclusion.

నాటక కార్యసాఫల్యత. నాయకుడి దృష్ట్యా నాటక కార్యం తుదిరూపం దాల్చి ఒక నిశ్చయమైన ఫలాగమం దక్కడం. నాటక నిర్మాణంలో అటువంటి ఫలాగమాన్ని సూచించే నాటక తుది భాగం.

**resonance** అనునాదం

Sympathetic vibration; the ringing quality of the human voice when produced in such a way that sympathetic vibration is caused in the air spaces in the head, chest and throat.

మనిషి గళం నుంచి వెలువడే శబ్దం. ఆ శబ్దాన్ని వ్యక్తీకరించే ప్రధాన మాధ్యమాలైన శిరసు, గొంతు, గుండెలలోని గాలి

నిండివున్న స్థలాలలో వ్యక్తి చేసే శబ్దం సంపర్కం అయినప్పుడు దానివలన వచ్చే ధ్వని.

**resonator** అనునాదకం

A resonating body or device, as for increasing its sonority.

శబ్దం విస్తృతీకరింపబడే విభిన్న ప్రదేశాలు. గొంతు, కంఠనాళిక, నోరు, నాసిక వంటివి అనునాదకాలు.

**respiration** నిశ్వాసం

The breathing; taking in of oxygen and giving out of carbon dioxide.

నాటక సంభాషణలు చెప్పడానికి ఉచ్ఛ్వాసం (aspiration) ఎంత ముఖ్యమో క్రమక్రమంగా, కొంచెం కొంచెంగా వదిలిపెట్టే నిశ్వాసం కూడా అంతే ముఖ్యం.

**restoration comedy** పునర్నిర్మాణకాల హాస్యనాటకం

See ***restoration drama,*** below.

**restoration drama** పునర్నిర్మాణకాల నాటకం

English drama after the restoration of the monarchy, from 1660 to 1700. Presented for an audience of aristocrats who gathered about the court of Charles II. Drama of this period consisted largely of heroic tragedies in the neoclassical style and Comedies of Manners which reflected a cynical view of human nature.

1660–1700 మధ్యకాలంలో రూపొందిన ఆంగ్ల నాటక సంప్రదాయం. రెండవ చార్లెస్ దర్బారులో ఉండే ఉన్నత వంశీయుల కోసం రాయబడ్డ వీరతా ప్రధాన విషాదనాటకాలు (హీరోయిక్ డ్రామా), ప్రవర్తనాగతపరమైన హాస్యనాటకాలు (కామెడీ ఆఫ్ మానర్స్) ఈ కాలంలో వచ్చిన నాటకాలలో ముఖ్యమైనవి. నూత్న సాంప్రదాయిక యుగం (Neo-classical age) లో అంతర్భాగమైన ఇంగ్లీషు పునర్నిర్మాణ యుగంలో – సాంప్రదాయిక నాటక లక్షణాలను తు.చ. తప్పకుండా పాటించాలన్న నియమాలు అధికం అయ్యాయి. అంకం అంతా ఒకే స్థలంలో జరగాలని, త్రివిధ ఐక్యాలను తప్పకుండా పాటించాలని, నాటక కాలం (dramatic time), నిజకాలం (Real time) రెండూ ఒకే కాల నియతిని పాటించాలి. కనుక నాటక కార్యం అంతా 24గంటలలో పూర్తికావాలని ఈ నాటక సిద్ధాంతాలు. ఈ కాలంలో వచ్చిన హాస్యనాటకాలను పునర్నిర్మాణకాల హాస్యనాటకాలని, నూతన సాంద్రాయిక హాస్యనాటకాలని; విషాద నాటకాలను నూతన సాంప్రదాయిక విషాద నాటకాలని అంటారు.

**restoration tragedy** పునర్నిర్మాణకాల విషాద నాటకం

See ***restoration drama,*** above.

**return** వివరణ పట్టిక, అడ్డుతెర

1. A report on the unsold tickets to be returned to the boxoffice after the play.

2.A flat or a drapery placed between the inner proscenium or the tormentors and the downstage end of the box set in order to mask the opening made when the set is narrower than the space ordinarily allowed between the tormentors.

1. బాక్సాఫీసులో అమ్మకుండా మిగిలిన టికెట్లను, వాటి తాలూకు వివరాలను అధికారులకు అప్పజెప్పడం.

2. ఆంతర తోరణానికి లేదా రంగాగ్రానికి వెనక వున్న నేపథ్యానికి మధ్యలో పేటికా దృశ్యబంధానికి పక్కన కట్టిన తెర. ఇది మిగిలిన తెర రంగులతో కలిసిపోయి వెనక భాగం కనిపించకుండా కట్టే అడ్డుతెర.

**revenge play** ప్రతీకార నాటకం

A serious play whose plot is organized around the impulse for an otherwise good man to revenge himself on a villain for atrocities against his family. An Elizabethan type - especially plays like Kyd's *The Spanish Tragedy* (1586) dipicting revenge with intrigue, madness and blood-letting. Shakespeare's *Hamlet* is often considered a revenge tragedy.

16, 17 శతాబ్దాలలో ఇంగ్లండులో చాలా ప్రచారంలో ఉన్న నాటక ప్రక్రియ. ప్రధాన పాత్ర తన ప్రత్యర్థిపై పగతీర్చుకోవడం యిందులో ప్రధాన ఇతివృత్తం. ఎలిజబెతాన్ కాలంలో తొలిదశలో ప్రచలితమైన విషాదనాటక ప్రక్రియ. సెనెకా అనే రోమన్ రచయిత రాసిన ప్రతీకార నాటకాలశైలిలో థామస్‌కిడ్ అనే ఆంగ్ల నాటక రచయిత రాసిన 'ది స్పానిస్ ట్రాజెడి' అనే నాటకంతో ఈ ప్రక్రియ బ్రిటన్‌లో ప్రారంభమైంది. ఒక మంచి వ్యక్తి తన కుటుంబానికి జరిగిన అన్యాయానికి కక్ష తీర్చుకోవడం ప్రధాన ఇతివృత్తంగా ఉండే యీ నాటకంలో, ఎత్తుకు పై ఎత్తులు, మతిస్థిమితం తప్పిపోవడం, రక్తపాతం ప్రధాన ఘట్టాలు. షేక్స్‌పియర్ "హామ్లెట్", మార్లో "ది జ్యూ ఆఫ్ మాల్టా", ఛాప్‌మన్ "ది రివెంజ్ ఆఫ్ బుసీ డి యాంబాస్", జాన్ వెబ్‌స్టర్ రాసిన "ది డచెస్ ఆఫ్ మాల్ఫీ" ఇతర ప్రఖ్యాత నాటకాలు.

**revenge tragedy** ప్రతీకార విషాద నాటకం

See ***revenge play,*** above.

**reversal** వివృత్తి, పరావృత్తి, విపర్యయం

One of the major plot elements in Greek drama (also called peripety), a reversal in the fortunes of the hero who falls from happines to misery. Reversal is used in melodrama for surprise.
Short for *dramatic reversal.*

గ్రీకు నాటకంలో ప్రధాన ఇతివృత్తాంశం. ఈ విపర్యయం వల్ల నాయకుడు ఆనందం నుంచి విషాదం వైపుకు మరలి దుఃఖ భాజనుడౌతాడు. విపర్యయం ఒక్కొక్కప్పుడు మెలోడ్రామాలో అకస్మాత్తుగా ప్రేక్షకులను ఆశ్చర్యచకితులను చేయడానికి కూడా రచయితలు ఉపయోగిస్తారు.

**review** సమీక్ష, పునరావలోకనం

The announcement in print or broadcast media of a production with details of the cast, plot and technical aspects.

పత్రికలలోగాని, రేడియో ప్రసార మాధ్యమాలలోగాని ఒక నాటకాన్ని గురించిన వివరాలను సమీక్షిస్తూ ఒక పత్రికా ప్రతినిధి చేసే వివరణాత్మక రచన.

**revolving stage,** also **revolve** భ్రమణ రంగస్థలం

Circular area in the floor of the stage, or a built-up level, that can be rotated for set changes or dramatic effect, allowing quick scenery changes.

వృత్తాకారంలో ఉండే రంగస్థలాన్ని రెండు లేదా మూడు భాగాలుగా విభజించి ఒక్కొక్క రంగస్థల భాగాన్ని నాటకంలోని ఒక రంగానికి మరో నేపథ్యంగా రంగపరికరాలతో తయారుగా ఉంచుతారు. త్వరితగతిని తిప్పడానికి వీలైన కిందవున్న మోటారుల సహాయంతో రంగస్థలం వృత్తాకారంలో తిరుగుతుంది. త్వరత్వరగా దృశ్యచిత్రాలను మార్చి మరో రంగాన్ని వెంటనే ఆయత్తం చేయడానికి ఈ భ్రమణ రంగస్థలం వీలు కల్పిస్తుంది.

**revue** అధిక్షేప సంగీత నాటకం

(Fr = survey, march-past). A performance composed of music, dance, song and sketches, with little characterization and plot, often loosely oragnized along a general theme, and usually satirizing contemporary manners and customs.

సంగీతం, నృత్యం, పాట, ఆట, వినోద సంభాషణలు ఉంటూ ఇతివృత్తం, పాత్రచిత్రణల వంటి నాటక లక్షణాలకు పోక కేవలం వినోదం కోసం జరిగే ప్రదర్శన. సమకాలీన సామాజిక విమర్శ, వ్యంగ్యప్రధాన అవహేళన కూడా ఇందులో ప్రధానమే! రెండవ ప్రపంచయుద్ధం తరువాత ఈ ప్రక్రియ అదృశ్యమైనదనే చెప్పవచ్చు.

**rhetoric** వాగతిశయం, వాగ్ధాటి

Extravagent and impressive speech. The ancient art of oratory; in antiquity regarded as one of the foremost branches of human skill. With the coming of more realistic modes of playwriting, based on the observation of actual habits of speech rather than the copying of ideal models of elaborate speechmaking, the influence of rhetoric on drama declined.

పూర్వకాలంలో గంభీరోపన్యాసాలు చేయడం మానవ బౌద్ధిక సాధనలో ఒక ప్రధానమైన అంశంగా ఉండేది. సిసిరో, క్వింటిలియన్ వంటి రోమన్ ఉపన్యాసకులు అనర్గళ వాచిక ప్రసంగాలను నేర్పుగా చేయడానికి పేరు పొందారు. మధ్యయుగంలోనూ, పునరుత్థాన యుగంలోనూ వక్తృత్వ పద్ధతులను నాటకసంభాషణలలో కూడా చొప్పించడంతో ఉద్వేగభరితమైన వాగతిశయం నాటక సంభాషణలకు మూలకందమైంది. అయితే వాస్తవికవాదం ప్రారంభమై నాటక సంభాషణలు నిత్యజీవిత వ్యవహారానికి, దానికి అనువుగా ఉండే సంభాషణలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో వాగతిశయ సంభాషణా పద్ధతి దాదాపు అంతరించిపోయిందనే చెప్పవచ్చు. ఇప్పటికీ మెలోడ్రామాలలో ఈ రకం వాచికం అక్కడక్కడ ద్యోతకమవుతూ ఉంటుంది.

**rhetorical speech** వాగ్ధాటి, వాగతిశయ భాషణం

See ***rhetoric,*** above.

**rhythm** లయ

1. A regular or irregular pattern of beats.
2. The united feeling of the movement and flow of an entire play.

1. నాటకగతి విధానాన్ని సూచించే పదం. దీనిని కాలప్రమాణంతో పేర్కొంటారు. ఈ కాలప్రమాణం సమగతిలోను ఉండవచ్చు. లేదా విషమగతిలోను ఉండవచ్చు.

2. నాటక ప్రదర్శనలోని నటుల కార్యకలాపాల, సంభాషణలతో పాటు అతిచిన్న అంశాలు కూడా నడిచే గతివిధాన పద్ధతి. ఇవి అన్నీ ఒక లయ ప్రకారం నడుస్తూ నాటక ప్రదర్శన అంతా లయాత్మకంగా – అంటే ఏఏ సన్నివేశాల గతివేగం (pace) ఎలా ఉండాలో నిర్ణయించి అమలుపరచడం.

**rigging** బంధనం, స్థిరీకరణం

The process of hanging scenery or lights; the handling of the stage curtains or drops. Also the complete system of ropes, blocks and pins for manipulating scenery.

దృశ్యాలనుకాని, దీపాలనుకాని రంగస్థలం మీద బిగించడం. రంగస్థలాన్ని నాటక ప్రదర్శనకు అనువుగా సమాయత్తం చేయడానికి అవసరమైన అన్ని పరికరాలను ఆయా ప్రదేశాలలో నిబంధించడం.

**right, stage** దక్షిణ పార్శ్వం, రంగం కుడివైపు

See ***stage right.***

**ring down** దించు, ముగించు

To drop the curtain and hence to end the performance, to close the show. Also a command given to the curtain puller (flyman) to close the curtain.

నాటకం పూర్తిఅయిపోయిందని తెరదించడం. తెరలాగే సిబ్బందికి అలా తెర దించమని ఆజ్ఞాపించడం.

**rising action** కార్యారోహణం, క్రమోత్థాన కార్యవ్యాపారం

Term used in discussion of play structure to designate the complications of the plot leading to the crisis or the turning point; normally Act II and III in a Five-act structure. The opposite off which refers to the loosening of the crisis is "falling action."

నాటక నిర్మాణంలో ఉపయోగించే పదం. సంఘర్షణ పరాకాష్టకు రావడానికి జరిగే కార్యవ్యాపారాలన్నీ జరిగే దశ. అయిదంకాల నాటకంలో రెండు మూడు అంకాలలో కార్యారోహణం జరిగి నాటక కార్యం పరాకాష్టకు చేరుతుంది. జర్మన్ నాటక విమర్శకుడు గస్టవ్ ఫ్రెటాగ్ విమర్శలో అయిదు నాటక నిర్మాణ దశల్లోను రెండవది. (మొదటిది ప్రస్తావన; రెండవది కార్యావరోహణం; మూడవది పరాకాష్ట; నాల్గవది కార్యఅవరోహణం; అయిదవది ముగింపు). నాటకంలో అంతకంతకు ఉత్కంఠతను పెంచుకుంటూపోయే సంఘటనలను కూర్చడం "కార్య ఆరోహణం." పరాకాష్ట సన్నివేశం నుంచి క్రమంగా ఉత్కంఠతను తగ్గించుకుంటూ నాటకం ముగింపు వైపుకు నడిపించడం "కార్య అవరోహణం."

**ritual** కర్మకాండ

Observance of set forms, especially in religion. A formal ceremony which has become traditional.

నియంత్రిత సంప్రదాయ ప్రవర్తనను అనుసరించడం. ముఖ్యంగా మతపరమైన పూజలలోను, ఉత్సవాలలోను సంప్రదాయబద్ధమైన అలవాట్లను, పూజాపునస్కారాలను అనుసరించే విధాన క్రమం.

**ritualistic drama** కర్మకాండ ప్రధాన నాటకం

Religious ritual is generally thought to be the source of all theatre, although ritual itself seems to have risen from man's mimetic instincts. Ritualistic Drama is based on man's re-enactment before gods of what he wanted his gods to do - as the rain dances and the pole dances reveal. When the rituals became more elaborate the role of the chief actor (who was the priest himself or one appointed by him) became more important.

మత సంబంధమైన ఉత్సవాలకు ఆనుషంగికంగా సాగే ప్రదర్శన కార్యక్రమం. జానపద నాటకాలలోని లీలా నాటకాలు (Miracle plays) ఈ కోవకు చెందినవి. నిజానికి మత ఉత్సవాల కర్మకాండల నుంచే నాటకం ఆవిర్భవించిందంటారు. ఆధునిక కాలంలో కర్మకాండ ప్రధానంగా సాగే నాటకాలను కూడా యీ పేరుతో పిలుస్తారు.

**road show** రహదారి ప్రదర్శన

A theatre group that takes a show on the road, performing short runs at a series of towns.

ఒక నాటకసంస్థ ఒక నాటకాన్ని తాము ప్రయాణిస్తున్న రహదారి వెంట ఒక పట్టణం తరువాత మరొక పట్టణంలో వరుసగా ప్రదర్శిస్తూ పోవడం.

**role** పాత్ర, భూమిక

A character in a dramtic work, portrayed on the stage by an actor.

ఒక నటుడు నాటకంలోని ఒక పాత్రను స్వీకరించి రంగస్థలం మీద ప్రదర్శించడం. అలా ప్రదర్శింపబడే నాటక పాత్ర.

**role playing** భూమికాధారణ

The performing of imaginary roles, especially as a method of instruction, training or therapy; the acting out of real-life situations in which the subject (who is playing these) might find himself.

నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ ధరించే అనేక భూమికల మాదిరిగానే ప్రతి నటుడూ నటించడం అంటే భూమికాధారణం చెయ్యడమనే! కేవలం రంగస్థలం మీదనే కాకుండా నిత్యజీవితంలో కూడా ప్రతి వ్యక్తి అనేక విభిన్నమైన భూమికలను ధరిస్తాడు. ఉదాహరణకు ఒకే వ్యక్తి తండ్రిగా, భర్తగా, ఉద్యోగస్థుడుగా అనేక భూమికలు ధరిస్తాడు. ఆవిధంగా విభిన్న భూమికా నిర్వహణానికి కూడా ఈ పదాన్నే వాడతారు.

**roles, doubling of** ద్విపాత్ర నిర్వహణ

See ***doubling.***

**roll** అట్టహాసం

Laughing uncontrolably.

అదుపులేకుండా నవ్వడం.

**rolled curtain** చుట్టుడు తెర

A canvas drop usually covered with advertisements with a cylinder fastened along the bottom edge. A rope system rolls the cylinder, thus raising or lowering the curtain.

పైకి లాగుతూ వుండగా అడ్డకడ్డీకి చుట్టుకుంటూ పైకిపోయే తెర. ఒక పొడుగాటి సిలెండరుకు కిందిభాగం కట్టబడి వుండడం వల్ల పైకి లాగినపుడు కిందిభాగం నుంచి తెర చుట్టుకుంటూ పైకి పోతుంది.

**Roman comedy** రోమన్ హాస్య నాటకం

See ***Roman drama,*** below.

**Roman drama / theatre** రోమన్ నాటకం / నాటకరంగం

Begun around 350 B.C., Roman drama enjoyed its golden age from 240 to 204 B.C. It then declined until all theatrical performances were banned by Emperor Justinian in the 6th c. A.D. In its heyday, Roman drama was produced at public festivals by state companies of mostly slaves. There were comedies and tragedies, both showing Greek influence and enhanced with dancing, juggling, acrobatics and flute accompaniment. Although there was no speaking chorus, there was vocal chanting. The audience included all classes of, men and women. The performance area consisted of a proscenium arch, wings and a semicircular auditorium. If there was a curtain, it was lowered into a trench to start and then raised at the conclusion. There was conventional costuming; red for the stage characters and yellow for courtesans. All the action took place on a set that depicted the outdoors, usually a street before two or three houses, the action was continuous with no act or scene divisions. The action was highly stylized with stock characters. Since the performances were during daytime, there were no lighting effects. Performances used soliloquies, asides and eves dropping and there were frequent violations of dramatic illusion for comic effect. Roman comedy was derived from the Greak New Comedy, with such authors as Plautus and Terence borrowing directly from Menander. Roman tragedies, likewise are adaptations from Greek plays. The role of the chorus was reduced. Rhetoric grew increasingly important. Seneca was a representative tragic writer.

క్రీ.పూ. 350 ప్రాంతాల ప్రారంభమైన రోమన్ నాటకానికి క్రీ.పూ. 240 – క్రీ.పూ. 204 మధ్యకాలాన్ని స్వర్ణయుగం అంటారు. ఆ తరువాత అది క్రమంగా క్షీణిస్తూ వచ్చి క్రీ.శ. 6వ శతాబ్దంలో జస్టినియన్ చక్రవర్తి కాలంలో నాటకరంగం నిషేధించబడడంతో పూర్తిగా అంతరించిపోయింది. ఆ నాటకరంగ స్వర్ణయుగంలో ఉత్సవాల సమయంలో బానిసల చేత నాటకాలు ప్రదర్శింపబడుతూ వుండేవి. గ్రీకు నాటక ప్రభావంతో హాస్య విషాద నాటకాలు అధికంగా ప్రదర్శింపబడినా రోమన్ల స్థానిక ప్రభావంతో నృత్యాలు, ఇంద్రజాల ప్రదర్శనలు, ఆంగిక విన్యాస ప్రదర్శనలు – వేణు వాద్య సహకారంతో – ప్రదర్శింపబడేవి. బృందగానం లేకపోయినా సంగీత సహకారం ఉండేది. అన్ని తరగతులకు చెందిన స్త్రీ పురుషులు ప్రేక్షకులు. రంగస్థలం పటచిత్ర తోరణం. అటూ ఇటూ పక్కతెరలు ఉండేవి. ప్రేక్షకశాల అర్ధచంద్రాకారంలో ఉండేది. యవనిక నాటకానికి ముందు రంగస్థలానికి ఆనుకొని వున్న గోతిలోకి దింపబడేది. ఆ రోజుల్లో జనసామాన్యంలో ఉండే వస్త్రధారణనే నాటకాలలో కూడా వాడేవారు. బానిసలు ఎరుపు రంగు దుస్తులను, వేశ్యలు పసుపురంగు దుస్తులను వాడేవారు. నాటకం అంతా రహదారి మీద, రెండు మూడు 'భవనాలు' (మ్యాన్షన్స్) భూమికగా ప్రదర్శించబడేది. నాటకం పగటిపూట ప్రదర్శింపబడేది కనుక ప్రత్యేక దీపన

ఫలితాలు ఉండేవి కాదు. స్వగతాలు, జనాంతికాలు, ఇతరుల మాటల్ని పొంచి వుండి వినడం వంటివి సాధారణం. నాటకక్రమను విచ్ఛినం చేసే అనేక నటనా విధానాలు – ముఖ్యంగా హాస్యాన్ని పండించడానికి ఈ నాటకాలలో వాడబడేవి. రోమన్ హాస్య నాటకం రాసినవాళ్లలో ప్లాటస్, టెరెన్స్‌లు; విషాదనాటక రచయితలలో సెనెకా ముఖ్యులు.

**Roman tragedy** రోమన్ విషాద నాటకం

See ***Roman drama,*** above.

**romantic drama / play** కాల్పనిక నాటకం

Drama which typically centres on a love story, idealizes life either plausibly or improbably, gives rein in style and consent to emotion, fancy, mystery, adventure and more or less disregards formal dramatic principles. In the Elizabethan theatre, a type featuring a pastoral setting, much disguise, and an attractive and clever heroine (cf. *As you Like It*). Now, generally used to mean a comedy in which sentimental love conquers all.

ఊహామయ, భావనామయ జీవితాన్ని, అందులోని ఆశల్ని, ఆశయాల్ని, ప్రేమకు విఘాతం కలిగించే దుష్టుల్ని, ఆ దుష్టుల బారినుంచి ప్రేయసీ ప్రియులు తప్పించుకుని చివరకు దగ్గర కావడాన్ని చూపే నాటక ప్రక్రియ. ప్రేయసీప్రియుల ప్రేమ ఫలిస్తే అది హాస్య నాటకం. వారు విడిపోయి, మరణిస్తే అది విషాద నాటకం. గ్రామీణ జీవితం, అమాయకత్వం, మారువేషాలు వెయ్యడం, తప్పుపట్టే తల్లిదండ్రులు, ప్రేమించుకునే జంటలు – అటువంటివారి కథలను, అటువంటి పాత్రలను చిత్రించిన సున్నితమూ, ఉద్వేగ భరితమూ అయిన నాటక ప్రక్రియ. కాల్పనిక హాస్య నాటకంలో హాస్య సన్నివేశాలు ప్రధానంగా అమాయకత్వం, మారువేషాలు వేయడం – వంటి భావలక్షణాలను కలిగివుంటాయి. కాల్పనిక విషాద నాటకంలో అన్యోన్యంగా ఉండే ప్రేయసీప్రియులు అనివార్య కారణాల వల్ల ఒకరికొకరు దూరమై మరణిస్తారు. కాల్పనిక విషాదనాటకం, కాల్పనిక హాస్యనాటకం – ఈ రెండింటిలోను శైలి కావ్యగుణాలు కలిగి ఉంటుంది. ఇతివృత్తాలలో సంప్రదాయ నియమాల ఉల్లంఘన కనిపిస్తుంది. ఈ రెండు రకాల నాటకాలను షేక్స్‌పియర్ రాశాడు. As you Like It కాల్పనిక హాస్య నాటకానికి, Romeo and Juliet కాల్పనిక విషాద నాటకానికి ఉదాహరణలు. కాల్పనిక హాస్య నాటకం స్పెయిన్‌లో పుట్టి, ఫ్రాన్స్‌లో పెరిగి (విక్టర్ హ్యూగో, డ్యూమా) ఇంగ్లండులో పరాకాష్టకు చేరుకుంది.

**romanticism** కాల్పనిక వాదం, కాల్పనికత

A literary and dramatic movement of the nineteenth century which developed as a reaction to the confining strictures of neo-classicism. Imitating the loose, episodic structure of Shakespeare's plays, the Romantics sought to free the writer from all rules and looked to the unfettered inspiration of artistic genius as the source of all creativity. They laid more stress on mood and atmosphere than on content, but one of their favourite themes was the gulf between human beings' spiritual aspirations and their physical limitations.

19వ శతాబ్దంలో ప్రచలితమైన సాహిత్య, నాటకవాదం. నూతన సాంప్రదాయిక వాదంలోని లక్షణాలకు, సాంప్రదాయికతకు విరుద్ధంగా ప్రభవించిన ఉద్యమం. షేక్స్‌పియర్ నాటకాలలోని సన్నివేశగతమైన అసంఘటితంగా కనిపించే నాటక నిర్మాణ శిల్పంతో కాల్పనికవాదులు రచయితను అన్నిరకాల కట్టడుల నుంచి విముక్తుల్ని చేసి సృజనాత్మక రచనల్లో స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు ఉండాలన్న సిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. ఇతివృత్తంలో భావస్థితికి ప్రాధాన్యత, సాంప్రదాయిక శైలీ ఉల్లంఘన, భావ స్వాతంత్ర్యం కలిగి మానవుల ఆశలకు విస్తృతమైన, అచంచలమైన భావుకతను ప్రసాదించిన వాదం కాల్పనికవాదం.

**romantic tragedy** కాల్పనిక విషాదనాటకం

See ***romantic drama.***

**rostrum** ఎత్తుబల్ల, మంచె

1. A platform of any height or size used to raise actors above the level of the stage; usually reaches by a

ramp. It is a movable platform building another level in a stage setting. Plural *rostra.*
'రంగతలం' (level of the stage) కన్న ఎత్తుగా వున్న వేదిక. మామూలుగా దీని మీదకు ఎక్కడానికి ఏటవాలుగా వున్న బల్ల (ramp) ను వాడతారు. ఎటుకావాలంటే అటు అమర్చుకోవడానికి వీలైన వెడల్పు బల్ల. రంగస్థల సమతలం కన్న ఎత్తుగా వుండి దానిమీద నటులు నిలబడి వుంటే, వారికి మిగిలిన నటుల కన్న ప్రాముఖ్యం లభిస్తుంది. దీనికి బహువచనం 'రోస్ట్రా' – ఎత్తు బల్లలు.

**rouge** రూజ్, ఎరుపు రంగు

A mixture of safflower and talc, or other powder used to redden the face.
ముఖం – ముఖ్యంగా చెంపలు – ఎర్రగా ఉండడానికి ఒక రకం పువ్వుతో కలిపి తయారుచేసే పౌడరు.

**rouge, dry** చెక్కిలిపొడి, రంగుపొడి

See *dry rouge.*

**rouge, lip** పెదిమల రంగు

See *lip rouge.*

**rouge, moist** తడిరంగు

See *moist rouge.*

**round character** పరిపూర్ణ పాత్ర

In constrast with a flat character which is a sketchy, two-dimensional character; round character is a fully grown, three-dimensional character with motivation, action and goal.
సమతల (flat) పాత్రకు భిన్నంగా సంపూర్ణంగా తీర్చిదిద్దబడ్డ పాత్ర. ఇటువంటి పాత్రలు కార్యకారణ సంబంధాన్ని నిర్వచిస్తూ తాము చేస్తున్న పనులకు, చెప్పే మాటలకు తార్కికమైన సంబంధాన్ని నిర్దేశిస్తూ తీర్చబడిన పాత్రలు. ఇది ఇ.ఎం. ఫాస్టర్ అనే ఆంగ్ల నవలాకారుడు తన గ్రంథంలో ఇచ్చిన వర్గీకరణ. ఆయన వర్గీకరణలో సమతల పాత్రలు (flat characters), పరిపూర్ణ పాత్రలు (round characters) నవలలో ప్రాధాన్యత వహిస్తాయి. రానురాను ఇదే వర్గీకరణను ఇతర ప్రక్రియల విమర్శకులు కూడా అనుసరించారు.

**Royal Shakespeare Company** రాయల్ షేక్స్పియర్ కంపెనీ

One of Britain's leading dramatic companies. It is subsidized by the Arts Council. It received its present name in 1961, having emerged from the Stratford-upon-Avon Shakespeare Memorial Theatre Company. When Peter Hall was appointed director of the company in 1960 he decided to establish a permanent Ensemble and develop its own style. Hall developed a distinctive modern Shakespeare style, staging Brecht, Pinter and other contemporary authors.
రాయల్ షేక్స్పియర్ కంపెనీ ఇంగ్లండులోని ప్రఖ్యాత నాటకసంస్థ. దేశంలోని అధికారిక సాంస్కృతిక మండలి ఆర్థిక సహాయంతో నడుస్తూ షేక్స్పియర్ నాటకాలను, ఇతర సమకాలీన నాటకకర్తల నాటకాలను ప్రదర్శించడంలో తనదైన శైలీ వినోదాన్ని ప్రదర్శించే ఈ నాటక సంస్థకు పునాది షేక్స్పియర్ జన్మస్థలమయిన స్ట్రాట్‌ఫర్డ్ – అపాన్ – యావన్‌లోని షేక్స్పియర్ మెమోరియల్ థియేటర్ కంపెనీ. 1961లో పీటర్‌హాల్ ఆధ్వర్యంలో అది రాయల్ షేక్స్పియర్ కంపెనీ అయింది. పీటర్ బ్రూక్, సెయింట్ డెనిస్‌లు సహాయ దర్శకులుగా పీటర్‌హాల్ దర్శకుడుగా వున్న ఈ సంస్థ లండన్‌లో కూడా కంపెనీని స్థాపించి అత్యున్నతమైన ప్రమాణాలతో నాటకాలను ప్రదర్శిస్తున్నది.

**royalty** గౌరవ రుసుం, రాయల్టీ

A fee charged by a playwright or publisher for the right to present the play.

నాటక రచయితకు నాటక సంస్థలు యిచ్చే పారితోషికం. నాటకం ప్రథమ ప్రదర్శన తరువాత ఇవ్వబడే రుసుము. ప్రతి ప్రదర్శనకు ఇంత రుసుము ఇవ్వాలన్న ఒప్పందం ప్రకారం నాటకానంతరం ఈ రుసుము చెల్లిస్తారు.

**run** నడుపు, లాగు

To move scenery (usually flats) by sliding acorss the stage floor rather than carrying it.

చట్రాలను, ఇతర పరికరాలను ఎత్తి తీసుకుని రాకుండా రంగక్షేత్రం మీదకు లాగడం. ఇందుకుగాను చక్రాలున్న తోపుడు బండ్లను వాడతారు. త్వరితగతిని చట్రాలను నిలబెట్టడానికి రంగసిబ్బంది చేసే పని.

**run lines** వాక్య అభ్యాసం

To recite lines of a play without the accompanying blocking or stage business. This is often done to help actors get off the book.

గతిచలనాలు, రంగవ్యాపారం మొదలైనవి లేకుండా కేవలం సంభాషణలను మాత్రమే చదవడం. నాటకంలో ప్రతి పాత్ర తన పాత్ర తాలూకు సంభాషణలను, ఇతర పాత్రలతో కలిసి చదవడం త్వరితగతిని పాఠ్యం నోట పట్టడానికి చేసే అభ్యాసం.

**running time** నాటక కాలం

The actual time the play takes in performance, act by act, excluding intervals and final curtain calls.

నాటక ప్రదర్శనకు పట్టే సమయం. దీనిని ఏ అంకానికి ఆ అంకానికి లెక్కకట్టి (విరామాలను వదిలి) ఈ నాటకం యింతసేపు ప్రదర్శిస్తాం – అని కరపత్రాలలో ఇవ్వడం రివాజు.

**run of the play** ప్రదర్శన విస్తృతి

The length of time a play is presented in a series of consecutive performances.

ఒక నాటకానికి వరుస ప్రదర్శనలిస్తున్నప్పుడు ఈ నాటక కాలం ఇంతసేపు ఉంటుంది అనే నిర్ధారణ చేసి ప్రేక్షకులకు అందజేస్తారు.

**run through** ఆసాంత పూర్వాభ్యాసం

A non-stop rehearsal of a scene or act.

నాటక పూర్వాభ్యాసాలు క్రమంగా ఒక పరిణత దశకు చేరుకొని వేరు వేరు దృశ్యాల గతిచలన, పాఠ్యపఠన దశలు గడిచాక నాటకం ఆసాంతం ఒక్క బిగిన పూర్వాభ్యాసం చేయించడం. దీనివలన నాటకానికి పట్టే సమయం, నాటక గతివేగం, నాటక లయ – ఇవి అన్నీ దర్శకునికి అర్థం అవుతాయి.

**runway** నడకదారి

A narrow extension of the stage running out into the audience - either horseshoe-shaped in the orchestra pit or T-shaped down the centre of the house.

ప్రేక్షకులలోకి చొచ్చుకొనిపోతూ రంగస్థలానికి పొడిగింపుగా సాగే సన్నని వేదిక. నటుడు ఈ వేదిక మీద నటించడం వల్ల ప్రేక్షకులకు దగ్గరగా ఉండి అతని ఉద్వేగ భావాలు ప్రేక్షకులు తేలిక గ్రహించగలుగుతారు. ఈ వేదిక నాటకశాలలోని 'పిట్'ను ఆనుకొని, దాని పైభాగాన T- ఆకారంలోగాని, గుర్రపుగిట్ట ఆకారంలోగాని ప్రేక్షాగారంలోకి చొచ్చుకొనివచ్చేటట్లు నిర్మించబడి ఉంటుంది.

# S

### safety curtain
అగ్నినిరోధక యవనిక

A fireproof sheet of heavy fabric that can be lowered infront of the house curtain in a proscenium arch. The first saftety curtain was installed in a Drury Lane theatre in London in 1794.

పట–చిత్ర రంగస్థలం ముందుతెరకు ముందుగా అమర్చే అగ్నినిరోధక యవనిక. అగ్ని ప్రమాదాల నుంచి నాటకశాలను రక్షించడానికి దట్టమైన గుడ్డతో తయారుచేసిన తెర. మొదటిసారి దీనిని 1794లో లండన్‌లోని డ్రరీ లేన్ నాటకశాలలో అమర్చారు.

### Salzburg Festival
సాల్జ్‌బర్గ్ ఉత్సవం

A summer festival of drama and music in Salzburg, Austria, which reached its greatest glory in the years before the German annexation of Austria. Its theatre was built and developed by Max Reinhardt and became a sensational success. Reinhardt's greatest successes here were with the morality play *Everyman* and Goethe's *Faust.* After World War II the Festival was revived and is now an annual event.

ముఖ్యమైన ప్రపంచ నాటకోత్సవాలో ఒకటి. ప్రతి ఏటా వేసవికాలంలో జరిగే యీ ఉత్సవాలకు వేదిక ఆస్ట్రియా దేశంలోని సాల్జ్‌బర్గ్ నగరం. మాక్స్ రీన్‌హార్ట్ అనే ప్రఖ్యాత జర్మన్ దర్శకుడు రూపొందించిన యిక్కడి సాల్జ్‌బర్గ్ నాటకశాల ప్రత్యేక ప్రదర్శనలకు కేంద్రం అయింది. గెటే రాసిన "ఫాస్ట్", మధ్యయుగం నాటి "ఎవ్విరి మాన్" వంటి నాటకాలు చిరకాలకీర్తిని సంపాదించి పెట్టాయి. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత యిక్కడ ప్రతిఏడు ప్రతిష్టాత్మకమైన నాటకోత్సవాలు జరుగుతున్నాయి.

### sandbag
ఇసుక బస్తా

A strongly made canvas bag which, filled with sand, is used on the stage ends of the lines when not in use, so that the weight will bring down the line from the gridiron when the line is wanted for hanging a piece of scenery or drop.

దృశ్య చిత్రాలను పైకి కిందికి లాగడానికిగాను తాళ్ళ వరుసల రెండవపక్క కట్టిన ఇసకబస్తా(లు). ప్రతిభార పద్ధతిలో ఇవి పనిచేస్తాయి.

### satire
వ్యంగ్యం, హేళన, అధిక్షేపం

One of the forms of literature which tries to correct manners or morals by ridicule. Hence ***satirical play***.

అవహేళన ప్రధానంగా మానవుల నైతిక జీవనాన్ని, కట్టుబాట్లను, అలవాట్లను మార్చడానికి ఉద్దేశించిన సాహిత్య ప్రక్రియ. అవహేళన ఆధారంగా రాయబడిన నాటకాన్ని 'అధిక్షేపణ నాటకం' అంటారు.

**satirical play** వ్యంగ్య / అధిక్షేప నాటకం

Dramatic satire uses the techniques of comedy such as wit, irony, and exaggeration to attack and expose folly and vice. Satire can attack public figures as does the political satire (e.g. *Macbird*) or can point its barbs at common traits in many of us. Moliere's *Tartuffe* ridicules religious hypocrisy; Shaw's *Arms and the Man* exposes the romantic glorification of war; and Oscar Wilde's *The Importance of Being Earnest* attacks the English upper classes.

అధిక్షేపం మానవులలోని తప్పిదాలను, దుర్వ్యసనాలను హాస్యప్రవృత్తిలో వుండే చతురత, వ్యంగ్యం, అతిశయోక్తుల ద్వారా విమర్శిస్తుంది. అధిక్షేప నాటకం ఒక్కొక్కప్పుడు నేరుగా ప్రజాజీవితంలో పేరుప్రఖ్యాతులు పొందినవారిని విమర్శించవచ్చు. (ఉదాహరణకు 'మేక్‌బర్డ్' నాటకం). లేదా మోలియర్ రాసిన 'తార్‌తూఫ్' లాగా మతసంబంధమైన మిథ్యాచారాలను, వంచనలను హేళన చేయవచ్చు. బెర్నార్డ్ షా రాసిన 'ఆర్మ్స్ అండ్ ది మ్యాన్' లో లాగా యుద్ధాన్ని ఉదాత్తమైన భావనాత్మక అంశంగా ఎంచేవారిని అవహేళన చేయవచ్చు. ఒక్కొక్కప్పుడు మొత్తం సమాజాన్ని వ్యంగ్య విమర్శకు లోను చేయవచ్చు. దీనికి ప్రముఖ ఉదాహరణ ఆస్కార్ వైల్డ్ రాసిన 'ది ఇంపార్టెన్స్ ఆఫ్ బీయింగ్ ఎర్నెస్ట్'.

**satyr play** సాటిర్ నాటకం

Comic Greek play based on folk tales; in the Greater Dionysia contests, the satyr was always bound together with three tragedies to make a tetralogy. Euripides' *Cyclopes* is the one extant satyr play.

గ్రీకుల హాస్యనాటకం. మూడు విషాద నాటకాల (ట్రిలజీ) తరువాత ఒక సాటిర్ నాటకం ఆడాలనేది సంప్రదాయం. డయొనిసస్ ఉత్సవాల్లో జానపద కథలు ఆధారంగా యీ నాటకాలు ఆడేవారు. యురిపిడస్ రాసిన "ది సైక్లోప్స్" పూర్తిగా లభ్యమౌతున్న ఒకే ఒక్క సాటిర్ నాటకం. 'సాటిర్'లంటే రెక్కలతో ఎగిరే దేవతలు. వారి ప్రేమకలాపాలను గురించి చెప్పే నాటకం.

**scaffold** భవనం

1. Another word for 'mansions' of the medieval theatre.
2. A raised platform used as a stage.

1. మధ్యయుగీన నాటకాలలో ఒకే వేదిక మీద నిర్మించిన విభిన్న భవనాలకు (మ్యాన్షన్స్) మరో పేరు.
2. నాటక ప్రదర్శనలకు అనువైన, ఎత్తైన వేదిక.

**scapino** స్కాపినొ

One of the Zanni, or humourous servants, of the Commedia.

'కమీడియ' నాటకంలో హాస్య నౌకరు పాత్ర. అబద్ధాలకోరుగా, తెలుపు, ఆకుపచ్చ చారల దుస్తులు ధరించే ఈ పాత్ర రాను రాను మోలియర్ నాటకాలలో తెలివిగల మూర్ఖుడి పాత్రగా రూపొందింది.

**scaramouche** స్కారమోష్

A stock-character in the Commedia del' Arte, generally a servant.

కమీడియా డెల్ ఆర్టె నాటకాలలో ఒక ప్రధాన మూసపాత్ర.

**scenario** దృశ్య వివరణ ప్రతి

The playwright's outline of the play; in the commedia dell' Arte, the written ourline of plots and characters.

దృశ్యాన్ని, గతిచలనాలని, సంభాషణలని అన్నింటినీ వివరంగా రాసి వుంచే ప్రతి. మొదట కమీడియా నాటకాలలో ఈ ప్రతిని నేపథ్య గృహం గోడలకు అంటించేవారు. దాని ఆధారంగానే నటులు కథావస్తువును గ్రహించి ఆశు సంభాషణలతో నాటకం నడిపేవారు. ఇవాళ నాటకంలో కన్నా సినిమాలో ఎక్కువగా వాడే పదం.

**scene** స్థలం, దృశ్యం, రంగం, దృశ్య చిత్రం

"Scene" comes from Greek 'skene' which means tent, booth, stage. So its earlier usage was related to stage or theatre. Now this meaning is no more valid.

సీన్ (scene) అనే పదం గ్రీకుల స్కీన్ (skene) అనే పదం నుంచి వచ్చింది. అక్కడ ఆ పదానికి తాత్కాలికమైన గది ఆచ్ఛాదనం – అని అర్థం. ఇప్పుడు ఈ అర్థంలో యీ పదాన్ని వాడరు. ఇప్పుడు వాడుకలో ఉన్న వివిధ అర్థాలు, సందర్భాలు ఈ క్రింద ఇవ్వడం జరిగింది:

1. A division of a dramatic work smaller than an act; any portion of a dramatic work taken by itself as a unit of action. Hence balcony scene, mob scene, scene 3 etc.
2. Scenery set upon the stage as a backdrop of a particular scene. Hence behind the scenes, exterior scene, interior scene, scene design etc.
3. The location in which a dramatic action is supposed to occur, as, the *scene* is Rome.

1. నాటకంలో అంకం కన్న తక్కువ నిడివిగల భాగం. నాటకంలో ఒక భాగాన్ని ఏక నటాంశంగా (unit of action) గుర్తించడం. అటువంటి భాగం. దీని మీద నుంచే బాల్కనీ దృశ్యం, మాబ్‌సీన్, మూడో దృశ్యం మొదలైనవి వచ్చాయి.
2. ఒక రంగానికి నేపథ్యంగా దృశ్య చిత్రాన్ని (scenery) సమకూర్చడం. దృశ్యాల వెనుక (behind the scenes), బాహ్యదృశ్యం (exterior scene), దృశ్య పరికల్పన (scene design) మొదలైనవి.
3. నాటక కార్యకలాపాలు జరిగే నాటక నేపథ్యం. ఉదా॥ "పారిస్‌లో జరిగే దృశ్యం".

***scene - a - faire*** అనివార్యరంగం, అవసర సన్నివేశం

A French expression used in English for an *obligatory scene*. Usually italicized. Also see ***obligatory scene.***

అనివార్యరంగానికి ఫ్రెంచి పదం. ఈ పదాన్ని ఇంగ్లీషులో రాసేటప్పుడు ఇ టాలిక్స్ (ఏటవాలు అక్షరాలలో) వాడతారు.

**scene bay ; scenery bay** దృశ్యాంగణం

A word, chiefly British, for a *scene deck.* The scene bay is an area immediately offstage where scenery can be stored. See **scene dock.**

ఈ రెండు పదబంధాలు బ్రిటిష్ పరిభాషలో 'సీన్‌డాక్'కు సమానార్థకాలు.

**scene change, scene-change** రంగదృశ్యాల మార్పు, స్థానాంతరీకరణం, చలిత దృశ్యం

A changing of scenes, the replacement of one stage setting with another. See ***scene shift.***

రంగదృశ్యంలో చేసే మార్పు. ఒక దృశ్యబంధాన్ని తీసివేసి మరొక దానిని ఏర్పాటుచేయడం.

**scene dock** దృశ్యాంగణం

Short form, *dock.*

A place in a theatre, usually near the stage, where large elements of scenery are stored.

నాటకశాలలో, రంగస్థలానికి దగ్గరగా చిత్రాలను, ఇతర దృశ్య పరికల్పనా పరికరాలను ఉంచేచోటు. సంక్షిప్తంగా dock (అంగణం) అంటారు.

**scene design** దృశ్యపరికల్పన

To design the proper background that provides the setting for a play. This may include walls, archways, sky, trees, stairs, etc. If it is a box set, representing the room of a house, a cyclorama painted sky blue, and any other painted backdrops. The design normally reflects the mood of the play and symbolizes the play's theme.

నాటక ప్రదర్శనలో ఆయారంగాల భావస్థితికి అనుగుణంగాను, నాటకావసరాలకు నేపథ్యంగాను రూపొందించే దృశ్య చిత్రాల అమరిక. ఇందులో ఆయా సంఘటనలకు అనువైన గోడలను, ద్వారాలు, ఆకాశం, చెట్లు వంటి ప్రకృతి చిత్రనేపథ్యాలు, మెట్లు, ద్వారబంధాలు వంటి ఔపయోగిక రంగ వస్తువులు – అన్నీ భాగంగా ఉంటాయి. అలాగే చిత్రిత యవనికలు, అవసరమైన నేపథ్యాన్ని స్ఫురించేటట్లు చేయడానికి కావలసిన యితర తెరల తయారీ, అమరిక కూడా భాగాలే! దర్శకుని నాటక వ్యాఖ్యానానికి అనువుగా కూర్చబడే దృశ్యబంధ నిర్మాణంలో అన్ని రకాల నేపథ్య పరికరాల ఏర్పాటు కూడా దృశ్య పరికల్పనలో భాగమే. దృశ్య పరికల్పనం నాటక భావస్థితికి అద్దం పడుతూ నాటక వస్తువుకు ప్రతీకగా నిలుస్తుంది.

**scene designer** దృశ్యపరికల్పకుడు

See ***set designer.***

**scene pack** సంపుటీకృత దృశ్య చిత్రాలు

Flats stacked face to face or back to back against the wall of the stage.

ప్రస్తుతం ఉపయోగించనివి, అక్కరలేనివి అయిన దృశ్య చట్రాలను చట్రాల గదిలోనో, రంగస్థలం పక్కన గోడకు పెట్టో ఉంచడం.

**scene picture** దృశ్య చిత్రం

See ***stage picture.***

**scene plot** దృశ్య చిత్ర ప్రణాళిక/రంగప్రణాళిక

A list, a diagram, showing the scenery to be used in each scene of a production.

రంగాల వివరాలను, అందులోని పాత్రల వివరాలతో సహా తయారు చేసిన ప్రణాళిక.

**scene rehearsal** రంగ పూర్వాభ్యాసం

A rehearsal that is limited to an individual scene.

నాటకంలోని ఒక రంగానికి చేసే పూర్వాభ్యాసం.

**scenery** రంగ భిత్తిక, నేపథ్య దృశ్య చిత్రం

The background forms such as walls, archways, sky, trees, stairs that provide the setting for a play. This may be box set representing the room of a house, a cyclorama painted sky blue, suspended archways, or painted backdrop of mountains. The set designer sketches the setting and the construction crew excutes the design. The basic unit of scenery construction is the flat, several flats joined together constitute a set. Scenery is one of the elements in the total look of a play.

నాటక ప్రదర్శనలో భాగంగా నేపథ్యంలో కనిపించే గోడలు, ఆర్చీలు, ఆకాశం, చెట్లు, మెట్లు – అంటే నాటకానికి నేపథ్యంగా కనిపించే అన్ని దృశ్యచిత్రాలు అన్నమాట. ఒక పేటికా దృశ్యంలో ఒక ఇంట్లో ఒక గదిని చూపాలన్నా, ఆరుబయటి దృశ్యంలో ఆకాశాన్ని, లేదా పైనుంచి వ్రేలాడదీసిన తోరణ సముదాయాన్ని, లేక చిత్రించిన పర్వతపంక్తిని – దేనినైనా చూపవచ్చు ఈ నేపథ్య దృశ్యంలో. దృశ్య పరికల్పకుడు యీ నేపథ్యం ఎలా వుండాలో భావిస్తాడో దానిని కాగితం మీద రేఖాచిత్రంగా గీస్తాడు. దానిని అనుసరించి దృశ్యాలను నిబంధించే సిబ్బంది దృశ్య ఖండాలను తయారుచేస్తుంది. రంగచిత్రానికి ప్రాథమిక అంశం చట్రం (ఫ్లాట్). చాలా చట్రాలను బంధించి కూర్చితే అదే దృశ్యబంధం.

**scene shift, short form, *shift.*** దృశ్య స్థానాంతరీకరణ

A movement of scenery by stage hands to change a stage setting. Hence *scene-shifter.*

రంగాన్ని మార్చడం కోసం రంగసిబ్బంది ఉన్న దృశ్యాలను తీసివేసి కొత్త దృశ్యాలను కూర్చడం.

**scenic composition** దృశ్య సంరచన

Arrangements of scenery as per the requirements of play's scenes, giving meaning to the arrangement.

ఏ రంగానికి ఏవిధమైన దృశ్య నేపథ్యం కావాలో ఊహించి తయారు చేయడం.

**scenic design** దృశ్య పరికల్పన

Meaningful arranegment of scenery which reflects the author's directions, director's demands and actor's needs. Hence ***scenic designer*** , as also ***set designer***.

మొత్తం నాటకానికి అనువుగా ఉండి, అవసరమైన నేపథ్యాన్ని యిస్తూ నాటక భావాన్ని వ్యక్తీకరించే దృశ్య పరికల్పన.

**scenic designer** దృశ్య పరికల్పకుడు

Same as ***set designer***.

**scenic plot** దృశ్య చిత్ర ప్రణాళిక/పట్టిక

Same as ***scene plot.***

**school drama** అధ్యయన నాటకం

Latin and, later, German plays during the Renaissance and Restoration era, developed under the influence of Humanism. They were original plays and adaptations, written by scholars for productions at schools and universities. See ***humanist drama.***

పునరుత్థాన, పునర్నిర్మాణ కాలాల్లో మానవతావాద ప్రభావంతో ప్రచలితమైన లాటిన్ నాటకాలు, ఆ తరువాత వచ్చిన జర్మన్ నాటకాలను కూడా ఈ పేరుతోనే పిలిచేవారు. పాఠశాలల్లోను, విశ్వవిద్యాలయాలలోను విద్యార్థులు బైబిల్ ఆధారంగా రాసిన నాటకాలు.

**scoop** స్కూప్

A floodlight with variable focus from medium beam to wide from a 10-feet to 20-feet throw using 1500-watt to 2000-watt quartz lamps.

1500–2000 వాట్స్ ఉపయోగించే పది అడుగుల నుంచి ఇరవైవ అడుగుల వరకు కాంతిప్రసార విస్తృతి ఉండి, నాటకావసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకోగలిగిన బరిదీపం.

**scrim** గాజుతెర/వలతెర

A dark blue curtain made of gauze cloth and sturdier than commercial gauze. A thicker gauze cloth will be hung as a drop in front of a scene. With careful control of light, a variety of effects are possible. With no light at all thrown into the scrim, it remains invisible but the objects behind it are seen as if in a mist. A scene can be played in front of the scrim and then the scrim lifted to reveal another setting already in place.

నీలిరంగులో ఉన్న గాజుగుడ్డతో చేసిన తెర. మామూలు గాజుగుడ్డ కన్న మందంగా ఉన్న గుడ్డను తెరగా ఒక దృశ్యానికి ముందుతెరగా వాడి దానివల్ల చాలా ఫలితాలను సాధిస్తారు. ఈ గాజుతెర మీద వేసే దీపన విధానం మీద ఈ ఫలితాలు ఆధారపడి ఉంటాయి. ఈ 'వలతెర' మీద ఏమీ కాంతి పడకపోతే వెనకవున్నదేమీ కనపించదుకానీ, వెనక ఉన్న వస్తువులు మసకగా కానవస్తాయి. కొద్దిపాటి కాంతి కిరణాలు దాని మీదకు మందంగా ప్రసరిస్తే పొగమంచు ఫలితం ఇస్తుంది. గాజుతెరకి ముందు ఒక రంగాన్ని ప్రదర్శించి, గాజుతెర ఎత్తగానే మరో రంగం సిద్ధమవుతుంది. ముందునుంచి దానిమీదికి దీపనం చేస్తే అది మామూలు తెరలాగా కనిపిస్తుంది. వెనకనుంచి దీపనం చేస్తే వెనక అంతా పారదర్శకం అవుతుంది. ఆధునిక నాటకాలలో ప్రత్యేక దృశ్యాలు – కలలను దృశ్యమానం చెయ్యడానికి, పాత్రల మానసిక స్థితిగతులను వెల్లడించడానికి – ఈ తెరను వాడతారు.

**script** నాటక ప్రతి, పాఠ్యం

The written drama from which the play is built.

నాటకం ప్రతి. దీని ఆధారంగానే నాటక అభ్యాసాలు, ప్రదర్శన జరుగుతాయి.

**sculptural stage** త్రిపార్శ్వ రంగస్థలం

Close in purpose to the architectural stage except that the playing areas are shaped and arranged in relation to the demands of the dramatic action of the play and for flexibility in lighting. The surrounding is usually neutral (e.g. bare walls, drapes) or in tune with the overall mood of the play.

నిర్మాణశీల (ఆర్కిటెక్చరల్) రంగస్థలం వలన ఏ ఉపయోగం ఉన్నదో అదే ఉపయోగం ఈ త్రిపార్శ్వ రంగస్థలానికి కూడా ఉన్నప్పటికీ, ప్రదర్శన దృష్ట్యా ఇది భిన్నమైన రంగస్థలం. నాటకీయ కార్యకలాపాలకు అనువుగా రంగక్షేత్రాలను రూపొందించుకోవడం, రంగదీపనంలో ఉండే సులువు, దీని ప్రత్యేకతలు. మామూలుగా దృశ్య నేపథ్యం తెరలతో కూర్చబడి నాటక భావస్థితికి అద్దం పట్టేదిగా ఉంటుంది ఈ రకం రంగస్థలాలలో.

**sea effect** సముద్ర ఫలితం

See ***effects.***

**seating plan** ఆసన ప్రణాళిక

The plan for the seating arranagement of the spectators for a dramatic presentation.

నాటక ప్రదర్శనకు వచ్చే ప్రేక్షకులు కూర్చుండే స్థానాలను సూచించే పట్టిక.

**secondary lighting** అనుబంధ దీపనం

Lights added to the primary lighting design, used either for some special effects or for filling uncovered areas.

ప్రధాన దీపనానికి అనుబంధంగా చేర్చిన మరికొన్ని దీపాలు. వీనిని కొన్ని ప్రత్యేక ఫలితాలకుగాని, రంగక్షేత్రంలో వుండే చీకటి వలయాలను కాంతిమంతం చేయడానికిగాని ఉపయోగిస్తారు.

**second** రెండవ ప్రధాన నటుడు

Short for *second man* or *woman.* An actor who regularly plays the most important roles after the leads.

నాయక, నాయికా పాత్రలు ధరించే ప్రధాన నటీనటుల తరువాత అత్యంత ప్రాముఖ్యమున్న పాత్రలను ధరించే నటుడు లేదా నటి.

**select realism** ప్రాతినిధ్య వాస్తవికవాదం

Simulating reality by means of a carefully considered selection. Selecting, for example, real objects which represent a room (instead of presenting it). These selected objects would regain their symbolic meaning because they *stand for* a room.

జాగ్రత్తగా ఎంపిక చేసిన కొన్ని ప్రతీక వస్తువుల ద్వారా వాస్తవికతను ప్రదర్శించే పద్ధతి. ఉదాహరణకు, ఒక గదిని చూపాలంటే, గదిని యధాతథంగా చూపక, అందులోని కొన్ని వస్తువులను మాత్రమే చూపినా, ఆ వస్తువులను గదికి ప్రతీకలు కనుక దానిని గది అనుకోవడం జరుగుతున్నది. ఎంపిక చేసుకున్న కొన్ని నియమిత వస్తువుల ద్వారా చూపించే వాస్తవికత.

**Senecan tragedy** సెనెకన్ విషాద నాటకం

Narrowly, the plays of the Roman philosopher and writer, Seneca. Generally referred to any tragedy using bloodshed, revenge, ranting and sensationalism. Also see ***revenge tragedy.***

పగ, ప్రతీకారం, రక్తపాతం, అతిశయ నటనలతో కూడిన సెనెకా అనే రోమన్ నాటక రచయిత రాసిన నాటకం; లేదా ఆ లక్షణాలున్న యూరప్‌లోని ఇతర భాషా నాటకాలు. చూ. ***ప్రతీకార విషాద నాటకం.***

**sense memory** ఉద్వేగ స్మృతి

An actor's decree for summoning up emotion by recalling previous real-life event. A Stanislavskian principle. Same as ***emotional memory.***

పూర్వం జరిగిన ఒక నిజజీవిత సంఘటనను జ్ఞప్తికి తెచ్చుకోవడం ద్వారా ఒక నటుడు తన ప్రస్తుత పాత్రకు అవసరమైన ఉద్వేగాలను స్మరణకు తెచ్చుకోవడం. నాటక పాత్రకు ఒకానొక సన్నివేశంలో అవసరమైన ఉద్వేగ ప్రకటనకు స్ఫూర్తి కలగకపోతే గత సంఘటనల స్మృతి నుంచి అవసరమైన ఉద్వేగాలను పొందడం.

**sentimental comedy** అతిశయ భావోద్వేగ నాటకం, కన్నీటి కామెడి

Form of comedy which arose in 18th century England. Often it is not only comic, but invites sentimental reflections on bravery, youth, motherhood, etc. Richard Steele (*The Tender Husband* and *The Conscious Lovers*) is the leading writer of this type.

18వ శతాబ్దం ఇంగ్లండులో బయలుదేరిన ఒకరకం హాస్యనాటకం. జీవితంలో వచ్చే ఉదాత్త ఉద్వేగాల భారీ ప్రదర్శన, దానితో పాటు హాస్య ఇతివృత్తం ఇందులో ముఖ్యం. ఉద్వేగ ప్రదర్శనే ముఖ్యంగా సాగే హాస్యనాటకం. 18వ శతాబ్దానికి చెందిన రిచర్డ్ స్టీల్ అనే రచయిత రాసిన 'ది టెండర్ హస్బెండ్', 'ది కాన్షస్ లవర్స్' ఈ రకం నాటకానికి ఉదాహరణలు.

**sentimentality** అతిశయ భావోద్వేగం

The excessive indulgence of an emotion. In drama, an element of expressing over and extravagant emotion to induce the audience's response. Used more to evoke sympathy for the major character. Hence *Sentimental Comedy.*

అధికోద్వేగ నిమగ్నత. నాటకంలో ప్రేక్షకుల సానుభూతి పొందడానికి – అవసరమైన దానికన్న ఎక్కువగా ఉద్వేగాన్ని ప్రదర్శించడం. ప్రధాన పాత్ర మీద సానుభూతి పెరగడానికి రచయిత లేదా నటుడు చేసే ప్రయత్నం.

**sequence** అనుక్రమణిక

A series of scenes in which the action is continuous, without any break in time or thought. Hence ***sequential staging.***

నాటకంలో ఎక్కడా విరామం లేకుండా, ఆగకుండా సాగే రంగ పరంపర. నాటక కార్యకలాపాలు, నాటకోద్దేశం ఎక్కడా తెగకుండా సాగిపోయే రంగాలు.

**sequential staging** అనుక్రమ దృశ్యచయనిక

1. In the medieval period, use of localized settings (usually wagons or moveable pageants) singly and in sequence, rather than simultaneously.
2. The linking together of scenes in a pattern of continuity.

1. నాటక ప్రదర్శనలో వ్యవధి లేకుండా ఒకదాని తరువాత మరొకటిగా వచ్చే దృశ్య పరంపర.
2. దృశ్యాలను ఒకే క్రమంలో ఉన్నాయనిపించేటట్లుగా అనుబంధించే విధానం.

**serlian wing** వరుస దృశ్య పరంపర

Permanent set pieces used in pairs to create perspective, as a line of trees or houses fading into the distance.

జంటలు జంటలుగా ఉపయోగించే స్థిరమైన దృశ్యాంశాలను ఒక దృక్పథాన్ని తెలియజేయడానికి వాడే దృశ్య నిర్మాణ పద్ధతి. వరుసగా ఉండే చెట్లను లేదా ఇళ్ళను కనిపించేటట్లు చేసే దృశ్య నిర్మాణంలో ముందు స్పష్టంగాను, ఆ తరువాత దూరం పోయేకొద్దీ అస్పష్టంగాను నిర్మించే దృశ్యచిత్ర పద్ధతి. ఇటాలియన్ చిత్రకారుడు సెబాస్టియన్ సెర్లియో ఈ దృశ్యపరంపర విధానాన్ని మొదటిసారి వివరించిన వ్యక్తి కావడం వల్ల ఈ రకమైన అమరిక ఆయన పేరుతో సెర్లియన్ దృశ్యపరంపర అనే పేరుతో ప్రసిద్ధికి వచ్చింది.

**set (v)** స్థిరీకరించు

To fix lines or business permanetly.

సంభాషణల తీరును, రంగస్థల కార్యకలాపాలను నాటకాసాంతం మార్చకుండా స్థిరీకరించి ఉంచడం.

**set (n)** రంగ సజ్జ, దృశ్యబంధ నిర్మాణం

The background for a stage to suggest the place of action. Same as ***setting.***

నాటకం మొత్తానికిగాని, ఒక రంగానికిగాని అది ఎక్కడ జరుగుతున్నదో తెలిపే నేపథ్య దృశ్య నిర్మాణం. ఈ అర్థంతోనే రంగసజ్జీకరణ (to set the stage) అంటారు.

**set construction** దృశ్యబంధ నిర్మాణం

Assembling different elements of the set and arranging them in order to serve as a background to the play.

నాటకానికి నేపథ్యంగా ఉండేవిధంగా అనేక దృశ్య అంశాలను కావలసిన పద్ధతిలో కూర్చి రంగస్థలం మీద అమర్చడం.

**set design** దృశ్య పరికల్పన

See ***design.***

**set designer** దృశ్య పరికల్పకుడు

The person responsible for designing and overseeing the construction of a stage setting. This technical man must take into consideration the needs of the play, the blocking of the actors, the director's vision of the play, the type of stage being used and the budget. The set must be designed to establish and reveal the mood, time and place. It must also maintain the characterization of the occupants of the room represented and reinforce the theme.

నాటక ప్రదర్శనలో ఉపయోగించే దృశ్యచిత్రాలను, ఇతర పరికరాలను, దృశ్యాంశాలను నాటక ఆంతరభావం ప్రతిఫలించే విధంగా ఊహించి, సాధ్యపరిచే వ్యక్తి. దర్శకునితోను, యితర సాంకేతజ్ఞులతోను చర్చించి నాటక అవసరాలను, గతిచలన అవసరాలను, దర్శకుని నాటక ప్రధాన లక్ష్యానికి అనుగుణంగాను, ఆర్థిక వనరుల మేరకు రూపొందించే ప్రధాన సాంకేతిక వ్యక్తి. నాటకంలో అంతర్గతంగా ఉండే భావస్థితిని, భౌతిక అవసరాలను, కాలస్థల వివరాలను చూపేదిగా ఉండే ఈ దృశ్య నిర్మాణంలో ఆ నేపథ్యంలో నాటక కార్యాన్ని నిర్వహించే పాత్రల మనోభావం కూడా వ్యక్తం అవుతూ, నాటక వస్తువును ప్రతిబింబించేదిగా ఉండాలి.

**secular drama** లౌకిక నాటకం

Drama which emphasizes the importance of reason and of individuals rather than religion.

మతరహితమై తర్కానికి, మానవుల వ్యక్తిత్వ విలువలకు ప్రాధాన్యం యిచ్చే నాటకం.

**set line** దృశ్యబంధ రేఖ

Same as ***setting line.***

**set of lines** తాళ్ళ వరుస, సూత్రశ్రేణి

The lines, three or five, are the short, centre, and long lines, in one horizontal row or plane, that will handle the drop or set or flats.

మూడు నుంచి ఐదుతాళ్ళను తెరలను లాగడానికి ఒక దాని పక్కన మరొకటి కడతారు. అవి పొట్టితాళ్ళు, మధ్యతాళ్లు, పొడుగుతాళ్ళు అని వాటివాటి పరిమాణాన్ని బట్టి ఉంటాయి. ఆ తాళ్ళ వరుస.

**set piece** దృశ్యఖండం

A single piece of scenery used alone or with another set piece to suggest the environment; used today especially in non-realistic productions. Door frames, arch frames, mantelpieces, stairs, platforms, windows, and other heavy architechturally built objects are known as set pieces. They fit into scenery and are often used with draperies or a cyclorama for a set.

ఒక నేపథ్య దృశ్యంలో ఇమిడే దృశ్య ఖండిక. బరువైన, నిర్మాణశాస్త్రశైలీబద్ధమైన తలుపుచట్రాలు, ఆర్చీలు, మెట్లు, ఎత్తు బల్లలు మొదలైనవి ఇటువంటి దృశ్యఖండాలు. ఇవి దృశ్య సంరచనలో భాగాలుగా ఉండి ఆరుబయలు నాటకాలకు, వాస్తవికేతర నాటకాలకు ప్రధాన నేపథ్యంగా అమర్చబడతాయి.

**set props/properties** దృశ్యబంధ పరికరాలు

Those properties that are visually a part of the set such as furnitures, draperies, pictures, etc.

ప్రేక్షకులకు కనిపించే దృశ్యబంధంలో ఉండే విభిన్న పరికరాలు – సోఫాసెట్లు, కర్టెన్లు, ఛాయా చిత్రాలు వగైరా.

**setting** రంగ సజ్జీకరణ, దృశ్యబంధ నిర్మాణం

The surroundings in which the action of a play develops. Also the units of scenery that combine to suggest a particular place. Similar to *scene*; the place where the action happens.

దృశ్య నేపథ్యాన్ని సమకూర్చడానికి విభిన్నమైన దృశ్యఖండాలను అవసరమైన పద్ధతిలో కూర్చడం. దీనివలన నాటకం జరిగే నేపథ్య ప్రదేశం సూచించబడుతుంది. దీనినే 'దృశ్యం' – నాటకం జరిగే ప్రదేశం – అని కూడా అంటారు.

**setting line** దృశ్యబంధ రేఖ

The outline of the entire set in relation to the stage floor. The front set line is the location of the downstage extremes of the set and playing areas demarcated by the tormentors of the inner proscenium. In the realistic play the actor stays in the front set line.

రంగక్షేత్రానికి ఎల్లలను నియమించే ఊహాత్మక రేఖ. రంగాగ్రం ఇరువైపుల ప్రేక్షకుల దృష్టిరేఖలకు అనుగుణంగా ఊహించుకొన్న ఒక గీత. ఆంతర రంగతోరణం ఆధారంగా ఈ గీతలు ఊహించబడతాయి. ఈ గీతను దాటి నటీనటులు ప్రేక్షకులకు కనిపించకూడదు (రంగస్థలం మీద పాత్రధారులైనప్పుడు తప్ప) – అన్న నియమం కోసం ఈ దృశ్యబంధ రేఖ ఉపయోగిస్తుంది.

**set width or opening** దృశ్యబంధ వైశాల్యం

The distance between the sides or tormentors of the inner proscenium rather than actual proscenium width, since this width alone is considered in relation to the set and the acting areas.

ఆంతర రంగతోరణంలోని రంగద్వారం ఒక పక్కనుంచి మరొక పక్కకు ఉండే నిడివి. దృశ్యబంధాల నిర్మాణానికి ఈ నిడివినే ప్రమాణంగా తీసుకుంటారు.

**shadow play** ఛాయా నాటకం

A form of Puppet Play in which the moving silhouettes of the characters appear on a screen of paper or

cloth lit from behind. The figures are articulated so that their limbs can be moved by sticks from below or by concealed strings. Originating in the Far East, it is particularly highly developed in Indonesia (Bali, Java and India).

ఒక విధమైన బొమ్మలాట. పాత్రల్ని తెల్లని తెర వెనక ఆడిస్తూ కథ చెప్పడం. మన తోలుబొమ్మలాట – అన్నమాట. బొమ్మల అవయవాలు నిటారుగా తెరమీద నిలవడానికి బొమ్మ మధ్యలో ఒక కర్రను బిగిస్తారు. తెర వెనక ఆడిస్తూ ఉన్నప్పుడు బొమ్మ కదలికలు కనిపిస్తాయి. ఈ బొమ్మల వెనక నుంచి పాత్రల మీదకు కాంతిని ప్రసరింపచేయడం వలన ఆ బొమ్మల ఛాయలు తెల్లని తెరమీద పడతాయి. ఇందులో నలుపు, తెలుపు బొమ్మలు, అనేక రంగుల బొమ్మలు కూడా ఉంటాయి. ఈ బొమ్మలాట ఇండియా నుంచి ఇండోనేషియాకు, ఈజిప్టుకు, ఇతర తూర్పుదేశాలకు వెళ్ళిందని అక్కడి నుంచి దూరప్రాచ్య దేశాలకు విస్తరించిందని చారిత్రకులు చెబుతారు. టర్కీలో కార్గోజ్ ఛాయానాటకం, ఇండోనేషియా (బాలీ, జావా దీవుల్లో) రామాయణం, భారతదేశంలోని తోలుబొమ్మలాట ప్రఖ్యాత ఛాయా నాటక ప్రక్రియలు.

**share stage** సమ భాగిత్వం

To position two or more performers so that each receives equal emphasis.

ఇద్దరు పాత్రధారులు సమమైన ప్రాధాన్యత ఉండేటట్లుగా ఇద్దరూ సమానమైన ప్రాముఖ్యంతో ఉండి “రంగస్థలాన్ని పంచుకోండి” – అని దర్శకుల నిర్దేశం.

**sharp focus** తీక్ష్ణ కాంతిపుంజం

The narrowest beam of light from a stage light.

రంగస్థల దీపం నుంచి వచ్చే అతిసన్నని కాంతిపుంజం.

**shift** స్థానాంతరీకరణం, మార్చడం

Same as ***scene change.***

**shift chart** బదిలీ పట్టిక

The chart indicating who should shift which scenery on the stage, either between act change or before and after the play.

ఏ రంగంలో ఏఏ పరికరాల్ని, దృశ్యబంధాన్ని, ఏఏ కార్యకర్త సమకూర్చాలో, మార్చాలో, వేటిని ఉంచవచ్చునో సూచించే పట్టిక.

**shoe** తొడుగు

Protective framing for furniture legs, used by touring companies.

సంచార నాటకకంపెనీలు తమ సామానులు చెడిపోకుండా ఉండడానికి వాటికి నలుపక్కలా బిగించే చట్రం.

**shoe string production** బొటాబొటీ ప్రదర్శన

A production of a play put on with a minimum of financial expenditure; also refers to a poor, shabby or second-rate production.

అతి తక్కువ ఖర్చుతో సాగిన నాటక ప్రదర్శన; అతి నిస్సారంగా సాగిన నాటక ప్రదర్శనకు కూడా యీ పదాన్ని వాడతారు.

**shop carpenter** రంగ వడ్రంగి

A person directly responsible to the technical director, charged with constructing the stage properties and the setting based on the draftings and construction drawings. He makes trial assemblage for all stage units before forwarding the units to the painters.

సాంకేతిక దర్శకుడి నేతృత్వంలో పెద్ద పెద్ద దృశ్య బంధాల నిర్మాణానికి అవసరమైన అన్ని రంగ పరికరాలను తయారు చేసే వడ్రంగి. రేఖా ప్రణాళికలను అనుసరించి ఆయా వస్తువులను తయారుచేసి నమూనాగా వాటిని తయారుచేసిన చోటనే పరీక్షించి ఆ తరువాత తగిన రంగులు వేయడానికి పంపుతారు.

**short line** కమ్మీతాడు

The line attached to the side of the stage where the ropes are to be fastened and which is nearest the pin rail.

తెరలను లాగడానికి గాను ఆ తెరల తాళ్ళను కట్టివుంచడానికి వీలుగా రంగస్థల పార్శ్వంలో వుండే ఇనుప కమ్మీ. ఈ తాళ్ళలో అతి తక్కువ పొడుగు వుండి రంగవసారాలోని పై కమ్మీకి సమీపంగా ఉండే తాడు.

**showboat** ప్రదర్శన నౌక

Name given to the floating theatre of the great rivers of the west in America, particularly the Mississippi and the Ohio, which represented an early and successful attempt to bring drama to the pioneer settlements.

అమెరికా పశ్చిమ ప్రాంతంలో ప్రవహించే ప్రఖ్యాత నదులైన మిసిసిపి, ఒహాయో లలో ప్రయాణిస్తూ కొత్తగా స్థిరపడిన కాలనీవాసులకు వినోదాన్ని ఇవ్వడానికి నదులలో ప్రయాణం చేసే నౌకలో అమర్చిన నాటకశాల. ఈ పదాన్ని ముఖ్యంగా అమెరికా దేశంలోనూ, వెనీస్ నగరంలోనూ వాడతారు.

**show business** ప్రదర్శన వ్యవహారాలు

Popular term used to represent the general affairs of the professional theatre.

వృత్తి నాటకరంగాన్ని గురించిన సామాన్య వాచి. నాటక ప్రదర్శనకు సంబంధించిన అన్ని విషయాలు యీ పదం పరిధిలోకి వస్తాయి.

**showcase** సామర్థ్య ప్రదర్శన

A presentation designed to show off the ability of a particular actor or group of actors.

ఒక నటుడి లేదా ఒక నాటకసంస్థలోని నటుల సామర్థ్యాన్ని తెలియచెప్పడానికి ఉద్దేశించిన ప్రదర్శన. పాశ్చాత్య దేశాలలో ప్రయోక్తలు, వారి ఏజెంట్లు ఇటువంటి ప్రదర్శనలలో పాల్గొని వ్యాపార రంగస్థలాలకు ఆ నాటకం అనువుగా ఉన్నదో లేదో నిర్ణయిస్తారు.

**shrew** గడసరి

A stock character appearing in English drama from 1350 to 1642 possessing such characteristics as a violent temper, a propensity to scoldinig, and a domineering temperament. Best historic example appears in Shakespeare's *Taming of the Shrew.*

ఇంగ్లీషు నాటకాలలో 1350–1642 మధ్యకాలంలో తరుచూ కనిపించే మూసపాత్ర. అతికోపం, అరిచే స్వభావం, తిట్టడం, అసహనం – ఈ స్త్రీ పాత్రలక్షణాలు. షేక్స్పియర్ రాసిన “టేమింగ్ ఆఫ్ ది ష్రూ” ఇందుకు ప్రధానమైన ఉదాహరణ.

**shroud** సులభ వాహకం

The portable platforms that surround a revolve or turntable.

ఒకచోటు నుంచి మరొకచోటుకు సులభంగా తీసుకొనిపోగల వేదికలు. ఈ వేదికలను భ్రమణ రంగస్థలంలో దృశ్యరచనకు ఉపయోగిస్తారు.

**shtick, shtrik** నవ్వు చేష్ట

A piece of stage business, usually designed for quick and easy laugh. Sometimes it catches with an audience and becomes part of the actor's repertoire.

వెంటనే నవ్వు పుట్టించే రంగస్థల వ్యాపారం. అది ప్రేక్షకులకు ఆకర్షణీయంగా ఉంటే ఆ నటుడి రంగస్థల ప్రవర్తనలో అది ఒక భాగం అవుతుంది.

**shutter** మూత

Device in fornt of a lamp to alter the shape of a beam.

దీపకాంతి కిరణాలను మార్చే దీపం ముందు వుండే ఒక అడ్డరేకు. దీనిని మూసినపుడు కాంతిపుంజం విస్తరించే ప్రదేశం. తక్కువై తెరచినపుడు ఎక్కువై అవసరమైనంత కాంతివలయాన్ని రంగస్థలం మీద ప్రసరింపచేయడానికి వీలు కలుగచేస్తుంది.

**sides** పాత్య పార్శ్వాలు

Bound half-pages containing all of an actor's lines with short lead-in cues.

అరఠావులో సగం సైజులో ఒక బైండ్ చేసిన పుస్తకంలో కుడిపక్క ఒక నటుడు తన సంభాషణలను మాత్రమే రాసుకున్న కాగితాలు. ప్రతి సంభాషణకు ముందు అందింపుమాటలు కూడా ఇందులో పొందుపరచి వుంటాయి.

**side wings** పార్శ్వకాలు, పక్కతెరలు

Wing flats on either side covering the sides of the stage from audience view.

రంగస్థలంమీద రెండు పక్కలా ఉండే తెరలు. ఇవి రంగస్థలానికి ఒక పట–చిత్ర ఆకారాన్ని ఇవ్వడానికి, నటులుతమ రంగ ప్రవేశానికి ముందు నిలబడడానికి ఉపయోగపడతాయి.

**sight lines** దృష్టిరేఖలు

The imaginary lines in a theatre outside which the spectator cannot see the action and which sets the visibility of the stage's acting area from the audience's angles of vision; usually measured from the far left and right portions of audience's seats. In most theatres the director must be concerned about sight lines to the upstage corners of the set.

నాటకశాలలో ప్రేక్షకుడు చూడడానికి వీలైన ప్రదేశాన్ని నిర్దేశించే ఊహారేఖలు. నాటకశాలలో ఎక్కడ కూర్చుని చూస్తే రంగస్థలం మీద జరిగే దృశ్యాలు కనిపిస్తాయో అవి దృష్టిరేఖలకు అనువైన సీట్లని, చిట్టచివర ఉండే సీట్లలో కూర్చునే వారికి కనిపించక పోతే అవి దృష్టిరేఖలకు అనువైనవి కావని నిర్ధారిస్తారు. దర్శకుడు నాటక గతి చలనాలను స్థిరీకరించేటప్పుడు నాటకశాలలో కూర్చునే ప్రతి ప్రేక్షకుడికి కనిపించే విధంగా అభ్యాసాలు చేయించాలి కనుక దృష్టిరేఖల దృష్ట్యా నాటకాభ్యాసాలు, గతిచలన విధానాలు ఏర్పాటుచేయాలి.

**sills** ఇనుప కమ్మీ

A bar of sheet or iron, used as a tie across the bottom of a flat with a door or other opening to give greater rigidity.

దృశ్య బంధంలో చిత్రాలకు, తలుపులను గట్టిగా వుంచడానికి నాలుగు పక్కలా వేసే ఇనుప కమ్మీ.

**simultaneous setting** సమాంతర దృశ్యబంధ రచన

An arrangement of different settings in full view of audience simulataneously where actions of the play take place from one setting to another, not necessarily in sequence. It is a carryover from the mansions of the medieval era.

ఒకేసారి అనేక రంగాలకు నేపథ్యంగా ఉండే దృశ్యరచనను ఒకేసారి రంగస్థలం మీద పొందుపరచి వుంచడం. ప్రేక్షకులకు ఒకేసారి విభిన్న రంగాల దృశ్య రచనలు, దృశ్యమానమయ్యే ఈ పద్ధతి పూర్వకాలం 'భవంతుల' (మ్యాన్షన్స్) కు ఆధునికరూపం. ఈవిధమైన దృశ్యబంధ నేపథ్యంతో ప్రదర్శించే నాటకాన్ని సమాంతర ప్రదర్శన (సైమల్‌టేనియస్ స్టేజింగ్) అని అంటారు.

**site specific** నిర్దిష్టస్థల ప్రదర్శన

A play or sketch created to be performed in a particular place.

ఒక నిర్దిష్ట ప్రదేశంలోనే ప్రదర్శించడానికి వీలుగా రాయబడిన ఒక నాటకం లేదా ప్రదర్శించే ఒక వినోదం.

**sit on book** పుస్తకం పట్టుకొని కూర్చోవడం

To prompt actors in rehearsal by feeding them their lines when they called out 'line'.

నటుడు పూర్వాభ్యాసాలలో తన సంభాషణను మరచిపోయినపుడు “తరువాత ఏమిటి?” అని అడిగినపుడు ఆయనకు సరైన పాఠ్యాన్ని సకాలంలో అందించడం.

**situation** సన్నివేశం, అవస్థ

A dramatic arrangement of an event, usually involving a relashionship between two or more characters.

ఒక నాటకంలోని సన్నివేశం; రెండు లేక ఇంకా ఎక్కువ పాత్రలు పరస్పర సంబంధాలను వ్యక్తం చేసే సంఘటనా చిత్రం.

**sizing** తయారీ

A preparation used to fill in the pores of a surface. Sizing on flats and doors is used to prevent excessive paint absorption. "To size" means to preshrink fabric that is to be painted.

ఒక రంగపరికరంలోని ఉపరిభాగం మీద ఎటువంటి నొక్కులు, రంధ్రాలు లేకుండా సాఫీగా ఉంచడం. ఇలా తయారుచేస్తే ఆ వస్తువు మీద రంగును వేసేటప్పుడు ఎక్కువ రంగును పీల్చుకోకుండా ఉంటుంది. గుడ్డల మీద రంగుల్ని అద్దేటప్పుడు ఆ గుడ్డ ముడుచుకుపోకుండా ముందుగానే నీళ్ళలో తడిపి ఆరవేయడాన్ని ‘సైజింగ్’ అంటారు.

**skeletal** రేఖామాత్ర దృశ్యబంధం

Used in plays requiring setting in many different places. It consists of the main, practically constant, arrangment of flats and the insertion of various additional pieces, such as different-coloured and architechurally constructed door frames, fireplaces, windows, and furniture, to change the locale of the setting.

అనేక రంగాలలో భిన్న ప్రదేశాలను సూచించే విభిన్న దృశ్యబంధాలను నిర్మించవలసి వచ్చినప్పుడు అన్నింటికి పనికివచ్చే ఒక రేఖామాత్ర దృశ్యబంధాన్ని ముందు నిర్మించి ఆయా రంగాలకు అవసరమయ్యే వేరు వేరు రంగస్థల పరికరాలను, తలుపులను మారుస్తూ నేపథ్యాన్ని మార్చే విధానం.

**skene** నేపథ్య భవనం

In classical Greek theatre, the building immediately behind the "proskenion" that contained dressing room for the actors. It had side wings butting out past the proskenion.

గ్రీకు రంగస్థలంలో ‘ప్రోస్కీనియన్’ వెనుకగా ఆనుకొనివున్న భవనం. దాని పార్శ్వాలు ఆ భవనం అటు యిటూ విస్తరించి వుంటాయి. ఈ భవనంలోనే గ్రీకు నటులు తమ వేషాలను, కరాళాలను మార్చుకొనేవారు. దీని నుంచే ‘సీన్’ అనే మాట వచ్చింది.

**sketch** హ్రస్వ ప్రదర్శన, నమూనా

1. A short scene or dramatic entertainment.

2. An outline of a dramatic entertainment.

1. ఒక చిన్న రంగం లేదా క్లుప్తమైన ప్రదర్శన.

2. ఒక నాటక కథావస్తువును గురించిన సంక్షిప్త వివరణ.

**skit** — హ్రస్వ హాస్య నాటిక

A short comic act or sketch, often one which is satirical.
వ్యంగ్య ప్రధానమైన హాస్య రంగం; నాటిక.

**sky batten** — ఆకాశ దీప సముదాయం

A strip used to light a back drop (British).
వెనకతెరను కాంతిమంతం చేయడానికి అమర్చిన దీప సముదాయం.

**sky border** — ఆకాశ తోరణం; మబ్బు అంచు

A border painted blue to work as a part of a sky scenery.
నీలిరంగులో ఉండే ఒక తోరణంతెర వెనక ఆకాశం నేపథ్యంగా గల దృశ్యాన్ని ప్రదర్శించేటప్పుడు వెనక వున్న నీలితెరకు సరిపోయే తోరణం తెర.

**sky cloth / sky drop** — ఆకాశం తెర

A drop painted blue to represent sky and to mask the rear of the stage; hangs from the flies.
రంగస్థలం వెనక రంగవసారా నుంచి కిందికి వేళ్ళాడదీసిన నీలిరంగు తెర. సరియైన దీపనంలో ఇది ఆకాశాన్ని పోలి వుంటుంది.

**slapstick** — ఆంగికచేష్టా ప్రధాన నాటకం

A comic device which uses physical accidents such as falls, slaps on the face and sudden appearances to provoke laughter. Hence, a rough, noisy comic entertainment. Also, said of entertainments or acting of this kind, as *slapstick comedy*.
“హార్ లే క్విడ్” అనే మూక హాస్యనాటకంలో ప్రధాన పాత్ర చేతిలో ఉండే మాయకర్ర నుంచి యీ పేరు వచ్చింది. ఆంగిక చేష్టలు ప్రధానంగా ఉండే ఈ నాటకంలో ఒకరినొకరు కొట్టుకోవడం, దెబ్బలు తిని పడిపోవడం, పారిపోవడం, అకస్మాత్తుగా ప్రత్యక్షం కావడం వంటి చేష్టలు ప్రధానం. హాస్య సృష్టికి మాత్రమే ఉపయోగించే ఆంగిక ప్రధానమైన చలనచాలనాలు ఇందులో ముఖ్యం.

**slice of life** — నిజ జీవిత ఖండిక

Naturalistic drama purporting to offer a direct presentation of reality without selection or arrangement. *The Weavers* (1892) by Gerhart Hauptman is an early example of this style.
యథార్థ నాటకాలలో జీవితాన్ని ఉన్నది ఉన్నట్టుగా ఎటువంటి వివేచనాత్మకమైన ఎంపిక లేకుండా ప్రదర్శించడం. దీనికి ఉదాహరణలుగా జర్మన్ రచయిత గెర్‌హార్ట్ హాఫ్‌మన్ రాసిన ‘ది వీవర్స్’, మ్యాక్సిమ్ గోర్కీ రాసిన ‘లోవర్ డెప్త్స్’ నాటకాలను పేర్కొంటారు.

**sliding stage** — జారుడు రంగస్థలం

A stage, or more commonly platform constructed in sections over the stage, which can be moved horizontally, as on rollers, so as to be replaced for a change in setting.
రంగస్థలం మీద ఎత్తు బల్లల్ని అమర్చి వాటిని సన్నివేశం అయిపోయాక రోలర్స్ ద్వారా తీసివేయడం ద్వారా మరొక రంగనేపథ్యాన్ని తయారుచేయడానికి వీలుగా అమర్చిన రంగదృశ్యం.

**small work** — సూక్ష్మ కార్యకలాపం

Subtle facial expression and gesture used to illuminate character.

పాత్రను దీప్తిమంతం చేయడానికి నటుడు చేసే అర్థవంతమైన అంగ, ముఖ విక్షేపాలు. ఈ అతిసూక్ష్మమైన, సున్నితమైన కార్యకలాపాలు పాఠ్యనిర్దేశంలో ఉండవు. నటుడు తన పాత్రను అర్థం చేసుకొని సహజంగా వ్యక్తీకరించే కార్యకలాపాలు.

**smoke box** పొగపెట్టె

A container with chemicals or other substance from which smoke is produced on the stage.

రంగస్థలం మీద పొగను సృష్టించడానికి రసాయనిక పదార్థాలను ఉంచిన పెట్టె. అమెరికన్ పరిభాషలో దీనినే 'స్మోక్ పాట్' అంటారు.

**snatch line** అడ్డపట్టీ తాడు

A short line used to attach a piece of scenery to a batten for the purpose of flying it.

దృశ్యబంధ చట్రాన్ని అడ్డపట్టీకి గట్టిగా బిగించడానికి వాడే చిన్నతాడు.

**soap opera** క్షార నాటకం

A sentimental, melodramatic serial broadcast on radio or television, or performed on stage written around the lives of the people of a family or other small group and chiefly concerned with the emotional involvement of the characters. (Called so because such serials are often sponsored by soap manufactures, aiming the serials at the housewives).

ఆర్ద్ర భావోద్వేగాలను ఎక్కువగా కనపరిచే రేడియో లేదా టెలివిజన్‌లలో ప్రసారం చేయబడే సీరియల్ నాటకం. ఇవి అన్నీ కుటుంబ జీవితాన్ని నేపథ్యంగా తీసుకొని ఉద్వేగభరితమైన పాత్రలతో నడిచే కన్నీటిగాథలు. సబ్బుల తయారీకంపెనీలు స్త్రీలు అమితంగా మెచ్చే ఇటువంటి కార్యక్రమాల పోషకులు కావడం వల్ల వీటికి ఆ పేరు వచ్చింది.

**social problem play** సాంఘిక సమస్యా నాటకం

Play that treats a common social issue such as class or political antagonisms.

ప్రజా సమస్యలను చిత్రించే సాంఘిక నాటకం. వర్గపోరాటం, రాజకీయ వివాదం వంటి సమస్యలను సాంఘిక వాతావరణంలో చిత్రిస్తుంది ఈరకం నాటకం.

**socialist realism** సామ్యవాద వాస్తవికత

A catch-phrase used in the USSR in the jargon of Stalinism: it denotes an approach to literature in general, and drama in particular, in which the emphasis is on the depiction of conditions in society not as they actually are, but as they *ought* to be. The demand for realism arose from the reaction of the masses to the avant-garde works of the artists who had supported the Bolshevik revolution (Mayakovsky, Blok, etc.).

సోవియట్ రష్యాదేశంలో స్టాలిన్ కాలంలో ప్రవేశపెట్టబడిన సాహిత్య – ముఖ్యంగా నాటక – వాదం. వాస్తవికవాదం నిర్వచించినట్లు సంఘంలోని స్థితిగతులను యథాతథంగా చిత్రించడంకాక, ఎలా వుండాలో చిత్రించాలని చెప్పే వాదం. బొల్షివిక్ విప్లవానికి మద్దతు పలికిన సాహిత్యవాదుల పురోగామి రచనలు సామాన్యులకు అర్థం కాకపోవడంవల్ల ఏర్పడిన అసంతృప్తితో వారి రచనలు, అటువంటి కళాత్మక సృష్టి అంతా ప్రభుత్వ ధనాన్ని వృధా చేయడమని, అటువంటివి రాజకీయ ప్రచారానికి బొత్తిగా పనికిరావనే వాదన బలీయమైంది. అప్పుడు స్టాలిన్ “సాహిత్యం అమూర్తవాదాన్ని (abstraction), ఊహాత్మకత (fantasy) ని, అర్థ దూరాన్ని (obscurity) వర్జించాల”ని పిలుపునిచ్చాడు. కాని వాస్తవికతను రచనలలో చూపించడానికి రష్యన్ జీవితంలో స్థితిగతులు ఏ మాత్రం ఆశాజనకంగా లేవు. అందువల్ల ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతని ఎత్తి చూపే రచనలనన్నింటినీ “యథార్థ రచనల”న్న పేరు మీద కొట్టివేసి సామ్యవాద వాస్తవికత – అన్నమాటను సృష్టించి – అతియథార్థత పనికిరాదని స్టాలిన్ చెప్పాడు. దీనికి అనుగుణంగానే మాస్కో ఆర్ట్ థియేటర్ అనుసరించిన వాస్తవిక వాదం సరియైనదని, మేయర్ హోల్డ్, బ్రెహ్ట్‌ల రచనలు అర్థదూరాలని ప్రభుత్వం హెచ్చరించింది.

**soliliquy** స్వగతం, తనలో

A solo speech by the performer, usually alone on stage (in contrast to the *aside*, which is spoken while others are on stage); an extension of the character's thoughts, most often depicting the character's inner turmoil.

రంగస్థలం మీద ఏకాంతంగా ఉన్న నటుడు చేసే భాషణం. 'జనాంతికం' (aside) అంటే రంగస్థలం మీద ఉన్న ఒక నటుడు మరొక నటుడితో, మిగిలిన నటులకు వినిపించకుండా మాట్లాడడం. స్వగతం పాత్రల మనఃస్థితికి, మనోభావాలకు మనసులో ఉండే ఆంతరంగిక సంఘర్షణకు అద్దం పడుతుంది. షేక్స్‌పియర్‌లో స్వగతాలు పాత్రల ఆంతరంగిక మనోభావాలకు అద్దం పడతాయి. వాస్తవిక నాటకాలతో స్వగతాలు మూలపడినా, బ్రెష్ట్ వంటి నాటక కర్తలు తిరిగి వీనిని పునరుద్ధరించారు.

**soubrette** హాస్యనటి

The vivacious, pert, usually comic female, often the confidant of the ingenue, and the actor who plays such roles.

ఉల్లాసంగా ఉండి మాటకారితనం ఉన్న 'కమీడియా' నాటకాలలోని హాస్యనటి. సాధారణంగా యువనాయకుడికి నమ్మకస్తురాలిగా ఉండే పల్లెటూరి పిల్ల. ఆధునిక సంగీత నాటకాలలో ఈ పాత్ర తిరిగి చోటుచేసుకున్నది.

**sound booth** శబ్ద గృహం

A room located in the auditorium or on the stage in which technicians operate equipment to play recorded sound over speakers.

నాటకశాలలోనో, రంగస్థలం మీదనో రికార్డు చేసిన ధ్వనులను టేప్ చేసి ధ్వని సంకేతాలు అవరసమైనప్పుడు వినిపించే గది.

**sound control** శబ్ద నియంత్రణ

The centre for control of sound amplification and music and sound effects recorded on tape and records. Amplified sound is effective for many performances, particularly musicals, depending on the size and acoustics of the auditorium.

శబ్ద విస్తరణను, సంగీతాన్ని, రికార్డు చేయబడిన శబ్ద ఫలితాలను నియంత్రించడం. చాలా రకాల ప్రదర్శనలు శబ్ద విస్తరణ యంత్రాల సహాయంవల్ల రక్తికడతాయి. ముఖ్యంగా సంగీత నాటకాలు. నాటకశాల నిడివిని బట్టి, ధ్వని గుణాన్ని బట్టి యీ శబ్ద విస్తరణ యంత్రాలను వాడతారు.

**sound designer** శబ్ద పరికల్పకుడు

The person who is in charge of designing and executing sound effects.

నాటకంలో ఏఏ శబ్ద ఫలితాలు ఉండాలో, అవి ఎటువంటివై ఉండాలో నిర్ణయించి, ఆ శబ్దాలను శబ్ద యంత్రాలలో నిక్షేపించి ప్రదర్శన జరిగేటప్పుడు ఆయా స్థలాలలో ఆ శబ్దాలను వాడే సాంకేతజ్ఞుడు.

**sound effects** శబ్దఫలితాలు

See ***effects.***

**space stage** రిక్త రంగస్థలం

A stage on which scenery is absent, or only vignetted, the actors appearing in a lighted portion against a dark background.

రంగదృశ్యం లేకుండా, లేదా కేవలం నీడలా కనిపిస్తూనో అంధకార నేపథ్యంలో కేవలం నటుల మీదనే దీపనం చేసే ప్రదర్శన పద్ధతి. అటువంటి ప్రదర్శనకు సానుకూలంగా ఉన్న రంగస్థలం.

**spear carrier** బల్లెం నటుడు, గుంపు నటుడు

Slang expression for an actor who appears on stage just to fill out a crowd or procession. The term derives from grand opera where such a character often carried a spear.

నాటకంలో గుంపును నింపడానికి పనికివచ్చే నటుడు. సంగీత నాటకాలలో ఇటువంటి నటుడు సంభాషణలు లేకుండా బల్లెం పుచ్చుకొని ప్రవేశించే గుంపులో ఒకడుగా రంగస్థల ప్రవేశం చేస్తాడు కనుక ఈ మాట వచ్చింది.

**special** ప్రత్యేక దీపనం

Short for ***special lighting.***

**special effects** ప్రత్యేక ఫలితాలు, ప్రత్యేక సూచికలు

Any visual or accoustical effect. See ***effects.***

నాటకంలో ఉపయోగించే ప్రత్యేక ధ్వని, దృశ్య ఫలితాలు.

**special effects board** ప్రత్యేక సూచికా పేటిక

In British terminology, a small switch board sometimes used to take care of the electrical operation of special effects.

ప్రత్యేక దీప ఫలితాలను చూపడానికి వాడే స్విచ్ బోర్డ్ (దీప ఫలకం).

**special inner or false proscenium** ప్రత్యేక ఆంతర పట–చిత్ర రంగతోరణం

A frame covered with canvas taking the place of the regular proscenium or set behind the inner proscenium opening to reduce the opening. In its special design and colour it blends into the set. It is not a permanent equipment, being used most often in musical and frequently in elaborated productions. It usually has its own front drop which again ties into the particular scene design.

పట–చిత్ర రంగస్థలంలో రంగతోరణానికి వెనక ఉన్న ఆంతర తోరణ రంగం ఎత్తును తగ్గించడానికి వాడే చట్రం. ఈ క్యాన్వాసు చట్రం వెనకవున్న దృశ్య చిత్రంతో కలిసిపోయే రంగులు కలిగి ఉంటుంది. ఈ రకం తోరణాన్ని సంగీత నాటకాలలో ఎక్కువగా వాడతారు. రంగస్థల నిడివిని, ఎత్తును తగ్గించడం ఈ ఆంతర పట–చిత్ర నిర్మాణ లక్ష్యం.

**special lighting** ప్రత్యేక దీపనం

An arrangement of stage lighting to define or emphasize a specific postion on stage, for instance, a doorway or couch, or a specific actor at an important moment in a play. It may be termed as *door special, chair special,* etc.

రంగస్థలం మీద ఉన్న ఒక నియమిత భాగాన్ని గాని, ఒక నటుడిని గాని ప్రధానంగా కనిపించేటట్లు కూర్చిన ప్రత్యేక దీపన విధానం. ఉదాహరణకు ద్వార దీపనం, నట దీపనం వంటివి ప్రత్యేక దీపన విధానంలో ఉండే వేరువేరు అంశాలు.

**spectacle** ప్రేక్షణీయత దృశ్యత్వం

One of the six elements Aristotle listed as essential to drama. This may be interpreted as the visual aspects of drama.

అరిస్టాటిల్ పేర్కొన్న ఆరు నాట్యాంశాల్లో ఒకటి. ప్రేక్షకులకు దృశ్యమానం చేసే అన్ని నాటకాంశాలు ఈ పదంలో భాగాలే. ప్రేక్షకులను ముందుగా ఆకట్టుకునే అద్భుత దృశ్యపరంపరకు ఈ పదం వాడతారు.

**speech** వాచికం

The unit of stage dialogue (all the lines) which an actor delivers.

రంగస్థలం సంభాషణ.

**speech mechanism** స్వర యంత్రం

The human apparatus responsible for speeches and its working system.

శబ్దోచ్చారణకు ఆధారభూతమైన మానవ అవయవాలు, అవి పనిచేసే విధానం.

**speech disorders** వాచిక దోషాలు

Disorders in speaking arising out of defects in birth or by wrong, sometime ignorant, use of the speech mechanism.

మాట్లాడేటప్పుడు దొర్లే విభిన్న వాచిక దోషాలు. ఇందులో కొన్ని మానవ అవయవ నిర్మాణంలో ఉన్న లోపాలవల్ల కావచ్చు; మరికొన్ని శబ్దప్రసారానికి వీలుగా అవయవాలను ఉపయోగించకపోవడం వల్ల కావచ్చు.

**spectator** ప్రేక్షకుడు

A member of an audience, watching a performance.

నాటకం చూడడానికి నాటకశాలకు వచ్చే వ్యక్తి. నాటకం చూడడానికి వచ్చేవాడు ప్రేక్షకుడు, ప్రదర్శన చూస్తూ వినేవాడు సామాజికుడు. అయితే ఇవాళ ఆ రెండు పదాలనూ 'ప్రేక్షకులు' అనే అర్థంలోనే వాడుతున్నాము.

**spike** నిర్దేశించు

To mask on the stage with tape or paint the location for a specific piece of furniture or scenic unit.

రంగస్థలం మీద టేపుతోనో, పెయింట్‌తోనో ఒక్కొక్క రంగ పరికరం ఎక్కడెక్కడ ఉండాలో గుర్తు పెట్టడం.

**spill / spill light** విదళిత కాంతి, వివృత దీపకాంతి

Unwanted light on the stage.

రంగస్థలం మీద అన్ని పక్కలకు చిందే కాంతిపుంజాలు. ఈవిధంగా కాంతిప్రసరణంలో అనవసరమైన కాంతిని వెదజిమ్మేటప్పుడు దానిని పరిహరించవలసిన బాధ్యత దీపన పరికల్పకునిది.

**spine** ప్రధాన లక్ష్యం

1. For the actor, the character's motivational theme or drive throughout the play (also ***super objective***).
2. For the director, spine is the play's single motivational driving force or theme, often called the "through line of action."

స్టాన్‌స్లావ్‌స్కీ నటనా విధానంలో ప్రధానమైన అంశం. దీనిని నటుడిపరంగాను, దర్శకునిపరంగాను కూడా వాడతారు.

1. నటుడి దృష్ట్యా నాటకం మొత్తం మీద తన పాత్రకు ఉండవలసిన ప్రేరకం; ఏ ధ్యేయం వైపుకు పాత్ర నడవాలి – అనే ప్రధాన లక్ష్యం.

2. దర్శకుడి దృష్ట్యా నాటకం మొత్తం మీద తాను ప్రస్ఫుటం చేయదలుచుకున్న ప్రధాన భావం. దీనిని 'Through line of action' (ప్రధాన నటనా రేఖ, ఆసాంత కార్యసూత్రం) అంటాడు స్టాన్‌స్లావ్‌స్కీ.

**spirit** భావస్ఫూర్తి

Mood of a scence or character.

ఒక రంగం లేదా ఒక పాత్ర ఆయా పరిస్థితులకు అనుగుణంగా చూపవలసిన భావస్థితి.

**spirit gum** స్పిరిట్ గమ్

A liquid preparation containing gum and alcohol or ether, used to fasten on crepe hair, whiskers, etc.

బంక లేదా జిగురు, మద్యం లేదా ఈథల్ కలిపిన ఒక చిక్కటి ద్రావకం. దీనిని క్రిప్‌హెయిర్‌తో చేసిన గడ్డాలు, మీసాలు అంటించడానికి ఉపయోగిస్తారు.

**spiritual drama** ఆధ్యాత్మిక నాటకం

A play that deals with deep, often religious, feelings and beliefs as against a play that concerns with the mundane things of ordinary life.

నిత్యజీవితంలో జరిగే మామూలు సంభాషణలకు, కథకు భిన్నంగా ఉదాత్త మత భావాలను, విశ్వాసాలను ప్రతిబింబించే నాటకం.

**split stage** విదళిత రంగస్థలం, రంగ చీలిక

A type of scenic design used in a play where simultaneous action takes place in two unrelated sections of the stage.

రంగస్థలం మీది రెండు విభిన్న అభినయ క్షేత్రాలలో ఒకేసారి సన్నివేశాల ప్రదర్శన జరగడాన్ని చూపించే విభిన్న రంగదృశ్యాలు గల రంగస్థలం.

**spoken drama** సంభాషణా ప్రధాన నాటకం, మాటల నాటకం

As against a mime play or a musical play which has no spoken word, drama written in the form of dialogues. A term that came into prominence in the early 19th c. in Europe and America.

సంభాషణలంటూ వుండని మూకాభినయ నాటకాలకు, గేయగానమే తప్ప మరొక రకమైన నాటకీయ సంభాషణలు ఉండని సంగీత నాటకాలకు భిన్నంగా నాటకానికి ప్రాణభూతమైన సంభాషణలే ప్రధానంగా గల నాటకం. 19వ శతాబ్దం మొదటి భాగంలో నాటకీయత లేని వినోద ప్రధానమైన నాటకాలకు ప్రచారం రావడంతో అసలు సిసలైన నాటకం తమదేనని, తమది "సంభాషణా ప్రధానమైన నాటకమ"ని నాటకశాలాధిపతులు చెప్పుకొన్నమాట.

**spotlight** గురిదీపం

A light with a lens that throws an intense beam on a defined area. There are 3 types; the plano-convex has a lens that is flat on one side and convex on the other. Its beam is circular and sharp-edged. The Fresnel has a beam of greater intensity. The ellipsoidal spot has greater versatility than the other two because of its reflector. Sometimes the word "spotlight" is used mistakenly for any stage light.

రంగస్థలం మీద ఒక నియమిత ప్రదేశంలో బలమైన కాంతిపుంజాన్ని పంపడానికి అనువుగా కూర్చిన కటకం (లెన్స్) ను అమర్చిన దీపం. ఒక నియమిత ప్రదేశం మీదనే అత్యంత ప్రకాశవంతమైన కాంతిని ప్రసరింపచేస్తుంది గనక దీనిని గురిదీపం అంటారు. అలాకాక మొత్తం రంగస్థలాన్ని కాంతిమంతం చేసే దీపాన్ని బరిదీపం (ఫ్లడ్ లైట్) అంటారు. ఈ గురిదీపాలలో మూడు రకాలు ఉన్నాయి. 1) ప్లేనో–కాన్వెక్స్ (సమతల–కుంభాకార) దీపం: ఒక పక్క సమతలంగా ఉండి మరొక పక్క అర్ధచంద్రాకారంలో అంటే కుంభాకారంలో ఉండే కటకాన్ని అమర్చిన గురిదీపం. 2) ఫ్రెనెల్: మిగిలిన అన్ని గురిదీపాల కన్నా ఎక్కువ కాంతిని ప్రసరింపచేసే కటకాన్ని అమర్చిన గురిదీపం. 3) ఎల్లిప్సాయిడల్: మిగిలిన రెండింటి కన్నా దీనిలోని కటకం శక్తిమంతమైనది కనుక దీనిని అనేక దీపన సమయాలకు అనుకూలంగా వాడుకోవచ్చు. ఏ రంగదీపాన్నైనా 'గురిదీపం' అనే పిలుస్తూ ఉంటారు. కానీ అది సరికాదు.

**spotlight strip** గురిదీప పంక్తి

A row of baby spotlights mounted on a frame and hung on a batten. Some productions use it instead of X-rays. It also takes the place in exterior scenes.

చిన్న గురిదీపాలను ఒక చట్రంలో ఇమిడ్చి పై దండానికి వేళ్ళాడదీసే దీపవరస. ఎక్స్‌-రే దీపాలకు బదులు కొన్ని నాటకాలలో ఈదీపపంక్తిని వాడతారు. బాహ్యప్రదేశాలలో నాటకం జరగడం చూపేటప్పుడు వీటిని ప్రధాన దీపాల అంచుల్లో ఉంచుతారు.

**stack** పేర్పు

A term used in the U.S. for a *scene pack*. Also to pack scenery.

రంగస్థల పరికరాలను, సీనరీ చట్రాలను ఒక చోట పేర్చడం; ఆ పేర్చే ప్రదేశం.

**stage** రంగస్థలం

1. A platform or floor for dramatic performances.
2. Also to produce a play on the stage.

1. నటీనటులు పాత్రల ద్వారా కథను నడిపించే ప్రదేశం. ప్రేక్షకులు చూడగల ఉత్థాన ప్రదేశం.
2. ఒక నాటకాన్ని రంగస్థలం మీద ప్రదర్శించడం.

**stage brace** కమ్మీ, బద్దీ

An extendable wooden brace with metal fittings used to brace flats or door casings from behind to keep them from shaking.

చట్రాలకు, ద్వారబంధాలకు అవి వంగిపోకుండా లేదా తీసినప్పుడు ఊగకుండా వాటికి వెనక కర్రముక్కలుంచి ఆ కర్రలను బిగించే ఇనప సీల.

**stage business** రంగస్థల కార్యకలాపం

Short form, ***business***.

**stage carpenter** రంగ వడ్రంగి

A person directly responsible to the technical director, charged with the preparation of the stage, including hanging, rigging, and final performance, which involves setting up, shifting, flying, and striking scenery.

సాంకేతిక దర్శకుని ఆధ్వర్యంలో ఉండి రంగస్థల దృశ్యచిత్రాలను, పరికరాలను నాటకానికి అనువుగా తయారు చేయడం ఈయన కర్తవ్యం. దృశ్యబంధాల అమరిక, విభిన్న దృశ్యచిత్రాల తయారీ, బిగింపు, సాంకేతిక పూర్వాభ్యాసాలను నడిపించడంలో సాయపడడం, ప్రదర్శనలో తన పాత్రను నిర్వహించడం, చివరగా దృశ్యాబంధంలో అమర్చిన దృశ్యాలను విడగొట్టడం, వాటిని జాగ్రత్త పరచడం ఇతని విధులు.

**stage centre** రంగస్థలం మధ్య

See ***stage geography.***

**stage cloth** రంగ వస్త్రం

Same as ***ground cloth.***

**stage composition** రంగ సంరచన

See ***composition***.

**stage craft** రంగకళా నైపుణ్యం

Term for general theatrical technique, whether it concerns a dramatist's style of presentation, an artist's scenic effects, an actor's skill in histrionic projection, a director's management of cast or, generally, a producer's handling of his problems.

రచయిత రచనా శైలికి, దృశ్యపరికల్పకుని దృశ్యచిత్ర రూపకల్పనకు, నటుడి నటనా నైపుణ్యానికి, దర్శకుని సంయోజనాత్మక దర్శకత్వానికి – వీని అన్నింటిని సమానంగా నిర్వచించే పదం. మొత్తం ప్రదర్శనా శిల్పానికి వాడే ఉమ్మడి పదం.

**stage crew** రంగస్థల సిబ్బంది, నేపథ్య కార్యకర్తలు

Short form, ***crew***.

The theatrical employees who build and shift scenery, handle properties, prepare lighting and so forth. Each area in presenting a play can also have its own crew as, for example, *set crew, paint crew,* etc.

నేపథ్యంలో నాటక ప్రదర్శనకు కావలసిన అన్ని పనులను చేసే కార్యకర్తలు. దృశ్య చిత్రాల మార్పిడి, రంగపరికరాల ఏర్పాటు, దీపన పరికరాల నియంత్రణం, తెరలను వేసి తీసే ఏర్పాటు – మొదలైన పనులలో నియమించబడిన కార్యకర్తలు.

**stage cross** అడ్డదాటు చలనం

See ***crossings.***

**stage design** రంగ పరికల్పన

Same as ***set design*** or ***scenic design.***

**stage designer** రంగ పరికల్పకుడు

Same as ***scenic designer.***

**stage direction** దర్శకత్వం

See ***stage director.***

**stage directions** రంగ సూచికలు

Notes added to the script of a play, generally in italics, that provide line readings, business, blocking or directions for effects. Some playwrights provide a minimum of instructions, leaving the rest to the director and the actors. On the other hand, playwrights like G.B. Shaw provide elaborate stage directions.

నాటకాన్ని అర్థవంతంగా చదువుకోవడానికి, లేదా దానిని ప్రదర్శించేటపుడు నటులు చూపవలసిన ఉద్వేగాలను గురించి, చేయవలసిన కార్యకలాపాలను గురించి, వానికి అనుగుణమైన కదలికలను గురించి నాటక పాఠ్యంలోనే పొందుపరచిన సూచనలు. కొందరు రచయితల రచనల్లో అతికొద్ది సూచనలు మాత్రమే ఉంటాయి. బెర్నార్డ్ షా వంటి రచయితలు నటులకు, పాఠకులకు విస్తృతమైన సూచనలను తమ నాటకాలలో పొందుపరిచారు.

**stage director** నాటక దర్శకుడు

The person who has overall responsibility for a stage production. His or her major tasks include interpreting the work in theatrical terms, rehearsing the actors and coordinating the efforts of designers, technicians and other stage crew. In Britain a director was called 'producer' until 1956, when the term director was adopted. Until 20th c. the tasks that a present - day director undertakes were usually done by an author, manager or a leading actor. Acschylus was a famous director in Athens in 5th c. B.C. In the Commedia Dell' Arte, the senior-most actor undertook these tasks. It is said that the Duke of Meiningen was the first

director in the modern theatre. In the 20th c. Joan Littlewood, Peter Hall and Peter Brook in England, Lee Strasberg, Elia Kazan and Harold Clurman in theU.S., Jacques Copeau, Jean Vilar in France, Bertolt Brecht and in Germany, Constantin Stanislavsky, in his own county, Russia and the world over.
నాటక ప్రదర్శనకు బాధ్యుడైన సృజనాత్మక కళాకారుడు. నాటకాన్ని ప్రదర్శనానుకూలంగా మలుచుకొని, ప్రేక్షకానురక్తిని నిలిపి వుంచడానికి ఉద్వేగాలను, ఇతివృత్త క్రమపరిణామాన్ని నిర్ణయించుకొని నాటకాన్ని ప్రదర్శనయోగ్యంగాను, ప్రేక్షకామోదయోగ్యంగాను తయారుచేసేవాడు దర్శకుడే. నాటక ప్రయోగంలో పాలుపంచుకొనే నటీనటులు సాంకేతజ్ఞులు – అందరూ నాటకానికి ఆయన నిర్వచించిన ఆంతర పాఠ్యాన్ని ఆమోదించి దానిని అమలుపరచడానికి చేస్తున్న సమిష్టి కృషిలో భాగస్వాములౌతారు. 1956 వరకు బ్రిటన్‌లో దర్శకుడిని 'ప్రయోక్త' (ప్రొడ్యూసర్) అనేవారు. 20వ శతాబ్దికి పూర్వం ఇవాళ దర్శకుడు చేస్తున్న పనులను నాటక రచయితో, ఒక అనుభవజ్ఞుడైన నటుడో, లేక సంస్థ మానేజరో చేసేవాడు. ఆధునిక నాటకరంగంలో డ్యూక్ ఆఫ్ మెయినింజన్‌ను దర్శకుడిగా గుర్తింపబడిన ప్రథమవ్యక్తిగా పేర్కొంటారు.

**stage door** రంగద్వారం

Located at the back or the side of the theatre, it opens directly to the backstage area. Used by the actors and the technical people.
నాటకశాల పక్కనో, వెనుకనో రంగస్థల నేపథ్యానికి నేరుగా పోయే ద్వారం. దీనిని సాంకేతిక సిబ్బంది, నటీనటులు వాడతారు. నాటకానంతరం అభినందనలు చెప్పే ప్రేక్షక సమూహానికి కూడా ఈ ద్వారం ద్వారానే రంగస్థలం మీదకు ప్రవేశం ఉంటుంది.

**stage dressing room** వస్త్రధారణ గది

Many fire laws concerning the stage prohibit the opening of the dressing rooms onto the stage, because in case of fire the actors would be trapped and unable to escape. However, there is likely to be one dressing room leading directly from the stage.
వస్త్రధారణ గదుల ద్వారాలు రంగస్థలం మీదకు తెరచుకోవడం చట్టరీత్యా నేరం. అయితే అత్యవసరమైన దుస్తుల మార్పుకు ఒక గది రంగక్షేత్రానికి దగ్గరలో ఉంటుంది. ఏ నటుడైనా నాటకం మధ్యలో వ్యవధి లేకుండా దుస్తులు మార్చుకోవాలంటే ఈ తాత్కాలిక గదిని ఉపయోగిస్తాడు.

**stage exit** నిష్క్రమణ ద్వారం

A door leading from the stage to the outside corridor and to the stairs leading up to the dressing rooms and to the back outside door of the theatre known as the stage door.
రంగస్థలం నుంచి బయటకు, అలాగే వస్త్రధారణ గదులకు వెళ్ళడానికి ఒక ద్వారం ఉంటుంది. దీనిని నటీనటులు, రంగసిబ్బంది, సాంకేతిక బృందం ఉపయోగిస్తారు. నాటకం జరిగేటప్పుడు కూడా అత్యవసర ఉపయోగానికి యిక్కడ ఒక తక్కువ కాంతి గల దీపం అమర్చబడి వుంటుంది.

**stage fall** రంగ నిపాతం

While acting, a purposeful fall on or tumble to the stage floor, by the actor, in such a way as to avoid injury.
ఒక నటుడు నాటకావసరాలను బట్టి మరొక నటుడు కొట్టినప్పుడో, లేదా తనకు తానుగానో దెబ్బలు తగలకుండా నేల మీదకు పడిపోవడం.

**stage fear** సభా కంపం, రంగ భయం

An actor's nervousness before or during his stage performance.
నాటకానికి ముందరో, నాటకం జరుగుతుండగానో రంగస్థల ప్రవేశానికి నటుడు పడే భయం. ఇది ప్రేక్షకుల ముందు మాట్లాడడానికి ఉపన్యాసకులకు ఉండే భయం వంటిదే.

**stage fight** రంగ యుద్ధం, రంగ జగడం

The simulation of fight between two persons or groups on the stage, without actually fighting.

రంగస్థలం మీద ఇద్దరు వ్యక్తుల మధ్యనో, యిరు వర్గాల మధ్యనో నాటకావసరాల నిమిత్తం యుద్ధం చేస్తున్నట్లు నటించడం.

**stage floor** రంగ క్షేత్రం

This is necessarily made of soft wood so that tacks and screws will go into it easily. The wood is often covered with linoleum or a floor cloth, often padded to absorb sound.

రంగక్షేత్రం మామూలుగా మృదువైన కొయ్యపలకలతో చేయబడి వుంటుంది – మేకులు, బద్దలు తేలికగా దిగడానికి వీలుగా వుండి, ఈ కొయ్య లినోలియంతోకానీ, రంగ వస్త్రంతోకాని కప్పబడి వుంటుంది.

**stage floor pocket** రంగవిద్యుత్ మాళిగ

Sunk just below the level of the stage floor are metal receptacle that contain several outlets for electric current from the switchboard.

రంగ క్షేత్రానికి కిందుగా విద్యుచ్ఛక్తి సరఫరా చేసే ఫలకాల ఏర్పాటు. ఒక ప్రధాన ఫలకం నుంచి రంగస్థలం మీదకు ప్రసారం అయ్యే అన్ని దీపాల మీటలు యిక్కడే ఉంటాయి.

**stage fright** రంగ భయం, సభాకంపం

Same as **stage fear.**

**stage geography** రంగ భూగోళం, కక్ష్యా విభాగం

Though plays of all ages have made use of different stage areas, no one is more pronouncedly marked as the demarcated areas of contemporary realistic productions. In a "box set" the areas are divided clearly for the director to give instructions and the actors and the technicians to follow. These areas are:

| | | |
|---|---|---|
| UR: Up Right | RC: Right Centre | DR: Down Right |
| UC: Up Center | C: Centre | DC: Down Centre |
| UL: Up Left | LC: Left Centre | DL: Down Left |

(These divisions are from the actor's point of view).

దర్శకుడు నటులకు, సాంకేతిక నిర్వాహకులకు యిచ్చే సూచనలను రంగక్షేత్రానుగుణ్యంగా అవగాహన చేసుకోవడానికి రంగక్షేత్రాన్ని అనేక కక్ష్యలుగా విభజిస్తారు. మొదటినుంచీ రంగక్షేత్రాన్ని తమకు అనువుగా దర్శకులు విభజించుకుంటూ వస్తున్నా, వాస్తవిక నాటకాలను ప్రదర్శించే "పేటికా దృశ్యబంధం" అనుసరించే కక్ష్యావిభాగం అన్నిటికన్నా అనువైనది కావడం వల్ల దానినే ఇప్పుడు అందరూ అనుసరిస్తున్నారు. ఈ విభాగాన్ని నటీనటుల దృష్ట్యా చేయడం జరిగింది. (ఇందులో నటీనటులకు కుడి, ఎడమలు – ప్రేక్షకులకు ఎడమ, కుడి – అవుతాయి).

| | | |
|---|---|---|
| UR: ఊర్ధ్వ దక్షిణ (పై కుడి) | RC: దక్షిణ మధ్య (కుడి మధ్య) | DR: అథో దక్షిణ (కింద కుడి) |
| UC: ఊర్ధ్వ మధ్య (పై మధ్య) | C: మధ్య | DC: అథో మధ్య (కింద మధ్య) |
| UL: ఊర్ధ్వ వామ (పై ఎడమ) | LC: వామ మధ్య (ఎడమ మధ్య) | DL: అథో వామ (కింది ఎడమ) |

**stage hands** నేపథ్య సిబ్బంది, రంగ సహాయకులు

Men employed in any capacity backstage. Their main duty is to set and "strike" (i.e. break up and carry off) scenery and furniture and to operate the curtain. Others are required to work effects and noises offstage.

రంగస్థల నేపథ్యంలో పనిచేయడానికి నియుక్తులైన సహాయక బృందం. దృశ్య బంధాలను అమర్చడం, విప్పడం, నేపథ్య శబ్దాల ప్రసారం, తెరలు తీయడం, వేయడం – వంటి బాధ్యతలు రంగస్థల నిర్వాహకుడి ఆధ్వర్యంలో చేపట్టే వ్యక్తులు.

**stage house** రంగమందిరం

All the area above and to the sides of the stage, from the proscenium arch to the rear wall, the side walls and the roof. Typically the term is used to describe the very tall structuree that contains the flies.

ఎత్తైన కప్పు ఉండి, తెరలన్నీ పైకి పోయి నిలవడానికి వీలైన పై వసారా ఉన్న రంగస్థలం. తెరలను పైకి లేపి నిలవ వుంచే రంగ వసారా వల్ల రంగమందిరం పై కప్పు అంత ఎత్తున ఉండవలసి వచ్చింది.

**stage keeper** రంగశాల సంరక్షకుడు

An employee in the theatre, during the Elizabethan days, to maintain the stage in a clear and orderly condition for performences.

ఎలిజబెతాన్ కాలంలో రంగస్థల సిబ్బందిలో ఒకడు. రంగస్థలాన్ని పరిశుభ్రంగాను, పకడ్బందీగాను ఉంచడం ఇతడి బాధ్యత.

**stage left** వామ పార్శ్వ రంగ స్థలం

The actor's left when facing the audience. See ***stage geography.***

నటుడి దృష్ట్యా రంగస్థలం ఎడమభాగం. చూ. కక్ష్యా విభాగం (స్టేజ్ జాగ్రఫీ).

**stage lighting** రంగ దీపనం

The illumination of a stage by means of artificial light. Such an illumination has important functions in today's theatre. Four essential elements presupose any attempt at lighting the stage for a play : Visibility, creating a proper mood, suggestion of the time a play's action takes place and special effects which give an emphasis to a scene or characters, such as shadows, lightning, explosions, etc. Until the 16th c. theatre was an outdoor activity and so no lights were used. When performances went inside stage lights were needed. It was the use of candles in the beginning (16th & 17th c.), gaslights came into use in 1817 and electric stage lighting became operational by 1883. Today technology was progressed so much that the director and the lighting designer have at their disposal whole gamut of visible light sources which are capable of being automatically controlled and pre-set electronically

స్వప్రకాశం వలన కాక దీపన పరికరాల ద్వారా రంగస్థలాన్ని కాంతిమంతం చేయడం ఆధునిక నాటక ప్రదర్శనలలో రంగోద్దీపనానికి నాలుగు ముఖ్య అవసరాలున్నాయి. దృశ్యమానత (visibility) : రంగస్థలాన్ని, దాని మీద నటించే నటులను ప్రేక్షకులందరూ స్పష్టంగా చూడగలగాలి. రెండవది రంగోద్దీపనం ద్వారా నాటకాంతర్గతమైన భావస్థితిని ప్రేక్షకుడు తేలికగా కనిపెట్టగలడు. విషాదం, ఆనందం వంటి ఉద్వేగాలనే కాక ప్రధాన పాత్రల మనఃస్థితికి కూడా దీపన విధానం అద్దం పడుతుంది. నాటకంలోని సంఘటనల సమయాన్ని (రాత్రి, పగలు, చీకటి, వెలుగు) కూడా రంగోద్దీపనం ప్రస్ఫుటీకరిస్తుంది. దీనివలన కొన్ని ప్రత్యేక ఫలితాలను (మెరుపులు రావడం, తగలబడి పోవడం, పాత్రల్ని వెలుగునీడలలో చూపడం) కూడా సాధించవచ్చు. 16వ శతాబ్దం వరకు నాటక ప్రదర్శనలన్నీ పగలు మాత్రమే జరిగేవి కనుక రంగోద్దీపనానికి అవసరం లేకపోయింది. నాటకం నాటకశాలలో ప్రదర్శించడం, రాత్రిపూట ప్రదర్శించడం ప్రారంభమయ్యాక రంగోద్దీపనం నాటక ప్రదర్శనలో అతిముఖ్యమైన అంశం అయింది. తొలుత 17వ శతాబ్దం వరకు క్రొవ్వొత్తులతో రంగస్థలం కాంతిమంతం చేయబడేది. 1817 నుంచి గ్యాస్ లైట్ల వాడకం ప్రారంభమైంది. 1883 నుంచి ఎలక్ట్రిక్ లైట్లు రంగస్థలాన్ని కాంతిమంతం చేయడంతో రంగస్థల దీపనం నాటక ప్రదర్శనలో ముఖ్యమైన భాగం అయింది. సాంకేతికరంగ అభివృద్ధితో ఇప్పుడు ఏఏ రకాల దీపనం ఎప్పుడెప్పుడు అవసరమో ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారానే – పూర్వ నిర్దేశనం ప్రకారం యంత్రపరికరాల ద్వారా కాంతిమంతం చేయడం సాధ్యమవుతున్నది.

**stage lights** రంగ దీపాలు

The different types of lights that are to lit the stage during a production.

రంగ దీపనానికి అనువైన అనేక రంగదీపాలు. ఇందులో చాలా రకాలున్నాయి. ముఖ్యమైనవి – గురి దీపాలు (spots), బరిదీపాలు (flood lights), పాదదీపాలు (foot lights). అందులో కూడా చాలా రకాల దీపాలు యిప్పుడు లభ్యమవుతున్నాయి.

**stage machinery** రంగ యంత్ర పరికరాలు

The use of mechanical devices to create spectacular effects in the theatre goes back to antiquity. Stage machinery of the Greek theatre was minimal, but the Romans are known to have employed various devices. Modern stage machinery goes back to Italy and the Renaissance when the first permanent indoor theatre buildings were erected. In the 19th century the stage became increasingly mechanized: an elaborate grid above the stage allows scenery to be lifted and lowered *(flown)* by ropes and pulleys. In many theatres the whole stage can be moved sideways or lowered hydraulically so that whole sets can be moved into view in an instant. But modern trends towards theatre-in-the round and away from the proscenium arch, which is an essential element in the creation of illusion by separating the spectator from the magic world of the stage behind its picture frame, may well result in a reduction in the importance of stage machinery.

రంగస్థలం మీద కనులు మిరుమిట్లు కొలిపే అద్భుత సన్నివేశాలను యంత్ర పరికరాల ద్వారా సాధించడం పురాతన కాలం నుంచి అమలులో ఉంది. గ్రీకుల కాలంలో పైనుంచి దిగే యంత్రాలు, మనుష్యులను రంగస్థలం మీదకు లాగుకొని వచ్చే యంత్రాలు ఉండేవి. రోమన్ల కాలంలో యిటువంటి పరికరాల వాడకం యింకా విస్తృతం అయింది. ఆధునిక రంగయంత్రాలను పునరుత్థాన కాలంలోనే ఇటలీ ప్రవేశపెట్టింది. బ్రామంటే, పెరూజీలు త్వరత్వరగా దృశ్యాలను మార్చే పద్ధతులను ప్రవేశపెట్టారు. తెలారి ప్రిజమ్‌ల పేరుతో మూడు పక్కలా దృశ్యచిత్రాలున్న చట్రాలను (ప్రిజమ్స్) ప్రవేశపెట్టాడు. 15వ శతాబ్ది మధ్యకాలానికే ఆకాశంలో ఎగిరే దేవతలు, దేవతల రాకకోసం విచ్చిపోయిన మేఘపంక్తులు – ఇవన్నీ యంత్ర సహాయంతో ప్రదర్శించడం ప్రారంభం అయింది. 17వ శతాబ్దం మొదట మొకోమొటోరెల్లి గొప్ప దృశ్య పరికల్పికుడుగా పేరుపొంది త్వరితగతిని మారే పక్క చట్రాల ద్వారా రంగాల మార్పిడిని వేగవంతం చేశాడు. 19వ శతాబ్దంలో ఈ యాంత్రిక ప్రయోజనాలు యింకా ఎక్కువై దృశ్యచిత్రాలను కనురెప్పపాటులో పై రంగవసారాలోకి తీసుకెళ్ళడానికి, క్రిందకు దించడానికి వీలైంది. తాళ్లు, గొలుసులు, హైడ్రాలిక్ పరికరాల వల్ల ఇది సాధ్యమయింది. 1896లో మ్యూనిక్‌లో ప్రారంభమైన భ్రమణ రంగస్థలం (రివాల్వింగ్ స్టేజ్) వలన దృశ్యాల మార్పు అతి త్వరితగతిని చేయడానికి సాధ్యమైంది. అయితే పట–చట్ర రంగస్థలం నుంచి బయటకు వచ్చి ఎరీనా రంగస్థలం, వేదికా రంగస్థలాలవైపుకు నాటక సంస్థలు మొగ్గు చూపడంతో రంగస్థలం మీద యంత్ర పరికరాల అవసరం, వాటిని ఉపయోగించడం తక్కువ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

**stage management** రంగస్థల నిర్వహణ

See ***stage manager.***

**stage manager** రంగ నిర్వాహకుడు/రంగస్థల నిర్వాహకుడు

The person incharge of coordinating all the physical, non-creative aspects of staging a production. Among his several duties, the first one is to set the stage according to the requirements of the director and the designer. He then realizes these requirements with the help of the stage crew. He is also responsible to draw up a *plot sheet* listing the properties required scene-wise, makeup and costume needs of the actors. The stage manager draws the time schedules of rehearsals on the advice of the director and informs the actors accordingly. He also co-ordinates with the lighting and scenic designers and is responsible for arranging the technical rehearsals. He is responsible for keeping order backstage during the performances, ensuring that every technical need is met on time. He alerts the actors before and during the performance to ensure their timely entrances. He prepares the *prompt book* and assigns the work of prompting to prompters. The role of the stage manager was established in England and the west during the second half of the 19th c., even before the role of the director was specifically defined in early 20th c.

నాటక ప్రదర్శనలో నేపథ్యంలో జరగవలసిన అన్ని పనులకు బాధ్యుడు రంగస్థల నిర్వాహకుడు. పూర్వాభ్యాసాలకు సమయాన్ని నిర్ధారించే కాలపట్టికను తయారుచేసి నడిపించడం, జ్ఞాపన ప్రతిని తయారుచేసి దర్శకునికి అందుబాటులో ఉంచడం, అభ్యాస నటులచేత పూర్వాభ్యాసాలు చేయించడం, రంగపరికరాల, దుస్తుల సిబ్బందితో ఆయా అవసరమైన వస్తువులను తయారుచేయించి అందుబాటులో వుంచడం, దర్శకుని ఆదేశం మేరకు నటీనటుల, సాంకేతికవర్గాల సమన్వయంతో నాటకాన్ని ప్రదర్శనకు సిద్ధం చేయడం, ఆయన పని. నాటక ప్రదర్శనకు అందరినీ సమాయత్తం చేయడమూ ఆయన బాధ్యతే! నటీనటులకు ప్రదర్శన సమయాన్ని గురించి హెచ్చరికలు చేస్తూ తయారుగా ఉంచడం, సాంకేతిజ్ఞులకు హెచ్చరికలు చేయడం, దీపన దృశ్యచిత్ర సిబ్బందికి "అందింపు సూచనలను" యిస్తూ నాటకాన్ని క్రమబద్ధంగా నడిపించడం అతని పని. నాటకాన్ని నేపథ్యం నుంచి నడిపించే ప్రధాన కార్యకర్త రంగస్థల నిర్వాహకుడు. నాటక ప్రదర్శన సమయంలో నటుల రంగస్థల అవసరాలను గుర్తించడం, సరైన సమయంలో వస్తు పరికరాలను, దుస్తులను అందించడం అతని బాధ్యతలలో ఒకటి. 19వ శతాబ్దంలో ప్రారంభమైన యీ రంగస్థల కార్యనిర్వహణ నిజానికి దర్శకుని కన్న ముందుగానే స్థిరీకరించపడి అమలుచేయబడిన బాధ్యత.

## stage movements — రంగ చలనాలు / రంగస్థల గతిచలనాలు

The movements of an actor across the stage, rather than his action while excecuting a body movement or a piece of stage business. Movement on the stage by actors is motivated by two important reasons; one, it keeps up the interest of the audience and tells them about the relationships among the characters; and two, it interprets the text in so far as the characterization is concerned. Movements by actors are always described from the point of view of someone looking from the stage towards the auditorium, which means that they are indicated from the actors' point of view and not from the spectators' point of view. Therefore when an actor moves 'stage left', the spectator sees him moving left to right. The primary movements on the stage are labelled *upstage* and *downstage*; *stage left* and *stage right*. For purposes of stage movemnt and composition, the stage is divided into 9 areas. (See ***stage geography).*** There are no steadfast rules in stage movement, though there are largely accepted conventions of stage behaviour and are often left to the suggestions of the playwright and instructions of the director.

రంగస్థల గతిచలనాలు. ఈ గతి చలనాల ప్రేరణకు రెండు కారణాలు ముఖ్యం. మొదటిది, రంగస్థలం మీద కదిలే నటీనటులు తమ పరస్పర సంబంధాలను గతి చలనాల ద్వారా నిర్వచించడం వల్ల అవి నాటకానురక్తిని పెంచుతాయి. రెండవది, ఈ పరస్పర సంబంధాలు పాత్రల భావోద్వేగాలను సూచించడం ద్వారా నాటక లక్ష్యాన్ని నిర్వచిస్తూపోతాయి. ఈ గతిచలనాలను ప్రేక్షకుడి దృష్టి నుంచి కాక నటుల దృష్టి నుంచి వివరించడం జరుగుతుంది. అంటే 'రంగస్థలం ఎడమవైపుకు నడు' అని దర్శకుడు నిర్దేశిస్తే ఆ గతిచలనం ప్రేక్షకుల దృష్టితో వారి ఎడమకు కాకుండా, నటుల ఎడమవైపుకు (అంటే ప్రేక్షకుల కుడివైపుకు) నడవమని అర్థం. ఊర్ధ్వ, అధో రంగాలు, దక్షిణ వామరంగాలు అన్న ప్రధానమైన కక్ష్యని భాగాలను దృష్టిలో ఉంచుకొని దర్శకుడు ఈ గతి చలనాలను నిర్దేశిస్తాడు. అలాగే ప్రవేశ నిష్క్రమణాలు కూడా. గతిచలనాల రీతి రివాజులను గురించి శాస్త్రీయమైన నియమాలు లేకపోయినా కూర్చోవడం, రంగస్థలం మీద నిర్దేశించిన ప్రదేశానికి నడవడం మొదలైనవి సహజసిద్ధంగా ఉండే కొన్ని గతి చలనాలు.

## stage picture — రంగ చిత్రం

The view of the stage presented to the audience at any given moment, with the actors in their positions relative to one another; also frequently meant to include the arrangements of lights, the scenery and so on at such a moment.

నాటకం జరుగుతున్న ఏ సమయంలోనైనా ప్రేక్షకులకు రంగస్థలం మీద కనిపించే సమగ్ర దృశ్య చిత్రం. ప్రేక్షకులు చూచే నటీనటుల రంగస్థల దృశ్యం, అమరిక వారి పరస్పర సంబంధాలను తెలిపేవిధంగా రూపొందించిన కదలికలు, వారిని తగినంత వెలుగునీడలలో చూపే దీపనం, నాటకానికి తగిన దృశ్యబంధ నేపథ్యం మొదలైనవాని అన్నింటి సంయోజక చిత్రం.

**stage pocket** రంగమాళిగ

See **floor pocket.**

**stage presence** రంగ స్ఫూర్తి

An actor's ability to impress and interest the audience when he is on the stage.

తాను రంగస్థలం మీద ఉన్నపుడు ఒక నటుడు ప్రేక్షకుల ఉత్సుకతను పెంపొందించి తన నటనతో వారిమీద చెరగని ముద్ర వేయడం.

**stage props** రంగ సామగ్రి

See ***props.***

**stage right** దక్షిణ పార్శ్వ రంగస్థలం

The actor's right when facing the audience.

రంగస్థలం మీద నటులకు కుడివైపు.

**stage wait** రంగప్రతీక్ష

An unexpected delay in the play's action caused by an actor's forgetting his lines, and misplaced property, a late entrance by a member of the company, etc.

రంగస్థలం మీద నటుడు తన మాటల్ని మరచిపోతేనో, ఉండవలసిన చోట ఒక రంగపరికరం కనిపించకపోతేనో, ఒక నటుడు రావలసిన సమయానికి ఆలస్యంగా రంగప్రవేశం చేయడమో – జరిగినప్పుడు మిగిలిన నటులంతా ఆగిపోవడం.

**stage whisper** రంగరహస్యం

In acting, a loud whishper, a soft-spoken utterance, audible to the audience but imagined to go unheard by the other characters.

రంగస్థలం మీద ఒక నటుడు మరొక నటుడికి చెప్పే రహస్యం. రహస్యమే అయినా అది ప్రేక్షకులందరికీ వినబడాలి కనుక అది తగినంత గట్టిగానూ చెప్పాలి. రహస్యంగానూ అనిపించాలి. ఇది పురాతన కాలం నుంచి వస్తున్న ఒక నాటక సంప్రదాయం.

**stall** ప్రత్యేక ఆసనపంక్తి

In British terminology, a seat (or seats) commonly with arm-rests, in a theatre auditorium. Now, the reserved seats in an auditorium between the stage and the pit.

బ్రిటీష్ పరిభాషలో "చేతులున్న కుర్చీలు". ఇప్పుడు మాత్రం కొందరికి ప్రత్యేకించిన సీటు లేదా సీట్లు – అనే అర్థంలో వాడతారు. దీనిని అమెరికన్ పరిభాషలో "ఆర్కెస్ట్రా సీట్" అంటారు.

**stand by** "సిద్ధంకండి"

A term meaning to be ready to perform an act as soon as the cue comes. A stage crew stands by to strike a set. An actor stands by to take a curtain call. The term is also used for an actor who, though not performing, covers an important role and is ready to perform the part in the event of an emergency.

సూచన రాగానే "చెప్పిన పని చేయడానికి సిద్ధంగా ఉండండి" అనే హెచ్చరిక. సూచన మేరకు రంగసిబ్బంది దృశ్యబంధాలను తొలగించాలి. నటుడు రంగప్రవేశం చేయాలి. అత్యవసర పరిస్థితిలో ఒక నటుడు ఆ పాత్ర వేయడానికి తయారుగా ఉండాలి. ఈవిధంగా నటీనటులకు, అభ్యాస నటులకు, సాంకేతిక బృందానికి ఇచ్చే హెచ్చరిక.

**Stanislavsky System** స్టాన్‌స్లావ్‌స్కీ నట సిద్ధాంతం

See ***the Method .***

**star** జనాకర్షక నటుడు, నట నక్షత్రం

An actor of exceptional popularity and drawing power. The star system is a creation of the Broadway stage and the Hollywood film industry. With its emphasis on the personality of the star actor, which is elaborately built up by mass publicity, the system tends to force an actor into a very circumscribed range of roles which correspond exactly to his 'image' and thus reduce his skill as an actor. The public comes to see the actor rather than the play or the character he portrays.

ప్రఖ్యాతిపొంది ప్రేక్షకుల అశేష ఆదరం పొందిన నటుడు. పాశ్చాత్య దేశాలలో ఈ 'విఖ్యాత నట'– బిరుదు బ్రాడ్వే నాటకరంగం, హాలీవుడ్ సినిమారంగాల పుణ్యమే! విఖ్యాత నటుని వ్యక్తిత్వం మీద ఆధారపడి వుండే ఈ ప్రత్యేక గౌరవం సామాన్య ప్రజానీకంలో ఆ నటుడు జాగ్రత్తగా పెంపొందించుకొన్న ప్రచార ప్రభావం వల్ల ఏర్పడుతుంది. ఈ గుర్తింపు వలన నటుడు ధరించే పాత్రలు అతని నిత్యజీవిత వ్యక్తిత్వానికి తగినవిధంగా ఉండడం వలన అతడు ధరించే పాత్రలన్నీ మూసపోసినట్లు వుండి నటన కన్న నటుడి ప్రజాభావనా స్ఫూర్తికి అద్దం పడతాయి. ప్రేక్షకులు నటుడిని, అతనిని గురించిన తమ భావనను చూడడానికి వస్తారు కాని అతడు ధరించే పాత్రను చూడడానికి కాదు.

**star turn** నటాకర్షక (అవ) లక్షణాలు

The drawing of undue attention by an actor to himself or herself. A star turn may involve making faces, raising voice volume, crossing on another actor's line, using unnecessary stage business, avoiding eye contact during an exchange of dialogue or not reacting properly to another actor's lines.

ఒక నటుడు ప్రేక్షకుల నుంచి అవసరమైనదానికన్న ఎక్కువ ఆకర్షణ పొందాలని చేసే ప్రయత్నం. నటాకర్షణలో మొహం వికృతంగా పెట్టడం, గొంతు పెద్దది చేసి మాట్లాడడం, మరొక నటుడి సంభాషణల మధ్య గతిచలనానికి పూనుకోవడం, మరొక నటుడు మాట్లాడుతూ ఉండగా అనవసరమైన రంగవ్యాపారానికి ఉద్యమించడం, ఎదుటి నటుడి మాటలకు ప్రతిస్పందన చూపకపోవడం – వంటి ఎన్నో అవలక్షణాలు చేరి వుంటాయి.

**state theatre** రాజ్యనాటక సంస్థ, ప్రభుత్వ నాటక సంస్థ

Theatres owned and subsidized by the State. In Germany and in many other West European countries there are still several State-owned theatres. In Eastern Europe all theatres are State-owned.

ప్రభుత్వ అజమాయిషీలో నడిచే నాటకసంస్థ. జర్మనీలో విల్‌హెల్‌మినా ప్రభుత్వ హయాంలోని రాజ్య నాటక సంస్థలన్నీ 1918లో జర్మనీ ప్రజాస్వామ్య దేశం అయినప్పుడు ప్రభుత్వ నాటకసంస్థలుగా మార్చబడ్డాయి. ఇప్పటికీ జర్మనీలోని ప్రాంతీయ నాటకసంస్థలు రాజ్యనాటక సంస్థలు (స్టేట్ థియేటర్స్) గానే పిలవబడుతున్నాయి. స్కాండినేవియా వంటి పశ్చిమ యూరప్ దేశాలలో ప్రభుత్వ నాటకసంస్థలు పనిచేస్తున్నాయి. తూర్పు యూరప్ దేశాలలోని అన్ని నాటకసంస్థలు ప్రభుత్వ సంస్థలే!

**static characters** నిశ్చల పాత్రలు, చలనరహిత పాత్రలు

Those who remain the same throughout the play. Often they are not major forces in the action but serve to fill out a cast or they are static because of unrepentent evil or unswerving good.

నాటకం ఆసాంతం మార్పు లేకుండా అలాగే వుండిపోయే పాత్రలు. ఈ పాత్రలు నాటక కార్యనిర్వహణకు ప్రధాన పాత్రలు కావు. కాని నాటకావసరాలకు ఉపయోగపడేవి. తమతమ శీల విధానంలో ఎటువంటి మార్పులు లేకుండా నాటక ప్రారంభం నుంచి చివరివరకు దుష్ట పాత్రలుగానో, లేదా మంచి పాత్రలుగానో ఉండిపోయేవారిని గురించి కూడా ఈ పదాన్ని వాడుతారు.

**static drama / play** నిశ్చల నాటకం, స్తబ్ద నాటకం, చలనరహిత నాటకం

A play in which there is no marked change in characters or situations.

పాత్రలలోకాని, సన్నివేశాలలోకాని ఏవిధమైన మార్పు, ఎదుగుదల లేక ప్రేక్షకులలో ఉత్సాహం కలిగించలేని నాటకం.

**stations** రంగవేదికలు

In medieval drama, a series of stages representing different settings of the play.

మధ్యయుగీన నాటకంలో విభిన్న దృశ్యాలకు ప్రాతినిధ్యం వహించే వేరువేరు రంగస్థలాలు.

**steal** దోచు, దొంగిలించు

The process of one actor's impropreity taking away attention from another actor who should have emphasis.

ఒక నటుని అనాలోచిత రంగస్థల చేష్టల వల్ల, ప్రాముఖ్యంలో ఉండవలసిన మరో నటుని ప్రాముఖ్యం తగ్గిపోవడం. మొదటి నటుడు ప్రేక్షకావధానాన్ని రెండవ నటుని దగ్గర నుంచి దోచుకున్నాడనీ, దొంగిలించాడనీ అర్థం.

**stereotype** మూసరూపం

A character based on an assumption that all members of a particular race, creed, class or profession behave in the same way, so that a few devices - an accent, jargon words, a religious article - serve to delineate the character.

ఒక జాతి, వర్గం, వృత్తి మొదలైనవాటికి చెందినవాళ్ళందరు ఒకేవిధంగా ప్రవర్తిస్తారన్న భావంతో చేసే పాత్ర చిత్రణ. అందువల్ల ఆయా వర్గాలకు లేదా వృత్తులకు ఉండేవారికి తగిన మాండలికం, యాస, కొన్ని పడికట్టు పదాలు, కొన్ని హస్తసామగ్రి విశేషాలు – వీటి ద్వారా ఆ పాత్రను ప్రవేశపెట్టడం. ప్రేక్షకులు పాత్రను తేలికగా గుర్తించడానికి వీలైన పాత్రచిత్రణా విధానం.

**stichomythia** ఏకపాద సంభాషణ

In Greek drama a passage of dialogue in which each character has one line of verse to speak, in passages of heated argument.

గ్రీకు నాటకంలో ఒక గీత సంభాషణలోని ఒక్కొక్క పాదాన్ని ఒక్కొక్క పాత్ర చెప్పడం. ఉద్వేగభరితమైన సంవాదం జరిగేటప్పుడు ఇలా ఒక్కొక్కరు ఒక్కొక్క పాదాన్ని చెప్పడం వల్ల ఆ సంవాదంలోని తీవ్రత వ్యక్తం అవుతుంది. రెండు పాదాల చొప్పున చదివితే దానిని ద్విపాద సంభాషణ (distichomythia) అనీ, సగం పాదం చొప్పున చదివితే దానిని అర్ధపాద సంభాషణ (hemistichomythia) అనీ అంటారు.

**stiffeners** బిగింపు కర్రలు

The wooden battens that steady a section of flats. They are nailed and are held in place by hooks designed for the purpose.

కొన్ని చట్రాలను కలిపి బిగించి ఉంచడానికి వాడే కొయ్యదండేలు. అన్నింటికీ కలిపి మేకులు కొట్టడమో లేదా కొక్కాలతో బిగించడమో చేస్తారు.

**Stilbuhne** కళాత్మక నాటకరూపం

Aesthetic counter movement at the turn of the 20th century to the naturalistic theatre; normally an almost empty, single-setting stage controlled by the actors and a few stylized props indicating the time of the action.

20వ శతాబ్దంలో యథార్థ నాటకరంగానికి వ్యతిరేకంగా వచ్చిన సౌందర్యశాస్త్ర ప్రధానమైన నాటకోద్యమం. ఇందులో నటుడు అతని నటనే ప్రధానంగా ఏక దృశ్యబంధ నేపథ్యంలో శైలీకృత పరికరాలతో ప్రదర్శించే నాటకం.

**stile** నిలువుబద్దీ

The vertical members of a flat.

ఒక చట్రంలో బిగించే నిలువుబద్దీలు.

**stock characters** మూస పాత్రలు, నిశ్చలపాత్రలు

Those who represent perticular parsonality types or characteristics of human behaviour. Stock characters appear throughout the history of the theatre and are immediately recognizable. Greek new comedy and Roman comedy provided the original examples such as the intriguer, the parasite, the virgin, the skeptic, the courtesan, and the braggart soldier. Later comedies elaborated these types. Similarly tragedies also contain stock characters, especially in revenge tragedies.

మానవ ప్రకృతిలో ఒక తరహాకు ప్రాతినిధ్యం వహించే పాత్రలు. మానవనైజంలో కొన్ని ప్రధాన లక్షణాలు ఆయా వ్యక్తుల్లో కనిపిస్తాయన్న సిద్ధాంత ప్రాతిపదికగా ఏర్పరచిన విశ్లేషణ. ప్రపంచ నాటక చరిత్ర ప్రారంభం నుంచీ నాటకరంగం మీద కనిపించే ఈ పాత్రలను ప్రేక్షకులు తేలికగా గుర్తు పడతారు. గ్రీకుల నూతన హాస్యనాటకాలు, రోమన్ హాస్యనాటకాలతో ప్రారంభమైంది. ఈ మూసపాత్రల ప్రవేశం. వెనక గోతులు తవ్వేవాళ్ళు, ఒకరిమీద పడి అప్పనంగా తినేవారు, నిరక్షులు, వేశ్యలు, కోతలరాయుళ్లు మొదలైనవారు ఆనాటి నుంచి ఈనాటి దాకా రంగస్థలం మీద కనిపిస్తూనే వుంటారు. కమేడియా ఈ మూసపాత్రలను యింకా విస్తృతంగా ఉపయోగించుకున్నది.

**stock company** స్థావర వృత్తినాటక మండలి

A resident company of actors presenting a series of plays for limited runs. In a true stock company actors are fixed to play certain parts - leading man (e.g., Macbeth), the old man (Sir Peter Teazle in *School for Scandal*), the old woman (Juliet's nurse), the heavy woman (Lady Macbeth), the ingenue, the comedian, etc.

స్థావర నాటక సంస్థ. ఒక్కొక్క ప్రదేశంలో కొన్ని నాటకాల కొద్ది ప్రదర్శనలను యిస్తూ సంచారం చేసే వృత్తి నాటకసంస్థ. పాత్రల స్వరూప, స్వభావ, వయసులను బట్టి నటీనటులను ఎన్నుకొని వారిచేత నాటకాలు వేయించే పద్ధతి. ప్రధాన నటుడు (ఉదా॥ మాక్‌బెత్), వృద్ధనటుడు (స్కూల్ ఫర్ స్కాండర్‌లో సర్ పీటర్ టీజర్), వృద్ధనటి (జూలియట్ నర్సు), బరువైన స్త్రీ పాత్ర (లేడీ మాక్‌బెత్), యువనటి, హాస్యగాడు మొదలైన పాత్రలను బట్టి నటులను ఎన్నుకుంటారు.

**stock response** మూస స్పందన

A conventional audience response to stock characters and situations; sympathy for the separated lovers, disgust at the villain, amusement at the wily servant.

మూసనటులకు, మూస సన్నివేశాలకు మామూలు ప్రేక్షకులు యిచ్చే స్పందన. విడిపోయిన ప్రేమికుల యెడ సానుభూతి; ప్రతినాయకుడంటే అసహనం; టక్కరి పనులు చేసే హాస్యగాడంటే ఆనందం.

**stock situation** మూస సన్నివేశం

A situation recurring frequently in drama : mistaken identity, rags-to-riches, boy meets girl. Although stock situations evoke stock responses, they also provide the audience a sense of comfortable familiarily.

నాటకాలలో తరుచు వచ్చే సన్నివేశం. ఒకరిని చూచి మరొకరని పొరబడడం, పరమ దరిద్రుడు అత్యంత భాగ్యవంతుడు కావడం, అమ్మాయి అబ్బాయి చూడగానే ప్రేమలోపడడం వంటివి. మూససన్నివేశాలు మూసస్పందనను కలగజేస్తాయన్నది నిజమే అయినా, వాటివల్ల మనకు ఆ సన్నివేశం సుపరిచితమై ఆహ్లాదాన్ని కలగచేస్తుంది.

**storm troops** విప్లవ నాటక సంస్థలు

Travelling companies of actors (called variously shock troops, flying brigades, agit brigades) which sprang up in Russia directly after the Revolution and were designed to carry the Soviet message to the peasants. At first they performed in railroad stations, later in political clubs.

రష్యా విప్లవం తరువాత రష్యా అంతటా బయలుదేరిన నాటక సంస్థలు – విప్లవ సందేశాన్ని సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచడానికి రోడ్ల కూడళ్ళలో, రైలు స్టేషన్లలో సందేశంతో కూడిన నాటకాలు ప్రదర్శించిన సంఘాలు.

**straight make-up** సాధారణ వేష రచన

Normal, natural, not eccentric, requiring no special emphasis on characterization in make-up.

ప్రత్యేక పాత్రలకు చేసే విశేష వేష రచన కాకుండా ప్రకృతిసహజంగా చేసే సాధారణ వేషరచన.

**straight part** సమతలపాత్ర

A part in which the actor is playing very close to his own age, type, temparament.

ఒక నటుడు తన వయసుకు, తన జీవనపద్ధతులకు, అంతస్తుకు దగ్గరగా ఉండే పాత్రను ధరించడం.

**straight movement** సమగతి విన్యాసం

There are two general movements on the stage; stright movement and curved movement. The stright movment attacks the target opponent directly. The movement is used for a direct attack.

రంగస్థలం మీద ఒక చోటనుంచి మరొక చోటికి నడవడంలో రెండు రకాల గతి విన్యాసాలుంటాయి – సమగతి విన్యాసం, విషమ / వక్ర గతి విన్యాసం. సమగతి విన్యాసం నేరుగా ఏ పాత్రతో మాట్లాడాలో ఆ పాత్రకు అభిముఖంగా ఒకే రేఖ వెంబడి నడవడం. ఇందులో సంఘర్షణలను నేరుగా పటిష్టంగా చూపడం జరుగుతుంది.

**Stratford** స్ట్రాట్‌ఫర్డ్

Straford upon - Avon, the birth place, of Shakespeare has gained international reputation because of its world - renowned annual theatre festival since 1879. Shakespearean festivals in towns named Stratford have multiplied from the original English festival since that time. That year marked the beginning of the annual festival, though Stratford had on several previous occasions been the scene of special Shakespeare celebrations. The festival has been continued ever since.

షేక్స్‌పియర్ పుట్టిన ఊరు. ఆయన పేరుమీద 1879నుంచి ప్రతి ఏటా ఉత్సవాలు జరుగుతున్నాయి. స్ట్రాట్‌ఫర్డ్ అనే పేరువున్న ఇతర ప్రదేశాలలో కూడా షేక్స్‌పియర్ ఉత్సవాలు జరుగుతున్నాయి. కెనడాలోని స్ట్రాట్‌ఫర్డ్, ఆంటోరియోలో టైరాన్ గత్రీ అనే ప్రఖ్యాత దర్శకుడి ఆధ్వర్యంలో షేక్స్‌పియర్ నాటకోత్సవాలు ప్రారంభం అయ్యాయి. అలాగే అమెరికాలో స్ట్రాట్‌ఫర్డ్ (కనెక్టికట్) లో కూడా ఈ నాటకోత్సవాలు జరుగుతున్నాయి. షేక్స్‌పియర్ పుట్టిన స్ట్రాట్‌ఫర్డ్‌లో ఆయన పేరున ఈనాటికీ జరుగుతున్న వార్షిక నాటకోత్సవాలకు ప్రపంచవ్యాప్తంగా స్పందన ఉంది.

**street theatre** వీధి నాటకరంగం

A generic term which includes a number of groups who perform in the open and attempt to relate to the needs of a specific community or neighborhood. Many such groups sprang up in the 1950s, partly as a response to social unrest and partly because there was a need for a theatre which could express the specific concerns of minority and ethnic neighbourhoods.

ప్రత్యేక జనసముదాయానికి లేదా జనసమూహానికి అవసరమైన కథావస్తువును స్వీకరించి ఆరుబయలు ప్రదర్శనలిచ్చే అన్ని నాటకసంస్థలకు వాడే సామాన్యపదం. 1950లలో ప్రారంభమైన ఈ నాటకోద్యమం సాంఘిక అసంతృప్తిని బయలుపరచడానికి ఆయుధంగా వాడబడుతున్నది. అల్పసంఖ్యాక వర్గాల పీడిత ప్రజల, ఇతర అణగత్రొక్కబడుతున్న బడుగువర్గాల సమస్యల్ని చిత్రించడానికి, దానిని ప్రజలకు తెలియచెప్పడానికి ఉపయోగిస్తున్న సాధనం.

**strike** తొలగించు

To remove setting, furniture or props from the stage. “To strike a set” means to take it off from the stage.
వేసిన దృశ్యబంధాన్నికాని, రంగపరికరాలనుకాని, సామాన్లనుకాని రంగస్థలం మీద నుంచి తీసివేయడం.

**strikings** కొట్టివేతలు

Textual omissions in a production either for reasons of staging or for conceptual purposes.
నాటక పాఠ్యంలో అనవసరమైన భాగాలను తొలిగించడం. ఇది నాటక ప్రదర్శనా సౌలభ్యం కొరకు కావచ్చు, దర్శకుని భావనాత్మకమైన సిద్ధాంతాల నిర్ధారణ కొరకు కావచ్చు.

**strip light** దీపవరుస, బిగించిన చెక్క

Any type of lighting instrument in which several lamps are set in a metal trough. Usually applied to low wattage lamps used to light backings or illumination at the base of a cyclorama or sky drop (horizon strips).
ఒకే దీపపరికరంలో దీప సమూహాన్ని ఉంచడం. మామూలుగా తక్కువ కాంతిగల దీపాలతో దృశ్యబంధాల కింది భాగాన్ని కాని, సైక్లోరమాను గాని దీపనం చేసే దీపాలు.

**strobe** స్ట్రోబ్

Short for ***strobelight,*** for which see below.

**strobelight** స్ట్రోబ్ లైట్

A special lighting instrument producing intense pulsating light used for slow-motion effects and psychecdelic lighting. The rate of flashes can be controlled.
అతిమెల్లగా సాగే రంగస్థల కదలికల తీవ్రతని, సంఘర్షణని, నాటకీయతని చూపడానికి ఉపయోగించే ప్రత్యేక దీపపరికరం. ఈ దీపం మెరుపులా ఆగి వెలుగుతూ వుంటుంది.

**strolling players** సంచార నటులు, జంగమ నటులు

Actors who travel in a group from town to town to give performances of a play or of the plays in their repertory. The earliest known groups of this kind were the mimes of ancient Greece. During the Middle Ages, they were to be found throughout Europe, in spite of edicts outlawing all theatrical performances, acting in villages, country crossroads and at fairs.
ఊరూరా తిరిగి నాటకాలు ప్రదర్శించే నటబృందాలు. ఒక నాటకాన్నో లేదా నాటకచక్రాన్నో ప్రదర్శించే సంచారనటులకు తొలి ఉదాహరణ గ్రీకుల మైమ్ నాటకబృందాలు. మధ్యయుగంలో యూరప్ అంతటా విస్తరించి ఉన్న ఈ సంచార నటబృందాలు ముఖ్యంగా పల్లెటూళ్ళలో నాటకాలు వేసేవారు; నాటక ప్రదర్శనలను నిషేధించిన మధ్యయుగంలో గ్రామీణ ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే జంగమ నటబృందాలు.

**strong curtain** ఘాటుతెర, గట్టి ముగింపు

An act that ends with a dramatically powerful line or action, used to arouse suspense or excitement for the act to follow.
ఉత్కంఠను, ఉద్రిక్తతను పెంచుతూ నాటకంలో తరువాత ఏం జరుగుతుందో అనే అనిశ్చిత సంభ్రమాన్ని ప్రేక్షకులలో కలుగచేసే విధంగా ఒక రంగాన్నికాని, అంకాన్నికాని ముగించడం. అంకాంతాన చెప్పే మాటగాని, చేసే చేష్టగాని నాటకీయంగా శక్తిమంతమైతే ఆ వెంటనే పడే తెరకు ఈ మాటను వాడతారు.

**structure** నిర్మాణం, నిర్మాణ విధానం

Short for ***dramatic structure***.

**studio theatre** శిక్షణాలయ నాటకశాల

A small theatre, usually seating not more than fifty, used for workshop productions, experimental plays or rehearsal when the main stage is not available.

శిక్షణా శిబిరాలలో తయారైన నాటకాలను ప్రదర్శించడానికి కొద్దిమంది ప్రేక్షకులు పట్టే ప్రయోగ నాటకశాల. పూర్వాభ్యాసాలకు విద్యార్థి నటుల నాటకాలకు ఇది వేదిక.

**strum and drang** స్ట్రూమ్ అండ్ డ్రాంగ్, సంచలన–సంకరణ ఉద్యమం

Literally, storm and stress. German literary movement in the last quarter of the 18th century. It began in the drama that took its name from Klinger's play *Strum and Drang* (1776). Generally a revolt against neo-classicism and a movement toward greater freedom and passion in art.

ఈ జర్మన్ పదానికి సంచలన (storm), సంకరణ (stress) ఉద్యమమని పేరు. 18వ శతాబ్దంలో క్లింగర్ అనే జర్మన్ రచయిత రాసిన strum and drang అనే నాటకాన్ని బట్టి ఆ పద్ధతిలో రాసిన నాటకాలను ఈ పేరుతో పిలిచేవారు. నూత్న సాంప్రదాయిక (neo-classical) నాటకాల మీద తిరుగుబాటుగా బయలుదేరిన ఈ నాటకవాదం రచయితకు స్వేచ్ఛ ఉండాలని, రచయితలు తాము నాటకీకరించే వస్తువుతో మమేకం అయిపోవాలని నిర్దేశిస్తుంది.

**style** శైలి, రీతి, వృత్తి

The over-all atmosphere of the production.The style of a playwright is shown in the choices he makes: kinds of characters, time periods, settings, language, use of themes. The style of the director is seen in the kind of setting, lighting patterns and the 'feel' of the play in its performance.

నాటకంలోని అన్ని అంశాలకు వర్తించే పదం. నాటకంలో నాటక రచయిత అనుసరించే శైలి – పాత్రలు, సంఘటనలు, జరిగిన కాలం, నాటకంలో సూచింపబడే దృశ్యబంధాలు, వాడే భాష, తీసుకున్న కథ – వీటిని బట్టి ఉంటుంది. దర్శకుని శైలి అనగానే ప్రదర్శనలో ఆయన ఎంచుకున్న నటనా విధానం, దీపన విధానం, దృశ్యబంధాల నిర్మాణ పద్ధతి, ఆహార్యం వంటి అన్ని ప్రదర్శనా విషయాలకు వర్తిస్తుంది. ఇందులో ఒకదానితో ఒకటి సయోధ్య సాధిస్తేనే ఫలానా నాటకం ఫలానా శైలిలో ప్రదర్శించబడ్డదని అంటాం.

**stylization** శైలీకరణ, నాట్యధర్మి

The presentation of dramatic material, settings, costumes, speech, etc. in such a way that it deliberately follows a non-realistic method. In acting it refers to a manner of speech or movements which exaggerates normal speech or behaviour.

వాస్తవికతకు విరుద్ధంగా నాటకంలోని వివిధాంశాలను చూపెట్టడం. దృశ్యనిర్మాణంలో, ఆహార్య వేషభూషల్లో, వాచిక విధానంలో వాస్తవికేతర ప్రదర్శన నటనా విధానాలను అనుసరించడం. నటనలో అతిశయ భాషణం, విస్తృత హస్తచాలనం మొదలైన అంశాలలో ఈ విధానం వ్యక్తమవుతుంది.

**stylized acting** శైలీకృత అభినయం, వాస్తవికేతర శైలీబద్ధ అభినయం

See ***stylization.***

**stylized play** శైలీకృత నాటకం, వాస్తవికేతర శైలీబద్ధ నాటకం

See ***stylization***.

**stylized production** శైలీకృత ప్రయోగం, వాస్తవికేతర ప్రయోగం

Any production which is non realistic and is based on a specific non-illusionistic style.

దర్శకుడు ఒకానొక అతిశయ శైలీ విధానం ఒక నాటక ప్రదర్శనకు అనువైనదని ఊహించి, ఆ విధంగా ప్రదర్శించడం.

**subject** కథావస్తువు

Part of the play's master thought, which is subdivided into subject and theme. The subject is a very short (preferably one-word) description of what the play is about.

నాటకంలో ఉండాలని అరిస్టాటిల్ చెప్పిన ఆరు అంశాలలో theme ఒకటి. దానికి పర్యాయపదం ఇది. మామూలుగా నాటకం దేనిని గురించో వివరించే సంక్షిప్త ఏకవాక్య నిరూపణ.

**subordinate** చిల్లర వేషాలు, అప్రధాన పాత్రలు

Unimportant characters in a play which are used for group effect.

అప్రధాన పాత్రలు. నాటకంలో సామూహిక దృశ్యాలకు అవసరమైన చిల్లరవేషాలు; వేషధారులు.

**sub-plot** ప్రాసంగికేతివృత్తం, ఉపకథ, ఉప ఇతివృత్తం

Short for *subordinate plot.* A second plot subsidiary to the main one in a play. It may parallel and comment on the main plot (as is in Shakespeare's T*welfth Night* and *King Lear*), or it may help the main plot as in Arthur Pinero's *Trelawny of the Wells.*

నాటకంలో ప్రధాన ఇతివృత్తానికి దోహదకారిగా నడిచే మరో కథ. ఒక్కొక్కప్పుడు కేవలం వినోదార్థమే ప్రవేశపెట్టబడినా (ఉదా: ఆర్థర్ పినరో రాసిన "ట్రెలాని ఆఫ్ ది వెల్స్) సాధారణంగా ప్రధాన కథకు పూరకంగానో (కింగ్ లియర్), సమాంతరంగానో, తులనాత్మకంగానో (ట్వెల్ఫ్త్ నైట్) ఉంటుంది ఉప ఇతివృత్తం.

**subtext / sub text** అంతరార్థం, అంతర్గత పాఠ్యం, నిగూఢపాఠ్యం

The meaning underneath the existing lines; what the character feels or believes that is not spoken directly in the dialogue; the character's intention perhaps disguised by the lines. The lines are the text, the underlying meaning is the sub-text; An approach to characterization based on subjectivity.

నాటక పాఠ్యంలో సంభాషణల వెనక ఉండే అంతరార్థం; సంభాషణలలో కనిపించని పాత్ర అంతర్గత నమ్మకాలు, భావనలు, ఉద్వేగాలు. సంభాషణలలో నేరుగా కనిపించక నిగూఢంగా ఉండే పాత్ర స్వరూప స్వభావ చిత్రణకు యీ అంతర్గత పాఠ్యమే ముఖ్య సూచిక; ఆత్మాశ్రయత ఆధారంగా పాత్ర చిత్రణ చేసే పద్ధతి.

**suggestivism** వ్యంజన వాదం

A production technique; the setting is suggested by use of highly simplified realism.

నాటక ప్రదర్శనా శైలి; దృశ్య బంధాలను ప్రతీకాత్మకంగా సూచనా మాత్రంగా ప్రదర్శించే నాటక ప్రయోగం; దీనిని 'సరళీకృత వాస్తవిక వాదం' అనవచ్చు.

**summer stock** వేసవి సంచార నాటకమండలి

A stock company that operates only during the summer time. Some of them are connected to universities and some others are professional.

వేసవిలో మాత్రమే పనిచేసే సంచార వృత్తినాటక సమాజం. ఈ సమాజాలలో కొన్ని స్థావర వృత్తి నాటక సమాజాలకు

అనుబంధంగాను, మరికొన్ని విశ్వవిద్యాలయ నాటకశాఖలకు అనుబంధంగాను ఉండి వేసవికాలంలో దేశమంతా ప్రయాణిస్తూ నాటకాలు ప్రదర్శిస్తాయి.

**sunday** ముడి

A knot used to bind several lines together to lift scenery.

ప్రతి దృశ్యచిత్ర సమూహానికి కట్టిన తాళ్ళనన్నింటిని కలిపి అన్ని దృశ్యచిత్రాలను ఒకేసారి పైనున్న రంగవసారాలోకి లాగడానికి వాటినన్నింటిని కలిపి కట్టే ముడి.

**sunken stage** భూగారం

A part of the floor of the stage can be raised or lowered by equipment hidden under the stage; favourite historical effect for the appearance of ghosts and devils.

రంగస్థలంలో కిందనున్న యంత్ర సహాయంతో పైకి రావడానికి గాని, కిందికి పోవడానికి గాని వీలైన భాగం. దేవుళ్ళు, దయ్యాలు, భూతాలు అకస్మాత్తుగా రంగస్థలం మీద ప్రత్యక్ష్యం కావడం, అదృశ్యం కావడం వంటివి ఈ దిగుడు రంగభాగం ద్వారా జరుగుతాయి.

**super (s)** గుంపు, అవాచిక పాత్రలు

Short for ***supernumeraries,*** for which see below.

**super marionette** అతిబల పుత్తలిక

See ***uber-marionette***.

**supernumeraries** గుంపు, అవాచిక పాత్రలు, చిల్లర నటులు

Characters without lines; non-speaking actors, not specifically mentioned in the text; in theatrical short-hand, **supers**.

నాటకంలో సంభాషణలు లేని పాత్రలు. నాటక పాఠ్యంలో చెప్పకపోయినా దర్శకుడు వాతావరణం కోసం ప్రవేశపెట్టే గుంపు. ఈ విధంగా మాటలు లేని పాత్రల్ని ప్రవేశపెట్టి నాటక వాతావరణాన్ని సృష్టించినవాడు ఆధునిక దర్శక పితామహుడు డ్యూక్ ఆఫ్ సెయింట్ మెయినింజన్ (Duke of St. Meiningen).

**superobjective** ప్రధాన లక్ష్యం

The character's motivating drive from the first entrance (actually, even before the first entrance) to final exit. Similar to ***spine.***

పాత్ర ప్రథమ ప్రవేశం నుంచి అంతిమ నిర్గమనం దాకా పాత్ర మాట్లాడే మాటలకు, చేసే చేతలకు ప్రేరకమై నిలిచి ఆ పాత్రను ముందుకు నడిపించే లక్ష్యం. దీనినే Spine అంటారు.

**supporting role** ఆనుషంగిక పాత్ర

A role which is not the star role but important enough to be named.

ప్రధాన పాత్ర (ల)కు సహాయకారిగా ఉండే పాత్ర.

**surprise** విస్మయం

The emotion caused by anything sudden or contrary to expectation.

అకస్మాత్తుగా జరిగే లేదా ఎదురుచూడని సంఘటన జరిగితే కలిగే ఆశ్చర్యం.

**surrealism** అధివాస్తవికత

An extremist movement in literature and the arts which evolved in Paris from *Dada*, c. 1924. It was strongly influenced by psychoanalytic theories and appeared at one time to have affinities with Oriental mysticism. The term was invented by Apollinaire in the preface to his play *Les Mamelles de Tiresias* and was led by Andre Breton whose manifestos of 1924, 1930 and 1934, called for an imaginative evocation of the dream world and the refusal of the individual to be limited by reality. Traces of the theory can be seen in the Theatre of the Absurd and Theatre of Cruelty.

1924లో పారిస్‌లో దాదాయిజమ్ నుండి పరివర్తనం చెందిన సాహిత్యవాదం. అతార్కిక, అంతర్గత మానసిక భావాలను పాత్రలు వెలువరించేటట్లు చూపిన నాటకాలు ఈ కోవకు వస్తాయి. సుప్త చైతన్య భావనారీతుల్ని దృశ్యమానం చెయ్యడానికి ప్రయత్నించిన ఉద్యమం. మనస్తత్వ శాస్త్ర సిద్ధాంతాల్ని ప్రపంచించే ఈ వాదం ఒక దశలో ప్రాచ్యదేశాల మార్మికవాదానికి దగ్గరగా ఉన్నదని భావించారు. అపోలియనేర్ ప్రారంభించిన, ఆంద్రే బ్రెటాన్ సారథ్యంలో సాగిన ఈ మార్గాన్ని అనుసరించిన కవులు, చిత్రలేఖకులు, కొద్దిమంది నాటకకర్తలు స్వప్న జీవితాన్ని భావనాత్మక పద్ధతుల్లో ఆవాహన చేసుకోవాలని వాస్తవికతకు కట్టుబడి వుండడాన్ని నిరోధించాలని భావించారు. ఆల్‌ఫ్రెడ్ జారీ రాసిన 'ఉబురాయ్' ఈ రకం నాటకాలకు దోహదం చేసింది. స్ట్రిన్డ్‌బర్గ్ రాసిన 'రోడ్ టు డెమాస్కస్', 'ఎ డ్రీమ్ ప్లే' ఈ పద్ధతికి చెందిన నాటకాలు. క్రమంగా ఈ సిద్ధాంత లక్షణాలు అసంబద్ధ నాటకరంగంలోను, నిర్దయాత్మక నాటకరంగం (థియేటర్ ఆఫ్ క్రూయల్టీ) లోను కనిపిస్తాయి.

**suspense** ఉత్కంఠ

Highly charged uncertainty about the outcome of action; a key portion of dramatic excitement, suspense comes both from the playwright and the director.

ఏం జరుగుతుందోనన్న ఆందోళన, అనిశ్చిత ప్రతీక్ష తరువాత వచ్చే అనూహ్య విస్మయం, ఉత్కంఠ. నాటకం రక్తి కట్టడానికి ప్రధాన మార్గాలలో ఒకటి. హాస్య నాటకంలో సన్నివేశగతమై, విషాద నాటకాలలో పాత్రగతమై ఉండే ఉత్కంఠ అటు రచయితా సృష్టించవచ్చు; ఇటు దర్శకుడూ ఊహించి ప్రవేశపెట్టవచ్చు.

**suspension of disbelief** అవిశ్వాస నిగ్రహం

The audience's willingness to accept the illusion and conventions of a theatre performance.

నాటక ప్రదర్శనలో నమ్మడానికి వీలులేని విషయాలను పక్కన పెట్టి నాటక భ్రమను, నాటక నియమాలను ఆమోదించడం. ఉదాహరణకు ఒక పాత్రను ధరించే నటుడు నటుడేనని, ఆ పాత్ర కాదని, అతడు మాట్లాడే మాటలు రచయిత రాసినవని, జరిగే సంఘటనలు నిజమేనని ప్రేక్షకులు ఆమోదించకపోతే నాటకాన్ని ఆమోదించడం కష్టం. ఇలా ఆమోదించడానికి అనుసరించే నియమాలన్నీ 'నాటక సమయాలు' లేదా 'నాటక నియమాలు' అంటారు (డ్రమాటిక్ కన్వెన్షన్స్). ఈ భ్రమను, ఈ అపనమ్మకాన్ని కొంతసేపు నిగ్రహించుకుంటేకాని ప్రేక్షకులు నాటకం చూసి ఆనందించలేరు. కాలెరిడ్జ్ అనే ఆంగ్లకవి – విమర్శకుడు నాటకాన్ని గురించి చేసిన విశ్లేషణ ఇది.

**swinging flat** ఊయల చట్రం

See **flat.**

**switch board** దీప ఫలకం / స్విచ్ బోర్డ్

The theatre's master electrical (or electronic) console that controls all lighting instruments.

నాటకంలో ఉపయోగించే అన్ని దీపాలను, మందకాలను నియంత్రించే ప్రధాన దీప ఫలకం.

**symbol** ప్రతీక

An object or event used in literature to expand on meaning. For example, when the sleep-walking Lady Macbeth tried to wash her hands, this ordinary action takes on larger meaning to wash her hands off her

crime.

సాహిత్యంలో అర్థ విస్తృతికి అవకాశమిచ్చే ఒక వస్తువు లేదా ఒక సంఘటన. ఉదాహరణకు షేక్స్‌పియర్ రాసిన 'మ్యాక్‌బెత్' నాటకంలో లేడీ మ్యాక్‌బెత్ తాను హత్యచేసిన తరువాత తన చేతులను కడిగే ప్రయత్నం చేయడం. ఈ స్వల్పమైన కార్యం విస్తృతమైన అర్థాన్ని ధ్వనింపచేస్తుంది. తాను చేసిన ఘోరమైన తప్పిదాన్ని, దాని వలన అంటిన కళంకాన్ని కడిగి వేసుకోవడానికి ఆమె చేస్తున్న ప్రయత్నానికి ఈ చిన్న చేష్ట ప్రతీక.

**symbolism** ప్రతీకవాదం

An important literary movement started in France about 1880. Orginally a movement in poetry which wished to liberate the technique of versification, insisted that the matter chosen should be impressionistic and evocative. Symbolism in theatre was mainly the outcome of playwrights like Materlinck, Andreyer in Russia, Hofmansthal and Hauptman (in his later plays) in Germany, Synge, Sean O' cascy and Yeats in Ireland and O'Neill in the U.S.A. It has especially influenced the areas of playwriting and stagecraft, in which an attempt to bring out the aesthetic meaning of a play by working through feeling, atmosphere and suggestion rather than through strict realism. In scenic design, a single scenic detail often symbolizes an entire setting.

1880 ప్రాంతాలలో ఫ్రాన్స్‌లో వాస్తవికవాదానికి వ్యతిరేకంగా బయలుదేరిన సాహిత్యవాదం. ముందుగా ఈ వాదం కవిత్వాన్ని ప్రభావితం చేసేంది (మలార్మే మొ॥). కవితా వస్తువు ఆత్మాశ్రయంగా ఉండి, కవితాశైలిలో రచయితకు స్వేచ్ఛనివ్వాలని వాదించిన ప్రతీకవాదం 1890 ప్రాంతాల నాటక రంగాన్ని కూడా ప్రభావితం చేసింది. మాటర్‌లింక్ తొలినాటకాలలో యీ వాద లక్షణాలు కనిపిస్తాయి. రష్యాలో ఆంద్రియేవ్, జర్మనీలో హాఫ్‌మన్‌స్థాల్, హాప్‌మన్‌లు , జె.యం.సింగ్, సీన్ ఓ కేసీ, డబ్ల్యు.బి. ఏట్స్ లు ఐర్లండులో, అమెరికాలో యూజీన్ ఓ నీల్ యీ పద్ధతిలో రచనలు చేశారు. నాటక రచనను, ప్రదర్శనా పద్ధతులను కూడా ప్రభావితం చేసిన ప్రతీకవాదం రచనలో భావుకతకు, వాతావరణ కల్పనకు, సూచ్యార్థసూచనానికి ప్రాముఖ్యం యిచ్చింది. అలాగే దృశ్యచిత్ర నిర్మాణంలో ఒకే ఒక్క దృశ్యచిత్రం మొత్తం నాటక దృశ్యబంధానికంతకూ ప్రతీక ఉండే విధంగా రూపొందించడం యీ నాటకాలలో ముఖ్యం.

**symbolistic drama** ప్రతీక ప్రధాన నాటకం

See ***symbolism.***

**sympathy** సానుభూతి

An audience's identification with a character so that it trembles when he or she is affraid and rejoices when he or she is happy. A character is considered sympathetic when the audience takes interest in and likes him or her.

నాటక పాత్రలో మమేకం అయి ఆ పాత్ర బాధపడుతుంటే వణికిపోయి, ఆనందిస్తుంటే తామూ ఆనందించే ప్రేక్షకుల తాదాత్మ్యత. ఒకానొక పాత్ర యెడ ప్రేక్షకులకు సానుభూతి కలుగుతుంది – అంటే ఆ పాత్ర నడత, చేతల వల్ల ప్రేక్షకులు ఆ పాత్ర అంటే ఇష్టపడి ఆ పాత్ర ఆనందవిచారాలను తమవిగా ఊహించుకోవడం.

# T

**tableau** నిశ్చల దృశ్య ప్రదర్శన

A composition of performers, typically motionless and speechless.

నటీనటులు కదలకుండా మాట్లాడకుండా ఒక నిర్దేశిత పద్ధతిలో నిలబడడం, నడవడం.

**tabs** లాగుడు తెర

Theatre curtains, usually the house curtain.

పైకి పోయే తెరలకు భిన్నంగా పక్కకు తొలిగే తెరలు. ఒక మధ్యనుంచి ఎడమకి మరో మధ్యనుంచి కుడికి లాగబడే తెరలు. మొదట తెరను లాగడానికి ఉపయోగించే రెండు పొరలు పేనిన తాడును 'టాబ్' అని పిలిచేవారు. అదే తెరకు కూడా వాడబడుతున్నది. వెనక ఉన్న తోట, అడవి వంటి ప్రకృతి దృశ్యాలను ఆవిష్కరించడానికి ఈ తెరలను ముఖ్యంగా వాడతారు.

**tab track** పక్కతెర ఊహారేఖ

The imaginary line drawn upto the extreme points of the tabs on either side.

పక్క తెరలు పోయేటంత మేరకు గీసిన ఊహాత్మక ప్రదేశం.

**tag / tag line** తుది భాషణం, అంతిమ భాషణం

The end, the last line or lines, of an episode, scene, act or a dramatic piece, serving as a cue, or providing an effective exit for an actor; in a modern play, commonly the ***curtain line.***

ఒక సన్నివేశం, రంగం, అంకం, లేదా ఒక నాటకంలో ఒక పాత్ర పలికే చివరి మాటలు. ఈ మాటలు భావి సూచకాలుగానో, ఆ పాత్ర నిష్క్రమణ నాటకీయంగా ఉండడానికో ఉద్దేశించబడతాయి. ఆధునిక నాటకాలలో సాధారణంగా ఈ తుది భాషణం 'తుది తెరమాట' అవుతున్నది.

**take a call / take a bow** ప్రశంసా స్వీకరణ

To come forward or come on stage, to acknowledge applause, usually at the end of a performance or an act.

నాటకాంతాన ప్రేక్షకుల చప్పట్లను, ప్రశంసలను స్వీకరించడానికి నటీనట బృందం రంగస్థలం మీదకు వచ్చి వినమ్రంగా నిలబడడం, నమస్కరించడం.

**take direction** సూచనామోదం

An actor's ability to understand and respond to suggestions about characterization or rendering the lines given by the director.

దర్శకుడు ఒక నటుడి పాత్ర చిత్రీకరణను గురించో, సంభాషణలు చెప్పడం గురించో చేసిన సూచనలను అర్థం చేసుకొని ఆమోదించే నటుడి శక్తియుక్తులు.

**take it down** తగ్గించు

An instruction from the director to an actor to reduce the energy, volume or intensity on his or her line reading.

సంభాషణలు చెప్పడంలో ఉండే తీవ్రతని, బిగ్గరతనాన్ని, స్థాయిని తగ్గించమని నటుడికి దర్శకుడు ఇచ్చే సలహా.

**take stage** "ఆ చోటు తీసుకో"

A director's request to a performer to get into a more dominant body position (usually by opening more) in relation to other actors in order to be focus of attention. Opposite of ***give stage.***

ఒక దృశ్యంలో మిగిలిన నటుల కన్న మిన్నగా, ఎక్కువ ప్రాముఖ్యతతో కనిపించడానికి వీలుగా ఒక నటుడిని ప్రముఖంగా నిలబడమని దర్శకుడిచ్చే పిలుపు. దర్శకుడు ఒక నటుడిని ప్రధాన స్థలానికి రమ్మని చెప్పడం.

**team work** సమిష్టి కృషి

The unified efforts of everyone concerned with theatre production to make it successful.

నాటకం ఏ ఒక్కరి సృష్టో కాదని అది నటీనట, సాంకేతిక, దర్శక, ప్రేక్షకులందరి సమిష్టి కృషి అనే ప్రాథమిక భావన.

**tear jerker** అశ్రు వర్ధకం / అశ్రువర్ధకుడు

Slang term descriptive of a play which deliberately works upon the susceptibilities of the audience and makes the tenderhearted weep. An actor who uses obvious tricks to make the audience cry also is called a tear jerker.

ఒక నాటకంకాని, నటుడు కాని ప్రేక్షకులలో అతి ఉద్వేగ సాధన కోసం – కన్నీరు తెప్పించి ఏడ్పించడంకోసం – ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఉదాహరణకు అలెగ్జాండర్ డ్యూమా రాసిన కామిల్ (Camille), హారియట్ బీచర్ స్టో రాసిన "అంకుల్ టామ్స్ కాబిన్" నాటకాలు. ప్రేక్షకులను తన అతి ఉద్వేగనటనతో ఏడిపించే నటుడిని కూడా ఈ పేరుతోనే పిలుస్తారు.

**teaser** రంగద్వారపు అంచు

Part of the stage's physical masking devices, an adjustable horizontal border drape that masks the flies, located upstage of the act curtain and downstage of the tormentors. The teaser can be raised or lowered, therby in effect detemining the height of the stage opening.

రంగస్థలం పై భాగాన్ని (flies) కప్పుతూ ప్రేక్షకులకు కనిపించకుండా చేయడానికి రంగస్థల ద్వారం (ముందుభాగం) ముందుతెరకు సరిగ్గా వెనకాలనే ఉండే అంచుతెర. ఇది రంగస్థలం పైన రంగస్థలం ఆ చివరి నుంచి ఈ చివరిదాకా అడ్డంగా కట్టబడి ఉంటుంది. ఈ గుడ్డను పైకి, కిందికి అమర్చుకోవడం ద్వారా రంగస్థల ద్వారాన్ని కూడా చిన్నది (తక్కువ ఎత్తు ఉండేది) గానో, పెద్దదిగానో చేసుకోవచ్చు.

**technical director** సాంకేతిక దర్శకుడు

The person responsible for planning, organizing and supervising the production work. In consulation with the director and designers, he develops a budget and work schedule. He supervises the implementation of the schedule by overseeing the construction, rigging, painting and assembling the set. He expedites drafting, orders materials, controls inventory of equipment and materials, keeps time records, and in general coordinates all aspects of production.

పెద్ద నాటకాలకు సాంకేతిక విభాగాన్ని అంతటినీ ఒక వ్యక్తికి అప్పగించడం రివాజు. దీపనం, రంగపరికల్పన, దృశ్యబంధ నిర్మాణం, శబ్ద ప్రసారం వంటివన్నీ అతని అజమాయిషీలో పనిచేస్తాయి. దర్శకుడి ఆజ్ఞల మేరకు పనులు జరగవలసిన

కాలపట్టికను తయారుచేసి, ఆయా సాంకేతిక పరికల్పకులకు వారి శాఖకు సంబంధించిన పనులు కేటాయించి, సమయానికి అన్నింటినీ పూర్తిచేసే బాధ్యత ఈయనకే అప్పజెబుతారు. నాటక సాంకేతిక విభాగానికి అధిపతి.

**technical means** సాంకేతిక సాధనాలు

Pertaining to the acts and skills of stage production other than acting, such as the preparation and handling or operation of scenery, lighting, etc.

నాటక ప్రదర్శనలో నటనను మినహాయించి మిగిలిన సాంకేతిక విషయాలకు సంబంధించిన పరిజ్ఞానం. ఉదాహరణకు దృశ్య బంధాల, దీపన సామగ్రి తయారీ, వానిని రంగస్థలం మీద ఏర్పాటు చేయడం, వాని వినియోగం – ఇవి అన్నీ 'సాంకేతికత' కు సంబంధించిన అంశాలు.

**technical rehearsal** సాంకేతిక పూర్వాభ్యాసాలు

A period specifically devoted to allow designers and technicians to interweave technical elements into the production.

నాటక పూర్వాభ్యాసాలలో దృశ్య పరికల్పకులు, సాంకేతజ్ఞులు, సంగీత దర్శకులు మొదలగువారి పనులను నాటకాభ్యాసాలతో సమన్వయం చేసే పూర్వాభ్యాసాలు. ఒక్కొక్క సాంకేతికాంశం ప్రధానంగా ఒక ఆసాంత పూర్వాభ్యాసాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఉదాహరణకు దీపన పూర్వాభ్యాసం, ఆహార్య పూర్వాభ్యాసం, దృశ్యబంధ పూర్వాభ్యాసం మొదలైనవి.

**technique** శిల్పం

A general method or a specific application of a general method, in any aspect of the theatre arts, as *acting technique, dramatic technique, stage technique*, etc.

నాటకరంగానికి సంబంధించిన అన్ని శాఖలలోను అనుసరించే ఒక సామాన్య విధానం, లేదా ఆ విధానాన్ని అమలు పరిచే రీతి. ఈ భావంతోనే నటనాశైలి, నాటకశైలి, ప్రదర్శనా శైలి మొదలగు పదాలు వచ్చాయి.

**telari** త్రికోణ పార్శ్వ యవనిక, త్రికోణ పార్శ్వక

A form of stage decor in the early Renaissance, derived from the Greek *periaktos*, which foreshadowed *wings*; three-sided revolving prisms right and left on stage which were differently painted on each side. In combination with a movable back-drop, the *telari* system made a quick change of scenery possible.

పునరుత్థాన తొలిదశలలో 'బియోంతా లెంటి' వంటి ఇటాలియన్ నిర్మాణ శాస్త్రజ్ఞులు రూపొందించిన రంగస్థలం. గ్రీకుల 'పెరియాక్టోస్' ఆధారంగా త్రిపరిణాత్మకమైన భ్రమణ దృశ్య చిత్రాలను రంగస్థలం పక్కన రెండువైపులా నిలబెట్టి ఆ దృశ్యచిత్రాలను మారుస్తూపోతే రంగభూమికలు మారుతూవుండే పద్ధతి. దీనివల్ల రంగస్థల ప్రదేశాలు త్వరితగతిలో మారి నాటకగమనం వేగవంతమైంది – అని అంటారు. దీనినుంచే ఈవాళ మనం వాడుతున్న పక్కతెరలు (వింగ్స్) వచ్చాయి.

**tempo** గతివేగం

The performance's general rate of playing; the production's rate of speed. Tempo depends upon cue pick-up, the rate lines are read, often production levels and intensity.

నటుడు నాటక సన్నివేశాలకు అనుగుణంగానూ, పాత్ర స్వభావానికి అనుగుణంగానూ వేగాన్ని హెచ్చించడమో, తగ్గించడమో చేయాలి. మిగిలిన వాళ్ళ నటనా వేగంతో సమతుల్యంగా ఉండాలి. దీనిని నిర్ధారించి నాటకం మొత్తం ఒకే లయ, వేగాల సమన్వయంతో సాగేలా చూచే బాధ్యత దర్శకుడిదే!

**tension** తన్యత, ఉద్విగ్నత

Short for ***dramatic tension.***

**terence stage** టెరెన్స్ రంగస్థలం

The stage that is constructed for presenting Terence's plays in Rome during the Renaissance period. Two storeyed stage with raked seats for the audience and a bigger apron are its major features. There were arch-ways for entrances and exits. These arches ultimately lead to presentday proscienium theatre. Today's horse-shoe spectator space is also borrowed from Terence's stage.

పునరుత్థాన కాలంలో రోమన్ నాటకకర్త టెరెన్స్ నాటకాలు ప్రదర్శించడానికి రూపొందించిన రంగస్థలం. ఇది రెండంతస్థుల రంగస్థలం; క్రమోత్థానంగా ఉన్న ప్రేక్షకుల ఆసనాలు, దీర్ఘమైన రంగస్థలం ముందు భాగం – ఇవీ దీని లక్షణాలు. ప్రవేశ నిష్క్రమణలకు ప్రత్యేక తోరణ ద్వారాలుండేవి. ఈ తోరణమే (arch) రానురాను ఇవాళ్టి తోరణ రంగస్థలానికి (proscenium arch) దారితీసింది. అలాగే గుర్రపునాడా ఆకారంలో ఉన్న ప్రేక్షకాగారం కూడా ఈ టెరెన్స్ నాటకరంగం నుంచి తెచ్చుకున్నదే!

**tetralogy** నాటక చతుష్టయం

In ancient Greek drama a group of four plays: three tragedies ('trilogy') and a satyr play, which were performed together at a dramatic contest. A series of four plays with a unified theme, e.g. Hauptmann's tetralogy on the House of Atreus (*Iphigenie in Delphi*, 1941; *Iphigenie in Aulis*, 1944; *Agamemnons Tod*, 1945; *Elektra*, 1945).

గ్రీకుల కాలంలో నాటకపోటీలలో ప్రదర్శించే నాలుగు నాటకాల సమూహం. అందులో మూడు విషాద నాటకాలు, ఒకటి సాటిర్ నాటకం. ఒకే దీర్ఘమైన కథా వస్తువు ఆధారంగా ఈ నాలుగు నాటకాలు రాయడం జరిగింది. ఆధునిక కాలంలో అటువంటి ప్రయత్నం చేసినవాడు హాప్‌మన్.

**text** పాఠ్యం

A published play script.

నాటక సంభాషణలు. ఒక వైపు రచయిత రాసిన నాటకాన్ని, దర్శకుడు తయారు చేసుకొనే ప్రదర్శన ప్రతిని కూడా పాఠ్యం అంటున్నా రచయిత రాసిన దానిని నాటక పాఠ్య (టెక్స్ట్) మనీ, దర్శకుడు దానిలో మార్పులు చేర్పులు చేసినదానిని ప్రదర్శన ప్రతి (పర్‌ఫార్మెన్స్ టెక్స్ట్) అనీ అనడం సామాన్యంగా జరుగుతున్నది.

**texture** అల్లిక

Structural impression resulting from the manner of combining or interrelating the parts of a whole as in music, in art, etc.

ఒక నాటక పటిష్టతను చర్చించడానికి ఉపయోగించే 'నాటకంలోని బిగువు'. అనవసర పదజాలం, అనవసర పాత్రలు, అనవసర దృశ్యాలు లేని పటిష్టమైన అల్లిక. నాటక ప్రదర్శనలో ఎక్కడా కిందికి దిగజారని ఔత్సుక్యరేఖతో 'చిక్కగా' నడిచే నాటకం.

**thalia** థాలియా

In Greek mythology, the Muse of comedy and romantic poetry. Thus, a comic actor is sometimes said to have put on the robes of Thalia.

గ్రీకుల హాస్యనాటకాలకు, కాల్పనిక కవితకు అధిష్ఠాన దేవుడు. హాస్యనటుడిని థాలియా దుస్తులు ధరించాడని అనడం పరిపాటి.

**theatre** నాటకశాల, నాటకరంగం

The total artistic experience of drama. Also, a building where plays are presented. The term is also applied to a movement or style of presentation or a period of time in the evolution of the theatre.

1. నాటకానుభవాన్ని పూర్తిగ తెలియజేసే పదం. (నేను 'థియేటర్‌లో పనిచేస్తున్నాను' – అని చెప్పడం.)

2. మొత్తం నాటకానికి సంబంధించిన అన్ని ప్రదేశాలను (రంగస్థలంతో సహా) కలిపి చెప్పే “నాటకాలు వేసే శాల.”
3. ఒక నాటక ఉద్యమాన్ని గురించి (రియలిస్టిక్ థియేటర్ : వాస్తవిక నాటకరంగం), ఒక శైలిలో రాయబడిన నాటకాలను గురించి (రినయసాన్స్ థియేటర్ : పునరుత్థాన నాటకరంగం) లేదా ఒక యుగాన్ని గురించి, ఆ యుగంలో వచ్చిన మొత్తం నాటకరచనల, ప్రదర్శనలను గురించి (ఎలిజబెతాన్ నాటకరంగం, తెలుగు నాటకరంగం మొదలైనవి) చెప్పేది.

**theatre, the** ది థియేటర్

The earliest of the London playhouses. Erected by J. Burbage in the parish of St Leonard's, Shoreditch, on a plot he had leased in April 1576. Burbage, having originally been a carpenter by trade, designed and built the playhouse himself, a circular building with three galleries. It was opened in the summer of 1577.

ఇంగ్లండులో నిర్మితమైన తొలి నాటకశాల. 1576లో ఇంగ్లండులో జేమ్స్ బర్‌బేజ్‌చేత ప్రారంభింపబడిన తొలి నాటకశాల. దీనిని బర్‌బేజ్ 1576లో కౌలుకు తీసుకొన్న సెయింట్ లీయోనార్డ్ అనే చోట ఒక సంవత్సరం తరువాత స్వయంగా నాటకశాలను నిర్మించాడు. ఇది ఒక గుండ్రని కట్టడం. ఇందులో మూడు గాలరీలు ఉన్నాయి.

**theatre des nations** అంతర్జాతీయ నాటకోత్సవం

International festival founded in 1954, held annually in spring in Paris, which presents outstanding productions of every theatrical form, by companies from many countries.

1954లో ప్రారంభమైన అంతర్జాతీయ నాటకోత్సవం. ప్రతి యేటా పారిస్ నగరంలో జరిగే ఈ ఉత్సవం ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది. వివిధ దేశాలలోని ప్రఖ్యాత నాటకసంస్థలు, సంయోజక నాటకమండలులు ఇందులో ప్రదర్శనలిస్తున్నాయి. ఇటీవలి కాలంలో తూర్పు ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రదర్శనలు కూడా ఈ ఉత్సవంలో పాల్గొనడానికి ఆహ్వానించబడ్డాయి. 1965 నుంచి ప్రయోగాత్మక నాటకాలు ప్రదర్శించే సంస్థలకు కూడా ఇందులో ప్రవేశం కల్పించబడ్డది.

**theatre du vieux-colombier** థియేటర్ దు వియాక్స్ కొలంబియే

The famous theatre house founded by the well known French director Jacques Coppeau in 1913.

జాక్విస్ కోపో అనే ప్రఖ్యాత ఫ్రెంచి దర్శకుడు 1913లో ప్రారంభించిన ప్రఖ్యాత నాటకశాల.

**theatre francaise** థియేటర్ ఫ్రాన్సెయ్‌స్

See ***Comedie - Francaise***.

**theatre games** రంగక్రీడలు, అభ్యాస క్రీడలు

A type of improvisational exercises carefully structured by the director to achieve a specific objective: breakdown inhibitions, establish trust, determine relationships within a play. Many games use devices borrowed from psychology.

ఒక నిర్ణీత లక్ష్యాన్ని సాధించడానికి దర్శకుడు జాగ్రత్తగా కూర్చిన ఆశు అభ్యాసాలు. నటులు బిడియం వల్ల పాత్రలో ప్రవేశించలేకపోయినపుడు, పాత్రల అనుబంధాలను తెలియచెప్పడానికి, నటులలో పరస్పరం నమ్మకం కలగచేయడానికి ఈ అభ్యాసాలు, క్రీడలు ఉపయోగపడతాయి. ఈ ఆటలు నటుల మనస్తత్వాలకు అనుగుణంగాను, పాత్రల మనస్తత్వాలను విప్పిచెప్పడంలోను ఉపయోగపడతాయి. ఇందులో ఉపయోగించే సన్నివేశాలు నిత్యజీవితం నుంచి, మనస్తత్వ శాస్త్రం నుంచి సంగ్రహించి రూపొందిస్తారు.

**Theatre Guild, The** థియేటర్ గిల్డ్

A subscription theatre society, founded in New York in 1919, many of whose founders were former members of the Washington Square Players. In its heyday (I930s and' 40s) the leading force in high-quality productions of generally ambitious European and US plays; also instituted successful subscription

series in cities outside New York, 'Theatre Guild Production' becoming a national hall mark.
సభ్యత్వాల ద్వారా ప్రేక్షక సమూహాన్ని సమాయత్తం చేసుకునే ఈ సంస్థ న్యూయార్క్ నగరంలో 1919లో ప్రారంభించబడ్డది. దాని స్థాపక సభ్యులు చాలమంది మరొక ప్రఖ్యాత నాటకసంస్థ 'వాషింగ్టన్ ప్లేయర్స్' లో సభ్యులు. 1930, 40 దశకాలలో ఉత్తమ ప్రమాణాలతో ప్రఖ్యాత యూరోపియన్, అమెరికన్ నాటకాలను ప్రదర్శించి అంతర్జాతీయంగా ప్రసిద్ధికెక్కిన సంస్థ.

**theatre libre** థియేటర్ లీబ్ర్

Free Theatre in France in 1877, headed by Andre Antoine, which introduced naturalism and freedom from the artificiality of the 19th Century.
1877లో ఆంద్రే ఆన్‌త్వా అనే ఫ్రెంచి దర్శకుడు ప్రారంభించిన పురోగామి నాటకసంస్థ. నాటకరంగం మీద యథార్థతను ప్రవేశపెట్టడంతో పాటు అసహజ నటనా విధానాన్ని తోసిరాజన్న మొట్టమొదటి యూరోపియన్ నాటక సంస్థ. దీనిని ఆదర్శంగా గ్రహించి యూరప్‌లోని అనేక నగరాలలో యథార్థ (న్యాచురలిస్ట్), వాస్తవిక (రియలిస్ట్) నాటకాల ప్రదర్శన కోసం ప్రత్యేక సంస్థలు ఆవిర్భవించాయి.

**theatre of allegory** అన్యాపదేశ నాటకరంగం

See ***allegory.***

**theatre of cruelty** నిర్దయాత్మక / క్రౌర్య నాటకరంగం

The term, coined by Antonin Artaud, has often been misunderstood. It does not denote a theatre in which violence and physical cruelty play an important part, but was meant to embody Artaud's demand for a theatre which so completely involves the spectator and changes him through the depth of his experience that he suffers with the characters on the stage, rather than being able to leave the theatre as the same person who entered it.
ఆంతోనిన్ ఆర్తో అనే ఫ్రెంచి రచయిత ప్రారంభించిన నాటకోద్యమం. ప్రపంచంలో మానవ సమాజాల మధ్య పొడచూపే క్రౌర్యాన్ని, పరస్పర ద్వేషాన్ని చూపడమే తన నాటకరంగ లక్ష్యమని, దానికి ప్రేక్షకులను కూడా బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఉండాలని నమ్మిన ఆర్తో – ప్రేక్షకులు తాము ప్రత్యక్షంగా చూచిన భయానక సత్యాలను నాటకంలో చూచే సంఘర్షణలతో బేరీజు వేసుకొని తమను తామే ప్రశ్నించుకొని సమాజ స్థితి పట్ల బాధపడేటట్లు చేయడమే నాటకరంగ బాధ్యత అని నమ్మాడు. అందుకోసం హింసాత్మక సంఘటనలను నాటక ప్రదర్శనల ద్వారా ప్రతిబింబింప చేశాడు. ప్రొసీనియం రంగస్థలానికి బదులు సమతల రంగస్థలాన్ని నిత్యజీవిత సంఘటనలకు బదులు కర్మకాండకు ప్రాధాన్యమిస్తూ ఆకస్మిక మారణకాండలు, భయానకదృశ్యాలు జీవితం మీద ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయో ప్రతిభావంతంగా చిత్రించాడు ఆర్తో.

**theatre of Dionysus** డయోనిసస్ రంగస్థలం

An arena for dramatic productions in Athens, first used at the beginning of the 5th century B.C. A stone theatre replaced the wooden one in the 4th century, and was remodelled in Roman times. It was in this theatre that the works of Aeschylus, Sophocles and Euripides were first performed.
ఏథెన్సులో ఉన్న ఆరుబయలు వృత్తాకార రంగస్థలం. మొదట క్రీ.పూ. 5 వశతాబ్దంలో రాతి కట్టడంతో ప్రారంభమై క్రీ.పూ. 4వ శతాబ్దికి కొయ్యతో చేసిన రంగస్థలం నిర్మాణమైంది. రోమన్ల కాలంలో ఇదే తిరిగి యింకా విస్తృతీకరించబడింది. ఈ రంగస్థలం మీదనే ప్రఖ్యాత గ్రీకు నాటకకవులైన ఎస్కిలస్, సాఫోక్లిస్, యురిపిడిస్‌ల నాటకాలు మొదట ప్రదర్శించబడ్డాయి.

**theatre-in-the-round** వృత్తాకార రంగస్థలం, వర్తులాకార నాటకరంగం

See ***arena theatre.***

**theatre of fact** నిజ / యథార్థ నాటకరంగం

See ***documentary theatre.***

**theatre of the absurd** అనిబద్ధ నాటకరంగం

A term often applied to the plays of such writers as Beckett, Ionesco, Adamov, Genet, which, deriving from the Surrealist movement of the 1930s, achieved considerable success in the 1950s and 1960s. At first sight these plays dispense with the traditional techniques of dramatic construction and characterization. The exposition is often vague, little or nothing is said about the previous history of the characters; the characters themselves are fluid, changing their personalities during the action abruptly and often illogically; the action often remains obscure or involves fantastic and grotesque incidents. But if one sees these plays as daydreams, fantasies of their authors which depict their inner life of anxieties, obsessions and wish-fulfilment dreams, it becomes clear that they depict a reality of their own - the inner reality of their authors and perhaps the realities of the fantasy and dream life of humanity at large. Plays like Beckett's *Waiting for Godot* or Ionesco's *The Chairs* are poetic images of basic human predicaments. The Theatre of the Absurd has provided the dramatists of the generation which followed its flowering with the technical means to express a whole range of subjects hitherto denied to the stage; at the same time audiences, which at first received the seemingly nonsensical and obscure action of this type of drama with bewilderment have become accustomed to a new convention that they now find easily acceptable to them.

జీవించడంలో ఉండే అర్థరాహిత్యాన్ని గురించి రాసి ప్రదర్శించిన వివిధ దేశాలకు చెందిన నాటకకర్తల రచనలు; నాటక ప్రదర్శనలు. అస్తిత్వ వాద(existentialism) ప్రముఖులు జా పాల్ సార్త్ర్, ఆల్బర్ట్ కెమూ ల భావాలకు అనుగుణంగా మానవ జన్మ అర్థరహితమైనదనే భావన కేంద్రంగా రూపొందిన సాహిత్య – ముఖ్యంగా నాటక – వాదం. శామ్యూల్ బెకెట్, ఎడ్వర్డ్ ఆల్బీ, ఆర్థర్ అడమోవ్, యూజీన్ అయెనెస్కో, హెరాల్డ్ పింటర్‌ల నాటకాలలో సామాన్య లక్షణం అస్తిత్వవాదంలో ఉండే అర్థరాహిత్యమని, దానిని వెలువరించే నాటకరంగాన్ని అసంబద్ధ నాటకరంగమని అనవచ్చని మొదట చెప్పిన ఆంగ్ల విమర్శకుడు మార్టిన్ ఎస్లిన్. ఆయన రాసిన "అసంబద్ధ నాటకరంగం" (Theatre of the Absurd) అనే గ్రంథం దీనికి ప్రామాణికమైన విమర్శగ్రంథం. నాటకంలో అంతర్భూతంగా ఉన్న భావాలే నాటక నిర్మాణ పద్ధతిని శాసిస్తాయని యీ నాటక రచయితల నమ్మకం. దానికిగాను అసంబద్ధమైన సంభాషణలు, హాస్యాన్ని వెలువరించే "హాస్యాస్పదమైన" నాటక కార్యకలాపాలు, నిత్య జీవితంలోని అతార్కికతను ఎత్తిచూపే దృశ్యబంధాలు – వీనిని ఎన్నుకున్నారు రచయితలు. ఆల్బీ, అయెనెస్కోల అన్యాపదేశ శిల్పం, పింటర్ హాస్యస్ఫోరకమైన సన్నివేశ కల్పన, అడమోవ్ వాడిన కావ్యనాటక పద్ధతి, జీవిత వికృతత్వాన్ని హాస్యంతో కూడిన భీభత్స, భయానకాల ద్వారా వెల్లడి చేసే బెక్కెట్ రచనా విధానం – ఇవన్నీ ఇందులో భాగాలే. బహుశః అయెనెస్కో రాసిన The Bald Saprano ఈ రకం నాటకాలలో వచ్చిన మొదటిది. బెక్కెట్ రాసిన Waiting for Godot ఉత్తమమైనది.

**theatre of the grotesque** అసంగత నాటకరంగం

A form of the comic in which dark, exaggerated and outrageous features predominate. Elements of the grotesque may be seen in all non-realistic theatre experiments. In dramatic literature grotesque comedy, scurrility and strangeness lead to a form of Tragicomedy where the ridiculous and the sad combine; Romanticism contains a strong trend towards the grotesque. It draws attention to the disharmony, the inner contradictions of reality and often relies on the combination of incompatible elements. Grotesque features appear in 19th-century farce and in Expressionist drama.

వికృతమైన అతిశయోక్తులతో అసంగత సన్నివేశాలతో కూడిన హాస్యనాటకం. ఇటాలియన్ భాషలో grotto అంటే కొండగుహ అని అర్థం. పునరుత్థాన కాలంలో ఆనాటి కొండగుహలలో కనిపించిన వికృతమైన ఆకృతులు ఈ రకం నాటకతత్వానికి పునాది – అంటారు. నాటక చరిత్రలో అసంగత హాస్యనాటకం (గ్రొటెస్క్ కామెడీ) క్రమంగా విషాద హాస్య నాటకాలకు దారితీసింది. కాల్పనిక యుగంలో కూడా అసంగతత్వానికి పెద్ద పీట వేయడం జరిగింది. వాస్తవిక వాదంలోని అంతర్గత వైరుధ్యాలు, పరస్పర విరుద్ధమైన అంశాలు, అభివ్యక్తివాద నాటకాలలోను కనిపిస్తాయి. పిరాండెల్లో నాటకాలలో అసంగత హాస్యం, డ్యురెన్‌మా నాటకాలలో కాల్పనిక అసంగత హాస్యం ఆధునిక నాటకాలలో అసంగతత్వానికి ఉదాహరణలు.

**theatre, bourgeois** మధ్యతరగతి నాటకరంగం

See ***bourgeois theatre***.

**theatre, children's** బాలల నాటకరంగం

See ***children's theatre***.

**theatre, commercial** వ్యాపార నాటకరంగం

See ***commercial theatre***.

**theatre, epic** కావ్య నాటకరంగం

See ***epic theatre.***

**theatre, professional** వృత్తి నాటకరంగం

See ***professional theatre***.

**theatre pedagogy** నాటక అధ్యయన శాస్త్రం

General term for various measures to introduce theatre visitors (especially children and young adults) to the theatre; includes activists before and after the performance for the laity. Originally, however, the term referred to any of the various professional training programmes for the theatre.

నాటకాన్ని చూసి ఆస్వాదించడానికి, నాటకాన్ని గురించి తెలుసుకోవడానికి నాటక శాస్త్రాన్ని గురించిన వివరాలను తెలియచెప్పడానికి ప్రారంభమైన అవగాహనా కార్యక్రమం. ఈవిధంగా ప్రేక్షకులను నాటకోన్ముఖులుగా చేయవచ్చునన్న ఆశయంతో ప్రారంభమైన నాటకరంగ ఉద్యమం. ముఖ్యంగా పిల్లలకు, నాటకం యెడ అవగాహన లేని పెద్దలకు ఉద్దేశించబడ్డ ఈ కార్యక్రమాలలో నాటక ప్రారంభంలోగాని, నాటకాంతంలోగాని, నాటక ప్రయోగాన్ని గురించిన వివరణ ఇవ్వడం దీని లక్ష్యం.

**theatre royal** రాయల్ థియేటర్

See ***Drurylane theatre.***

**theatre union** సహకార నాటక సంఘం

Co-operative theatre organization, founded in New York City in 1932, to present and support contemporary plays on social themes and political radicalism, with low admission prices and free entry for the unemployed. It had become a model for similar organizations in other cities in the USA.

న్యూయార్క్‌లో 1932లో బయలుదేరిన నాటకసంస్థ. సమకాలీన సాంఘిక సమస్యా నాటకాలను, రాజకీయ సంస్కరణ ప్రతిపాదక నాటకాలను ప్రదర్శించడానికి, అటువంటి నాటకాల ప్రదర్శనకు చేయూతనివ్వడానికి ప్రారంభించబడిన సంస్థ.

**theatricalism** నాటకీయతా శైలి

A style of production and playwriting which emphasizes theatricality for its own sake. Less a coherent movement than a quality found in the work of many artists rebelling against realism, it frankly admits the artifice of the stage and borrows freely from the circus, the music hall and similar entertainments.

నాటకం అవాస్తవిక ప్రదర్శనా పద్ధతులకు ఆలవాలమని, భ్రమాత్మకమైనదని, అటువంటి భ్రమను వాస్తవికత అనే ముసుగులో అదృశ్యం చేయకూడదని, నాటకీయతా లక్షణాలను బయలుపరుస్తూ అందుకు తగిన శైలిలో నాటకాలు రాయాలని ప్రారంభించిన వాదం. వాస్తవికవాదాన్ని తోసిరాజని, నాటకం నేర్పుతో కూడిన నాటకీయ విషయాలకు నిలయమని, వాటిని పునరుద్ధరించాలని జరిగిన ప్రయత్నం. ఇందులో భాగంగా ప్రదర్శనయుక్తమైన అనేక కళల నుంచి – ముఖ్యంగా సర్కస్ ప్రదర్శనల నుంచి, హాస్యవినోద ప్రదర్శనల నుంచి – లక్షణాలను స్వీకరిస్తూ నాటకాలు రాసి ప్రదర్శించిన శైలీబద్ధ నాటకవాదం.

**theatricality** నాటకీయత

That which is theatrical.

నాటకీయత ఉన్న ఏ అంశానికైనా ఈ పదాన్ని వాడుతారు. మనుషుల ప్రవర్తనలో, మాటలలో, ఆంగిక చేష్టలలో దేనిలోనైనా అవాస్తవికత, నమ్మిక లేని తనం, ఎదుటివాళ్ళను ప్రభావితం చేయాలన్న ఆలోచన ఉండి మామూలు కన్నా ఎక్కువ మోతాదులో ఆంగిక, వాచిక, సాత్త్విక భావాలను వ్యక్తీకరించే నటన, ప్రవర్తన.

**theatricalization** నాటకీయతావాదం

Alexander Tairov's term for the theatrical revolution which he and other Russians introduced: "Theatricalization of the Theatre." In order to restore the theatrical elements of mime and gesture, which were cramped in the bourgeois theatre, the Russian theatrical revolutionaries studied the non-illusionistic theatres of China, India and Italy. The emanicipation of the actor, of which Tairov also spoke, is to be understood as meaning the emanicipation from the author's dictatorship. This dictatorship is not to be replaced by either the director's or the actors. All are equal partners.

నాటకరచయితల నియంతృత్వాన్ని ఛేదించడానికి రష్యాలో బయలుదేరిన వాదం. దీనికి నాయకుడు అలెగ్జాండర్ టైరోవ్. ఇంతవరకు కథావస్తువ్యాఖ్యానం, సంభాషణలు మాత్రమే నాటకంలో ప్రముఖమై నాటక కర్తకు ఎనలేని నియంతృత్వాన్ని యిచ్చాయని, దానిని ఛేదించి నాటకాలలో ప్రదర్శనా పద్ధతులకు తగిన ప్రాధాన్యత వచ్చేటట్లు చేయాలని భావించిన నాటకోద్యమం. దృశ్యపరికల్పన, నాటకీయ లక్షణాల సమన్వయంలో, మూకనటన, హస్తచలనాల ప్రతీకాత్మకతలు ఆధారంగా ఈ ఉద్యమవాదులు, తమ ప్రభావాల కోసం చైనా, ఇండియా, ఇటలీ దేశాల నాటక చరిత్ర వైపుకు దృష్టి సారించారు. అయితే రచయిత నిరంకుశత్వాన్ని తప్పించుకోవడం అంటే దర్శకుడికో, నటుడికో నిరంకుశత్వం కట్టబెట్టడం కాదని, నాటక ప్రదర్శనలో అందరూ సమానమని ఈ దర్శకులు భావించారు. దీనిని అనుసరించిన అనేక మందిలో బ్రెష్ట్, విలార్‌లు కూడా ముఖ్యులు.

**theatron** థియాత్రాన్, ప్రేక్షాగారం

Place for the audience in the ancient Greek theatre.

ఈ గ్రీకు పదం నుంచే ఇవాల్టి థియేటర్ అనేమాట వచ్చింది. గ్రీకుల కాలంలో రంగస్థలాన్ని " ఆర్కెస్ట్రా" అని, ప్రేక్షగారాన్ని "థియాత్రాన్" అని పిలిచేవారు.

**theme** కథా వస్తువు

The major idea expressed by a play. Part of the play's master-thought which is sub-divided into subject and theme. The theme is the playwright's attitude toward the subject as expressed in the play. In short, it is what the play means as opposed to what happened (plot).

నాటకం ద్వారా వ్యక్తం అయ్యే ముఖ్యమైన భావం. కాని అది ఇతివృత్తాంశం కాదు. నాటకానికి ఒక ప్రధాన భావం ఉంటే దానిని నాటకభావం (subject), వస్తువు (theme) అని రెండు రకాలుగా విభజిస్తారు. నాటకం ద్వారా వ్యక్తం అయ్యే నాటక భావం యెడ రచయిత వైఖరిని తెలియ చేసేది వస్తువు. సంక్షిప్తంగా చెప్పాలంటే వస్తువు నాటకం ఏం చెబుతుందో తెలియచేస్తుంది. ఇతివృత్తం ఏం జరుగుతుందో చెబుతుంది.

**thesis play** సిద్ధాంత ప్రధాన నాటకం

A contemporary form in which conversation replaces action or in which the action serves only to put across character, who often represents a particular point of view, without possibility of being changed, belongs to the thesis play.

20వ శతాబ్దంలో సిద్ధాంత ప్రచారం కోసం రాసే నాటకాలు. నాటకకార్యానికి బదులు సంభాషణల ద్వారా కథ చెప్పించడం, చెప్పదలుచుకున్న సిద్ధాంతాన్ని రచయితకు ప్రతినిధి అయిన ఒక పాత్ర చెప్పడం. ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, పాత్రల చేత అదే గొప్పదన్న భావాన్ని ప్రచారం చెయ్యడం ఈ రకం నాటకాల లక్షణం.

**thespian** థెస్పియన్, నటన సంబంధమైన

Pertaining to acting, to the drama, as *the thespian art.* Hence an actor. Derived from the name of Thespis, a Greek tragic poet of the 6th century B.C., who is said to have first introduced an actor into dramatic representations (which until then had been performed only by a chorus with a leader).

గ్రీకు నాటకరంగంలో థెస్పిస్ అనే రచయిత క్రీ.పూ. 6వ శతాబ్దంలో మొదటి నటుడిని ప్రవేశపెట్టాడని ప్రతీతి. అందువల్ల థెస్పిస్ అంటే అనేక సంవత్సరాలు నాటకరంగంలో నిర్విరామ కృషి చేసిన నటుడు అనే అర్థంలో ఈ పదాన్ని వాడతారు.

**Thespis** థెస్పిస్, నటమూర్ధన్యుడు

Since Thespis was credited with the introduction of the dramatic element and so with the creation of drama, his name has become synonymous with acting. Any actor, who has a creditworthy and long record on stage is called 'a thespian.'

థెస్పిస్ అనే గ్రీకు నటుడు గ్రీకు నాటకాలలో ప్రథమ నటుడిని ప్రవేశపెట్టి నాటకానికి నాంది పలికాడు. అందువల్ల ఆయన పేరు నటనకు మారు పేరు అయింది. అనేక సంవత్సరాలు రంగస్థలానికి సేవ చేసిన ఏ నటునిదైనా 'థెస్పియన్' అని పిలవడం పశ్చిమదేశాలలో ఆనవాయితి.

**thickness piece** మందపు చట్రం

One-foot-wide flat used to project on stage.

రంగస్థలం మీద గోడలు మందంగా కనిపించడానికి వాడే ఒక అడుగు వెడల్పుగా ఉండే చట్రం.

**thought** భావం

The play's intellectual concept, best expressed by examination of subject and theme. Thought is the play's message, the playwright's major reason to select the particular character going through the designed actions.

నాటకంలోని మేథా సంబంధమైన భావన. ఇది కథావస్తువు (subject), భావం (theme) అనే రెండు మాధ్యమాల ద్వారా వ్యక్తం చేస్తాడు రచయిత. భావం నాటకానికి మూలమైన అంతస్సూత్రం. దానిని వ్యక్తీకరించడానికి అల్లే సంఘటనల కూర్పు కథా వస్తువు. నాటకభావం, నాటకం యిచ్చే సందేశం. ఈ సందేశాన్ని తెలియచెయ్యడానికే రచయిత నాటకం రాస్తాడు.

**throw away** తగ్గించు

To understand or de-emphasize a line or speech. It may be done deliberately to place greater emphasis on a different line or speech.

ఒక సంభాషణనో, ఒక వాక్యాన్నో, పదాన్నో దానికి నటుడు యిస్తున్న ఊతం తగ్గించి మరొక పదాన్ని ఊతంతో పలకాలన్న దర్శకుని సూచన.

**throw it away** అప్పచెప్పు, మాటలు విసురు

To give no particular emphasis or expression to a speech in a play.

ఏ భావమూ, ఉద్వేగమూ వ్యక్తం చేయకుండా ఒక నటుడు రంగస్థలం మీద తన సంభాషణలను అప్పచెప్పుకుంటూ పోవడం.

**throw line** బిగింపుతాడు

British name for ***lash line.***

**thrust stage** ఆఘాత రంగస్థలం

A stage that projects into the auditorium so that the audience sits on three sides.

నాటకశాలలోకి చొచ్చుకుపోయిన రంగస్థలం. రంగస్థలం అలా ముందుకు వస్తే ప్రేక్షకులు దానికి మూడు పక్కలా కూర్చుని నాటకం చూడవచ్చు.

**thud and blunder** రదుగు–పిక్తం

The two words 'blood' and 'thunder' are mixed up humourously so that it defines the thunderous and melo-dramatic actions in a melodrama.

Blood (రక్తం), Thunder (పిడుగు) ఈ రెండు శబ్దాలను హాస్యం కలిగించేలా తారుమారు చేయగా వచ్చింది "రదుగు–పిక్తం" ("రక్తం–పిడుగు"లకు బదులు). మెలోడ్రామాలో చిందులు తొక్కుతూ అరుస్తూ అట్టహాసం చేసే పద్ధతిని వెక్కిరిస్తూ అనేమాట.

**thunder box / thunder drum** పిడుగుల డబ్బా

A drum, or drum-like device, used to obtain a thunder effect.

డోలు వంటి దానిని కర్రకు చివర గుడ్డ చుట్టి వాయిస్తే పిడుగు శబ్దం వస్తుంది. అటువంటి పరికరం.

**thunder sheet** పిడుగురేకు

A sound effect device; a large piece of tin / thin wood hung backstage or from the flies which is shaken to create a thunderous noise.

6 అడుగులు పొడుగు, 2 అడుగులు వెడల్పు ఉండే రేకును ఒక తాడుకు వేళ్ళాడదీసి దానిని అడుగున పట్టుకుని గబగబా కదిలిస్తే పిడుగు శబ్దం వస్తుంది. ఇది ఇవ్వాళ వాడుకలో లేదు. రికార్డు చేసిన క్యాసెట్లలో వస్తున్న శబ్దాలు ఉన్నాయి కనుక దీని అవసరం కూడా లేదు.

**thymele** థైమీల్, పూజాపీఠం

An altar erected in the centre of the orchestra of the ancient Greek theatre, in honour of Dionysus.

గ్రీకు రంగస్థలం (దానిని 'ఆర్కెస్ట్రా' అనేవారు) మీద ఉండే దైవపూజాస్థలం. ఇక్కడ డయొనిసస్ గౌరవార్థం పూజలు జరిపి ఆ తరువాత నాటక ప్రదర్శన ప్రారంభించేవారు.

**time sheet** సమయ పట్టిక

A stage manager's report of the exact time taken for scenes, acts and intermission, with comments on the spectators' response and any unusual events. British: *time book.*

ఒక్కొక్క రంగానికి, అంకానికి, విరామాలకు ఎంతెంత కాలం తీసుకుంటుందో ప్రతి రంగాన్ని గురించి ప్రేక్షకుల స్పందన ఏమిటో తెలియచెప్పే పట్టిక.

**timbre** స్వర గుణం

The qualities of a sound; tone-colour; distinguished from pitch and loudness.

స్థాయి (పై స్థాయికి కింది స్థాయికి పోగల గుణం), బిగ్గరితనం – వీటికి భిన్నంగా ఉండే ధ్వని లేదా శబ్ద గుణం.

**timing** సకాలజ్ఞత, సమయజ్ఞత

A carefully planned rate of line reading, movement or business, designed to achieve maximum effect.

అనుకున్న ఫలితాన్ని యివ్వడానికి ఒక వాక్యాన్నో, ఒక చేష్టనో, ఒక గతిచలనాన్నో జాగ్రత్తగా, ప్రణాళిక ప్రకారం – చెప్పడం, చెయ్యడం. హాస్య నాటకాలలో యీ "సకాలజ్ఞత" చాలా అవసరం. సరైన పదాన్ని సరైన సమయంలో చెప్పడం.

**tiring house** విశ్రామ గృహం

The combined greenroom and backstage of the Elizabethan theatre. Located in most instances behind the stage with doors opening onto each side of the latter, the tiring house served for rehearsals, prompting, properties, costume changes and other mechanics of the theatre.

ఎలిజబెతాన్ రాణి కాలంలో నాటకశాలలో వేషరచనా ప్రదేశం, రంగస్థల వెనుకభాగం కలిసివున్న ప్రదేశం. ఇది పూర్వాభ్యాసాలకి, పాత్ర్య జ్ఞాపకాలకి, పరికరాలను, వేషభూషలను ఉంచడానికి పనికివచ్చే ప్రదేశం.

**to do a take** ఆంగిక స్పందన

To react with body language or facial expression - often for humourous effect to something seen or heard.

కేవలం ఆంగిక విన్యాసంతోనో, ముఖ కవళికల ద్వారానో చూసిన లేదా విన్న విషయాలకు స్పందన తెలియచేయడం. సాధారణంగా ఇటువంటి మూకాభినయ ప్రదర్శన హాస్య సన్నివేశాలలో ఎక్కువగా కనిపిస్తుంది.

**toggle bar** అడ్డకడ్డీ

Any supporting cross piece of a flat other than the top and the bottom rails.

పైన, కింద పక్కల కాకుండా అడ్డంగా, చట్రం గట్టిగా ఉండడానికి వాడిన అడ్డపట్టీ కర్ర.

**toggle rail** మధ్యకమ్మీ

Short form, ***toggle***.

**tonality** నాదగుణం

A specific mood, tone or quality that is projected by a performer or scene.

ఒక నటుడి కంఠం నుంచి వచ్చే నాదం యొక్క గుణం.

**tone** వైఖరి, స్వరనాదం

1. The character of a sound, quality of sound; accent, intonation; vocal inflection; rise or fall in pitch.
2. An author's attitude or point of view toward his subject.

1. ధ్వని లక్షణం; శబ్ద గుణం; ఉచ్చారణ, ఉదాత్త అనుదాత్తాలు, శబ్దం విరుపులు, స్థాయీ భేదాలు – ఇవి అన్నీ ధ్వని గుణాలు.

2. నాటకకర్త తన కథా వస్తువు యెడ చూపించే దృక్పథం, దానిని వెలువరించేటప్పుడు కనబరిచే ప్రత్యేక భావగుణం.

**Tony awards** టోనీ పురస్కారాలు

Annual awards given for the best theatre work on Broadway, in acting, writing and design. The award is given to honour Antoinethe Perry, an actor, director and theatre artist of the 1930's.

బ్రాడ్‌వే లో ఉత్తమ నాటకాలకు, నటులకు, దర్శకులకు ఇచ్చే పురస్కారాలు. యాంటాయినెట్ పెరీ అనే మాటకు 'టోనీ' అనేది సంక్షిప్త రూపం. 1930 దశకంలో నటుడుగా, దర్శకుడుగా ప్రఖ్యాతి పొందిన యాంటాయినెట్ పేరున ఈ పురస్కారాలను వార్షికంగా ఇస్తారు.

**top / topping** స్వరోత్కర్ష, ఉద్దీప్తం

To make a speech more dynamic than the preceding speech by speaking with more volume, speed or intensity; topping builds tensions and displays character emotions. The director's instructions to "top it" would mean to build or cause emotional excitement by increasing vocal intensity.

ఒక సంభాషణని అంతకంతకూ ఉద్దీప్తం చెయ్యడం. పూర్వపు సంభాషణకన్న తరువాతి దానిని, దానికన్న తరువాత దానిని

స్వరంలోను, వేగంలోను, నైశిత్యంలోను ఎక్కువ చేసి మాట్లాడడం. ఉత్కర్షవల్ల సంఘర్షణలు ఉద్విగ్నం అయి పాత్రల భావోద్వేగాల వ్యక్తీకరణం చక్కగా జరుగుతుంది.

**topping cues** క్రమోత్కర్ష భాషణం, ఉద్దీప్త భాషణం

Pitching the voice slightly higher and with more volume than that of the player who has just spoken.

ఒక దానికన్నా మరొక సంభాషణను క్రమంగా ఉద్విగ్నతలోను, స్వరంలోను పెంచుకుంటూ రావడం.

**top lighting** ఊర్ధ్వ దీపనం

The illumination of the upper part of a scene.

పైన కమ్మీకి కట్టిన దీపాలు, గురిదీపాలు, పుంజదీపాలు, క్షేత్రదీపాలన్నీ దీపన ప్రణాళికలో కనిపించే రంగస్థలం పై భాగాన్ని upstage భాగాన్ని – కాంతిమంతం చేయడం.

**topical play** తత్కాల సమస్యా నాటకం

A play which deals with contemporary problems and presents some case which is symptomatic of the times.

సమకాలీన సమస్యలను చిత్రిస్తూ, రాసే కాలంనాటి ప్రేక్షకుల సానుభూతిని సంపాదించిన కథావస్తువుగల నాటకం.

**tormentors** పార్శ్వ చట్రాలు, ఆచ్ఛాదన తెరలు

The vertical drape that masks the wings at each side of a proscenium arch. A tormentor may be a heavy wooden framework covered with rough painted canavas which is then covered with a softer ornamental fabric, or, as and is the case in many smaller auditoria, simply the ornamental drapery fabric.

పట–చట్ర రంగస్థలంలో పార్శ్వాలను కప్పి ఉంచడానికి వాడే చట్రాలు. ఇది మందపాటి చట్రంలో బిగించిన చిత్రిత క్యాన్వాసుగుడ్డ కావచ్చు; లేదా చిన్న నాటకశాలల్లో వాడే ఒట్టి క్యాన్వాసుగుడ్డ కావచ్చు. దీనిని నిలువుగా పార్శ్వాలు కనిపించకుండా ఉండడానికి కట్టే ఆచ్ఛాదన తెర. నాటకంలో వాడే తెరల రంగులకు దగ్గరగా ఉండి, వర్ణ సమన్వయంలో ఆ తెరల రంగులతో కలిసిపోయేటట్లుగా ఉంటుంది.

**tormentor lights** పార్శ్వ దీపాలు

Lighting instruments hung above the stage just upstage of the tormentors.

రంగస్థలం రెండు పక్కలా పార్శ్వ చట్రాల పైభాగాన కట్టబడిన దీపాలు.

**tour** యాత్ర, సంచారం

A trip made by a theatrical company to give a series of performances in different towns. Hence ***a touring company.***

ఒక వృత్తి నాటకసంస్థ కొన్ని నాటకాలను తయారుచేసుకుని పలు ప్రదేశాలలో ప్రదర్శించడం. అలా ప్రదర్శించే సంస్థను సంచార నాటకమండలి అంటారు.

**touring company** సంచార నాటకమండలి

See ***tour,*** above**.**

**tower** దీప వేదిక

A high stand or platform of wood or steel with one or more levels on which to place powerful spotlights. It is upstage right or up left or behind the tormentors, according to its use, and it will contain instruments to simulate sunrise, sunset, moonlight, and so on.

కొయ్యతోకాని స్టీలుతో కాని చేయబడిన ఎత్తయిన వేదిక. దీనిమీద చాలా శక్తిమంతమైన గురిదీపాలను ఉంచి ఈ వేదికను రంగస్థలం కుడివైపునగాని, ఎడమవైపున కాని పార్శ్వచట్రాల వెనుకగా ఉంచుతారు. దీని మీద దీపాలు సూర్యోదయాన్ని సూర్యాస్తమయాన్ని, వెన్నెలను అటువంటి ప్రత్యేక దీపనం కావాలసిన దృశ్యాల కోసం వాడతారు.

**Townley cycle** టౌన్‌లీ నాటక చక్రం

A collection of thirty-two English miracle plays dating from the reign of Henry VI, about the year 1450. Also called the Wakefield cycle, after the small town where they originated. They were written in the vernacular and express a more secular character than previous miracles.

1450 ప్రాంతాలలో రాయబడిన ఆంగ్ల మహిమా నాటకాల సమూహం. ఆ నాటకాల ఆవిర్భావ గ్రామాన్ని బట్టి వేక్‌ఫీల్డ్ నాటక చక్రం అని కూడా అంటారు. పూర్వపు మహిమా నాటకాల కన్న లౌకిక ప్రధానమైన కథా వస్తువులతో రాసిన నాటకాలను తమ ప్రాంతీయ మాండలికంలో ప్రదర్శించటం వీటి ప్రత్యేకత.

**track** ప్రతిభార మార్గం

Short for ***counterweight ttrack, currtain track***.

**tragedian** విషాద నాటక రచయిత / నటుడు

A term for the writer of tragedies and also a theatrical term for the actor who plays in the lead in tragedies.

విషాద నాటక రచయితకూ, విషాద నాటకంలో ప్రధాన నటుడుకి వర్తించే పదం.

**tragedy** విషాద నాటకం

One of the two basic genres of drama. Originally applied to the serious plays which formed the Greek dramatic festivals, as distinct from the comic ones (Comedy). Originating about the middle of the 6th century BC., tragedy, during all these centuries is known for its loftiness of theme and treatment, the nobility with which the hero suffers his misfortune and recognizes the justice of his suffering (in atonement for his tragic guilt), and which purges the spectator's mind and heart through terror and pity, leading to catharsis. There are definitions and different kinds of tragedy: the classical Greek tragedy described, if not wholly defined, by Aristotle; French classical tragedy which follows rules which the French critics of the time had deduced (though not quite correctly) from Aristotle; English Elizabethan tragedy (which mixes lofty and low, poetic and coarsely prosaic elements with immense theatrical effect in defiance of all rules); Spanish classical tragedy; German classical tragedy (Goethe and Schiller) which emulated Greek models while worshipping at the shrine of Shakespeare as well; and the modern tragedies of great dramatists like Ibsen, Strindberg, Hauptmann or Brecht. The one element which all these different types of drama have in common is that of compassion (Aristotle's pity and terror) with suffering humanity and the nobility of the hero.

రెండు శక్తుల లేదా ఇద్దరు వ్యక్తుల సంఘర్షణ. నాటకాంతాన నాటక ప్రధానపాత్ర పతనంతో అంతమయ్యే నాటకం. అరిస్టాటిల్ చెప్పినట్లు నాయకుడిలో ఉండే ఒక శీలలోపం అతని పతనానికి దారి తీస్తుందని, అది జీవిత సత్యాలను వెలువరించే అత్యుత్తమ సాహిత్య ప్రక్రియ అనీ తరువాతి విమర్శకుల అభిప్రాయంకూడా. 'ట్రాగోస్' (మేకపాట) నుంచి వచ్చిన ఈ పదం డయోనిసస్ ఉత్సవాలలో భాగమై ప్రపంచ చరిత్రలోనే అజరామరమైన నాటకకర్తలను అందించింది. బృందగానంగా ప్రారంభమైన ఈ ప్రక్రియలో థెస్పిస్ మొదటి నటుడ్ని, ఎస్కిలస్ రెండో నటుడ్ని, సొఫోక్లిస్ మూడో నటుడ్ని ప్రవేశపెట్టడం ద్వారా విషాద నాటక వికాసానికి దోహదం చేశారు. రెండు పురాతన నాటక ప్రక్రియలలో ఒకటైన విషాద నాటకం ట్రాగోస్ అనే మేక వేషం వేసుకున్న బృందగాయకులతో ప్రారంభం అయిందని, గ్రీకుల డయొనిసస్ ఉత్సవాలలో పాల్గొనే గంభీర నాటకమనీ, క్రీ.పూ. 6వ శతాబ్దం నుంచీ ప్రాచుర్యంలో ఉందని నాటక చరిత్రకారులు చెబుతారు. నాటక వస్తువు యొక్క ఉదాత్తత, దానిని నాటకంలో మలచడంలో చూపిన నేర్పు, ఒక ఉత్తమ నాయకుడు తనలోని శీల లోపం వల్ల పతనం

కావడం, ఆ పతనం ఎందువల్ల సంభవించిందో అన్న విషయం మీద అతనికి అవగాహన ఉండడం, అతను పడే బాధలు ప్రేక్షకులలో భయ, కరుణోద్వేగాలు కలిగి అది వారిలో క్షాళనకు దారితీయడం – అరిస్టాటిల్ పేర్కొన్న యీ అంశాలను గురించి అనంతంగా చర్చ జరుగుతూనే ఉంది. కాని 19వ శతాబ్దంలో బ్యూక్నర్, యితర యథార్థ వాద నాటకకర్తలూ అంతవరకు భావించిన విషాద నాటక లక్షణాలకు వ్యతిరేకంగా ఉదాత్త నాయకుడిని గురించి కాక, సమకాలీన సమాజంలో తన సమస్యలకు బలి అయిన వ్యక్తుల విషాద జీవితాలను నాటకాలుగా మలిచారు. అందువల్ల విషాద నాటకంలో ఎన్నో అంతర్భూతమైన లక్షణాలు, ఎన్నో విభిన్నమైన నాటక సంప్రదాయాలు కనబడతాయి. గ్రీకుల సాంప్రదాయిక విషాద నాటకం, ఫ్రెంచి సాంప్రదాయిక విషాద నాటకం (సమకాలిక విమర్శకులు అరిస్టాటిల్ చెప్పిన నాటక లక్షణాలను వారికి స్వశక్తి మేరకు అనుసరించినవి) ఇంగ్లీషువారి ఎలిజబెతాన్ ట్రాజడీ (అందులోని కవిత్వ సంపద, శైలీభేదాలు, హాస్యమిళితమైన విషాద సన్నివేశాల బిగువు), స్పెయిన్, జర్మనీల విషాద నాటకాలు, ఇబ్సన్, స్ట్రిన్డ్ బెర్గ్, హాప్‌మన్, బ్రెష్ట్ వంటి ఆధునిక నాటకకర్తల విషాద నాటకాలు. ఇంత వైవిధ్యంతో రాయబడిన విషాద నాటకాలలోను ఏకైక సామాన్య లక్షణం – ఆర్తమానవకోటి యెడ కనపరిచే ఆర్ద్రత, దయ.

**tragi-comedy** విషాద హాస్య నాటకం

A play that develops tragically, but ends happily; often by the use of *deus ex machina*. Also used when a play develops both tragic and comic elements. From Plautus (who invented the word) to Lessing a term denoting a play which does not correspond to the usual definition of Comedy or Tragedy. The term was later applied to plays which did not end with the death of the hero. (Corneille first called his *Le Cid* a tragicomedy).

విషాద నాటకంలాగా ప్రారంభమై చివరకు సుఖాంతంగా ముగిసే నాటకం. ఈ ముగింపు ఎక్కువగా "యంత్రం ద్వారా దిగిన దేవుడి" వలన సుఖాంతం అవుతుంది. ఒక్కొక్కప్పుడు విషాద సంఘటనలు, హాస్య సంఘటనలు సమాంతరంగా నడుస్తూ నాటకం సుఖాంతమైనా దానికి ఈ పదాన్నే వాడతారు. ఈ మాటను మొదటిసారి ఉపయోగించిన రోమన్ నాటక రచయిత ప్లాటస్ నుంచి లెస్సింగ్ దాకా అటు హాస్యనాటకాలకు కాని యిటు విషాద నాటకాలకుగాని చెందని ఒక మిశ్రమ ప్రక్రియగా రూపొందింది విషాద హాస్య నాటకం. రాను రాను విషాద నాయకుని మరణంతో అంతం కాని గంభీర నాటకాలకు కూడా ఈ పదాన్నే వర్తింపచేశారు. కార్నెల్ తన 'ది సిడ్' అనే నాటకాన్ని విషాద హాస్యనాటకమే నన్నాడు. తరువాతి విశ్లేషణకారులు ఈ ప్రక్రియను యింకా లోతుగా చర్చించి షేక్స్‌పియర్ ప్రభృతుల నాటకాల ఆధారంతో ఇందులోని హాస్య విషాద అంశాలు పరస్పర పూరక ఉద్వేగాలని నిరూపించారు.

**tragic flaw** విషాద నాయక దోషం

A trait of character in the principal figure of a tragedy which leads to his doom. From the doctrine of 'hamartia' ("defect of character", "false step") in Aristotle's *Poetics.*

విషాద నాటక నాయకుడు అన్ని విధాలా ఉత్తముడైనా ఏదో ఒక్క విషయంలో లోపం కలిగివుంటాడన్న అరిస్టాటిల్ సిద్ధాంతం.

**tragic hero** విషాద నాటక నాయకుడు

The central figure in a tragedy. Aristotle described the tragic hero as a man who passes from happiness to misery, not a result of vice or baseness, but because of a flaw of character and error in judgement. He must arouse pity and fear in the audience. In modern drama the tragic hero is more likely to be a representative common man or woman whose fall does not have the side-spread repercussion of that of the classical hero.

విషాద నాటకంలో ప్రధాన పాత్ర. అరిస్టాటిల్ ఈ విషాద నాటక నాయకుడిని వర్ణిస్తూ ఏదో ఒక దుర్వ్యసనం వల్లనో లేదా నీచమైన ప్రవృత్తివల్లనో కాక పాత్రలోని 'శీల లోపం వల్ల' లేదా 'నిర్ణయంలోని తప్పిదం' వల్ల అతని పతనం సంభవిస్తుందని

చెప్పాడు. నాయకుడి ఇటువంటి పతనం ప్రేక్షకులలో భయోత్పాతాన్ని, కారుణ్యభావాన్ని కలిగిస్తుందని అరిస్టాటిల్ భావన.

**tragic irony** విషాద నాటకీయ వ్యంగ్యం
Dramatic irony, applied to tragedy.
విషాద నాటకంలో కానవచ్చే నాటకీయ వ్యంగ్యం.

**tragic relief** విషాద విరతి, విషాదోపశమనం
A relieving scene or incident, intended to loosen the intensify in a tragic play.
విషాద నాటకంలో ఉండే తన్యతను, విషాదాత్మకమైన ఉత్కంఠను తగ్గించడానికి ఉద్దేశించిన ఒక రంగం లేదా సన్నివేశం.

**tragoedia** మేక పాట
Comes from the word "Tragos", meaning "goat", "Tragedic" means "goat song", the dithyramb to Dionysus that is considered the origin of drama.
గ్రీకు భాషలో 'ట్రాగోస్' అంటే మేక. 'ట్రగోడియా' అంటే మేక పాట. ఈ పాటలను వసంతోత్సవ సమయంలో డయోనిసస్ దేవుడి కోసం పాడేవారు. ఆ బృందగానాల నుంచే గ్రీకు నాటకం ఆవిర్భవించిందని చెబుతారు.

**transformation scene** ప్రత్యక్ష దృశ్య పరివర్తనం
A portion of an entertainment in which the entire setting is changed, as if by magic, in view of the audience, through the use of flaps, scrim, lighting effects, etc. See ***avista change.***
ఒక నాటక ప్రదర్శనలో ఒక దృశ్యం ప్రేక్షకుల కళ్ళముందే హఠాత్తుగా మారిపోవడం. దీనికోసం ప్రత్యేక దీపన విధానాల్ని, స్క్రిమ్ మొదలైన సాంకేతిక పరికరాలను వాడతారు. 19వ శతాబ్దం, 20వ శతాబ్దం మొదటి భాగంలో వృత్తి నాటకరంగంలో ఈ పరివర్తనం ఎక్కువగా ఉండేది.

**transitional scene** అనుబద్ధ దృశ్యం
A scene of no particular dramatic importance in itself, but serving to connect two important scenes.
దానిఅంతట దానికి ప్రత్యేకత లేకపోయినా, రెండు ప్రాముఖ్యం కల రంగాలను కలిపే చిన్న రంగం.

**transparency** వల తెర, వల గుడ్డ
See ***gauze.***

**trap** భూగారం, నేలమాళిగ
Opening in the stage floor enabling the actors to appear or disappear magically.
రంగస్థలం మీద కనిపించకుండా కప్పబడి వుంచిన నేలమాళిగ. అకస్మాత్తుగా పాత్రలు ప్రత్యక్షం కావడం, అదృశ్యం కావడం దీని ద్వారా జరుగుతుంది.

**traveller** చీలిక తెర
A term used in the U.S. for a stage curtain that divides in the middle to open to the sides of the stage. Also called ***traverse curtain.***
మధ్యలో విడిపోయి రెండు పక్కలకు పోయే తెర.

**traverse curtain** చీలిక తెర
See ***traveller,*** above.

**trick work** లాఘవ క్రియ

The use of traps and other mechanical devices in creating illusions on stage. Depended on acrobatic skills of the actor and meticulous preparation and execution of materials by the technicians.

భూమాళిగల ద్వారానూ, ఇతర యంత్రసామగ్రితోను రంగస్థలం మీద భ్రమ కల్పించే అద్భుత దృశ్యాలు. నటీనటుల అంగవిన్యాస లాఘవం, సాంకేతిక నిపుణులు యంత్రాలను వాడడంలో చూపే లాఘవం – ఈ లాఘవక్రియలకు మూలకందాలు.

**trilogy** నాటక త్రయం

The three-play format, allowing the Greek dramatist some flexibility to follow his protagonist from one setting and action to another but not within the same play.

గ్రీకు ఉత్సవాల్లో ఒక రోజు ప్రదర్శించే ఒక రచయిత రాసిన మూడు విషాద నాటకాలు. ఇవి మొదట మొదట ఒకే నాయకుడి జీవితానికి చెందినవై ఉండాలన్ని నియమం ఉన్నా, రానురాను వేరు వేరు నాయకులు ఉన్న నాటకాలు కూడా ఒకే రోజు ప్రదర్శింప బడేవి.

**trim** సరిచేయు

To adjust a scenic unit such as a tormentor or teaser to the correct positions.

రంగతోరణం అంచు (teaser) ని గాని, పార్శ్వ చట్రాలను (tormentors) గాని ప్రదర్శనావసరాలకు పనికి వచ్చేలా సరిచేయడం.

**trim props** అంలకార సామగ్రి

Properties, such as pictures, which do not rest on the stage floor. Small pieces of furniture intended only for decorative purposes.

బొమ్మలు, ఆటవస్తువులు వంటి రంగస్థలం మీద నిలబడలేని రంగపరికరాలు. ఈ చిన్నచిన్న పరికరాలను రంగాలంకారానికి ఉపయోగిస్తారు.

**trip line** మడత తాళ్లు

A set of lines attached to the bottom of a drop which when raised doubles the drop onto itself. Tripping is essential when the gridiron is too low to permit a full drop from being raised above the sightlines.

ముందుతెర కింద భాగాన కట్టే తాళ్ళు. లాగినపుడు తెర రెండుగా ముడుచుకుపోతుంది. రంగ ద్వారపు పైన ఎత్తు తక్కువగా ఉన్నపుడు తెర మొత్తం నిలువుగా పైకిపోయి రంగవసారాలో నిలవదు కనుక దానిని మడవడం తప్పనిసరి.

**tritagonist** తృతీయ నటుడు

In 5th C. B.C Greece, the third actor of a tragedy, said to have been introduced by Sophocles.

క్రీ.పూ. 5వ శతాబ్దంలో గ్రీకు నాటకంలో ప్రవేశపెట్టబడిన మూడో నటుడు. మొదటి నటుడిని థెస్పిస్ ప్రవేశపెట్టాడని, రెండో నటుడ్ని ఎస్కిలస్ ప్రవేశపెట్టాడని, మూడవ నటుడ్ని ప్రవేశపెట్టినవాడు సాఫోక్లిస్ అని గ్రీకు నాటక చరిత్ర చెబుతున్నది. ఈ మూడవ నటుడి ప్రవేశంతో నాటకం సంఘర్షణాత్మకమై సన్నివేశాల నైశిత్యానికి దారితీసి సంపూర్ణ నాటకంగా రూపొందింది.

**trope** మధ్యయుగీన మత నాటకం

In drama, the early medieval expansions of liturgical texts which were acted during the church services, first at Easter and then at Christmas.

పురాతన మధ్యయుగీన కాలంలో ప్రార్థన గ్రంథాలను నాటకీకరించి ముందు చర్చిలో ప్రార్థనసమయాలలోను, ఆ తరువాత ఈస్టర్, క్రిస్టమస్ సమయాలలోను ప్రదర్శించడం జరిగేది. అలా ప్రదర్శించిన నాటకం.

**tryouts** ఎంపిక పరీక్షలు

Auditions. A try-out hearing, usually competetive of an actor or other performer seeking employment or selection in the cast.

నాటకంలో పాత్రల్ని నిర్ణయించడానికి చేసే రూపగాత్ర ఉద్వేగ ప్రకటనా పరీక్షలు. ఒక నాటకంలో ఒక్కొక్క పాత్రకు తగినవారుగా భావించిన నటులను పిలిచి వారి గాత్రాన్ని, వారి సంభాషణా చాతుర్యాన్ని విని అందులో ఒకరిని ఆ పాత్రకు ఎంపిక చేయడం.

**truthfulness** ఋజు భావం, నిజాయితీ, సంపూర్ణ సత్యభావన

Stanislavsky's dictum that the actor must believe in everything that takes place on the stage before he asks his audience to believe it. Every moment on stage must be filled with belief - in the truthfulness of the emotions felt and the actions carried out - without which the performance will be mechanical and empty.

స్తానిస్లావ్‌స్కీ నటశిక్షణలో ఒక సూత్రం. నటుడు తన పాత్రయెడ రుజు భావాన్ని పెంపొందించుకుంటేనే పాత్రకు సరైన న్యాయం చేకూర్చగలడని ఆయన భావం. నటునికి తన పాత్ర యెడ నమ్మకం లేకపోతే తన ప్రేక్షకులకు నమ్మకాన్ని కలిగించలేడని అంటాడు స్టాన్‌స్లావ్‌స్కీ. రంగస్థలం మీద ఉన్న ప్రతిక్షణం తాను చూపే ఉద్వేగాలు, తాను చేసే కార్యకలాపాలు నిజమని తాను నమ్మాలి, ప్రేక్షకులను నమ్మించాలి. లేకుంటే ప్రదర్శన యాంత్రికప్రాయంగా తయారవుతుంది.

**turn in** అభిముఖ చలనం

To face or move toward centre stage.

ప్రేక్షకులకు అభిముఖంగా తిరగమని నటుడికి దర్శకుడిచ్చే పిలుపు.

**turn out** ప్రతిముఖ చలనం

To face or move away from centre stage.

రంగస్థలం మధ్య భాగం నుంచి పక్కకు తప్పుకుని మరొక నటుడికి ఆ స్థలాన్ని యివ్వాలన్న దర్శకుడి ఆదేశం.

**turning point** మలుపు, పరాకాష్ఠ సన్నివేశం

Another word for crisis, used in discussion of play structure to mean the turning point of the action, after which all events move in a certain direction. In a 5-act structure this often occurs in Act III.

అయిదంకాల నాటకంలో ఈ మలుపు మూడవ అంకంలో వస్తుందని విమర్శకుల అభిప్రాయం. నాటకంలో వచ్చే సంకటస్థితికి మరోపేరు. నాటక రచనా పద్ధతిని గురించి చర్చించేటప్పుడు నాటకంలోని పరాకాష్ఠ సన్నివేశం తరువాత ఇతివృత్తం మలుపుతిరిగి సంఘటనలన్నీ ఒక పద్ధతిలో నడిచి ముగింపుకు వస్తాయి.

**two fold** మడత చట్రం

Two flats hinged together so as to stand alone.

రెండు చట్రాలను కలిపి కట్టడం. కట్టిన తర్వాత వాటిని తెరిచి నిలబెడితే వాటంతట అవే నిలుస్తాయి. దీనిని పుస్తక చట్రం అని కూడా అంటారు.

**type casting** మూసనట నిర్ణయం

To select actors according to the physical attributes - looks and personality - of an actor to a specific part.

నాటకంలో ఉండే పాత్రలకు సరిపోయే విధంగా నటులను ఎన్నుకోవడం – ముఖ్యంగా శరీర లక్షణాలను పరిగణనలోకి తీసుకొనే ఎంపిక.

**type character** మూస పాత్ర

Character drawn according to an established pattern of human behaviour (e.g. the jealous husband, the miserly merchant, etc.) and exhibiting little or no individual qualities. Also called ***stock character.***

నిత్య జీవితంలో ఎదురయ్యే వ్యక్తులలో కనిపించే కొన్ని లక్షణాల వల్ల అటువంటి పాత్రలనే నాటకాలలో ప్రవేశపెడితే ప్రేక్షకులు ఆ పాత్రని, ఆ పాత్ర స్వభావాన్ని, ఆ పాత్ర చేసే కార్యకలాపాలని గుర్తించడం తేలిక. అలా ఇది వరకే లక్షణ నిర్ణయం జరిగిపోయి తేలికగా గుర్తుపట్టడానికి వీలైన పాత్ర. మనకు ఇదివరకే తెలిసిన ప్రవర్తనా విధానం ద్వారా లక్షణాలను గుర్తించగలిగిన పాత్ర. కోపిష్టి మొగుడు, అనుమానపు పెళ్లాం, పిసినిగొట్టు వర్తకుడు వంటివి ఇటువంటి మూసపాత్రలు.

# U

**uber-marionette** యూబర్ మారియొనెట్, అతిబల పుత్తలిక

Also called ***supermarionette.*** Gordan Craig's super puppet, the articulated figure that would replace the living actor in his ideal theatre.

గోర్డాన్ క్రెయిగ్ అనే బ్రిటిష్ దర్శకుడి దృష్టిలో రంగస్థలం మీద నటించే నటుడికి బదులు నటించే నిలువెత్తు బొమ్మ. Supermarionette ('ఆడించే పెద్దబొమ్మ' అని అర్థం).

**ultra-violet lights** అల్ట్రా వయొలెట్ దీపాలు, నీలి దీపాలు

Special equipment used in conjunction with special fluroscent paints, make-up, or materials to produce the familiar back-light effects.

నీలి దీపం కాంతిలో ప్రత్యేక ఫలితాలను సాధించడానికి ప్రత్యేక వేషరచన బాగా కనిపించే విధంగా వాడే ప్రత్యేక అతినీలలోహిత (ఆల్ట్రా వయొలెట్) దీపాలు.

**understudy** అభ్యాస నటుడు

An actor-in-waiting, prepared to step in to play a major role if the principal performer is unable to perform.

ఒక ప్రధాన పాత్రను చదివే మరొక నటుడు. ప్రధాన పాత్రను వేసే నటుడు రాకపోతే అతని స్థానాన్ని తీసుకుని ఆ పాత్రను వేయడానికి సిద్ధంగా ఉండడానికి తయారు చేసిన నటుడు.

**unemphatic curtain** ఓటి ముగింపు

The closing of a play without any effective line or action.

ఏ రకమైన పటిష్ట నాటకకార్యంతో కాని సంభాషణతో కాని ముగించని నాటకం.

**unit set / unit setting** ఏకాండీ దృశ్యబంధం

A design technique; a setting that is not changed during the performance though locales change in the course of the action. This is a popualar approach for the production of Shakespeare's plays, which otherwise would demand dozens of scene shifts.

ఒక దృశ్య రచనా విధానం. మొత్తం నాటకాన్ని – ఎన్ని వేరువేరు నటక్షేత్రాలు, రంగాలు ఉన్నా – ఒకే దృశ్యబంధం ముందు అతికొద్ది మార్పులతో ప్రదర్శించడం. షేక్స్‌పియర్ నాటకాలలో ఈ పద్ధతి అవలంబింపబడుతున్నది. లేకపోతే అనేక రంగాలు, రంగక్షేత్రాలు వున్న నాటకాలలో ప్రతి రంగానికి దృశ్యబంధం మార్పు జరగాలి. అది శ్రమతోను, కాల వ్యవధితోను కూడుకున్నది.

**unities** ఐక్యత్రయం

Often called Aristotelian unities - of action, time and place. Though Aristotle mentioned only the unities of time and action, French neoclassicists of the 16th and 17th centuries added 'place' and made the unities a rule for drama. (developed in Italy in the 17th century and formulated by Jean Mairet.)

అరిస్టాటిల్ విషాద నాటకాన్ని గురించి చెబుతూ నాటకంలో కార్యఐక్యత (unity of action), స్థల ఐక్యత, కాల ఐక్యత (of time) ఉండాలని చెబుతాడు. నిజానికి అరిస్టాటిల్ పేర్కొన్నది కాల, కార్య ఐక్యతలనే. కాని నూత్న సంప్రదాయ వాదులు 16, 17 శతాబ్దాలలో స్థల ఐక్యతను కూడా జతచేసి ఈ మూడు ఐక్యతలూ నాటకంలో తప్పకుండా ఉండాలన్న నియమాన్ని అనుసరించారు.

**unity of action** వస్త్వైక్యత, కార్యైక్యత

The rule that action must all relate to a single plot only.

నాటక కార్యాలన్నీ ఒకే ఇతివృత్త పరిధిలో ఉండాలన్న నియమం.

**unity of place** స్థలైక్యత

The rule that the place of action cannot change.

నాటకకార్యం జరిగే స్థలంలో మార్పు ఉండకూడదన్న నియమం.

**unity of time** కాలైక్యత

The rule that stage time should be congruent with real time.

నిజమైన కాలపరిధికి, నాటకకథ జరిగేకాల పరిధికి సంబంధం ఉండాలనీ, అది ఒక రోజునుమించి ఉండకూడదనే నియమం.

**unity theatre** సమ్యక్ నాటక రంగం

A British left-wing theatre group of amateur actors (often, however, with a strong admixture of professionals) formed in 1936 as part of the struggle against Nazism and Fascism. Its small theatre in the King's Cross area of London saw the first performances of many important left-wing plays of the period and many hard-hitting satirical Revues. This tradition is vigorously continued to the present.

నాజిజంకు, ఫ్యాసిజంకు వ్యతిరేకంగా 1936లో బ్రిటన్‌లో బయలుదేరిన వామపక్ష నాటకరంగం. లండన్‌లోని కింగ్స్‌క్రాస్ ప్రాంతంలో వున్న చిన్న నాటకశాలలో ప్రపంచ ప్రఖ్యాత వామపక్ష రచయితలైన బ్రెఖ్ట్, ఓడెట్స్ వంటి రచయితల నాటకాలను ప్రదర్శించిన నాటకసంస్థ. ఈ నాటకసంస్థ అధిక్షేప నాటకాలు, వ్యంగ్య నాటకాలు ఆడడంలో ప్రసిద్ధికెక్కింది.

**university theatre** విశ్వవిద్యాలయ నాటకరంగం

Theatre activity, within the framework of universities can be grouped under three headings. 1) the teaching of the skills of acting, directing and design with a view to training professionals in theatre. 2) Amature performances by students which will be a breeding ground for professional personnel in theatre. 3) Performers who will recreate old plays for reconstructing performance history.

విశ్వవిద్యాలయాలలో ఉండే నాటక విభాగాలలో వారి ఆధిపత్యంలో నడిచే నాటకశిక్షణ, ప్రదర్శన. సామూహికంగా అటువంటి నాటకరంగాన్ని గురించి చెప్పే మాట. విశ్వవిద్యాలయ నాటకరంగంలో ప్రపంచవ్యాప్తంగా మూడు విభిన్నమైన కార్యక్రమాలు జరుగుతున్నట్లు గమనించవచ్చు. 1) నాటక ప్రదర్శనకు అవసరమైన నటన, దర్శకత్వం, నేపథ్య నైపుణ్యం – వంటి విషయాలలో ఆయా శాఖల విద్యార్థులకు శిక్షణనిచ్చి వారిని వృత్తినాటకరంగంలో పనిచేయడానికి అనువుగా తీర్చిదిద్దడం. 2) సంచార నాటక మండలుల (రిపర్టరీ) లోను, శిక్షణా శిబిరాలలోను ఔత్సాహిక నటులకు శిక్షణనిచ్చి నాటకరంగ పురోభివృద్ధికి తోడ్పడడం. 3) నాటక చరిత్రలోని పూర్వ నాటకాలను పునఃప్రదర్శనల ద్వారా ఆనాటి రంగస్థల చరిత్రను పునర్నిర్మించడం. ఈ చివరి అంశాన్ని ముఖ్యంగా నాటకరంగ పరిశోధనాశాఖలు చేపడతాయి. ఈ పని ఇవాళ జర్మన్

విశ్వవిద్యాలయాలలో ఎక్కువగా జరుగుతున్నది. ఇవి కాక నాటక ప్రదర్శనారీతులను గురించిన పరిశోధన కూడా విశ్వవిద్యాలయాల ముఖ్య కర్తవ్యాలలో ఒకటి.

**up** ఎగువ, ఊర్ధ్వ

Same as ***up stage.***

**up centre** ఎగువ మధ్య, ఊర్ధ్వ మధ్య

Same as ***up stage.***

**up left** ఎగువ వామ, ఊర్ధ్వ వామ

Same as ***up stage.***

**up right** ఎగువ దక్షిణ, ఊర్ధ్వ దక్షిణ

Same as ***up stage.***

**up stage** ఊర్ధ్వరంగం

The stage area furtherest from the audience in contrast to down stage which is the area closest to the audience.

ప్రేక్షకులకు దూరంగా ఉండే రంగస్థల భాగం. ప్రేక్షకులకు ముందున్న భాగం అధోరంగం అనీ, వెనక వున్న భాగం ఊర్ధ్వరంగం అనీ పేర్కొంటారు.

**upper stage** ఎగువ / ఊర్ధ్వ రంగస్థలం

In the Elizabethan theatre, a gallery directly over the inner stage and slightly projecting over the outer stage, with a balcony overlooking the audience. It was chiefly used as the scene of action on city walls, towers, balconies, and those other localities so frequently designated in Elizabethan stage-directions as “above”. It was curtained and hence, like the inner stage below, could be set with properties.

ఎలిజబెత్ కాలం నాటి రంగస్థలాల లోపలి రంగస్థల (ఇన్నర్ స్టేజ్) పైన ఉండే బాల్కనీలాంటి మరో రంగస్థలం. కోటలు, బురుజులు, బాల్కనీలపై జరిగే దృశ్యాలు యిక్కడ చూపించేవారు. దీనిని కూడా తెరలతో ఆచ్ఛాదనం చేసేవారు కనుక దీని వెనుక కూడా రంగపరికరాలను ఉంచడానికి వీలుండేది.

**up stage area** ఊర్ధ్వ రంగ కక్ష్య

Same as ***up stage.***

**usher** ఆసన నిర్దేశకుడు / సహాయకుడు

A person who leads spectators to their seats and distributes programme sheets.

నాటకశాలలో తమ స్థలాలను గుర్తించడానికి ప్రేక్షకులకు సహాయపడే వ్యక్తి.

**utility character** ఉపయుక్త పాత్ర

In playwriting, a character who is of limited value in the plot but useful for transmitting exposition.

నాటకంలో అప్రధానమైన పాత్రే అయినా ముఖ్యమైన సమాచారాన్ని ఇవ్వడానికి పనికి వచ్చే పాత్ర.

# V

**vagabond theatre** దేశదిమ్మరి నాటకరంగం

A term used by theatre historian Ronald Harwood to describe the troupes of players who, after the fall of Rome, kept theatre alive by travelling the countryside performing wherever they could for whatever they could get.

రోనాల్డ్ హార్‌వుడ్ అనే అమెరికన్ నాటక చరిత్రకారుడు రోమన్ సామ్రాజ్య పతనానంతరం వచ్చిన నాటక ప్రదర్శనలను గురించి వాటిని దేశదిమ్మరి నాటకసంస్థలు అన్నాడు. సంచార నటులు ఊరూరా తిరుగుతూ దొరికినదానితో తృప్తిపడుతూ నాటకాలు ఆడుతూ నాటకరంగాన్ని బతికించే విధానాన్ని దేశదిమ్మరి నాటకరంగం అంటాడు హార్‌వుడ్. ఈ సంచారులు బహుశః కుటుంబవినోదులు. గారడీ, ఆంగిక లాఘవ ప్రదర్శన, పాటలు, నృత్యాలు, చిన్నచిన్న హాస్యనాటికలు ప్రదర్శిస్తూ ఊరూరా తిరిగి గ్రామీణ ప్రజలను సంతోషపెట్టేవారు.

**variety** చౌ చౌ

1. A mixed performance, consisting of a variety of turns or numbers; songs, acrobats, short sketches etc. In England most variety shows used to be performed in music halls; in America in Vaudeville or Burlesque houses.

2. Also the name of a U.S. theatrical newspaper.

1) పాటలు, హాస్య ప్రసంగాలు, ఆంగిక విన్యాసాలు – ఇవన్నీ కలిసిన వినోద ప్రదర్శన. ఇంగ్లండులో సంగీత నాటకశాలల్లోను, అమెరికాలో 'వాడెవిల్' అనే ప్రహసన నృత్యశాలల్లోను ప్రదర్శింపబడేవి.

2) అమెరికాలోని ఒక రంగస్థల పత్రిక.

**vaudeville** అధిక్షేప నాటకం, సంగీత నృత్య ప్రహసనిక

An entertainment popular in U.S. in early 20th century. Consists of singing, dancing and comedy in individual sketches with no plot or connecting thread.

20వ శతాబ్దం మొదటి భాగంలో అమెరికాలో ప్రచారంలో ఉన్న సంగీత–నృత్య–హాస్య ప్రధాన నాటకం. ఇతివృత్తం లేకపోయినా ఒక సన్నివేశానికి మరొక దానికి సంబంధం లేకపోయినా, హాస్య ప్రధానం కనుక దీనికి ప్రచారం వచ్చింది.

**vehicle** వాహకం

A play depending largely on its major role or roles, said to be a vehicle for the star who plays in it.

ఒకే పాత్ర ప్రధానంగా ఉండి, ఆ పాత్రను ఓ పేరున్న నటుడు ధరించడానికి వీలుగా రూపొందించిన నాటకం.

**verse drama** పద్య / కవితా నాటకం

Drama written in verse. From earliest times verse was used in drama to remove the action from the trivia of everyday life and elevate it to the plane of the mythical, royal or sublime. Gods, heroes and kings, who were not supposed to be concerned with the ordinary mundane things of existance had to speak an elevated language. It was only in comedy and in dialogue ascribed to comic characters that prose gradually gained a foothold in drama. In Elizabethan tragedy, for example, most of the elevated passages remained in blank verse while comic episodes, but also more down-to-earth passages of the chief tragic character, could be in prose (like Hamlet's instructions to the actors). With the rise of Naturalism verse was increasingly banished from the stage, simply because it does not occur in real life. Twentieth century practitioners of drama in verse include Hofmansthal, Materlinck and Eliot, Maxwell Anderson, Brecht, Auden and Isherwood.

కవితా మాధ్యమంలో రాయబడ్డ నాటకం. పురాతన కాలం నుంచీ నాటకాన్ని నిత్యజీవితంలో ఉండే అల్ప విషయాలకు దూరంగా ఉదాత్త విషయాలను గురించిన ఇతివృత్తాలు ఆధారంగా రచించారు. పౌరాణిక కథలు, భగవత్కథలు, రాజుల కథలు వీటికి ఆలంబనాలైనాయి. మామూలు వ్యక్తులు మాట్లాడే సామాన్య భాషకు ప్రతిగా ఆయా నాయకులకు కవిత్వ మాధ్యమాన్ని ఎన్నుకున్నారు. వచనం హాస్యపాత్రలకే పరిమితం అయిపోయింది. ఎలిజబెత్ కాలం నాటి నాటకరంగంలో ఉదాత్త ప్రతీకాత్మకమైన భాష, బ్లాంక్‌వర్స్ పద్య మాధ్యమం ప్రధానమైనాయి. ఆ తరువాత 'ద్విపాద' (కప్లెట్) పద్యాలలో నాటకాలు రాశారు. వాస్తవిక యితివృత్తాలు పౌరాణిక యితివృత్తాలను తోసిరాజనడంతో పద్య మాధ్యమం క్రమేపీ అంతరించిపోయి గద్య మాధ్యమంలో నాటకాలు రాయడం మొదలైంది. 20వ శతాబ్దంలో కూడా పద్యాన్ని మాధ్యమంగా చేసుకొని నాటకాలు రాసినవారిలో హాఫ్‌మన్‌స్థాల్, మాటర్‌లింక్, టి.యస్. ఇలియట్, మాక్స్‌వెల్ ఆండర్‌సన్, బ్రెఖ్ట్, ఆడెన్, క్రిస్టోఫర్ ఐషర్‌వుడ్‌లు ముఖ్యులు.

**verisimilitude** వాస్తవికతా భావం

Creating the impression of the reality in the audience so that it will accept the characters and actions as true to life. Aristotle believed that the audience must be convinced of the logic of the fiction it sees in the drama.

ప్రేక్షకుల మనసుల్లో ఒక సంఘటనను "వాస్తవమే సుమా!" అనిపించుకుంటేనే ఆ సంఘటనను వారు ఆమోదిస్తారు. ఆ వాస్తవికత సంఘటన లేదా పాత్రల 'సంభావ్యత' మీద ఆధారపడి ఉంటుంది. అలాగే అరిస్టాటిల్ కూడా ప్రేక్షకులు నాటకకథలో ఉండే కల్పనలోని తార్కికతను ఆమోదిస్తేనే నాటకం విజయవంతం అవుతుంది – అంటాడు.

**veritism** యథార్థత

The style of dramatic presentation propouned by Constantin Stanislavsky, the great Russian actor-director; "art into life and life into Art," a breaking down of all artificial theatricalisms.

నాటక ప్రదర్శనా విధానానికి స్టానిస్లావ్‌స్కీ ప్రతిపాదించిన మార్గదర్శక సూత్రం. అతిశయోక్తులను, అసత్యాలను పరిహరించి నాటక పాత్రల్లో నిమగ్నత, చేస్తున్న అన్ని నాటక కార్యకలాపాల్లోను నిజాయితీ ఉండాలన్న ప్రతిపాదన.

**verse play** పద్య / కవితా నాటకం

Same as ***verse drama.***

**Vice** దుష్టుడు, నీతిదూరుడు

A stock character of wickedness in the morality plays. Usually more a buffoon than a serious threat, Vice fought Good Deeds and was vanquished to Hell.

నైతిక ప్రధాన నాటకంలో 'దుర్నీతి' దుర్మార్గాన్ని వ్యక్తీకరించే మూసపాత్ర. ప్రమాదకరమైన వ్యక్తిగాకన్న విదూషకుడుగా ప్రత్యక్షమయ్యే ఈ పాత్ర 'సన్మార్గుడు' అనే పాత్రతో విరోధించి చివరకు నరకంలోకి నెట్టివేయబడతాడు.

**Victorian** విక్టోరియా కాలంనాటి

A term applied to the era of Queen Victoria - noted for prudery and ostentatiousness in art.

విక్టోరియా రాణి కాలానికి చెందిన నాటకం. ఆ కాలంలో ప్రచలితమై ఉన్న ఆడంబరతకు, తెచ్చిపెట్టుకున్న తనానికి నిదర్శనంగా నిలిచే ఏ కళారూపానికైనా ఇదే విశేషణాన్ని వాడతారు.

**viewpoint** దృక్పథం

An attitude of mind, or the circumstances of an individual that contribute to an attitude.

నాటకంలో రచయిత దృష్టి కోణం. నాటక ప్రదర్శనలో దర్శకుని దృష్టికోణం. మామూలుగా ఇవి రెండూ ఒకటి కావచ్చు. ఒక్కొక్కప్పుడు రచయిత దృష్టి కోణానికి భిన్నంగా దర్శకుడు నాటకాన్ని వ్యాఖ్యానించడం కద్దు.

**villain** దుష్ట పాత్ర

The evil character who opposes the hero or the heroine.

నాటకంలో ప్రతి దుష్ట పాత్ర 'విలన్' అయినా, మామూలుగా ఈ పదాన్ని ప్రధాన దుష్ట పాత్రకే వాడతారు. నాటకంలోని ప్రధానపాత్రకు – నాయకునికి లేదా నాయికకు – వ్యతిరేకంగా పనిచేసే వ్యక్తి.

**visible scene change** ప్రత్యక్ష పరివర్తనం

See ***avista change.***

**voice** స్వరం

Sound produced by the vocal organs of living beings.

నటుడి వాచిక విధానంలో రెండు భాగాలున్నాయి. ఒకటి దృఢమైన స్వరోత్పత్తి; రెండోది స్పష్టమైన ఉచ్చారణ.

**voice projection** స్వర ప్రక్షేపం

Control of loudness so that even those in the last row can hear and understand every word of dialogue in the play. Projection requires good breathing techniques to produce a loud, firm voice; a relaxed and open throat so that the words are spoken distinctly.

స్వరాధిక్యతను, బిగ్గరితనాన్ని నియంత్రిస్తూ నాటకశాలలో చివరి వరసలో కూర్చున్న ప్రేక్షకునికి కూడా ప్రతి మాట వినిపించే విధంగా మాట్లాడడం స్వర ప్రక్షేపం. ఈ ప్రక్షేపాన్ని సాధించడానికి దృఢమైన, స్పష్టమైన వాచికం ఉండాలి. దానికిగాను నియమబద్ధమైన ఉచ్ఛ్వాసనిశ్వాసాలు అవసరం. కండరాల సారళ్యాన్ని, వివృత కంఠస్వరాన్ని సాధన చేస్తే స్వరం నొక్కుకుపోయినట్లుగా ఉండక విస్పష్టంగా, అనునాదక విస్ఫోరకంగా ఉంటుంది. స్పష్టోచ్చారణ, ప్రతిపద స్పష్టతను సంతరించుకొని నటుడి వాచిక విధానాన్ని ఉద్దీప్తం చేస్తుంది.

**volume** స్వరప్రబలత

Fullness of tone; loudness.

నటుడు తన స్వరానికి యిచ్చే పరిమాణం. స్వర ప్రబలత, బిగ్గరి తనం.

# W

### wayang — వాయాంగ్

The national drama of Java, popular and widespread throughout the island. A type of shadow play employing flat puppets made of leather. The stories of the performance are based on Hindu and Javanese legend and folklore.

జావాలో ప్రఖ్యాతిగాంచిన తోలుబొమ్మలాట. ఆ దీవిలో జాతీయ నాటక ప్రక్రియ కూడా. తోలుబొమ్మలను తెల్లటి గుడ్డ వెనక నుంచి ఆడించే ప్రక్రియ. "గామెలాన్" అనే వాద్యబృంద సంగీత సహకారంతో హిందూదేశంలోని జావాలోని పౌరాణిక జానపద గాథల్ని ప్రదర్శించే బొమ్మలాట ప్రక్రియ.

### wagon stage — శకట రంగస్థలం

A low platform on wheels or casters on which a set may be placed and then moved quickly into place.

16వ శతాబ్దంలో యూరప్‌లో నాటక ప్రదర్శనలను జరపడానికి అవలంబించిన పద్ధతి. ఒక పెద్ద శకటంలో నటీనటులు ప్రయాణం చేస్తూ ఆ శకటాన్నే రంగస్థలంగా వాడుతూ నాటకాలు ప్రదర్శించేవారు.

### walk on part — గుంపునటుడు

An actor in a play without lines. An extra, a super. Sometimes a bit actor with a few lines to speak.

సంభాషణలు లేకుండా కేవలం రంగస్థలం మీదకు నడిచి వచ్చి నిష్క్రమించే అతిచిన్న పాత్ర. రంగచిత్ర నిర్మాణం కోసం దర్శకుడు తీసుకొనే నటుడు. అప్పుడప్పుడు ఒకటి, రెండు సంభాషణలు చెప్పవలసి వచ్చినా ఆ నటుడిని కూడా మూకపాత్ర అనే అంటారు.

### well-made play — పరిపుష్ట నాటకం

An expression most often connected with the French playwright Sardou, but used for any play in which meticulous attention to 3-act structure, to the inclusion of only the most narrowly relevant material, and to the symmetrical knitting up of every plot element takes precedence over originality, character, idea and so on. Also called ***Piece-Bein-Faite***.

19వ శతాబ్దంలో ఫ్రాన్సుకు చెందిన సార్డో అనే నాటక రచయిత అవలంబించిన నాటక నిర్మాణ పద్ధతి. ఇతివృత్తం నిర్మాణత మీద ప్రత్యేక శ్రద్ధ వహించడం, మూడంకాలుగా నాటకం విభజింపబడడం, ప్రతి సంఘటనకు పూర్వాపరాలు నిర్దేశించడం, ప్రతి నాటకకార్యానికి ప్రేరకం ఉండాలనడం, పాత్ర చిత్రణ కన్న పటిష్టమైన ఇతివృత్త నిర్మాణానికి ప్రాముఖ్యం ఇవ్వడం, ప్రతిరంగంలోను ఉత్సుకత తగ్గిపోకుండా ఇతివృత్తంలో మలుపులు తీసుకుని రావడం దీని ముఖ్యలక్షణాలు. ఇతివృత్తం మీద శ్రద్ధతో నాటకానికి ప్రాణమైన పాత్రచిత్రణకు ఈ నాటకాలు తిలోదకాలిచ్చాయని బెర్నార్డ్ షా వంటి వాళ్ళు నిశితంగా విమర్శించారు. ప్రముఖ నాటకకర్తల చేతిలో పరిపుష్ట ఇతివృత్త నిర్మాణంతో పాటు, పాత్రచిత్రణలో కూడా పరిపుష్టత

సాధించడం ఇబ్సన్ వంటి రచయితల నాటకాలలో చూడవచ్చు. యూజీన్ స్క్రయిబ్, సార్డో అనే ఇద్దరు ఫ్రెంచి నాటకకర్తలు యిటువంటి నాటకాలు రాయడంలో నిష్ణాతులు.

**wide-angle flood light** విస్తృత కోణ బరి దీపం

See **flood light.**

**wind machine** గాలి యంత్రం

An off - stage mechanism that creates a breeze on the set to blow. It is used either electrically or by hand.

రికార్డులు లభ్యం కాని రోజుల్లో ఒక కాన్వాసుగుడ్డని ఒక పక్క ఒక డ్రమ్‌కు అతికించి పెట్టి దానిముందు ఫాన్ పెడితే హోరుగాలి సూచించే శబ్దం వచ్చేది. అటువంటి యంత్రం.

**window flat** కిటికీ చట్రం

See flat.

**wing** రెక్క తెర, పక్క తెర

Before the coming of three-dimensional wholly enclosed sets, the sides of the stage were masked by a series of flats (painted canvas-covered wooden frames) which, while allowing actors to pass through them, gave the illusion of a continuous side wall in perspective. For interior sets wings have largely been superseded today, but they still appear in exterior sets (as trees etc.)

పూర్తిగా ఆచ్ఛాదన వున్న త్రిపార్శ్వ దృశ్యబంధాల నిర్మాణానికి పూర్వం రంగస్థల పార్శ్వాలు పక్క చట్రాలతో తెరలకు అనువుగా నిలబెట్టబడి ఉండేవి. పక్కతెరల నుంచి నటీనటుల ప్రవేశం నిష్క్రమణం ఉండడంతో ఇవి సరైన రంగచిత్రాన్ని ప్రదర్శించేవి. అధునాతన కాలంలో ఈ పక్కతెరలకు బదులు కొయ్యచట్రాలతో బిగించిన క్యాన్వాసు చట్రాలు వాడడం ప్రారంభించారు. అయితే ఈ రెక్కతెర చట్రాలు ఇంకా బహిరంగ ప్రదేశాలలో ఆడే నాటకాలలో ఉపయోగించే దృశ్యబంధాలలో వాడుతూనే ఉన్నారు.

**wing and drop** పార్శ్వ చట్ర ప్రధాన దృశ్యబంధం

A set consisting of several pairs of wing flats on either side of the stage, each upstage pair jutting further on stage than the pair just downstage. The drop is usually a painted back drop upstage.

పార్శ్వ యవనికలతోను, తెర–చట్రాలతోను తయారుచేసిన దృశ్య బంధం. ఊర్ధ్వరంగ కక్ష్యకు పోయేకొద్దీ కింది భాగంలో ఉన్న చట్రంకన్న వెడల్పు అవుతూ వస్తుంది. ఇటువంటి దృశ్యబంధానికి వెనకతెరగా నల్లని తెర వేస్తారు.

**winged stage** యవనికా రంగస్థలం

As the term implies, the winged set is composed of wings, borders, and background or cyc. It is the oldest form of scenery, developing as the stage did from the classical, formal, or permanent structure.

తెరలు, పార్శ్వ యవనికలు, జాలర్లు, గగనిక – వీటితో మాత్రమే తయారుచేయబడిన దృశ్యబంధం. నిజానికి ఇదే అతిపురాతనమైన దృశ్యబంధాల అమరిక.

**wings** రెక్క తెరలు, పార్శ్వకాలు

In the modern theatre, that part of the backstage area which is at the sides of the action area and in which actors wait, pieces of scenery placed at the sides of the set parallel to the proscenium arch.

రంగస్థలానికి ఇరువైపులా వెనక ఉన్న వస్తువుల, మనుషుల ఆచ్ఛాదన కోసం, సరైన ప్రేక్షక దృష్టి కోణాన్ని (sight line) సాధించడం కోసం నిలబెట్టిన పక్క చట్రాలు. వీటిని పట–చట్ర తోరణానికి సమాంతరంగా నిలబెడతారు.

**women's parts** స్త్రీ పాత్రలు

Greek tragedy and comedy excluded women from the stage. Only in Roman mime did women appear on stage, at first mainly as strip dancers (the actresses were prostitutes). With the end of classical antiquity, the growing influence of the church and the emergence of religious plays, women were again prohibited from appearing on stage. Women as professional actresses first appeared in medieval secular plays in Spain and in the Italian Commedia Dell' Arte. From about the middle of the 17th century professional actressess were finally accepted on the European stage.

పాశ్చాత్య రంగస్థలం మీద (భారతీయ రంగస్థలంలో జరిగినట్లుగానే) తొలిదినాలలో పురుషులే స్త్రీ వేషాలు ధరించేవారు. ఒక్క రోమన్ మూకాభినయ నాటకాలలో తప్పిస్తే స్త్రీలు రంగస్థలం మీద నటించడానికి మతపెద్దలు అనుమతించేవారు కాదు. మధ్యయుగం నాటి స్పానిష్ నాటకాలలోను, ఫ్రాన్స్‌లోని కమీడియా నాటకాలలోను వృత్తి నటీమణులు పాత్రలు ధరించేవారు.

**wood wings** అడవి చిత్రాలు

Canvas or drapery painted in wood and used as side wings to be in tune with the curtain that goes with it.

అడవిని చిత్రించిన పక్క చిత్రాలు లేదా పక్కతెరలు. వీటిని ఒక అడవి లేదా తోట సన్నివేశానికి అనువైన ప్రధానతెరకు అనుసంధానంగా వాడతారు.

**wooden batten** కొయ్యదండెం

A strip of wood of almost any length, generally three inches wide and one inch thick. As border battens they are the length of the stage opening. Onto these are tacked and glued the canvas of the teaser and other borders and drop curtains; another batten is screwed to the first so that the cloth material is held between the two battens.

మూడంగుళాలు వెడల్పు, ఒక అంగుళం మందం ఉన్న కొయ్యముక్క. రంగస్థలం నిడివికి సరిపోను అడ్డదండానికీ రంగద్వారపు అంచు (టీజర్) కూ ఇతర అడ్డదండాలకు, జారుడు తెరలకు అంచున వున్న కాన్వాస్‌కు కలిపి, దానిని మరో అడ్డదండంతో బిగిస్తారు. ఈవిధంగా తెరల, పార్శ్వాల అంచులు ఎగరకుండా గట్టిగా నిలబడి వుంటాయి.

**work lights** అవసర దీపాలు

Lights used solely for illluminating the stage when it is not being watched by an audience, as at reharsals and when scenery is being shifted.

ప్రేక్షకులకు నాటక ప్రదర్శనను చూపడం ఆపినప్పుడు రంగ సిబ్బందికి నటులకు మాత్రమే కనిపించే కాంతి తక్కువ దీపాలు. దృశ్య బంధాలకు వెనకగాను, నటీనటుల రంగప్రవేశ ద్వారాలలోను కూడా ఈ అవసర దీపాలు ఉంచుతారు.

**working script** అభ్యాస ప్రతి

A prompt copy prepared with entrances and exits, stage movements of the actors and all cues that are followed in a stage production.

నాటక అభ్యాసాలు జరుగుతూ ఉండగా ప్రవేశ, నిష్క్రమణలు, గతి చలనాలు, సూచికలు (cues) మొదలయిన వానిని ఎప్పటికప్పుడు రాసుకుంటూ తయారు చేసే అందింపు ప్రతి (prompt copy).

**workshop** శిక్షణా శిబిరం, అభ్యాస శిబిరం

A place where one can receive preliminary instruction and practice in directing, acting and stage craft.

ఔత్సాహిక నటులు నటనలోను, దర్శకత్వంలోను, సాంకేతిక విధివిధానాలలోను తగిన శిక్షణను పొంది నాటక ప్రదర్శనానుగుణంగా అభ్యాసాలను కొనసాగించడం. శిక్షణా శిబిరాలు ఒక్కొక్కప్పుడు సమర్థులైన నటీనట, దర్శక సాంకేతజ్ఞులకు

కూడా అవసరం. ప్రత్యేక పద్ధతులను అభ్యసించడానికో లేదా అత్యాధునిక నాటకవాదాలను అభ్యాసం చేయడానికో కూడా ఈ శిక్షణా శిబిరాలు ఉపయోగిస్తాయి.

**workshop performance** శిక్షణానంతర ప్రదర్శన

Same as ***workshop production.***

**workshop production** శిక్షణానంతర ప్రదర్శన

1. Performance in which maximum effort goes towards acting and interpretation rather than sets or costumes.
2. Any dramatic presentation that culminates a training programme in actual production work as well as in theory.

1. నాటక విశ్లేషణ, నటనే ప్రధానంగా రూపొందించబడిన శిక్షణా శిబిర నిర్వహణానంతర నాటక ప్రదర్శన.
2. ఒక శిక్షణా శిబిరంలో నాటకశిల్పంలోను, నటనలోను పొందిన శిక్షణను ఆధారంగా చేసుకొని ప్రదర్శించే నాటకం.

# x, y, z

**x** అడ్డదాటు

A symbol used for crossing on the stage.

రంగస్థలం మీద ఒక మూలనుంచి మరొక మూలకు ఐ మూలగా దాటడానికి ఈ గుర్తును వాడతారు.

**x-ray border** ఎక్స్‌రే అంచు

The name sometimes given to the first light border behinbd the teaser. Also called the *first border* or the *teaser border.*

రంగస్థలంపై భాగాన ఉండే మొదటి తోరణం గుడ్డ. దీనినే మొదటి అంచు అనీ (first border), తోరణం అంచు (teaser border) అని కూడా అంటారు.

**york cycle** యార్క్ నాటక చక్రం

A series of forty-eight English miracle plays completed about the middle of the $14^{th}$ century.

48 ఆంగ్ల మహిమా నాటకాల సముదాయం. ఇవి 14వ శతాబ్దానికి చెందినవి.

**Zani, also zanni** జానీ

Originnay the name of a servant - clown of Comedia Dell' Arte. Later, any clown, especially a clown's comic assistant and the butt of his jokes.

కమీడియా డెల్ ఆర్టే అనే ఆశు హాస్యనాటకంలో ఒక సేవక–హాస్యపాత్రను 'జానీ' అనే పిలిచేవారు. ఆ తరువాత ప్రధాన హాస్యగాడి అనుచరుడిగా అతని చేష్టలకు, మాటలకు గురిఅయ్యే హాస్యపాత్రగా రూపొందాడు.